


పూజ్య గురుదేవులు

డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణ

భగవద్గీత - దీక్షలు

ఋతుంభర

# భగవద్గీత - దీక్షలు



డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణ M.Sc., Ph.D.

# భగవద్గీత - దీక్షలు

## INITIATIONS IN BHAGAVAD GEETHA

కులపతి

డా॥ మారెళ్ళ శ్రీ రామకృష్ణ M.Sc.,Ph.D

ఋతుంభరా పబ్లికేషన్స్ ట్రస్టు ఇంటర్నేషనల్

(Affiliated to VIBGYOR Vedic Trust International, GUNTUR)

40-5-8/B, Tikkili road,Labbipet, VIJAYAWADA-520010.

# భగవద్గీత - దీక్షలు

Initiations in Bhagavad Geetha


కులపతి:
డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణ, M.Sc.,Ph.D

ప్రథమ ముద్రణ
విక్రమ శ్రావణ పూర్ణిమ
(15 - 8 -2000)

వెల:- రూ. 180/-

ప్రతులకు: VIBGYOR VEDIC TRUST INTERNATIONAL,
50, సుకృత విల్లా, వేణుగోపాల నగర్,
N.G.O. కాలనీ, గుంటూరు - 4.
Ph.Nos: 235777, 234444.

D.T.P: అపూర్వ పబ్లికేషన్స్, ఆర్. కె. ఇన్ఫోసిస్,
లాయరుపేట, ఒంగోలు.

Printing : M/s Bhavana Offset Printer Pvt.,Ltd.,
Chandramoulipuram, Vijayawada-10.
Phones: 481504,479277.




**కృతజ్ఞతలు**

ఈ గ్రంథ ప్రచురణలో అయంరిత దీక్షతో అహర్నిశలు శ్రమించి, వ్రాతప్రతి కి రూపమునిచ్చి, అపూర్వ పబ్లికేషన్స్ అధినేత శ్రీరంగనాథ్ ప్రభృతులు మరియు శ్రీమతి జానకి మొదలైన అభిమానుల సహకారముతో D.T.P చేయించి ప్రచురణకు అందించిన L. రాజ్యలక్ష్మి గారికి కృతజ్ఞతాభివందనాలు.

ఋతుంభరా పబ్లికేషన్స్‌కి శాశ్వత జీవిత చందా చెల్లించిన అభిమానులకు, టైటిల్ మరియు గురుపరంపరము డిజైన్ చేసిన Multimix-వారికి, అతి స్వల్ప వ్యవధిలో ప్రింటింగ్, బైండింగ్ సంపూర్ణ సమర్పణ భావముతో పూర్తిచేసిన Bhavana Offset Printer వారికి కృతజ్ఞతాభి వందనాలు.

అఖండ గురు సత్తా అనుగ్రహము ఈ కృషిలో పాల్గొన్న అందరిపై ప్రసరించుగాక.

- పబ్లిషర్స్

## ఋతుంభరా పబ్లికేషన్ - శాశ్వత జీవిత చందాదారులు

ఋషి ప్రణాళికానుసారము వేదవిజ్ఞానమును గురు పరంపర నుండి దర్శించి- పూజ్యగురుదేవులు మాష్టరు డా॥మారెళ్ల శ్రీరామకృష్ణగారు మానవాళికి అందించుచున్న ప్రక్రియలోభాగముగా- మాష్టరుగారి అభిమానులతో ఋతుంభరా పబ్లికేషన్స్ ట్రస్టు ఇంటర్నేషనల్ స్థాపించబడినది. ఆ జ్ఞానమును గ్రంథరూపములో అందించు ప్రయత్నములో సహకరించి Rs.3000/- శాశ్వత జీవిత చందా చెల్లించిన అభిమానుల వివరములు.

| | |
|---|---|
| 1. డా॥ మారెళ్ల శ్రీరామకృష్ణ | గుంటూరు |
| 2. శ్రీ A.V. శివరామకృష్ణరావు | విజయవాడ |
| 3. P. రమేష్ | 〃 |
| 4. శ్రీ G. రమేష్‌బాబు | 〃 |
| 5. శ్రీ U.నరశింహ యోగి | 〃 |
| 6. శ్రీ దారా సత్యన్నారాయణ శర్మ | 〃 |
| 7. శ్రీ G.V. సత్యనారాయణ | 〃 |
| 8. శ్రీమతి P.V. రాజేశ్వరమ్మ | 〃 |
| 9. శ్రీ V వెంకటేశ్వరరావు | 〃 |
| 10. శ్రీ B.V. అప్పలరాజు | 〃 |
| 11. శ్రీ Ch. రఘునాధరావు | 〃 |
| 12. శ్రీ V. ప్రసాదరావు | ఏలూరు |
| 13. శ్రీమతి L. రాజ్యలక్ష్మి | జాండ్రపేట |
| 14. శ్రీమతి V. శేషశయనమ్మ | ఒంగోలు |
| 15. శ్రీ K.T నాయుడు | కాకివాయి |

| | | |
|---|---|---|
| 16. | K. భవాని (మాతాజి) | కాకినాయి |
| 17. | శ్రీమతి T. రామలక్ష్మి | విజయవాడ |
| 18. | శ్రీ M. రామకోటేశ్వరరావు | ఒంగోలు |
| 19. | శ్రీమతి M. సీతామహాలక్ష్మి | ఒంగోలు |
| 20. | శ్రీ K. వెంకటనారాయణ | రేపల్లె |
| 21. | శ్రీ S.S. ప్రకాశరావు | వరంగల్లు |
| 22. | శ్రీ K. రంగనాయకులు | గుంటూరు |
| 23. | శ్రీ K. నారాయణరావు | మచిలీపట్నం |
| 24. | శ్రీ V.M.Venna | బెంగులూరు |
| 25. | శ్రీ P. గణేష్ | హైదరాబాద్ |
| 26. | శ్రీ B.V.రాఘవ స్వామి | " |
| 27. | శ్రీ V. సుబ్బారావు | చీరాల |
| 28. | శ్రీమతి V. రామ తులసమ్మ | " |
| 29. | శ్రీమతి Y. విమలాదేవి | చీరాల |
| 30. | శ్రీమతి P. కుసుమ కుమారి | పేరాల |
| 31. | శ్రీమతి R. సుమంగళ పటేల్ | బెంగుళూరు |
| 32. | శ్రీ మోహన్ బాబు | అనంతపురం |
| 33. | శ్రీ M.హనుమంత రెడ్డి | " |
| 34. | శ్రీ Y. పుల్లారెడ్డి | " |
| 35. | శ్రీ Y. కొండారెడ్డి | " |



| | | |
|---|---|---|
| 36. | శ్రీ D. హనుమంతరావు | తాడిపత్రి |
| 37. | శ్రీ K. జగత్పతి | అనంతపురం |
| 38. | శ్రీ V. ఈశ్వరయ్య | ధర్మవరం |
| 39. | శ్రీ R. శివరామ రెడ్డి | " |
| 40. | శ్రీ Y. చంద్రశేఖర్ | హిందూపురం |
| 41. | శ్రీ Y. ప్రభాకర్ | " |
| 42. | శ్రీ V.మల్లిఖార్జున రెడ్డి | అనంతపురం |
| 43. | శ్రీ P. బాల నాగిరెడ్డి | " |
| 44. | శ్రీ Y. రమణా రెడ్డి | మడకశిర |
| 45. | శ్రీ Y. వేణు గోపాల రెడ్డి | కర్నూలు |
| 46. | శ్రీ P. శ్రీనివాసరావు | కొత్తగూడెం |
| 47. | శ్రీ బుద్ధి రామారావు | " |
| 48. | శ్రీ S. చంద్రశేఖరరావు | ఖమ్మం |
| 49. | శ్రీ B. నాగభూషణం | " |
| 50. | శ్రీ D. చంద్రశేఖరరెడ్డి | కాకినాడ |
| 51. | శ్రీ P. శివారెడ్డి | అనంతపురం |
| 52. | శ్రీ G.V. రాఘవ రెడ్డి | హైదరాబాదు |
| 53. | శ్రీ T. శివశంకర రెడ్డి | నరసరావుపేట |
| 54. | శ్రీ G. చక్రధరరావు | విశాఖపట్నం |

శాశ్వత జీవిత చందాదారులకు, పూజ్య గురుదేవులు మాస్టరు శ్రీరామకృష్ణగారి సందేశములు గ్రంథరూపము దాల్చిన వెంటనే ఉచితముగా పంపబడతాయి.

*A.V. Siva Rama Krishna Rao*
*Retd., S.E (R&B)*
*Convenor*

# ముఖ్య గమనిక

ఈ పుస్తకంలోని విషయము గురుదేవుడు సాధనా శిబిరంలో అందించిన టేప్‌లోనివి. *అంచేత చాలాచోట్ల ఎదురుగుండా వ్యక్తులతో మాట్లాడుతున్నట్లు వాక్య నిర్మాణం ఉంటుంది.* సబ్జక్ట్ యొక్క స్థాయిని బట్టి దానిని మార్చటం వల్ల భావము యొక్క ప్రకటీకరణ తగ్గుతుందనుకొని సాధ్యమైనంత వరకు వాక్య నిర్మాణంలో మార్పులు తేలేదు. అవసరమైన చోట్ల, పాఠకులకు మరి కొంత వివరం కావాలి అని అన్పించినప్పుడు ఆ విషయాలను ఫుట్‌నోట్‌గా ఇచ్చాము. కొన్ని చోట్ల ఫాంట్‌ని మార్చాము. పాఠకులీ విషయాన్ని గమనించుకోవాలని ప్రార్థిస్తున్నాము. ఇంకా వివరణ కావాల్సి వస్తే పబ్లిషర్స్‌ని కాంటాక్ట్ చేయవచ్చు. ముఖ్యంగా పాఠకులు గమనించుకోవాల్సింది ఒకటుంది. *సాధనల యొక్క అవసరము, సాధనల యొక్క ప్రాముఖ్యత ఆలోచనా విధానములో మార్పు రావడమే.* ఒక వ్యక్తి డాక్టర్ దీక్ష తీసుకుని దానికి తగిన ఆలోచనా విధానంలో నిష్ణాతుడౌతాడు. ఇంకొకడు ఇంజనీరింగ్ దీక్ష తీసుకొని ఆ ఆలోచనా విధానంలో నిష్ణాతుడౌతాడు. ఆధ్యాత్మిక విజ్ఞానం 3 ముఖ్యమైన దీక్షల్ని మానవజాతికందిస్తోంది. మొదటి దీక్ష - కాలాన్ని పరిపూర్ణంగా సద్వినియోగం చేసుకోవటం, రెండవ దీక్ష - ఉన్న వనరుల్ని పరిపూర్ణంగా ఉపయోగించుకొనుట, మూడవ దీక్ష - సృష్టి పరిణామాన్ని తెల్సుకొని ఆ లక్ష్యం వైపు కావల్సిన వనరుల్ని నిర్మించుకొనుట. ఈ దిశ వైపు ఆలోచనలలో క్రాంతి రావాలి. అంతే కానీ సాధనలు చేశామన్నది ముఖ్యం కాదు. ఇది దృష్టిలో ఉంచుకొని మళ్ళీ మళ్ళీ ఈ పుస్తకం చదవండి. మధ్యలో వచ్చిన ప్రతీ శ్లోకాన్ని వచ్చినప్పుడల్లా చదివి అర్థం చేసుకోవటానికి ప్రయత్నించండి.



## భగవద్గీత అందించిన అమృత ధారలు

ద్వాపర యుగంలో జగద్గురువు శ్రీ కృష్ణుడు అందించిన భగవద్గీతను గురించి విభూతి యోగంలో ఇలా చెప్పబడింది

| | |
|---|---|
| | - చెప్పింది నేను. |
| భగవద్గీత | - విన్నది నేను |
| | - వ్రాసింది నేను. |
| చెప్పింది నేనేనంటే | - శ్రీ కృష్ణుడు. |
| విన్నది నేనేనంటే | - అర్జునుడు. |
| వ్రాసింది నేనేనంటే | - వ్యాసుడు. |

*వృష్ణీనాం వాసుదేవో స్మి పాణ్డవానాం ధనంజయః*
*మునీనామవ్యహం వ్యాసః కవీనాముశనాకవిః ॥*

*(భ॥ గీ॥ 10 - 37)*

అన్న శ్లోకం ఆధారంగా యాదవులలో - వాసుదేవుడను, పాండవులలో - అర్జునుడను, మునులలో - వ్యాసుడను నేనే నన్నాడు - అలాంటి త్రయీ స్థితిలో చెప్పబడిన భగవద్గీతకు ఆది శంకరాచార్యుల వారు మొదలుకొని, డా॥ సర్వేపల్లి రాధాకృష్ణగారి వరకు అనేక మంది యోగులు, మహా పురుషులు వారి , వారి అనుభూతులను అనుసరించి భగవద్గీతకు వ్యాఖ్యానాలు వ్రాయడం జరిగింది.

నష్టమైపోతున్న యోగ విద్యను - మానవ జాతి యొక్క ప్రస్తుత పరిణామ దశలో - సామూహిక చేతనత్వ వికాసమును సాధించడానికై భగవద్గీతను (science of initiations) దీక్షల విజ్ఞానంగా అధ్యయనం చెయ్యాలి.

మొదటి దీక్ష :- 1 నుండి 6 అధ్యాయం వరకు -
" క్లీం " బీజ సాధన - అంటే కాలాన్ని ఎలా
ఉపయోగించుకోవాలి?

రెండవ దీక్ష :- 7 నుండి 12వ అధ్యాయం వరకు -
" శ్రీం " బీజ సాధన - అంటే ఉన్న వనరుల్ని ఎలా
సద్వినియోగం చేసుకోవాలి?

మూడవ దీక్ష :- 13 నుండి 18 అధ్యాయాల వరకు -
" హ్రీం " బీజ సాధన - అంటే విశ్వ పరిణామ
క్రమంలో వ్యక్తి పాత్ర ఏమిటి ?

నిత్య నూతన, శాశ్వత, సనాతన, ఆధ్యాత్మికత పై మూడు దీక్షలమీద ఆధారపడి ఉండేది. ఆ దీక్షల విజ్ఞానాన్ని గుర్తించి తదనుగుణంగా జీవితాన్ని మార్చుకోవటం - అనే విషయాన్ని కూలంకషంగా చర్చించి నిత్య జీవితంలో భగవద్గీతను ఎలా ఉపయోగించుకొని సత్ఫలితాల్ని పొందాలనే విషయాన్ని సమగ్రంగా

*మాస్టర్ శ్రీరామకృష్ణ* M.sc.,Ph.D *గారు*

సప్త ఋషి ఆశ్రమములో 1 - 3 -99 నుంచి 13 - 4 -99 తేదీ వరకు క్లీం, శ్రీం, హ్రీం సాధనల రూపంలో అందించారు.

ఆత్మ శక్తి వ్యక్తి జీవితంలో ప్రతిఫలించాలంటే ఈ గ్రంథంలోని విషయాల్ని బాగా చదివి ఆకళింపు చేసుకొని ఆచరించాలి. దీక్షగా స్వీకరించి సాధన చెయ్యాలి. మానవ జీవితం యొక్క లక్ష్యాన్ని సాధించి-పరమార్థాన్ని అర్థం చేసుకోవాలనేది ఈ గ్రంథము యొక్క ప్రధాన ఉద్దేశ్యము.



# ముందుమాట

భారతీయ ఆధ్యాత్మిక విజ్ఞానం సమస్త మానవ జాతిది. అదే చేతనత్వ విజ్ఞానము. అదే సూర్య కిరణ విజ్ఞానము - లేక సూర్య విజ్ఞానము అదే ఏకైక యోగ విజ్ఞానము. భారత దేశంలో ఈ విజ్ఞానం పుష్పించి, పల్లవించింది కనుక భారతీయ ఆధ్యాత్మిక విజ్ఞానం అన్నారు అంతే!!

కాల గర్భంలో ఈ మహత్తరమైన యోగ విద్య మానవజాతి ధృక్పథము నుంచి సూమారు 5 వేల సంవత్సరముల క్రిందట జారిపోయింది. ఈ నష్టపోయిన యోగ విజ్ఞానము లేక సూర్య విజ్ఞానమును జగద్గురువు శ్రీ కృష్ణ భగవానుడు - భగవద్గీత ద్వారా మానవ జాతికి - అర్జున స్థితిలో ఉన్న సాధకులందరికీ అందించటానికి ప్రయత్నించాడు.

*ఇమం వివస్వతే యోగం ప్రోక్తవా నహ మవ్యయమ్ ।*
*వివస్వాన్ మనవే ప్రాహ మనురిక్ష్వాకవే బ్రవీత్ ॥*
*(భ॥ గీ । 4-1)*

అర్థం:- *శ్రీ భగవానుడు: వినాశం లేని ఈ యోగం నేను పూర్వం సూర్యుడికి ఉపదేశించాను. సూర్యుడు మనువుకూ, మనువు ఇక్ష్వాకుడికి బోధించారు.*

*ఏవం పరమ్పరాప్రాప్త మిమం రాజర్షయో విదుః ।*
*స కాలేనేహ మహతా యోగో నష్టః పరన్తప ॥*
*(భ॥ గీ॥ 4 - 2 )*

అర్ధం:- అర్జునా! ఇలా సాంప్రదాయ పరంపరగా వచ్చిన కర్మయోగాన్ని రాజర్షులు తెలుసుకున్నారు. అయితే అది ఈ లోకంలో క్రమేపి కాలగర్భంలో కలిసిపోయింది.

జీవన సంగ్రామమే యోగ విద్యకు ఆధారము. 'సూర్య కిరణ విజ్ఞానము' లేక 'అదిత్య హృదయం' తెలియకుండా మహత్తరమైన కార్యక్రమాలు చేపట్టలేము. త్రేతాయుగంలో ఏ వనరులు లేని శ్రీరాముడు, వనరుల యొక్క పరాకాష్ట పొందిన రావణాసురునితో తల పడినప్పుడు, 'కింకర్తవ్యవిమూఢుడై' నప్పుడు గురు పరంపరలోని అగస్త్యుడు 24 శ్లోకాలలో ఆదిత్య హృదయం చెప్పాడు. సూర్య కిరణ విజ్ఞానాన్ని బోధించాడు. 'రామ' చేతనత్వ స్థాయిలో ఉన్న సాధకుడు (త్రేతాయుగంలో) - 24 శ్లోకాలలో ఆదిత్య హృదయాన్ని తెల్సుకోగల్గాడు. మంత్రద్రష్టలైన ఋషులు (కాలాన్ని అధిగమించిన సాధకులు) 24 అక్షరములలో సవితా శక్తిని గాయత్రీ రూపంలో దర్శించగల్గారు. అదే సూర్య కిరణ విజ్ఞానాన్ని అర్జున స్థాయిలో ఉన్న సాధకునకు (ద్వాపర యుగంలో) - 700 శ్లోకాలలో చెప్పవల్సి వచ్చింది. ఈనాటి కలియుగంలో అసలు సూర్యకిరణ విజ్ఞానమునే, అజ్ఞానాంధకారము వలన గుర్తించలేకపోతున్నారు. (ధృతరాష్ట్ర స్థితి)

ప్రపంచంలో మానవజాతి, తన చేతనత్వంలోని మార్పులను, సూర్యుని యొక్క కిరణముల యొక్క సమన్వయంతో తెల్సుకోగల్గితే యోగ స్థితిని సామూహికముగా పొందినట్లే. ప్రపంచంలో ఈ యోగ స్థితిని సాధించటానికి ఐదు విభిన్న స్థాయిలున్నాయి. అందువల్లనే దీనిని ప్రపంచము అన్నారు. దీనినే ఐదు దీక్షలుగా కూడా చెప్తారు. ఈ 5 దీక్షలు సాధించిన సాధకుడు మరి రెండు దీక్షల్ని పూర్తి చేసుకొని, సప్త



ప్రపంచము అన్నారు. దీనినే ఐదు దీక్షలుగా కూడా చెప్తారు. ఈ 5 దీక్షలు సాధించిన సాధకుడు మరి రెండు దీక్షల్ని పూర్తి చేసుకొని, సప్త ప్రజ్ఞ భూమికలను దాటి దేశ, కాలాతీత స్థితి పొంది ఋషిత్వం పొందుతాడు. ఋషి చేతనత్వంలో కూడా ఐదు స్థాయిలున్నాయి. అవి - ఋషి, మహర్షి , రాజర్షి , బ్రహ్మర్షి , దేవర్షి.

విశుద్ధ సూర్య చేతనత్వమే '7 ' శక్తిధారలుగా భూమ్మీదకు ప్రసరిస్తుంది. ఆ విశిష్టమైన 7 శక్తి ధారలు సప్తర్షి మండలంగా - ఆకాశంలో దర్శనమిస్తారు. వారే - అత్రి, వశిష్ట , విశ్వామిత్ర, జమదగ్ని, కశ్యప, గౌతమ, భరద్వాజులు. ఈ పేర్ల ద్వారా భూమ్మీదకు వచ్చే 7 శక్తి ధారాలు యొక్క గుణాల్ని గుర్తించాలి. **ఇవి మానవ శరీరధారుల పేర్లు గావు.**

చేతనత్వ విజ్ఞానమును అందించే ఈ దీక్షల శృంఖలను, మానవ జాతికి జగద్గురువు తన విశేషమైన శైలిలో అందించాడు. సాధకుని స్థాయి బట్టి ప్రాధమిక స్థితి నుంచీ మూడు దీక్షల ద్వారా స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలను అధిగమించి 4వ దీక్షకు అవసరమైన చేతనత్వ మార్పుల గురించి పరిపూర్ణంగా చర్చించారు భగవద్గీతలో.

5 లేక 7 దీక్షల మనో విజ్ఞానం క్లిష్టమైంది. గురువు ద్వారా తెల్సుకోవాల్సిందే!

కానీ ఈనాడు మానవ శరీరధారులైన అనేకమంది వారి వెనుకటి జన్మలలోనే రెండు దీక్షలు పూర్తి చేసుకున్నారు. కనుక భగవద్గీతలోని ఈ దీక్షా విజ్ఞానాన్ని మానవ జాతి కందచేయవల్సిన అవసరమేర్పడింది. మొదటి రెండు దీక్షలు ఇదివరకే పూర్తి చేసిన వ్యక్తులకు స్మృతి లభిస్తుంది. మరియు 3వ దీక్ష, 4వ దీక్షకు అవసరమైన ప్రేరణ లభిస్తుందనే

పరిపూర్ణమైన విశ్వాసంతో 'సమర్థ సద్గురు సత్తా ' ఆదేశము మేరకు ఈ వివరాలు మీ ముందుంచబడుతున్నవి.

### దీక్షల వివరాలు

' దీక్ష ' అనగానే పనులన్ని మానుకుని ఏ నిర్జన ప్రదేశానికో వెళ్ళి బాధ్యతలు విస్మరించి, ఇటు భౌతిక జగత్తులోనూ పనికిరాక, ఆధ్యాత్మిక జగత్తులో ఏ దిశలో వెళ్తున్నామో తెలియక గందరగోళ పడే మానసిక స్థితి అని అన్పిస్తుంది.

కానీ మానవ జాతి సామూహికంగానే మూడవ దీక్ష వైపు కు పయనిస్తోంది. ఆ మూడు దీక్షల గురించి క్లుప్తమైన వివరణ క్రింద ఇవ్వబడుతున్నది.

1) కాలము - దేశమును పరిపూర్ణంగా వినియోగించుకొనుట (Maximum utilisation of time and space) : ఈనాటి వైజ్ఞానిక ఆవిష్కారాలు, మానవజాతి జీవితాన్ని ప్రభావితం చేసే విధానాన్ని చూస్తే వారందరు ఈ దీక్షకు లోబడిన వారేనని స్పష్టంగా తెలుస్తోంది గదా! కాలాన్ని, అవకాశాన్ని ఉపయోగించుకోలేని వారు జీవితాల్ని ఎలా నష్టం చేసుకుంటున్నారో తెలుస్తున్నది గదా?

ఈ దేశ, కాలాలను పరిపూర్ణంగా సదుపయోగం చేసుకొనే మహాకాళీ సాధనగా, మహాకాల సాధనగా, శివ - శక్తి సాధనగా - ' శివం, శాంతం, అద్వైతం చతుర్థం మన్యంతే స ఆత్మా ' స్థితిగా, ఆ ఆత్మ స్థితి నుంచీ పరిపూర్ణ క్రియాశీల స్థితిగా ' క్లీం ' బీజ సాధన భగవద్గీతలోని మొదటి



ఆరు అధ్యాయాలు. ఈ దృష్టితో భగవద్గీతలోని - మొదటి 6 అధ్యాయాలు చదవాలి - సాధించాలి.

2) వనరుల పరిపూర్ణ ఉపయోగము: శాంత ఆత్మ స్థితిలో ఉంటూ పంచ కర్మేంద్రియాలు, పంచ జ్ఞానేంద్రియాలు, పంచతత్త్వాలు, మనో, బుద్ధి, చిత్త, అహంకారాలు, పంచ ప్రాణాలతో ఉన్న శరీరం యొక్క వనరులు జాతి, మత, కుల లింగ, వయో బేధం లేకుండా మానవ జాతిలో ఉన్న ప్రతీ వ్యక్తికి ఇవి ఉన్నాయి. మరియు అతని కర్మానుసారం పుట్టిన ప్రదేశములోని వనరులను పరిపూర్ణంగా ఉపయోగించుకునే విద్య భగవద్గీతలో 7వ అధ్యాయం నుండీ 12 అధ్యాయం వరకు చెప్పబడింది. దీనినే శ్రీం బీజ సాధన అంటారు.

3) క్రొత్త వనరుల్ని సృష్టించుకొనుట: ఈ స్థితినే బ్రాహ్మీ స్థితి అంటారు. సృష్టి ఆదిలో బ్రహ్మ యొక్క స్థితి. ఇది వనరులేమీ లేకుండా, అనేక కోట్ల సంవత్సరాల సృష్టి యొక్క కాలక్రమములోని ప్రాణులని సృష్టించగల్గాడు. ఈ విద్యను సూర్య కిరణ విజ్ఞానమని, యోగ విజ్ఞానమని మన ఋషులు పేర్కొన్నారు. విశేషమైన దేశ, కాల పరిస్థితులలో సూర్యుని యొక్క 7 కిరణాలలో 4 కిరణాలే , మానవజాతికి సంబంధించినంత వరకు సక్రియంగా ఉంటాయి.

*చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మ విభాగశః ।*
*తస్య కర్తారమపి మాం విద్ధ్యకర్తార మవ్యయమ్ ॥*
***(భ। గీ। 4-13)***

అర్థం:- వారి వారి గుణాలకు, కర్మలకు తగ్గట్లుగా నాలుగు వర్ణాలు నేనే సృష్టించాను. అయినప్పటికీ వాటికి కర్తనైన నన్ను కర్తను

కాదనీ, శాశ్వతుడననీ తెలుసుకో.

ఖనిజ, వృక్ష, జంతు స్థాయిలలో ఈ సూర్య కిరణాల ద్వారా చేతనత్వం వనరుల్ని ఎలా సృష్టించుకుంటుందో తెలిపే మొత్తం విజ్ఞానాన్ని - 13వ అధ్యాయం నుంచీ 18వ అధ్యాయం వరకు చెప్పబడింది. అంతేకాక ఎక్కడైతే ఈ యోగీశ్వర స్థితి, అర్జున స్థితితో సంబంధం ఏర్పరచు కుంటుందో అక్కడ శ్రీ - విజయం - విభూతులు - ఖచ్చితంగా ఉండి తీర్తాయనే గ్యారంటీ ఇవ్వబడింది. కానీ ఆ అర్జున స్థితిలో ఉన్న వ్యక్తి ధనుర్ధారి అయి ఉండాలి. గురువే అంతా చూసుకుంటాడనే పలాయన వాద, బాధ్యతా రహిత మానసిక స్థితిలో ఉండకూడదు.

*యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః ।*
*తత్ర శ్రీర్విజయో భూతి ర్ధ్రువా నీతిర్మతిర్మమ॥*
***(భ। గీ। 18-78 )***

అర్థం:- యోగీశ్వరుడైన శ్రీ కృష్ణ భగవానుడూ, ధనస్సు ధరించిన అర్జునుడూ ఉండేచోట సంపద, విజయం, ఐశ్వర్యం, నీతి నిలకడగా ఉంటాయని నా విశ్వాసం.

సహజంగా దీక్షల గురించి స్పష్టమైన వివరణ పుస్తక రూపంలో ఇవ్వలేము. ఈ పుస్తకం సాధకుల దృష్టి దీక్షల విజ్ఞానం మీదమళ్ళించగల్గితే ఈ ప్రయత్నం సఫలమైనట్లే.



# ఉపోద్ఘాతము

*వసుదేవ సుతం దేవం కంస చాణూర మర్దనం ।*
*దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుం ॥*

జగద్గురువు అయిన శ్రీ కృష్ణుడు ద్వాపర యుగంలో రెండు రకాలైన గానాలను చేశాడు. మొదటిది వేణుగానం - ఆనాటి శ్రీ కృష్ణుని వేణు గానాన్ని పశువులు, పక్షులు, గోప, గోపికా జనాలు విని ఆనందించి- ఆ మధురామృతములో వారి జీవితాలను తరింపచేసుకున్నారు. అది ఆనాటి వారికే పరిమితమైంది. అయితే పరమాత్మ చేసిన రెండో గానం - గీతా గానం. అది యుగ, యుగాలకి - దేశ కాలాతీతమైన, శాశ్వతమైన, సనాతమైన, నిత్య నూతనమైన - సమస్త వేద వేదాంత సారమైన గీతాగానం- సమస్త మానవజాతికి చేతనత్వ జాగరణకి అందించబడిన వర ప్రసాదం- మహా ప్రసాదం. అందుకే అది యావత్ ప్రపంచానికి ప్రామాణిక గ్రంథంగా విరాజిల్లుతోంది.

శ్రీ కృష్ణుడి గురించి చెప్పుకుంటున్నప్పుడు ఋషులు, మహా పురుషులు శ్రీ కృష్ణుడికిచ్చిన రెండు బిరుదులు గుర్తు చేసుకోవాలి.

*" ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే "*

అనేది శ్రీ కృష్ణుని యొక్క అవతార తత్త్వము.

రెండవది జగద్గురువు తత్త్వము.

*సర్వగుహ్యతమం భూయః శృణు మే పరమం వచః ।*
*ఇష్టోసి మే దృఢమితి తతో వక్ష్యామి తే హితమ్ ॥*
***( భ॥ గీ॥ 18 - 64)***

ఈ చేతనత్వములో శ్రీకృష్ణుడు చేసినటువంటి అనేక ఘనకార్యాలలో గొప్ప విషయం అస్త్ర విద్యని లయం చేయటం. శ్రీకృష్ణుడి తర్వాత అస్త్ర విద్య లేదు. శస్త్ర విద్య మాత్రమే మిగిలిపోయింది. ఈ శస్త్ర విద్యలో ఎటామిక్ ఎనర్జీని మించిన శక్తి లేదు. కానీ అస్త్ర విద్యే కనుక ఉండి ఉంటే, ఈ ఎటామిక్ ఎనర్జీ ఎందుకూ పనికిరాదనే విషయం శాస్త్రజ్ఞులే చెప్తున్నారు. ఈ విషయాన్ని గుప్త విద్య నిరూపిస్తుంది కూడా.

శ్రీ కృష్ణుణ్ణి జగద్గురువని ఎందుకన్నామంటే - మహా భారత కాలంలో అస్త్ర విద్య అత్యంత ప్రాదుర్భావం చెందియుండేది. అస్త్ర విద్య తెలిసున్న వ్యక్తులందరినీ ఒక్కచోట చేర్చి 18 రోజులలో వాళ్ళ యొక్క అస్త్ర విజ్ఞానాన్ని పూర్తిగా లయం చేయటం జరిగింది. ప్రపంచాన్ని ఏమీ చేయలేదు అతను. చేతనత్వంలో అస్త్ర విద్య మర్చిపోయేట్లు చేశాడు. అర్జునుడు గురువు అనుగ్రహం వల్ల అస్త్ర విద్యలో పరిపూర్ణమైన నిష్ణాతుడు. అటువంటి వ్యక్తే శ్రీ కృష్ణుడి నిర్యాణం తరువాత ద్వారక నుండి శ్రీ కృష్ణుడి రాణులను హస్తినాపురానికి తీసుకెళ్తుంటే మామూలు దొంగలు వచ్చి దోచుకుపోయినా ఏమీ చేయలేకపోయాడు. అప్పుడు అతని అస్త్ర విద్య ఎందుకూ పనికిరాలేదు.

అస్త్ర విద్య అంటే వాక్ శక్తే. ఈనాడు మనం యంత్రాలతో చేసు కుంటున్న పనులన్నింటినీ ఆనాడు వాక్ శక్తితో జరుపుకునేవారు. వాక్ శక్తి యొక్క సార్వజనీనమైన దురుపయోగాన్ని అరికట్టకపోతే జీవితం యొక్క (లైఫ్ ప్రిన్సిపుల్) స్పర్శ , అవ్యక్త మనోమయ పరిధి నుండి స్థూల జగత్తుకు దిగలేదు. అందువల్ల ఆనాడు అస్త్ర విద్యను కీలితం చేయవలసిన అవసరం ఏర్పడింది. కీలితం చేయటమే తప్ప ఏ విద్యను నాశనం చేయడమనేది గురువుల సాంప్రదాయం కాదు. అస్త్ర విద్య అన్నది ఒక అద్భుతమైన సైన్స్ , ఒక అద్భుతమైన శాస్త్రం.



## శ్రీ కృష్ణుణ్ణి జగద్గురువని ఎందుకంటాం?

ఒక ప్రక్క అస్త్ర విద్యను కీలితం చేస్తూనే రెండోవైపు అర్హత ఉన్న వ్యక్తి ఎవడైనా ఉంటే వాడికి అస్త్ర విద్యని ఎలా ఉపయోగించాలో తెలియటానికి మహా భారత యుద్ధానికి ముందే భగవద్గీతను - అర్జునుణ్ణి ఉపాధిగా ఉంచుకొని - సమస్త మానవ జాతికి అందించాడు. అర్జున మానసిక స్థితిలో ఉన్న ప్రతి వ్యక్తి అస్త్ర విద్యను - వాక్ శక్తిని - శస్త్రముగా ఉపయోగించుకోగలడు - తిరిగి స్మృతిలోకి తెచ్చుకోగలడు.

భగవద్గీతలో దైవ ప్రకృతి నిర్మాణం - తద్వారా అస్త్ర విద్యను స్పష్టంగా నిర్దేశించినప్పటికీ - సూచన ప్రాయంగా వదలి - దీని కొరకు కర్మ . జ్ఞాన, భక్తి యోగాల సమన్వయమే మార్గమని చెప్పాడు.

అస్త్ర విద్య కీలితం చేసాక శ్రీ కృష్ణుడు నిర్యాణం అయ్యే సమయంలో చెట్టునానుకొని- కాలు మీద కాలు వేసుకొని - బొటనవేలు ఆడిస్తుంటే, వేటగాడు దానిని లేడి అనుకొని బాణం వేస్తాడు. బొటనవేలికి బాణం తగులుతుంది. కీలితమైన అస్త్ర విద్య ఎలా కీలితమైందో అర్థమౌతుంది ఈ సంఘటన వలన. నేను వెళ్ళిపోతున్నాను. అస్త్ర విద్య తెలిసున్న మహా మహులందరినీ చంపేశాను. మరి రాబోయే తరాల వారికి అస్త్ర విద్యను తెలియ చెయ్యటానికి - భగవద్గీత ద్వారా అందించినప్పటికీ - దాన్ని చదివి అందరికీ అర్థం అయ్యేటట్లు చెప్పగలిగేవాళ్ళు ఎక్కడైనా దొరుకుతారా? ఏం చెయ్యాలి? అనుకుంటున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు ఆయన దగ్గరకు వస్తారు. ఒకడు మైత్రేయుడు. రెండో వ్యక్తి ఉద్ధవుడు. అప్పుడు శ్రీ కృష్ణుడు వాళ్ళని అడుగుతాడు, నా సమయం అయిపోయింది, నేను వెళ్ళిపోతున్నాను. అస్త్ర విద్యను భూమి మీద లేకుండా చేశాను - అస్త్ర విద్య అంటే - వాక్ ద్వారా పనిని సాధించడం. వాక్ శక్తిని నేను తీసేశాను. మళ్ళీ దానిని ప్రపంచానికి అందించడానికి

ఒక రహస్య ప్రదేశం కావాలి. దాన్నే గీతలో 9 అధ్యాయంలో రాజవిద్య, రాజ్యగుహ్యంగా చెప్పాను. అనేక గుహ్యమైన విషయాల్ని రాజవిద్య , రాజగుహ్యంలో చాలా గుహ్యంగా దాచిపెట్టాను. నేను ఈ శరీరం వదిలేశాక ఇంకో శరీరం దాల్చినప్పుడు (కల్కి అవతారంగా) తిరిగి ఈ విషయాల్ని చర్చించటానికి అనువైన వ్యవస్థ కావాలి. దాన్ని మీరు నిరంతరం ఏర్పాటు చేసి ఉంచండి అన్నాడు. దానికి వీరిరువురు ఒప్పుకున్నారు.

ఆనాటి నుంచి, ఈనాటి వరకు హిమాలయాలలో సత్రయాగం జరుగుతోంది. ఈ సత్ర యాగం జరుగుతున్న చోటు నుంచి వాళ్ళేం చేస్తున్నారంటే - ఎక్కడెక్కడ మానవజాతి అస్త్ర విద్యను లేక వాక్ శక్తిని మర్చిపోయే పరిస్థితి ఏర్పడుతుందో అక్కడక్కడ ఒక మహా పురుషుణ్ణి జన్మింపచేసి, ఈ విద్య నాశనం అయిపోకుండా చేస్తున్నారు. అలాంటి మహనీయులే మన గురు పరంపర.

### *భగవద్గీతను ఎలా ఉపయోగించుకోవాలి?*

మనం ఇక్కడ పరిశీలిద్దాం. అనేక మంది మహనీయులు అనేక విధాలుగా వివిధ సాధనలు చేసి తత్ఫలితాలను పొందారు. భగవద్గీత మహత్యం గురించి

*గీతాయాః శ్లోకదశకం సప్తపంచచతుష్టయమ్ ।*
*ద్వౌత్రీనేకం తదర్థం వా శ్లోకానాం యః పఠేన్నరః ॥*
*చన్ద్రలోక మవాప్నోతి వర్షాణా మయుతం ధ్రువమ్ ।*
*గీతాపాఠ సమాయుక్తో మృతో మానుషతాం వ్రజేత్ ॥(భ॥గీ॥మ॥15, 16)*

అని ఎంతో గొప్పగా చెప్పబడింది.

అర్థం:- గీత యందలి 10 శ్లోకాలు గానీ, 7, 5, 4, 3, 2శ్లోకాలుగానీ, ఒకటొక్క శ్లోకమును లేక శ్లోకార్థము పఠించిన వాడు చంద్రలోకమునకేగి అందు



10,000 సంవత్సరములు సుఖముగానుండును. పారాయణ చేస్తూ మరణించినవాడు దైవత్వమొందునని చెప్పబడింది.

ఒక శ్లోకంలో, ఒక పాదం మాత్రమే సాధన చేసి ఆధ్యాత్మిక జగత్తులో అత్యున్నత స్థాయి చేరుకున్న మహనీయులెందరో కలరు. మన గురుసత్తా ప్రతినిధులలో :-

1. **మహర్షి అరవిందుల వారు** - జైలులో ఉండగా దొరికిన చిన్న కాయితం ముక్కతో - గీతావాక్యం- ***వాసుదేవః సర్వమితి సమహాత్మా సుదుర్లభః*** (భ॥ గీ॥ 7 - 19) అన్న ఏకైక శ్లోక పాదమును సాధన చేసి ఈ ప్రపంచంలోని సమస్త ప్రాణులలో ఆ శ్రీ కృష్ణుని దివ్య చేతనత్వాన్ని దర్శించి - మహర్షి స్థాయిని చేరుకున్నారు - అలా వారు అమృతత్వాన్ని ప్రపంచానికి అందించారు.

2. ***శ్రీ రామకృష్ణ పరమహంస - సమలోష్టాశ్మ కాంచనః*** (భ॥ గీ॥ 14-24)

అంటే మట్టిని, బంగారాన్ని ఒకే రకంగా చూడగల్గేవారు. కామినీ, కాంచనాలను జయించి పరమహంస స్థాయికి చేరుకున్న మహనీయుడు. ఆ సాధనే అజపా లేక పరమహంస సాధన.

3. ***లాహిరీ మహాశయులు - క్రియాయోగం.....***

***అనన్యాశ్చింత యంతోమామ్*** (భ॥ గీ॥ 9 - 22)........ ఏ పని చేస్తున్నా శ్వాసను పీలుస్తున్నాం అనే ఎరుక నిరంతరము ఉంచుకోవడం. దానిని సమానంగా ఉంచుకోగల్గటమే యోగము ***సమత్వం యోగ ఉచ్యతే*** (భ॥ గీ॥ 2 - 48) - ఈ శ్లోకము యొక్క సాధనా విధానమే.

4. ***పండిత శ్రీరామశర్మ ఆచార్య*** - భారతీయ సంస్కృతికి గాయత్రీ మాత అయితే యజ్ఞంపిత. దీనిని భగవద్గీతలో

*గాయత్రీం ఛందసామహం* (భ॥ గీ॥ 10 -35)

*నహాయజ్ఞాః ప్రజాః సృష్ట్వా* (భ॥ గీ॥ 3 - 10)

*నిత్యం యజ్ఞే ప్రతిష్ఠితమ్* (భ॥ గీ॥ 3- 15)

అన్న శ్లోక పాదములనాధారంగా చేసుకొని సమస్త విశ్వానికి కుల, మత, జాతి, విచక్షణ లేకుండా అందరికి గాయత్రి మంత్రాన్ని, యజ్ఞాన్ని సార్వజనీనం చేశారు.

5. *మాస్టర్ సి.వి.వి. మరియు మ్యాడం బ్లావెట్స్కీలు:*

*మన్మనా భవమద్భక్తో మద్యాజీ మాం నమస్కురు॥*

(భ॥గీ॥ 18 - 65)

నా భక్తుడవు కమ్ము. నాకు నమస్కరింపుము. నీ మనస్సును నాతో నింపుము. పై శ్లోకంతో తన పేరునే మహా మంత్రంగా మలిచి దాన్ని - **నమస్కారమ్స్ మాస్టర్ సి.వి.వి** - అని 3సార్లు ఉచ్ఛరించి సర్వ సమర్పణ చేసుకున్న వారికి - పరిపూర్ణమైన శారీరిక, మానసిక స్వస్థతను చేకూర్చటమే గాక -ఆధ్యాత్మిక జగత్తులో వారు చాలా త్వరితంగా ముందుకు వెళ్తూ యుగాలను దాటెయ్యగలరు.

6. ***శిరిడీసాయి, సత్యసాయి*** - శరణాగతి శ్లోకం - పురుషోత్తముని కోరుట

*సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ ।*
*అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః ॥*

(భ॥ గీ॥ 18 - 66)

అర్థం:- ధర్మా ధర్మ విమర్శనలన్నింటినీ వదిలి నన్నే అనన్య శరణము పొందుము. నిన్ను సర్వపాప విముక్తుని చేయుదును అనే అభయాన్ని , అశ్వాసనను శిరిడీసాయి, సత్యసాయిలు ఇచ్చారు.

అంతే కాక వారు తమ భక్తులుని కాలాతీత స్థితికి తీసుకువెళ్ళగలరు.



ఈ త్రికాలాతీత స్థితకి, భౌతిక స్థితికి మధ్య ఉన్న వారధి అరవిందో యొక్క వారధి - ఈ వారధినే ఆధారంగా చేసుకొని పండిత శ్రీరామ శర్మ ఆచార్య - తమ శిష్యులను గాయత్రీ మంత్రంతో ప్రజ్ఞా పుత్రులుగా తీర్చిదిద్దారు.

7. *డాక్టర్ మారెళ్ళ శ్రీ రామకృష్ణ* ఎమ్.ఎస్.సి. పి.హెచ్.డి.

పృథ్వికి పైన ఉన్న 7 లోకాల్లోకి, దిగువ ఉన్న 7 లోకాల్లోకి యథేచ్ఛగా సంచరించగల్గిన సామర్థ్యం ఓం కార సాధన - ఓం కార సిద్ధి వలన వస్తుంది. ఓంకారమే లక్ష్యం - ఓం కారమే సాధన - ఓం కారమే సిద్ధి -

*ఓం మిత్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరన్మా మనుస్మరన్*

(భ॥ గీ॥ 8 - 13) - అనే గీతా వాక్య ప్రమాణంగా - మరియు -

*తస్య వాచకః ప్రణవః*

పతంజలి యోగ సూత్రాల ఆధారంగా,

" క్లీం " బీజ సాధన ద్వారా సమయ సద్వినియోగం చేసుకుంటూ.

" శ్రీం " బీజ సాధన ద్వారా ఉన్న వనరుల్ని సద్వినియోగం చేసుకుంటూ.

"హ్రీం " బీజ సాధన ద్వారా పరిణామక్రమంలో మన పాత్రను చక్కగా నిర్వహించాలనే దీక్షలనిస్తూ ,వాటితో పాటు తురీయమైన 'ఓం' కార సాధనను మూలాధారం నుంచీ ఆజ్ఞ , ఆజ్ఞ నుంచీ మూలాధారం వరకు చేస్తూ అంతఃకరణ సాధనలో 21 వ ఓంకారం బుద్ధిలో నిలిపి శరణాగతి చేస్తూ, నిశ్శబ్దంలోకి వెళ్తే - ఆ మహా శూన్యంలో నుండీ పరమశాంతి, దాని నుండీ అపారమైన జ్ఞానాన్ని, ఆ అద్భుతమైన జ్ఞానం నుండీ- క్రియాశీలత పొందాలనే సాధనను సమర్థ సద్గురు స్పర్శ

విధానాన్ని డాక్టర్॥ మారెళ్ళ శ్రీరామకృష్ణ మాస్టరుగారు మానవ జాతికి ఆగష్ట్ 15 -1999వ తేదీన అందించారు.

ఈ సం॥లోపల ఈ దీక్షా విధానాలు కనుక బహిర్గతం కాకపోతే సుమారు 24 కోట్ల సం॥ల వరకు మానవ జాతికి ఈ దీక్షలు లభ్యం కావు. కాలగర్భంలో కొట్టుకుపోతాయి. కేవలం మనలను ఉపాధిగా ఉంచుకొని ఈ విధానాలు మానవజాతికి అందించబడుతున్నాయి.

ఎంత అద్భుతమైనటువంటి అవకాశం అయాచితంగా మానవజాతికి లభ్యమైందో తెలిస్తే ఇంతటి అద్భుతమైన అవకాశం ఎలా ఉపయోగించుకోవాలో తెల్సినప్పుడు దానిని మనమందరం ఉపయోగించుకొని ఆచరించి మానవజాతి లక్ష్యం సాధించడానికి, భగవద్గీతకు దీక్షల విజ్ఞానాన్ని (Science of Initiations) కలిపి పూజ్యులు డాక్టర్॥శ్రీరామకృష్ణ M.Sc., Ph.D., గారు తమదైన శైలిలో, వినూత్నమైన పంథాలో అందించటం జరిగింది. భగవద్గీత కేవలం ఒక పారాయణ గ్రంథంగా మాత్రమే కాక అదొక అద్భుతమైన దీక్షల ప్రణాళికగా అందించటం జరిగింది.



# "క్లీం" బీజ సాధన

" క్లీం " బీజ సాధనః-

భగవద్గీత 1 నుంచి 6 అధ్యాయాల వరకు.

ఉపన్యసించిన తేదీలుః- 1-3-99 నుంచి 6-3-99 వరకు.

## విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | క్లీం బీజ సాధన - పరిచయము. | 23 |
| 2. | క్లీం బీజ సాధన అర్జున విషాదయోగం. | 58 |
| 3. | సంతులన - విజ్ఞానము - భక్తి. | 91 |
| 4. | ఆత్మ సంయమన యోగము. | 133 |
| 5. | మూలాధార, స్వాధిష్టాన చక్ర జాగరణ. | 168 |
| 6. | రుద్రగ్రంధి లక్షణాలు. | 187 |
| 7. | ఎంత వరకు బాధ్యతలు నిర్వర్తించాలి? | 205 |
| 8. | సంధి - మౌనం. | 226 |
| 9. | ఆధ్యాత్మిక పరిణామక్రమం. | 240 |
| 10. | ధ్యాన స్థితి రావటానికి ముందు మీరు ఆరు స్థితులు దాటాలి. | 263 |
| 11. | జపాలు- పూజలు దీక్షలకు మెట్లు మాత్రమే. | 283 |
| 12. | దీక్షా రహస్యం. | 314 |
| 13. | మౌన సాధన. | 383 |


*********



# క్లీం బీజ సాధన పరిచయము

ఓం ఓం ఓం

*గురుబ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః*
*గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః*
*అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరం*
*యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః*
*ఆయాతు వరదా దేవి అక్షరే బ్రహ్మ వాదినీ*
*గాయత్రీ ఛందసాం మాతా బ్రహ్మ యోనిర్ నమోస్తుతే!*
*ఓం భూర్భువః స్వః తత్స వితుర్వ రేణ్యం*
*భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్.*

### ఋషులు అంటే ?

భారతీయ ఆధ్యాత్మికత అనే పదంలో భారతీయ పదానికి అర్ధము. ఒక విశేష దేశానికి సంబంధించినటువంటి జ్ఞానమని కాదు. మొట్ట మొదట ఆ జ్ఞానాన్ని భారతీయులు గమనించారు అని మాత్రమే. న్యూటన్ గురుత్వాకర్షణ నియమము అంటే గురుత్వాకర్షణ నియమము న్యూటన్‌ది కాదు. ప్రకృతిలో ఉంది. కాని మొట్ట మొదట ఈ దేశకాల పరిస్థితులలో ఈ పీరియడ్‌లో దాన్ని న్యూటన్ గమనించాడు. కానీ న్యూటన్ కంటే ముందు కూడా చాలా మంది దాన్ని గమనించారు, మర్చిపోయారు.

నకాలేన మహతా యోగో నష్టః పరంతప॥ (భ॥ గీ॥ 4 -2)

అంటే ఈ ప్రపంచంలో ప్రతీ వస్తువు తన స్వరూపాన్ని మార్చుకుంటూ కాల గర్భంలో కల్సిపోతుంది. మళ్ళీ దాన్ని ఎవరో కనిపెడుతూ వుంటారు. ఇలా కనిపెట్టిన వాళ్ళనే ఋషులు అంటారు. అందుకని ఋషులను అపౌరుషేయ జ్ఞానానికి ద్రష్టలు అంటాం. గురుత్వాకర్షణ అనేది న్యూటన్ కనిపెట్టింది కాదు. న్యూటన్ దర్శించింది. ఆ దర్శించింది ఇది వరకు కూడా ఉంది. న్యూటన్ దాన్ని దర్శించకపోతే గురుత్వాకర్షణ శక్తి ఉండకపోవడం అంటూ ఏమీ ఉండదు. మళ్ళీ మర్చిపోతూ ఉంటాము కాలగర్భంలో. గురుత్వాకర్షణ శక్తి ఉండనే ఉంటుంది. అప్పుడు ఇంకోడెవడో దర్శిస్తూ ఉంటాడు. వాళ్ళు ద్రష్టలు మాత్రమే. అందుకే వాళ్ళను మంత్రద్రష్ట ఋషులు అంటారు.

## మంత్రమనగా

మంత్రమంటే ఏంటన్నమాట? పరాస్థితిలోంచి ఒక విశేషమైనటువంటి ప్రాకృతిక శక్తిని మీవద్దకు తెచ్చుకొనేటటువంటి అక్షర సముదాయము. ప్రతి అక్షరానికి విశేషమైనటువంటి మంత్ర శక్తి ఉంటుంది. (అక్షరం అంటే నశించనిది) ఆ అక్షర శక్తి లేకపోతే ఈనాడు సైన్స్‌లో చాలా పనులు మనం చేయలేము. ఎటొచ్చి ఆ అక్షర శక్తిని మంత్రాలని అనటం లేదు మనం. ఆ అక్షర శక్తిని ఫార్ములా అంటున్నాము, అంతే. $E = mc^2$ ఫార్ములా, అక్షరాల శక్తి అది. E అనే అక్షరము, M అనే అక్షరము C అనే అక్షరము, రెండు (2) అనేటటువంటి సంఖ్య కలిపి ఫార్ములా అయింది. (మంత్రము) ఈ అక్షర శక్తి ఎప్పుడు మీకు అర్థమవుతుంది? $E=mc^2$ లో E అనే అక్షరం శక్తిని సూచిస్తుంది. ఈ





శక్తి, ద్రవ్యరాశి x కాంతివేగము యొక్క వర్గమునకు సమానము. ఈ సమత్వాన్నే జగద్గురువు శ్రీకృష్ణుడు **సమత్వం యోగ ఉచ్యతే** ( భ॥ గీ॥ 2 - 48) గా తెలిపాడు .

## మంత్ర జపంలోని రహస్యం

యోగవిద్యను తెలుసుకోవాలంటే ప్రకృతిలో ఉన్నటువంటి రహస్యాలను తెలుసుకోవాలి. అంటే ఈ సమత్వం తెలియాలి. రెండు విశేషమైనటువంటి శక్తుల మధ్య ఉన్నటువంటి సమత్వం.అది మీరుమంత్ర జపం చేస్తున్నప్పుడు తెలుసుకోవలసినటువంటి రహస్యం. ఉత్తినే ఉచ్చారణ చేసుకుంటూ వెళ్ళిపోతే లాభం లేదు. దేంతో దాన్ని సమానం చేస్తున్నారు? దేంతో మీరు సమత్వాన్ని ఆశిస్తున్నారో దాన్ని నిరంతరం మననం, అధ్యయనం చెయ్యాలి.

## పిండాండ - బ్రహ్మాండ సమన్వయం

అంటే పిండాండాన్ని దేంతో సమానం చేస్తున్నాము? బ్రహ్మాండంతో సమానం చేస్తున్నాము. ఏమీ ఆశ్చర్యం లేదు. ఒకటి ఇక్కడ వేశాము (1), ఇటువైపు పదివేలు వేశాము సంఖ్య. సమానం చేయాలి. ఎలా సమానం చేస్తారు? ఒకటి X పదివేలు అని ఇటు వేశామనుకో. ఆ ఒకటి X పదివేలు గుణకారము (multiplication) చెయ్యగలిగితే పిండాండాన్ని దేంతోనైనా సమానం చెయ్యవచ్చు అన్నమాట. ఇది మర్చిపోతే పిండాండం, బ్రహ్మాండం అవ్వదు. అసంభవం అది. ఎందుకు అవుతుంది అట్లా? పిండాండం=బ్రహ్మాండం మతిలేనటువంటి మాట అది. కానీ ఫార్ములా ఏంటి?

## సమత్వం యోగ ఉచ్యతే

దాన్ని సమానం చెయ్యవచ్చు, ఎలా? 70 లక్షలు వేశావు. ఇక్కడ ఒకటి

ఉంది. 70 లక్షలతో సమానం చేయాలి దాన్ని. అంటే ఏం చేయాలి? ఒకటిని 70,00,000 పెట్టి హెచ్చు వేయగలగాలి. అంతేకదా! సమత్వం యోగ ఉచ్యతే అనే ఫార్ములా అది. ఫార్ములా మాట్లాడుకుంటూ దానంతట అదే సమానం అయిపోతుందా అంటే అవ్వదు. హెచ్చ వేయాలి. ఆ హెచ్చవేత ఎలా చేయాలీ అనేదే యోగ శాస్త్రం. ఆ సమత్వం ఎలా సృష్టించుకుంటాము? సమత్వం అంటే భగవంతుడిని మన స్థాయికి దింపుకోవటం కాదు, దింపలేము మనం. ఎలా దింపగలము? వందను ఒకటి ఎలా చేయగలం? చెయ్యొచ్చు. వంద భాగాలుగా చేస్తే, అంతేగా. కానీ వంద భాగాలుచేసినా ఆ ముక్కలన్నీ వంద ఒకట్లుగా వందలలో ఉన్నాయి.

### అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్

అనే మానసిక స్థితిలో కణము నుంచి బ్రహ్మాండం వరకు కూడా ఒకటే. ఆ చేతనత్వాన్ని మీరు పెంచుకుంటూ వెళ్ళాలి. ఒకదాని తర్వాత ఒకటి, ఒకదాని తర్వాత ఒకటి, ఒకదాని తర్వాత ఒకటి .........ఆ సర్వజ్ఞత్వం, సర్వ వ్యాపకత్వం, సర్వ సమర్థత్వం అనేటటువంటివి మొదటి మూడు లక్షణాలు. ఇంకా నాలుగు లక్షణాలు ఉన్నాయి. వాటి గురించి మనం చెప్పుకొనేటటువంటి అవగాహన లేదు. ఎంచేత? మనం త్రీ డైమన్షనల్ వరల్డ్‌లో జీవిస్తున్నాము. మన జీవితం ఏమంటారు? త్రీ డైమన్షన్ అంటే వెడల్పు, పొడుగు,ఎత్తు ఈ మూడే మనకు తెలుసు. మిగతావి తెలియవు మనకు. అందువలన దీన్ని మూడు గుణాలు కలిగినటువంటి ప్రకృతిగా, మూడు పరిణామాలుగావలసినటువంటి ప్రకృతిగా తెలిపారు. మూడు అనేటటువంటి పదం అందువల్ల వస్తోంది. దీన్నే నాలుగో డైమన్షన్, అయిదో డైమన్షన్ , ఆరో డైమన్షన్, ఏడో డైమన్షన్ వరకు సూర్య కిరణాల ద్వారా వెళ్ళవచ్చు. అలాగ ఎదగాలి.





### భారతీయ సంస్కృతి ప్రపంచానికి అందించిన జీవన విద్య

ఒకే సూర్య కిరణంలో ఏడు రంగులు ఉన్నాయని చెప్తున్నాం గదా! ఏడు రంగుల్లో మూడు రంగులు మాత్రమే పట్టుకోగలుగుతున్నారు. నాలుగవ రంగు ఒక విశేషమైనటువంటి జ్ఞాన సంపద కలవాళ్ళు పట్టుకుంటున్నారు. అదే భారతీయ సంస్కృతి, మిగతా దేశాలకి ప్రపంచానికి అందించినటువంటి ఒక సింపుల్ ఫ్యాక్ట్ ఆఫ్ లైఫ్. సూర్యుడిలోని ఏడు కిరణాలు పరిపూర్ణంగా పట్టుకోగలిగితే ఈ సోలార్ సిస్టమ్, అదిత్య హృదయాన్ని మీరు గమనించగలుగుతారు.

అదిత్య హృదయాన్ని అందుకు పారాయణ చెయ్యమంటాం. అంటే అదిత్య హృదయంలో ఈ రహస్యాలున్నాయి. ఆ ఆదిత్య హృదయం ఎక్కడ కూర్చబడింది? యుద్ధభూమిలో కూర్చబడింది. రామ, రావణ యుద్ధం జరుగుతున్నప్పుడు అగస్త్య మహర్షి ఆదిత్య హృదయాన్ని రాముడికి చెప్తాడు.

ఇమం వివస్వతే యోగం ప్రోక్తవా నహ మవ్యయమ్ ।
వివస్వాన్ మనవే ప్రాహ మను రిక్ష్వాకవే బ్రవీత్ ॥ (భ॥గీ॥ 4- 1 )

అర్థం:- శ్రీ భగవానుడు: వినాశం లేని ఈ యోగం నేను పూర్వం సూర్యుడికి ఉపదేశించాను. సూర్యుడు మనువుకు, మనువు ఇక్ష్వాకుడుకీ బోధించారు.

అని శ్రీకృష్ణుడు కురుక్షేత్ర యుద్ధ రంగంలో అర్జునుడికి చెప్పాడు. కౌరవులు, పాండవులు ఇద్దరు కురువంశీయులేగా. అంచేత వాళ్ళు కొట్టుకుంటోన్నప్పుడు మళ్ళీ ఇమం విమన్వతే యోగం . ఈ సూర్య విద్యని చెప్తున్నాను అంటాడు. అంచేత తిరిగి తిరిగి మీరు నేర్చుకోవలసి నటువంటి యోగవిద్య మళ్ళీ ఎక్కడకొస్తూ ఉంటుంది? సూర్యునిలోకే వస్తుంది. మీరు సూర్యుణ్ణి పట్టుకోండి. అదే గాయత్రీ మంత్రం. దాని

అధిదేవత మళ్ళా సూర్యుడే. దేవత అంటే ఆ పదాన్ని ఒక ప్రాకృతిక శక్తిగా మీరు అర్థం చేసుకోండి. మనం చివరికి తిరిగి తిరిగి సూర్యుడు వద్దకే వస్తాం. అంటే ఈక్వేషన్ ఎక్కడ వేసుకోవాలి మీరు? మీకు సూర్యుడికి, ఈక్వేషన్ వేసుకోవాలి.

ఈ మౌలికమైనటువంటి విషయాన్ని ఎప్పుడూ మరచిపోకూడదు. మళ్ళా అనుగ్రహ మాలామంత్రం చేస్తూ ఉన్నా, భగవద్గీతను చదువు కుంటూన్నా మనము సూర్యుణ్ణి మరచిపోకూడదు, మరచిపోకండి. అందుకని మళ్ళా గుర్తు చెయ్యాల్సి వస్తోంది.

**మీరు ఏమి చేసినా అది సూర్యుడే. సూర్యుడి నుంచే అన్నీ వస్తున్నాయి. సూర్యుడిలోకే అన్ని లయమయిపోతున్నాయి. సూర్యుణ్ణి దాటి వెళ్ళలేం, ప్రస్తుతం. వెళ్ళవచ్చేమో! ఏదో ఉందేమో! అంటే నీకు, నాకు ఏం లాభం? ముందు సూర్యుణ్ణి పట్టుకోండి. అంచేత వేద విజ్ఞానం ఈజ్ ఈక్వల్ టు సూర్య విజ్ఞానం.**

విష్ణువు యొక్క ఇరవై నాలుగు పేర్లతో సంధ్యావందనంలో ఆచమనం చేస్తాం. ఆ ఇరవై నాలుగు పేర్లు వేదాలలో సూర్యుడికిచ్చినటువంటి పేర్లే. ప్రొద్దున్నే ఉదయిస్తున్న సూర్యునికి బ్రహ్మ అని, మధ్యాహ్నం ఉన్న సూర్యునికి విష్ణువని, సాయంత్రం అస్తమిస్తున్న సూర్యునికి రుద్రుడు అని పేరు వేదాలలో ఉంది. రకరకాల పన్లకి రకరకాలైనటు వంటి పేర్లు పెట్టుకుంటూ ఉంటాం అదే శక్తికి. ఎలాగైతే పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఇంట్లో ఉన్నప్పుడు తండ్రి, అన్న, తమ్ముడు, భర్త. బయట వాళ్ళకి పోలీస్ ఇన్‌స్పెక్టర్. కానిస్టేబుల్‌కి వాళ్ళ ఆఫీసర్. సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కి సబార్డినేట్. వ్యక్తి వాడే.





అదే సూర్యుడు రకరకాలైనటువంటి రూపాలని ఎలా ధరిస్తున్నాడో ముందు మీ శరీరంలో పట్టుకోండి. మీ శరీరంలో దాన్ని పట్టుకోగలగాలి. వైద్యుడున్నాడు, వాడేం చేస్తాడు? మానవ శరీరంలో ఉన్నటువంటి అస్థికలెలా ఉన్నాయి? రక్తప్రసరణ ఎలా ఉంది? హృదయం ఎలా ఉంది? ఇవన్నీ పట్టుకుంటున్నాడు. పట్టుకున్న తరువాత ఏం చెయ్యగలుగుతున్నాడు?

సంపూర్ణ సృష్టిలో మానవ శరీరధారి ఎవరున్నా వాడికి బాధా నివృత్తి చెయ్యగలుగుతున్నాడు. అంతేగా వాడు చేసేది. ఇంతమంది శరీరాల దగ్గరికి వెళ్ళి వాడి శరీరం ఇలా ఉంది, వీడి శరీరం ఇలా ఉంది అంటే అసలు వాడికి ఈ జన్మ సరిపోదు వైద్యం నేర్చుకోవడానికి. ఏం పట్టుకోగలుగుతున్నాడు? ఆ శరీరాలన్నింటిలోకి కూడా కామన్‌గా ఉన్నటువంటి, ఆధారభూతంగా ఉన్నటువంటి భౌతిక శరీరము యొక్క నిర్మాణాన్ని పట్టుకున్నాడు. భౌతిక శరీరము యొక్క నిర్మాణాన్ని పట్టుకున్నటువంటి వ్యక్తి మనకి భగవంతుడితో సమానమేగా! డాక్టర్లు డబ్బు తింటున్నారు, అది తింటున్నారు అంటాం. ఎందుకసలు ఈ మాటలన్నీ. నీకు తలనొప్పి వస్తే ఆ డబ్బు తింటున్నవాళ్ళ దగ్గరకే వెళ్ళాలి? నువ్వెన్ని తిట్టుకున్నా. అంతేగా. అందరం డాక్టర్లని తిట్టుకునేవాళ్ళమేగా. కాని కాస్త మీకు బాధ వస్తే ఎక్కడికి వెళుతున్నారు? అక్కడికే వెళ్తారు చచ్చినట్టు. ఎంచేత?జ్ఞానం ఉంది కనుక. అంతేనా?

అలాగే మిగతా నాలుగు శరీరాల జ్ఞానాలు మీకు ఉన్నాయనుకోండి. సేమ్ లాజిక్. భౌతిక శరీరంలో సంపూర్ణమైనటువంటి జ్ఞానం ఎలా అయితే వైద్యుడికి ఉందో, అలాగే యోగులకు ఇతర శరీరాల జ్ఞానం ఉంటుంది. ప్రాణమయ కోశం యొక్క నిర్మాణం

అందరికి ఒకేలాగా ఉంటుంది కదా. మనోమయ కోశ నిర్మాణం అందరిదీ ఒకేలాగ ఉంటుంది కదా! విజ్ఞానమయ కోశ నిర్మాణం అందరికీ ఒకేలాగ ఉంటుందిగా! ఆనందమయ కోశ నిర్మాణం అందరిదీ ఒకేలాగ ఉంటుంది కదా. ఎంచేతనంటే అవి కోశాలు గనుక. ఇమ్మీడియట్‌గా ప్రశ్న పరంపర ఉదయిస్తుంది. ఏమని? మనుషులు ఒకేలా ఉన్నా మనుష్యులలో రకరకాల కోరికలు ఉన్నాయి. ఎప్పుడు వాడు ఏం చేస్తాడో వాడికే తెలియదు. ఎవడిది వాడికే తెలియదుగా. వాడు ఎప్పుడు ఏ మూడ్‌లో ఏం చేసేస్తాడో తెలీదు. అంతా ఒకేలాగ ఎందుకుంటుంది? .

మానవ శరీరంలో రంగులు, రుచులు, ముక్కు పొడుగు, హైట్‌లు ఒకేలాగ ఉన్నాయా? ఏ ఒక్క మనిషిది, ఎనిమిద వందల కోట్లలో ఒకేలాగ లేదు. చూడండి ఒకేలాగ ఉన్నాయా? కాని ఆధారభూతమైన టువంటి తథ్యం ఒకేలాగ ఉంది. ఎనిమిది వందల కేజీల బరువున్నటు వంటి మనిషైనా, అప్పుడే పుట్టినటువంటి బిడ్డైనా విధానంలో మార్పు లేదు. మందుల్లో మార్పు లేదు. ఎటొచ్చి డోసేజ్ తగ్గిస్తాం. వెయిట్ తగ్గింది కనుక డోస్ తగ్గిస్తాం. కాని మందదే. పారసిటమాల్ వేస్తాం జ్వరం వస్తే. పెద్దలకి 500ఎమ్.జి వేస్తే, పిల్లలకి పెడియాట్రిక్ డోస్ వేస్తాం. ఇంకా డోస్ తగ్గిస్తాం కదా! ప్రాణమయ కోశానికి అంతే అనేది ఎందుకర్థం కావట్లేదు మనకి? మనోమయ కోశానికి కూడా అంతే. విజ్ఞానమయ కోశానికి కూడా అంతే. ఆనందమయ కోశానికి అంతే. మీరు ఇది పట్టుకోండి.

సాధనలో మీరు కళ్ళు మూసుకుని కూర్చుంటారు. ఏం చెయ్య మంటున్నాం కళ్ళు మూసుకు కూర్చుని! మామూలుగా మీరు ఇంగ్లీషు





చదువుకోవాలి అనుకోండి మీరేం చెయ్యాలి? మేం పచార్లు చేస్తూ క్రికెట్ ఆడతాం, వంట చేస్తూ ఇంగ్లీష్ చదువుతాం అంటే వస్తుందా? కాలేజ్‌కి వెళ్తాం. స్కూల్‌కి వెళతాం బల్ల మీద కూర్చుంటాం. అంతే. నోరు మూసుకొని మరి కూర్చుంటాం. ఎవరన్నా లాస్ట్ బెంచ్‌లో మాట్లాడుతూ ఉంటే ఏమంటాను? లాస్ట్ బెంచెస్ అంటాను. వాళ్ళు మాట్లాడటం మానేస్తారు. వాళ్ళతో చెప్తూంటాను నేను మిమ్మల్ని ఏం అనలేదయ్యా బాబు. మిమ్మల్ననే ధైర్యం నాకు లేదు. లాస్ట్ బెంచెస్ అన్నాన్నేను. మిమ్మల్నెక్కడ అనగలను. నేను ఆ కఱ్ఱ ముక్కనన్నాను అంటా. కాని లాస్ట్ బెంచెస్ అని కఱ్ఱముక్కలనన్నానా?కాదు గదా! ఎవరిన్నాను? దాని మీద కూర్చునున్నటువంటి వ్యక్తులనన్నాను. ఇది అర్థం చేసుకోండి మీరు.

మామూలు క్లాస్‌రూమ్‌లోనే మౌనంగా ఉంటే గాని చెప్పిన పాఠం అర్థం అవ్వదు గదా? మరి అదే మౌనం ఇక్కడ ఎందుకు పాటించలేక పోతున్నాం మనం? పాటించటం అంటే ఇప్పుడు నా మాటలు వింటున్నారు. మీకు అర్థం అవుతోంది. అర్థమయ్యాక అల్లుకోవాలి మీరు దీన్ని కళ్ళు మూసుకుని. అన్ని విషయాలు నేనెక్కడ చెప్పగలను మీకు? మీ ఉద్దేశం ఏమిటీ? మెడికల్ కాలేజ్‌లో, ఒక్క హార్ట్ ఎలా పనిచేస్తుందో వాళ్ళు నిజంగా ప్రతీ విషయంలో చెప్పగలరా? డాక్టరు కోర్స్‌కి పది పదిహేను సంవత్సరాలు పడుతుంది. ప్రతి విషయం చెప్పడు. కొన్ని ఎలా చదువుకోవాలో, ఎలా చేసుకోవాలో చెప్తాడు. చెప్పేది విని మీరల్లుకోవాలి. ప్రపంచంలో ఉన్నటువంటి రోగాలన్నీ ఏ రోగం వస్తుందో, ఎంత బరువున్న మనిషికొస్తుందో, వస్తే ఏం చెయ్యాలో అన్నది చెప్తాడా? అలాగే ఇక్కడ చెప్పబడుతున్నటువంటి ప్రతీ విషయం దేని

గురించి చెప్తుంది? సూర్య కిరణాల గురించి చెప్తుంది. అది మరిచిపోకండి మీరు. మీ లక్ష్యం ఏమిటంటే, మీ సాధనకు ఉద్దేశ్యం ఏంటంటే, సూర్యకిరణా లతో దానికి లింక్ ఏంటి? ఎలా లింక్ ఉంది అన్నది తెలుసుకోవాలి. లింక్ ఉంది అన్నది మనకి చాలా స్పష్టంగా తెలుస్తోంది. సూర్యుడు, నీరు లేకపోతే జీవం లేదు. ప్రాణం ఉద్భవించదు. సూర్యుడుండాల్సిందే. నీరు ఉండాల్సిందే.

సూర్య కిరణాలు నిరంతరం మన చుట్టూరా ఉంటాయి. నీరుని మనం కలశంలో పెట్టుకుంటాం. గ్లాసులో పెట్టుకుంటాం. ఆచమనం అంటాం. కుండీల చుట్టూ పోస్తుంటాం. రకరకాలుగా నీటిని ఉపయోగించుకుంటూ ఉంటాం. అంతా బాగానే ఉంది. ఎంత నీటిని ఉపయోగించుకోవాలి? నీటిని ఎలా ఉపయోగించుకోవాలి? ఆ విధమైనటువంటి ఆలోచనా ధోరణి మీకు రావాలి.

అక్కడ యజ్ఞ కుండం పెట్టాం. 27 జ్యోతులు వెలిగించమంటున్నాం. ఒకసారి తొమ్మిది జ్యోతులు వెలిగించమంటున్నారు మాష్టారు. ఏ లాజిక్‌తో వెలిగించమంటున్నారు? కారణం ఏంటి? ఎందుకు చెప్తున్నారలాగా? ఏదో కారణం ఉండాలి కదా! అది మీరు అర్థం చేసుకోండి. దానికి ఇక్కడ ఈ క్లాసులో ముఖ్యంగా ఇన్ని విషయాలు నేను చెప్పుకుంటూ పోతున్నా. మీరు ఆధారం ఎత్తేస్తారనుకోండి, ఎంత గొప్ప విషయాలు చెప్పినా మీకు ఉపయోగపడదు. ఆధారం తెలిస్తే మీరు కూడా ఈ విషయాలు చెప్పగలుగుతారు. ఇలా ఎందుకు చెయ్యకూడదు మాష్టారు అంటారు విషయం అర్థం అయితే. విషయం ఏంటి? ఆధ్యాత్మిక జగత్తులో దీక్ష అనేది ఒక అత్యంత ఆధారభూతమైన ప్రక్రియ.





# దీక్ష అంటే

ఆధ్యాత్మిక జగత్తులో దీక్ష అనేది ఒక ప్రక్రియ. నిత్య జీవితంలో కూడా ఈ నవల పూర్తి చేస్తే కాని నేను బైటకు రాను అనే దీక్ష తీసుకుంటాం కదా తెలియకుండా! కాని దానికి పేరేం పెడతాం. అదే రైలుకు టైమ్ అయిపోయిందనుకోండి. నవల చదువుతూ కూర్చుంటామా? మన...... దీక్ష పోతుంది. మీకు భావం అర్థమవుతోంది కదా! అంచేత దీక్ష అనేది ఒక విశేషమైనటువంటి పనిని, ఒక విశేషమైన దృష్టితో, ఒక విశేషమైనటువంటి కాల ప్రమాణంలో పూర్తి చెయ్యటం. అంతకంటే ఇంకేం లేదు. బి.యస్.సి ఎన్నేళ్ళు చదవాలి? మూడేళ్ళు చదవాలి. నైన్త్ క్లాస్, టెన్త్ క్లాస్, ఎయిత్ క్లాస్ ఎన్నేళ్ళు చదవాలి? ఒక సంవత్సరము చదవాలి. ఇంజనీరింగ్ కోర్స్ ఎన్నేళ్ళు చదవాలి? ఐదేళ్ళు చదవాలి, మెడిసిన్ ఐదేళ్ళు చదివితే చాలా? ఇంకో దీక్ష ఉంది, దానికి ఎటాచ్‌డ్‌గా అర్నెర్ల పాటు ఒక మెడికల్ హాస్పిటల్‌లో హౌస్ సర్జన్ చెయ్యాలి. ఇవన్నీ దీక్షలే.

ఇక్కడ మీరేం దీక్ష తీసుకున్నారు? ఆ దీక్ష యొక్క అవగాహన మీకు వస్తోందా? ఏంటి దీక్ష అంటే, చెప్పాను కదా! **నియమిత కాలంలో, నియమిత విధానంలో, నియమిత లక్ష్యాన్ని పూర్తి చెయ్యటం.** సిలబస్ పూర్తి చేశావా లేదా? చెప్పగలిగావా లేదా? అదంతా మేం ఆలోచించం కదా? సంవత్సరం అయిపోయింది. పరీక్ష పెట్టేయ్యాల్సిందే. పరీక్ష పెట్టేసాక వాడికి ఆ డిగ్రీ ఇచ్చెయ్యాల్సిందే. బి.యస్.సిలో కాని, ఎమ్.ఎస్.సిలో కాని, మీ ఉద్దేశ్యం ఏంటి? ప్రపంచంలో ఉన్నటువంటి పుస్తకాలన్నీ చెప్పెయ్య గలమనా మేము? ఎమ్.ఎ. ఇంగ్లీషు చెప్తాం అంటే ప్రపంచంలో ఉన్న విషయాలన్నీ, ఇంగ్లీష్ పుస్తకాలన్నీ తీసుకొచ్చి

వాడి నెత్తి మీద పెట్టామనుకోండి మేము. చదవలేడు వాడు. ఏం చేస్తాం ఆ రెండేళ్ళలో? ఇంగ్లీష్ భాషలో ఉన్నటువంటి మెళుకువలు, ఇంగ్లీష్ భాషలో ఉండేటటువంటి డ్రామాలు, ఇంగ్లీష్ భాషను ఉపయోగించి చేసేటటువంటి రచనలను వీడికి పనికొచ్చేవి, సమాజానికి పనికొచ్చేవి లేకపోతే ఆ రచనలో ఉన్నటువంటి సర్వోత్కృష్టతను తెలియజేసేవి చెప్పేసి, మీకు ఈ విషయంలో మాష్టరీ వచ్చేసింది అంటాం.

ఎమ్.ఎ అంటే మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్, మాస్టర్ ఆఫ్ ఇంగ్లీష్ అని కదా చెప్తున్నాం మనం. ఆ రెండేళ్ళలో చదివినటువంటి చదువు అంతే. కాని ఒకటవ క్లాసు నుండి 18 ఏళ్ళపాటు చదివిన బ్యాక్‌గ్రౌండ్ ఈ ఎమ్.ఎ కోర్సుకు ముందర వాడికి ఉంది. ఈ పద్దెనిమిదేళ్ళు వాడు దీక్షగా చదివిన దాంట్లో ఇంగ్లీష్ భాషలో పబ్లిష్ అయినటువంటి ఎన్ని పుస్తకాలు వాడు చదవగలడు? రాత్రి పగలు వాడు చదువుతున్నాడు తిండి మానేసి అయినా అన్నీ చదవలేడుగా? కాని ఏ శక్తి వచ్చింది వాడికి? ఇంగ్లీష్ భాషలో భూత,భవిష్యత్, వర్తమాన కాలాలలో ఏ పుస్తకం అచ్చయినా వాడు చదవగలడు, అర్థం చేసుకోగలడు. ఇంకోళ్ళకి చెప్పగలడు. అంచేత మాస్టర్ అయ్యాడు.

ఆధ్యాత్మిక జగత్తులో మరి మీకది రావాలి కదా! ఒక కాల ప్రమాణంలో ఎలా వస్తుంది? ఏ భావనతో వస్తుంది అది? ఏ విధంగా వస్తుంది? సిలబస్ మనకి లేక, సబ్జక్ట్ మనకి లేక. మళ్ళీ మళ్ళీ మీరు సబ్జక్ట్‌ని మరచిపోతారు. మళ్ళీ మళ్ళీ మీరు కర్మకాండ చేస్తూ కూర్చుంటారు. ఇటు నుంచి అటు, అటు నుంచి ఇటు తిప్పుకుంటూ కూర్చుంటారు. కాని చెప్తున్నటువంటి అసలు విషయాన్ని గమనించుకోరు.





## సూర్య విజ్ఞానము - ధ్యాన పద్ధతి

ఎప్పుడు మనము మాల పట్టుకు కూర్చున్నా, యజ్ఞం ముందు కూర్చున్నా, దేవాలయానికి వెళ్ళినా, చర్చిలోకి వెళ్ళినా, గురుద్వారంలోకి వెళ్ళినా, ఆధ్యాత్మికత అనే పేరుతో ఏ పని చేసినా మనం సూర్య విజ్ఞానాన్నే పట్టుకుంటాం. సూర్యుడి యొక్క కిరణాలనే పట్టుకుంటాం. ఇప్పుడు సైన్స్ ఒప్పుకుంటోంది మేమదే చేస్తున్నాం అని. బోటనీ చదువుతున్నాం.సూర్యకిరణాలు లేకపోతే బోటనీ లేదు. జువాలజీ చదువుతున్నాం. సెల్ స్ట్రక్చర్ చదువుతున్నాం జువాలజీలో. సూర్య కిరణాలు లేకపోతే సెల్స్ లేవు.సూర్యుడు లేనిదే బయోకెమిస్ట్రీ లేదు. పదార్థం లేదు. ఏమీ లేదు. దాన్ని ఒప్పేసుకున్నారు సైంటిస్ట్‌లు.

కాని మన ఋషులు మొట్టమొదట దాన్నే పట్టుకున్నారు ఇమం వివస్వతే యోగం ప్రోక్తవాన్ అహం అవ్యయమ్. రామ రావణ యుద్ధం జరిగినా, మహాభారత యుద్ధం జరిగినా ఆధారం సూర్యుడే. రామ రావణ యుద్ధానికి, మహాభారత యుద్ధానికి, సూర్య విజ్ఞానానికి సంబంధం ఏంటి? ఆ ప్రశ్న రావాలిగా మనకి. మరి ఆ ప్రశ్న మీకు రాలేదంటే ఇంతవరకు నేను మీకు చెప్పిన ఘోష మీకర్థం కాలేదు. ఎవడో రాముడు, ఎవడో రావణాసురుడు కొట్టుకుంటున్నారు. ఏ త్రేతాయుగంలోనో కొట్టుకున్నారు వాళ్ళు. ఇప్పుడెందుకు మీరు వాళ్ళ గురించి చదవడం పిచ్చివాళ్ళలాగ. ఇప్పుడు ఆ రాక్షసులున్నారా? ఆ రావణాసురుడున్నాడా? ఆ యుగం ఉందా? ఆ కోతుల్లో ఆ శక్తి ఏది? రాయి నీళ్ళల్లో పడేస్తే తేలేదట, ఏది తేల్చు - చూస్తాను ఓ చిన్న రాయిముక్కని.

మరి ఎలా? కాని అక్కడ ఉన్నటువంటి సూర్య విజ్ఞానంతో లింక్ చూసుకుంటే సంపూర్ణ సృష్టిలో ఒకే సూర్యుడి గురించి చెప్పబడుతున్నప్పుడు, సూర్య విజ్ఞానాన్ని నేర్చుకుంటున్నప్పుడు, రామ రావణ యుద్ధం జరిగినా సూర్యుడిలోంచే శక్తి రావాలి. మహాభారత యుద్ధం జరిగినా సూర్యుడిలోంచే శక్తి రావాలి. ఎంచేత? అన్ని శక్తులకు మూలకేంద్రం సూర్యుడే కనుక. ఎక్కువ శక్తి మనకి ఎప్పుడు కావాలి? యుద్ధం జరుగుతున్నప్పుడు. మామూలుగా ఉన్నప్పుడు శక్తెందుకు? మామూలుగా ఉన్నప్పుడు శక్తి అఖ్ఖర్లేదుగా. పరీక్ష రోజుల్లోన్నే సడన్‌గా చదువుకోవాలని బుద్ధి పుట్టేస్తుంది పిల్లలకి. తల్లి తండ్రులు కూడా చదవకుండా నువ్వు తిరుగుతున్నావని తిడ్తారు. ఎందుకు ముందు నుంచీ తిట్టరో నాకు తెలియదు. ఒకటో క్లాసు నుంచి ముందే తిడ్తూ ఉంటుంటే పరీక్ష రోజుల్లో చదువుకో అని చెప్పఖ్ఖర్లేదు. అప్పుడు చెప్పరు. పరీక్ష రోజుల్లో చెప్తారు. అంటే ఏంటి? మనం ఎక్స్ట్రా శక్తి ఎప్పుడు ఉపయోగిస్తాం. పరీక్ష రోజుల్లో ఉపయోగిస్తాం.

కనుక రామ రావణ యుద్ధం లాంటి మహాద్భుతమైనటువంటి, ప్రపంచాన్నే మార్చేసేటటువంటి పరిస్థితులు తేవాలంటే ఆదిత్య హృదయం తెలియాలి మీకు. మేం ఆదిత్య హృదయం చదివేస్తున్నాం మాష్టారు. చదవండి. ఆదిత్య హృదయం - సూర్యుడి యొక్క హృదయం. ఇటీజ్ ద హార్ట్ ఆఫ్ ధ సన్. దాని పేరది. అసలు ఆదిత్య హృదయం మనకి గుర్తు రాదు. ఆదిత్యుడు గుర్తొస్తాడు. సంపూర్ణ సృష్టికి ఒకే ఒక లింక్ సూర్యుడు. సూర్యుడక్కడ పోయాడో ఇక్కడ మనం పోయాం. గ్యారంటీగా పోతాం. సంపూర్ణ సృష్టి పోతుంది. సైన్సే ఒప్పుకుంటోందిగా. ఏదో ఒక కారణం వల్ల రేపొద్దున సూర్యుడు ఠప్ అన్నాడనుకోండి. సూర్యుడికే హార్ట్ ఎటాక్ వచ్చిందనుకోండి. ఆదిత్య





హృదయం అంటే సూర్యుడికి హృదయం ఉన్నట్లే కదా! హృదయం ఉంటే ఎటాక్ రావచ్చు కదా! అప్పుడు మనమేం అవుతాం? గ్యారంటీగా మనం ఉండం. ఆ ఒక్క సూర్యుని వల్ల, ఆ ఒక్క శక్తి వల్ల, మనందరి మనుగడ ఉంది.అంచేత తెలివైన వాళ్ళు, సైంటిస్ట్‌లు, అందరూ కూడా సూర్య శక్తికే యూనిఫైడ్ ఫీల్డ్ థియరీ అని ఇప్పుడు ఒక పెద్ద నినాదాన్ని ఇచ్చారు.

## ఏఒక్కటి పట్టుకుంటే అన్నీ తెలుస్తాయో

## అక్కడకెళుతున్నారు వాళ్ళు.

వేదాలలో ఉపనిషత్తులలో ఋషులా ప్రశ్న అడిగితే మాత్రం మనకి నవ్వొస్తుంది. శ్వేతకేతు అనుకుంటా తండ్రి దగ్గరకు వస్తాడు. యూనివర్సిటి ఎడ్యుకేషన్ ముగించుకొని, ఆ కాలపు యూనివర్సిటి ఎడ్యుకేషన్ గురుకులాలలో ఉండేది. ఆ గురు కులాలలో ఉన్నటువంటి ఆ ఎడ్యుకేషన్ చదివి వస్తే 'ఏమయ్యా ఏం చదివావు' అని తండ్రి అడిగితే, శ్వేతకేతు తాను చదివినవన్నీ చెప్పుకొస్తాడు. సరే చాలా బాగా చదివావు కాని ఏ ఒక్కటి చదువుకుంటే అంతా వస్తుందో చెప్పాడా మీ గురువు? అని తండ్రి అడుగుతాడు. లేదు అంటాడు శ్వేతకేతు.

*యేనా శ్రుతం శ్రుతం భవత్య మతం మత మవిజ్ఞాతం ।*
*విజ్ఞాత మితి కథం ను భగవస్స ఆదేశో భవతీతి ॥*

(ఛాందోగ్యోపనిషత్ 6 - 13 )

అర్థం :- ఏ జ్ఞానముతో సర్వాంతర్యామి వినబడుచున్నది. తర్కించుటకు వీలుకానిది, తర్కము చేయబడుచున్నది. ఏది తెల్సిన పిదప ఇంకా ఏమియు తెల్సికొన నవసరము లేదో. అట్టి ( తత్వము) మీ గురుదేవుల వలన అభ్యసించియున్నావా? అని తండ్రి

శ్వేతకేతుని అడిగెను.

ఆ ఒక్కటి తెలిస్తే సూర్య శక్తిని ఉపయోగించుకునే నియమాలు మీకు తెలుస్తాయి. సూర్యుడి చుట్టూ తిరుగుతున్నటువంటి గ్రహాల గూర్చి మీకు తెలుస్తుంది. సూర్యుడి చుట్టూ తిరుగుతున్నటువంటి మన భూమి మీద ఎలాంటి పరిస్థితి ఏర్పడుతోందో మనకి తెలుస్తుంది. కాని ఇక్కడ కూడా మనం గందరగోళం పడిపోతున్నాం? సూర్యుడు మనల్ని మాత్రమే ప్రభావితం చేస్తాడు అని. మళ్ళా ఎంత అహంకారమో? మన కోసమే పాపం సూర్యుడు చేతులు కట్టుకుని ఎస్ సర్ మీకు సూర్యోదయం అవ్వాలా - అంటే పాపం ఆయన ఉదయించేస్తాడు.

కాదు కదా! మరి ఆ గ్రహాలను ఎవరు సృష్టించారు? సూర్యుని చుట్టూ తిరుగుతున్నటువంటి గ్రహాల్ని సూర్యుడే సృష్టించాడు. సూర్యుడు ముందు గ్రహాల్ని సృష్టించుకుని, గ్రహాలు సృష్టించిన తరువాత భూమిని సృష్టించాడు. భూమి మళ్ళా ఒక అగ్ని గోళంలా మండుతూ ఉండేది మొదట్లో. కాని వేదాలలో అగ్నిసూక్తం వస్తే మనకి నవ్వొస్తుంది. కాని సైంటిస్టులు మాత్రం భూమి అంతా ముందు ఒక మండుతున్నటువంటి అగ్ని గోళం అంటే మనకి నవ్వు రాదు. మన మూర్ఖత్వం అదే. సైంటిస్టులు ఏది చెబితే అది రైట్. వాళ్ళు ఏదైనా చెప్పెయ్యవచ్చు.

కాని ఋషులంత స్పష్టంగా వేదాలలో, "ముందు అగ్ని మాత్రమే ఉన్నది", అంటే మనం పట్టించుకోము. వేదాలు మొత్తంలో అగ్నికి సంబంధించి నటువంటి చాలా సూక్తాలున్నాయి. ఋగ్వేదమైతే అసలు మెయిన్‌గా అగ్ని సూక్తముతో మొదలువుతుంది. సృష్టి ఎలా మొదలయింది సూర్యుడి నుండి చంద్రుడు, చంద్రుడి నుంచి అగ్ని, అగ్ని యొక్క గోళం నుంచి సృష్టి ఎలా ఏర్పడిందో చెప్తూ ఉంటే అక్కడ మనం దృష్టి ప్రసరించక ఋషులు ఏం చెప్తున్నారో తెలియనటువంటి





సైంటిస్టులు చెప్పేది వింటామంటే, అంత అద్భుతమైనటువంటి వారసత్వం పెట్టుకొని ఏం చేస్తున్నాం మనం. మన ఖర్మ అంతే! ఇంత స్పష్టంగా చెప్తున్నారు వాళ్ళు వేదాలలో. అగ్నిగోళం ఉండేది ముందు. **అగ్ని అంటేనే అర్థము ముందువుండి నడిపించేది అని.** ఇప్పుడు సైంటిస్టులూ అదే చెప్తారుగా భూమి లేదు ముందు అని. భూమి ఒక మండుతోన్నటువంటి గోళము. అక్కడ నుంచి ఉద్భవించింది.

అదే యజ్ఞంలో మనం నేర్చుకుంటున్నాం. మనం యజ్ఞాలు 1980 నుంచి రెండువేల సంవత్సరములు వరకు చేసాం. ఇరవై ఏళ్ళు చేసినటువంటి యజ్ఞాలు అద్భుతమైనటువంటి, మాస్టర్స్ కోర్స్ అన్నమాట. మీకు ఎమ్.ఎ డిగ్రీ ఇచ్చెయ్యాలి యజ్ఞ విద్యలో. భావం అర్థమవుతోంది కదా. ఇన్నాళ్ళు మీరు చేసింది వేస్ట్ కాదు. అది గుర్తుంచుకోండి. ఒకటో క్లాస్ చదువుతున్నప్పుడు నేర్చుకునే ఎ,బి,సి,డిలు మారవు. ఎ,బి,సి,డిలు మారిపోతే కొంపలంటుకుంటాయి. అంచేత ఫండమెంటల్స్‌లో మీకు పూర్తి అవగాహన వచ్చింది. కర్మకాండ మీద మీకు పూర్తి అధికారం వచ్చింది. ఇంక మీరిప్పుడు ఏం నేర్చుకోవాలి? కర్మకాండకి, సూర్యుడికి మధ్యనున్న లింక్.

ప్రతిచోట ప్రతి అడుగు మీరు వేస్తూ ఉంటే సూర్యుడితో లింక్ వస్తూ ఉండాలి. కాని సూర్యుణ్ణి డైరక్ట్‌గా మీరు పట్టుకోలేరు. మండిపోతూ ఉంటాడు కదా! స్వయం ప్రకాశకుడు గదా! అంచేత సూర్యుడి యొక్క శక్తి ఇంకో రెండు ప్రవాహాలుగా వస్తూ ఉంటుంది. ఒకటి రిఫ్లెక్టెడ్ సోర్స్. పరావర్తనం చెందినటువంటిది. చంద్రుడి మీద పడి మళ్ళా రిఫ్లెక్ట్ అవుతుంది. ఆ రిఫ్లెక్షన్ కూడా ఎన్ని రకాలుగా ఉండవచ్చు? పదహారు రకాలుగానే. అమావాస్య నుంచి పూర్ణిమ వరకు. ఎదురెదురుగా ఉన్నప్పుడు 180 డిగ్రీల కోణం ఉన్నప్పుడు, పూర్ణిమ అంటాం. మొత్తం 180 డిగ్రీలు

ఉపప్రాణాలు, మన శరీరంలో ఎక్కడున్నాయి , అని ఎప్పుడైనా ఆలోచిస్తున్నామా? ఆలోచించకపోతే ఆ వేదవిద్యలోకి ఎలా వెళతాం మనం? దాని తర్వాత మనోమయ కోశానికి వెళతాం. మనస్సు ఏడు రకాలుగా మాత్రమే ఉంటుంది. ఎనిమిదో రకమైనటువంటి మనస్సు లేదు. పెద్ద పెద్ద డీటైల్స్ ఏమీ అఖ్ఖర్లేదు. మీరు పైకి ఎక్కుతోన్న కొద్దీ సబ్జక్ట్స్ తగ్గుతాయి. టెన్త్ క్లాసు వరకు చాలా సబ్జక్ట్స్ చదవాల్సి ఉంటుంది. ఇంటర్మీడియట్ వచ్చేసరికి అయిదు సబ్జక్ట్సే. బి.యస్.సి కొచ్చేసరికి మెయిన్‌గా మూడే. ఎమ్.యస్.సి కొచ్చేసరికి ఒకటే సబ్జక్ట్. అంచేత మీరు భౌతిక జగత్తులోంచి లోపలికి వెళుతున్న కొద్దీ సబ్జక్ట్స్ తగ్గుతాయి. డెప్త్ పెరుగుతుంది. అంచేత మనోమయ కోశంలో ఏం చెప్తాడు వాడు? ఉన్నది ఒకటే మనస్సు ఎలాగ రకరకాలుగా రూపాంతరణ చెందుతుందో అర్ధము చేసుకుంటాము . తర్వాత ఏంటి? మొత్తం భగవద్గీత, ఆధ్యాత్మికతలో, చెప్పేది ఏమిటంటే -

మనయేవ మనుష్యాణాం కారణం బంధమోక్షయో

మనస్సు ఇష్టం వచ్చినట్టు వేషాలు వేస్తూ ఉంటుంది. రకరకాలైనటువంటి కోరికల పరంపరతో మనల్ని చంపుతూ ఉంటుంది. కాని అసలా కోరికలు ఎందుకు తీరాలి? అని మనం కాస్త కళ్ళు మూసుకుని స్థిరంగా ఆలోచిస్తే అసలు ఆ కోరికలకి నవ్వొస్తుంది. మనకి కావలసింది ఏంటీ, మెయిన్‌గా ఇంత తిండి రెండు పూటలా. దాని తరువాత బాగా ఎండకి, చలికి తట్టుకోడానికి కాస్త షెల్టర్.

ఒక వార్నింగ్ అందరికీ చెప్పండి. ఈ రెండు సంవత్సరములు ఎండాకాలం (1999 - 2000) చాలా తీవ్రముగా ఉంటుంది. సూర్య విజ్ఞానం కదా! మరి దాన్ని కదుపుతున్నాం మనం. మనం కదపకపోతే ఇంకోళ్ళు కదుపుతారు. అంచేత ఇది మానేస్తే బావుంటుందా మాస్టారూ, ఎందుకొచ్చిన గొడవంతా . మనం కాకపోతే ఇంకోడు కదుపుతాడు. అంతే ఎవరో ఒకరు కదుపుతారు దాన్ని. ఆ మనస్సు యొక్క వివిధత.





ఆ మనస్సు యొక్క వెరైటీస్, మనోమయకోశం. దాని సైన్స్‌లోకి మనం ప్రవేశిస్తాం. దాన్నే భగవద్గీత యొక్క ఏడవ అధ్యాయంలో జ్ఞాన విజ్ఞాన యోగమని చదివాం.

ఈ బ్యాక్‌గ్రౌండ్‌తో కనుక మనం ఇక్కడ కూర్చుంటే అన్నీ అర్థం అవటం మొదలెడతాయి. లేకపోతే ఏం అర్థం కావు. సడన్‌గా బి.యస్.సి క్లాసులోకి మనం ఎలక్ట్రో కెమిస్ట్రీ క్లాస్ జరుగుతోంటే వెళ్ళి కూర్చున్నామనుకోండి. ఏం అర్థమవుతాయి మనకి? కాని దాన్ని గురించి ఆల్‌రెడీ అవగాహన ఉన్నటువంటి వ్యక్తులు గనుక కూర్చుని వింటే వాళ్ళకి అవగాహన అవటమే కాదు, అనుమానాలు కూడా వస్తాయి. ఇలా ఎందుకు చెయ్యకూడదు, అలా ఎందుకు చెయ్యకూడదు, ఇలాగే ఎందుకవుతుంది?

ఆధ్యాత్మిక జగత్తులో ఈ దృష్టి పోయింది. ఇక్కడ పోలేదు. ఎన్నిసార్లు నేను చెప్పినా. ఎన్ని రకాలుగా నేను చెప్పినా దీక్షలో "క్లీం" అంటే, మీకు సూర్యుడు గుర్తున్నాడా? సూర్య విజ్ఞానం గుర్తుందా? సూర్యుడికి దీనికి ఉన్నటువంటి లింక్ ఏంటో గుర్తొస్తోందా? రావటంలేదు.

మీరేం కంగారు పడిపోకండి. అంచేత ఆ యాంగిల్, ఆ విశాలమైనటువంటి దృష్టి కోణంతో కనుక మనం ఈ విద్యని నేర్చుకుంటే ఇంక ఏ విద్యా తెలుసుకోవాల్సిన అవసరం లేదు. అందువల్లనే యోగి అన్ని క్షేత్రాల సమస్యలను పరిష్కరించగల్గుతాడు. అదే నిజమైన, ఏకైక విద్య. వేదాలలో చెప్పబడిన సూర్య విజ్ఞానం.

ఆధ్యాత్మికత అనే పేరుతో ఏది చదివినా సూర్యుడే.

రామాయణం మొత్తం కూడా సూర్యవంశపు రాజుల చరిత్రే. ఇవి రెండూ లేకపోతే మిగిలేది అగ్నోపాసకులు. అగ్నిని ఎలా ఉపయోగించుకుంటారు? మనం అగ్ని ఉపాసకులమని ఎలా తెలుస్తుంది? ఆధునిక విజ్ఞానం మొత్తము అగ్ని మీదే ఆధారపడి ఉంది కదా ?

అంచేత సూర్య చంద్రా అగ్న్యాత్మకమైనటువంటి విధానాన్ని నిరంతరం మీరు గుర్తుంచుకోండి. విజ్ఞానాన్ని ఎప్పుడు తెలుసుకొనాలన్నా కూడా ఒక లాబొరేటరీ కావాలి మీకు. ప్రయోగశాల లేనిదే రికగ్నిషన్ లేదు. మొట్ట మొదట రికగ్నిషన్ ఇవ్వటానికి వస్తారు కదా ఎక్స్‌పర్ట్స్. మీ లెబరేటరీ చూపించండి అంటారు. లెబరేటరీకి కావలసినటువంటివి అన్నీ ఉండక్కర్లే. కనీసం వాళ్ళకి కొన్ని ప్రాధమికమైనటువంటి వస్తువులు ఉంటే చాలు. అవి ఉంటే వాళ్ళు రికగ్నిషన్ ఇచ్చేస్తారు. లేకపోతే ఉన్నట్టు రాసుకుని ఇస్తారు. మనం ఇప్పుడు చేస్తున్న పని అదే. మన కర్థమైనట్టు రాసేసుకుంటున్నాం. అప్పుడు మనకి రికగ్నిషన్ వచ్చేస్తోంది కదా! ఇక్కడా వచ్చేస్తోంది. అది వేరే విషయం. కాని రాసుకున్నాక ఉద్దేశం ఏంటి? దాన్ని మీరు ఉపయోగించుకోవాలి. దేన్ని ఎక్కడ ఉపయోగించుకుంటారు? ఈ సూర్యుడు, చంద్రుడు, అగ్ని మీ శరీరాలలో ఎలా మారుతున్నారు? దాన్ని పట్టుకోండి.

స్థూల శరీరం గురించి నేర్చుకొనటానికి వ్యక్తులు యొక్క శరీరం ఉపయోగపడుతుంది. అంచేత స్థూల శరీరానికి సంబంధించినటువంటి జ్ఞానము డాక్టర్స్ శవాలను కోసి చాలా బాగా తెలుసుకుంటారు. కాని ఇంకా డాక్టర్స్, మన ఋషులు యోగులు చెప్పినటువంటి స్థూల




శరీర నిర్మాణాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేదు. రామాయణ, మహాభారతాలలో పూర్తిగా ఎముకలు విరిగిపోయి, రథచక్రాలు వాటిమీంచి వెళ్ళిపోయిన వాడ్ని రాత్రికి రాత్రి బాగు చేసేవాళ్ళు. ఈ కాలంలో వాడ్ని బాగు చేయాలంటే కనీసం నాలుగు వారాలు పడుతుంది మినిమమ్. కరక్టుగా చెప్పాలంటే 8 వారాలు కట్టుకట్టిపడేస్తారు ఒక మూల కదలకుండా. కాని అప్పటి వైద్యులు రాత్రికి రాత్రే వాళ్ళకు నయం చేసి మళ్ళా రెండో రోజు ప్రొద్దున్నే యుద్ధానికి పంపించెయ్యగలిగేటటువంటి వైద్య విధానం ఉపయోగించేవారు. అంటే స్థూల శరీరం మీద గూడా అధికారం ఉండేది.కేవలం ఆ ఉద్దేశంతో మీరు ఈ వేదాన్ని చదువుకున్నా బాగానే ఉంటుంది. దాని కోసము ఒక సంవత్సరం కనుక మనం కష్ట పడగలిగితే ఆ పర్టిక్యులర్ టెక్నిక్స్ ఎలా చెయ్యాలో తెలుస్తాయి.

మేం రీ-ఓరియంటేషన్ కోర్సుకి వెళ్ళినప్పుడు వైజాగ్‌లో, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటి నుంచి వచ్చిన భట్టాచార్య అనే హిస్టరీ ప్రొఫెసర్, శుశ్రుతుని గురించి మాకు చెప్పటానికి వచ్చాడు. సైంటిఫిక్ డెవలప్‌మెంట్స్ ఎలా జరిగాయో చెప్పాడు. సింధు నాగరికత గురించి త్రవ్వకాలు జరుగుతున్నపుడు ఒకచోట మట్టితో చేసిన వివిధరకాలైనటువంటి పనిముట్లు దొరికాయి. అవి పక్కన పెట్టారుట. ఒకరోజు ఇతని ఇంటికి మెడికల్ కాలేజి ప్రొఫెసర్ ఒకతను వచ్చాడు. వస్తూనే ప్రొఫెసర్‌గారు వాటిమీద ఉన్న లేబుల్స్ చూస్తూ "ఇదేంటి వీటినిలా పక్కన పడేస్తున్నావు? ఇవి బ్రెన్ సర్జరీకి పనికొచ్చేటటువంటి ఉపకరణాలు" అన్నాట్ట. అప్పుడు తెలిసిందవి బ్రెన్‌సర్జరీకి పనికొస్తాయని. మేము ఇలాంటివి తయారు చేద్దామను కుంటున్నాం . కాని మాకు మోడల్ దొరకలేదు.ఈ మోడల్స్‌తో బ్రెన్‌సర్జరీ ఉపకరణాలు తయారు

చేసారుట. ఎప్పుడో మట్టితో చేసినటువంటి దాన్ని ఈనాడు బ్రైన్ సర్జరీకి ఉపకరణాలు మోడల్స్‌గా ఉపయోగించు కుంటున్నారా ఛీ - అని అనకండి. మనం, మన విద్యలో ఉన్నటువంటి ఆ సూక్ష్మమైనటువంటి విషయాలను ఉపయోగించుకోవాలి. ఎలా ఉపయోగించుకుంటాం? నే వెళ్ళిపోతా మాస్టారూ, ఇప్పుడే నేను డైరక్ట్‌గా చూసొస్తాను. బ్రైన్ సర్జన్‌కి ఏం పనికొస్తాయో, అంటే మనకి ఏం తెలుసు బ్రైన్ సర్జన్‌కి ఏం కావాలో.

అంచేత ముందు స్థూల జగత్తులో ఉన్నటువంటి జ్ఞానం యొక్క పరాకాష్టకి మీరు వెళ్ళలేకపోతే, తరువాత వచ్చేటటువంటి విజ్ఞానాన్ని మనం పట్టుకోలేం. కాని ఇప్పుడు ఎడ్యుకేషన్ ఎలా ఉంది? ఇంటర్మీడియట్ గుంటూరులోనే ఒక రెసిడెన్షియల్ కాలేజీలో చదువుతున్నటువంటి మా స్నేహితుడి అమ్మాయి ఉంది. పరీక్షలు దగ్గరకొస్తున్నాయి కదా అని రెండు మూడు ప్రశ్నలు అడిగాను, అదిరిపోయాను .

కామా ఫుల్‌స్టాప్‌తో సహా విప్పిన నోరు ముయ్యకుండా ఠకఠకఠకా చెప్పేసింది ఆ అమ్మాయి. అద్భుతం ! రెసిడెన్షియల్ కాలేజిలకీ అందుకే గదా అలా మార్కులు వస్తున్నాయి అనుకొన్నా. సరే ఇంకో ప్రశ్న అడిగాను. ఇప్పుడు ఠపీ అని చెప్పేస్తుంది. అనే ధైర్యంతో అడిగా. చెప్పలేకపోయింది. ఇంగ్లీషులో ఏదో అప్పజెప్పావే అదేగా ఇది అన్నా, నాకు తెలియదండి. కంఠతా పట్టా అది అంతే అంది. ఆ ఎడ్యుకేషన్ ఎందుకు పనికొస్తుంది? మీరు మాత్రం ఉప్పొంగిపోతారు. అబ్బో ఎంతలా చదివించేస్తున్నారో అని. లేని తెలివితేటలు సృష్టింపబడవు. అది అర్థం చేసుకోండి. మన పిల్లలు కావచ్చు, ఎవరి పిల్లలైనా కావచ్చు.





కంఠతా పట్టి మార్కులు తెచ్చుకుంటే అది గొప్ప అనుకునేటుటవంటి హీన స్థితిలో సమాజము ఉంది.

గవర్నమెంట్ ఉంది. మనమూ ఉన్నాము. వాళ్ళు యమ్. బి. బి. యస్, ఇంజనీరింగ్‌లు ఏం చదువుతారో మీరు ఊహించుకోండి. ఇంగ్లీషు మీడియమ్‌లో చదివిస్తాం మనం. ఎదురుగుండా జరిగింది, జరుగుతోంది, కంఠతా పట్టి అప్పజెప్పినటువంటి సంఘటన కళ్ళెదుట జరుగుతూ ఉంటే, అదే జరుగుతోంది అని తెలిసి కూడా స్టూడెంట్‌కి 90 మార్క్స్ నేనే వేస్తా. ఈ గందరగోళం జరుగుతోంది. యోగ విద్యలో కూడా. ఆ గందరగోళమే ప్రవేశ పెట్టేస్తున్నాం మనం. క్లీం బీజ దీక్ష ఇచ్చేస్తున్నాం. శ్రీం బీజ దీక్ష ఇచ్చేస్తున్నాం. అన్నీ దీక్షలు అయిపోతాయి. చివరికి ఎక్కడికెళ్ళాం అంటే ఏమో తెలియదు. క్లీం అంటారట, ఏదో శ్రీం అంటారట. ఇంతకీ క్లీం, శ్రీం కరెక్టుగా అంటున్నామా లేదా? మీరు శ్రీం కరెక్టుగా అంటే ఏంటి? కరెక్టుగా అనకపోతే ఏంటి? విబ్జియార్ అని ఉంది. దాన్ని విబిగ్యార్ అని చదివాడు ఒకడు. తప్పా. అది ఏడు రంగుల యొక్క సంకేతమని తెలిసినవాడు, ఎలాగన్నా చదువుకోని దాని వలన ఏం ప్రమాదం లేదు. అది తెలియని వాడు ఎంత కరెక్టుగా ఉచ్చారణ చేసినా అది పనికి రాదు అనే సింపుల్ కామన్ సెన్స్ మీరు గుర్తుంచుకోండి.

### శబ్ద బ్రహ్మము - ఉపాసన

అనుగ్రహమాలా మంత్రం చేస్తున్నప్పుడు నన్ను చాలా మంది అడుగుతారు, ఎలా ఉచ్చరించాలి ? అడగొద్దు. ఆ ప్రశ్న వద్దు. మీరు ఎలాగైనా అనుకోండి. అది ఏం చెప్తోందో మీకు తెలియాలి. ఆ అక్షరాలు రెండు చెప్పాను మీకు. ఆ అక్షరాలు ఏం చెప్తున్నాయి మీకు. ఒకటి

అక్షరము, అక్షరము మధ్యవున్నటువంటి గ్యాప్, రెండో పాయింట్ ఆ అక్షరాలు మీకెందుకు ఉపయోగపడతాయో తెలియాలి. ఒకొక్క అక్షరము ఒకొక్క ప్రాకృతి శక్తి యొక్క సంకేతము. ఆ ప్రాకృతిక శక్తి భౌతిక జగత్తులో ఛందస్సు రూపంలో ఆవరణ చెంది ఉంటుంది. అక్షర రూపంలో 'అ' అనేటటువంటిది ఒక కవర్. 'జడ్' అనేటటువంటిది ఒక కవర్. జెడ్ అనేటటువంటి అక్షరానికి మూత మీరు తీసేస్తే ఖచ్చితంగా ఒకానొక ప్రాకృతిక శక్తితో దానికి లింక్ ఉంటుంది. లేకపోతే మీరు ఉచ్చారణ చెయ్యలేరు దాన్ని. అది అర్థం చేసుకోవాలి. ఇంగ్లీషు అక్షరమా, ఉర్దూ అక్షరమా, సంస్కృత అక్షరమా, అది ఇంపార్టెంట్ కాదు. అది ఒక శబ్దము. ఆ శబ్దము ఖచ్చితంగా ఏదో ఒక నిర్మాణాత్మకమైనటువంటి శక్తిని కలిగి ఉంటుంది.

సీక్రెట్ డాక్ట్రిన్ లో బ్లావెట్స్కీ రాస్తుంది. ఏడుసార్లు చచ్చిపోయాను నేను. ఏడుసార్లు ఒక మంత్రోచ్చారణ వల్ల నేను బతికాను. ఆ మంత్రం యొక్క శక్తి చచ్చిపోయిన వాళ్ళని బతికిస్తుంది అన్నదానికి నేనే పెద్ద ఉదాహరణ అంటుంది. ఆ మంత్రం ఏదో ఆవిడ రాస్తే చాలా బాగుండు అనుకున్నా నేను. ఇంకో మూడు పేజీలు చదివాక ఆ మంత్రం ఆవిడ రాసింది అక్కడ. ఈమంత్రంను ఉచ్చారణ చేసి గురువులు నన్ను బతికించారు అని. ఈ మంత్రమా, ఇంతేనా ! నాకు తెలుసు అనుకున్నా. తెలుసా నాకు? తెలిస్తే మరి నేను బతికించగలగాలి కదా! ఆ మంత్రం 'ఓం' . ఓం మంత్రానికి అంత శక్తి ఉంది. అంటే ఇక్కడ ఇంత వరకు నేను చెప్పిన తరువాత ఆపేసాను అనుకోండి, మీ బుర్రలు ఎలా పని చెయ్యాలి? ఎలా పని చేస్తే మీరు కరెక్టు దారిలో ఉన్నట్టు లెక్క? 'ఓం'కి సూర్యుడికి ఉన్న లింక్ ఏంటో మీకు తెలియాలి. తెలిస్తే కరెక్ట్. అప్పుడు మీకు ఎలా ఉపయోగించుకోవాలో అర్థం అవుతుంది.





సూర్యుడులోంచి వచ్చేటటువంటి శక్తిని ప్రపంచంలో ఉన్నటువంటి జీవకణాలకి ఆధారం సూర్యుడేనని ఇప్పుడేగా నేను చెప్పాను మీకు. ఏడు సార్లు ఆవిడ చచ్చి పోయిందట. ఏడుసార్లు వాళ్ళొచ్చి బతికించారు. గురువులు 'ఓం' అని. మరి నేను 'ఓం' అంటాను. బతకదే, లింక్ లేదు సూర్యుడికి, ఓం కారానికి. మనం లింక్ పెట్టకోవాలి. అనుగ్రహమాలామంత్రం జపం చేస్తున్నప్పుడు ఆ లింక్ పెట్టుకోండి. ఆ లింక్ ఎక్కడ నుంచి వస్తుంది? చెప్పాను నేను ఆ లింక్ ఎక్కడ నుంచి వస్తుందో. ప్రతి అక్షరము, అక్షరానికి మధ్య ఆ లింక్ ఉంది. ఆ లింక్ లేకపోతే మీరు ఉచ్చారణ చెయ్యలేరు అసలు. మీలో ప్రాణశక్తి లేకపోతే, మీరు ఈ మాటలన్నీ మాట్లాడండి చూస్తాను. అంటే ప్రాణశక్తి ఉన్నట్టే. ప్రాణశక్తి ఉంది. మీరు మాట్లాడుతూ ఉన్నారు అంటే మాటల ద్వారా ప్రాణశక్తి బైటకివస్తున్నట్టే కదా. లింక్ తెలియటంలే. ప్రాణశక్తి అక్షర సముదాయం నుంచి ఎలా ప్రవహిస్తోందో మనకి అర్థం కావటంలే. ఆ ప్రాణశక్తి ఎలా ప్రవహిస్తుందీ అంటే, దయచేసి సంస్కృతము ద్వారానే ప్రవహిస్తోంది అని అనుకోవద్దు. వెంకయ్య స్వామి యొక్క అర్థం కాని తెలుగు మాటలోనూ ప్రవహిస్తుంది. ఔలియాలంటారు ముస్లిమ్స్. వాళ్ళ యొక్క ఉర్దూ భాషలోంచి ప్రవహిస్తుందది. జీసస్క్రైస్టు యొక్క ఇంగ్లీషులోనూ ప్రవహిస్తుంది. బుద్ధుడు యొక్క పాళీ భాషలోనూ ప్రవహిస్తుంది.

వేద పుస్తకాలు పక్కన పెట్టుకొని అద్భుతంగా చదివేసుకొని జీవించాల్సినటువంటి మనం, బిక్కు బిక్కు మంటూ గ్యాస్ట్రిక్ ట్రబుల్ ఉన్నవాడు ఎలా అయితే తిండి తినలేడో, వేద విజ్ఞాన పుస్తకాలు మన దగ్గర ఉన్నా, జీర్ణించుకోలేకపోతున్నాం. ఆ లింక్ పట్టుకోండి. మళ్ళీ మీరు మర్చిపోతారని నేను నిరంతరమూ, మీ బుర్రల్లోకి ఆదిత్య

హృదయము,. సూర్యుడు - సూర్యుడు - సూర్యుడు - సూర్యుడు, సూర్య విజ్ఞానం తప్ప ఇంకేం ఉండదు అనేది పదే పదే చెప్తున్నాను.

విశ్వకర్మ - విశ్వకర్మ సూర్యుడి యొక్క కిరణమే. విశ్వకర్మ సూక్తం చదువుతున్నాం మనం ప్రొద్దున్న. మరా విశ్వకర్మ కిరణాన్ని మనం పట్టుకోగలిగితే, సిమెంటు ఇవేమి మనకేం అఖ్ఖర్లేదు. బంగారంతోనే మనం కట్టేసుకోవచ్చు. కట్టుకున్నాక ఆ తరువాత మన మీద ఎంత మంది పడతారు? ఆ బంగారాన్ని దోచుకోవటానికి, అది వేరే విషయం. దానికి మళ్ళా మీరు కాపలాలు అవి కాసుకోవాలి. ఋషులు ఈ కాలంలోనే అంటే 1870 లోనే చేసారు. నర్మదా నది ఒడ్డున ఉన్న ఒక యోగి దగ్గరకు వెళ్లి , "మా అమ్మాయికి పెళ్ళి కావటం లేదు ఏం చెయ్యాలి" అంటే ఇసుక ఇచ్చేవాడు ఆయన. జరిగిన సంఘటనలు మీ కళ్ళ ముందే ఉన్నాయి కదా. అదంటే నమ్మకం లేని కలెక్టర్స్ , వాళ్ళు గెజిట్‌లో రాసారు. "ఇలా జరిగింది. నా కళ్ళ ముందరే" అని. చెయ్యచ్చు ఆ విశ్వకర్మ కిరణమే.

ఆ బొమ్మ మాత్రం పెట్టుకుందాం మనం. కాని ఎందుకొచ్చిందో అద్భుతంగా వచ్చింది మరి. ( పబ్లిషర్స్ - ఇది చెప్తున్నపుడు రేపల్లె నుంచి మన పరివార్ సభ్యురాలు విశ్వకర్మ చిత్రం ఒకటి ఫ్రేమ్ కట్టించి తెచ్చియిచ్చింది. దాన్ని గురించి మాష్టారు చెప్తున్నారు.) ఆ విశ్వకర్మ కిరణమే ఇప్పుడు జరుగుతున్న కిరణం. ఇంకొక అయిదారు వేల సంవత్సరాల వరకూ, ఆ కిరణమే చాలా ప్రభావాన్ని చూపిస్తుంది. అందుకని ఆ విశ్వకర్మ అనే పేరుని, ఆ విశ్వకర్మ అనే వేదసూక్తమును వినమని చెప్పేది. ఆ యాంగిల్ మీరు అర్థం చేసుకోండి. ఆ విశ్వకర్మ కిరణాన్ని మీరు ఉపయోగించు కోగలిగితే.

లాహిరీ మహాశయుని - ఆయన గురువు హిమాలయాలకు





పిలిచాడు. సాయంత్రం సూర్యాస్తమయమవుతోంది. ఆయన కొండ మీద నుంచుని రా అన్నాడు. భయపడ్డాడు ఈయన. కాని వెళ్ళారు అక్కడికి. వెళ్తే "ఏమయ్యా నీకోసం నేను ఎదురు చూస్తున్నాను. పిలిస్తే కాని రావా" అన్నాడు. "సరే నువ్వెళ్ళి ఆ పక్కనే ఒక సెలయేరు ప్రవహిస్తోంది, దాంట్లో స్నానం చేసిరా" అన్నాడు. స్నానం చేసి వచ్చాక అక్కడ ఏం ఉంది? బంగారపు కోట ఉంది. తక్షణమే సృష్టించాడు. విశ్వకర్మ కిరణమది. అంచేత ఆ విశ్వకర్మ కిరణాన్ని ఉపయోగించుకోవడం నేర్చుకోండి ఇక్కడ మీరు. ఎలా ఉపయోగించుకుంటాం. ప్రాక్టీస్ చేస్తే. ప్రాక్టీస్ చేసుకోవాలి. ఆ యాంగిల్‌లో చెయ్యకుండా ఉత్తనే కళ్ళు మూసుకుని ఇక్కడ కూర్చుని, దీక్షలకి దానికి వచ్చారనుకోండి నేను చెప్పటం మిగతా వాళ్ళు చెప్పటం వేస్తే.

నేను చెప్పేది, నా వాళ్ళు నేర్చుకోవలసినది సైన్స్. ఇంక మిగతా ఎడ్యుకేషన్ ఎంత కష్టపడి నేర్చుకుంటున్నారో, మిగతా ఎడ్యుకేషన్‌కి మీరు ఎంత డబ్బులు ఖర్చుపెట్టుకుంటున్నారో, అంతకంటే ఎక్కువ ఖర్చుపెట్టవలసి వస్తుంది. ఉచితంగా ఎలా వస్తుంది? ఉచితంగా ఎలా నేర్పమంటారు. యమ్. బి. బి. యస్ డిగ్రీ ఫ్రీగా నేర్పించేసుకోండి చూస్తాను. తెచ్చుకోలేరు మీరు. ఎందుకంటే వాళ్ళు ఫ్రీగా చెప్పినా లేబొరేటరికి కావలసినటువంటి పరికరాలు కావాలి.

లేబొరేటరిలో టీచర్స్ గైడ్ చేసినట్లే హిమాలయాలలో దారి చూపేవాళ్ళు ఉంటారు. వారు లాహిరీ మహాశయుల్ని , " మీరు ఏమి భయపడకండి ఆయన (బాబాజీ) చాలా మంచాయన. మేం అందరం మాకు ఏ ఆపద వచ్చినా ఆయన దగ్గరకే వెళతాం" అని చెప్పారు . అప్పుడు ఈయన ధైర్యం చేసాడు.

గురువు దగ్గరకు వెళ్ళటానికి ఈయనకి ధైర్యం కూడా కావలసి వచ్చింది, వెళ్ళాడు. వెళ్ళాక............ " చూసావా నీ కోసం అంతా క్లీన్‌గా తోమి ఉంచాను అని" చూపెడతాడు. లాహిరీ మహాశయ ఇది వరకు జన్మలో ఉంచుకున్నటువంటి కమండలాలు అన్నీ ఆయన గురువు కడిగి నీట్‌గా పెట్టేవాడు. నేను గురువును కదా నాకందరూ చెయ్యాలని ఏం కాదు. (పబ్లిషర్స్ - గురు - శిష్య సంబంధం చాలా ప్రేమతో కూడినది. అక్కడ తారతమ్యలు ఉండవు. కాని ఇప్పుడు ఉన్న వత్యాసాలను ఎత్తి చూపిస్తున్నారు.) ఏం గురువులో ? ఏం శిష్యులో?

అంటే లాహిరీ మహాశయ అప్పుడు శరీరం వదిలిపెట్టేసి మళ్ళా ఈ శరీరంలో నలభై ఏళ్ళ వాడయ్యాక వెళ్ళాడు. అంతకు ముందు ఆయనకు ఆధ్యాత్మికత గురించి ఏం తెలీదు. అంచేత నేను చిన్నప్పుడు నేర్చుకోలేదు మాస్టారు. ఇప్పుడు నేర్చుకోం మేము. ఇంకో బర్త్‌లో చిన్నప్పటినుంచే నేర్చుకుంటాం. ఇప్పుడు మమ్మల్ని వదిలేయండి అనక్ఖరలేదు. లాహిరీ మహాశయ కూడా నలభయ్యోవ ఏట వరకు మాములు మనుషులుగానే జీవించాడు. తరువాత వచ్చారు వాళ్ళకి గురువులు.

ప్రయోగశాలకి కెమికల్స్ కావాలి. దానికి కావలసినటువంటి వసతి కావాలి. మరి దేనికి ఎంత కావాలి? సౌండ్ అండ్ కలర్ ఇంజనీరింగ్ ఇది. శబ్దము, రంగు. వాటి మీద నడిచేటటు వంటి అద్భుతమైనటువంటి సాధనము ఎక్కడ చేస్తాం? ఎలా చేస్తాం? దానికి కావలసినటువంటి మిషన్స్ కూడా మనమే తయారు చేసుకోవాలి. ఇది మనస్సులో ఉంచుకోండి. అందుకని ఈ క్లాస్‌లో క్లీం బీజ సాధన చేస్తున్నారు. బాగానే చేస్తున్నారు. కాని ఎందుకు చేస్తున్నారో మరచి పోయారేమో అని నాకు డౌట్ వచ్చింది. అంచేత ఎందుకు చేస్తున్నారు అంటే, ఎందుకు చేస్తున్నాం మనం? అదే శరీరంగా మారింది - ఏది?





ఈ శరీరంగా ఏది మారింది? సూర్యకిరణాలు. ఆ సూర్యకిరణాలే మొట్ట మొదట మన హృదయంలోకి ప్రవేశిస్తాయి. అందుకని హృదయంలో సూర్యుడున్నాడని చెప్పింది ఇందాక. గమనించుకోండి దాన్ని. సూర్యహృదయం, ఆదిత్య హృదయం అంటున్నాం కారణం ఏంటంటే సూర్యుడి యొక్క శక్తి ఎప్పుడు కూడా హృదయం నుంచే ప్రసరిస్తుంది. అందుకనే మనం సూర్యనమస్కారాలు చేస్తున్నాం.

హృదయ గతమైన సూర్యుడికి చాలా దగ్గరలో ఉన్నటువంటి రెండు కేంద్రాలు ఉన్నాయి. ఒకటి బుధుడు, ఇంకొక్కటి శుక్రుడు. విశుద్ధి చక్రం దగ్గర శుక్రుడు, మణిపూరకం దగ్గర బుధుడు.

యోగ విద్య ఏం చెప్తోంది అంటే, సూర్యుడి యొక్క కిరణాలు ఏడు రెట్లు ఎక్కువ మన పృథ్వీ మీద కంటె శుక్రుడి మీద పడుతుంది. మూడున్నర రెట్లు ఎక్కువ బుధుడి మీద పడుతుంది. హృదయానికి దగ్గరగా ఉన్నాడుగా మరి, ఇక్కడ ఏడు రెట్లు ఎక్కువ ఎందుకు పడుతుందో, ఇక్కడ మూడున్నర రెట్లు ఎక్కువ ఎందుకు పడుతుందో, మీరు కళ్ళు మూసుకుని ఆలోచించవలసిన విషయాలు. ఇంకాస్త పైకి ఎక్కుతే గురుగ్రహం. ఇంకాస్త కిందకొస్తే చంద్రగ్రహం, ఇంకాస్త పైకెళితే రాహువు. ఇంకాస్త పైకి వెళితే కేతువు. ఇవన్నీ కూడా సూర్య కిరణాలు ఉంటేనే ప్రతిస్పందిస్తాయి. హృదయం ఆగిపోతే ఈ చక్రాలు ఏవీ పని చెయ్యవు. ఈ భావన మీకు నిరంతరం ఉండాలి. ఏం చేస్తున్నాం ఆ చక్రాలతో అన్నది ? అంచేత మొత్తం క్లీం బీజ సాధన ఏ చక్రాల గురించి చెప్పుకున్నాం మనం? చక్రాలు వాటంతటఅవి సూర్యుడు లేకుండా పనిచేయవు. ఈ భావన మీకు నిరంతరము ఉండాలి. ఏం చేస్తున్నాము ఆ చక్రాలతో ? మొత్తం క్లీం బీజ సాధన

ఏ చక్రాల గురించి చెప్పుకున్నాం మనము.

| గ్రహాలు | కిరణాలు | శరీరంలో ఉండే ప్రదేశము |
|---|---|---|
| 1. సూర్యుడు | అన్ని కిరణాల సమన్వయం | అనాహతం |
| 2. చంద్రుడు | సుషుమ్న, సురాదన | స్వాధిష్ఠానం |
| 3. కుజుడు | ఉదావసు | సహస్రారం |
| 4. బుధుడు | విశ్వకర్మ | మణిపూరకము |
| 5. గురుడు | ఉదన్వసు | ఆజ్ఞాచక్రము |
| 6. శుక్రుడు | విశ్వవ్యచ | విశుద్ధి |
| 7. శని | విశ్వవ్యచ | మూలాధారం |
| 8. రాహువు | హరికేశ | మూలాధార చక్రం క్రింద 2 సెం॥మీ॥ |
| 9. కేతువు | హరికేశ | సహస్రారం పైన 2 సెం॥మీ॥. |

మూలాధారం, స్వాధిష్ఠానం అంటే ఏ గ్రహాలు? అంటే ఏ కిరణాలు అన్న మాట సూర్యుడిలోవి? మనం సూర్యకిరణ విజ్ఞానం చెప్పుకుంటున్నాం "సుషుమ్న - సురాదనా" అనే రెండు కిరణాలు చంద్రుడివి.

'విశ్వవ్యచ' అనేది శనిది. కాని శని, శుక్రుడితో కలిస్తే, లేక శుక్రుడు, గురుడు కలిస్తే ఏమౌతుంది ? కచ దేవయాని కథలో ఏం చదువుకున్నాం ? అమృతత్వ ప్రాప్తి ఎలా ఉంటుంది?

శుక్రుడు వద్దకి గురుగ్రహం యొక్క కొడుకు వెళతాడు. అమృతత్వ విద్య నేర్చుకోవటానికి. అది ఎక్కడ దొరుకుతుంది? ఆ





దేవయాని మార్గం మన శరీరంలోనే దొరుకుతుంది. ఎక్కడికో వెళ్ళిపోకండి మళ్ళా. బైట ఎక్కడ ఉన్నదో కుజగ్రహం, ఎక్కడ ఉందో బుధగ్రహం? ఎక్కడ ఉందో అక్కడకి ఇప్పుడు వెళ్ళలేం. వెళ్ళినా మనం జీవించలేం అక్కడ. కాని ఇక్కడ మీ శరీరంలో మీరు దాన్ని పట్టుకోగలరు. సింబాలిజమ్. ఆ గ్రహాలున్నాయి అక్కడ.

శని అక్కడే ఎందుకున్నాడు? శనికి, మూలాధారానికి మధ్య ఉన్న సంబంధమేమిటి? శుక్ర గ్రహానికి శని గ్రహానికి మధ్య ఉన్నటువంటి సంబంధమేమిటి? ఎందుకంటే రెండూ విశ్వవ్యచ కిరణాలే. శుక్రగ్రహము విశ్వవ్యచ కిరణమే. శని విశ్వవ్యచ కిరణమే. మరి ఈ రెండు గ్రహాలు పరస్పర వ్యతిరేక ఫలితాలను ఎందుకు ఇస్తాయి ? ఇవంతా చెప్పినవేగా నేను మీకు. ఇవంతా చెప్పలేదా మీకు? మరి ఈ లింక్ మీకు అర్థం అయ్యిందా? క్లీం బీజం లాగి పారేశారు మీరు ఏమి అలోచించకుండా . కోప్పడటానికి చెప్పటం లేదు (పబ్లిషర్స్ - క్లీం బీజసాధనలో మాష్టారు చెప్పిన పై ప్రశ్నలకు సమాధానములు వెతుక్కోవాలి - లింక్స్ పట్టుక్కోవాలి.) ఇది ఆలోచించే విధానము. సూర్యుడు గుర్తుంటే అసలు మీరు దారి తప్పరుగా. శని అని కాదు.

మీరక్కడ చూడాల్సింది సూర్యుడి యొక్క విశ్వవ్యచాకిరణము. చంద్రుడు అన్న మాట మీరు మరచిపోవాలి. " సుషుమ్న - సురాదనా " కిరణాలు. బుధుడు అనేటటువంటి మాట మరచిపోవాలి మీరు. విశ్వకర్మ అనేటటువంటి కిరణాలు గుర్తురావాలి. నక్షత్రాలు అనేటటువంటి మాట మరచిపోవాలి మీరు. అంటే హరికేశ ఉంది కదా! హరికేశ కిరణాల వల్ల ఇరవైఏడు నక్షత్రాలు ఏర్పడుతున్నాయి.

ఇరవై ఏడు జ్యోతులతో మనం యజ్ఞం చేస్తూ ఉంటే ఆ హరికేశ

కిరణాన్ని పట్టుకోవాలి అనేటటువంటి భావం మన కొస్తోందా? ఆ యజ్ఞం దగ్గర లింక్ గనుక మీరు అర్థం చేసుకోగలిగితే అద్భుతమైనటువంటి మార్పులు ఈ వారం రోజుల్లోనే జరిగిపోతాయి. అందుకే భాగవతం గ్యారంటీ ఇస్తోంది. భాగవత సప్తాహం చాలు మారిపోవటానికి. భాగవతములో ప్రేతయోనిలో ఉన్నటువంటి వాడు ఎన్ని రకాలుగా పిచ్చి పిచ్చి పనులు చెయ్యగలడో జీవించి ఉన్నప్పుడు అన్ని చేశాడు. చేసేసరికి సహజంగా ఎక్కడికెళతాడు వాడు?

అధమాధమైనటువంటి యోనికి ప్రేతయోనిలోకి వెళ్ళి నానాబాధలు పడుతూ ఉంటాడు. అప్పుడు వాడి తమ్ముడి దగ్గరకి వచ్చి **"పెద్దలు, బాబూ నువ్వు భాగవతం కథ వింటే ముక్తి వస్తుందన్నారు"** సరే అని వాళ్ళ తమ్ముడు 7 రోజులు భాగవత కథ చెప్తాడు. అదే భాగవత సప్తాహం. ఏడు కణుపులు ఉన్నటువంటి ఒక వెదురు బొంగులోకి దూరి కూర్చున్నాడుట ఆ ప్రేతం. రోజుకు ఒక కణుపు పేలిపోయి ఏడు రోజులులో ముక్తి చెందాడు. అంటే ఆత్మ విద్య నేర్చుకున్నాడు . మన ప్రేతం( ఆత్మ) కూడా ఏడు కణుపులు (ఏడు చక్రాలు)ఉన్న వెదురు బొంగులో ( శరీరములో) ఉంది.

ప్రతి దానికి మీరు భయపడిపోకండి. ప్రేతం అనే మాట విని. మొదటి రోజు లప్ - మూలాధార - చక్రం ఫట్ అనాలి. తెలియదు మీలో ఎంత మందికి మూలాధార చక్రం ఫట్ అందో. తర్వాత స్వాధిష్ఠాన చక్రం ఫట్ అనాలి. అలాగ ఆరు రోజుల్లోను ఆరు చక్రాలు ఫట్ అయిపోయి, ఏడో రోజు వాడు ఆ పరిపూర్ణమైనటువంటి సూర్యవిజ్ఞానాన్ని నేర్చుకోగలిగాడు అని భాగవత కథ చెప్తోంది. అంటే మీరు అ భావ తీవ్రతలోకి వస్తే చాలు ఏడు రోజులు దీనికి. ఇది





నేర్చుకోవాలి అనేటటువంటి జ్ఞానంతో వస్తే మీకు ఇరవై సంవత్సరాల బ్యాక్‌గ్రౌండ్ ఇప్పుడే ఉంది. ఇది కాకుండా ఎన్ని జన్మల బట్టి ఈ బ్యాక్‌గ్రౌండ్ ఉందో, లేకపోతే ఇలా కూర్చుని వినం కదా! కాని ఇక్కడ కూడా - ఇప్పుడు కూడా - మిగతా ప్రాబ్లమ్స్ మీకు చాలా ముఖ్యమనిపిస్తే ముఖ్యమనిపించనివ్వండి. కాని ఇక్కడ కొచ్చేవాళ్ళ టైమ్, మీ టైమ్ వేస్ట్ చేసుకోకండి.

ఇదే చాలా ముఖ్యం అనుకునే వాళ్ళు సాధ్యమైనంత వరకు వచ్చేటట్టు చూసుకోండి. ఆ వచ్చేవాళ్ళు ఏడు రోజులు పరిపూర్ణ సమర్పణతో ఉండండి. ఆ సూర్యుణ్ణి మాత్రం దయచేసి మరువకండి. కళ్ళు మూసుకుని నడుం నిటారుగా ఉంచుకోండి. ఇంత వరకు చెప్పినటు వంటి విషయాలని సమగ్రంగా రాసుకోండి. ఒక్కసారి ఊహించుకోండి చెప్పింది ఏదో. ఒక విధంగా మన శిబిరానికి ఇది ఇన్‌ట్రోడక్టరి చాప్టర్. అంచేత దాన్ని తయారుచేయండి . ఒక్క ఐదు నిముషాలు మన మనస్సుని స్థిమితంగా ఉంచుకుని చెప్పిందేంటో వినండి. మళ్ళీ చెప్తున్నా.

(పబ్లిషర్స్ - ఈ సూచనలు క్యాంపులో పాలొన్న సాధకులకు ఇచ్చిన నిర్దేశాలు. పాఠకులు కూడా అవే సూచనలు పాటిస్తె మంచిది.)

# క్లీం సాధనలో అర్జున విషాద యోగం

ఈనూతన యుగశుభారంభ తరుణంలో మనము ఒక విచిత్రమైనటు వంటి ప్రయోగానికి అంకురార్పణ చేస్తున్నాము. ఏమిటా ప్రయోగము? *ఒకప్పుడు వ్యక్తిగతంగా ఇవ్వబడేటటువంటి దీక్షలు, ఇప్పుడు సామూహికంగా ఇవ్వటానికి కావలసినటువంటి పరిస్థితులను* మనము క్రియేట్ చేస్తున్నాము. దీక్షల గురించిన జ్ఞానము, సామూహికంగానే మనము ఇచ్చుకుంటాము. వేయి మందికో, రెండువేల మందికో, నేను చెప్తున్నా కదా. నేను గాయత్రీ మంత్రము మా గురుదేవులు నుండి స్వీకరించినప్పుడు 25 వేల మందితో కలసి తీసుకున్నాను. నాకు ఒక్కడికే ఇవ్వలేదు ఆయన దీక్ష. 25 వేల మందికి ఆయన ఇస్తున్నప్పుడు, ఆ 25వేలలో నేను ఒకడ్ని. అలా సమూహంగా ఆధ్యాత్మిక జీవితంలో ప్రవేశించటం నేర్చుకుంటున్నాము.

ఒంటరిగా మంత్ర జపము చేస్తూ మామూలుగా జీవించడం వేరు. అలా జీవించే కోట్ల మందికి, ఒకే మంత్రము, ఒకేసారి సామూహికంగా ఇచ్చెయ్యవచ్చు.

### క్లీం బీజ సాధనకు కావలసిన అర్హతలు

మన ప్రయత్నం ఏంటి ? భౌతిక జీవితాన్ని మేము పట్టించుకోము. భౌతిక జీవితంలో మాకు ఏమీ కోరికలు లేవు. సుఖంగా ఉన్నా, దుఃఖంగా ఉన్నా, శాంతిగా ఉన్నా, అశాంతిగా ఉన్నా ఏ విధమైనటు వంటి పరిస్థితుల్లో ఉన్నా, మేము మా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఆ పరమ గురువు యొక్క చరణాలను పట్టుకోవడానికి ప్రయత్నం





చేస్తాము. కానీ ఎక్కడ ఉన్నాయి ఆ పరమ గురువుయొక్క చరణాలు? సంధిలో, ఆ పరాస్థితిలో, అక్షరము అక్షరమునకు మధ్య ఉన్నటువంటి స్థితిలో. గురుచరణాలు తప్ప మేము ఇంక ఏమీ కోరము అనేటటు వంటి వ్యక్తుల సమూహాన్ని తయారు చేసుకోవటానికి మనము ప్రయత్నము చేస్తున్నాము.

మనకు ఉంది అది. కాని 24 గంటలు ఆ తపన రావటం లేదు. మెల్ల మెల్లగా నేర్చుకుందాము. అంచేత ఈ డిసెంబర్ (1999) వరకు కూడా నా కోరిక ఏమిటి అంటే, ఇవే క్లాసులు నిరంతరమూ జరుగుతూ ఉండాలి అని. ప్రతి వారం సిలబస్ మారుతుంటుంది. ఇప్పుడు క్లీం అనుకున్నాము. మరో వారం శ్రీం. ఆ తరువాత హ్రీం, మళ్ళీ ఒక వారం గ్యాప్. "మౌనం" ఉంటుంది సాధనలో. కాని వేరే సాధన, తురీయ స్థితి సాధన. మళ్ళీ క్లీం, శ్రీం, హ్రీం, తురీయ స్థితి, ఇలా కంటిన్యూ చేద్దాము. వారం వారం చూద్దాము ఏమవుతుందో పరిస్థితి, కాని ఇక్కడ నుంచి నేర్చుకొని వెళ్ళిన మీరు కూడా ఇతరులకి అంటించండి దీన్ని. ఒక్క చిన్న నిప్పురవ్వ ఎండి పోయినటువంటి అడవిలో పడితే మొత్తం వనం దగ్ధమైపోతుంది - అదే ఖాండవ దహనం. అలాగ మీరు నిప్పు కణికలుగా మారండి. ఏంటి మీరు చెప్పవల్సింది? ఇంక కోరికలు చాలు, కోరికలకు అంతుండదు, కోరికలకు ఫుల్‌స్టాప్ పెడదాము అని. ఏమి చేసినా తక్షణమే. అంచేత ఈ క్షణము నుంచి మనము సంకల్పరహితమై పోదాం.

### ఉండవలసిన ఒకే ఒక కోరిక ఏంటంటే

లోపల ఉన్నటువంటి ఆ జగద్గురువు, సమాధి స్థితి, బ్రాహ్మీ స్థితి, అక్షరము, అక్షరము మధ్య ఉన్నటువంటి గ్యాప్ - దానిని

నిరంతరము అనుభూతిలోకి తెచ్చు కోవటానికి నేను తాపత్రయ పడుతూ ఉంటాను, ఏ పని చేసినా నా ఉద్దేశ్యమేమిటంటే ఆ గ్యాప్‌లో దూరిపోవడం.ఎక్కడ సందు దొరికితే అక్కడ దూరిపోవడమే.

ఎలా దూరుతాం? ఇది చేస్తూ అర్జునుడు మహాభారత యుద్ధాన్నే చేయగలిగినప్పుడు, మన మామూలు జీవితాన్ని, చాలా యాంత్రిక జీవితములో ఆ స్థితి ఎందుకు ఉంచుకోలేము? మనకు అసలు బుర్ర పెట్టాల్సిన పని లేదు ఇప్పుడు ఉన్నటువంటి జీవితంలో.అంచేత యాంత్రికంగా జీవించగలిగేటటు వంటి ఈ అనుగ్రహాన్ని పూర్తిగా ఉపయోగించుకుందాము.

ఈ పూర్తిగా ఉపయోగించుకోవడంలో 6వ అధ్యాయాన్ని మీరు ఈ వారం ప్రతిరోజు చదువుకున్నారు, రేపు చదువుతారు, ఆదివారం నాడు కూడా చదువుతారు. అప్పటికి మీరు బాగా అందులో నిష్ణాతులై పోవాలి. 6వ అధ్యాయం నేను బట్టీ పట్టి అప్పచేప్పేస్తాను అంటారు. సరే బట్టీ పట్టి అప్ప చెప్పండి. అభ్యంతరం ఏమీ లేదు. కాని, ఏ విధంగా జీవించమని చెప్తున్నాడో, ఆ విధంగా జీవించటానికి ప్రాక్టీస్ చేసుకుంటూ కంఠతా పట్టండి. ఇవాళ మిగతా అధ్యాయాలు కూడా మనం చదువుకుంటున్నాము.

ఆరో అధ్యాయముతో పాటు 1,2,3,4,5 మళ్ళీ 6 ఇది కదా చదివేది. ఇది చక్రీయ ప్రక్రియ. ఆ మిగతా అధ్యాయాలు మీరు చదువుకుంటున్నప్పుడు మధ్య మధ్యలో ఏ విధంగా దాన్ని అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చెయ్యాలో ఇవాళ చూద్దాం మనం. అంచేత ఇవాళ అర్జున విషాద యోగం, క్లీం బీజ సాధనముగా ఎలా ఉపయోగపడుతుందో చూద్దాం.





## షడ్దర్శనాల వివేచనము

మొత్తం మీద ప్రపంచంలో దర్శనములు ఆరు. వాటిని షడ్దర్శనములు అంటాము. రక రకాలైనటువంటి పేర్లతో వాటిని చదువుతాము మనం. కాని వాటి పేర్లను గురించి పట్టించుకోవద్దు, సంఖ్యల గురించి పట్టించుకుందాం. మూలాధారం, స్వాధిష్టానం, మణిపూరకము, అనాహతము, విశుద్ధి, ఆజ్ఞ - ఇవే ఆరు. ఇందులో ఆరోది క్రింది ఐదింటిని కంట్రోల్ చేస్తుంది. మనస్సు అనేటటువంటిది ఆరవ తత్త్వము అనుకుంటే మిగతావి ఐదూ, ఐదు తత్త్వాలు.

( పృధ్వీ,జలము, అగ్ని, వాయువు,ఆకాశము). అందుచేత మనస్సు అనే తత్త్వము యొక్క ఆధీనంలో మిగతా ఐదు ఉంటాయి. ఈ యాంగిల్‌లోనే ఆలోచించి, అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేస్తూ, క్లీం బీజ సాధకుడి యొక్క అసలైనటువంటి మానసికస్థాయి రహస్యం అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చెయ్యండి.

మనము అందరము కూడా ఈ శరీరములో నివసిస్తున్నటువంటి ఆత్మలే అని మహా పురుషులు చెబుతున్నారు. ఆత్మ వేరు, శరీరాలు వేరు. శరీరాలు అంటే పంచకోశాలు కూడా. మనకి పైకి కనిపించేటటు వంటిది ఒక శరీరమే అయినా ఇంకా చాలా శరీరాలు ఉన్నాయి.

పృధ్వీ తత్త్వానికి, మూలాధార చక్రానికి సంబంధించిన అన్నమయ కోశము. జల తత్త్వానికి, స్వాధిష్టాన చక్రానికి సంబంధించిన ప్రాణమయకోశము. అగ్ని తత్త్వానికి, మణిపూరక చక్రానికి సంబంధించిన మనోమయ కోశము. వాయు తత్త్వానికి , అనాహత

చక్రానికి సంబంధించిన విజ్ఞానమయ కోశము. ఆకాశ తత్వానికి, విశుద్ధి చక్రానికి సంబంధించినటువంటి ఆనందమయకోశము ఈ భావననే మీరు జాగ్రత్తగా సమాధి స్థితికి వెళ్ళే వరకు గుర్తుంచుకోవాలి.

## స్థూల శరీరం వెనకాల పనిచేసే విజ్ఞానం

శరీరమునకు తనదైన కోరికలున్నవి. దోమ కుడుతుంది, నెప్పిగా ఉంది, అది ఎవరి లక్షణం - శరీరము యొక్క లక్షణం. చల్లగా ఉంది, వేడిగా ఉంది. అది శరీరము యొక్క లక్షణము. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. అంచేత 3 రకాలైనటువంటి జంటలు, ఆ 3 రకాలైన జంటలలో శీత, ఉష్ణ - అంటే చల్లగా ఉంది, వేడిగా ఉందని శరీరము చెబుతుంది. భౌతిక శరీరము చెబుతుంది. సుఖంగా ఉంది, దుఃఖంగా ఉంది, ప్రాణమయ కోశము చెబుతుంది. నన్ను మెచ్చుకున్నారు, ప్రశంసించారు, నన్ను తిట్టారు మనోమయ కోశము చెబుతుంది. ఇవన్నీ ద్వంద్వాలే.

కాని ఈ ద్వంద్వాలు ఏవీ కూడ నీవి కావు. తిట్టబడుతున్నటు వంటివాడు,దండలు వేయించుకుంటున్నటువంటివాడు మనోమయ కోశమే తప్ప, ఇంకోటి కాదు. శరీరమునకు దండలు వేయంగా, మనస్సుకు దండలు వేస్తున్నాము. సైంటిస్టును పిలిచి దండలు వేస్తే వాడి శరీరానికా వేస్తోంది నువ్వు, వాడి జ్ఞానానికా? అది అర్థం చేసుకోవాలి మనం. సాధకుడు ఎక్కడ, ఎవరిని, ఏ విధంగా గుర్తిస్తున్నాడు అన్నది తెలుసుకోవాలి. మనము ఇక్కడ కూర్చుని ఉన్నాము. భౌతిక శరీరాలు కూర్చోలేదు. మనోమయ శరీరాలు కూర్చుని యున్నవి. మనస్సుని మనము ఉపయోగించుకుంటున్నాము. భౌతిక శరీరం ఎంతవరకు ఉపయోగపడుతుందీ అంటే భౌతిక శరీరముతో





పాటు మాత్రమే మన కోశాలను కదపగలుగుతున్నాము, మనస్సును కదపగలుగుతున్నాము, ప్రాణమయ శరీరాన్ని కాదు. భౌతిక శరీరము కదలకపోతే అవి కదలవు. రేపు మనకి ఎప్పుడైనా అవగాహన వస్తే శరీరాన్ని ఇక్కడ వదిలేయవచ్చు. మనస్సును ఎక్కడికో తీసికెళ్ళిపోవచ్చు. మనస్సును ఎక్కడికో తీసికెళ్ళిపోగలిగామనుకోండి, శరీరాన్ని ఇక్కడ వదిలేసి,అప్పుడు అగ్ని కాని, చల్లదనం గాని మిమ్మల్ని ప్రభావితం చేయగలవా? ఈ శీతోష్ణము అనేది కేవలం భౌతిక శరీరము మీద మాత్రమే తన ప్రభావము చూపించగలదు. అంచేత సూర్యలోకం లోనికి వెళ్ళిపోవచ్చు. ఏ లోకం లోనికైనా వెళ్ళిపోవచ్చు.

## వేదపరమైన అనుభూతి అంటే

అది సరే తరువాత చూద్దాం. నాకు ఒక కోరిక ఉంది. అది తీర్చుకోగ లుగుతానో, తీర్చుకోలేనో, బుధ గ్రహంలో క్లాసులు పెడదామని. కాని బుధ గ్రహంలో క్లాసులు పెడితే మీరు శరీరముతో వచ్చేస్తారు అనుకుంటే - రారు - అసంభవం. ఇంతమంది శరీరాలకు నేను ఎక్కడ స్పుత్నిక్ తయారుచేసేది. స్పుత్నిక్ తమారుచేయటానికి అన్ని కోట్ల రూపాయలు ఎక్కడ ఉన్నవి? తయారు చేస్తే మాత్రము అది ఫెయిల్ అవదని ఏమి గ్యారంటీ? అందులో ఇద్దరు లేక ముగ్గురో కూర్చోగలరు. కాని మీ మనోమయ శరీరాన్ని జాగ్రత్తగా అర్థం చేసుకోగలిగితే వెళ్ళవచ్చు. మనోమయ శరీరము ఎక్కడ ఉంటుంది? మణిపూరకము కదా! మణిపూరక చక్రం యొక్క అధిపతి ఎవరు? బుధుడు అధిపతి. అందుచేత మణిపూరక చక్రం దగ్గరకు సాధకుని చేతనత్వం తీసుకొని రాగలిగితే బుధ గ్రహంలో క్లాసులు ప్రారంభం అవుతాయి. ఎక్కడికో పారిపోవక్కర్లేదు. అదేమీ అసంభవమయింది కాదు. కాని ముందు శరీరము - 5 శరీరాలు - వీటి యొక్క

గందరగోళము నుంచి బయటపడాలి. కబుర్లు చెబుతున్నాం మనం అంతే. ఈ గందరగోళము నుంచి బయట పడలేక పోతున్నాము మనం. దాని నుంచి బయటపడితే తప్ప, భగవద్గీతలు చదువుకోండి, వేదాలు చదువుకోండి, మంత్రాలు మీరు ఉపాసన చెయ్యండి, ఏమీ లాభం లేదు.

శరీరములో ఉండి, శరీరమే నేను అనుకుంటూ శరీరానికి వచ్చిన అనుభూతులు నా యొక్క అనుభూతులు అనుకొనేటటువంటి వ్యక్తి కలియుగములో వుంటాడు. శరీరానికి కాదు అనుభూతులు రావలసింది. శరీరాతీతమైనటువంటి అనుభూతి రావాలి. ప్రాణమయ కోశానికి అతీతమైనటువంటి అనుభూతి, మనోమయ కోశానికి అతీతమైనటువంటి అనుభూతి, ఆనందమయ కోశానికి కూడా అతీతమైనటువంటి అనుభూతి వచ్చినప్పుడే, ఆ అనుభూతి వేద పరమైనటువంటి అనుభూతి అవుతుంది. అంత వరకు వేదాలు మనకు స్పష్టమైన అవగాహనకు రావు. కాని ప్రతీసారి వేదం, వేదం అని ఎందుకు చెప్పుకుంటున్నాము మనం?

ఇంక రాబోయే కాలంలో వేదాలు, తిరిగి వాటికి కావలసినటు వంటి స్థానాన్ని, హక్కును సంపాదించుకోబోతున్నాయి. ఎవరి ద్వారా? ఖచ్చితంగా మన ద్వారానే. మీకు ఆ అహంకారము ఉండటంలో తప్పు లేదు. ఎందుచేతనంటే, ఈ విధంగా ఆలోచించగలిగిన వ్యక్తులే వేదాలను ప్రతిష్టించలేకపోతే, వేదాలంటే ఏంటో తెలియనివాళ్ళు ఎలా ప్రతిష్టాపన చెయ్యగలరు? మరి అంత అద్భుతమైన అవకాశం మీకు ఇవ్వబడుతుంటే, ఇంకా మేము, శరీరం చుట్టూ తిరుగుతాం అంటే ఎట్లా? అంచేత ఈ బాధ్యతలు శరీరానివి. శరీరము లేకపోతే బాధ్యతలు ఏవీ నిర్వహించలేము. అంతకంటే ఎక్కువ ఎదగలేక పోతున్నాము





మనం. పేరుకు బాధ్యతలు అని చెప్పుకుంటున్నాము కాని, బాధ్యతలు ఎంతవరకు అంటే అవి కేవలము ఈ భౌతిక శరీరానివే. భౌతిక శరీరము లేకపోతే ఏ కోర్ట్ కాని, ఎవడు గాని ఏం చెయ్యలేడు. ఆత్మే శరీరంగా దిగి వస్తుంది. పరిపక్వ స్థితికి చేరుకున్న సాధకుడిలో ఆత్మ తత్త్వము శరీరం ద్వారా ప్రకటితమౌతుంది. ఆ స్థితిలో ఆత్మ - శరీరము ఏకత్వాన్ని పొందుతాయి. అప్పుడు వాడికి - వాడి శరీరానికి తేడా ఉండదు. వచ్చిన గొడవ అది. ఆ స్థితికి ఎదిగేటటువంటి ప్రయత్నం ఎలాచేయాలో భగవద్గీత చెబుతుంది.

### *అర్జునుడి విషాదమే సాధకుని విషాదం ఎలా?*

అర్జునుని యొక్క విషాదం సాధకుడి యొక్క విషాదం. మీరు చాలా జాగ్రత్తగా మళ్ళీ మళ్ళీ గుర్తుంచుకోండి. ఎప్పుడో 5వేల సంవత్సరాల నాడు ఒక అద్భుతమైనటువంటి వ్యక్తి పుట్టి, చచ్చిపోతే వాడి గురించి చదవడం అనవసరం మనకి. ఎందుకు? ఆ కృష్ణుడు ఉంటే ఎంత? లేకపోతే ఎంత? నీకు నాకు ఏమి ఉపయోగము? అదే ఆలోచిద్దాము. అర్జునుడు చాలా గొప్పవాడు కావచ్చు, అర్జునునికి భగవద్గీత శ్రీకృష్ణుల వారు చెప్పి ఉండవచ్చు. వాళ్ళిద్దరూ బంధువులు కనుక ఏదైనా వేషాలు వెయ్యవచ్చు. నీకు నాకు ఏమి లాభం? లాభం ఉంటేనే తప్ప గీత ని చదవము.

***భగవద్గీత అనేది ప్రతి వ్యక్తికి సంబంధించినది. ప్రతీ సాధకుడికి సంబంధించినది కనుకనే దానికి ఆ విలువుంది.*** ఆ విలువలో మూలాధార చక్రం దగ్గర మనం ఆగిపోయాం. భౌతిక శరీరము దగ్గర మనము ఆగిపోయాం. ఏది జరిగినా భౌతిక శరీరమునకు జరిగితే తప్ప విలువ లేదు మనకి. కాని భౌతిక శరీరము కంటే మిగతాది ఏదో ఉంది అని

మాత్రం మనకి అర్థం అవుతుంది. లేకపోతే ఇంతసేపు ఇక్కడ కూర్చుని వినం కదా! **అదేంటో అర్థం కావటం లేదు, అదే విషాదం.** అర్జునుడి యొక్క విషాదము, సాధకుడి యొక్క విషాదము ఏమిటి అంటే ఎంత మనం తిప్పి తిప్పి చెప్పుకున్నా, భౌతిక శరీరానికి వచ్చేటటువంటి లాభాలు గమనిస్తే తప్ప మనకి తృప్తి రాదు. భౌతిక శరీరానికి లభించేటటువంటి అవార్డ్స్, భౌతిక శరీరము ద్వారా పొందగలిగేటటువంటి అనుభూతులుకి, స్వస్తి ఎలా చెప్పాలి అదే అర్జునుడు విషాద యోగం.

## *ధార్త రాష్ట్రత్వం అంటే ఏమిటి?*

ఏమి చెప్తున్నాడు అక్కడ? ధృతరాష్ట్ర ఉవాచ :- గుడ్డివాడు చెప్తున్నాడు ఎవడా గుడ్డివాడు! ఈ రాష్ట్రానికి అధిపతి. ఈ రాష్ట్రాన్ని ధరించేవాడు. ఏ రాష్ట్రాన్ని? శరీరమనేటటువంటి రాష్ట్రాన్ని ధరించేవాడు. ఆ విధంగా మనందరమూ కూడ ధృత రాష్ట్రులమే. ఖచ్చితంగా గుడ్డివాళ్ళమే. మనం మాత్రమే గుడ్డివాళ్ళం కాకుండా, మనతో పాటు ఉన్న వాళ్ళు కూడ కళ్ళకి గంతలు కట్టుకొని గుడ్డివాళ్ళై పొమ్మంటున్నాము. గాంధారి యొక్క కథలో చెప్పదల్చుకొన్న విశేషం అది. నువ్వు గుడ్డివాడివి సరే, కళ్ళు ఉన్నవాళ్ళ సహాయము తీసుకోవచ్చు కదా! నేను తీసుకోను. నువ్వూ కళ్ళకు గంతలు కట్టేసుకో. అది మనం చేస్తున్నాం. ఆధ్యాత్మికత అనేది, ఆధ్యాత్మిక దీక్షలు అనేవి, ఆధ్యాత్మిక సాధనలు అనేవి వ్యక్తిగతంగా చేసేవి కావు అనేటటువంటి ఫండమెంటల్ పాయింట్స్ (మౌలిక సూత్రాలు) మర్చిపోయాం. వ్యక్తిగత సాధనలకే ప్రాముఖ్యతనిస్తున్నాము. **కాని, ఆధ్యాత్మిక సాధనలు ఒంటరిగా చేయకూడదు.** ఒకే ఐడియా ఉన్నవాళ్ళు కలసి చేసుకోండి. ఈ ఐడియా





లేనివాళ్ళతో కలసి చేస్తే ఏం లాభం? ఈ ఐడియా ఉన్నవాళ్ళతో కలసి గ్రూపుగా చెయ్యాలి. అప్పుడు దానికొక విశేషమైనటువంటి శక్తి సమకూరుతుంది. 27గురు కలసి పని చెయ్యాలి ఎక్కడైనా సరే, మీ ఊళ్ళలో కూడా మీరు ఆ 27 అనేటటువంటి సంఖ్యను మాత్రం వదలకండి ఎట్టి పరిస్థితుల్లోనూ. ఎలాగో అలాగ దాన్ని పూర్తి చేయాలి, మరి ఎలాగ పూర్తి చేస్తాము? ఉన్నారుగా మనకి గురునక్షత్రాలో వాళ్ళను ఇన్వైట్ చేసుకోండి.

రామకృష్ణ మిషన్ వాళ్ళని కాని, శిరిడీ సాయి భక్తులను కాని, సత్యసాయి భక్తుల్ని కాని వాళ్ళతో మీరు కలసిపోవచ్చు. వాళ్ళతో మీరు కలసిపోయి వాళ్ళ స్ట్రెంగ్త్ ఎక్కువయితే వాళ్ళ సాధన చెయ్యండి. మీ సంఖ్య ఎక్కువైతే మీ సాధనలు చెయ్యండి. మనకి నియమాలు లేవు కదా. అంచేత సాయిరామ్ అన్నా ఆ గ్యాప్‌లోకి దూరిపోవచ్చు , రామకృష్ణ పరమహంస యొక్క భజనలో దూరిపోవచ్చు. శిరిడీ సాయి అష్టోత్తర శతనామావళిలో దూరిపోవచ్చు. ఏం ఫరవాలేదు. స్ట్రెంగ్త్ వస్తుంది. లేదంటే వాళ్ళకు కూడ ఇది మీరు చెప్పగలిగితే, అనుగ్రహ మాలామంత్రము చేసుకో గలిగితే మంచిది - ఎందుకు అనుగ్రహ మాలా మంత్రము? మీకు చెప్పాను కదా, అగ్ని, చంద్ర, సూర్య విద్యలకు బీజం అది. అంచేత ఏ విద్య నేర్చుకోవాలో ఆ విద్యకు కావలసినటువంటి పటిష్టత మనం సమకూర్చుకోగలిగితే ఓ.కె. సమకూర్చుకోలేకపోతే, 27 సంఖ్య మాత్రం ఎలాగోలాగ పూర్తి చేసుకోండి. అది మొట్టమొదటి కండిషన్.

రెండవ కండిషన్ ఏమిటంటే ధార్త రాష్ట్రత్వము అనేటటువంటి గుడ్డితనాన్ని మనం వదులుకోవాలి. ఏంటా గుడ్డితనం? " ధర్మక్షేత్రే

కురుక్షేత్రే " - అందరూ ధర్మ క్షేత్రాలకు వెళ్ళేవాళ్ళే. అందరూ సిద్ధ క్షేత్రాలకు వెళ్ళేవాళ్ళే. కాని ఎవరికీ కూడా భగవంతుడు అఖ్ఖర్లేదు. ఏం కావాలిట, అక్కడ మామకాః పాండవాశ్చైవ కిమ కుర్వత సంజయ నా వాళ్ళు, మీ వాళ్ళు ఏమి చేశారు. అక్కడ కూడా అదే గుడ్డితనం. అంటే, పరమ గుడ్డితనం. అంటే ధర్మ క్షేత్రం కురుక్షేత్రంలో అందరూ ఒకటే. ఎగ్జామినేషన్ హాల్‌లో ఆల్ స్టూడెంట్స్ ఆర్ వన్.

కాని ప్రశ్న ఏమి వేస్తున్నాడు వీడు? నా వాళ్ళు , పాండవులు ఏమి చేశారు? దేని కోసం వాళ్ళు కలిశారు? నాకు తెలుసు, యుద్ధం చేసుకోవటానికి కలిశారని తెలుసు, పాండవులు, కౌరవులు వాళ్ళు ఏమి చేస్తుంటే మనకేంటిట? మనకేమైనా లాభం ఉందా? ఈ ధృత రాష్ట్రత్వంలో, ఈ శరీరమనేటటువంటి రాష్ట్రము ధరించినటువంటి గుడ్డివాడికి కొన్ని విషయాలు మాత్రం భోదపడతాయి. వాడు స్థిమితంగా కూర్చుని యోగవిద్య చేయలేకపోయినా, కామన్‌సెన్స్ మాత్రం ఉంటే ఒకటి అర్థం అవుతుంది.

ప్రపంచంలో చావు అనేది తప్పదు, పుట్టిన ప్రతీవాడు చచ్చిపోవలసిందే. రేపు నేను బ్రతికి ఉంటాను అని ఎవడూ గ్యారంటీ ఇవ్వలేడు, చావటం గ్యారంటీ. రేపు నేను బ్రతికి ఉండను అని గ్యారంటీగా తెలిసి, నువ్వు ఈ జీవితంలో ఇళ్ళు అవి కట్టుకున్నావు అనుకో, నీకేమి అర్థం అయినట్లు? అంచేత శిరిడీ సాయి వాళ్ళు ఏమి కట్టుకోలేదు. ఓ చెట్టు క్రింద కూర్చుంటారు, మిమ్మల్ని చెట్టు క్రింద కూర్చోమని నేనేమీ అనటం లేదు. మీరు ఇళ్ళు అవి కట్టుకోండి. ఏమీ అభ్యంతరం లేదు. కాని ఈ భావన మీలో లేకపోతే సత్యసాయి కట్టుతున్నాడుగా అద్భుతమైన బిల్డింగ్స్, మీరూ కట్టుకోండి నో ప్రాబ్లమ్.





కాని బిల్డింగ్‌లో జీవిస్తున్నప్పటికీ కూడ, మీరు ఏ రాష్ట్రంలో జీవిస్తున్నారు? రాష్ట్రం అంటే - శరీరము. మీరు ఏ రాష్ట్రంలో జీవిస్తున్నారో ఆ రాష్ట్రంలోనే గ్యారంటీ లేదు మీకు రేపు ఉండటానికి. ఆ రాష్ట్రమే మీరు వదిలేసిన తరువాత మీ మీద ఇంత ప్రేమను చూపించే వాళ్ళు ఎవరూ మీ దగ్గరకు రారు. అది మనకు కన్పిస్తున్నది కదా! ఇంకా ఎంతసేపు ఉంచుతారు బాబూ! శవాన్ని ఎప్పుడు తీసుకెళ్తారు? అని అడుగుతారు.

అంటే ప్రేమ లేదనా? వాళ్ళకి ప్రేమ లేదని నేను అనటం లేదు. ఇంత జరిగినా కూడ మీ శరీరము మీద ప్రేమ ఉంటే అంతకంటే గుడ్డితనం ఏం ఉంటుంది? అది మీరు ఈ అర్జున విషాద యోగంలో చూసుకోవాలి. పోవటం లేదని మనకు తెలుసు. పోవాలని తెలుసు. తెలిసి కూడ పోగొట్టుకోలేకపోతున్నామే. అదే పెద్ద విషాదము. విషాదం అది. విషాదం ఏంటంటే, నాకు ఈ బాధ ఉంది, ఆ బాధ ఉంది అని కాదు, *దేన్ని గురించి నేను బాధపడకూడదో, దాన్ని గురించి నేను ఇంతగా బాధపడుతున్నాను.*

నడన్‌గా మీకు వైరాగ్యం వచ్చేసింది. బాధ్యతలన్నీ వదిలించుకోవటానికి ఇంతకంటే మంచి ఛాన్స్ నాకు దొరుకుతుందా? దొరకదు. గురువుగారి యొక్క ఆవేదన కూడ ఎప్పుడూ ఒకటే. ఆయన 1960 సెన్సెస్ గురించి చెప్పాడు . 1960 తరువాత ఇప్పుడు 1999- 39 సంవత్సరాలు దాటిపోయాయి. ఇంకా పెరిగిపోయి ఉంటాయి - బాబాజీల సంఖ్య, కాషాయ వస్త్రధారుల సంఖ్య. అప్పటికీ 60 లక్షలు ఉండేది భారతదేశములో కాషాయవస్త్రధారుల సంఖ్య. అంటే ఏమిటి? బాధ్యతలను వదలి పారిపోయినవాళ్ళు సంఖ్య. నిజంగా కాషాయ

బట్టలు కట్టుకొని, అడుక్కుతింటున్నటువంటి వారి సంఖ్య, బిచ్చమెత్తుకునే వారి సంఖ్య 60 లక్షల మంది.

నిజంగా 60 లక్షల మంది, సాధకులే కనుక భారతీయ సంస్కృతిని అర్థం చేసుకొని దాని ప్రచారానికి ప్రయత్నం చేసివుంటే భారతదేశము ఎలా ఉండేది? భారతీయ సంస్కృతిని గురించి తెలిసినటువంటివారు సంస్కృతిని గురించి ఏం ప్రయత్నం చేస్తున్నారు? జగద్గురువులు అని పేరు పెట్టేసుకుంటారు తప్ప.

మరి ఇదంతా క్రిటిసైజ్ చేసికోవటానికి కాదు ఇక్కడ కూర్చుంది మనం. అలాచేస్తే మనకన్నా నికృష్టులు ఎవరూ ఉండరు. ఇదంతా ఎందుకు చెప్పుకుంటున్నాము? మరి వాళ్ళెవ్వరు ఏమి చెయ్యకపోతే, నువ్వేమి చేస్తున్నావు? నీకేదైనా బాధ్యత ఉందా లేదా! ఆ బాధ్యతను స్వీకరించు. ఉన్న బాధ్యతలు వదిలేసుకోవటం కాదు, ఉన్న బాధ్యతలే కాకుండా ఇదొక క్రొత్త బాధ్యత, అదనపు బాధ్యత.

మన దగ్గర బాధ్యతలను తగ్గించేటటువంటి ప్రాసెస్ ఏమీ లేదు. వచ్చారంటే బాధ్యతలు పెరుగుతాయి. అందుకే 4 గంటలు చేయలేను మాస్టారు అంటే, 6 గంటలు చేసుకో అంటున్నాను. మరి తగ్గించాలి కదా! అదీ మన ప్రాసెస్, జీవిత విధానము. ఇలా కనుక మనం చేసుకుంటే విషాదం ఉండదు. ముందు ఈ పాయింట్ అర్థం చేసుకోండి. శరీరము మీద వ్యామోహము వద్దు. వ్యామోహం వద్దు అన్నానని వదిలేసుకున్నారనుకోండి. తగలబడుతుంది. దానికి కావలసినటువంటి ఆహారము ఇవ్వండి, మీకు కావలసినటువంటి సుఖాలు ఏవైనా ఉంటే పరిపూర్ణంగా ఆ సుఖాలు అనుభవించండి. సుఖాలు ఏమీ వద్దు అనటం లేదు. ఎండ మండిపోతుంది, కాలేజీకి





వెళ్ళాలి, నడుచుకుంటూ వెళుతున్నాను. ఎవరో ఎ.సి కార్ తీసుకు వచ్చి మాస్టారు ఎక్కండి అంటే కష్టపడమన్నారు మా గురువు గారు అని మానేయకండి. పిచ్చి భ్రమ. మీ గురువు గారే ఎ.సి కార్ పంపించారని అనుకోవచ్చు కదా! అనుకోము మళ్ళీ ఈవిధంగా కష్టపడతాం కాని బాధ్యతవస్తే పారిపోతాం. నిజంగా ఏదైనా కష్టం వస్తే మా గురువుగారు పంపించారు అనుకోడు, అది మాత్రం పోవాలి. ఇదీ ధృత రాష్ట్రత్వం. ఈ గుడ్డితనాన్ని మనం పోగొట్టుకోవాలి, ఈ పాయింట్ గుర్తుంచుకోండి. ఈ గుడ్డితనంలో వేసేటటువంటి అనేక ప్రశ్నల పరంపర ఒకటి నుంచి 14వ శ్లోకం వరకు వస్తాయి.

ధృతరాష్ట్ర ఉవాచః-

*ధర్మ క్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః*<br>
*మామకాః పాణ్డవాశ్చైవ కిమ కుర్వత సంజయ॥* *(భ॥గీ॥ 1-1)*

అర్థం:- ధృతరాష్ట్రుడు: సంజయా! ధర్మానికి నిలయమైన కురుక్షేత్రంలో యుద్ధ సన్నద్ధులై నిలచిన నా వాళ్ళు, పాండవులు ఏం చేశారు?

సంజయ ఉవాచ :-

*దృష్ట్వా తు పాణ్డవానీకం వ్యూఢం దుర్యోధన స్తదా*<br>
*ఆచార్యముపసఙ్గమ్య రాజా వచన మబ్రవీత్॥* *(భ॥గీ॥ 1-2)*

అర్థం:- సంజయుడు: యుద్ధానికి సంసిద్ధులైన పాండవ సైన్యాలను చూసి దుర్యోధనుడు ద్రోణాచార్యుల దగ్గరికి వెళ్ళి ఇలా అన్నాడు.

*పశ్యైతాం పాణ్డుపుత్రాణా మాచార్య మహతీం చమూమ్*<br>
*వ్యూఢాం ద్రుపదపుత్రేణ తవ శిష్యేణ ధీమతా॥* *(భ॥గీ॥ 1 - 3)*

అర్థం:- ఆచార్యా! మీ శిష్యుడూ, ధీమంతుడు అయిన ధృష్టద్యుమ్నుడు వ్యూహం పన్నిన పాండవుల మహాసైన్యాన్ని చూడండి.

అత్రశూరా మహేష్వాసా, భీమార్జున సమా యుధి,
యుయుధానో విరాటశ్చ ద్రుపదశ్చ మహారథః॥ (భ॥గీ॥ 1 - 4)
ధృష్ట కేతు శ్చేకితానః కాశీరాజశ్చ వీర్యవాన్,
పురుజిత్కున్తి భోజశ్చ శైబ్యశ్చ నరపుఙ్గవః॥ (భ॥గీ॥ 1 - 5 )
యుధామన్యుశ్చ విక్రాన్త ఉత్తమౌజాశ్చ వీర్యవాన్,
సౌభద్రో ద్రౌపదేయాశ్చ సర్వ ఏవ మహారథాః॥ (భ॥గీ॥ 1 - 6 )

అర్థం:- నిపుణులు, శౌర్యంలో భీమార్జున సమానులు ఉన్నారు. సాత్యకి, విరాటుడు, ద్రుపదుడు, ధృష్టకేతువు, చేకితానుడు, పురుజిత్తు, కుంతిభోజుడు, కాశీరాజు, శైబ్యుడు, యుధామన్యుడు,ఉత్తమౌజుడు, అభిమన్యుడు, ఉపపాండవులు కూడా ఉన్నారు. వీళ్ళందా మహారధులే.

అస్మాకం తు విశిష్టా యే తాన్నిబోధ ద్విజోత్తమ,
నాయకా మమ సైన్యస్య సంజ్ఞార్థం తాన్ బ్రవీమి తే॥
(భ॥గీ॥ 1 - 7 )

అర్థం:- బ్రాహ్మణోత్తమా! ఇక మన సైన్యంలో ఉన్న నాయకులూ, సుప్రసిద్దులు అయిన వాళ్ళ గురించి కూడా చెపుతాను.

భవాన్ భీష్మశ్చ కర్ణశ్చ కృపశ్చ సమితిఞ్జయః,
అశ్వత్థామా వికర్ణశ్చ సౌమదత్తి స్తథైవచ॥ (భ॥గీ॥ 1 - 8 )
అన్యే చ బహవశ్శూరా మదర్థే త్యక్తజీవితాః,
నానాశస్త్ర ప్రహరణా స్సర్వే యుద్ధ విశారదాః॥ (భ॥గీ॥ 1 - 9 )

అర్థం:- మీరు భీష్ముడు, కర్ణుడు, కృపాచార్యుడు, అశ్వత్థామ, వికర్ణుడు, సౌమదత్తి ఉన్నారు. ఇంకా ఎంతో మంది శూరాగ్రేసరులూ, యుద్ధ విశారదులూ నా కోసం జీవితాల మీద ఆశ వదలి సిద్ధంగా ఉన్నారు.

అపర్యాప్తం తదస్మాకం బలం భీష్మాభిరక్షితమ్,
పర్యాప్తం త్విదమేతేషాం బలం భీమాభిరక్షితమ్॥
(భ॥గీ॥ 1 -10 )





అర్థం:- భీష్ముడు రక్షిస్తున్న మన సైన్యం అపరిమితం. భీముడి రక్షణలో ఉన్న పాండవ సైన్యం పరిమితం.

అయనేషు చ సర్వేషు యథాభాగ మవస్థితాః,
భీష్మ మేవాభిరక్షంతు భవన్త స్సర్వ ఏవ హి ॥
( భ॥ గీ॥ 1 - 11)

అర్థం:- అందువల్ల మీరంతా యుద్ధరంగంలో మీమీ స్థానాలు వదలి పెట్ట కుండా భీష్ముడిని కాపాడాలి.

తస్య సంజయన్ హర్షం కురువృద్ధః పితామహః,
సింహనాదం వినద్యోచ్చైః శంఖం దధ్మౌ ప్రతాపవాన్ ॥
( భ॥గీ॥ 1 - 12 )

అర్థం:- అలా అంటున్న దుర్యోధనుడికి సంతోషం కలిగిస్తూ కురువృద్ధుడైన భీష్ముడు సింహనాదం చేసి శంఖం పూరించాడు.

తత శ్శంఖాశ్చ భేర్యశ్చ పణవానకగోముఖాః,
సహసై వాభ్యహన్యంత స శబ్దస్తుములో భవేత్ ॥
( భ॥గీ॥ 1 - 13 )

అర్థం:- వెంటనే కౌరవ వీరుల శంఖ, భేరీ, ఢక్కా, మృదంగ, గోముఖాది ధ్వనులతో దిక్కులన్నీ పిక్కటిల్లాయి.

తత శ్వేతైర్హయైర్యుక్తే మహతి స్యందనే స్థితౌ,
మాధవః పాండవశ్చైవ దివ్యౌ శంఖౌ ప్రదధ్మతుః ॥
(భ॥ గీ॥ 1-14)

అర్థం :- అప్పుడు తెల్లగుర్రాలు కట్టిన గొప్ప రధం మీద కూర్చున్న కృష్ణార్జునులు కూడా తమ దివ్య శంఖాలు పూరించారు.

ఇవన్నీ (1-11 వరకు) గుడ్డితనంలో వేసేటటువంటి ప్రశ్నలు. దాన్ని మీరే మీరంతటవిశ్లేషణ చేసుకోండి. ఎప్పుడయితే ఈ విధమైన అవగాహన కొరకు ప్రయత్నిస్తున్నామో, మన లోపల ఉన్నటువంటి జగద్గురువు కావలసినటువంటి పరిస్థితులు కల్పించగలుగుతాడు.

*నహి కళ్యాణ కృత్కశ్చి ద్దుర్గతిం తాత గచ్ఛతి* అని ప్రొద్దున భగవద్గీత 6వ అధ్యాయము 40వ శ్లోకములో చదువుకున్నాము. అంచేత మనకి ఈ గుడ్డితనం వల్ల నాకు ఏం చెయ్యాలో తెలియటం లేదు, ఇది మాత్రం వద్దు అనిపిస్తుంది .

మరి ఏం చెయ్యాలి?

నువ్వేం చెయ్యలేవు, మనకే ఆ చెయ్యగలిగే పరిస్థితే ఉంటే ఇంత గందరగోళం ఉండదు. అప్పుడేం చెయ్యాలి? లోపల ఉన్నటువంటి ఆ కేసిం, లోపల ఉన్నటువంటి ఆ సంధి, లోపల ఉన్నటువంటి ఆ జగద్గురువు తన శంఖారావం చేస్తాడు. మనం చెయ్యం. వాడు తీసికెళతాడు రధాన్ని. వాడు రెండు సేనల మధ్య తీసికెళ్ళి నించోబెడతాడు తప్ప, సాధకుడు నడుపుకోలేడు రధాన్ని. నడుపుకున్నా ఏమవుతాడు? కూలబడతాడు. బాబోయ్ యుద్ధం చెయ్యను, వీళ్ళతోనా నేను యుద్ధం చేసేది అని బేజారైపోతాడు కూడ. చేతకాని వాడిలాగా మారిపోతాడు. కాని *రధం నడపవలసినది ఎవరో వాడిని నడపనీయండి.* **అది మనం చేసేటటువంటి సాధన**. మనకి అర్థం అయింది, ఇదీ పరిస్థితి, ఈ పరిస్థితి నుంచి దాటాలి అని. దానికి ఇంకోటి కూడ మనం చెయ్యగల్గింది చేసుకుందాము. కనీసం రోజుకు 4 గంటల సమయము నేను నా కార్యక్రమాలను అన్నింటిని మానుకొని దీని కొరకు వినియోగిస్తాను అనే ధృఢ నిర్ణయము తీసుకుందాము.

అంతవరకు ఓ.కె. తర్వాత ఏం చెయ్యాలి? రధాన్ని మీరు నడపకండి, మీరు నిర్ణయాలు తీసుకోకండి, రధాన్ని ఆ జగద్గురువునే నడపనీయండి. ఒక్క అర్జుననికే కాదు, ఎవరైతే స్వేచ్ఛగా ఇష్టానుసారంగా తమ రధాల యొక్క కళ్ళాలను జగద్గురువుకు





ఇచ్చివేస్తారో వాళ్ళందరి రధాలను వాడే నడుపుతాడు. అది ఇంకో గ్యారంటీ. ఇలా గ్యారంటీలు ఇస్తూనే ఉంటాడు ప్రతిసారి.

అంచేత అర్జునుడు ఎప్పుడైతే యుద్ధానికి రెడీ అయ్యాడో, ఎలా చెయ్యాలి, ఎవరితో యుద్ధం చెయ్యాలి తెలియదు. మహాభారత యుద్ధం ఇప్పుడెల్లా జరిగిపోతోందో. మీకు తెల్సా? ఎవరితో యుద్ధం చేస్తున్నారో, గత 20 ఏళ్ళుగా. గత కొన్ని సంవత్సరాలుగా మహాభారత యుద్ధంలో మనం యుగ సైనికులుగా పనిచేస్తూనే ఉన్నాము. ఏ మహాభారత యుద్ధంలో - ఎక్కడ మీరు యుద్ధం చేస్తున్నారో నాకేమి కన్పించటంలేదు. ఎంచేత కన్పించటంలా, ఎవరితోయుద్ధం చెయ్యాలో ఎక్కడ యుద్ధం చెయ్యాలో మనకి తెలియదు కదా! ఎక్కడ మనం ఉన్నాము. అక్కడ నుంచి ఎక్కడ యుద్ధం చెయ్యాలో అక్కడకు తీసికెళ్ళేటటువంటి బాధ్యత ఎవరిది? జగద్గురువుది. ఇచ్చేయండి వాడికి బాధ్యత. ప్రతిరోజు మనం చేసేటటువంటి గంట అనుగ్రహ మాలామంత్రము. మన రధము యొక్క కళ్ళాలు అతనికి అప్పచెబుతున్నటు వంటి భావనతో చేయ్యలి.. ఎక్కడ ఉన్నాడతను, ప్రతి అక్షరానికి మధ్య ఉన్నటువంటి సంధిలో, **ప్రతి అక్షరానికి మధ్య ఉన్నటువంటి** గ్యాప్‌లో ఉన్నాడు. ఆ భావంతో ఇవ్వండి వాడికి, రధం యొక్క కళ్ళాలను.

*పాంచజన్యం హృషీకేశో దేవదత్తం ధనంజయః ।*
*పౌండ్రం దధ్మౌ మహాశంఖం భీమకర్మా వృకోదరః ॥(భ॥ గీ॥ 1- 15 )*

*అనన్తవిజయం రాజా కున్తీపుత్రో యుధిష్ఠిరః ।*
*నకుల స్సహదేవశ్చ సుఘోష మణిపుష్పకౌ॥ (భ॥ గీ॥ 1- 16 )*

అర్థం :- శ్రీ కృష్ణుడు పాంచజన్యం, అర్జునుడు దేవదత్తం, భీముడు పౌండ్రకం ఊదారు. ధర్మరాజు అనంతవిజయం, నకుల సహదేవులు

నుఘోషమణి పుష్కములను పూరించారు. కాశీరాజు, శిఖండి, ధృష్టద్యుమ్నుడు, విరాటుడు, సాత్యకి, ద్రుపదుడు,ఉపపాండవులు, అభిమన్యుడు తమ తమ శంఖాలు అన్నివైపులా ఊదారు.

ఇదంతా మనము చదువుకున్నాము కదా. పాంచజన్యమైనటువంటి శరీరాలు, దేవదత్తము అయినటువంటి పరిస్థితులు, వీటన్నిటిని కూడా మనము అవగాహన చేసుకుంటూ మెల్లమెల్లగా ఈ శంఖారావాన్ని పూరిద్దాం. మనం చేస్తున్నటువంటి ఈ సాధనలో ఒక గంట సేపు అది చేశాక, మనము ఏమి చేస్తున్నాము? 3 గంటల పాటు - స్వాధ్యాయం చేసుకుంటున్నాము. ఆ స్వాధ్యాయం యొక్క లక్ష్యము ఏమిటో అర్థం చేసుకోండి. మీరు చేసినటువంటి స్వాధ్యాయం అంటే అక్షరాల కూర్పే కదా. ఆ అక్షరాల కూర్పు అంటే మళ్ళీ అదొక శబ్దాన్ని కలుగచేస్తుంది. మౌనంగా మీరు చదివిన అక్షరాలను మనస్సులో ఉచ్ఛారణ చేస్తూనే ఉంటారు కదా అదేమి చేస్తుంది?

*స ఘోషో ధార్త రాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్,*
*నభశ్చ పృధివీం చైవ తుములో వ్యనునాదయన్ ॥ (భ॥గీ॥ 1 - 19 )*

అర్ధం :- ఓ ధృతరాష్ట్ర మహారాజా! ఆ శంఖారావములు దిక్కులు బ్రద్దలు చేయుచు రోదసి నిండి ధార్తరాష్ట్రుల గుండెలు అవియజేసెను. అనగా కౌరవ సైన్యమునకు ధైర్యము సడలి భీతి వాటిల్లెను.

భూమి, ఆకాశాలు,దద్ధరిల్లుతాయి, దద్ధరిల్లాలి మీవి - భూమి అంటే మూలాధార చక్రం. ఆకాశం అంటే విశుద్ధి. ఇవి దద్ధరిల్లాలి మీ సాధనతో. మీరు చదివేటటువంటి ఆ పుస్తకాల వల్ల ఇది జరుగుతుందేమో చూసుకోండి. ఇది జరగటం ఏమిటి ? స ఘోషో ధార్త రాష్ట్రాణాం . మీ ఘోష ఉందే ఈ స్వాధ్యాయం యొక్క ఘోష, ఈ పుస్తకాల యొక్క ఘోష, ధార్త రాష్ట్రుల యొక్క హృదయాన్ని విదీర్ణం





చెయ్యాలి. ధార్తా రాష్ట్రులు అంటే ఎవరు? మనమే - గుడ్డివాళ్ళం. మన యొక్క ఇంద్రియాలు దాని ఇష్టం వచ్చినట్లు వెళ్ళిపోతుంటాయి. అది నీరసంగా ఉందంటుంది, బాధగా ఉందంటుంది, వడిపోతానంటుంది, వడిపోతానని చెప్పి బెదిరిస్తూ ఇంకేదో చేస్తుంటుంది.

టి.వి. చూస్తావు జపం మానేసి. స్వాధ్యాయం మానేసి, పక్కింటి వాళ్ళతో కబుర్లు చెబుతావు, కానీ నోరుమూసుకొని కూర్చోవుగా. వాళ్ళు అలా చేస్తారు, వీళ్ళు ఇలా చేస్తారు అని మనస్సులో ఆలోచించుకుంటూ ఉంటావు. ఖాళీగా ఉండవు కదా, నిద్రపోగలిగితే ఓ.కె నిద్రపో. అది వేరే విషయం. కాని నిద్రపోకపోతే నువ్వు ఖచ్చితంగా ఏదో ఒక పని చేసే బదులు ఎంత బాధలో ఉన్నా ఈ పని చెయ్యి. కాని ఈ పని ఎలా చెయ్యాలి?

స ఘోషో ధార్త రాష్ట్రాణాం హృదయాని వ్యధారయత్

మన ఇంద్రియాలు కూడా గుడ్డిగా ఉన్నవి. జ్ఞానేంద్రియాలు గ్రుడ్డివి, కర్మేంద్రియాలు గ్రుడ్డివి. వాటి యొక్క హృదయాల్ని చీల్చి చెండాడండి. జ్ఞానేంద్రియాలు కూడా ఒక విశుద్ధమైనటువంటి దారిలో వెళ్ళాలి. తెలిసినటువంటి దారిలో వెళ్ళాలి. మహాత్ములు ఏర్పరచినటువంటి దారిలో వెళ్ళాలి. ఎలా తెలుస్తుంది ఆ దారి? పుస్తకాల వల్ల తెలుస్తుంది. అంతకంటే, ఇంకో దారిలేదు తెలియాలంటే. కాని అన్ని పుస్తకాలు మీరు చదవాల్సిందే. ఏదో ఒక్క పుస్తకం చదువుతాము అంటే కుదరదు. కాని దానికి నేను ఒక షార్ట్ కట్ అందివ్వటానికి ప్రయత్నం చేస్తున్నాను. ఆ పుస్తకాలన్నింటిని కూడ కూర్చి దానికి కావలసినటువంటి జ్ఞానాన్ని ప్రతి క్లాసులోను ఇవ్వటానికి ట్రై

చేస్తున్నా. అంచేత నేను చెప్పే ఈ మాటలు ఏ ఒక్కపుస్తకంలోంచి కాదు, నేను చదివిన పుస్తకాల యొక్క, నేను చేసిన స్వాధ్యాయం యొక్క, నేను చదివిన మహాత్ముల యొక్క జ్ఞానాన్ని అందిస్తున్నాను. మనం ఎంత వరకు ఆచరించగలము, ముందు మీరు అర్థం చేసుకుంటే, వింటే - లేదు - నేను చెప్పిన రెండు ముక్కలే విని మహాత్ములు చెప్పారంటే, ఈ రెండు ముక్కలే చెబితే వారు మహాత్ములు ఎలా అవుతారు?

కాని కనీసంఈ రెండు ముక్కలు స్టార్టింగ్ పాయింట్‌లా పనిచేసి దారి తప్పకుండా క్రమం తప్పకండా ఈ దారిలో వెళ్ళండి అని మార్గదర్శనం చేస్తాయి. అందుకు ఆ పుస్తకాలు చదువమంటున్నాను. ఆ పుస్తకాలు ఒకరోజు, రెండు రోజులలో చదివేయండి. మీకు చదవటానికి ఇన్నిన్ని రోజులు పడితే ఎట్లా. మీరు ఖాళీగా కూర్చునప్పుడు కూడ మీరుచదవలేకపోతే ఎట్లా. చదవాల్సిందే రోజుకు 4 గంటలయితే ఇంటి దగ్గర చదివితే ఇక్కడ రోజుకు 8 గంటలు చదవాలి మీరు. సాధన 24 గంటలు చేసుకోవాలి మరి. ఎలా చెయ్యాలో చూస్కోండి దాన్ని. చెయ్యచ్చు అని నేను, నవ్వులాటంగా ఏమి చెప్పడంలా. ఒక్క రోజులో 125 గంటల జీవిత కాలాన్ని జీవించవచ్చు అని గురుదేవులు ప్రూవ్ చేశారు. 24 గంటలుకాదు అది, 125 గంటలు అది. కాని ముందు 24 గంటలు ఉపయోగించుకుంటే కదా. 26 గంటలు వస్తుంది.

ప్రకృతిలో నున్న గొడవ ఏమిటంటే మీకు రెండో గంట, ఒక గంట అయ్యాక వస్తుంది తప్ప ముందు రాదు. ఎవడికైనా అంతే. శ్రీరామశర్మ ఆచార్య గారికైనా అంతే. శ్రీకృష్ణునికైనా అంతే. ఎనిమిది తరువాత తొమ్మిది వస్తుంది, తొమ్మిది తరువాత పది వస్తుంది.





25వ గంట వస్తుంది. 24వ గంట కూడ మీరు ఉపయోగించుకుంటే. అందువలన మీ లక్ష్యం ఏమిటంటే ఒక్కరోజులో 5 రోజుల జీవిత కాలాన్ని మీరు జీవించగలగాలి, ఇది సంభవమే.

శ్రీరామశర్మ ఆచార్య యొక్క జీవితం దాన్ని నిరూపిస్తుంది. దీన్ని ఎప్పుడు చెయ్యగలుగుతారు."**సఘోషో ధార్త రాష్ట్రాణాం హృదయాని వ్యధారయాత్**" మీకు ఒక గంట అయిపోయే సరికల్లా గడియారం చూసుకొని అమ్మయ్య, ఇంకా 30నిముషాలే ఉంది. అలాంటి మైండ్ ఉంటే ఎట్లా? ముందు మనం చేస్తున్నటువంటి పనిలో, మనం చేయదల్చుకున్న దాన్ని పరిపూర్ణంగా చేద్దాం. పూర్తి చేసేద్దాం. చదువుతున్నాం పుస్తకం, పూర్తి చేసేద్దాం. కావాలంటే రెండోసారి చదువుదాం, నాలుగోసారి చదువుదాం అనేటటువంటి భావనే, ఆ ధార్తరాష్ట్రుల యొక్క , అంటే ధృతరాష్ట్రుల కుమారుల యొక్క హృదయాన్ని విదీర్ణము చేయుటయే కాకుండా మీ యొక్క మూలాధార చక్రం నుంచి, విశుద్ధి చక్రం వరకు, విశుద్ధి చక్రం నుంచి మూలాధార చక్రం వరకు ఒక విచిత్రమైనటువంటి గమనం జరగడం మొదలుపెడుతుంది. దాన్నే ఇడ, పింగళ నాడుల మధ్య సమన్వయం అని చెప్పుకుంటూ ఉంటాము యోగ భాషలో. పేర్ల జోలికి మీరు వెళ్ళకండి. మీకు తెలిసినా తెలియకపోయినా ఖచ్చితంగా అదే జరుగుతుంది.

" **స ఘోషో ధార్త రాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్ నభశ్చ పృథివీం చైవ** " - అప్పుడు. ఇంతవరకు బాగానే ఉంది సాధన, మీరు బాగానే చేసేనంకుంటూ ఉంటారు, మాస్టారు చెప్తూ ఉంటారు, అదే చేసేస్తుంటాము. ఇది చేసేస్తుంటాము కాస్త, ఒకసారి అలా మౌనంగా

వుంటాము. అంతా బాగానే ఉంది, జరిగిపోతుంటాయి.

లోపల ఉన్నటువంటి జగద్గురువు అప్పుడు కదలిక మొదలుపెడతాడు. మీ సాధన క్రమ బద్ధంగా జరిగిపోతుంటే, ఎదుగుదల ఉంటుంది ప్రతిరోజు సాధనలో. ఎదుగుదల ఉందీ అంటే ప్రాబ్లమ్‌లు వస్తాయి. చిన్న కుర్రవాడిగా ఉంటే ఎంత హాయో. ఆలోచించుకోండి. మనం 3 ఏళ్ళ వయస్సులోనే ఆగిపోయుంటే బలేగా ఉండేది. మనం ఏమి ఆలోచించక్కర్లేదు. ఆలోచించవలసిన వాళ్ళు ఆలోచిస్తుంటారు. నాయనా, బాబూ అంటూ ఉంటారు, మనం చేసే పిచ్చి పనులు అన్ని చేస్తూ ఉండవచ్చు. విరగ్గొట్టేవన్నీ విరగొట్టవచ్చు. మావాడు కొంచెము అల్లరివాడు అంటుంటారు . కాని తప్పదుగా ఎదిగాం. ఎదిగేనరికల్లా స్కూలుకు వెళ్ళటం, స్కూలు నుంచి కాలేజికి వెళ్ళటం. కాలేజ నుంచి బాధ్యతలు అన్ని చుట్టు ముడుతూ ఉంటాయి.

సాధన చేశాం, మూలాధార చక్రం నుంచి విశుద్ధి చక్రం వరకు ఉన్నటువంటి ఘోష, అక్షర ఘోష మీరు చదివిన ప్రతి అక్షరము కూడ ఆ దళాల మీద ఎఫెక్ట్ చూపిస్తూనేఉంటుంది. ఇచ్చట మీరు సాధన చేసిన వాళ్ళకే కాదు. బయటవాళ్ళు ఎవరో న్యూస్ పేపర్ చదువుతున్నాడనుకోండి, వాడికి కూడా ఆ దళాలలో అక్షరాల కదలిక ఉంటేనే ఆ న్యూస్ పేపర్ వాడికి అర్థం అవుతుంది. లేకపోతే అక్షర జ్ఞానము ఉండదు వాడికి. అంచేత అక్షర జ్ఞానం చాలా ముఖ్యం. ఆ అక్షర జ్ఞానమే కుండలినీ జాగరణకు ఆధారమవుతుంది. అంతా నవ్యంగా జరుగుతుంది. ఈ మధ్యన గురువు వస్తాడు. ఈ సాధన కూడా చెయ్యి అంటాడు. మామూలుగా చేసేసుకున్నా ఇంకేముందిలే దీని తర్వాత ఇది జరుగుతుంది, దీని తర్వాత ఇది జరుగుతుందిలే





అనుకుంటే ఊరుకోడుగా. దీని తరువాత మీరు రోజూ అనుకున్నట్లుగా జరగదు. ఏదో మార్పు తీసుకొని వస్తాడు. ఏం చేశాడు.

*అథ వ్యవస్థితాన్ దృష్ట్వా ధార్తా రాష్ట్రాన్ కపిధ్వజః ।*
*ప్రవృత్తే శస్త్రసంపాతే ధనురుద్యమ్య పాండవః ॥( భ॥ గీ॥ 1 - 20 )*

అర్థం :- కురురాజా! అప్పుడు అర్జునుడు యుద్ధ సన్నద్ధులైన దుర్యోధనాదులను చూసి, గాండీవం ఎత్తిపట్టి

ఒక వ్యవస్థ ఏర్పడినది. ఒక గాడిలో పడిపోయింది. " అథ వ్యవస్థితాన్ దృష్ట్వా " ఒక ఆర్గనైజ్డ్ వేలో పడిపోయాడు. ప్రొద్దున్నే నిద్ర లేచాడు, పళ్ళు తోముకున్నాడు, కాఫీ త్రాగాడు, టి.వి. చూశాడు. న్యూస్ పేపర్ చూశాడు. గబగబా స్నానం చేసేశాడు. బట్టలేసుకున్నాడు. కాలేజికి వెళ్ళాడు. ఆఫీసుకు వెళ్ళిపోయాడు. ఆఫీసు నుంచి ఇంటికి వచ్చేశాడు. ఆఫీసరు తిట్టిన కోపాన్నంతా, ఇంట్లో పిల్లల మీద, వాళ్ళ మీద చూపిస్తాడు. నాలుగు ఉతుకుతాడు వాళ్ళని. ఏదో వంక పెట్టి ఉతికేశాక, ఈలోపు ఫ్రెండ్ ఎవడో వస్తాడు. పిల్లలు ఆనందిస్తారు, భార్య ఆనందిస్తుంది. అమ్మయ్య వీడు ఇంక బయటకు పోతాడని. సరే వీడు బయటకు పోతాడు, బయటకు పోయి తిరిగి వస్తాడు. తిరిగి వచ్చిన తరువాత పిల్లల అదృష్టం బాగుంటే నవ్వుతూ మాట్లాడతాడు. పిల్లల అదృష్టము బాగుండకపోతే ఏమో ఆ డైలాగ్స్ అన్నీ మీకు తెలుసు కదా! అదంతా జరిగిపోతుంటుంది. అంచేత తెలివైన పిల్లలు ఏం చెయ్యాలన్నమాట. తండ్రి బయటకు వెళ్ళిపోగానే తండ్రి వచ్చే టైమ్ చూసి నిద్రపోవాలి. అది సరే అదంతా ఒక వ్యవస్థలో ఉంది కదా జీవితము.

" అథ వ్యవస్థితాన్ దృష్ట్వా " ఈ వ్యవస్థే సుఖం అనుకుంటున్నాము. ఈ వ్యవస్థ బ్రేక్ చెయ్యాలి మనం. తప్పితే కష్టపడతాం. కాని ఎప్పుడైతే మీరు జగద్గురువు దగ్గరకో, ఆ మౌనం దగ్గరకో వెళ్ళటం

మొదలుపెడతారో, ఏ క్షణంలో మీరు ఆర్గనైజ్ అయిపోయారో అంతా ఒక వ్యవస్థలో పడిపోతుంది.

*ప్రవృత్తే శస్త్ర సంపాతే ధనురుద్యమ్య పాణ్డవః ।*
*హృషీకేశం తదా వాక్యం ఇదమాహ మహీపతే ॥*

*( భ॥ గీ॥ 1 - 20 )*

అర్థం :-కురురాజా! అప్పుడు అర్జునుడు యుద్ధసన్నద్ధులైన దుర్యోధనాదులను చూసి, గాండీవం ఎత్తి పట్టి శ్రీ కృష్ణుడితో " అచ్యుతా! రెండు సేనల మధ్య నా రధాన్ని నిలబెట్టు" అన్నాడు.

అప్పుడు ఆ లోపల ఉన్నటువంటి ఆ జగద్గురువు ఒక మాట చెప్పిస్తాడు. శిష్యుడే చెప్తాడు. కాని శిష్యుడు చెప్పడు. మీరు మళ్ళీ మళ్ళీ **గుర్తుంచుకోండి. మీరు సాధన చేస్తున్నారు. మీరు వచ్చి ఇదంతా వింటున్నారు అనే అపోహలో పడకండి.** మీకు ఇంకా ఆ శక్తి రాలేదు. మీరు ఏమి చెయ్యలేదు ఇంకా. మీకు చెయ్యగలిగేటటువంటి స్థితి మీరు గురువులయ్యాక వస్తుంది. అంతకంటే ముందు రాదు.

## *దివ్యం దదామితే చక్షు*

*న తు మాం శక్యసే ద్రష్టు మనేనైవ స్వచక్షుషా ।*
*దివ్యం దదామి తే చక్షుః పశ్య మే యోగమైశ్వరమ్ ॥*

*( భ॥ గీ॥ 11 - 8 )*

అర్థం :- కాని నీవు నీ చర్మ చక్షువులతో నా దివ్య రూపమును చూడజాలవు. అందుచే నీకు దివ్యదృష్టి నొసంగుచున్నాను. ఈ దివ్య దృష్టితో, లేక జ్ఞాన దృష్టితో ఈశ్వర సంబంధమగు నా యనంత మహిమను చూడుము.

ఆ దివ్యమైనటువంటి కన్ను ఎవడు ఇస్తాడు? గురువే ఇస్తాడు. దదామి బుద్ధి యోగంతం...... ఆ బుద్ధి యోగం కూడా నేను ఇస్తాను.





లేకపోతే వాడికి చెయ్యాలనిపించదు. అంచేత మీరు ఏదో సాధన చేసేసుకుంటున్నారు.మీ ప్రతాపం వల్ల చేసుకుంటున్నారు అనుకోకండి. అంచేత శిష్యుడికి నేను సాధన చెయ్యాలి అనేటటువంటి కోరిక కూడా ఆయనే కల్పిస్తాడు. దీన్ని అర్థం చేసుకోండి ఇక్కడ. ఎక్కడ మీ జీవితం ఒక రజ్జులో పడిపోతుందో, ఒక వ్యవస్థ ప్రకారం జరిగిపోతుందో, ఖచ్చితంగా బ్రేక్ వస్తుంది అక్కడ. రావాలి.

అందుకే గురువులు జీవించియున్నటు వంటి సంస్థలో మాస పత్రికలు రన్ అవుతున్నటువంటి సంస్థలో, మీరు గమనించుకోండి, ప్రతి నెల సాధనలు మారిపోతుంటాయి. ప్రతి నెల ఏదో ఒక బరువైనటువంటి సాధన తీసుకొచ్చి గురువులు పడ వేస్తుంటారు. అఖండ జ్యోతి తీసికోండి, సనాతన సారధి తీసుకోండి. రామకృష్ణ ప్రభ తీసికోండి. కాని రామకృష్ణ ప్రభలో ఆ రన్ చేసే ఎడిటర్ మంచి సాధకుడై యుండాలి. లేకపోతే మీ మీద బరువేమీ పడదు. అప్పుడు ఏమవుతుంది. "వ్యవస్థితాన్ దృష్ట్వా " మళ్ళీ మీరు ఆర్గనైజ్ అయిపోతారు. అంచేత అది గమనం చేసుకోండి.

అర్జున విషాద యోగం మీకు చెప్పేదేమిటంటే రెగ్యులర్‌గా , *రొటీన్‌గా మీరు ఒకే సాధనని, ఒకటే జీవిత విధానాన్ని మీరు జీవిస్తూ ఉంటే రాలేడు జగద్గురువు. జగద్గురువు వచ్చాడో గందరగోళము చేసి పారేస్తాడు.* రెండు సేనలకి మధ్య తీసికెళ్ళి నిలుపు అన్నదెవరు? అర్జునుడు. కాని అర్జునుడికి తెలియాలి, తను అన్నా అది జరిగింది అంటే కృష్ణుడి వలన జరుగుతుంది. ఆ భావన అర్థం చేసుకోండి, ఎందుకు చెప్తున్నానో నేను. అడిగింది అర్జునుడే, కాని ఎవరిని అడిగాడు? జగద్గురువుని. అంచేత శ్రీ కృష్ణుడు రధాన్ని తీసికొని వెళ్ళకపోతే

అర్జునుడు ఏమి అనేవాడు కాదు. అంచేత మీరు ఏమైనా అడగండి జగద్గురువుని. ఏమి ఫరవాలేదు. ఆ మౌనంలో అనుగ్రహ మాలా మంత్రం చేస్తున్నప్పుడు మీ ఇష్టంఏదైనా అడగండి. మీ జీవిత రధాన్ని ఎటు తీసికెళ్ళాలి? ఎటు తీసికెళ్ళి ఎక్కడ నిలపాలి? అనేది కూడ ఆ జగద్గురువు చూసుకుంటాడు. తీసికెళ్ళాడు.

*" ఏవముక్తో హృషీకేశో గుడాకేశేన భారత ,*
*సేన యోరుభయోర్మధ్యే స్థాపయిత్వా రథోత్తమమ్ ॥ "*

***(భ॥గీ॥ 1-24)***

అర్థము:- సంజయుడు ఇట్లు పలికెను: ఓ ధృతరాష్ట్ర మహారాజా! అర్జునుడు ఇట్లు చెప్పగా అంతట శ్రీకృష్ణుడు ఉత్తమమగు ఆ రథమును రెండు సేనల మధ్య నిలిపెను.

మీరు నిజంగా సాధకులయితే జరిగేటటువంటి గందరగోళం చెప్తున్నాడు. ఇది జరగాలి. ఏమీ అనుమానాలు లేవు. ప్రతిచోట మీరు సాధకులయితే ఏది చెయ్యొచ్చు, ఏది చెయ్యకూడదు, to do or not to do అనేటటువంటి ప్రశ్న నిరంతరం వస్తుంది. అంచేత ఆ రధాన్ని ఇరుసేనల మధ్యకి తీసికెళ్ళి నిలబెట్టాడు. ఇరుసేనల మధ్య తీసికెళ్ళి నిలబెట్టి ఏమన్నాడు " చూడు " అన్నాడు - ఎవరా అన్నది గుర్తుంచుకోండి అది, ఆ మౌనంలోకి వెళ్ళి మీరు ప్రతిదాన్ని గమనించుకోవాలి. అది లేకపోతే భగవద్గీతకు అర్థం లేదు. మీరేమి చెయ్యటం లేదు. మీరు అడిగారు అంతే.

అడిగిన తరువాత జరుగవలసినటువంటి సంఘటన జరిగితే ఓ.కె. జరక్కపోతే ఓ.కె. జరిగిపోయిందని మీరు ఆనందించఖ్ఖర్లేదు. జరగలేదని బాధపడఖ్ఖర్లేదు. ఎందువల్ల? స్వయంగా ఆ జగద్గురువే మీ రధాన్ని నడుపుతున్నాడు కాబట్టి. మీకు ఇది ఎలా తెలుస్తుంది?





మీరు చాలా సులభంగా ఏం చెయ్యాలో నిర్ణయించి చేసుకోగల్గితే, మీకు టెస్ట్ పెట్టలేదు, అంటే మీరు ఇంకా ఎదగలేదు అని అర్థం.

"*ఉవాచ పార్థ! పశ్యైతాన్ సమవేతాన్ కురూనితి* " ఈ కౌరవులు చేసినటువంటి పని, రకరకాలైనటువంటి పని, నీ ముందుంది చూస్కో నువ్వు ఏం చేస్తావో అని ఎవరు చెబుతున్నారు - జగద్గురువు చెబుతున్నాడు - మన లోపలున్నటువంటి గురువు. ఈ పరిస్థితి తీసుకొచ్చి పెట్టాడు. నీఇష్టం వచ్చినట్లు చేస్తే గంగలో దిగిపోతావు జాగ్రత్త. అక్కడ కూడ మళ్ళీ ఈ భగవద్గీత, **అర్జున విషాద యోగము** - మీకు మళ్ళీ వార్నింగ్ ఇస్తుంది. నిజమే ఒక పరిస్థితిలోనికి తీసికెళ్ళబడ్డావు నువ్వు. పడ్డాక నేనే యుద్ధం చేసేస్తాను అంటే కుదరదు, యుద్ధం చేసే ముందు నువ్వు నీకున్నటువంటి జ్ఞానంతో ఎనాలిసిస్ చేసుకో, ఏది మంచి, ఏది చెడు అనేది.

మొత్తం భగవద్గీతలో అర్జున విషాద యోగము ఈ విషయం చెబుతుంది. ఇదేం జీవితం, ఇదేమి సన్యాసత్వం, ఇదేమి యోగం, ఇదేమి గాయత్రీ మంత్రం, ఇదేం అనుగ్రహ మాలా మంత్రము, రకరకాలైనటువంటి క్వశ్చన్ మార్క్స్ మీ మనస్సులోనికి రావాలి. క్వశ్చన్ మార్క్స్ వచ్చాక ఏం చెయ్యాలనిపిస్తుంది. ఆహా ఈ గందరగోళమంతా ఎందుకయ్యా బాబూ హాయిగా ఇంటి దగ్గరే నేను కూర్చుని ఉంటే ఈ టైమ్‌కి టి.వి. చూస్తూ ఉండేవాణ్ణి. పాటలు వింటూ ఉండేవాణ్ణి. ఇక్కడ కూర్చోబెట్టి వాయించేస్తున్నాడు ఆ సాధన విధానం మీద యావగింపు వస్తుంది. విసుక్కుంటాడు. అర్జునుడు కూడ "న యోత్స్య ఇతి గోవిన్ద ముక్త్వా తూష్ణీం బభూవ హ " నేను యుద్ధం చెయ్యను బాబూ, నేను సాధన చెయ్యను, నేను అనుగ్రహ మాలా మంత్రం జపం చెయ్యను.

నేను పుస్తకాన్ని చదవను, నేనేమి చెయ్యను, నేను ఇలాగే కూర్చుంటాను, నువ్వేమి చేస్తావో చేసుకో, మౌనంగా ఉండమన్నా ఉండం. అంతేగా ఆ పరిస్థితి గ్యారంటీగా వస్తుంది. ఎంచేతనంటే అలాంటి పరిస్థితి రాకపోతే అసలు మీరు సాధకులే కాదు. మీరు ఈజీగా చేసెయ్యగలిగా రనుకోండి, ఇంక సాధనేముంది. అందుచేత మీరదేదో తప్పు చేస్తున్నామని బాధపడిపోకండి. చెయ్యలేకపోతున్నామని బాధపడండి. **అదే అర్జున విషాద యోగంలో మీరు నేర్చుకోవలసింది.** సరే చూస్కుందాము. చూస్కున్న తరువాత ఏం చెయ్యాలి. మళ్ళీ ఆ జగద్గురువునే అడగండి. **" బాబూ నాకేమి అర్థం కాలేదు. నువ్వు చాలా బాగానే చెప్పావే, ఏదో చెప్పావు. ఏమి చెప్పినా నాకేం అర్థం కాలేదు".**

మహాభారత యుద్ధ భూమిలోనికి వచ్చాక కూడా ఆ సందేహము అర్జునుడికి వచ్చింది. మహాభారతం కోసమే కదా పుట్టారు వీళ్ళందరూ కూడ. మనకీ అదే సందేహము. దీని కోసమే వచ్చి ఇంకా ఏం చెయ్యాలి? ఎక్కడికి వెళ్ళాలి? అనే సందేహము రావడం సహజం. భగవద్గీత ఏం చెబుతుంది. అంటే ఈ సందేహాలు చాలా సహజమైనటు వంటివి. మీరేమి గాభరాపడక్కర్లేదు. ప్రతి సాధకుడి జీవనంలో వచ్చేటటువంటి ఈ డౌట్‌ని ఎలా సాల్వ్ చేసుకోవాలి, అంటే రెండు పాయింట్స్ చెప్పి అర్జున విషాద యోగం వదిలేస్తాను.

" దృష్ట్వేమం స్వజనం కృష్ణా "

నా వాళ్ళను నేను చూసుకొని బాధపడుతున్నాను. అయ్యో నేను చేసేటటువంటి ఈ పని నా వాళ్ళకు నచ్చటం లేదు. నా వాళ్ళే ఎదురు తిరుగుతున్నారు. నాకే ఎదురు నిలుచున్నారు వాళ్ళు. నువ్వేదో చాలా మంచి పని అని చెప్పావు. శ్రీకృష్ణుడు చెప్పాడు కదా అని వచ్చేశాము.





వచ్చి చూస్తే అసలు నావాళ్ళే చెయ్యొద్దు అంటున్నారు ఇదంతా. మరి అయితే ఏం చెయ్యాలి. మనవాళ్ళే ఎదురుతిరిగితే ఏ విధంగా చెయ్యాలి? అనేటటువంటి ఆ కాంప్లెక్స్ ప్రాబ్లమ్‌కి సాల్యూషన్ రెండో అధ్యాయంలో మనకు దొరుకుతుంది. రెండో అధ్యాయం రేపు చదువుదాము. కానీ మొదటి అధ్యాయంలో అర్జునుని విషాద యోగంలో మూలాధారమైనటువంటి ఫండమెంటల్ ప్రాబ్లమ్ ఒకటి రైజ్ చేస్తాడు. ఏమిటి ఆ ఫండమెంటల్ ప్రాబ్లమ్ ?

సాధనలు మొదలు పెట్టక ముందే మీ జీవితము యొక్క కళ్ళాలు మీ గురువుకి ఇచ్చెయ్యాలి. **సాధన చేసిన తరువాత కాదు. సాధనకు ముందే అది జరుగుతుంది.** మీ జీవిత కళ్ళాలు ఏ గురువుకి సమర్పణ చేయాలి? బాహ్యంగా ఉన్న గురువుకి అక్కర్లేదు. బాహ్యంగా ఉన్న గురువుకి ఇచ్చిన ఏమీ లాభం లేదు. మీ లోపలనున్నటువంటి, ఆ మౌన మూర్తి అయినటువంటి, బ్రాహ్మీ స్థితి అయినటువంటి, సమాధి స్థితి అయినటువంటి ఆ జగద్గురువుకి సమర్పణ చేసుకోండి.

సమర్పణ చేసుకున్న తరువాత **"నేనేమి చెయ్యను, ఆయనే చేస్తాడు అంటే లాభం లేదు** ". ఏం చెయ్యాలి? మౌనంలో ఆ గుడ్డివాళ్ళ హృదయాలు విలీనమయ్యేటట్లు ఘోష పెట్టాలి. స్వాధ్యాయం చేసుకోవాలి. ఘోష అంటే స్వాధ్యాయం. ఆ స్వాధ్యాయం ఏం చెయ్యాలి. మీ మూలాధారం చక్రంలో ఉన్నటువంటి దోషాలు, మీ స్వాధిష్టాన చక్రంలో ఉన్నటువంటి దోషాలు, మీ మణిపూరక చక్రంలో ఉన్నటువంటి దోషాలు, అనాహత చక్రంలో ఉన్నటువంటి దోషాలు, విశుద్ధి చక్రంలో ఉన్నటువంటి దోషాలను క్లియర్ చేసెయ్యాలి. ఆ క్లియర్ చేసేయటానికే ఇవాళ మనం బీజాలను వేసుకున్నాము. మనం

ప్రతి చక్రంలో ఉన్నటువంటి అక్షరాలు ఎలా ఉన్నాయో చూసుకున్నాము. ఆ అక్షరాలను త్రిప్పుకుందాము. కానీ త్రిప్పుకోవడంలో ఉద్దేశ్యం ఏమిటి?

రేపు మీరు ఒక నవల చదువుతున్నప్పుడు కూడా ఆ నవలలో ఉన్న అక్షరాలు మీ చక్రాల మీద చూసుకోగలిగితే అది ఒక అద్భుతమైనటు వంటి కుండలినీ సాధనే అవుతుంది. ఎందుచేత? అప్పుడు నవల చదవరు, మనస్సు దళాల మీదనున్న అక్షరాల మీదకు పోతుంది.

'స ఘోషో ధార్త రాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్,
నభశ్చ పృథివీం చైవ తుములో వ్యనునాదయన్ ॥ "(భ॥గీ॥ 1 - 19 )

అర్థం :- ఓ ధృతరాష్ట్ర మహారాజా! ఆ శంఖారావములు దిక్కులు బ్రద్దలు చేయుచు రోదసి నిండి ధార్తరాష్ట్రుల గుండెలు అవియజేసెను. అనగా కౌరవ సైన్యమునకు ధైర్యము సడలి భీతి వాటిల్లెను.

అందుచేత చాలా సహజమైనటువంటి పరిస్థితి అది. సహజ న ' ఎక్కడ ఉంది, ' హ ' ఎక్కడ ఉంది, ' జ ' ఎక్కడ ఉంది, దళాలలో గమనించుకోవాలి. ఎంత బాగా మీకు ప్రాక్టీస్ అయిపోవాలంటే ఈ మాటలు వింటూ ఉంటేనే మీ శరీరములో ఉన్నటువంటి ఆ యాభై రెండు దళాలు ఆ,ఆ అక్షరాలకు కదలాలి. ఆ కదలిక ఎక్కడకు తీసుకు వెళుతుంది? ప్రతి అక్షరము కూడా వేదమే. ప్రతి అక్షరముకూడా సాధనే. అప్పుడు ఏమవుతోంది?

" నభశ్చ పృథివీం చైవ తుములో వ్యనునాదయన్ "

ఆ సాధనా రహస్యం భగవద్గీతలో ఎంతో అద్భుతంగా డైరక్ట్‌గానే చెప్పాడు! దాచలేదు పాపం వాడు. కానీ సాధకుడైతే తప్ప ఆ సాధన





అర్థం కాదు. లేకపోతే ఏముంటుంది? బాగానే శంఖాలు ఊదుకుంటూ కూర్చుంటాడు. హై....... అని ఊదేస్తూంటాడు. పాపం వాడి లంగ్స్ బద్దలవుతాయి. నాకు తెలియదు నేను శంఖం ఊదలేకపోయాను, కాశీలో నేను చాలాసార్లు ప్రయత్నించాను. ఊదలేకపోయాను. మరి నాకు లంగ్స్ లేవేమో. అందుచేత ఈ సాధనా విధానాన్ని మీరు బాగా రుబ్బుకోండి అక్షరాల మీద, దళాల మీద. భోజనం చేసిన తరువాత చెయ్యవచ్చా మాస్టారూఅని ప్రశ్నిస్తారు?

ఒక డాక్టర్ దగ్గరికి వెళ్ళాడుట ఒక పేషెంట్ సిగరెట్లు మానేయాలనుంది అని. దానికేముందయ్యా రెండే సిగరెట్లు కాల్చుకో అన్నాడు. కుదరదు, చెయ్యలేను అంటూ ఇంకో కండిషన్ ఏదైనా పెట్టండి అన్నాడు. సరే ఒకపని చెయ్యి భోజనం చేసిన తరువాత ఒక సిగరెట్ కాల్చుకో అన్నాడు. ఓ రెండు రోజులు తరువాత అడిగాడు ఎన్నిసార్లు కాల్చావు అని? పదహారు సార్లు కాలుస్తున్నానన్నాడు. అదేంటన్నాడు డాక్టర్. ఇప్పుడు పదహారుసార్లు భోం చేస్తున్నాను అన్నాడు. అలాగ భోంచేసిన తరువాత సాధన చెయ్యక్కర్లేదు అంటే మీరు ఏమి చేస్తారో అని నా అనుమానం. అంచేత ఎప్పుడైనా చేసుకోవచ్చు.

ఎప్పుడైనా దళాల మీద అక్షరాలు అలానే ఉంటాయి. భోజనం చేయకముందు అక్కడే ఉంటాయి. భోజనం చేసిన తరువాత కూడా అక్కడే పలుకుతాయి ఆ అక్షరాలు. అంచేత భోజనానికి, దీనికి సంబంధం లేదు. భావానికి, దీనికి సంబంధం ఉంది. అంచేత మీరు ఎప్పుడు మాట్లాడుకున్నా, ఎప్పుడు ఏమి చేసుకున్నా దీని మీద కూడా ఒక్కొక్కసారి

మనస్సు తీసుకెళుతూ ఉండండి. ఈ అక్షరాలు మీరు వినాలి. విశుద్ధి చక్రంలో మొదటి దళం " అ ", ఆజ్ఞా చక్రములో ఎడమ కన్ను వద్ద "క్ష", స్వాధిష్టాన చక్రములో ఐదవ దళం మీద "ర" వస్తుంది కదా! ఇలా టకటకా మీ మనస్సు దళాల మీద కదులుతుంటే అది చాలా అద్భుతమైనటువంటి సాధనగా మారుతుంది. వైఖరీ స్థితిలో ఉన్నటువంటి పరాస్థితే కదా అక్షరాలన్నీ కూడా.

ప్రతి అక్షరము వైఖరీ స్థితిలో ఉన్నటువంటి పరాస్థితే కనుక, పరాస్థితి వైపు మీరు వెళ్ళడానికి చాలా సులభమైనటువంటి మార్గం మీకు దొరుకుతుంది. ఇది ఇంతా చేశాక కూడా మధ్య మధ్యలో మనకి చాలా అనుమానాలు వస్తుంటాయి. ఏమి చెయ్యాలి? ఎలా చెయ్యాలి? అని. మీరు కనుక ఇది చేస్తూ ఉంటే ఎప్పుడెప్పుడు మీకు ఏ ఏ సలహాలు ఇవ్వాలో ఆ సలహాలు ఇచ్చేటటు వంటి బాధ్యత నాది కాదు. జగద్గురువుది. ఆయన ఇస్తాడది. ఎలా ఇస్తాడనేది రేపు చూసుకుందాం.



# సంతులన - విజ్ఞానము - భక్తి

ఇక్కడ మనం సూర్య కిరణాలలో నాల్గవది అయిన సంతులనను ఉపయోగించుకొంటాం. కంప్యూటర్ నేర్చుకోవాలని వుంది. ఒక సాఫ్ట్‌వేర్ కావాలి. ఆ సాఫ్ట్‌వేర్ వుంటే బావుంటుంది. కాని నిజంగా ఆ సాఫ్ట్‌వేర్ లేకపోతే పని జరగదా? ఎక్స్‌పర్టైజ్ తెచ్చుకోమని చెప్పాను. కాని దానికి మన దగ్గరున్న క్యాలిక్యులేటెడ్ మెథడ్స్‌తో మనం చేసుకోగలిగినప్పుడు 28 వేల రూపాయలు పెట్టి ఆ సాఫ్ట్‌వేర్ కొనడం నా దృష్టిలో అనవసరం. అది చాలా అవసరం, కొంతమందికి. ఎవరి సంతులన వారిది. అర్థమైంది కదా! ఇదీ సంతులన అంటే.

మీరు చేసే కార్యక్రమాలలో, మీరు తీసుకోనే నిర్ణయాలలో కొన్ని పనులు చేయాలని వుంది. మంత్ర జపం లక్షల లక్షలు చేయాలని వుంది, అవకాశం లేదు. మరి ఏం చెయ్యాలి? సెలవు పెట్టి చేయవచ్చు, లేదా అనుకూల పరిస్థితులు వచ్చే వరకూ ఆగవచ్చు. సెలవు పెట్టడం అనేది మీ పరిస్థితులను బట్టి , మీ వాతావరణాన్ని బట్టి నిర్ణయించుకొవాలి. సెలవు పెట్టినందువల్ల ఆఫీసులో ఏ విధమైన ప్రాబ్లమ్స్ లేవు. ఓ.కే. హమ్మయ్య సెలవు పెట్టాను. ధైర్యంగా ఆఫీసుకు సెలవు పెట్టేయండి. నేను యం. ఎస్. సి. చదివే రోజుల్లో నాకు బాగా గుర్తు కొంత మంది రాకపోతే భలే ఇష్టపడేవాణ్ణి. అలాంటి వాళ్ళము మనము కనుక అయితే సెలవు పెట్టడం మంచిది. కొలీగ్స్‌కి ఆనందం. మనకీ ఆనందం అంటే అవగాహన అయిందా? సంతులన అంటే ఏమిటో చూచుకోండి దాన్ని నాటుకోండి. రాత్రి పడుకొనేటప్పుడు ఈ విషయం ఆలోచించుకోండి.

దాని తరువాత ఐదవది విజ్ఞానము - విశ్లేషణ. మీరు చేసిన పనులను మూడు రకాల కిరణాలుగా మీరు విశ్లేషణ చేసుకోవలసి వుంటుంది. మీరు వాటి ధర్మాలను, వాటి లక్షణాలను బట్టి మీరు ఏ కిరణానికి చెందిన వారో తెలుస్తుంది. మీరు దానిని నాటుకోవాలి. ఆత్మకు సంబంధించినది, మనస్సుకు సంబంధించినది, శరీరానికి సంబంధించినది, దానికి కావలసినటువంటి అవగాహన జ్యోతిషశాస్త్రం నేర్చుకుంటే తెలుస్తుంది.

దానినే సూర్య విద్య, చంద్ర విద్య, అగ్ని విద్యలని అంటారు. దానికి 5వ రూట్ రేస్ అని పేరు.

ఇది కాకుండా ఇంకో కిరణం "భక్తి " ఇది ఆరవ సూర్యకిరణం. మీ భక్తి ఎక్కడుందో ఆలోచించుకోండి. నిజంగా మీకు భగవంతుని మీద భక్తి వుందా? భగవంతుడిచ్చే వరాల మీద భక్తి వుందా? ఇది జాగ్రత్తగా గమనించుకోండి. భగవంతుని మీద భక్తి వుంటే భగవంతుని పనిని మీరు చేస్తారు. రాముని మీద భక్తి వుంటే రావణాసురునితో యుద్ధం చేస్తారు. రాముని మీద నాకు భక్తి వుంది కాని, నేను రావణునితో యుద్ధం చేయను అన్నారంటే భక్తి ఎవరి మీద వున్నట్లు? దాన్ని మీరు పరిశీలించుకోండి. కూలంకషంగా పరిశీలించుకోండి. గాభరా పడకండి. మనమంతా సగటు మనుషులమే. ఎదగడానికి ప్రయత్నం చేస్తున్నాము. మెల్లి మెల్లిగా ఎదగండి. ఈ శరీరాన్ని ధరించిన ఆత్మను పట్టుకోవాలి. అది చేయాలంటే ఈ శరీరానికి కావలసిన కోరికలను తీరుస్తూ కూర్చోరాదు. ఈ శరీరమే కోటీశ్వరుడైనా, ఇండియా ప్రెసిడెంటు అయినా, ఈ శరీరమే. అమ్మాయిలదీ, అబ్బాయిలదీ ఇదే శరీరము. ఈ శరీరాన్ని మించి మనం అర్థం చేసుకోలేకపోతున్నాము, ఆలోచించుకోలేకపోతున్నాము. మన భక్తి ఈ





శరీరంలోని ఆత్మను దర్శించగలగాలి. అటువంటి భక్తి కావాలి.

దానికి ప్రకృతిలో ఒక వ్యవస్థ వుంది అదే 7వ కిరణం.

పురుషసూక్తంలో ఇది బాగా చెప్పబడి వుంది, శ్రీ సూక్తంలో దాని స్టెప్స్ వున్నాయి. అందుకనే పురుష సూక్తం, శ్రీ సూక్తంతో, పురుష దేవతలను, స్త్రీ దేవతా స్వరూపాలని ఆవాహన చేస్తుంటాము. ఇది అద్భుతమైన విద్య. ఈ పురుష సూక్త, శ్రీ సూక్తములలో చెప్పబడిన విధానాన్ని మనము యజ్ఞమనే పేరుతో పిలుస్తున్నాము. ఇది యజ్ఞం కాదు. దాని రిఫ్లెక్షన్స్ మాత్రమే. ప్రకృతిలో జరిగే యజ్ఞాన్ని మీరు గమనించుకోండి. మేము లాబ్‌లో ఎక్సపర్‌మెంట్లు చేయిస్తుంటాము. దాని ఉద్దేశ్యం రేపు భౌతిక జగత్తులో అలాంటి ఎక్స్‌పర్‌మెంట్స్ చెయ్యగలగాలని. కుంగ్‌ఫూ నేర్చుకునేటనప్పుడు " ఆ " అని అరుస్తూంటారు, ఫోజుపెట్టి అరుస్తూంటారు.యుద్ధంలోకి వెళ్ళినప్పుడు ఫోజుపెడితే? ఈలోగానే వాడుకొట్టేస్తాడు. ఈ ఫోజులూ అవి ఎందుకంటే, మీ యొక్క ఫిజికల్ బలం పెంచుకోవటానికి. ఈ పురుష సూక్త, శ్రీసూక్త యజ్ఞ విధానం ప్రకృతిలో ఎలా వుంది? ప్రకృతిలో వున్న ఈ యజ్ఞ విధానాన్ని అనుసరించి మనం ఎలా జీవించగలం అనేది ఏడవ కిరణం. అదే వ్యవస్థ ఇంతకు మించిన వేదవిజ్ఞానం లేదు." నాటు-కోసుకో " నేర్చుకోండి. ఎలా నాటుకోవాలో? రేపు చెప్పబోయే క్లాసులో వివరిస్తాను.

## 27మంది ప్రాముఖ్యత

ప్రతి రోజు 27 మంది ఇక్కడ సమావేశం కావాలని చెప్పాను ఎందుకో తెలుసా? అ 27 సంఖ్య, బుధ గ్రహంలో క్యాంప్ పెట్టడానికి

చాలా అవసరం. తరువాత సంఖ్యాపరమయిన ఏర్పాట్లతో సాధన జరిగేచోట 27 నక్షత్రాలు కలసి మానవ జాతిని కంట్రోల్ చేస్తాయి. అందుచేత ఒక్కొక్కవ్యక్తి , ఒక్కొక్క నక్షత్రానికి ప్రతీకగా తీసుకొనడం జరిగింది. అది ఎలా జరుగుతుందో వాళ్ళకి తెలియదు. గురువులే స్ట్రెంగ్త్ చెప్తారు. కానీ వాళ్ళకు కావలసిన స్ట్రెంగ్త్ ఇచ్చేస్తే ,మిగిలింది వాళ్ళే చేస్తారు. అందుచేత ఆ స్ట్రెంగ్త్ తగ్గకుండా చూసుకోవాలి. ఆ బాధ్యత మాత్రం మీ అందరిది. అసలిక్కడ ఏమి జరుగుతోంది, ఇక్కడ ఏవన్నా లోటుపాట్లు ఉన్నాయా? లోటుపాట్లు అంటే సంఖ్య గురించి. దాన్ని ఎలా బ్యాలెన్స్ చేయాలి. నాకు కూడా ఒక స్పష్టమైన అవగాహన లేదు దీని గురించి. అనేక పర్మిటేషన్స్ - కాంబినేషన్‌లు మీరు ఆలోచించండి. ఆలోచించడమే కాకుండా చాలా ఫ్రీగా చర్చించండి.

ఎలాగయినా సరే ఇక్కడ 27 సంఖ్య ఉండాలి. అది మాత్రం చాలా ముఖ్యం.

ఉగాదికి ముందు మనం నిర్వహించబోతున్నటువంటి ఈ శిబిరము ప్రపంచంలో ఎక్కడా నిర్వహించబడలేదు. ఆ విధమైనటువంటి విద్యావిధానం,జీవిత విధానం (పబ్లిషర్స్ - ఇక్కడ గురుదేవులు మానవ జాతికి అందించబడే ఓ నూతన విధి విధానం మరియు జీవిత విధానాల ప్రణాళికను, గొప్పదనాన్ని వివరిస్తున్నారు) మనుష్యులకు అందచేయవచ్చుననేటటువంటిది గురువులు మొట్టమొదటిసారిగా చేస్తున్న ప్రయోగం ఇది. ఈ ప్రయోగానికి జగద్గురువు అయిన శ్రీ కృష్ణుడే బీజాలువేశాడు. మొత్తం రాత్రికి రాత్రే మధుర అనే ఊరునే తరలించేశాడు ద్వారకకి. "*యోగ మాయ శక్తి*" అంటే ఏమిటి? మధుర నుండి ద్వారకకు ఒకే రాత్రిలో అంతా తరలించబడ్డారు. కానీ తరలించబడ్డ వారికి తెలియదు, మేము తరలించబడ్డామని. మేము ద్వారకలోనే కొన్ని సంవత్సరములుగా





ఉంటున్నామని, నివసిస్తున్నామని అనుకుంటున్నారు వాళ్ళందరు. ఈ తేడా అర్థం చేసుకోండి. ఈసారి రివర్స్ అవుతుంది. అందుకే చెప్పేది, ప్రపంచంలో ఈ ప్రయోగం ఎప్పుడూ జరుగలేదని. ఈ ప్రయోగం ఇంతకు ముందు జరుగలేదు కనుకనే మీరు చాలా జాగ్రత్తగా అవగాహన చేసుకోండి. చెప్పే ప్రతి మాటకు ఒక విశేషమైన అర్థం ఉంటుంది. ఆ అర్థం - భౌతిక ప్రపంచంలో మనం వాడుతున్నటువంటి అర్థాలకి మీరు ఇన్నేళ్ళు ఆధ్యాత్మిక జగత్తులో తీసికొన్న అర్థానికీ - తేడా ఉంటుంది. ఆ తేడా ఒక క్రొత్త విజ్ఞానం వచ్చినప్పుడెప్పుడూ ఉంటూనేఉంటుంది.

కంప్యూటర్ భాష వచ్చింది. " డౌన్ లోడ్ " అంటాము. " స్పెల్ చెక్ " అంటాము. కంప్యూటర్ భాష తెలిసిన వాళ్ళకు చెక్ అంటే అర్థం వేరు. ఇంగ్లీష్ తెలిసిన వాళ్ళకు చెక్ అంటే అర్థం వేరు. అలాగే దీక్ష , భగవంతుడు, గురువు, శిష్యుడు, సాధనలనే పదముల అంతరార్థం ఇక్కడ మారిపోతుంది.

వీటన్నింటికంటే ముందు మీరు ***కలసి జీవించడం*** నేర్చుకోండి. అనేకమంది గురువులు అనేక రకాలుగా ప్లాన్‌లు వేశారు. ***అరవిందో, ఇ.కె. గారు, సత్యసాయి, శిరిడీ సాయి*** వేశారు, వేస్తూనే ఉన్నారు. కానీ వాళ్ళకి, మనకి వచ్చేటటువంటి ఆధారభూతమైనటువంటి తేడా ఏంటంటే, కలసి చేస్తూ సాధనలు ఎలా చేయాలి? అనేటటువంటి యాంగిల్‌ని వాళ్ళు టచ్ చేయలేదు. శ్రీ కృష్ణుడు టచ్ చేశాడు. కానీ కుదరలేదు. అంటే శ్రీకృష్ణుడికి చేతకాలేదని కాదు. అక్కడున్న సాధకుల చేతకానితనమూ కాదు.

అసలు కారణం దానికి కావలసిన వనరులు ఆకాశంలో ఏర్పడలేదు. 5వేల సంవత్సరముల క్రిందట భారతదేశంలో ఉన్న

వనరులు కంప్లీట్‌గా సున్నా. ఎక్కడికి వెళ్ళాలన్నా నడిచి వెళ్ళాలి. ఈనాడు ఉన్న ట్రాన్స్‌పోర్ట్. కమ్యూనికేషన్స్ లేవు. ఆ యాంగిల్‌ను మీరు అవగాహన చేసుకోండి. మొత్తం 24 కోట్ల సంవత్సరముల విద్యా విధానాన్ని మార్చడానికి ఇక్కడ మీరంతా చేరారు. చిన్న చిన్న మార్పులు చిన్నచిన్నగానే జరుగుతుంటాయి. అవి పెద్దగా జరుగవు. మీరు చేయబోయేటటువంటి ఈ ప్రయోగం ఎక్కడకు వెళుతుంది? అందుకే మీ అర్హతలు ఏంటి? అని అడగటం లేదు. ఎందుచేతనంటే మీ అర్హతలు ఈ భాషా సంబంధమైన అర్హతలుగాని, ఆయువు సంబంధమైన అర్హతలుగాని రాబోయే విద్యా విధానానికి పనికిరావు.

## మౌనం యొక్క మహత్తర శక్తి

అందుచేత ఒకే భాష అని చెప్పాను కదా మీకు. - అది "మౌనం". మౌనం తప్ప మరి దేనిని ఉపయోగించుకోలేరు. ఎందుచేతనంటే దాన్ని మీరు ఉపయోగించుకుంటే అన్నీ, పరాయి భాషలు అయిపోతాయి. ఒకే భాషలో అన్నీ కలసిపోవాలి. కనుక ఆ మౌనాన్ని ఒక భాషగా మీరిక్కడ ఉపయోగించుకుంటారు. ఆ మౌనం శక్తి ఎంతుంటుంది అంటే పిల్లవాడు అల్లరి చేస్తుంటే తల్లి చెప్పి చెప్పి అలసిపోతుంది, విసిగిపోతుంది. చివరకు ఆమె ప్రయోగించే బ్రహ్మాస్త్రం నేను నీతో మాట్లాడను అని. దాంతో ఆ బ్రహ్మాస్త్రం ముందు అన్ని వాక్కులు వృధాయే. ఇంక మాట్లాడను అనేసరికి వాడే దిగి వస్తాడు. మౌనం యొక్క శక్తి మీరు అర్థం చేసుకుంటే తక్షణమే అర్థం అవుతుంది. ఎవరిని లొంగదీయాలన్నా మాటలతోలొంగదీయలేకపోతే మాట్లాడను అని లొంగదీస్తారు. అంతేగా! మౌనం అంటే డైనమిక్ సైలెన్స్. దాన్ని మీరిక్కడ అభ్యాసం చేయాలి. మీకు నేర్పిస్తాను నేను. ఆ డైనమిక్ సైలెన్స్ లోంచి వేదాలు ఉద్భవిస్తాయి. అది అర్థం చేసుకోండి చాలా





జాగ్రత్తగా.

*ఋచో అక్షరే పరమే వ్యోమన్ యస్మిన్ దేవా అధి విశ్వేనిషేదుః ।*
*యస్తన్న వేదా కిం ఋచా కరిష్యతి య ఇత్తద్వి దుస్త ఇమే సమాసతే॥*

( ఋగ్వేదం పథ్రమ మండలం - 158 వ సూక్తం )

అక్షరమైనటువంటి, నాశనం లేనటువంటి అంతరిక్షంలో ఈ వేదాలన్నీ ఉన్నాయి. నువ్వు నన్ను గుర్తించకపోతే నన్నేం చేయమంటావు అంటుంది వేద మంత్రం. ఆ మౌనాన్ని , ఆ వేదాన్ని గుర్తించండి. మౌనం అనే పేరుతో మీ లోపల ఉన్న కుళ్ళునంతా లోపలే ఉంచుకోరాదు. అది ప్రక్షాళన జరగాలి. లోపల కుళ్ళును బయటకి పంపకపోతే క్రొత్త విషయాలను నింపలేము.

బింబిసారుడు పాటలీపుత్రంలో రాజుగా పాలన చేస్తున్నప్పుడు బుద్ధుడు ఆ నగరానికి ఒకసారి వచ్చాడు. బిక్షకు ఒక్కొక్కళ్ళు పిలుచుకు పోతూఉండేవారు. ఎవరు పిలిచినా వెళ్ళేవాడు. కానీ రాజు పిలిస్తే పోలేదు. మంత్రి పిలిస్తే వెళ్ళాడు. సేనాపతి పిలిచినా వెళ్ళాడు. సిపాయి పిలిచినా వెళ్ళాడు. బింబిసారుడికి చాలా బాధ వేసింది నేను పిలిస్తే మాత్రం రావటం లేదని. పిలవగా, పిలవగా ఒకరోజు బుద్ధుడు రాజుతో, *"నీకు తెలీదయ్యా బాబు నేను వచ్చినా లాభం లేదు "*అన్నాడు. *" మీరు రండి మీకు ఏది కావాలన్నా ఇస్తాను "* అన్నాడు రాజు. సరేనని రెండవ రోజు వెళ్ళాడు. రూల్ ప్రకారం వాకిట్లో నుండి పిలిస్తే బింబిసారుడు, ఆయన భార్య బంగారు పాత్రలో ఆహారం తీసుకువెళ్ళి ఆయన పాత్రలో వేయబోయారు. కానీ దాని నిండా మట్టి, బురద, పేడ ఉన్నాయి. ఇదేంటండీ ఇంత అసహ్యంగా ఉంది ఈ పాత్ర, నేనెక్కడ పెట్టేది బిక్ష, అని అడిగారు. నీ పరిస్థితి కూడా అంతే నాయనా నన్నేం చేయమంటావు అన్నాడు.

మన మానసికపరిస్థితి కూడా ఇలాగే ఉంది. అప్పుడు గురువు అనుగ్రహాన్ని కోరితే ఇలాగే ఉంటుంది. దీన్నే మీరు నేర్చుకోవాలి. ఏమి కడగగలను ఇక్కడ నుంచి? ఏం నింపుకోవాలి?నిరంతరము అలోచించండి. ఇక్కడకొచ్చిన తరువాత, ఇక్కడ ఉండేటటువంటి క్షణాలలో మౌనంగా ఉండండి. మీరొక్క క్షణమే వచ్చి కూర్చుంటున్నా అభ్యంతరం ఏమీ లేదు. ఎవ్వరైనా, ఎప్పుడైనా వచ్చి ఉండవచ్చు. క్లాస్‌కి వచ్చిన వాళ్ళే కాదు. ఎవరైనా సరే ఆ క్షణంలో మీరు అంతా మర్చిపోయి ఆ **"వరమే వ్యోమన్ "** అని ఋషులు ఏ అంతరిక్షాన్నయితే, ఏ స్పేస్‌నైతే, ఏ ఆకాశాన్నయితే, ఉపాసన చేశారో, దానికి మీరు సమర్పణ అయిపోవాలి. దానిలో మీరు లీనమైపోవాలి. ప్రాక్టీస్ చేయిస్తా, మీకు ఇక్కడ్నేను. మెల్లిమెల్లిగా చేయిస్తా.

వచ్చిన గొడవేంటంటే కొత్త సిలబస్, కొత్త విద్యా విధానం, కొత్త ప్రణాళిక అంతా కొత్తే. మీకూ కొత్తే, నాకూ కొత్తే. విషయమైతే ఏంటో తెలుసు కాని,దాన్ని మీ వద్దకు సింపుల్‌గా తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నా. అంచేత కలసి ప్రయత్నం చేద్దాం. మీకు యిబ్బందిగా ఉన్న దాని గురించి తెలియచేయండి. మీరు చెప్పటం వల్ల రాబోయేటటువంటి క్లాసులకి నేనింకా అనుకూలమైనటువంటి విధానాన్ని అందచేయగలుగుతాను. దీన్ని మీరు మనస్సులో గుర్తుంచుకోండి.

## *క్రీస్తు గొప్పతనానికి కారణము*

గాయత్రీ మంత్రం యొక్క పరిపూర్ణమైనటువంటి రహస్యాలను నేను నాలుగు పుస్తకాలలో అందించాను. 54 క్యాసెట్లలో ఉంది. మీరు రెండిటినీ ఉపయోగించుకోవాలి, ఇటు పుస్తకాలను





ఉపయోగించుకోవాలి, ఇటు క్యాసెట్లను ఉపయోగించుకోవాలి. ఆ 54 క్యాసెట్లు ఉంటాయి ఇక్కడ రెడీగా. గాయత్రి మీద మీరు ఎంత తొందరగా మాస్టర్ చేయగలుగుతారు అనేది మీకు టెస్ట్, కాని ఒక గాయత్రి మంత్రమే కాదు. దాని తర్వాత సూక్ష్మ గాయత్రి అంటాం. సూక్ష్మ గాయత్రిని షోడశీ మంత్రం అంటాము. దానిని మాస్టర్ చెయ్యాలి. దానికి కావలసినటువంటి విషయ పరిజ్ఞానము మీకు చెప్పాలి. అది చెప్తా. ఇది కాకుండా ఇంద్రియాలని, మనస్సుని లొంగదీసేటటువంటి ఆ విశేషమైనటువంటి దీక్షలు ఉన్నాయి. వాటిని మళ్ళీ మీరు మంత్ర దీక్షలు అనుకోకండి. వాటికి **హ్రీం దీక్ష , శ్రీం దీక్ష , క్లీం దీక్ష** అని పేరు.

ఎస్. ఎన్. వై. లో దాన్ని కరెక్టుగానే ఉపయోగించుకున్నారు వాళ్ళు. కాని వాళ్ళు ఉపయోగించుకొనేటటువంటి విధానము,నేను ఉపయోగించుకొనేటటువంటి విధానములో, స్వల్పమైనటువంటి తేడాలుంటాయి తప్ప. పెద్ద తేడాలు ఏమీ ఉండవు. ఆ 3 దీక్షలు కూడా మీరు ఇక్కడ పూర్తి చేసుకోవాలి. 3వ దీక్ష పూర్తి చేసుకొని వెళ్ళిపోవాలి. 3వ దీక్ష పూర్తి చేసుకొని వెళ్ళిపోవటం అంటే ఏ స్థాయో మీకు అర్థం అవ్వాలి కనుక క్రీస్తును శిలువ వేసినప్పుడు, ఈ మూడవ దీక్ష పూర్తి చేసుకొన్నాడు క్రీస్తు. మొట్టమొదటిసారిగా మానవ శరీరధారి అయినటువంటి వ్యక్తి మూడవ దీక్షను తీసుకొనుట అతని గొప్పతనము. న్యూటన్ మొట్టమొదటిసారి గురుత్వాకర్షణ నియమాన్ని గుర్తించాడు. కనుక న్యూటన్ లా అని ఎప్పుడూ చెప్తుంటాం మనం. కాని గురుత్వాకర్షణ శక్తికి, న్యూటన్‌కి ఏం సంబంధం లేదు. ఆ అవగాహన గుర్తుంచుకోండి.

అలాగే ఈ ధర్మాలకి, మత ప్రవక్తలకి సంబంధం ఏంటంటే మొట్టమొదటిసారి దాన్ని భూమ్మీదకు వాళ్ళు దింపగలిగారు కనుక ఆ కృతజ్ఞత మనం వాళ్ళకి చూపించుకోవలసినదే. అంచేత ఇందులో ఎవరు గొప్ప ఎవరు తక్కువ? న్యూటన్ గొప్పా, ఐన్‌స్టీన్ గొప్పా, డాల్టన్ గొప్పా , బోర్ గొప్పా అన్నట్టే ఉంటుంది. ప్రతి సైంటిస్ట్ వాడి అంశాన్ని వాడు ప్రపంచానికి అందచేసినట్టే , మత ప్రవక్తలు, ధార్మిక ప్రవక్తలు అందరూ కూడా వాళ్ళ వాళ్ళ దీక్షా విధానాన్ని, విశేషమైనటువంటి శక్తి ధారలతో స్పందింపచేసుకొని ప్రపంచానికి, మానవాళికి అందచేశారు.

ఆ దీక్షలను మర్చిపోయాము. వ్యక్తుల యొక్క పేర్లు గుర్తున్నాయి మనకు. ఆ దీక్షలు రివైవ్ చెయ్యాలి మనమే. మీ శరీరాలలో అవంతా జరగాలి. ఎట్లా? కరెంట్ చాలా శక్తివంతమయినది. కరెంట్‌తో ఎన్ని ఉపయోగాలున్నాయి. మీరు కనిపెట్టారా కరెంట్‌ని, తెలుసా మనకి కరెంటంటే ఏమిటో? నాకు తెలియదు కరెంటంటే ఏమిటో, ఉపయోగించుకుంటున్నాం మనం. మైక్‌తో రికార్డు చేయగలం కాని రికార్డు చేస్తున్నటువంటిది ఆ ఫిల్మ్ మీద ఎలా రికార్డు అవుతుందో తెలుసా మీకు?

వాళ్ళంతా చేసేశారు కనుక అన్ని కష్టాలు మీరు పడఖర్లేదు. అది అర్థం చేసుకోండి. క్రీస్తుని శిలువ ఎక్కిస్తే మీరు శిలువ ఎక్కఖర్లేదు. న్యూటన్ చాలా కష్టపడి గురుత్వాకర్షణ శక్తి నియమాన్ని పట్టుకున్నాడు కనుక మీరు అన్ని కష్టాలు పడఖర్లేదు. ఆయనకు కొన్ని ఛాదస్తాలు ఉండేవి. ఆయన గొడుగు వేసుకొని బయటకు వెళ్ళేవాడు, గబగబ లోపలికి వచ్చేవాడు. గొడుగు మంచం మీద పడేసేవాడు. తను గొడుగు ఎక్కడ పెట్టాలో ఆ మూలకి వెళ్ళి నిల్చునేవాడు. అలా నుంచోఖర్లేదు





మనం ఆయన కనిపెట్టినటువంటి గురుత్వాకర్షణ నియమం తెలుసుకొంటే చాలు. ఆయన పడిన కష్టాలు అఖ్ఖర్లేదు. అలాగే ఆయన కోడిగుడ్డు ఉడకబెట్టుకొనేవాడు. ఏం చేసేవాడు? గడియారం చేత్తో పట్టుకొని? ఏదో సైంటిస్ట్ కదా నియమాల ప్రకారం చేయాలి అని ఒక 20, 30 సెకండ్లో ఉడకబెట్టాలి. ఏం చేసేవాడు? గుడ్డు చేతిలో పెట్టుకొని ఇలా చూస్తూ ఉండేవాడు. గడియారాన్ని ఉడకబెట్టడానికి పడేసేవాడు. రకరకాలైనటువంటి పరధ్యానపు క్రియలు చేసేవాడు. ఏది చేస్తేనేం ఆయన చెప్పినటువంటి నియమాలని పట్టుకుంటేచాలు కాని ఆయన పడిన కష్టాలను కాదు. అలాగే క్రీస్తు పడినటువంటి కష్టాలు కాని మహమ్మద్ పడినటువంటి కష్టాలు కాని, బుద్ధుడు పడినటువంటి కష్టాలు కాని, కృష్ణుడు పడినటువంటి కష్టాలు కాని, లేకపోతే జగద్గురు సత్తా అంశతో ఉన్న వ్యక్తులు పడ్డ కష్టాలని కాదు మీరు చదవాల్సింది, ఆ దీక్షల గురించి తెలుసుకోవాలి.

## *మానవజాతి ఆధ్యాత్మిక జగత్తులో తీసుకోవలసిన అన్ని దీక్షల సమన్వయము*

సినిమా చూడాలి అంటే 3 గంటలు దీక్ష , బి.యస్.సి డిగ్రీ పొందాలంటే 3 సంవత్సరములు దీక్ష. హై స్కూల్ పాస్ అవ్వాలంటే 10 సంవత్సరముల దీక్ష అన్నీ అంతే కదా! ఇవన్నీ దీక్షలే. ఏం చేస్తున్నావు అని స్టూడెంట్‌ని అడిగితే, నేను ఇంజనీరింగ్ చదువుతున్నాను అంటే దీక్షలో ఉన్నాడన్నమాట. నేను ఎమ్.బి.బి.యస్ చదువుతున్నాను అంటే ఆ దీక్షలో ఉన్నాడని అర్థము. నేను కలక్టరేట్‌లో ఈ ఉద్యోగం చేస్తున్నాను అది నీ దీక్ష. అక్కడకి వెళ్ళాక ఆ పని తప్ప వేరే పని చెయ్యవు కదా! అలాగే ఇక్కడ విశేషముగా చెప్పబడేటటువంటి దీక్షలు హ్రీం , శ్రీం ,

క్లీం దీక్షలు. ఈనాడు మానవజాతి ఆధ్యాత్మిక జగత్తులో తీసికోవలసినటువంటి దీక్షలన్నీ కూడా హ్రీం, శ్రీం, క్లీంలోకి వచ్చేస్తాయి. ఒక కొత్త దీక్ష పృధ్వి తీసుకుంది. ఇంటి యజమానికి ప్రమోషన్ వస్తే ఆ ప్రమోషన్ యొక్క లాభాలన్నీ కూడా ఖచ్చితంగా కుటుంబ సభ్యులకు వస్తాయి, వాళ్ళు వద్దనుకొన్నా వాళ్ళకి తెలియకపోయినా. అదే విధంగా భూమి దీక్ష తీసుకొంది కనుక మీకు తెలియకుండానే చాలా ప్లస్ పాయింట్స్ మీకు లభిస్తాయి. కాని తెలిస్తే కదా. ఏం లాభాలున్నాయో? అది ఇక్కడ మనం డిస్కస్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇదంతా ఎందుకు చెప్తున్నాను? మీరు వీటన్నింటిని అర్థం చేసుకొని సాయంత్రం లోపల ఒక ప్రణాళిక బద్ధంగా టైమ్ టేబుల్ వేసుకోండి.

మీరు నేర్చుకోవలసిన విషయములు చెప్పాను. కొందరికి గుర్తుండవచ్చు , వీటిని ఒక సంపూర్ణమైనటువంటి అవగాహన చేసుకోండి, ఏం చెప్పానో గుర్తుంది కదా. గాయత్రి మహా విజ్ఞాన్ యొక్క పరిపూర్ణమైనటువంటి అవగాహనతో మీరు ఇక్కడ నుంచి బయటకు వెళ్ళాలి. పృధ్వి దీక్ష తీసుకుని ఒక పవిత్ర గ్రహంగా మారింది. కాబట్టి పృధ్వి మీద ఉన్న మనం అటువంటి పవిత్రతను పొందే మనస్సును ఏర్పరచుకోవాలి. అంటే మీరు విశాలమైనటువంటి భూమి వారసులుగా సౌర కుటుంబంలో ఒక భాగంగా దీక్ష తీసుకోండి. అంటే సౌర కుటుంబంలో పృధ్వి యొక్క పాత్ర ఏమిటో మీకు తెలియాలి. తెలిస్తే కదా ఆ దీక్షలేంటో అర్థం అవుతాయి.

ఇంటర్మీడియట్ అంటే అందరికి అర్థమైపోతుంది, చదువుకున్న, చదువుకోకపోయినా? ఎంచేత, వాళ్ళకి ఆ స్టేజస్ తెలుసు ముందు హై స్కూల్ దీక్ష ఉంటుంది. ఆ తర్వాత ఇంటర్మీడియట్ దీక్ష





వుంటుంది. ఆ తర్వాత బి.ఎ., బి.కాం., బి.ఎస్.సి. లేకపోతే టెక్నికల్ కోర్సులకు వెళతాడా? మీకు తెలుసు కదా ఎటు వెళుతుందో. ఆ అవగాహన ఆధ్యాత్మికతలో కూడా రావాలి. కాని అవగాహన వున్న వాళ్ళకి సబ్జెక్టు అన్నీ తెలుసా? తెలియదు. నాకు తెలియదుగా. ఇంజనీరింగ్ కోర్సులో ఏం చెప్తున్నారో నాకేం తెలుసు? కాని ఆ దీక్షలలో ఎమ్.బి.బి.ఎస్. చదివిన వాడి కంటే ఎం.డి. చాలా ఎక్కువ తెలుసుకుంటాడు. డి.ఎమ్. ఇంకా ఎక్కువ తెలుసుకున్నాడు అన్న అవగాహన వుంది కదా. అదే అవగాహన నేర్చుకుందాం ఈ దీక్షలలో.

మనకి పేరు చెపితే (గోరఖ్‌నాథ్, వీర బ్రహ్మంగారు, రామానుజాచారి ఇలా రకరకాల పేర్లు) వీరు దేనిలో దీక్షితులు. వారి యొక్క స్థాయి ఏమిటి? అది మనకు కూలంకషంగా తెలియాలి. దానికి కావలసినటువంటి టైం మీరు వేసుకోండి. వేసుకుంటే మీ గ్రూప్ కూడా ఈ విద్యా విధానాన్ని ప్రపంచానికి అందించటానికి కావలసినటువంటి దాంట్లో , విశేషమైనటువంటి శ్రమ చేసిన వాళ్ళు అవుతారు. అది అర్థం చేసుకొని దీనికి కావలసినటువంటి క్యాసెట్లు వినేటటువంటి టైం, పుస్తకాలను చదువుకునేటటువంటి టైం మీరు ఇక్కడ ఏర్పాటు చేసుకోవాలి.

ఇక్కడ ఒక క్యాంప్ 7-30 నుండి 9-30 వరకు అయిపోయి వెళ్ళాక , పరిపూర్ణమైనటువంటి మౌనంలో వుండి మళ్ళీ ఇక్కడకు వచ్చాకే నోరు విప్పుతారు., ఇది కాస్త అర్థం చేసుకోండి. రాత్రి పడుకోవడానికి మీ ఇళ్ళకు వెళతారు కదా! వెళ్లిన తర్వాత ఇంక మౌనమే. మౌనం యొక్క అంతరార్థం తెలుసుకోండి మీరు. మౌనంగా వుండాలి అంటే ఆలోచనలు లేని స్థితిలో వుండాలి. నోరు మౌనంగా వుండక్కర్లేదు. అందుచేత ఈ విధమైనటువంటి అవగాహనతో మనం

ఈ క్యాంప్‌ని ఓపెన్ చేస్తున్నాము. సాధకులు, గురువులు కూడా అది గుర్తుంచుకోండి. ఇది చాలా విచిత్రమైనటువంటి రూల్. మీరు ఇప్పుడు సాధకులు. కాని సాధనతో పాటు మీ మీద ఒక బాధ్యత ప్రకృతి పెడుతోంది. అంటే గురువులు కూడా పెడుతున్నారు. ఈ విషయాన్ని అనేక మందికి చెప్పవలసినటువంటి బాధ్యత వుంటుంది. ఇలాంటి విచిత్రమైనటువంటి పరిస్థితి నిజంగానే ప్రపంచంలో ఎప్పుడో గాని వచ్చి వుండదు. ***క్లాస్ తీసుకునే ముందే వారికి టీచర్ షిప్ ఇచ్చేయటమన్నమాట.*** ఎందుచేత ? మొదటిసారి ఈ విషయాలు బయటకు వెళుతున్నాయి.

కనుక ఈ అవగాహన వుంచుకుని ఆయుర్వేదము నేర్చుకోవాలి మీరు, వైద్య విధానం నేర్చుకోవాలి మీరు, వాస్తు నేర్చుకోవాలి, జ్యోతిష్య శాస్త్రం నేర్చుకోవాలి. కాని ఇదంతా దేనికి వేద విజ్ఞానాన్ని నేర్చుకోవటానికి దీని ఆధారంగా వాస్తుకాని, జ్యోతిష్య శాస్త్రం కాని, డాన్స్ కాని మ్యూజిక్ కాని, 64 కళలు అని చెప్తాం కదా ఇవన్నీ కూడా వేద విజ్ఞానానికి పునాదులే. ఆ వేదాన్ని వదిలేసి వాటిని పట్టుకొన్నాం. గందరగోళం పడుతున్నాం. ఈ భాషను అర్థం చేసుకొని సూర్యుడు యొక్క ఏడు కిరణాలలో నిక్షిప్తం అయినటువంటి శక్తులను మనం అవగాహన చేసుకోటానికి ప్రయత్నిస్తూ టైమ్ టేబుల్ వ్రాసుకోండి.

ఎన్ని గంటలకు వస్తాం, ఎన్ని గంటలకు వెళ్తాం ఎప్పుడు భోంచేస్తాం, ఏం చేస్తాం, మీరు అలా ఉండగలరా, లేదా ఇదంతా మీ యొక్క నిర్ణయమే. మీకు మీరే గురువులు. మీరే శిష్యులు. ఏ టైమ్ టేబుల్ మనం ఖరారు చేసుకొందాం? కాని ప్రతి రోజు సాయంత్రం మాత్రం 3 గంటలు నాకు వదిలేయండి. మధ్యలో ఒక 1/2 గంట





బ్రేక్ ఇచ్చుకొంటూ మొత్తం 3 1/2 గంట అంటే 4 గంటలు అనుకోండి. అందులో ప్రాక్టీస్ చేయిస్తాను. సబ్జెక్ట్ చెప్తాను. రెండూ జరుగుతాయి కంబైండ్‌గా. దాన్ని ఈ కాలపు భాషలో వర్క్ షాప్స్ అంటాము

## *మానవుడు - మహాపురుషుడిగా మారటానికి ' కీ '*

ఆధ్యాత్మిక చరిత్రలో జరిగే ఈ నూతన ప్రయోగంలో మొట్టమొదట మీరు చాలా పరిపూర్ణమైనటువంటి నిష్టతో నేర్చుకోవలసింది ఏంటంటే కాలాన్ని సద్వినియోగం చేసుకోవటం. ప్రతీ వ్యక్తికి మహా పురుషులకయినా సరే, అతిసాధారణ వ్యక్తికయినా సరే, చెట్టు అయినా సరే, జంతువయినా సరే, సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు, మళ్ళీ సూర్యాస్తమయం నుంచి మళ్ళీ సూర్యోదయం వరకు మొత్తం మీద 24 గంటల కాలమే ఉంటుంది. ఈ 24 గంటల కాలాన్ని ఎవడు సద్వినియోగం చేసుకొంటాడో వాడు మహా పురుషుడు అవుతాడు. అదొక్కటి (ఫండమెంటల్‌గా) మౌలికమైన ఆధారంగా అర్థం చేసుకోవాల్సింది.

## *" కాలాన్ని ఉపయోగించుకోవటం."*

కాలం ఒక ప్రవాహంలాగ వెళ్ళిపోతూ ఉంటుంది. ఎవరి కోసము ఆగదు కూడా. కానీ కాలంలో ఉన్నటువంటి మనం కాలాన్ని ఉపయోగించుకోవాలి. మీ, మీ క్షేత్రాలలో అత్యున్నత శిఖరాలను అధిరోహించినటువంటి వ్యక్తుల యొక్క జీవిత విధానాన్ని చూస్తే ఇదే కనిపిస్తుంది. వాళ్ళు కాలాన్ని సద్వినియోగం చేసుకుంటారు. విద్యార్థి ఉన్నాడు, కాలాన్ని చదువుకు ఉపయోగించుకుంటాడు. ఆర్టిస్ట్‌లు , సైంటిస్ట్‌లు ఉన్నారు, పొలిటీషియన్ ఉన్నాడు, బిజినెస మేన్ ఉన్నాడు

వీరెవరైనా సరే చేసేదేమిటి? చాలా జాగ్రత్తగా దాన్ని గమనించుకోండి. కాలాన్ని ఉపయోగించుకోవడమే.

## 24 సంఖ్య యొక్క వినియోగము

మన పృధ్వీ మండలంలో, పృధ్వి యొక్క జీవిత విధానంలో శరీర నిర్మాణం 24 తత్వాలతో జరిగింది. కాలాన్ని చూస్తే రోజుకు 24 గంటలు ఉన్నాయి. 24 అనేటటువంటి సంఖ్యను కూడా మీరు దాటలేరు. ఆ 24 సంఖ్యలు, ఆ 24 తత్వాలు, ఆ 24 గంటల యొక్క పరిపూర్ణమైనటువంటి వినియోగం సెంట్ పర్సెంట్ ఉపయోగమే గాయత్రీ మంత్రం, గాయత్రీ చంధస్సు.

*ఓం భూర్భువః స్వః తత్స వితుర్వ రేణ్యం*
*భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్,*

ఇది గాయత్రి మంత్రం యొక్క అతి స్థూలమైన రూపం, అతి స్వల్ప పరిమాణాలను ఇచ్చే రూపం. దాన్ని అర్థం చేసుకోండి. మహా మంత్రమే అది. కానీ మనకి అది చాలా స్థూలమైన రూపం. ఎంచేత? ఆ మంత్రాన్ని మనం ఉపయోగించుకోలేకపోతే అది ఎంత గొప్పదైతే మనకేంటి? నిజమే గాయత్రి మంత్రం చాలా గొప్పది. మరి మనం ఉపయోగించు కోగలుగుతున్నామా? ఆ ఉపయోగించుకోవడానికి ముందు మూడు కోడ్స్ పెట్టారు ఋషులు. కోడ్ వర్డ్స్ అంటే తెలుసు కదా! రహస్యమైనటువంటి పాస్‌వర్డ్స్ .

## మనం మర్చిపోయినటువంటి కోడ్ వర్డ్ ఏంటి?

ప్రస్తుతం భారతీయ ఆధ్యాత్మిక సాంప్రదాయం ఒక విధమైనటువంటి సీలింగ్ లోంచి వెళుతోంది. పాస్‌వర్డ్స్ మర్చిపోయాము మనం.




పాస్‌వర్డ్స్ మర్చిపోతే, కొన్నది తండ్రే టి.వి.ని. సీల్ చేసింది ఎవరు? - కొడుకు - తండ్రి బ్రతిమాలుకుంటాడు నాయనా ఆ కోడ్ వర్డ్ చెప్పు అని. టి.వి.లో ఉన్నటువంటి అడ్వర్‌టైజ్‌మెంట్స్ కూడా అద్భుతమైనటువంటి రహస్యాలను బోధిస్తాయి మనకు, అర్థం చేసుకొంటే. అక్కడ సంఖ్య కూడా 532 అనే వేసినట్టే గుర్తు నాకు. ( పబ్లిషర్స్:- ఇక్కడ మాస్టారు ఆ రోజు ఒక టి.వి. అడ్వర్‌టైజ్‌మెంట్ రిఫర్ చేస్తూ పై విషయం చెప్పారు.)

## అంకెల ప్రాముఖ్యత

5=సృష్టి మొత్తం. ఐదు మహా భూతాలతో కూడియున్నది. పంచభూతాత్మకము లలితాసహస్రనామాలలో **పంచసంఖ్యోపచారిణీ** అని **పంచప్రేతాసనాసీనా, పంచమంచాధిశాయినీ** అని స్తుతించారు.

*3 = సత్వ రజ స్తమో గుణాలు.*

అ,ఉ,మ కారములు.

*2 = పురుషుడు - ప్రకృతి , శివుడు - శక్తి.*

అంచేత ప్రతిదీ కూడా ప్రకృతిలో ఒక విశేషమైనటువంటి గమనంలో ఉంటుంది. ఒక మనిషే ఉండడు గమనంలో. అంచేత మిస్ అవుతూ ఉంటాడు. లేకపోతే ఆ ఒక్క అడ్వర్‌టైజ్‌మెంట్ మొత్తం మన ఆధ్యాత్మికతకి ప్రతిబింబంగా తీసుకోవచ్చు మనం. మరి అడ్వర్‌టైజ్‌మెంట్ చూడాలా అఖ్ఖర్లేదా అన్నది, దీన్ని బట్టి మీరు నిర్ణయించుకోండి. **అంచేత మీరుఏం చూస్తున్నారో కాదు ముఖ్యం, ఎలా చూస్తున్నారు అన్నది ముఖ్యం.** మీరు చూసే దృష్టి కనుక మారితే సృష్టి మారిపోతుంది. అది మొట్టమొదట మీరు నేర్చుకోండి.

ఆధ్యాత్మిక జీవితంలో మాట్లాడితే అందరూ ఏం చెప్తుంటారు " భూమిని స్వర్గంగా మార్చేస్తామని" - మార్చఖ్ఖర్లేదు. మీ దృష్టి మారితే చాలు. మీరు అది అర్థం చేసుకోండి. ఇక్కడ నా శిబిరంలో గమనించుకోవలసింది అదే. మీరు ఎవ్వరినీ మార్చఖ్ఖర్లేదు. ఇప్పుడు మీకు ఒక చిన్న ఉదాహరణ చెప్పాను కదా! టి.వి. అడ్వర్‌టైజ్‌మెంట్ మీకు ఒక అద్భుతమైనటువంటి దీక్షా విధానంలో గమనాన్ని ఇస్తుంది. ఏం మారిందక్కడ - దృష్టి మారింది. ఆ విధమైనటువంటి దృష్టి మార్చుకొని కనుక మనం ఇక్కడ కూర్చొనగలిగినట్లయితే మంచి ఫలితాలు వస్తాయి.

ఆ దృష్టి మార్చడానికి, మీరు ఏ సాధనలు చేసుకోవాలి. ఏ సాధనా చేయఖ్ఖర్లేదు. మీ ఉద్దేశ్యాలు పనికి రావు, ఇది కూడదు, ఇది చెయ్యవచ్చు , ఇది చేయకూడదు వీటన్నింటికీ కూడా తిలోదకాలు ఇచ్చేయండి ఈ రోజు నుంచీ. ఏది జరుగుతుందో అదే సరైనది. ఇవాళ మనం ఏమనుకున్నాం సాయంత్రం 5 నుంచి 8 దాకా చెప్పుకుందాం అనుకున్నాం. చెప్పుకోలేదు. కానీ ఏం జరిగింది. దాని బదులు మీకు స్వాధ్యాయం యొక్క అవగాహన ఎంతుందో తెలుసుకోవటానికి ఉపయోగపడింది. ఉపయోగించుకున్నారు. లేదు మాస్టారూ రాలేదు కదా ....... అందరూ నాలుగు చోట్లగా గుమికూడి ఈ మాస్టారు ఎప్పుడూ అంతేను టైముకి అని చెప్తారు, టైముకి రారు అంటారు. ఇంకొళ్ళు ఆయనతో మాట్లాడుతూ కూర్చున్నాను అని అంటారు. ( పబ్లిషర్స్ :- ఈ రోజు కాలేజీలో పని వల్ల మాస్టారు టైముకు రాలేదు. జరిగిన సంఘటనని ఎలా అన్వయించుకోవాలో చెపుతున్నారు).





మీ జీవిత విధానంలో మొట్టమొదట మీరు ప్రకృతికి సమర్పణ చేసేసుకోండి. ప్రకృతికి సమర్పణ - ప్రకృతికి సమర్పణ చేసిన తరువాత కూడా మీకు బాధలు ఉన్నాయంటే మీరు సమర్పణ చేయలేదని అర్థం. చాలా బాధపడుతున్నారు తలనొప్పితో, మందు వేసుకోవాలి, డాక్టరు దొరకడం లేదు. బాధతో ఉన్నారు. ఈ లోపల ఎవరో మీకుకాస్త బాగా నమ్మకం ఉన్నటువంటి వ్యక్తి వచ్చి ఒక 2 , 3 గంటలు తలనొప్పిని నీవు భరిస్తే చూసుకో, నీ జీవితంలో రేపటి నుంచి ఏ విధమైనటువంటి, అద్భుతమైనటువంటి మార్పులు వస్తాయో అన్నాడనుకోండి, ఖచ్చితంగా మనం ఇంక డాక్టర్ దగ్గరికి వెళ్ళం. అప్పుడు ఏమైపోయింది ఆ తలనొప్పి. ఇంకా కొంచెం తలనొప్పి ఉంటే బాగుండేది అనిపిస్తుంది.

## దృష్టి మారితే

దృష్టి - మనం కోరికల యొక్క సమూహంలో నుంచి, కోరికల యొక్క విష వలయంలో నుంచి బయట పడలేకపోతున్నాము. బయట పడలేకపోవటమే కాకుండా ఆధ్యాత్మికతని ఎంతగా నాశనం చేశామంటే ఆధ్యాత్మికతలోకి అడుగుపెట్టగానే మీకు అన్ని సుఖాలు వచ్చేయాలి. మీ యొక్క అన్ని బాధలు పోవాలి, పోతాయి. ఖచ్చితంగా పోతాయి. దృష్టి మారితేనే పోతాయి. కానీ ఆవి అలాగే ఉంటాయి. ఇందాకే టి.వి. అడ్వర్‌టైజ్‌మెంట్ ఉదాహరణ చెప్పాను కదా.

మీ దృష్టిలో అది టి.వి. అడ్వర్‌టైజ్‌మెంటే అయితే మీకు నిరుపయోగం. అలా కాక ఆధ్యాత్మిక జగత్తులోని సంఖ్యా శాస్త్రంలోని కీ ' (తాళం చెవి)ని ఇచ్చింది మనకది అనుకుంటే ఉపయోగపడుతుంది. ఈ విధంగా దృష్టి మారటం వలన పరిస్థితులు అలానే ఉంటాయి. వాటి ప్రాముఖ్యత ఉపయోగాలు మారతాయి.

టి.వి. అడ్వర్‌టైజ్‌మెంట్‌లోని 5 3 2 అనే ఛానల్ లాక్‌ని రేపో, ఎల్లుండో ఎప్పుడో ఈ క్లాసులో సంఖ్యా శాస్త్ర పరంగా చదువుకుందాము. అప్పుడు ఏమయింది ఆ అడ్వర్‌టైజ్‌మెంట్? మనకు ఉపయోగపడింది.

**అంచేత పరిస్థితులు మారవు. మీకు ఉన్నటువంటి స్థితి మారదు. దృష్టి కోణం మార్చుకోండి. అది చాలా అవసరం.** అది అర్థం అవటం లేదు మీకు. ప్రయత్నించండి. దృష్టి కోణం మార్చుకోండి. ఇంట్లో వాళ్ళు ఇలా ఉన్నారు, బయట వాళ్ళు ఇలా ఉన్నారు, నా పరిస్థితులు ఇలా ఉన్నాయి. వాళ్ళు డబ్బులు ఉన్నవాళ్ళు, వీళ్ళు డబ్బులు లేనివాళ్ళు, నేను బీదవాణ్ణి , వాళ్ళకు డబ్బులు ఉన్నాయి, నాకు అప్పులున్నాయి, నాకు బాధలు ఉన్నాయి, నాకు రోగాలున్నాయి. వాళ్ళ కూతుళ్ళకి తొందరగా పెళ్ళైపోతుంది, నా వాళ్ళకు ఏమీ అవటం లేదు. అంతా స్వీకరించండి. ఎందుకు స్వీకరించాలి? చేతకానితనమా? అక్కడ భారతీయ ఆధ్యాత్మికత ఒక అద్భుతమైనటువంటి రహస్యాన్ని గాయత్రి మంత్రానికి ముందు పెట్టింది.

### *జపం - జప సంఖ్య పెంచుకోవటంలోని అంతరార్థము*

గాయత్రి మంత్ర చంధస్సు వేదాలలో24 గంటలదే. 24 గంటలు లేదా 24 అక్షరాలున్నాయి గాయత్రి మంత్రానికి. కానీ గాయత్రి మంత్ర జపం ఎవ్వడూ " *తత్స వితుర్వరేణ్యం, భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్* " అని చేయటం లేదు ఎందువల్ల? అక్కడ భూర్, భువః, స్వః అనేటటువంటి ' కీ ' మీరు కొడితే తప్ప గాయత్రి మంత్రం ఓపెన్ కాదు. కానీ కీ కొట్టేస్తున్నాము మనం. ప్లగ్ పెట్టటంలేదు.కరెంటు సప్లై రాదు. ఏమవుతుంది? కొట్టుకుంటూ ఉండండి ' కీ '. ప్లగ్ పెట్టాలి. ప్లగ్ అంటే చెప్పాను కదా! ఒకే ఒక ప్లగ్ ఉంది. ప్రపంచంలో ఎక్కడెక్కడ





ఎన్ని రకాలైనటువంటి కరెంట్ సప్లైలున్నాయి 110 ఓల్ట్స్ కావచ్చు, 220 ఓల్ట్స్ కావచ్చు , 1,32,000 కిలో ఓల్ట్స్ కావచ్చు, ఏదైనా కావచ్చు + ve - ve రెండే ధారలు. హై ఓల్టేజ్ కావచ్చు, లో ఓల్టేజ్ కావచ్చు. అది వేరే విషయం. కానీ ఒకసారి మీరు ప్లగ్ పెట్టుకొన్నాక మీ యొక్క సామర్ధ్యాన్ని బట్టి, మీ స్టేటస్‌ను బట్టి కరెంట్ వరికరాలను వాడుకుంటారు. అలాగే మీ శరీరంలో ఉన్నటువంటి వృత్తాలనుబట్టి వృత్తాలు అనేటటువంటి మాట కావాలనే వాడుతున్నాను. వృత్తాలంటే ఏంటిప్పుడు? మనం ట్రాన్స్‌ఫార్మర్స్ కనుక చూస్తే పెద్ద పెద్ద ట్రాన్స్‌ఫార్మర్స్‌లో ఇలా తిరిగి ఉంటాయి వైర్లు.

ఒక చక్రీయ పద్ధతిలో వైర్లు త్రిప్పబడి ఉంటాయి. దాన్నిబట్టే కరెంట్ యొక్క ఓల్టేజ్ మారటం కాని, పెరగటం కాని, తగ్గటం కాని జరుగుతుంది. దాన్ని స్టెప్‌అప్ ట్రాన్స్‌ఫార్మర్స్, స్టేప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్స్ అంటాం. వైరు యొక్క చుట్టలు పెంచితె ఓల్టేజ్ పెరుగుతుంది. వైరు యొక్క చుట్టలు తగ్గిస్తే ఓల్టేజ్ తగ్గుతుంది. అంచేత 24 సార్లే చేస్తావా 108 సార్లు చేస్తావా, 1008 సార్లు చేస్తావా అంటే మీకు ఓల్టేజ్ పెరగాలి అంటే 1008 సార్లు చెయ్యాలి. 100 సార్లు చేసారంటే 10 రెట్లు తగ్గుతుంది. 10 సార్లే చేస్తే చాలదా? సరిపోతుంది. మీకు కావలసినటువంటి ఓల్టెజ్ బట్టి జపము చెసుకోండి.

### *ప్రిన్సిపుల్ అర్థం అవుతే ఎన్ని చుట్లు చుట్టాలో మీకే అర్థం అవుతుంది.*

ఇంక చుట్టుకుంటూ కూర్చోవడమే. అదే అనుష్ఠానము. జపసంఖ్య పెంచుకోవడంలో అంతరార్థం అది. కాని దేనికి చుట్టాలి? ఏ విధమయినటువంటి భావనతో చుట్టాలి? ఎలక్ట్రిక్ వైరును తీసుకొచ్చి

కండక్టింగ్ మెటీరియల్ మీద చుట్టారనుకోండి షార్ట్ సర్క్యూట్ అయిపోతుంది. నాన్ కండక్టింగ్ మెటీరియల్ మీద దాన్ని జాగ్రత్తగా ఒక దానికొకటి తగల కుండా చుట్టుకొంటూపోతాం. అదే విధానం ఇక్కడా అవలంబిస్తాం మనం. మూడు విశేషమయినటువంటి జీవిత విధానాలని వేరు వేరుగా చూడగలిగేటటువంటి ప్రక్రియ నేర్చుకోండి. భూర్, భువః, స్వః ఈ మూడింటిని కలుపుతాము. మనం చేసేటటువంటి తప్పు అది. ఆధ్యాత్మిక జగత్తులో మొట్ట మొదట ప్రవేశం పొందదల్చుకొన్నప్పుడు మీరు మీ యొక్క అనుభూతుల్ని విశేషమయినటువంటి వర్గాలుగా విభజించటం నేర్చుకోండి.

భౌతిక జగత్తు వేరు, సూక్ష్మ జగత్తు లేకపోతే అస్ట్రల్ బాడీ, లేకపోతే ప్రాణమయ శరీరం వేరు. ఇది కాకుండా మూడోది మనోమయ శరీరం. ఈ మూడింటిని ఒక దానితో ఒకటి మీరు కలపకండి. ప్రతి దాంట్లోను మనం అదే తప్పు చేస్తాం. మళ్ళీ జాగ్రత్తగా అర్థం చేసుకోండి. కిటుకు అక్కడ వుంది. మొదటి కిటుకు చెప్పాను కదా! మొట్ట మొదట మీరు ఏ భావంతో ఉండాలిక్కడ - **ప్రకృతిలో మీరు ప్రస్తుతము ఎక్కడున్నారో అంత కంటే అత్యుత్తమయినటువంటి స్థానం మీకు దొరకదు.** దట్ ఈజ్ ద బెస్ట్ ఎవైలబుల్ సిచ్యుయేషన్ ఫర్ యు. ఆ పరిస్థితి ఎలాంటిదైనా కావచ్చు.

పాండవులు యొక్క ఉదాహరణ తీసుకొంటే ఒక సారి ఇంద్రప్రస్థ నగరం ధుర్యోధనుని లాంటి రారాజుకు ఈర్ష్య కలిగించేటటువంటి స్థితిలో ఉన్నారు. ఇంకొసారి అశ్వశాలలో గోపాలకులుగా , రాజుకు సేవకులుగా, విరాట్ పర్వంలో చూస్తాం. దేనికీ వాళ్ళు బిడియ పడలేదు, వాళ్ళు పొంగిపోలేదు. కాని ఎక్కడ చేయవలసిన పని అక్కడే చేసారు. వంట వాడిగా ఉన్నాడు భీముడు మరి నేను వంట వాడిగా ఉన్నప్పుడు





ఏం చెయ్యాలి? అంటే వంట చెయ్యాలి అంతే. దాన్ని మీరు చాలా జాగ్రత్తగా అర్థం చేసుకొండి. చెప్పేటటువంటి సూత్రాలు ఆచరణలో పెట్టుకోవాలి ఈ క్షణం నుంచి.

## "క్లీం" దీక్ష యొక్క ట్రిక్

మొట్ట మొదట మీరు దేనికి లొంగిపోతున్నారు. ప్రకృతికి లొంగిపోతున్నారు. మీరు ఉన్నటువంటి పరిస్థితి మీకు ఏమి నేర్పదలుచుకొన్నదో, అది నేర్చేసుకుంటే పరిస్థితులు మారిపోతాయి. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ప్రకృతి ఒక తల్లి, ప్రకృతి ఒక గురువు, ప్రకృతి ఒక శిక్షకుడు. అంచేత ఏం చేస్తుందది మిమ్మల్ని. ఒకానొక విశేష పరిస్థితుల్లో మీరు ఏమి నేర్చుకోవాలో అది నేర్చుకోటానికి తగినటువంటి పరిస్థితిని ఏర్పరుస్తుంది. నేర్చుకోం మనం.

కాశీలో నేను నాలుగు సంవత్సరాలు ఒక ప్రింటింగ్ ప్రెస్‌లో ఉన్నాను. నా స్నేహితుడే అతడు. నాకు సాధారణంగా అలవాటు ఏంటంటే నేను ఎక్కడ వుంటే అక్కడ, ఎవరి దగ్గరైన ఒక విశేషమయినటువంటి టాలెంట్ ఉంటే. నేను నేర్చేసుకొంటూ ఉంటాను. కాని రీసెర్చ్ ఫైనలియర్‌లో అక్కడ ఉండటం వల్ల కుదరలేదు. అప్పటికి కంపోజింగ్ అదీ నేర్చుకోటానికి ట్రై చేశాను నేను. కాని సీరియస్‌గా నేర్చుకోలేదు. నేర్చుకొనుంటే ఈనాడు నాకది ఎంత ఉపయోగపడేదో. ప్రకృతి ఛాన్స్ ఇచ్చిందక్కడ. రీసెర్చ్ చేస్తున్నప్పుడు నేను దాన్ని ఉపయోగించుకోలేదు. వెయ్యి కళ్ళతో మీకు ప్రకృతి ఏమీ నేర్పటానికి ప్రయత్నిస్తుందో చూడండి. నేను నేర్చుకోవలసిందంతా అయిపోయింది అనుకోకండి. ప్రకృతి మూర్ఖురాలు కాదు. ప్రకృతికి గురువుకున్నటువంటి అన్నీ లక్షణాలు ఉన్నాయి. భగవంతునికి

ఉన్నటువంటి అన్నీ లక్షణాలు ఉన్నాయి. అంచేత ఖచ్చితంగా మిమ్మల్ని ఓ చోట చేరిస్తే కొన్ని నేర్చుకోటానికి ఉపయోగకరంగా ఉంటుంది. 2,3 సంవత్సరాలు ఇస్తుంది ప్రకృతి ఆ ఛాన్స్. నా యొక్క అనుభవం ఏంటంటే ఒక రోజు ఛాన్స్ ఇచ్చి అలా వదిలెయ్యదు. ఒక విశేషమైనటువంటి టాలెంట్‌ని కాని, విశేషమైనటు వంటి సమస్యా పరిష్కార మార్గాలు వెతుక్కోవటానికి కాని, 2,3 సంవత్సరములు పాటు టైం ఇస్తుంది మీకు. అది తప్ప మిగతావన్నీ చేస్తాం మనం. అంతే కాకుండా ఏ విధమైనటువంటి సమస్యలు లేకుండా తింటం, పడుకోవటం అనేటటువంటి జీవితాన్ని, గురువులు ఇచ్చేటటువంటి అద్భుతమైనటువంటి వరదానంగా భావిస్తాం మనం.

అ తప్పు వదిలేద్దాం మనం.అక్కడ **పోయింది భారతీయ ఆధ్యాత్మికత యొక్క గొప్పతనం. అక్కడ నాశనమైపోయింది. సుఖపడటము అనేది ఆధ్యాత్మికత** కాదు. ముందు దాన్ని మీరు చాలా జాగ్రత్తగా గమనించుకోండి. సుఖపడటానికి ఆధ్యాత్మికతలోకి రావటం లేదు. సుఖంగా ఉండటానికి క్లాసులో చేరుతారా? స్కూల్‌లో పిల్లల్ని సుఖంగా ఉండటానికి మీరు చేర్పించటం లేదు. ప్రతిరోజు స్కూల్‌కి వెళ్ళేటప్పుడు, వాళ్ళకి డ్రస్ వేసి ఎలా చావుగొట్టి పంపిస్తారో మీరు. ఇంతా చేస్తే వాడు చదివేది ఏంటంటే ఎల్. కె. జి యో, యు. కె. జి యో.దానికి కూడా అమ్మో ! మా వాడికి పరీక్షలు, ఎలా వస్తాను మాస్టారూ,సాధనకి ఎలారాను? అంటారు. మీ వాడికి ఒకటవ క్లాస్ పరీక్షలు జరుగు తున్నాయి. అంటే దానికి అంత ప్రాముఖ్యత ఇస్తూ వుంటే తప్పు అనటం లేదు. అది చాలా కరెక్టు పని. బాధ్యత తప్పు అనటం లేదు. కాని దానికి ఇచ్చిన పాటి ప్రాముఖ్యత ప్రకృతికి ఇవ్వటం లేదు. మీరు ఎక్కడ వున్నారో అక్కడే ఈ దీక్ష తీసుకోవాలి. ఎక్కడికి





వెళ్ళక్కర్లే. ఎక్కడ ఉన్నారో మీరు ' భూర్ ' అనేటటువంటి దీక్ష , భౌతిక దీక్ష అంటాం దాన్ని. ' క్లీం' అనేటటువంటి దీక్ష అంటాం. ట్రిక్ అది అక్కడ. ఆధ్యాత్మికత జగత్తులో వాడు ఎక్కడికి వెళ్ళిపోడు. వాడు ఎక్కడ ఉన్నాడో అక్కడే ఉంటాడు. ఏం చేస్తున్నాడు **అంటే చూసేటటువంటి దృష్టి మారుతుంది.** ఏమిటా ఆ దృష్టి మార్చుకోవల్సింది. ప్రతీ సంఘటన వెనకతాల ఉండేటటువంటి మీరు ఎక్కడికి వెళ్ళాలో అనేటటువంటి దిశా నిర్దేశక సూత్రాలు, డైరక్షన్స్ చెప్పబడుతూ ఉంటాయి ప్రతి చోట కూడా. ఆ డైరక్షన్స్ మీరు పట్టుకోవటానికి ట్రై చేయండి, ఈ రోజు నుంచి ముఖ్యంగా.

ఈ క్యాంప్‌లో అలాంటి సంఘటనలు చాలా జరుగుతాయి ఈ షెడ్ లోపల. జరగటమే కాకుండా మీకు అవగాహన కావటానికి కావలసినటువంటి స్పెషల్‌గా కొంత మంది **అశరీరాధారులు యొక్క కోపరేషన్‌ను అడిగాను.** మీరు ఉపయోగించుకుంటే కదా! కాని వాళ్ళను చూడటానికి మీరు ప్రయత్నం చేయకండి. వాళ్ళు మనకి కన్పించరు. ఇది ఎలా వుంటుంది అంటే గురువు గారి యొక్క వీరభద్రులలో కొంతమంది ఇక్కడ ఉన్నారు. ఆయన వారికి వీరభద్రులు అని పేరు పెట్టారు. వాళ్ళు గైడర్స్ మాత్రమే. గైడు చేయగలరు అంతే వాళ్ళు. వాళ్ళని మళ్ళీ మీరు సలహా అడిగారనుకోండి ఏమీ చేయలేరు వాళ్ళు. వాళ్ళు ఏమి చేయగలరు అంటే గైడ్ చేయగలరు, ఎలా వెళ్ళాలి? ఎక్కడికి వెళ్ళాలని. అంచేత వాళ్ళు ఏం చేస్తున్నారు. వాళ్ళు ఎక్కడ ఉన్నారు. ఆ ఉత్సుకత అక్కర్లేదు. మంత్రం ఇస్తున్నప్పుడు కోతి గురించి ఆలోచించవద్దు అని చెప్పి ఉంటే బాగుండేది కదా! వీరభద్రులు ఉన్నారని చెప్పేసి, వాళ్ళు మీకు మార్గదర్శకం చేస్తారు అని చెప్పి వాళ్ళని మీరు పట్టించుకోవద్దు అంటే ఎట్లా? అదే సాధన అంటే. అంచేత మీరు

వాళ్ళని పట్టించుకోకండి. దానికి కారణం కూడా ఉంది. ఎందుకు పట్టించుకోవద్దు అంటున్నానో మీకే తెలుస్తుంది మెల్లి మెల్లిగా. కాని వాళ్ళు ఉన్నారు అని తెలియకపోతే మీరు పక్కవాళ్ళని, చుట్టు ప్రక్కవాళ్ళని అడుగుతారు, అడగక్కర్లేదు మీరు. ఎటు వెళ్ళాలో, ఏ పుస్తకం చదవాలో, ఏ పుస్తకంలో ఎన్నో పేజీ చదవాలో అంతా వాళ్ళు చూసుకుంటారు. ఎలా చూసుకుంటారు? క్లీం బీజం యొక్క సాధన ఎలా జరుగుతుంది అనే దాంట్లో ఈ కాలంలో, ఈ సాధనలో నిష్ణాతులైనటువంటి, విశేషమైనటువంటి వర్గం భూమి మీద అవతరించి ఉంది.

### *" క్లీం " సాధన అంటే ఏమిటి?*

క్లీం సాధనలో అశరీరధారులైనటువంటి కొన్ని దివ్య శక్తులు ఎప్పుడు మీరు ఏ విధమైనటువంటి పని మీ చేతులలోకి తీసుకోవాలో చెపుతాయి. దానిలో గనుక మీరు పరిపూర్ణత సాధించగలితే ఏమౌతుంది భౌతిక జీవితములో? ఎలాంటి పరిస్థితులలోనైనా ఎప్పుడు ఏ విధమైన పనులు మీరు చెయ్యాలో తెలిసిపోతుంది. అలాంటి వర్గము ఈనాడు భూమి మీద అవతరించియున్నది - అవతరించియుండుటమే కాకుండా అందులో వాళ్ళు చాలా నిష్ణాతులైయున్నారు ఈ ' క్లీం ' సాధనలో. కాని వాళ్ళని మనము ఋషులు అనే పేరుతో పిలవటం లేదు. సైంటిస్టులనే పేరుతో పిలుస్తున్నాము. అంతే తేడా! ఈ సైంటిస్టులందరూ కూడా ' క్లీం ' బీజ సాధకులే! ఏమి చెప్పాను నేను ' క్లీం 'బీజ సాధకులంటే - భౌతిక జగత్తులో ఎప్పుడు ఏ విధమైన పని ఎలా చేస్తే మీరు అనుకున్నటువంటి లక్ష్యానికి వెళ్ళగలరో గమనించి దానికి తగిన వాతావరణాన్ని, అవకాశాన్ని ఇచ్చేటటువంటి సూక్ష్మ శక్తులు ప్రపంచములో ఉన్నాయి.ఆ సూక్ష్మ శక్తులని ఉపయోగించేటటువంటి





సాధనే క్లీం సాధన - సూక్ష్మ సాధన-

అర్థమైపోయింది మాస్టారూ? ఇంకా క్లీం......క్లీం.... క్లీం అంటాం. అన్నారనుకోండి - మీకేమీ అవదు అంతే! కోడ్ వర్డ్ ఏమి చేస్తుంది మీ లోపల ఉన్నటువంటి, ఒక విశేషమైనటువంటి మానసిక ప్రవృత్తుల యొక్క రీ - యాక్టివిటీ - రీ - యాక్టివిటీ అంటే అర్థమైపోతుంది కదా! పరిస్థితులకు మీరు ప్రతి క్రియ చేయగలిగేటటువంటి టెక్నిక్ - బ్లాక్ అండ్ వైట్ టి.వి. ఉంది. కలర్ ఛానల్ ఆన్ చేస్తే అక్కడ కూడా మీకు ఏం కనిపిస్తుంది? బ్లాక్ అండ్ వైటే కన్పిస్తుంది. కలర్ టి.వి. తీసుకొచ్చి పెట్టుకున్నారు. అదే ప్రోగ్రామ్ మీకు కలర్‌లో కనిపిస్తుంది. ఇదీ ' క్లీం ' సాధన అంటే! అది అర్థం చేసుకోండి. అందుచేత మీరు "క్లీం ' అంటే ఏమి అవదు, ఆ క్లీం అనగానే మీ శరీరములో జరిగేది ఏమిటో అర్థం చేసుకోండి. ప్రకృతిలో ఉన్న **భౌతిక శక్తులకు రియాక్ట్ అయ్యేటటువంటి చేతనత్వము మీలో యాక్టివేట్ అవుతుంది.** మళ్ళీ చెపుతున్నాను అర్థం చేసుకోండి! దానిని ప్రాక్టీస్ కూడా చేయిస్తాను నేను! కాని స్టెప్‌వైజ్‌గా వెళ్ళాలి........ముందు థియరీ అర్థం చేసుకోండి! క్లీం - " హ్రీం, శ్రీం,క్లీం ఓంయుత జననీ...." (గాయత్రీ చాలీసా)

గాయత్రీకీ ఈ మూడూ శక్తులే!ఉన్నాయి ప్రస్తుతానికి. ఈ మూడు లేకపోతే గాయత్రీ లేదు. భౌతిక శరీరము లేకపోతే గాయత్రి ఏముంటుంది. ప్రాణమే శరీరములో లేకపోతే గాయత్రేమి ఉంటుంది. మనోమయ శరీరము లేకపోతే గాయత్రి ఏముంటుంది. కాని మీ యొక్క భౌతిక శరీరము, ప్రకృతిలో ఉన్నటువంటి ఈ భౌతిక శరీర నిర్మాణానికి కారకులైనటువంటి శక్తులని మళ్ళీ అర్థం చేసుకోండి. ఇంత అద్భుతమైనటువంటి సాధన - మీరు ఏమి చెయ్యక్కర్లేదు ...... అదే జరుగుతుంది అక్కడ - అదీ తమాషా. కంప్యూటర్స్ వచ్చినవి

అందుకేనేమో! కరక్ట్ ప్లేస్‌లో మీరు క్లిక్ కొట్టకలుగుతే ! సాఫ్ట్‌వేర్ అదే ఓపెన్ అవుతుంది. ఓపెన్ అయ్యాక చేసేదేదో అదే చేస్తుంది. మీరేం చెయ్యక్కర్లేదు. ఎక్కడెక్కడ దాన్ని నొక్కుకుంటూ పోవాలో....... అదే చెపుతుంది కూడా - ఎక్కడ నొక్కాలో నెక్ట్స్ , నెక్ట్స్ అంటుంది - క్లీం సాధనలో కూడా మీకు ఇదే జరుగుతుంది. సి.వి.వి సాధనలో కూడా మీకు ఇదే జరుగుతుంది. లాహిరీ మహాశయ యొక్క సాధనలో కూడా మీకు ఇదే జరుగుతుంది. రామకృష్ణ పరమహంస యొక్క సాధనలో కూడా మీకు ఇదే జరుగుతుంది - శిరిడి సాయి సాధనలో కూడా మీకు ఇదే జరుగుతుంది. ఇది మీరు గుర్తించడానికి ట్రై చేయండి.

సాధనలో ప్రతి యొక్క ఆధ్యాత్మిక వేత్త, (నేను) - మనము ఎన్నుకొన్నటువంటి గురు పరంపర ఉన్నా కూడా ప్రకృతిలో తాదాత్మ్యము చెంది భౌతిక వాతావరణములో భౌతిక జగత్తులో మన జీవితానికి అనుకూలమైనటు వంటి మనుగడ సాధించడానికి కావల్సినటువంటి సాఫ్ట్‌వేర్ ప్రకృతిలోనే ఉంది. మనము గాలి పీల్చి వదులుతున్నాము, చెట్లు కూడా పీల్చి వదులుతున్నాయి. కాని తేడా ఏంటి! అవి కార్బన్‌డయాక్సైడ్ పీలుస్తాయి. మనము ఆక్సిజన్ పీలుస్తాము. మనము ఆక్సిజన్ పీల్చి వదిలిన కార్బన్‌డయాక్సైడ్ తీసుకొని ఆక్సిజన్ వదులుతున్నాయి. ఈ సైకిల్ మీరు పెట్టింది కాదు. మీరేమి పెట్టలేదు! ప్రకృతిలోనే ఉన్నది. ప్రకృతిలో ఉన్నటువంటి సైకిల్స్ తెలియక మనము గందరగోళం పడుతున్నాం.

వాతావరణ కాలుష్యం విపరీతం పెరిగిపోయిందని అర్థం చేసు కున్నాము. ఏమి చేయటానికి ప్రయత్నిస్తున్నాము మనం. మళ్ళీ దానికి అనుకూలముగా మారటానికి ప్రయత్నిస్తాము. అంతే గదా మనము చేస్తున్నది, ఇప్పుడు చెట్లు నాటినా, ఏమి నాటినా మనము ఏమి





చేద్దామనుకుంటున్నాము ప్రకృతికి అనుకూలముగా మారటానికి ప్రయత్నిస్తున్నాము. ' క్లీం ' సాధన అది చెపుతుంది. మరి సైంటిస్ట్‌లు ఎలాగు దానికి అనుకూలముగా మారుతున్నారు. వాళ్ళు ఒక్క కోరికను ముందు పెట్టుకుంటున్నారు. నేను నిరంతరము ఎప్పుడు ఉదాహరణ ఇచ్చేది క్యాన్సర్‌ని గురించే - ఎందుకంటే దానికి మందు కావాలి కనుక- ఎన్నిసార్లు దానికి మందు దొరుకుతుందీ - మందు దొరుకుతుందీ! అని మనమందరము అనుకుంటే అంత మంచిదని. అనేక ఉదాహరణలు మీరు ఇచ్చుకోవచ్చు. సరే క్యాన్సర్‌కి మందు కావాలి. ఎన్నివేల మంది సైంటిస్ట్‌లు ఎన్ని కోట్లు రూపాయలు వెచ్చించి ఆ మందుని కనిపెట్టడానికి ప్రయత్నిస్తున్నారో మీకు తెలుసు కదా!

అందుచేత వీళ్ళు అందరు ఏమి చేస్తున్నారు భౌతిక జగత్తులో ' క్లీం ' బీజ సాధన చేస్తున్నారు. ' క్లీం ' బీజ సాధన ఎలా చేస్తున్నారు. ఒక లక్ష్యాన్ని పెట్టుకున్నారు. ఇంకా లక్ష్యం వైపు వెళ్ళడానికి కావల్సినటు వంటి విధంగా భౌతిక పరిసరాలను మార్చుకుంటూ పోతున్నారు. ఈ పదార్థము కలుపుదామా...... ఆ పదార్థము కలుపుదామా. దీన్ని కలుపుదామా? దాన్ని కలుపుదామా? ఈ కలపటము వెనకాతల ఏముంది. తెలియదు వీళ్ళకి. క్యాన్సర్‌కి ఈ పదార్థములో ఈ పరిణామములో ఈ మందు వేస్తే వస్తుంది అని తెలిసుంటే పట్టేసుండే వాళ్ళే కదా!

కాని అది తెలియక పోవుటచే ఏమి చేస్తున్నారు! చేతికి అంది వచ్చేటటువంటి ప్రతి పదార్థాన్ని కలపటము లేదు వాళ్ళు. కొస్త ఆలోచిస్తున్నారు. క్యాన్సర్ ఈ కారణాలు వల్ల వస్తూ ఉండవచ్చు. కనుక ఈ విధమైనటువంటి పదార్థము దానికి ఉపయోగపడవచ్చు అని ఊహిస్తున్నారు. కొంచెము జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ' క్లీం ' బీజ

సాధనలో వీరభద్రుల పాత్ర ఎలా ఉంటుందో మీకు అర్థమౌతుంది. అది అర్థమైతే ఈ సాధనా శిబిరములో మీరు చాలా ఈజీగా దానికి అనుకూలముగా మౌల్డ్ కాగలరు.అందుకే ఇది చెప్పేది. విషయము గంభీరమైనది కాదు. కొంచెము సూక్ష్మమైనది అంతే. సమాధానము వచ్చేస్తే చాలా సింపుల్‌గా అనిపిస్తుంది. మందు కనిపెడదామని వాడు టెస్ట్‌ట్యూబ్ పట్టుకున్నాడు. అందులో ఏమి వెయ్యాలి. ఉప్పు వేయాలా - కారం వేయాలా - పొదీనా ఆకు వేయాలా- ఏమి పదార్థం కలుపుతాడు - వాడు - ఏం చేస్తాం మనం దానికి. మనకు ఉన్నటువంటి జ్ఞానంతో దానికి దరిదాపులుగా వెళ్ళడానికి ప్రయత్నం చేస్తాం.

సైంటిస్ట్ ప్రయత్నం చేస్తూ ఉండగా ఒక్కసారి సడన్‌గా వాడికేమి అవుతుంది అంటే, వాడికి తెలియకుండానే ఒక విశేషమైనటువంటి మిక్సర్ తయారవుతుంది. వాడికి తెలియదు అదేంటో. కానీ పట్టుకొన్నాడు వాడు. ఏ సైంటిస్ట్ కూడా తెలిసి ఇది పట్టుకున్నాను అని అనలేదు- దాని కోసం వెతుకుతూ ఉంటాడు ' క్లీం ' అనే శబ్దముతో జాగరూకమైనటువంటి ఆ వీరభద్రుడు, సూక్ష్మ శరీర ధారులు, అశరీరధారులు, లేక చైతన్య కణాలు - పేరైదైనా పెట్టుకోండి, అవి యాక్టివేట్ అవుతాయి. యాక్టివేట్ అయి అవి మీ భౌతిక శరీరమును దివ్య ప్రణాళికకు అనుగుణ్యంగా మారేటట్లు చేస్తాయి. ఆ సాధన మీరు ఇక్కడ నేర్చుకోండి.

ఆ సాధన నేర్చుకోవటానికి ఋషులు ఇచ్చినటువంటి అద్భుతమైన వరం ఏమిటంటే - సైంటిస్ట్‌కి దేనికి ఏది కలపాలో తెలియదు, కానీ ప్రయత్నం చేస్తూ ఉంటాడు. కానీ గాయత్రి మంత్ర ఉపాసకులకు ఏది ఎక్కడ దొరుకుతుందో తెలుసుకొని దాన్ని పట్టుకోగలుగుతాడు. రామ రావణ యుద్ధంలో లక్ష్మణుడు





మూర్ఛపోయాడు. లంకలో దానికి కావలసిన మందు లేదు. అది హిమాయలంలో మాత్రమే దొరుకు తుంది. ఈ రోజులలో సైంటిస్ట్‌లు కూడా దాన్ని పట్టుకోగలరు, కానీ యుగాలు మారిపోతాయి. ఎందువల్లనంటే స్టెప్‌వైజ్ కదా! కానీ గాయత్రి మంత్ర ఉపాసకుడికి - కావలసిన మందు ఎక్కడ ఉంది, దానికి కావలసినటువంటి భూమి ఎక్కడుంది, ఎలా దాన్ని గుర్తించగలము అనేవి తెలుస్తాయి. కానీ సూర్యోపాసకుడు, గాయత్రి మంత్ర ఉపాసకుడయినంటి అంజనేయుడు దానిని గుర్తించలేకపోయాడు. మహా శక్తివంతుడు కాబట్టి చూసి రమ్మంటే కాల్చి వచ్చే దమ్ము ఉండబట్టి కొండనే ఎత్తుకొచ్చేశాడు- అర్థం అయ్యింది కదా!

' క్లీం ' బీజ ఉపాసన. ఎక్కడ దొరుకుతుందో తెలిసినా " బుద్ధిమతాం వరిష్టం" అయినటువంటి బుద్ధిమంతుడైన హనుమంతుడికి గుర్తులు చెప్పినా కూడా దానిని పట్టుకోలేకపోయాడు. అంతా ఒకేలా కనిపించింది అతనికి. హోమియో వైద్య విధానంలో కూడా కొత్తగా నేర్చుకొనే వాళ్ళకి ఇదే ప్రాబ్లమ్ వస్తుంది. అన్ని మందులు ఒకేలాగ ఉంటాయి మొదట్లో. అందుచేత అన్ని మందులు ఎత్తుకొచ్చేయాలి డిస్పెన్సరీకి. క్లీం సాధనంటే అది అర్థం చేసుకోండి.

7భౌతిక జగత్తులో కనిపించే ప్రతి పదార్థం వెనుక ఒక విశేషమైనటువంటి చేతనత్వం ఆవరించి ఉంటుంది. దీనిని మళ్ళీ మళ్ళీ అవగాహన చేసుకోండి. అండర్‌లైన్ చేసుకోండి. అవగాహన చేసుకోవటానికి ఒక ప్రయత్నం చేద్దాం. బంగారం ఉంది - బంగారం అనే పదార్థం వెనుక ఒక చేతనత్వము ఉంది. వెండి అనే పదార్థమునకు ఒక చేతనత్వము ఉంది. ఆ చేతనత్వమే ఆ పదార్థానికి ఆయా లక్షణాలను కలుగచేస్తుంది. ఈ క్లీం బీజ సాధకుడు - ఇతనేం చేస్తాడు

- ఇనుమును, రాగిని కలుపుతాడు. రాగిని ,బంగారాన్ని కలుపుతాడు, బంగారం, వెండి కలుపుతాడు. ప్రకృతిలో లేనటువంటి ఒక మిశ్రధాతువు తయారవు తుంది. ఆ ధాతువు యొక్క లక్షణాలు ప్రకృతిలో ఉన్న ఏ ధాతువుకి లేవు. కానీ ప్రకృతిలో ఉన్న పరిణామక్రమమే ఈ మిశ్రధాతువు. దానితో మనం ఏరోప్లెయిన్స్ చేసుకుంటున్నాము. దానితో మనకు కావలసినటు వంటి విశేషమైనటువంటి అవసరాలకు కావలసిన వనరులను తయారుచేసుకుంటున్నాము.

ఇక్కడ సైంటిస్ట్‌లకు, మనకు తేడా వస్తుంది. సైంటిస్ట్ ఏమి చేస్తాడు, పదార్థం నుంచి చేతనత్వాన్ని మార్చడానికి ప్రయత్నం చేస్తున్నాడు. ఇనుము ,నికెల్ కలుపుతాడు లేకపోతే నికెల్, క్రోమియమ్ కలుపుతాడు. ఇలా రకరకాలైనటువంటి భౌతిక పదార్థాలను కలపి మిశ్రమ ధాతువులను తయారు చేస్తున్నాడు. అలా కాకుండా ఆ చేతనత్వాలను కలపగలిగాడనుకోండి, చెప్పిన ఉదాహరణలు అర్థం చేసుకోండి.

ఇనుము యొక్క చేతనత్వాన్ని కంట్రోల్ చేసేటటువంటి ఒక వీరభద్రుడు ఉన్నాడనుకోండి, అలాగే నికెల్ యొక్క చేతనత్వాన్ని కంట్రోల్ చేసే ఒక వీరభద్రుడు ఉన్నాడనుకోండి. వాళ్ళిద్దరూ కలుసుకున్నారనుకోండి అప్పుడే మవుతుంది? ఈ భౌతిక జగత్తులో ఇంక మీరేమి చెయ్యక్ఖర్లేదు. అటువైపు నుంచి డైరక్ట్‌గా కిందికి దిగుతాయి. ఇవి శిరిడీ సాయి గాని, సత్యసాయి గాని మిగతా వాళ్ళందరూ ఇసుకను బంగారంగా మార్చడం, కాలిపోయినవాటిని తిరిగి తీసి ఇచ్చేయటం. ఇదంతా ఏమిటంటే చేతనత్వ స్థాయిని పట్టుకోవటం. ఆ చేతనత్వ స్థాయిని పట్టుకోవటం ఎలా అనేది మనం ఇక్కడ నేర్చుకుంటున్నాము. కష్టమా, సుఖమా అది మీ మూడ్‌ని బట్టి





ఉంటుంది. వినడానికి చాలా కష్టంగా ఉంది గాని, అవగాహనైతే చాలా సులభం. ఇనుమును తీసుకొచ్చి , మట్టిని తీసుకొచ్చి వాటిని అటు తవ్వి , ఇటు తవ్వి ఇంకా వాటికి పెద్ద పెద్ద ఫ్యాక్టరీస్ కట్టించి మీరేమి చెయ్యక్ఖర్లేదు. మీరు కనుక అశరీరధారుల యొక్క చేతనత్వ కణాలను పట్టుకుంటే చాలు. అంతా అవే జరుగుతాయి.

పిరమిడ్స్‌లో విచిత్రమైన అద్భుతాలు ఉన్నాయి. **రాబోయే 5,6సం॥లో** అవన్నీ బయటపడతాయి. హిమాలయాలలో ఈనాటి కంప్యూటర్స్‌ని మించిపోయేటటువంటి, అద్భుతమైన సామర్థ్యం గల యంత్రాలు ఉన్నాయి. యంత్రాలంటే యంత్రాలే. భౌతికమైన యంత్రాలే. మీరనుకుంటున్న యంత్రాలే. పుష్పక విమానం గురించి అనుకుంటున్నాము కదా! అలాంటి యంత్రాలు ఉన్నాయి. అవన్నీ బయట పడతాయి. కాని అవి బయటపడడానికి కారకులు ఎవరో అవుతారో, మీరే అవుతారు. **లేకపోతే మీలాంటి క్లీం బీజ సాధకులౌతారు.** అవగాహన ఉన్న సాధకులు, ఇది సులభమే అయితే ఇన్నాళ్ళు ఎందుకు బయటకు రాలేదు. ఇప్పటికీ బయటకు రాలేదు.

మీకొక కండిషన్ చెప్పాను. గుర్తుందా. ప్రకృతిలో మీరు ఉన్న పొజిషన్ కంటే విలక్షణమైన అద్భుతమైన స్థితిలో మీరు ఉండలేరు. అనే పరిపూర్ణమైన విశ్వాసం మీకుంటే గాని, ఈ విద్య మీలోకి ప్రవేశించదు. అదే కీలకము. మీరు దానికి లొంగిపోండి. లేకపోతే ఇచ్చేయ మంటానికేం? ఇచ్చేయటం సులభమే. ఇచ్చేస్తున్నాను కదా, చాలా సింపుల్. ఏమీ లేదక్కడ. కానీ నోటితో అనటం కాదు, మీ ప్రవర్తన అలా ఉండాలి. **మీరు ఏ స్థితిలో ఉన్నా కూడా ప్రకృతి కానీ, భగవంతుడు కానీ, గురువు కానీ ఇంతకంటే మంచి స్థితిలో నన్ను ఉంచలేడు అనే** పరిపూర్ణమైన విశ్వాసం మీకు రావాలి. ఆ పరిపూర్ణమైన

విశ్వాసం తెచ్చుకుంటే వస్తుంది. ఆ మానసిక స్థితి తెచ్చుకోవాలి. ఆ మానసిక స్థితి వచ్చినప్పుడు అశరీరధారులు మీకు స్పష్టంగా దృగ్గోచరమవుతారు. మీరు చాలా ఈజీగా దాన్ని ఉపయోగించుకోవచ్చు. వెంకయ్యస్వామి వాళ్ళ దగ్గరకు అనేక రకాల రోగాలతో బాధపడ్తున్న వాళ్ళు వెళితే వాళ్ళను నయం చేయడానికి కారణమిదే. అలా అయితే నేను చేయగలనా మాస్టారూ అంటే ఖచ్చితంగా చెయ్యలేరు." నేను క్యూర్ చేయగలనా "!! అని అడిగావు కదా, ఎలా దాన్ని దాటడం అనేది నేర్చుకోండి.

దాని కోసం ఖచ్చితంగా గంటలు గంటలు ప్రాక్టీస్ చేద్దాం. కబుర్లతో వచ్చేది కాదది. ప్రాక్టీస్‌తో వస్తుంది. ప్రాక్టీస్‌కి టైమ్ కావాలి కాబట్టి టైమ్‌టేబుల్ వేసుకొని చేద్దాం. టైమ్‌టేబుల్ అంటే మీరు 24 గంటలు ఒక మానసిక స్థితిలో ఉండాలి. ఏంటా స్థితి అంటే మీరు ఎక్కడ ఉన్నారో, అంతకంటే అద్భుతమైన అవకాశం మీకెక్కడా దొరకదు. అమెరికాకు వెళితే బాగుంటుందేమో! జర్మనీకి వెళ్తే బాగుంటుందేమో! మీరు ఆ క్షణంలో ఎక్కడుంటే అదే కరెక్ట్. బాధాకరమైన పరిస్థితులు ఉన్నాయా, అదే కరెక్ట్. అనారోగ్యకరమైన పరిస్థితులున్నాయా అదే కరెక్ట్. సుఖంగా ఉన్నారా అదే కరెక్ట్. సుఖంగా లేరా ఇంకా అద్భుతం, అదే కరెక్ట్.

ఆ మానసిక స్థితే మీకు శాంతిని ఇస్తుంది. కానీ అది స్టార్టింగ్ పాయింట్ మాత్రమే. అది గుర్తుంచుకోండి. కానీ అదే మీకు ఎంత శాంతినిస్తుందో ఊహించుకోండి. ప్రక్కవాడు ఏం చేస్తున్నాడు - మీరు అనుకున్నట్లు చేస్తున్నాడా - ఇలా అనుకున్నారో మళ్ళీ మీరు గంగలో దిగిపోయారు. ప్రక్కవాడు ఏం చేస్తే మీకెందుకు. ప్రక్కవాడి గురించి ఆలోచించడం మానేయండి. నేను చాలాసార్లు కొన్ని విషయాలు మా





ఫ్రెండ్స్‌తో మాట్లాడ్తూ ఉంటే మావాళ్ళకు ఇది చెప్తే బాగుంటుంది మాస్టారూ అంటారు. బాబూ నువ్వు ముందు చెయ్యి. మీ వాళ్ళకు తర్వాత చెబుదువుగాని అంటాను. ఇతరులకు బోధ చేయడానికి కాదు మనమిక్కడ కూర్చుంది. మీరెందుకు ఇక్కడ కూర్చున్నారు. మీ వల్ల మళ్ళీ నేను గుర్తుచేసుకోగలుగుతున్నాను - అనే కృతజ్ఞత నేను చూపించుకోగల్గాలి. లేకపోతే నేను మాట్లాడనుగా.

కాలేజీ నుంచి వచ్చాను, బాగా అలసిపోయి ఉన్నాను, పడుకోవాలనిపించింది, పడుకుంటే ఏమయ్యేదో అది వేరే విషయం. కానీ ఈ విషయాలన్నీ మీతో చర్చిస్తే మీకు ఏమి చెప్పానో నాకు తెలియదు కానీ, నాకు చాలా లాభం అయ్యింది. ఏంటా లాభం? ఇప్పుడు ఒక పరిపూర్ణమైన అవగాహనకు నేను మీకు చెప్పటం వల్ల రాగలిగాను. నాకిది పెద్ద లాభమే కదా? అలా ఆలోచించడం నేర్చుకోండి. ఇతరులను మార్చడానికి మనమేం చెయ్యము, కానీ ఇతరులకు మనకు తెలిసిన మంచి చెప్పడంలో తప్పు లేదు. మళ్ళీ మళ్ళీ ఆ రెంటినీ బ్యాలెన్స్ చేసుకోవాలి. రెండూ మీరే చెబుతారు మాస్టారూ అంటే భగవద్గీత యొక్క పెద్ద గందరగోళం ఇదే.

### అర్జున ఉవాచ

*సన్న్యాసం కర్మణాం కృష్ణ! పునర్యోగం చ శంససి ।*
*యచ్ఛ్రేయ ఏతయో రేకం తన్మే బ్రూహి సునిశ్చితమ్ ॥(భ. గీ. 5 -1)*

**అర్థము :-** అర్జునుడు పలికెను:- కృష్ణా! ఒకసారి కర్మ సన్యాసము మంచిదందువు. మరల వెంటనే కర్మ యోగమును మెచ్చెదవు. ఇది నాకసందర్భముగా దోచుచున్నది. ఈ రెంటియందేది శ్రేయస్కరమో అది నాకు నిశ్చయముగా నెరుగజెప్పుము.

నాకు నిశ్చయంగా ఒకటే చెప్పమంటాడు అర్జునుడు. చెప్పానంటాడు శ్రీకృష్ణుడు. మళ్ళీ రెండూ చెబుతాడు. సైకిల్ తొక్కడం

నేర్చుకోవాలంటే రెండు పెడల్స్ కొట్టాలి మీరు తప్పదు. బ్రేక్ ఉండాలి, రెంటినీ ఉపయోగించడం నేర్చుకోవాలి. అందుచేత ఈ క్లీం బీజం యొక్క భూః యొక్క దీక్ష మీ అంతట మీరే స్వీకరించాలి. ఎవరూ ఇవ్వరు. మీరు దీనిని ప్రాక్టీస్‌లో పెడితే దీక్ష తీసుకున్నట్టు. ప్రాక్టీస్ చేయకుండా - గురువు గారు తల మీద చేయి పెట్టేయండి, అంతా అదే వస్తుంది అంటే - హాయిగా పెట్టేస్తాను నాకేం! కానీ అలా ఏం అవదు బాబూ! అంత ఈజీగా ఎలా అవుతుందది. అవదు. కానీ మారిపోవడానికి ప్రయత్నం చేస్తే ఖచ్చితంగా అవుతుంది. దానికి కలిసే ప్రయత్నం చేద్దాం. నేను కూర్చుంటాను మీతోపాటు.

సాధన చేస్తున్నప్పుడు కళ్ళు మూసుకొని కూర్చోండి. కళ్ళు మూసుకొని మీలో ఈ క్లీం బీజ క్షేత్రాలు ఎక్కడ ఉన్నాయో పట్టుకోండి. అందుకే కంప్యూటర్ భూమి మీదకు దిగిందేమో! సెటప్ అని చెప్తుంటారు కంప్యూటర్ భాషలో. కంప్యూటర్ ఉన్న వాళ్ళకి అర్థం అవుతుంది, అర్థం కాకపోయినా పర్వాలేదు. అది ఏంటంటే కొత్త విషయాన్ని ఇన్‌స్టాల్, చేయాలంటే, కంప్యూటర్‌కి ఎక్కించాలంటే స్విచ్ నొక్కుతాము. అప్పుడు అది మీకు చెప్తుంది. బాబూ! నేను దానిని స్వీకరించగలనా? స్వీకరించలేనా? అంటే ఏంటి? మీ బ్రేయిన్‌లో ఖాళీ జాగా ఉండాలి. మీ బ్రెయిన్ ఖాళీ చెయ్యండి. ఇన్నాళ్ళు మీరు నమ్మిన సిద్ధాంతాలు, మీరు పెట్టుకున్న లక్ష్యాలు, కోరికలు అన్నింటినీ ఖాళీ చేసి పారేయండి. ***ఖాళీ చేసి పారేసి దీనిని నింపుకోండి.*** ఆ నింపుకొనే ప్రాసెస్‌యే సాధన. దానికి మీరు విశేషమైనటువంటి టైమ్‌ని కేటాయించుకోండి. ఆ టైమ్ కేటాయించుకున్నప్పుడు ఈ సాధనా విధానము అన్నింటికీ ఒకటే. చదువుకోవడానికి మీరు వెళ్ళేటప్పుడు పెన్ ఉండాలి , పెన్సిల్ ఉండాలి, కాయితాలు ఉండాలి. మీరు ఏమి





చదువుతారన్నది మీ ఇష్టం. బి.యస్.సి చదివినా బి.ఎ., బి.కాం ఏది చదివినా కాయితాలు, పెన్, పెన్సిల్ ఉండాల్సిందే కదా! మరి మీరెవ్వరి చేతుల్లో అవి కనిపించడం లేదు. మరి మీరు ఏం చదువుతారో ఏమో! అది మాత్రం గుర్తుంచుకోండి. రేపటి నుండి ఇలా కూర్చోకండి. ఇలా కూర్చుంటే ఒప్పుకోను. నా క్లాసయినా కావచ్చు , వేరెవరి క్లాసయినా కావచ్చు స్వాధ్యాయం చేస్తున్నంత సేపు మీ దగ్గర పెన్ను, పెన్సిల్, కాయితాలు ఉండాలి, ఇంపార్టెంట్ విషయాలు నోట్ చేసుకోవడానికి. అలా నోట్ చేసుకున్నవి నాకు చూపించాలి. ఉత్తినే హరికథా కాలక్షేపాలలాంటి క్లాసులు కావివి.

స్వాధ్యాయం చేసేటప్పుడు కూడా - ఒక బుక్ చదవమన్నాను కదా, అందులో ఇంపార్టెంట్ అనిపించిన దాన్ని వ్రాయండి. అప్పుడు సీరియస్‌నెస్ వస్తుంది. ఆషామాషీ అనుకోకండి. మీరు కొంచెం సీరియస్‌గా చేస్తే , మీ జీవితాలను మార్చేసే బాధ్యత నాది. కానీ చెప్పిన విధానంలో వెళ్ళండి. ప్లస్ ఈ మానసిక స్థితిలో 24 గంటలు ఉండాలి. మీ బాధలు కానీ, అవి గాని ఉంచుకోండి ఒక ప్రక్కన. అవి ఏమవుతాయో చూడండి. వాటి మీద ఏ ప్రభావం పడుతుందో మీకే అర్థం అవుతుంది. మీరు మాత్రం వాటిని డిస్కస్ చేసుకోవద్దు.

ఇప్పుడు నేను కాలేజీలో క్లాసుకి వెళతాను కదా, బి.యస్.సి కెమిస్ట్రీ చెబుతాను, వాళ్ళెవరూ వాళ్ళ బాధలు నాకు చెప్పుకోరు. నాకు ఇదుంది, నాకు అదుంది అని కానీ అనరు. నేను కెమిస్ట్రీలో ఏదో దంచి కొడతాను, వాడిని ఏమీ అడుగను " మీకు ఏమి బాధలున్నాయి నాయనా, అని ఇది వ్రాశావా లేదా, వ్రాయకపోతే నా క్లాసుకి రాకు, రికార్డ్ వ్రాయలేదా రాకు, ప్రాక్టికల్స్‌కి రాకు " అని గట్టిగా చెప్తాను. అదే మానసిక స్థితిని ఈ క్లాసుల్లోకి తెచ్చుకుందాము.

ఎందుకూ పనికిరాని ఆ భౌతిక విద్యలకే మీరంత సీరియస్‌గా ఉంటే, ఈ విద్యకు ఎందుకు సీరియస్‌గా ఉండరు. అంతే కాదు ప్రతి వారికి పర్సనల్ నోట్ బుక్ ఉండాలి, ఇంకోళ్ళ నోట్స్ చూసి వ్రాస్తానంటే ఒప్పుకోను. ఆ తీవ్రత లేకుండా మాత్రం రేపటి నుంచి క్లాసులకి రావద్దు. ఇవాళ చెప్పినవి మీరు రెండు, మూడు రోజులు వింటే తప్ప గుర్తుండవు. సహజం అది. మళ్ళీ మీరు వింటే కొత్తగా ఉంటాయి, నిన్న చెప్పిన క్యాసెట్ ఇదేనా అనిపిస్తుంది. దానికి పెద్ద ఎగ్జాంపుల్ - ఇవాళ నేను చెప్పిన క్యాసెట్ రేపు వింటే ఈ విషయం నిన్న చెప్పినట్లు లేదే అనిపించింది. నా అదృష్టం, క్యాసెట్‌లో రికార్డ్ అయింది.

అందుచేత ఆ విషయాన్ని, ఈ విధంగా అవగాహన చేసుకుంటూ మనం మెల్లి మెల్లిగా ముందుకు వెళదాం. ఒక్క విషయం గుర్తుంచుకోండి. ఎలా మీకు అందివ్వాలో తెలియటం లేదు. మీరు ఎలా స్వీకరించాలో మీకు తెలియటం లేదు. ఇద్దరం కొత్తవాళ్ళమే. గురువు కొత్తవాడే, శిష్యుడు కొత్తవాడే. మొట్టమొదట ఆ విద్యను భౌతిక ప్రపంచంలోకి దింపటానికి ప్రయత్నం చేస్తున్నాను. అందుచేత గురువుల వైపు నుండి మీకు ఏదైనా అవగాహన లోపం కానీ, ఏదైనా కలిగితే వాళ్ళ వైపు నుంచి కొంచెం మీరు అడ్జస్ట్ అయిపోండి. కానీ ఇక్కడ మీరు ఒకటి గుర్తుంచుకోండి. మీరు హానెస్ట్‌గా ఇది అర్థం అవటం లేదు, ఎలా చేయాలో తెలియటం లేదు, అనే ఫీడ్ బ్యాక్ ఇవ్వండి. మీ కోసమేగా ఇది నేను చెప్పకుంటూ వెళ్ళిపోవడం.

అందుచేత ఈ క్లీం బీజ సాధన చెప్పడానికి ట్రై చేశాను నేను. నేను చెప్పదలుచుకున్నది మాత్రం పూర్తిగా చెప్పలేదు అనేది అర్థమవుతూనే ఉంది. కానీ మీరు మళ్ళీ మళ్ళీ వినండి.విన్న తరువాత ఇందులో ఉన్న పాయింట్స్ మీరు జీవితంలోకి ఎలా తీసుకుంటారో





అర్థం చేసుకోండి. తరువాత రేపటి నుంచి నోట్స్ వ్రాసి నాకు చూపించాలి. సరేనా! స్వస్తి. మౌనంగా కొంచెం సేపు కూర్చుందామా? మీ సొంత మన్త్రాలు ఎవరికీ ఇవ్వకండి. భార్యాభర్తలు ఇచ్చిపుచ్చుకోవచ్చు. ఓ.కె. సరేనా. స్వస్తి. అందరం మౌనంగా కూర్చుందాం.

అందరూ ఒకే విషయాన్ని విన్నారు కానీ అందరూ ఈ విషయాన్ని కనుక ఎనలైజ్ చేసుకుంటే మూడు రకాలైన వర్గాలు వస్తాయి. భౌతికంగా దాని ప్రభావం ఎలాంటిది అని ఆలోచించేవాళ్ళు కొందరు, మానసికంగా విశ్లేషణ చేసేవారు కొంతమంది,ఉచితమా, అనుచితమా వాడు అలా అన్నాడు, వీడలా అన్నాడు అనేవారు కొందరు. ఇది ఒక యాస్పెక్ట్. ఇంకోటేమిటంటే భౌతిక జగత్తులో ఇలా చేద్దాము అని అనుకుంటు న్నాము అనేది కొందరికి గుర్తుండటం లేదు. నేను చెప్పినదంతా అర్థం చేసుకొని మీ యొక్క అనుభూతులను ఇలా వ్యక్తీకరణ చేసుకోవటం నేర్చుకోండి. అది చాలా ముఖ్యం.

కొన్ని కేవలం భౌతికమైనటువంటివి. అది ఉచితమా, అనుచితమా అది కాదు నేను చెప్పేది. రెండో రకం యాస్పెక్ట్ ఎందులో పడింది ఎమోషనల్ యాస్పెక్ట్, ఎంత అద్భుతమైన సాధనలు ఉన్నాయి? " క్లీం " అనేది నా శరీరంలో ఎక్కడుంది? కొంతమందికి అసలు ఇదంతా ఎందుకు? అమ్మవారిని చూసుకోవచ్చు కదా అనిపిస్తుంది. ఇందులో ఏది కరెక్ట్ అని కాదు ఒకే విషయం విన్నప్పుడు ఒకే రకమైన ప్రతిస్పందన వస్తున్నది కదా.

ఇది కాకుండా ఇంకో రకమైన ప్రతిస్పందన ఉంది. ఆలోచించటం. ఈ రకరకాలైన ప్రతిస్పందనలో మనం పట్టుకోవాల్సినది

ఏమిటంటే ఆ ప్రతిస్పందనలు మీలో కలుగచేస్తున్న శక్తులు ఏమిటి? మళ్ళీ జాగ్రత్తగా వినండి. వాటినే క్లీం బీజాలు ఆకర్షించేటటువంటి అశరీరధారులు, వీరభద్రులు అని రకరకాల పేర్లు పెట్టారు గురువులు.

నాకు మాత్రం చైతన్య కణాలనటమే చాలా ఇష్టం. వీరభద్రులంటే మీసాలవి గుర్తుకు వస్తాయి. దేవతలంటే కష్టం. ఎందుకు చైతన్య కణాలంటామంటే అవి మీలో ఒక విశేషమైనటువంటి చైతన్యాన్ని కలుగచేస్తాయి. దాన్ని సీక్రెట్ డాక్ట్రిన్ భాషలో ఎలిమెంటల్ ఎసెన్స్ అన్నారు. మనం దానిని చైతన్య కణాలే అనుకుందాము. చైతన్య కణాలను వాటిలో ఉన్న అనేక శక్తులని కిందికి దింపుకోవడానికి ఉపయోగించుకోవాలి. - పాయింట్స్ నోట్ చేసుకోమనేది అందుకు. మీకు ఆ పాయింట్ బాగా నచ్చితే ఏమయ్యారు మీరు? మీరు ప్రతిస్పందన చెందారు, రియాక్ట్ అయ్యారు. రియాక్ట్ అయి ఏం చేస్తున్నారు - దాన్ని కాయితం మీదకు దింపుతున్నారు. కంప్యూటర్ భాషలో దానిని ఏమంటారు, సెలెక్ట్ చేసుకోవటం అంటారు. సెలెక్ట్ చేసుకోవటం అంటే తెలుసు కదా! ఏమవుతుంది? **సెలెక్ట్ అయితే ఇష్టమొచ్చినట్లు మార్చుకోవచ్చు.** సెలెక్ట్ కాకపోతే అర్థం చేసుకోండి - క్లీం బీజ సాధన నోట్ చేసుకోవటం ఎందుకు. అర్థం చేసుకోండి. (పబ్లిషర్స్ :- ఈ రెండు, మూడు పేజీలను మళ్ళీ మళ్ళీ చదవండి)

రకరకాలైనటువంటి భావాలు , కొన్ని డౌట్స్ వాటికి కూడా జవాబులు ఉన్నాయి. ఆ జవాబులు మీ నుంచి వస్తే బాగుంటాయి. ఎవరికి ఆ డౌట్ వచ్చిందో, వారికే ఆ ఆన్సర్ కూడా స్ఫురించాలి. అలా జరుగుతుంది కూడా. నెక్స్ట్ క్లాసులో చూద్దామది. పుస్తకాలు, పెన్స్ తెచ్చుకోని కూర్చోండి. అవి చాలా అవసరం. మెడిటేషన్ అయ్యాక





నోట్ చేసుకోండి. నిద్రపోయిన తరువాత కలలొస్తాయి, వాటిని కూడా నోట్ చేసుకోండి.

గత 20 సంవత్సరాలుగా ఈ చిన్న కోరిక నేను కోరుతున్నాను. 20 సంవత్సరముల నుంచే కదా అడుగుతున్నాను, 20 లక్షల సంవత్సరముల నుంచి అడిగినా కొన్ని మార్పులు మనం చేయటంలే. కాబట్టి ఇవాళ రాత్రి నుంచే దానిని అమలు చేయండి. డ్రీమ్ డైరీ అని పేరుపెట్టుకోండి. నాకది చూపిస్తూ ఉండాలి. ఆ డైరీ ఎలా ఉపయోగించుకోవాలో నేను చెప్తాను.

అంచేత ఈ క్యాంప్ ఎన్ని రోజులు జరగాలి, ఎలా జరగాలి అన్నది మీరే నిర్ణయించండి. వీటిని మనం స్ట్రీమ్ లైన్ చేయాలి. క్లీం బీజంతోనే ఆపాను. మిగతావి చెప్పలేదు. అందుచేత ఫస్ట్ రౌండ్ క్లీం బీజం, సెకండ్ రౌండ్ శ్రీం బీజం, థర్డ్ రౌండ్ హ్రీం బీజం అని ఈ క్షణంలో అనుకుంటున్నా. ఏమవుతుందో నాకు తెలియదు. మీకు అవగాహన వస్తోంది కదా!

మనం ఇక్కడ నేర్చుకోబోతున్నామనేది మనస్సులో ఉంచుకొని, ఇక్కడ ఉన్నవాళ్ళు ఈ సాధన చేసుకుంటున్నవాళ్ళు ఇంత అద్భుతమైనటువంటి వ్యక్తులు ప్రపంచంలో లేరు. మిమ్మల్ని ఆ పోస్ట్‌లో ప్రకృతే పెట్టింది. ఆల్టర్‌నేట్ లేదు. మిమ్మల్ని అక్కడ నుంచి తీసివేస్తే ప్రకృతి ఆ జాగాలో వేరెవరిని పెట్టలేదు.

చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. మీకంటే గొప్పవాడినయినా లేక తక్కువ వాడినైనా పెట్టవచ్చేమో గాని, మీలాంటి వాళ్ళని ఖచ్చితంగా పెట్టలేదు. ఒకే బ్రాటనవేళ్ళ ప్రింట్ ఉన్న వాళ్ళను తీసుకొని రాలేదు.

అలాంటి మొహాలున్న వాళ్ళను తీసుకుని రావచ్చు (కవలపిల్లలు) కానీ ఈ కవలపిల్లల మీద సినిమాలు తీస్తున్న వాళ్ళకు కొన్ని విషయాలు తెలీవు, వాళ్ళ వేలిముద్రలు ఒకేలాగ ఉండవు, మారిపోతాయి. వ్యక్తిత్వాలు మారిపోతాయి. అందుచేత మీరు ఎంత అద్భుతమైన వ్యక్తులో అర్థం చేసుకుంటూ - ఎవ్విరీ మ్యాన్ ఈజ్ యునిక్ - ప్రతి మనిషి కూడా ఒక విలక్షమైన వ్యక్తిత్వం. అలాంటి వ్యక్తిత్వాలను క్రియేట్ చేసిన ప్రకృతి ఒడిలోకి మనం జారుకుందాం.



# ' క్లీం ' బీజసాధన - ఆత్మ సంయమయోగము

నూతన యుగపు వ్యక్తుల యొక్క జీవిత విధానాన్ని మనం చేసి చూపించడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఆ నూతన విధానపు జీవిత విధానము అనేది మీ  యొక్క దృష్టి కోణంలో మార్పే తప్ప , బాహ్య జగత్తులో ఏ మార్పూ ఉండదు. అది గుర్తుంచుకోండి. కబీరు బట్టలు అల్లుకుంటూనే ఉన్నాడు. జనక మహారాజు రాజ్యం చేస్తూనే ఉన్నాడు.గాంధీ స్వరాజ్యం కోసం పాటు పడుతూనే ఉన్నాడు. బాహ్య కర్మలలో ఏమీ తేడా రాదు. మీరిప్పుడు ఎలా ఉన్నారో, బాహ్య జగత్తులో ఇంకా ఇన్‌వాల్వ్ అవుతారు. ఇంకా మీ ఇతర బాధ్యతల్ని కూడా సక్రమంగా నిర్వర్తించడానికి ట్రై చేస్తారు. అది ఒకటి చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి, " నేను యోగిని కనుక, నేను సాధకుడిని కనుక, బాహ్య జగత్తులో నేను చేసేటటువంటి కర్మలు భిన్నంగా ఉంటాయి" అనుకుంటారు. అలా ఏం ఉండవు. ఇది మనకి బాగా బుర్రలోకి ఎక్కాలి. బాగా - సాధన చేస్తున్నాం గనుక, మామూలు వ్యక్తుల కంటే మన జీవిత విధానము భిన్నంగా ఉంటుంది  అన్నది తప్పు!

**సాధన చేస్తున్నాం గనుక దృష్టి కోణంలో మార్పు ఉంటుంది. అది కరెక్ట్. చేసే పనులు ఏ దృష్టితో మనం చేస్తున్నాం అన్నది క్లీం బీజ దీక్ష.' క్లీం ' అనేటటువంటి సాధన, మన శరీరంలో ఉన్నటువంటి రెండు చక్రాలు  మూలాధార, స్వాధిష్ఠాన చక్రము యొక్క చక్రీయ భ్రమణంలో నుంచి మనల్ని బయట పడేస్తుంది.**

మూలాధార చక్రము, స్వాధిష్ఠాన చక్రమునకు సంబంధించిన పనులు మనం చేస్తూ ఉంటాం. సిగరెట్టు త్రాగే అలవాటు ఉన్నవాడికి, టీ త్రాగగానే సిగరెట్ త్రాగాలనిపిస్తుంది. వక్కపొడి వేసుకొనేవాడికి, టీ త్రాగగానే వక్కపొడి వేసుకోవాలనిపిస్తుంది. వక్కపొడి అలవాటు లేనివాడికి? వక్కపొడి నీవు ఇచ్చినా వేసుకోడు.

*వాసనలు*

వీటిని వాసనలు అంటాం. అవే వాసనలంటే! వాసనా సమూహము, మన మానవ జీవితానికి కారణమైనటువంటి ప్రారబ్ధ కర్మలంటే ఇవే ! మీ అలవాట్లు మంచా? చెడా? ఏం లేదక్కడ. సిగరెట్టు త్రాగటం వల్ల, మానేయడం వల్ల మీరు యోగులైపోరు - మానేయటం వల్ల మీరు చాలా పెద్ద యోగులైపోయి, అద్భుతమైనటువంటి స్థితికి వెళ్ళిపోరు. దాన్ని మరి మానేయమని ఎందుకంటాము. టీ - ఆరోగ్యానికి మంచిది కాదు గనుక. సింపుల్ లాజిక్ అంతే తప్ప అక్కడేదో పెద్ద ఆధ్యాత్మికతేమి లేదు.

మీరు సిగరెట్టు త్రాగడం, మాంసం తినడం అలాంటి వాటి వల్ల యోగ సాధనలో పరిపక్వత రాదు. అందుకు మానేయడమే తప్ప అది నేను చేస్తూ యోగినవుతాను -అంటే అవలేవు. కానీ, మానేశావు కనుక యోగివి అవుతావా? - అవవు. క్లాసుకు వెళ్ళినంత మాత్రాన పాఠాలు రావు. కానీ, క్లాసుకు వెళ్ళకపోతే ఖచ్చితంగా పాఠాలు రావు. ఆ లాజిక్! పాఠాలు విన్నంత మాత్రాన ఎవడికీ సబ్జెక్ట్ వచ్చేయదు. అది అర్థమవుతూనే ఉంది కదా! మామూలు క్లాసులలో కూడా! క్లాసుకు వెళ్ళి మీ మనస్సు , మీ వాసనలు ఎక్కడెక్కడో ఉన్నాయి అనుకోండి! సహజంగానే మనస్సు చెబుతున్నటువంటి పాఠాన్ని అర్థం చేసుకోలేదు.




అదే విధంగా ఎప్పుడయితే మీరు ఈ క్లాసుల్లో కూడా చెబుతున్నటువంటి విషయాన్ని అవగాహన చేసుకొనడానికి ప్రయత్నించరో విషయ పరిజ్ఞానం రాదు. కానీ, విషయ పరిజ్ఞానం వచ్చాక దాన్ని ఆచరణలో పెట్టకపోతే, మళ్ళీ ఎదుగుదల ఉండదు. అదీ, మీరు చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోవలసింది.విషయము, ఎలా ఆచరణ చేయవలసింది కూడా తెలియాలి. చేయవలసిందేమిటో తెలియాలి, ఆచరించవలసింది ఏమిటో తెలియాలి.

కానీ ఈనాడు ఆధ్యాత్మికత పేరుతో కొన్ని బాహ్యమైనటువంటి కర్మల్ని ఆచరణ అనుకుంటున్నాం. క ఏ ఈ ల హ్రీం, హ స క హ ల హ్రీం.... అనేటటువంటి ముసుగు వేసుకుంటామా? గాయత్రీ పరివార్ ముసుగు వేసుకుంటామా? ఏ ముసుగు వేసుకున్నా లోపల మీరు మారకపోతే ఆ ముసుగులు పని చేయవు. మారితే ఆ ముసుగులు మీకు ఉపయోగపడతాయి! ఆ ముసుగు లేకపోయినా మీరు మారవచ్చు. కానీ ఆ ముసుగు ఉండటం వల్ల లాభం ఏంటీ అంటే మీరు ఒక విశేషమైనటువంటి దిశలో, మీ ప్రయత్నాలను సాగించవచ్చు. ఇది అర్థం చేసుకోండి.

ఇది అర్థం చేసుకోవడానికి బేసిస్‌గా, ఈ క్లీం బీజ దీక్ష , భగవద్గీతలో ఆరవ అధ్యాయంగా జగద్గురువు అందించాడు మనకి. అంచేత మనమిక్కడ (సప్త ఋషీ ఆశ్రమంలో) ప్రొద్దున చేసేటటువంటి యజ్ఞము ఈ భావనతో చేయాలి. అక్కడ చెప్పినటువంటి శ్లోకాలు ఏం చెబుతున్నాయి మనకి? మీరు రోజుల్లా ఆ సాధనలో ఉండాలి. ఇక్కడ చెప్పబడినటువంటి, ఆ శ్లోకాల్లో చెప్పబడినటువంటి విధి విధానాలు- ఏ విధంగా జీవించమని చెపుతున్నాయి? దాన్ని మీరు నెమరు వేసుకొంటూ ఉండాలి.

## భగవద్గీత - దైనందిన సాధన

ప్రతి అక్షరము కూడా భగవద్గీతలో ఒక విశాలమైనటువంటి సాధనా విజ్ఞానాన్ని మీకు తెలియచేస్తుంది. అందుకే దీని పేరేంటి చెప్పాడు - ధ్యాన యోగము. ధ్యాన స్థితిలో ఉండటం. అభ్యాస యోగము...... అలా రక రకాలైనటువంటి పేర్లతో దీన్ని చెబుతూ ఉంటారు. మీరు ఇవాళ ఈ ఆరో అధ్యాయం మొత్తం చదివేసుంటారు. చదివి ఉండటమే గాకుండా ఏం చదివి ఉంటారు? రెండవ అధ్యాయం చదివారా ఇవాళ? మంగళవారం కదా! రెండవ అధ్యాయం చదివారు - సాంఖ్యయోగం. తరువాత రేపు మూడవ అధ్యాయం చదువుతారు. అలాగా ఇది ఒక వారం రోజుల కోర్సుగా మనం డెవలప్ చేసుకొని, ఆ మానసిక స్థితిలో ఏ మానసిక స్థితిలో?

***1. భగవద్గీత ఆరవ అధ్యాయం చెప్పేటటువంటి మానసిక స్థితిలో ఉండటం మీరు నేర్చుకోవాలి. అర్జున విషాద యోగం. తరువాత మీరు నేర్చుకోవలసింది సాంఖ్యయోగం.***

వివరణ :- జగజ్జనని మహా యోగేశ్వరీ దేవీ ఆలయంలో మాస్టారూ గారు - క్లీం, శ్రీం, హ్రీం - సాధనలను......

భగవద్గీతలోని :- మొదటి ఆరు అధ్యాయాలను క్లీం సాధనగా

7 నుండీ 12 అధ్యాయాల వరకు శ్రీం సాధనగా

13 నుండీ 18 అధ్యాయాల వరకు హ్రీం సాధనగా

**చేయించినప్పుడు *భగవద్గీతను ఒక విశేషమైన రీతిలో* పారాయణ చేయించి యజ్ఞంలో ఆహుతులు కూడా వేయించారు.**





**అది ఎలాగంటే -**

*క్లీం సాధన చేసేటప్పుడు*

| | | |
|---|---|---|
| సోమవారము | భగవద్గీత 6వ అధ్యాయం | 1వ అధ్యాయం |
| మంగళవారము | 6వ అధ్యాయం | 2వ అధ్యాయం |
| బుధవారము | 6వ అధ్యాయం | 3వ అధ్యాయం |
| గురువారము | 6వ అధ్యాయం | 4వ అధ్యాయం |
| శుక్రవారము | 6వ అధ్యాయం | 5వ అధ్యాయం |
| శనివారము | 6వ అధ్యాయం | 6వ అధ్యాయం |

ఆదివారము - పరీక్ష నిర్వహించటం ఉండేది. పారాయణానంతరము ప్రతి రోజు యజ్ఞంలో - అర్జున విషాద యోగం అయితే ఆ రోజు చదివితే

*ధర్మ క్షేత్రే కురు క్షేత్రే సమవేతా యుయుత్సవః ।*
*మామకాః పాండవా శ్చైవ కి మకుర్వత సంజయ ॥ (భ॥గీ॥ 1 - 1)*

స్వాహా...........ఇదం మహా కాలాయ ఇదం నమమ అని మొత్తం ఆ అధ్యాయలోనున్న శ్లోకాలకి ఆహుతుల నిచ్చేయటం జరిగింది.

అలాగే " శ్రీం " సాధన చేసేటప్పుడు

| | | |
|---|---|---|
| సోమవారము | భగవద్గీత 12వ అధ్యాయం | 7వ అధ్యాయం |
| మంగళవారము | 12వ అధ్యాయం | 8వ అధ్యాయం |

| | | |
|---|---|---|
| బుధవారము | 12వ అధ్యాయం | 9వ అధ్యాయం |
| గురువారము | 12వ అధ్యాయం | 10వ అధ్యాయం |
| శుక్రవారము | 12వ అధ్యాయం | 11వ అధ్యాయం |
| శనివారము | 12వ అధ్యాయం | 12వ అధ్యాయం |

తరువాత 7వ అధ్యాయాలలోని శ్లోకాలతో ఆహుతులు వెయ్యాలి. స్వాహా..........ఇదం మహా కాలాయ ఇదం నమమ అని మొత్తం ఆ అధ్యాయంలోనున్న శ్లోకాలకి ఆహుతుల నిచ్చేయటం జరిగింది.

హ్రీం సాధన చేసేటప్పుడు

| | | |
|---|---|---|
| సోమవారము భగవద్గీత | 18వ అధ్యాయం | 13వ అధ్యాయం |
| మంగళవారము | 18వ అధ్యాయం | 14వ అధ్యాయం |
| బుధవారము | 18వ అధ్యాయం | 15వ అధ్యాయం |
| గురువారము | 18వ అధ్యాయం | 16వ అధ్యాయం |
| శుక్రవారము | 18వ అధ్యాయం | 17వ అధ్యాయం |
| శనివారము | 18వ అధ్యాయం | 18వ అధ్యాయం. |

పారాయణానంతరం ఆ రోజు అధ్యాయం 13 అయితే ఆ శ్లోకాలతోటి యజ్ఞంలో ఆహుతులు పైన చెప్పిన విధంగా వెయ్యాలి.





తరువాత మీరు ఆచరణలో పెట్టవలసింది కర్మయోగం. తరువాత మీరు ఆచరణలో పెట్టవలసింది జ్ఞాన యోగం. తరువాత మీరు ఆచరణలో పెట్టవలసింది కర్మ సన్యాసయోగం. ఆరవ అధ్యాయంలో సహజంగానే ధ్యాన యోగం ఉంటుంది.

అంచేత ఆరవ అధ్యాయము - ఆరవ రోజు మళ్ళీ రిపీట్ అవుతుంది. ఏడవ రోజు పరీక్ష రోజు. వీక్లీ టెస్ట్ ఉంటుంది. రెసిడెన్షియల్ కాలేజీలు ఎందుకు పెట్టబడ్డాయో ఇప్పుడు అర్థమవుతూనే ఉంటుంది. **బాహ్య జగత్తులో జరిగేదంతా కూడా సూక్ష్మ జగత్తులో జరిగేటటువంటి మార్పులే!** విద్యా విధానంలో కాలేజస్‌లో ఎడ్యుకేషన్ ఎలా ఉందో చూస్తున్నారు కదా? రెసిడెన్షియల్ కాలేజీలలో ఎడ్యుకేషన్ ఎలా ఉందో చూస్తున్నారు కదా! ఇక్కడ రెసిడెన్షియల్ కాలేజీ (ఆశ్రమంలో) ఎడ్యుకేషన్ రిఫ్లెక్టు కాబోతుంది.

కానీ సహజంగా నేను చాలాసార్లు చూసింది ఏమిటీ అంటే ***సాధకుల కంటే ధనం మీద ఆసక్తి కలిగిన వారు అంతరిక్షంలో ప్రవహిస్తున్న ధారలను కరెక్ట్‌గా పట్టుకుంటారు .వాళ్ళు వాటిని ఎక్స్‌ప్లాయిట్ చేసుకుంటారు.*** రెసిడెన్షియల్ కాలేజెస్ వాళ్ళు చేస్తూ ఉంటే మనకవి తెలిసినా కూడా ఆ స్థాయిలో మనం కలవలేకపోతున్నాం. జీవించలేకపోతున్నాం. దానికి కారణం ఏమిటీ? చాలా సింపుల్ లాజిక్. మెడికల్ ఎంట్రన్స్‌ల్లో , ఇంజనీరింగ్ ఎంట్రన్స్‌ల్లో మీకున్నటువంటి ప్రేమ, ఆధ్యాత్మిక జగత్తులో లేదు. దాన్ని కూడా మీరు గమనించుకోవాలి. మీకు ఆ టేస్ట్ లేదు, ఆ ఆవేదన లేదు.

### ఆవేదన రావాలి

ఆ ఆవేదన తెచ్చుకోవటమే అర్జున విషాదయోగము. మీకు ఆవేదన ఉంటే ఇలాంటి రెస్పాన్స్ ఎందుకుంటుంది? గేట్లు మూసేసి,

బాబూ స్థలం లేదు అనేటటువంటి పరిస్థితి రావాలి. రాలేదు అంటే, ఇంతమంది ఇక్కడ కబుర్లు చెబుతున్న వాళ్ళందరికి ఏమీ ఆవేదన లేదు. తరువాత ఎప్పుడో ఏదో చేద్దాంలే అనే కప్పదాటు భావనలే. ఆ ఆవేదన రానంతవరకూ ఆత్మ సంయమన యోగం ఫలించదు గనుక, అర్జున విషాదయోగం, దాంతో లింకప్ అవుతుంది. విషాదమే అది. ఆవేదనే అది. ఆ ఆవేదన వచ్చినప్పుడు మార్గం అదే తెలుస్తుంది. ఆవేదన లేకపోవడం వల్ల ఇన్నీ మార్గాలు, ఇన్ని ఆశ్రమాలు ఉన్నా ఏమీ అవటం లేదు. ఆవేదన ఉంటే గురువు నీ దగ్గరకే వెతుక్కుంటూ వస్తాడు, అని కదా చెబుతున్నదీ!

శ్రీరామశర్మ ఆచార్య జీవితం కానీ, కబీరు జీవితం కానీ, మీరాబాయి జీవితం కానీ, మహాత్ముల యొక్క జీవిత చరిత్ర చదువుకుంటే, వాళ్ళు మహాత్ములు అవుదామని ఏమీ అనుకోలే! వాళ్ళు ఇంతమంది నాకు దండలు వేస్తారు, కాళ్ళు కడుగుతారు, నేను చెప్పింది వింటారు అని కాదు వాళ్ళు సాధనలు చేసింది. అసలు ఈ గందరగోళమంతా ఏమిటి? ఎందుకు మనం ఒక జీవితములో పుడుతున్నాము? చచ్చిపోతున్నాము. మళ్ళా పుడుతున్నాము, చచ్చిపోతున్నాము. పుట్టి చచ్చిపోతే అది అంతమవుతే, అది చరమ అవస్థ అవుతే, పుట్టటం - చావటంతో అయిపోయే, ఈ జీవితంలో అప్పుడు ఈ యోగాలక్కర్లేదు - ఈ భగవద్గీతల అక్కర్లేదు - ఏమీ అక్కర్లేదు.

కానీ చనిపోయిన తరువాత కూడా ఉనికి ఉంటే అప్పుడు ఈ జీవితం మీద ఇంత వ్యామోహం పెంచుకోవటం కూడా మూర్ఖత్వం. అనేకమంది తల్లిదండ్రులున్నారు మనకి. అనేకమంది బంధువులు అనేక జన్మలలో ఉన్నప్పుడు, ఈ జీవితంలో మనం దేనికోసమైతే





పుట్టామో, దాన్ని వదిలేసి మిగతా అంతా ఎప్పుడైతే చేయటం మొదలెడతామో ఖచ్చితంగా మనం మార్గభ్రష్టులం అవుతాము. మళ్ళీ అవకాశం వచ్చిందీ, మళ్ళీ అవకాశం పోగొట్టుకుంటాము. మళ్ళీ అవకాశం వస్తుంది - మళ్ళీ అవకాశం పోగొట్టుకుంటాము - ఏమీ ఫర్వాలేదు. అలా అవకాశాలు వస్తూనే ఉంటాయి.

సృష్టి ఉన్నంత వరకు, మనుష్యులు ఉన్నంత వరకు, స్కూల్స్ ఉండనే ఉంటాయి. చదువుకునే వాళ్ళు చదువుకుంటూనే ఉంటారు. చదవని వాళ్ళకి మళ్ళా ఆ స్కూల్స్ చదువు చెబుతూనే ఉంటాయి. ఆ యాంగిల్‌లో మొదటి శ్లోకం చూడండి.

## " క్లీం " బీజ దీక్ష

భగవద్గీత యొక్క ఆరవ అధ్యాయం ఇది. భగవద్గీత యొక్క ఆత్మ సంయమన యోగము, ఇదే " క్లీం " బీజ దీక్షకి మొదటి శ్లోకం. అంటే ఈ క్లీం బీజ దీక్ష ఎవరిస్తారు? గురువు ఇవ్వడు. *గురువిచ్చేటటు వంటి దీక్షలే అయివుంటే అందరూ ఈపాటికి బాగుపడి పోయేవారు. దీక్ష మీరు స్వీకరిస్తారు. దీక్షగా జీవించేది మీరు. దీక్షగా చదువుకొనేది మీరు. దీక్షగా సాధన చేసుకొనేది మీరు. దాని ఫలితాన్ని అనుభవించే వారు కూడా మీరే. అంచేత ఏ గురువు దగ్గర మీరు దీక్ష తీసుకున్నారు? అన్నది ముఖ్యం కాదు.*

రామానంద స్వామి వద్ద కబీరుదాసు రామ నామం తీసుకోవాలి. నీ యొక్క కులము తెలియదు. కనుక నీకు దీక్ష ఇవ్వను అన్నాడు. ఆ కాలపు రూల్స్ అంత స్ట్రిక్ట్‌గా ఉండేవి. అది గురువుల తప్పు కూడా

కాదు. దేశకాల పరిస్థితులను బట్టి నియమాలు మారుతుంటాయి. మరి కబీరుదాసుకి మంత్ర దీక్ష కావాలి. ఎలా? గంగానదిలో ప్రొద్దున్నే " మూడూ - మూడుంబావు " ఆ ప్రాంతాలలో ఆయన స్నానం చేయటానికి వెళతాడు అని తెలుసు. పూర్వకాలం చీకటి రోజులు. ఈ వెలుతురు, ఈ లైట్స్ , ఎలక్ట్రిక్ లైట్స్ ఏమీ లేవు కదా? అలవాటు పడ్డ రోడ్డు. నక్షత్రాల యొక్క వెలుగు చాలు. వాళ్ళు అలానే స్నానం చేసుకొని వెళ్ళిపోయేవారు. కబీరుదాసు ఒక ట్రిక్ పన్నాడు. ఆయన ఏ మార్గంలో నడుస్తాడో చూసుకొని ఆ మార్గంలో మెట్ల మీద పడుకున్నాడు. గంగా నది ఒడ్డున ఆ మెట్లు కొంచెం ఎత్తుగా ఉంటాయి. ఒక మనిషి పడుకుంటే అంత ఈజీగా కనిపించడు. మెట్లు ఆ మాత్రం ఎత్తు ఉంటాయి. కాలు పడింది, రామానందు గురువుగారిది, కబీరు మీద. ' రామ రామ ' అనటం అన్నది నార్త్ ఇండియాలో అలవాటు. ఎదురు పడ్డప్పుడు రామ రామ అనుకుంటూ ఉంటారు.

తొక్కగానే " రామ్ రామ్ " అన్నాడు రామానంద స్వామి. అది కబీరుదాసు విన్నాడు. దీక్ష ఏమీ ఇవ్వలే రామానందుడు. అయ్యో బాబూ! త్రొక్కానా నిన్ను రామ్ రామ్ అన్నాడు - వెళ్ళిపోయాడు. అంతే మళ్ళా రామానందుడిని కబీరుదాసు కలవలేదు. కానీ కబీరు వల్ల ఆయన గుర్తుంటున్నాడు తప్ప, లేకపోతే మనకెవరికీ తెలియదు. రామానంద స్వామి అనేటటువంటి ఒక స్వామి కాశీలో ఉండేవాడు అని మనకు తెలియదు. మరి ఆయన మంత్ర దీక్ష ఇచ్చిన వాళ్ళు నాకు తెలిసున్నంత వరకు కనీసం ఐదు, ఆరు వేల మంది ఉండి ఉంటారు కాశీలో ఆ కాలంలో. మరి కబీరు ఒక్కడే కబీర్‌దాస్ అవగలిగాడు కానీ మిగతావాళ్ళు అవలేదు. అది అర్థం చేసుకోండి. దీక్ష అనేది గురువు ఇవ్వడు. ఇచ్చాడా రామానందుడు? ' నన్ను తీసుకో





నా ప్రాణశక్తి అంతా నీకు ఇచ్చేస్తున్నాను, నీ కుడి చెవి జాగ్రత్తగా నా నోటి దగ్గర పెట్టు, ఒక పెద్ద తెర వేసేయ్! ఇంకొకళ్ళెవరూ వినకూడదు ఈ మంత్రాన్ని అనేం చెప్పలేదు. అసలు తనకు శిష్యుడు ఉన్నాడని కూడా తెలియదేమో ఆయనకి!

## శిష్యత్వం - స్వీకరించే విధానం

శిష్యుడు స్వీకరించే విధానంలో ఉంటుంది శిష్యత్వం. స్వీకరించేటటువంటి విధానం తెలియాలి. స్వీకరించటం అంటే చెప్పిన, చెప్పని నియమాలు పాటించటంలో ఉంటుంది. అది పాటించకుండా, దానికి ఒక విశేషమైనటువంటి అవగాహన లేకుండా ఈనాడు అనేక సాధనా శిబిరాలలో, అనేక శాఖోపశాఖలలో సాధనలను చేయించే ఆశ్రమాలన్నీ ఒకే ఆశ్రమం యొక్క **సనక,సనంద, సనత్కుమార, సనత్సుజాత** అనే నలుగురు బ్రహ్మ యొక్క మానస పుత్రులు ఒక ఆశ్రమాన్ని స్థాపించారు.

ఆ ఆశ్రమం యొక్క శాఖోపశాఖలే ఇవంతా కూడా. అది క్రిస్టియన్ మిషనరీ ఆశ్రమం కావచ్చు , ముస్లింల ఆశ్రమం కావచ్చు , సిక్కుల ఆశ్రమం కావచ్చు. విదేశాలలో మనకు తెలియని అనేక ధర్మాలు ఉన్నాయి. వాటి ఆశ్రమాలు కావచ్చు , మన ఆశ్రమం కావచ్చు. ఇవంతా కూడా ఆ ఒకే ఒక్క ఆశ్రమం యొక్క శాఖలు. The one and only one ఆ నలుగురు- కుమారులు కదా! వాళ్ళు eternal కుమారులు. అంటే శాశ్వతమైనటువంటి కుమారులు. ఎప్పుడూ వాళ్ళు బాలకులుగానే ఉంటారు. వారి పర్యవేక్షణలో **ఈ ఆశ్రమాలు** నడుస్తున్నాయి. అసలు ఆశ్రమాలలో ఉండవలసినటు వంటి కార్యశూరత, సాధన యొక్క తీవ్రత, వీరత్వం మనకి కనిపించడం

లేదు. (పబ్లిషర్స్ః- మాస్టారుగారు ఋషి ప్రణాళిక అవతరణ కూటమిని క్రింద విధంగా వివరించారు.)

*ఋషి ప్రణాళిక అవతరణ కూటమి*

*1. జ్యోతిష శాస్త్ర విభాగము*

1. పృధ్వి మాత - తత్సంబంధమైన వివరాలు.

2. గ్రహముల యొక్క అభిలా క్షణిక గుణ గణాలు.

3. రాశి చక్రము.

4. రాశి చక్రము - దాని సంబంధిత విభిన్న భాగాలు.

5. వింశోత్తరి దశ.

*6 నుండి 9 అధ్యాయాలు : ఆధ్యాత్మిక జ్యోతిర్విద్య.*

*2. సప్త ఋషుల భువిపై అవతరణ విభాగము*

1. మొదటి నుండి 7వ అధ్యాయము వరకు - 7 కిరణములను గురించి వివరణ.

2. 8 మరియు 9వ అధ్యాయాలలో - 7 కిరణాల గురించి చర్చ మరియు వాటి యొక్క ప్రాయోగిక విధానాలు.

*3. ఆర్థిక విభాగము*

1. ధనము యొక్క అవగాహన.

2. ధనము గురించిన సాంకేతిక వివరణ.

3. అరవిందుల అభిప్రాయము – అసురుల చేతిలో ధనము.

4. ధనము యొక్క సదుపయోగము.

5. నాటు - కోసుకో : సమయదానము – అంశ దానము.

6. ధనమును సద్వినియోగ పరచు విధానము.

7. అవసరాలను, వనరులను గుర్తించుట.

8వ - 9వ అధ్యాయాలు : చర్చలు – భవిష్యత్ప్రణాళికలు.





*4. ధర్మ విభాగము*

1. ధర్మానికి మతానికి మధ్య తేడా.

2. వివిధ మతముల భౌగోళిక, జాతి పరమైన అవశ్యకత.

3. నిత్య, శాశ్వత, సత్యమైనది ధర్మము.

4. వేదాలలో ధర్మము యొక్క వివేచన.

5. చంద్ర, సూర్య, అగ్ని విద్యలు.

6. సూర్య విద్య - రఘు వంశం.

7. చంద్ర విద్య - కురు వంశం.

8. అగ్ని విద్య - ఆధునిక మానవాళి.

9. ఒకే విశ్వ ధర్మము యొక్క ప్రాయోగిక విధానాలు.

*5. విద్యా విభాగము*

1. వసుధైక కుటుంబకం.

2. సమ్యక్ మానవీయ సంబంధాలు.

3. కర్మ - నాటు - కోసుకో, అనంత పద్మ నాభ వ్రతం.

4. సహజ ప్రవృత్తులు, తెలివి, ప్రజ్ఞ.

5. భావాలు, ఆదర్శాలు, మూర్తులు.

6. బాధ్యత మరియు దృక్పథము.

7. శక్తి ప్రవాహం ఆలోచనలకు అనుగుణ్యంగా ఉంటుంది.
ప్రయోగింపబడిన ఆలోచనా శక్తి.

8,9 చర్చలు.

### 6. ఆరోగ్య విభాగము

1. నిర్వచనము. స్వస్థ వృత్తము. సమాధి స్థితి మరియు వైశ్వానర యోగము.

2. స్థూల శరీర నిర్మాణము. దీనికి ఎల్లోపతి మరియు శస్త్ర చికిత్స.

3. సూక్ష్మ శరీర నిర్మాణము. ( పంచ కోశ + షట్ చక్ర జాగరణ + త్రి గ్రంధి భేధన.) దీనికి హోమియో. ఆయుర్వేదము.

4. భ॥గీ॥ 4. 5 అధ్యాయాలు - అన్నమయ కోశము.

6. ప్రాణమయ కోశము.

7. మనోమయ కోశము.

### 7. సాంస్కృతిక కార్యక్రమ విభాగము

1. సంస్కృతి - నిర్వచనము.

2. ప్రజ్ఞా గీత్ - షోడశ సంస్కారాలకు తగిన గీత రచనలు. ఇతరములు.

3. 3,4,5 ఉదయం - సాయంత్రం 3 ప్రజ్ఞా గీతాలు వినాలి. అనుగుణంగా నృత్యం చేయాలి.

6,7,8,9 కఠోపనిషత్ డ్రామా రచన - వీడియో గ్రాఫ్. ఉత్సాహము కలుగజేసే కథలు.

### 8. యజ్ఞ విభాగము

1. యజ్ఞము - త్యాగము - దానము - సంగతీకరణము - దేవపూజనం.

2. జప యజ్ఞము.

3. స్వాధ్యాయము - యజ్ఞమయ జీవితానికి ఉదాహరణగా 12 గురువుల చరిత్రలు. ప్రపంచ యుద్ధాలలో వారి నిర్ణయాత్మక పాత్ర.

4. గాయత్రీ మంత్రమును ఉపయోగించి చేయు యజ్ఞములు - వాజపేయ. దీప. యుగ. మరియు మహాకాల యజ్ఞములు.

5. అంతర్గత ప్రయాణము - గోమేధము, నరమేధము, సర్వమేధముల తర్వాత అశ్వమేధము వరకు యాత్ర.

6. కాలుష్య నివారణ. పౌష్టికాహార లోప నివారణ. (మురికి వాడలలో యజ్ఞం చేయుట).





7. సూర్య కిరణ, చంద్ర కిరణ ఉపయోగం. సదాలోచనలు రూపాలను సూక్ష్మ జగత్తులోనికి పంపుట.

8,9. ప్రయోగము - చర్చలు - భవిష్య ప్రణాళిక.

### 9. కుటీర పరిశ్రమల విభాగము

1. పెద్ద పరిశ్రమల దుష్ప్రభావము.

2. కుటీర పరిశ్రమల ప్రాధాన్యత.

3. కుటీర పరిశ్రమ నిర్ణయము - విభిన్న పర్యవేక్షణలు.

4,5,6,7,8,9. విశిష్ట పరిశ్రమల గురించి చర్చలు.

### 10. మానవ వనరుల విభాగము

1. వ్యక్తి వనరులు - అవగాహనము.

2. వ్యక్తి గతంగా, కుటుంబ పరంగా, సమాజ పరంగా వనరులు.

3. ఆధ్యాత్మిక వనరులు.

4. కాలం మాట్లాడుతుంది.

5. కాలాన్ని ఉపయోగించిన మనీషులు.

6. కాలాన్ని సేవించటానికి భగవద్గీత, భాగవతాలిచ్చిన కొన్ని సూత్రాలు.

7. పై విషయాలపై సమగ్ర చర్చ

8,9. వ్యక్తి గతంగా టైమ్‌టేబుల్ వేయుట. వృధా చేసిన సమయాన్ని సవరించుకొనుట

10. సాధనా శిబిరాలలో - ఇంటి వద్ద, ఎలాంటి జీవనాన్ని ఖచ్చితంగా అమలు పరుచుకోవాలో చర్చ.

### 11. పర్యావరణ విభాగము

1. కాలుష్యము - కారణాలు.

2. కలుషిత ప్రదేశాలను గుర్తించుట.

3. స్వార్థపూరిత ఆలోచన - ముందు చూపు లేకపోవుట.

4. గృహకాలుష్యము - దాని నివారణ.

5. సేంద్రియ ఎరువులు, క్రిమి సంహారక మందుల ఉపయోగము - వాని ప్రచారము.

6. వృక్షారోహణము - అశోక, తులసి, పంచవటి మొదలగున్నవి
(వసంత పంచమి, పితృ దినములు మొదలగున్నవి)

7,8. పుష్పములు : ఆధ్యాత్మిక ప్రాముఖ్యత - వాటి ఉపయోగము
(బాచ్ ఫ్లవర్ రెమిడీస్, మదర్ - పుష్పములు)

9. చర్చలు - భవిష్య ప్రణాళికలు.

### 12. వేద విభాగము

1. ఆధునిక కాలంలో వేదాల ప్రాముఖ్యత.

2. ఇష్ట ప్రాప్తి - అనిష్ట నివృత్తి.

3. వేదాధ్యయనం వల్ల మనకేమి లాభము?

4. వసుధైక కుటుంబకం.

5. ఆనోభద్రా క్రతవో యంతు విశ్వతః.

6. వేదాలు - షడంగాలు.

7. వేద విభజన.

8. స్త్రీలు - వేదాలు.

9. వేదాంతము.

ఇంతటితో ఆశ్రమాల యొక్క వివరణ పూర్తి అయినది.

అక్బర్, బీర్బర్ కథ ఎప్పుడూ చెబుతుంటాను నేను. బీర్బర్ చెట్టు ఉట్టికి పెసరపప్పు, బియ్యం కలిపి పెట్టాడు - కిచిడీ తినాలని. పైన ఎక్కడో చెట్టుకు కట్టాడు. క్రిందన అగ్గిపుల్ల గీస్తున్నాడు. గీయండి





రోజూ ప్రొద్దున్న 5.30 నుంచి 6.30 వరకు సాధన చేస్తాం, అది ఒక అగ్గిపుల్ల. మళ్ళా రెండవరోజు ఇంకో అగ్గిపుల్ల. మూడో రోజు గీసుకుంటూ ఉండండి 365 రోజులు. ఉడుకుతుందా అది? ఉడకదు. కానీ అది ఏం చెప్తుంది? కనీసం ఎప్పుడో ఏదో ఒక జన్మకి సంస్కారంగా మారి మిమ్మల్ని ఉడుకెత్తిస్తుంది. ఉడికెత్తిస్తే ఇంక మీరు ఆగరు. ఉడికిపోతుంది అది అంతే, ఒకసారి అది స్టార్ట్ అయితే. ఆ విధమైనటువంటి భావనని మొదటి శ్లోకంలో చెప్తున్నాడు భగవానుడు జగద్గురువు.

ఆ ఆశ్రమంలో ఉన్నటువంటి వైబ్రేషన్స్ (తరంగాలు) ఈ శ్లోకం రూపంలో మీరు పట్టుకోవడానికి ప్రయత్నించండి. మధ్యన ఉన్నటువంటి అనేక సంస్థలు, అనేక మంది గురువులు వీళ్ళందరినీ మనం షార్ట్‌కట్ చేస్తున్నాము. షార్ట్‌కర్ట్ చేసి తిన్నగా శ్రీ భగవానుడి ఉవాచ - ఆ ఆది గురువు ఏం చెప్పాడో చూడండి.

*అనాశ్రితః కర్మఫలం కార్యం కర్మ కరోతి యః ।*
*న సన్యాసీ చ యోగీ చ న నిరగ్నిర్నచా క్రియః ॥ (భ॥గీ॥ 6 - 1 )*

అర్థం:- శ్రీ భగవానువాచ : కర్మఫలాపేక్ష లేకుండా కర్తవ్యాలను ఆచరించేవాడే నిజమైన సన్యాసి, యోగి అవుతాడు అంతే కాని అగ్నిహోత్రాది కర్మలు మానివేసినంతమాత్రాన కాడు.

శ్రీ భగవంతుడు ఏమంటున్నాడంటే - ఎవడు చేయవలసిన కర్మలను ఫలాపేక్ష లేకుండా చేయునో అతడే సన్యాసియు, యోగియు అగును. రెండు మాటలు వాడాడక్కడ. సన్యాసి - యోగి. పూర్వకాలంలో ఆధ్యాత్మిక క్షేత్రంలో రెండురకాలైనటువంటి వ్యక్తులే ఉండేవారు. " యోగులు - సన్యాసులు ". సన్యాసులు భౌతిక జీవితం నుంచి దూరంగా జీవించేవారు. ఊళ్ళోకి ప్రవేశించేవారు కాదు. చెట్టు క్రిందనే

ఉండేవారు. ఏ ఊళ్ళో కూడా మూడు రోజుల కంటే, మూడు రాత్రుల కంటే ఎక్కువ ఉండటానికి వాళ్ళు వీలులేదు. చాతుర్మాస దీక్ష అని, వర్షాకాలంలో మాత్రం వాళ్ళకు ఎక్కువ కాలం ఒకేచోట ఉండటానికి అనుమతి లభించేది. పూర్వకాలంలో వర్షాకాలంలో ట్రాన్స్‌పోర్ట్ అదీ అసంభవము. అలాంటి కాలమది. అలాంటి వ్యక్తులు సన్యాసులు. కానీ వాళ్ళు కూడా సన్యాసం పుచ్చుకొని ఏం చేసేవాళ్ళు? తిరుగుతూ ఉండేవారు. మూడు రోజుల కంటే ఎక్కువ ఒకచోట ఉండకూడదు. అంటే అర్థం ఏమిటి? ఒకచోట స్థిరంగా కూర్చున్నారనా? ఆశ్రమాలు పెట్టుకున్నారనా?

ఇప్పుడు సన్యాసులు అంటే ఎంత పెద్ద ఆశ్రమం ఉంది........ చాలా పెద్ద ఆశ్రమం ఉండి, సన్యాసి అంటే - శ్రీ కృష్ణుడు చెప్పినటువంటి మొదటి శ్లోకంలోనే ఈ సన్యాసత్వం ఎగిరిపోతుంది.

## యోగులు

యోగులు ఆశ్రమాలు పెట్టవచ్చు. సాధనలు చేయించవచ్చును. వీళ్ళిద్దరికీ పడదు. ఎప్పుడూ అంతే కదా! యోగులు ఏమంటారు? " వీడి మొహం, వీడు సన్యాసి ఏమిటి? తిరుగుతూ ఉంటాడు, వీడెవరికీ ఉపయోగపడడు" అని. సన్యాసి ఏమంటాడు? " వీడా యోగి! సంసారంలో చిక్కుకొని పోయి ఉన్నాడు. గ్యారెంటీగా పడిపోతాడు.ఇప్పుడు పడిపోకపోయినా రేపయినా పడిపోతాడు" అని. పేరు ఏమి పెట్టుకుంటే ఏమిటి?

డాక్టర్, ఇంజనీర్ , మునిసిపాలిటీ కౌన్సిలర్, ఛీఫ్ మినిస్టర్, ప్రైమ్ మినిస్టర్, రోడ్డు మీద వెళుతున్నటువంటి కూలీ ***ఆధునిక***





***జీవితంలో వీళ్ళందరూ ఒకటే. ఎందుచేతనంటే వీళ్ళందరికీ డబ్బు కావాలి.*** డబ్బు కోసమే ప్రైమ్ మినిస్టర్, డబ్బు కోసమే ఛీఫ్ మినిస్టర్, డబ్బు కొనవేం మునిసిపాలిటీ కార్పోరేషన్, డబ్బు కొనవేం ఎమ్.బి.బి.యస్.

ఎమ్.బి.బి.యస్ చదివితే నువ్వు సేవచేయగలవు. రోగుల బాధ తీర్చగలవు. కానీ నీకు ఒక నయాపైసా రాదూ అని చెప్పి ప్రకటన చేయండి నేను చూస్తాను ఎమ్.సెట్ ఎంతమంది వ్రాస్తారో! ఎంతమంది డాక్టర్లు ఆ తెల్లకోటు కప్పుకొని కారిడార్స్‌లో తిరుగుతున్నారు? " నీకు డబ్బు ఇవ్వమయ్యా! " అని చెప్పారనుకోండి. ఎంతమంది తల్లిదండ్రులు వాళ్ళ పిల్లలకి ఎమ్.బి.బి.యస్ సీట్ రాలేదు మాస్టారూ అన్నారో వాళ్ళే వద్దు బాబోయ్ సీట్ వస్తే క్యాన్సిల్ చేయించండి మాస్టారూ అంటారు. అది కూడా ఒక కండిషన్ పెట్టామనుకోండి - సీటు వస్తే చచ్చినట్టు చదివి తీరాల్సిందే అని - అప్పుడు మీరేమి కోరుకుంటారు? తప్పాలని కోరుకుంటారు.

## విలువలు

అంటే అక్కడ సన్యాసి, యోగి అని కాదు - ఇప్పుడున్నటువంటి ఆధునిక జీవిత విధానం ఎలా ఉంది అంటే, నీవు కష్టపడకుండా అన్ని భౌతిక సుఖాలు కావాలి. కష్టపడకుండా వచ్చేటటువంటి భౌతిక సుఖాలకు విలువ లేదు అని మనకి అర్థమవుతూనే ఉంది. కష్టపడకుండా నీకు భౌతిక సుఖం వస్తే నిద్రకూడా పట్టదు. కష్టపడకుండా అన్నం అరగదు. నీవు తిన్నటువంటి అన్నం అరగాలి అంటే నీ శరీరంలో ఉన్నటువంటి అనేక కండరాలు, అనేక రకమైనటువంటి రసవాహిక నాళికలు అవీ చాలా తీవ్రమైనటువంటి

ప్రయత్నం చేయాలి. నీ శరీరాన్ని 98.4 డిగ్రీల ఫారన్ హీట్‌లో ఉంచాలి అంటే నీవు పుట్టిన దగ్గరనుండి చనిపోయే వరకు ఎంత (ప్యూయల్) ఇంధనం కావాలి? శరీర ఉష్ణోగ్రత 98.4 ఫారన్‌హీట్‌ల కంటే ఎక్కువ కానీయకూడదు, తక్కువా కానీయకూడదు. మీ కొరకుఎంత పని చేస్తుంది మీ శరీరము? అంత అద్భుతమైనటువంటి శరీరాన్ని మీరు దేనికి ఉపయోగించుకుంటున్నారు? రోజులు వెళ్ళిపోతున్నాయి- ఆ ప్రశ్న ఈ శ్లోకంలో చెబుతున్నాడు.

ఎవడు చేయవలసిన కర్మలను ఫలాపేక్ష లేకుండా చేయునో అతడే సన్యాసియు, యోగియు. అంతేకాని అగ్నిహోత్రమును వదిలినవాడు కాడు, కర్మలను విడిచినవాడు కానీ సన్యాసియూ, యోగియూ ఎన్నటికీ కాలేరు. రెండు రకాలైనటువంటి పనులున్నాయి. రెండు రకాలైనటువంటి పనులకీ శ్రీ కృష్ణుడిక్కడ open permission ఇస్తున్నాడు. ప్రారబ్దవశాత్తు నీకు కర్మలుంటాయి అనేటటువంటి విషయము క్లాస్ మొదలుపెట్టేటప్పుడు మీకు నేను చెప్పాను *క్లీం బీజ దీక్ష రెండు రకాలైనటువంటి సంస్కారాలను మీలోంచి తీసివేయాలి. రెండు -* ***(cyclic process)*** *లో రెండు చక్రీయ గమనాలను మీనుంచి వేరుచేయగలగాలి. ఏంటి ఆ రెండు చక్రీయ గమనాలు?*

## వాసనలు - రుచులు

ఒకటి వాసనలు. మూలాధారానికి సంబంధించినది. రెండవది రుచులు స్వాధిష్ఠాన చక్రానికి సంబంధించినది. ఇవి రెండూ చక్రీయ గమనాలే. అందుకే వాటిని చక్రములు అన్నాము. మూలాధార చక్రము - స్వాధిష్ఠాన చక్రము.





మొదటి వారంలో ఈ క్లీం బీజసాధనలో, భూర్ సాధనలో, గాయత్రీ మంత్రం యొక్క విశాలత్వం యొక్క సాధనలో ఈ వారం మొత్తమూ మీరు దీని మీదనే కాన్సన్‌ట్రేట్ చేస్తారు. అదీ అర్థం చేసుకోండి. ఏమిటక్కడ అర్థం చేసుకోవలసిందీ..... ఇది ఒక చక్రము.జీవితము ఒక చక్రము. జీవితములో ప్రతిదీ ఒక చక్రమే! ఒక సంవత్సర కాలం వెళ్ళింది. అంటే ఏమయిందన్నమాట? 365 రోజులు గడిచాయి. 365 రోజులు గడిచాయి అంటే అర్థం ఏంటి? ఒక్కొక్క రోజూ ఎలాగ గమనిస్తూ ఉంటామో, భూమి సూర్యుడు చుట్టూ తిరుగుతుందో అలాగ 365 సార్లు తిరిగింది. మళ్ళీ చక్రీయ గమనమేగా! అలాగ ఒకరోజులో ఎన్నిసార్లు తిరిగింది? ఎన్ని గంటలొచ్చాయి? 24 గంటలొచ్చాయి. ఆ 24 గంటలలో ముల్లు ఎన్నిసార్లు తిరిగింది. నిమిషాల ముల్లు? 60 సార్లు తిరిగింది. 60 నిమిషాలు గంటకి. నిమిషంలో చిన్ని ముల్లు ఎన్నిసార్లు తిరిగింది? 60 సార్లు. అంతా చక్రీయ గమనమే.

ఈ చక్రీయ గమనం యొక్క పాయింట్ మీరు గనుక పట్టుకోగలిగితే, ప్రారబ్దవశాత్తు మీకొచ్చినటువంటి ఫలితాలు మీ యొక్క స్వప్రయత్నం వల్ల రావు అని తెలుస్తుంది. కొన్ని కోట్ల, కోట్ల ,కోట్ల సంవత్సరాల యొక్క పరిణామక్రమంలో మీరు ఈ బిందువు దగ్గరకు వచ్చారు. ఖనిజ, వృక్ష, జంతు- జంతువులలో నరజన్మ దుర్లభం. జంతువుల స్థాయిలోనే ఉన్నాం మనం. కానీ నర జన్మలోకి వచ్చాం. దుర్లభమైనటువంటి నర జన్మలోకి దేనివల్ల వచ్చాం? ఈ చక్రీయ గమనం వల్ల. ఎన్ని కోట్ల సంవత్సరాల పరిణామ క్రమం యొక్క పుష్ ఉండి ఈ బిందువుకొచ్చాం. రామకృష్ణ అనో, ఉష అనో, రామసుబ్బయ్య అనో, జయరామనోఅనే బిందువుకొచ్చారు మీరు. ఈ బిందువు వద్ద

మ్యాగ్జిమమ్ ఎంత కాలం ఉండగలరు? వంద సంవత్సరాలు ఉండగలరు. అంత కంటే ఎక్కువ ఉండలేరు. అందులో అసలు ఇలాంటి బిందువులోకి ఉన్నాము అనేటటువంటి అవగాహన రావటానికి ఒక ముప్పై ఏళ్ళు పడుతుంది. అంతకంటే ముందు ఈ ఐడియా రాదు. ఒక్కొక్కసారి జన్మలు అయిపోయినా ఈ అవగాహన రాదు. అవగాహన వచ్చింది. 70 సంవత్సరాలలో ఇన్ని కోట్ల సంవత్సరాల యొక్క పరిణామ క్రమాన్ని మీరు మార్చగలరా? అసంభవం! ఉధృతమైనటువంటి ఒక తుఫాను మిమ్మల్ని కొట్టేస్తుంటే తుఫానుకి మీరు ఎదురుతిరిగి ఏం చేయగలరు? మీరేం చేయలేరు. మీరు ఏ ఏ వాసనలు పుణికి పుచ్చుకున్నారు?ఏ ఏ జన్మల్లో ఏ ఏ కార్యక్రమాలు మీరు చేశారు? ఏ ఖనిజ జగత్తులోంచి , ఏ వాసనలు మీరు తెచ్చుకున్నారో - వీటన్నిటి గురించి ముందు మీకు తెలియాలి గదా, ఏమి ఉన్నాయో?

## సహజంగా ఉండాలి

అంచేత ఆధ్యాత్మిక జగత్తులో మొట్ట మొదట సూత్రం ఏం చెబుతుందీ అంటే మీ యొక్క సహజమైనటువంటి కర్మలను మార్చుకోకండి. పులిని చూసి వాత పెట్టుకుందిట నక్క. అలా మహాత్ములను చూసి వాతలు పెట్టుకోకండి. మీరు ఏమయితే చేయగలరో........ అంటే మహా ఏం చేయగలరు? డ్రస్సులు మార్చుకోగలరు. డ్రస్సులు మార్చుకుంటే ఆ మహాత్ముడి కంటే మీ బాహ్య విన్యాసాలు చాలా ఉండవచ్చు.

చార్లీ చాప్లిన్ ఒకసారి ఏదో ఊరికి వెళ్ళాడట నాకు గుర్తు లేదు. ఒక పోస్టర్ చూశాడు "ఇమిటేషన్ ఆఫ్ చార్లీ చాప్లిన్." నిజంగా జరిగిన





సంఘటన ఇది చార్లీచాప్లిన్ జీవితంలో. చార్లీ చాప్లిన్‌ను ఇమిటేషన్ చేసిన వారికి ప్రైజులిస్తామని ప్రకటించారు. ఆహా! అనుకున్నాడు. వేషం మార్చుకున్నట్లుగా కాస్త పౌడరు ఎక్కువ కొట్టుకున్నాడు వెళ్ళిపాల్గొన్నాడు, ఇమిటేట్ చేశాడు. తన్ను తాను ఇమిటేట్ చేసుకోవటంలో కష్టం ఏముంది అనుకున్నాడు? సెకండ్ ప్రైజు వచ్చింది. ఫస్ట్ ప్రైజు రాలా అని చెప్పుకుంటాడు.

## ఇమిటేషన్

అందుచేత ఇమిటేషను ఎప్పుడు కూడా ఒరిజనల్ కంటే గ్రాండ్ గానే ఉంటుంది. ఇమిటేషన్స్‌కు వచ్చేశాము. భారతజాతిలో ఆల్ మోస్ట్ అందరూ కూడా ఇమిటేటర్స్. సత్యాన్ని చాలా తక్కువ మంది పట్టుకుంటున్నారు. ఎందుకు ఇమిటేషన్సు అంటున్నాం?

ఆ ప్రచండమైనటువంటి తుఫానులో, మూలాధార చక్రములో ఉన్నటువంటి ఆ తుఫాను మూత ఎత్తితే కొంపలంటుకుంటాయి. మూత వేసి ఉంది, చక్ర జాగరణ జరగలేదు అంటానికి కారణం ఇదే! ఆ సంస్కారాలన్నీ ఒక్కసారి నీ మీద పడ్డాయి అనుకో ఊహించుకో ఏమవుతుందో!

ఖనిజ జగత్తులో నిన్నెవడో త్రవ్వాడు. ఖనిజ జగత్తులో ఉన్నప్పుడు నీ మీద ఎవడో ఉమ్మాడు. ఇప్పుడున్న మానవ జాతిలోని వానికి ఇవంతా వాసనలుగా ఉంటాయిగా. ఎవడో తీసుకొనిపోయి ఏదో దూలంగా పడేశాడు నిన్ను. లేకపోతే ఎవడో నిన్ను ఒక ఐరన్ స్టాండులో, గ్యాస్‌స్టవ్‌లో, ఒక బర్నర్‌గా పడేశాడు. వాడికి మూడ్ వచ్చినప్పుడల్లా అగ్గిపుల్ల గీస్తూ వుంటాడు. ఈ సంస్కారాలన్నీ ఉంటాయిగా. పోవు ఎక్కడికీ.

## సంస్కారాలు

అలాగే వృక్ష - జంతు స్థాయిలలో ఏం తెలును ఎవడు ఎన్ని సార్లు నిన్ను నమిలేశాడో - ఒక పుష్పంగా నీవు ఉన్నప్పుడు, ఎవడు నిన్ను ఎన్ని సార్లు నలిపేశాడో. చాలా అందంగా ఉందని పీకుతాం, వాసన చూస్తాం. అక్కడే పడేస్తాం. పోనీ అందంగా వుందని ఏదయినా ఫ్లవర్ వాజ్‌లో పెట్టుకుంటే అది వేరే విషయం. ఏమీ తోచదు, కూర్చుంటాం మనం పశువులుగా ఉన్నప్పుడు గడ్డి తినే అలవాటు గుర్తొస్తుంది. పార్కుల్లో, నోట్లో గడ్డి పెట్టుకుంటాం. చాలా మంది పెట్టుకుంటారు. నేనూ పెట్టుకుంటా. అంచేత అది - మిగతా వాళ్ళను గురించి ఏం చెప్పటంలా. అప్పుడు నాకు గుర్తొస్తూ ఉంటుంది ఓహో! నా సంస్కారాలు బలీయమైనవి, గడ్డి తినే అలవాటు ఇంకా పోలేదు అని.

ఇవన్నీ ఒక్కసారి మూలాధార చక్రం జాగరణ అయినప్పుడు ఒక తుఫాను లాగా బయటికి వస్తాయి. తట్టుకోగలమా! ఏదో కుండలీనీ జాగరణ చేయించేయండి మాస్టారూ! క్లీం సాధన చెప్పేస్తానన్నారు మాస్టారు అంటే మూడు రోజుల్లో! చెప్పేస్తా! తరువాత మీరుండరు ఇక్కడ. ఫట్‌మని కొట్టుకుపోతారు, ఆ విపరీతమైనటువంటి వేగంలో. దానిని ఒక విశేషమైనటువంటి క్రమ పద్ధతిలో జాగృతం చేసుకునే ఒక విధానం ఇక్కడ మనం నేర్చుకుంటున్నాం. ఈ క్రమ పద్ధతి నాకు తెలుసున్నంత వరకు ప్రపంచంలో ఎక్కడా లేదు ఈ అవగాహనతో. కొట్టుకుపోకుండా వుండాలీ అంటే మీ దగ్గర ఒక విశేషమైనటువంటి ఆయుధం ఉండాలి. అది ఫలాపేక్ష రహితమైనటువంటి కర్మ. **కోరికలు లేకుండా మీరు పని చేయటం నేర్చుకోగలిగితే మూలాధార**





**చక్రము - స్వాధిష్ఠాన చక్రము రెండూ జాగృతమైపోతాయి.** రిపీటెడ్‌గా ఈ పాయింట్స్ గుర్తుంచుకోండి. సాధనల వల్ల అవి జాగృతం అవవు. జాగృతం చేసుకున్నారో కొంపలంటుకుంటాయి మీకు. కానీ ప్రకృతి అద్భుతమైనది. మీరు ఏం చేసినా అది లొంగదు. దాన్ని మీరు మోసగించలేరు. బయట మీరు ఏదైనా చేసుకోండి. అది మోసగింబడదు. చార్లీ చాప్లిన్‌ను ఇమిటేట్ చేస్తున్న వాళ్ళందరికీ లోపల తెలుసు వాళ్ళు చార్లీ చాప్లిన్ కాదని. సెకండ్ ప్రైజ్ వచ్చినా చార్లీ చాప్లిన్‌కు తెలుసు నేను చార్లీ చాప్లిన్‌నే అని. ఆ మార్పు, ఆ తేడా ఎప్పుడూ ఉంటుంది గదా! అంచేత ఆ విధానాన్ని అబ్జర్వ్ చేసుకోండి.

## యోగులుగా మారేందుకు సాధన

*మీరు యోగులే కాదలచుకుంటే సాధన చేయాలి. విపరీతమైనటు వంటి సాధనలు. ఈ అవగాహనతో సాధనలు చేయటానికి శిబిరంలోకి రావాలి మీరు. అంచేత శిబిరంలో అవగాహనా తీవ్రత గనక లేకపోతే లాభం లేదు. తీవ్రత అంటే ఏమిటి? చెప్పింది మీరు నోట్ చేసుకోవాలి. నోట్ చేసుకుంది మీదై పోవాలి. ఇంకొకళ్ళకు చెప్పటం కోసం కాదు.*

*ఇంకొకళ్ళకు లెక్చర్లిస్తే మళ్ళా చార్లీ చాప్లినే అవుతాం! కాపీ కొట్టద్దు. మీకు అవగాహన అవ్వాలి. అది ఇంటికి వెళ్ళి మేం చదువుకుంటాం అంటే అది అసంభవం! నేను లైబ్రరీ పుస్తకాలు చదవటం మొదలెట్టి విపరీతంగా బి. యస్. సిలో చదివేవాడిని. అలాగే ఇప్పటికీ పుస్తకాలు విపరీతంగా చదువు తున్నాను. కానీ కళ్ళు కొంత పని చేయటం లేదు గనుక చదవలేక పోతున్నాను. ఇంటికి తెచ్చుకున్న లైబ్రరీ పుస్తకం ఏనాడూ నేను చదవలేదూ.*

***అది నా అనుభవం. నవల్స్ అద్దెకు తెచ్చుకొని అమ్మో రెండు రూపాయలు అద్దె దానికి. అంచేత రెండు రూపాయలు అద్దె ఇస్తున్నాము కనుక ఏం చెయ్యాలి? తిండిమానేసి అది చదవుకోవాలి. కానీ పరీక్షకు మాత్రం అలా చేయము. ఆ సీరియస్ నెస్‌తో చదువుకోండి. అలాగే మీరు ఇంటికి వెళ్ళాక ఇంత తీవ్రంగా సాధన చెయ్యలేరు. చేసినా ఈ అవగాహన రాదు. ఇక్కడ చేయండి. ఇక్కడ చేసాక ఇప్పుడు నేను చెప్పి వెళ్ళిపోయినా సరే వాటిని బాగా డిస్కస్ చేసుకోండి. అంచేత డిస్కషన్‌కి మీరు మళ్ళా అరగంట వేరుగా పెట్టుకొని డిస్కషన్ అయ్యాకే లేవండి.***

మీరు టైమ్ టైబుల్ ఏమి వేసుకున్నారో దాన్ని గురించి పట్టించుకోకండి. టైమ్‌టేబుల్ వేసుకున్నారు కానీ ఒక టాపిక్ వెళుతున్నప్పుడు ఆ టాపిక్ పూర్తి అవటం ముఖ్యం కానీ, టైమ్‌అయిపోయిందని పుస్తకం మూసేశారనుకోండి మీకు ఆ టాపిక్ అవగాహనకు రాదు. అంచేత ఏం చెప్పానో గుర్తుంచుకోండి.

క్లీం బీజ సాధన మూలాధార, స్వాధిష్ఠాన చక్ర జాగరణ - చక్రజాగరణ అంటే ఏమిటో అర్థం చేసుకోండి. చక్రీయ క్రమం భంగమవుతుందక్కడ. మీరు ఆ సైకిల్‌లోకి పడరు. ఇక్కడ కారం - తీపి పెట్టారనుకోండి. నేనేం తీసుకుంటా ఎదురుగుండా కనిపిస్తే - గ్యారంటీగా స్వీటు ముట్టుకోను. కారమే తింటాను. డయాబిటిస్ వల్ల కాదు, ఇష్టం వల్ల. రుచి వల్ల, అదే చక్రము? స్వాధిష్ఠాన చక్రం. అంచేత మీరు ఏ కర్మ చేయగలరో దానిని ప్రిడిక్ట్ చేయగలరు. ఎందుచేత. చేయగలగుతున్నామూ అంటే మీ యొక్క రుచి తెలుసు. మీ యొక్క అభిరుచి తెలుసు. అంటే మీ యొక్క స్వాధిష్ఠాన చక్రము యొక్క చక్రీయ గమనము తెలుసు.





సాధారణంగా ఎన్ని గంటలకు లేస్తాము? ఐదు, ఆరు మధ్య లేస్తాం కదా! అంచేత మామూలుగా ఎవడైనా ఎప్పుడు నిద్ర లేస్తాడు? ఈ టైముకి నిద్ర లేస్తాడు. పది పదిన్నరకి ఆఫీసుకు వెళ్ళటానికి ప్రయత్నం చేస్తూ వుంటాడు. ఒంటి గంటకి - భోజనం చేస్తూ వుంటాడు. సాయంత్రం ఆరు, ఏడు అయింది - శంకర విలాస్ దగ్గరో, స్నేహితుల దగ్గరో కబుర్లు చెప్పుకుంటూ ఉంటాడు. బి. జె. పి ఏం చేయాలి? లేకపోతే క్లింటన్ రాజ్యాన్ని బాగు చేయడానికి, యు. ఎస్. ఏ ని బాగు చేయడానికి ఏం చేయాలో మనం ఇక్కడ మాట్లాడుకుంటూ ఉంటాం.

ఎందుకూ పనికి రానటువంటి ఊకదంపుడు మాటలు. ఇది ఎన్ని గంటలకు మాట్లాడుకుంటాము అంటే సాయంత్రం ఆరు నుంచి తొమ్మిది వరకు. మాట్లాడుకున్న తర్వాత టి. వి. చూస్తాం. నిద్ర వస్తూ ఉంటుంది. ఆపుకుంటూ ఉంటాం. నిద్ర వస్తూ ఉంటుంది....... ఆపుకుంటూ ఉంటాం. పరమ చెత్త సినిమాలు అంటూ ఉంటాం.... చూస్తాం. **నేను చేసే పనులే చెబుతున్నాను.** మీరేం చేస్తున్నారో నాకు తెలియదు. సరే. అతి కష్టం మీద ఇంక నిద్ర ఆపుకోలేనటువంటి పరిస్థితి వస్తే నిద్రపోతాం. ఈ టైం టేబులు మాది కాదు అనేటటువంటి వారు - మీలో ఎవరైనా ఉన్నారా? ఊకదంపుడు వ్యవహారాలు మాట్లాడుకోకుండా,గవర్నమెంటు ఏం చేయాలో, ఎదుటి వాడికి సలహాలు ఇవ్వకుండా, ..........

గవర్నమెంటు ఏం చెయాలో సలహా ఇచ్చే బాధ్యత ఎమ్. ఎల్. ఏ. కి ఉంది. ఓ ఎమ్. పి. కి ఉంది. మిగతా వాళ్ళకి లేదు. మీ టైం వేస్ట్! ఏ డైరక్టరు ఎలా డైరక్ట్ చేయాలో మీరు చెప్పఖ్ఖర్లా!

ఇదంతా స్వాధిష్ఠాన చక్రంలో వున్నటువంటి రోగాలు. రుచి - రుచి అంటే తిండిలోనే రుచి కాదు, మీరు ఏం మాట్లాడుతున్నారో

దానిలో కూడా మీకు రుచి వుంది. అదీ చక్రీయ గమనమంటే అందుకు ఆ ఉదాహరణ ఇచ్చింది. ఉత్తినే ఇవ్వలా ఈ ఉదాహరణలు.

### *మీ రుచి ఎక్కడుంది? అది స్వాధిష్ఠాన చక్రం*

గాయత్రీ గురించి చెబితే వింటారు మీరు. రాముడిని గురించి చెబితే వినరు. కృష్ణుడు గురించి చెబితే వినరు. హరేరామ హరే కృష్ణ వాళ్ళకి - కొంపలంటుకు పోతాయి. గాయత్రిని గురించి చెప్పామంటే. ప్రశ్నేలేదు. అక్కడ ఎవరి గురించి మాట్లాడుకోవాలి? కృష్ణుడి గురించి మాత్రమే మాట్లాడుకోవాలి! శివుడు - విష్ణువు గురించి మాట్లాడకూడదు. ఇదంతా కూడా స్వాధిష్ఠాన చక్రంలో ఇరుక్కుపోయినటువంటి వ్యక్తుల జీవితాలవి. అంత కంటే పెద్ద జీవితాలు కావాలి. అది అవగాహన చేసుకోండి.

మహాత్ములు కావచ్చు వాళ్ళు, చాలా అత్యున్నతమైనటువంటి మాంత్రిక శక్తికి వాళ్ళు నిలయం కావచ్చు. కానీ - వాళ్ళ యొక్క దేవతా స్వరూపాన్ని తప్ప మిగతా స్వరూపాలను వాళ్ళు ఉపాసన చేయలేరు. మిగతా స్వరూపాలలో భగవంతుణ్ణి వాళ్ళు దర్శించలేరు. స్వాధిష్ఠాన చక్రం - అంటే ఇది అర్థం అని తెలుసుకోండి.

---

**(1) అనుగ్రహ నగర్ :- ప్రకాశం జిల్లాలో మేదరమెట్ల మండలంలో గల - ఎర్రబాలెం - గ్రామంలో ఆ స్థలం యొక్క విశిష్టతను గుర్తించి అక్కడ ప్రజల కోరిక మేరకు అనుగ్రహ నగర్ నిర్మాణానికి. జనవరి 15వ తారీఖు శంఖుస్థాపనా కార్యక్రమాలు చేయించారు పూజ్యులు శ్రీ రామకృష్ణ మాస్టారుగారు. సాధకులకు సాధనా నిమిత్తం నిర్మించిన 5 పర్ణశాలలకు అదే సం॥ము మహాశివరాత్రినాడు ప్రారంభోత్సవం చేయడం.అలాగే అక్కడ ప్రధాన దేవతగా - అపూర్వ గణపతికి - దేవాలయం నిర్మించి నిత్య పూజ , యజ్ఞ ఆరాధనాధి కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ అనుగ్రహ నగర్ - సాధన - మాత్రమే జీవిత లక్ష్యంగా పెట్టుకున్నవారి కొరకే నిర్మించబడింది.**





### మూలాధార, స్వాధిష్ఠాన చక్రముల జాగరణ పట్ల అవగాహన

స్వాధిష్ఠాన చక్రం అంటే ఎక్కడో మీ వెన్ను పూస మీద లేదు. మీ వెన్ను పూస మీద ఏం ఉంది? ఆ స్వాధిష్ఠాన చక్రం యొక్క తరంగాలను పట్టుకునే కేంద్రం ఉంది. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి మీరు. స్వాధిష్ఠాన చక్రం జాగృతం అయింది అంటే ఏమిటి అనేది అవగాహన చేసుకోండి. మూలాధార చక్ర జాగరణ అంటే ఏమిటో అవగాహన చేసుకోండి.

టి.వి ఎక్కడుంది? మీ టి.విలో లేదు, నా టి.విలో లేదు. నా టి.వి.లో 5వ బ్యాండ్‌లో వస్తుంది. 5వ ఛానల్‌లో ఉందా? ఎక్కడుందది? అంతరిక్షంలో ఉంది. జెమిని 7వ ఛానల్‌లో ఉంది. మీ శరీరం ఆ ఛానల్ని పట్టుకునేటటువంటి రిసీవర్ అనండి. లేకపోతే స్విచ్ అనండి. అది ఉంది. దాన్ని మీరు ఓపెన్ చేసుకోవాలి. దాన్ని మీరు ఓపెన్ చేసుకుంటే ఏమవుతుంది? ప్రపంచంలో ఉన్నటువంటి మూలాధార చక్రము మొత్తము, ప్రపంచములో ఉన్నటువంటి స్వాధిష్ఠాన చక్రము మొత్తమునకు మీరు ట్యూన్ అవుతారు. ట్యూన్ అయ్యేారు బాగానే ఉంది. మీ యొక్క బ్రైన్‌లో దాన్ని రిసీవ్ చేసుకునేటటువంటి శక్తి లేదనుకోండి....... ఏమవుతుంది? అదే జరుగుతోంది ఈనాడు ఆధ్యాత్మికతలో. అంచేత ఈ దేవతా ఉపాసకులందరూ ఏ స్థితిలో ఉన్నారు? వాళ్ళకి సహస్రార చక్రం జాగృతం అవుతుందా? ఆలోచించి చెప్పండి.

### *దేవతా ఉపాసనలు*

నేను బ్రహ్మను ఉపాసన చేస్తున్నాను. నేను విష్ణువుని ఉపాసన చేస్తున్నాను. నేను లలితా దేవిని ఉపాసన చేస్తున్నాను.అమ్మో.....ఎంత

గొప్ప శ్రీ చక్ర ఉపాసకుడినో నేను. వీళ్ళందరూ ఏ స్థితిలో ఉన్నారూ? స్వాధిష్ఠాన చక్ర స్థితిలో ఉన్నారు. వాళ్ళకి దాని మీద ప్రేమ ఉంది. అంతే! దేని మీదైనా మీకు ప్రేమ పడిందో, అభిరుచి పెరిగిందో, రుచి పెరిగిందో, సహజంగానే మిగతా వాటి మీద రుచి తగ్గిపోతుంది.

అంచేత ఈ శ్లోకంలో ఈ రెండు సెంటర్స్‌కీ ఎలా దెబ్బకొట్టాలి, ఈ రెండు చక్రీయ గమనాల నుంచి మీరు పైకి ఎలా ఎదగాలో చెబుతూ....... ఒకే ఒక సెంటెన్స్ ప్రాక్టీస్‌కి చెప్పాడు. ఏమని చెప్పాడు.

*' అనాశ్రితః కర్మ ఫలం కార్యం కర్మ కరోతియః "*

యః అంటే ఎవడయితే, అనాశ్రితః - ఆశ్రయము లేకుండా, చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఆశ్రయం లేకుండా అనేటటువంటి మాట అద్భుతమైనటువంటి ఒక మానసిక స్థితిని చూపిస్తుంది.

రైల్వే ప్లాట్‌ఫారం మీద ఉన్నాం మనం. ఒక ట్రైను 26 గంటలు లేట్ అయింది గుంటూరు ప్లాట్‌ఫాం మీదే. కానీ వాడు మొదటి రోజు చెప్పలా? 26 గంటలు లేటంటే ఇంటికి పోయి రెండో రోజు వచ్చేవారు. ప్రతిసారీ ఏం చెబుతాడు వాడు. ఇంకో గంటలో ట్రైను వచ్చేస్తుంది, ఇంకో గంటలో ట్రైను వచ్చేస్తుందీ అని. అంచేత వాడు ఎక్కడ ఉంటాడు? ప్లాట్ ఫాం మీదే ఉంటాడు. 26 గంటలు ఉన్నాడు వాడు ఆ ప్లాట్‌ఫాం మీద. వాడెవడు......నేనే, నాతో పాటు మరి కొంత మంది. మరేం చేస్తాం అక్కడ? ఆకలేస్తుంది కదా! నేచురల్ కాల్స్ ఉంటాయి కదా! భోజనం చేయాలి కదా! మళ్ళా ట్రైన్ వచ్చేస్తుందేమోనని భయం. దూరం వెళ్ళలేం! హాయిగా ఏ శంకర్ విలాస్‌కో వెళ్ళి భోం చేద్దామనుకున్నా, " ఏమోరా! ఇంకొక గంటలో వస్తుందన్నాడు. వెళ్ళి రాగలమో, లేమో?" అంచేత ఎక్కడ బంధింపబడి ఉంటాం? ప్లాట్‌ఫాం మీద బంధింపబడి ఉంటాం. తిరుగుతూ ఉంటాం, అన్ని పనులు





చేసుకుంటూ ఉంటాం. 24 గంటలు లేటుగాకుండా, 365 రోజులు లేటయినా అలాగే తిరుగుతూ ఉంటాం కదా! ఉద్దేశ్యం ఏమిటీ రైలు ఎక్కడం. ఈ భౌతిక జగత్తులో జీవితం యొక్క ఉద్దేశ్యం ఏమిటీ? ఉద్యోగాలు చేయటమా? పెళ్ళాం పిల్లల్ని పోషించటమా? కాదని తెలుసు గదా మనకి, లేకపోతే ఇక్కడికొచ్చి కూర్చోం! మరింతకీ ఏ రైలు కోసం వెయిట్ చేస్తున్నారు మీరు? తెలియదు మీకు. అది మీరు అర్థం చేసుకొని ఉంటే అసలిది వదిలేస్తారు ఈక్షణంలోనే...... ఎందుకీ గందరగోళమంతా? కానీ వదిలేస్తే ఏం చేయాలీ? వదిలేసి ఎక్కడికి పోతారు? ట్రైన్ రాలే!సరే వదిలేయండి! వదిలేయండి బాగానే ఉంది. ట్రైన్ రాలే ఏం చేస్తారు. అక్కడే ఉండాలి మీరు ప్లాట్‌ఫారం మీదే. **మీరు ఎక్కడున్నారో అక్కడే వుండాలి.** ప్లాట్‌ఫాం మీద అదే ఊరికి వెళ్ళేవారో, ప్రక్క ఊళ్ళకి వెళ్ళేవారో మీకు బంధువులుగానో, వదినలుగానో, అన్నదమ్ములుగానో పుడుతూ ఉంటారు, వెళుతూ ఉంటారు. వాళ్ళెక్కే ట్రైన్ వేరు. వాళ్ళూ అదే ట్రైను ఎక్కినా, వాళ్ళు దిగేటటువంటి గమ్యం వేరు. కానీ అక్కడే ఉంటారు ఆ ప్లాట్‌ఫాం మీదే! ఆ ప్లాట్‌ఫారం మీదే ఉన్నారు గనక కాస్త ఓపిక లేని వాడెవడైనా ఉండి ఓపిక వున్నవాణ్ణి " ఒరే కాస్త మంచి నీళ్ళు తెచ్చి పెట్టరా" అంటే తెచ్చి పెడతాడు. నాకొడుకు గదా అని తెచ్చి పెట్టమంటే తెచ్చిపెట్టడు. బంధుత్వాలు అలా ఏర్పడతాయి అంతే! అదే ప్లాట్‌ఫారం మీద ఉన్నాం. అదే రైలు ఎక్కాలి - ఎక్కనంతవరకూ ఏం చేయాలి?

*" అనాశ్రితః కర్మఫలం కార్యం కర్మ కరోతియః"*

ఏం ఆశ్రయించఖ్ఖర్లా. ఇల్లు కట్టేసుకోం. అక్కడ ఒక అనుగ్రహనగరం (1) నిర్మింపచేసుకోం. అనుగ్రహనగర్‌లో స్పెషల్ ఇల్లు కట్టుకోం. ఎందుకు కట్టుకోవడం? ఇది ముందే చెప్పుంటే మేమింత

డబ్బు ఖర్చుపెట్టేవాళ్ళం కాదు కదా! - ఫ్లాట్‌ఫాం అది. అందులోంచి మీరెక్కడికయినా వెళ్ళిపోవచ్చు. అందుచేత అనుగ్రహనగర్‌ని మాత్రం వదలకండి మిగతావి వదిలేయవచ్చు మీరు. అంచేత

*"అనాశ్రిత: కర్మ ఫలం కార్యం కర్మ కరోతియ:*
*సవన్న్యాసీచయోగీచన నిరగ్నిర్న చాక్రియ:" ( భ॥గీ॥ 6 - 1)*

అర్థం:- శ్రీ భగవానుడు: కర్మ ఫలాపేక్ష లేకుండా కర్తవ్యాలను ఆచరించేవాడే, నిజమైన సన్యాసి, యోగి అవుతాడు. అంతే కాని అగ్నిహోత్రాది కర్మలు మానేసినంత మాత్రాన యోగి కాడు.

దేనినీ మీరు ఆశ్రయించకండి. భార్యను ఆశ్రయించకండి, భర్తని ఆశ్రయించకండి. పిల్లలని ఆశ్రయించకండి. ఉద్యోగాన్ని ఆశ్రయించకండి. బాధ్యతల్ని ఆశ్రయించకండి. కాని పని చేయాలి కదా!

*"అనాశ్రిత: కర్మ ఫలం కార్యం కర్మ కరోతియ:"*

చేయవలసినటువంటి పని కనుక, ఏదో ఒక పని చేయాలి గదా! చేసేదేదో మంచి పనే చేద్దాం. ఏదో ఈ బాధ్యతల్నే నిర్వర్తింప చేద్దాం. కేర్‌లెస్‌గా ఎందుకుండాలి? అనేటటువంటి మానసిక స్థితి ఎవడయితే తీసుకుంటాడో -

***" సనంన్యాసీచ యోగీచ "*** - వాడే సన్యాసీ, వాడే యోగి. నేను అగ్నిని ఉపాసన చేయను. నేను పూజలు చేయను. నేను పూజలు చేస్తాను. నేను ముక్కిలా పట్టుకుంటాను. నేను ఈ ప్రాణాయామాల్ని చేస్తాను. వీళ్ళు యోగులు, సన్యాసులు కారు! ఒకే ఒక స్టెప్‌లో ఇన్నాళ్ళు మనం చేసిందంతా ఎత్తి పారేశాడు. మొత్తం ఆధ్యాత్మిక జగత్తులో మనం ఏది చేయాలని అనుకుంటున్నామో, ఏది చేద్దామని అనుకుంటున్నామో, అదంతా కూడా యోగసాధన కాదు. సన్యాసి అయ్యేటటువంటి సాధన





కాదు. సన్యాసి అనేటటువంటి పదము ఇప్పుడయితే చాలా భ్రమ పూర్వకంగా అయిపోయింది కానీ, ఇప్పటికీ ఆ విలువ ఉంది. కాషాయ బట్టలు కట్టుకున్నటువంటి వ్యక్తికి ఎవడయినా మర్యాదిస్తాడు. ప్రైమినిష్టరు కానివ్వండి, ఛీఫ్ మినిష్టరు కానివ్వండి, కోటీశ్వరుడు కానివ్వండి, ఎవడయినా కానివ్వండి. ఆస్ట్రాల్ ఒక సన్యాసి, వాడికి ఏమీ రాదని తెలిసినా, కాషాయ బట్టలు కట్టుకుంటే వాడికి ఎంత గౌరవం ఇస్తాం మనం. ఆ గౌరవం యొక్క వాసనలు ఎక్కడ నుంచి వచ్చాయి మనకి? ఆ గౌరవం యొక్క రుచి ఎక్కడ నుంచి వచ్చింది? అనేక జన్మల సంస్కారం ఉంది భారతదేశంలోనే.

యోగి, సన్యాసులు " అనాశ్రిత: కర్మ ఫలం " చేస్తారు. కర్మ ఫలాన్ని, ఆశ్రయాన్ని వదిలేసి, మీరు పని చేయటం నేర్చుకోకపోతే పప్పులు ఉడకవు అన్నాడు. ఈ మొదటి శ్లోకాన్ని మళ్ళీ మళ్ళీ మీరు నెమరు వేసుకోవాలి. మొత్తం చెప్పదలచుకున్నది ఇంట్రడక్టరీ శ్లోకంలో చెప్పేశాడసలు- సహస్రార చక్ర జాగరణ వరకూ వెళ్ళలా అతను. మూలాధారం, స్వాధిష్ఠాన వరకు మాత్రమే వెళ్ళాడు 6 వ అధ్యాయంలో. దాన్నే మనం " క్లీం బీజ'' సాధన అంటున్నాము.

*" యం సన్న్యాస మితి ప్రాహు: యోగం తం విద్ధి పాణ్డవ ।*
*నహ్యా సన్న్యస్త సంకల్పో యోగీ భవతి కశ్చన ॥ " ( భ॥ గీ॥ 6 - 2)*

అర్థము :- ఓ! అర్జునా దేనిని సన్యాసమని చెప్పుదురో దానినే యోగమని ఎరుగుము. ఏల అనగా కామాది సంకల్పములను వదిలిన వాడు, సంకల్పరహితుడు కాని వాడు ఎవడునూ యోగి కానేరడు.

## లక్ష్యం

అంచేత యోగసాధనకి కూడా మనం లక్ష్యం పెట్టుకుంటాం. యోగ సాధనకి మీరు లక్ష్యం పెట్టుకునే స్థితిలో లేరు. ఎంచేత యోగ

సాధనకి మీరు లక్ష్యం పెట్టుకోలేరు? **"యోగసాధన - ఆజ్ఞా చక్రం తరువాత" స్టార్ట్ అవుతుంది.** ఆజ్ఞా చక్రం క్రింద యోగ సాధనలు లేవు. అంత వరకూ ఏమిటంటే యుద్ధమే! వదులు కోవటమే! వాసనలు వదులు కోవాలి. అభిరుచులు వదులు కోవాలి. దృష్టిని వదులు కోవాలి. మణి పూరక చక్రంలో దృష్టిని వదులు కోవాలి. అనాహత చక్రంలో స్పర్శను వదులుకోవాలి. విశుద్ధి చక్రంలో శబ్దాన్ని కూడా వదిలేసుకోవాలి. **అంచేత అంతా వదిలేసే కార్యక్రమమే సాధకుని లక్ష్యం .** అంచేత ఏమిటీ సన్యసించడం అంటే అన్నిటినీ వదిలివేసుకుంటూ వెళ్ళిపోవటం.

వీడు యోగికాలేడు. మరేం చేయాలి? ఎలా చేయాలి? దీన్ని గురించి మీరు అర్జున విషాద యోగము, సాంఖ్య యోగము చదువుకోండి మీ టైం టేబులు ప్రకారం. కానీ ఈ దృష్టితో చదవండి.

ఎవరూ ఎవరూతోనూ ప్రస్తుతం మాట్లాడుకోకండి. ఇది చదువుకోండి. మీ టైం టేబులు నాకు తెలియదు. ఆహారానికి కానీ, దానికి కాని వేసుకున్న టైం టేబులో మార్పు తీసుకురాకండి. ఫుడ్ లేకుండా పని జరగదు. అంచేత దాన్ని చూసుకుంటూ మీరేం చేస్తారూ అంటే భగవద్గీత ఆరవ అధ్యాయంలో ఈ రెండు శ్లోకాలు మళ్ళా చదువుకోండి ఇప్పుడే.

చదువుకున్న తరువాత అర్జున విషాదయోగమూ, సాంఖ్య యోగము చదవండి - భగవద్గీత పుస్తకం ఉండదూ, తాత్పర్యమున్న పుస్తకాలు ఉండి ఉండవు. ఏం సాధకులు అవుతారు మీరు. పుస్తకాలు తెచ్చుకోండి ఈసారినుంచి. పుస్తకం, పెన్ను ఉండాలి. పుస్తకం హస్త భూషణం కాదు. మస్తక భూషణం కూడా! అంచేత ఇవ్వాల్టికి సరే, ఎవరో ఒకరు చదవండి,అందరూ వినండి, అర్థం చేసుకోండి.





రేపు పుస్తకాలు ఉండాలి. లేకపోతే ఇక్కడున్నవాళ్ళు ఎంతమంది ఉన్నారో తెల్సు కదా! ఎవరోఒకరువెళ్ళి తెచ్చేసేయండి. ప్రతి ఒక్కరికి పుస్తకాలు ఉండాలి. సొంత పుస్తకాలే ఉండాలి. ఇక్కడ ఉంటాయిలెండి, పుస్తకాలు మేం తీసుకుంటాం అంటే ఒప్పుకోం! ఈ తాత్పర్యమున్న పుస్తకం ఉంటే చాలు! మీరు పెద్ద పుస్తకాలేం కొనక్ఖర్లేదు. ఎంచేతంటే వాళ్ళ తాత్పర్యాలు, వాళ్ళ బుర్రలో ఉన్నటువంటి జాడ్యములంతా మన బుర్రకెక్కిస్తారు రచయితలు. మనమసలది పోగోట్టుకోవాలని కదా! అంచేత దీన్ని గుర్తుంచుకోండి. అర్జున విషాదయోగం- సాంఖ్యయోగం ఇవాళ్ళ మీరు నెమరు వేసుకుంటారు, సాయంత్రం వరకు అదే పని మీకు.

ఈ లోపల మీకు ఏదో టైం టేబులు ఉంటుందికదా! యజ్ఞం చేయటానికీ దానికి.......దాని ప్రకారం చేసుకోండి. ప్రస్తుతం ఇవ్వాళ్టికి అది చేద్దాం. స్వాధ్యాయం అప్పుడు అది చదువుకోండి. ఈ రెండు శ్లోకాలు, అర్జున విషాదయోగం, సాంఖ్యయోగం చదవండి. శ్లోకాలు మీకు అర్థం అవుతాయి. అర్థంకానివి నోట్ చేసుకోండి. అర్థం అయినవి ఉంచుకోండి. కానీ ఎవరూ ఎవరితోనూ మాట్లాడకండి.

# మూలాధార, స్వాధిష్ఠాన చక్ర జాగరణ

ఆధ్యాత్మిక జగత్తులో మనం చేస్తున్నటువంటి ఈ విశేష ప్రయోగం ఏమిటి అంటే ఏ లక్ష్యం కోసం అయితే ఆధ్యాత్మిక సాధన మీరు చేస్తున్నారో, ముందు ఆ లక్ష్యం యొక్క స్థితులకు వెళ్ళిపోండి. వెళ్ళిపోయి ఆ స్థితిలో ఉండి పనిచెయ్యండి. అంటే ఏంటి? ఈ క్షణమే మీరు భగవత్ స్వరూపులుగా మారిపోండి. మారిపోయిన తరువాత ఆ మారిపోయిన స్థితిని అలా ఉంచుకోండి. " తస్మాత్ యోగి భవార్జున ". ఆ యోగ విద్య యొక్క ఆ పరంపరాగతమైనటువంటి రహస్యాన్ని నిరంతరం గురువులు అందజేస్తూనే ఉన్నారు. ఇదేది కొత్తది కాదు, కానీ ఒక కొత్త విధానంగా అందింపబడుతోంది. దాన్ని మనం అవగాహన చేసుకోవడానికి వీలుగా మూడు భాగాలుగా దాన్ని అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేస్తున్నాం. మొట్టమొదటిది " క్లీం " సాధన. అదొక బీజ మంత్రము. బీజ మంత్రం అంటే ఏంటంటే " మననాత్ త్రాయతే ఇతి మంత్రః ".

మీరు దాన్ని మననం చేసుకోవాలి. ఆ మననం చేసుకొనేటప్పుడు మీ యొక్క అవగాహన దాని గురించి ఎలా ఉండాలి అన్నది చాలా జాగ్రత్తగా తిరిగి తిరిగి ఒకే విషయాన్ని చెప్తున్నట్లు అనిపించినా, దృష్టి కోణంలో మార్పు ఉంది. ఒకసారి చెప్పింది రెండోసారి చెప్పటంలే. చెప్పే విధానంలో మార్పుంది. లక్ష్యం అదే అయినప్పటికీ మీరు





గుర్తుంచుకోవలసింది ఏమిటి అంటే ఈ భౌతిక శరీర నిర్మాణము ఒక అత్యంత అద్భుతమైనటువంటి ప్రాతిపదికతో - సృష్టిలో నిర్మించబడింది. Bio Chemistry తెలిసి ఉన్నవాళ్ళకి ఇది ఇంకా చాలా నీట్‌గా అర్థమవుతుంది. కాని Bio Chemistry చదివితేనే అర్థమవ్వాలి అనేటటువంటి నియమం ఏం లేదు.

## అణువులు - పరమాణువులు

ఈనాడు మన దైనందిన జీవితంలో చాలా తరచుగా వాడుతుంటాం పరమాణువులు అనే పదాన్ని. దానికి Chemistry తెలియక్కర్లేదు మీకు. పరమాణువులు అనేటటువంటి మాట విన్నారు. దానికి మీదైనటువంటి ఒక అవగాహన ఉంది. దాని తరువాత అణువులు అనేటటువంటి మాట వాడుతాము. అణువులు - పరమాణువులు మధ్య తేడా తెలియని వాళ్ళకి హింట్ ఏంటి అంటే పరమాణువుల కలయిక అణువులు. అంటే అణువులలో అనేక పరమాణువులు ఉంటాయి. ఈ పరమాణువుల్ని ఒక విశేషమైనటువంటి పద్ధతిలో కలుపుతూ ఉంటే పదార్థాలు ఏర్పడుతూ ఉంటాయి.

ఉప్పు sodium, chlorine కలిస్తే ఏర్పడుతుంది. పంచదార carbon, hydrogen,oxygen ఒక విశేష పరిమాణంలో కలిస్తే ఏర్పడుతుంది. ఈ పదార్థాలకి ఒక విశేషమైన రంగు, రుచి, వాసన గుణాలు ఉంటాయి. పంచదార పంచదారలాగే ఉంటుంది.పెరగదు, తరగదు. ఇంకోడెవడైనా వచ్చి దాన్ని తినేస్తేనే తరిగిపోతుంది తప్ప లేకపోతే అది పెరగదు, తరగదు. పరమాణువులు, అణువులు అర్థమయ్యాయి కదా. పరమాణువులు పదార్థంలో ఉన్నటువంటి అతి

చిన్న కణాలు. ఈ పరమాణువులు అన్నీ కలిసి అణువులుగా మారతాయి. ఈ అణువులన్నీ కలిసి జీవాన్ని పోసుకుంటే వాటిని కణాలంటాం. సెల్స్ అంటాం. అంటే అవి స్వయంపోషకశక్తి కలిగి ఉంటాయి. దానికి కావలసినటువంటి ఆహారాన్ని పరిసరాల నుంచి తీసుకోగలదు, తనకి అఖ్ఖర్లేనటువంటి పోషణకనవసరమైన పదార్థాలను అది బయటకి విసిరేయగలదు. వీటి తేడా అర్థం చేసుకోండి.

## క్లీం ", శ్రీం ", హ్రీం "

" క్లీం " - పరమాణువులు (కాలము) ," శ్రీం " - పదార్థము (వనరులు), " హ్రీం " - కణాలు (పరిస్థితులకు అనుగుణ్యంగా ఉండే వనరుల తయారీ). కణాలను ఇంగ్లీష్‌లో సెల్స్ అంటాం, మరి తెలుగులో కణాలని ఏమి అంటామో ఏమో నాకు కరెక్ట్ అవగాహన లేదు. జీవ కణాలు అంటుంటాం కదా. క్లీం అనేది పరమాణువులు, శ్రీం అనేది పదార్థము, హ్రీం అనేది స్వయంపోషక ప్రవృత్తి నిచ్చేటటువంటి శక్తి. వేటికి? పరమాణువు అణువుగా ఎలా ఏర్పడుతున్నది? అనేది ఒక పెద్ద ప్రశ్న. చాలా సంవత్సరాల బట్టిదీన్ని గురించి ఆలోచించే వాళ్ళని సైంటిస్ట్స్ అనండి, ఋషులనండి, ఏదైనా అనండి. ఏంటి ప్రశ్న? ఒక పదార్థము, పదార్థము అంటే అనేక పరమాణువులతో ఏర్పడినది.

అంచేత మన శరీరము కూడా ఒక పదార్థమే. మరి మన శరీరములో ఉన్నటువంటి పరమాణువులులాంటి పరమాణువులే బయట కూడా ఉన్నాయి. అందులో చాలా ఎక్కువ పరమాణువులు మన శరీరంలో లేవు. ముఖ్యంగా carbon, hydrogen,oxygen చాలా ఎక్కువగా మన శరీరంలో ఉన్నాయి. మిగతావి అసలు మనం లెఖ్ఖ





చూసుకుంటే లేనట్టే. అలాంటప్పుడు మన శరీరాలకు ఏ ఆహారం తినాలో, ఏ ఆహారం తినకూడదో ఎలా తెలుస్తోంది? తనకు కావలసిన వాటిని అది ఎలా సమకూర్చుకోగలుగుతోంది? అగ్రికల్చర్ - ద్వారా భూమిలో నాటుకొని, కోసుకొని తనకు కావలసినటువంటి ఆహారాన్ని అది సమకూర్చు కోగలుగుతుంది. సమకూర్చుకోవటమే కాకుండా, తనకి ఎంత పరిమాణంలో, ఏ వస్తువు కావాలో కూడా తెలుస్తోంది. ఎక్కువ తింటే తినొద్దని చెప్తోంది అది. మనం వినక రుచి కోసం ఎక్కువ తింటాం తప్ప, శరీరం చెప్పినట్టు మనం తింటే అసలు శరీరం రోగగ్రస్తం కాదు. దీన్ని సింపుల్ కామన్ సెన్స్‌తో తెలుసుకోవచ్చు ఏది తినాలో , ఏది తినకూడదో. మనం నాలిక మీద ఆధారపడితే.

మిలిటరీలో ఎన్.సి.సి ట్రైనింగ్‌లో అడవిలో నువ్వు ఇరుక్కు పోయావు, శత్రువుల బారి నుంచి తప్పించుకుంటూ. ఏది తినొచ్చు? ఏది తినకూడదు? గడ్డే తిని బ్రతకాలి అక్కడ. అప్పుడు వాళ్ళు ఏం చెప్తారు? చేదుగా, కారంగా, కసైలా అంటే కాస్టిక్ అంటే మన వక్క రుచిలో, ఉండే వాటిని తినకండి. మిగతావి మీరు తినేయవచ్చు అని. అంటే శరీరమునకు మన నాలికకి ఏది తినొచ్చు , ఏది తినకూడదు చెప్పేటటువంటి లక్షణం వుందని మనం మర్చిపోయాం.

ఇప్పుడది దేనికి ఉపయోగిస్తున్నాం? రుచికి ఉపయోగిస్తున్నాం. నాలుక అసలైనటువంటి లక్షణం ఏమిటంటే -శరీరం లోపలికి దేన్ని స్వీకరించాలో , శరీరం లోపలికి దేన్ని స్వీకరించకూడదో, తెలిపే టటువంటి విశేష సామర్థ్యం. అది కాలక్రమేణా పోగొట్టుకుంటున్నాం మనం. అయినా ఉంది ఇంకా. food poisining అదీ జరిగితే శరీరం తనదైనటువంటి పద్ధతిలో దాన్ని కక్కేస్తుంది. ఖచ్చితంగా కక్కేస్తుంది.

నువ్వు తినదల్చుకున్నా తిననివ్వదు. తల తిరగటం, కళ్ళు తిరగటం, వాంతులవటం ఇదంతా జరుగుతోంది. ఇలా జరిగే ప్రక్రియకిఆధారం ఏంటి? ఋషులు వేసినటువంటి ప్రశ్న అదే. ఈనాడు సైంటిస్టులు వేసినటువంటి ప్రశ్న అదే. అంచేత ఈనాడు Bio chemistry పేరుతో చేసే రీసెర్చ్ అంతా కూడా ఋషుల యొక్క ప్రాథమిక సోపానం. ఋషులు ఇంకా చాలా ఎత్తుగా అధిగమించి దీనికి సొల్యూషన్ పొందగలిగారు.

## జీవితం అంటే ఏమిటి?

Life అంటే ఏమిటి? ఈ life ఎక్కడికి తీసుకెళుతుంది? ఏ విధంగా వెళ్తుంది? దానికి మొట్టమొదట ఋషులు అందచేసినటువంటి ఫార్ములా ఏమిటీ అంటే పరిమాణము. శరీరము యొక్క పరిమాణములోనే, శరీరము యొక్క కొలతలలోనే, దాని జీవనీ శక్తికి- లైఫ్ గివింగ్ ప్రిన్సిపుల్స్‌కి - ఆన్సర్ ఉంది. కొంచెం కొంచెంగా Bio chemistry కూడా అక్కడికే వచ్చింది. సైజ్ మారితే, molecule యొక్క సైజ్ మారితే అది ఆటోమ్యాటిక్‌గా సెల్ఫ్ ఆర్గనైజ్ అయిపోతుంది అన్నది వచ్చింది. ఎందుకది ఆటోమ్యాటిక్‌గా సెల్ఫ్ ఆర్గనైజ్ అవుతుందీ అన్నదానికి మాత్రం ఆన్సర్ లేదింకా సైంటిస్ట్‌ల దగ్గర.

ఋషుల దగ్గర ఉంది. దీనిని మీరు చాలా జాగ్రత్తగా ఎందుకు అవగాహన చేసుకోమంటున్నాను అంటే ఆ సెల్ఫ్ ఆర్గనైజింగ్ కెపాసిటీ ఉన్నటువంటి మీ శరీరము, పరిణామక్రమంలో సర్వోత్కృష్ట మైనటువంటి స్థితి. దీనికంటే మించినటువంటి స్థితి పరిణామక్రమంలో రాదు. చేతనత్వంలో పరిణామాలు రావచ్చు గాని, శారీరకమైనటువంటి,





పదార్థ పరమైనటువంటి సర్వోత్కృష్టత, ఇంక సాధింపబడదు. అంచేత మనం ఏ సాధన చేసుకున్నా కూడా **డెల్ఫీ ఓరకిల్స్‌లో** చెప్పినట్టు man know thy self, " మానవుడా నిన్ను నీవు తెలుసుకో ". మనకు, మన గురించి ఏమీ తెలియదు. ఆ మన గురించి మనకు ఏమి తెలియనటువంటి దాని గురించి, ఋషులు చేసినటువంటి ప్రయత్నాలు మరచిపోయి విశేషమైనటువంటి కృషి, సాధన చేయనటువంటి వ్యక్తులు గురుత్వాన్ని వహించటం వల్ల ఆధ్యాత్మికత యొక్క ఆ అద్భుతమైనటువంటి లక్ష్యం మరుగున పడిపోయింది. ఇప్పటి సైంటిస్టులు దేనికొరకైతే అన్వేషిస్తున్నారో దానికి జవాబిక్కడుంది. జవాబులుండటమే కాదు, అదే the end. అంటే దానికంటే మానవుడు యొక్క మేధస్సు - దాన్ని అర్థం చేసుకోండి. మనస్సు కాదు మేధస్సు. ఇంక దాన్ని అధిగమించి వెళ్ళలేదు. దాన్నే వేద విజ్ఞానము అన్నాం.

## వేదవిజ్ఞానము

వేద విజ్ఞానములో ఋషులు డైరక్ట్‌గా చెప్పేదేమిటంటే **సూర్యుడే కారణం.** దేనికి? ప్రాణానికి, జీవించి ఉండటానికి. జీవించి ఉండటం అంటే ఏమిటి? కావలసిన ఆహారం తీసుకోవటం, తీసుకున్న ఆహారంలో కావలసిన దాన్ని ఉపయోగించుకోవటం, పనికిరానటువంటి దాన్ని వదిలేయడం. అదే కాకుండా తనలాంటి జీవన చేతనత్వం కలిగి నటువంటి ఘటకాలను, ఎన్‌టిటీస్‌ని, యూనిట్స్‌ని, ప్రో క్రియేట్ చేయటం, ప్రాణానికి ఇది నిర్వచనం.

చెట్లకి ప్రాణం ఉందని ఎందుకు చెప్తాం? దానికి కావలసినటువంటి ఆహారాన్ని అది తీసుకోగలుగుతుంది. తనకి అక్కర్లేనటువంటి వాటిని విడవడానికి ప్రయత్నం చేస్తుంది. అంతే

కాకుండా బీజ రూపంలో మళ్ళీ తనలాంటి చెట్టుని ప్రోది చేసుకోగలుగుతుంది. లైఫ్ యొక్క యూనిట్స్ అదే. డెఫినిషన్ అదే జీవితం అంటే అదే. అది గుర్తుంచుకోండి ఎప్పుడూ కూడా. దీనిని అర్థం చేసుకొని దీనికి ఎక్కడ వెతకాలో మార్గం చెప్పారు ఋషులు. సైంటిస్ట్‌లకి ఇప్పుడిప్పుడే అది అవగాహనకి వస్తోంది. కాని పరిపూర్ణమైన అవగాహన రాలేదు. ***కాని అవగాహన ఉన్నటువంటి మనము, వాళ్ళకి మార్గదర్శకులం కాగలమా?*** అదే మనం ఆలోచించాల్సింది.

## ఋషులేం చెప్తున్నారు?

" సూర్య ఆత్మా జగతస్తుషశ్చ " - సింపుల్ ఫార్ములా చెప్పారు. సూర్యుడే ఈ సంపూర్ణ సృష్టికి ఆత్మ , ప్రాణము, జీవన శక్తి. ఈనాడు జీవ విజ్ఞానం కూడా దాన్ని పూర్తిగా ఒప్పుకుంటోంది. సూర్యుడే లేకపోతే సృష్టి లేదు. అంచేత ఇప్పుడు వీళ్ళు చాలా అద్భుతంగా పట్టుకున్నాం అనేటటువంటి విషయమును ఋషులు చాలా స్పష్టంగా చెప్పారు. కాని ఋషులు ఇంకో మాట చెప్పారు. " ***ఆపః - నారాయణ*** " - జలతత్వము - జల తత్వాన్ని కనుక మీరు ఉపయోగించుకోవటం నేర్చుకుంటే జీవన శక్తి యొక్క లైఫ్ ప్రిన్సిపుల్ యొక్క, రహస్యాన్ని మీరు అర్థం చేసుకోవచ్చు. ఏది, ఏంటి అనేది ఇంకా అర్థం కాలేదు కానీ నీళ్ళ యొక్క చమత్కారం వల్లే, Bio Chemical Essence Develop ( జీవ రసాయన తత్వం వృద్ధిచెందుతోంది) అని సైంటిస్ట్‌లు ఇప్పుడిప్పుడు ఒప్పుకుంటున్నారు.

"మిషెల్లీ" formation, double layer formation ఇలా రకరకాలైనటువంటి జీవకణాల స్వభావము నీటి వల్లే సంభవము. నీటికి చాలా p eculier characters (విలక్షణ లక్షణాలు)ఉన్నాయి.





వాటి గురించి కొన్ని వందల పేజీలు మీకు సైంటిఫిక్ జర్నల్స్‌లో, దొరుకుతాయి. కానీ అంతకంటే అద్భుతమైనటువంటి రహస్యాలు మనకి మన శరీరంలో లభిస్తాయి. జలతత్వం గురించి మనకొచ్చేటటువంటి అవగాహన పరిణామ క్రమంలో, పదార్థ రచనకు కావలసినటువంటి పరిమాణం మూలాధార చక్రం, స్వాధిష్ఠాన చక్రం మీదే ఆధారపడి ఉంటుంది.

మూలాధార చక్రమును మనము పృథ్వి తత్వము అంటాము. జీవన శక్తికి, జీవించటానికి నీరు కావాలి. ఒక విత్తనం ప్రోది చెందాలంటే నీరు కావాలి. నీరు లేకుండా మీరు విత్తనాల్ని పెంపొందించలేరు. నీరు ఎక్కువైనా ప్రమాదమే, తక్కువైనా ప్రమాదమే. " ***సమత్వం యోగ ఉచ్యతే*** " దీన్ని నిరంతరము మనము ఈ cellular chemistry (కణ రసాయన శాస్త్రం)లో balance (సంతులనం) గురించి చాలా మాట్లాడతాము. మనము ఆహారం తినటంలో, శరీరములో రక్త ప్రసరణలో జలతత్వం ఉపయోగిస్తాం. రక్త ప్రవాహంలో పి.హెచ్. అనే ఒక లక్షణం ఉంది. అది మన శరీరంలో మనం జీవించి ఉంటామా, చచ్చిపోతామా అన్నది నిర్ణయిస్తుంది. 7.4 పి.హెచ్. ఉంటే బ్రతికి ఉంటాము. 7.0 ఉంటే కోమాలోకి వెళ్ళిపోతాము. 7.8 లో ఉన్నా చచ్చిపోతాము. అంటే ఎంతలో ఉండాలి ప్లస్ మైనస్ 3 కాదక్కడ. మీరు కనుక chemical angleలో చూసుకుంటే 0.001 అవుతుందది. అంటే వెయ్యో వంతు. " ***సహస్రాక్ష సహస్రపాత్*** ". కరెక్ట్‌గా వెయ్యో వంతు.

పురుషసూక్తంలో, ఈ సృష్టి యొక్క పరిణామ క్రమం గురించి అదే చెబుతాడు. ఒక సహస్రాంశం కనుక తేడా వచ్చిందో నువ్వు ఠప్. మనం అనుకుంటున్నాం అంతే ఇప్పుడు. కానీ మన శరీరంలో

ఉన్నటువంటి రక్త ప్రసరణయొక్క పి.హెచ్ అంత ఖచ్చితంగా వుంటోంది. దీనిని " సమత్వం యోగ ఉచ్యతే " అంటారు. అదే కాదు అలాగ చాలాచోట్ల మనశరీరంలో ఈ సమత్వం మనకి కనిపిస్తూ ఉంటుంది. balance balance.... అద్భుతమైనటువంటి balance. ఆ balanceను పట్టుకోవటానికి కావలసినటువంటి సాధన మనం ఈ మొదటి శిబిరంలో నేర్చుకోబోతున్నాం. అంచేత balance కనుక మీరు చేసుకోవటం నేర్చుకుంటే మందులనవసరం. ఈ బ్యాలన్స్ మందులు చేసేది అంతే. డయాబిటీస్ వచ్చింది. మీ శరీరంలో Insulin కరెక్ట్ ప్రపోర్షన్‌లో ఉండటం లేదు. మందులుదాన్ని make -up చేస్తున్నాయి.

మన శరీరంలో సూక్ష్మ జీవులుతో యుద్ధం చేసేటటువంటి కణాలు తగ్గాయి. *Anti - bodies* ఏం చేస్తాయి? మన బదులు ఆ పనిని అవి చేస్తాయి. కానీ అవే చేయ్యాలా? లేకపోతే మనం ఏదైనా మేజిక్ చేసి చెయ్యొచ్చా - అంటే ఋషులు చెప్పినటువంటిది ఏంటి అంటే శబ్దము ద్వారా సమత్వాన్ని మనం తీసుకురావచ్చు. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

శబ్దము ద్వారా సమత్వాన్ని తీసుకురావచ్చు. ఏ విధమైనటువంటి సమత్వాన్ని? మూలాధారం, స్వాధిష్ఠాన చక్రములలో మూలాధారంలో నాలుగు, స్వాధిష్ఠానంలో ఆరు దళాలు ఉన్నాయి. అంచేత బ్యాలెన్సింగ్ 2:2 నా, 3:3 నా, ఏ నిష్పత్తిలో రావాలి. ఎలా వస్తుంది? క్లీం అనేటటువంటి అక్షర విన్యాసాన్ని, సంస్కృతంలో కనుక మీరు చూసుకుంటే ఆ సమత్వం మీకే బోధపడుతుంది. ' క ' ఇటొక సర్కిల్, ఇటొక సర్కిల్ ' క్లీం ', - 'లా ', 'లా ', ఇటు' లా ', ఇటు ' లా' సమత్వం. కాని ఏంచేస్తోందది. ఒకవైపు ఈం అని పైకి లాగుతోంది.





క్లీం ఎటు వైపు వెళుతోంది? ఎలా వెళుతోంది? అక్కడ కంప్యూటర్స్ మనకి బాగా ఉపయోగపడతాయి. అంచేతనే కంప్యూటర్స్ దిగాయేమో భూమి మీదకు మనకు తెలియదు. కాని కుడిబింబము, ఎడమ బింబము అని రెండు రకాలుగా మీరు coral draw లో ఒక అక్షరాన్ని ప్రతిబింబింపచేయవచ్చు. ఈ అక్షరాన్ని ఇక్కడ సృష్టించుకొని ఇక్కడ ప్రతిబింబింపచేయవచ్చు. ఈ క్లీం అనేది ఇటైనా దిగొచ్చు, అటైనా దిగొచ్చు. క్లీం అనేది సైద్ధాంతికంగా మీకు విశ్లేషణ చేసి చెప్పినా మీరేమంత గందరగోళం పడక్కర్లేదు. ఇవేమి మీరు జ్ఞప్తిలోకి ఉంచుకోనక్కర్లేదు.

రక్తం గడ్డ కట్టడానికి 13 మెట్లు ఉంటాయి. రక రకాలైనటువంటి శరీరంలోని రసాయన పదార్థాలు రక రకాలైనటువంటి పని చేసుకుంటూ, ద్రవంగా ఉన్నటువంటి రక్తాన్ని ప్లాస్టిక్‌గా మార్చి , ప్లాస్టిక్‌గా ఉన్నటువంటి రక్తాన్ని ఒక Anti - biotic coatingగా మార్చేస్తుంది 13 మెట్లలో. అందులో ఒక స్టెప్ మిస్సింగ్ నిజానికి 12 మెట్లే ఉన్నాయి. కానీ చెప్పేదెంత అంటే 13 అని చెప్తాము. అక్కడ కూడా ఆధ్యాత్మిక జగత్తులోఉన్న ఒక రహస్యం ఉంది. కానీ ఏ రహస్యమైనా మీకు ఈ 12 స్టెప్స్‌లో తెలియవు. 13 అని, 12 చెప్తారు. అవి తెలియవు. అవి తెలియకపోవటం వల్ల మీ రక్తం గడ్డకట్టదా? కడుతుంది.

అంచేత ఆ క్లీం అనేటటువంటి దాన్ని ఆధునిక విజ్ఞానపరంగా ఎంత గొప్పదో చెప్పడానికి ప్రయత్నం చేశాను తప్ప మీకివేవీ తెలియకపోయినా ఫరవాలేదు. క్లీం అనేటటువంటి శబ్దము మీకు ఆ సమత్వాన్ని తీసుకు వస్తుంది. ఆ సమత్వం కోసం ప్రయత్నం చేస్తూ ఒక్క 15 ని॥లు మీరు కళ్ళు మూసుకొని కూర్చోండి. క్లీం బీజాన్ని నేను ఉచ్చారణ చేస్తాను, మీరు చెయ్యకండి. మీరెవరూ చేయకండి,

వినండంతే. స్వర మార్పు దాన్ని ఏవిధంగా ఉచ్ఛారణ జరిపినప్పుడు మీ శరీరంలో నవమత్వం వచ్చిందో తెలున్నుంది. మీకు పరిపూర్ణమైనటువంటి ఆరోగ్యంతో ఏ ఒక్క ఇంద్రియముంటే ఆ ఇంద్రియం ఉన్నదని మీకు తెలియదు. పన్ను నొప్పి వస్తే తప్ప పన్ను ఉందని తెలియదు. అలాగే తలనొప్పి వస్తే తప్ప తలుందని తెలియదు కదా! అంచేత ఆ శబ్దోచ్ఛారణ చేస్తున్నప్పుడు మీరు ప్రాక్టికల్ క్లాసెస్‌లో మొట్టమొదట ఏం లక్ష్యంలో ఉండమన్నారు అది తప్ప మిగతావి ఆలోచించుకుంటూ కూర్చోకండి. నవమత్వం గురించి మనం ఆలోచిస్తున్నాము.

క్లీం అనేటటువంటిది మనలో ఉన్నటువంటి పృధ్వీ తత్త్వం. అంటే భౌతిక శరీరం. అది కాకుండా మనలో ఉన్నటువంటి ద్రవం,జలతత్త్వం, జలము కాదు. ప్రవహించే గుణం ఉందే, ఆ గుణాన్ని సమానంచేస్తుంది. మన శరీరంలో ఎంతుండాలో అంతే ఉంచుతుంది. ఎంతుండాలో మీకు తెలియాల్సిన పని లేదు. It can take care of itself. ఇది మీరు మనస్సులో పెట్టుకొని ఈ సమత్వాన్ని, ఈ బీజము ద్వారా లాగటానికి ప్రయత్నం చేయండి.

మధ్య మధ్యలో ఇంకొక రెండు బీజ మంత్రాలను నేను ప్రయోగిస్తాను. అవి ప్రయోగించినప్పుడు మీకే అర్థమవుతాయి ఆ బీజ మంత్రాలు ఏమిటో. కళ్ళు మాత్రం మీరు తెరవద్దు. వీలైనంత వరకు నడుము నిటారుగా పెట్టుకోండి. తరువాత నడుము గురించి పట్టించుకుంటూ కూర్చోకండి. మీరు దేని గురించి పట్టించుకోవాలి.సమత్వంగురించి.మీకుEquilibrium (సంతులన) వచ్చిందా? లేదా? వస్తే అంతకంటే సంతోషమైనటువంటి స్థితి ఉండదు. పరిపూర్ణ ఆరోగ్యమైనటువంటి శరీరం ఉంటే ఎంత నిష్కళంకంగా ,





ఎంత నిర్మాలిన్యంగా, ఎంత హాయిగా మీరు అనుభూతి చెందుతారో ఈ శబ్దము వల్ల ఒకానొక స్థితిలో మీరు ఆ హాయిని అనుభవిస్తారు. ఆ భావన వచ్చినప్పుడు ఆ శబ్దాన్ని పట్టుకోండి . గుర్తుంచుకోండి ఆ శబ్దాన్ని. అంతకంటే మనం చేయగలిగినది ఏదీ లేదు. అర్థమైంది కదా! సిద్ధమేనా?

### *శరీరానికి సూచనలు*

శరీరానికి సూచనలిస్తున్నాం. మనం enter అని కొడతామే కంప్యూటర్‌లో. టైప్ చేసినట్లే, మన మెదడుకి ఆదేశాలిస్తున్నాం. దేని కొరకు నేను ఈ శబ్దాన్ని ఉపయోగించుకుంటున్నానో అంత మాత్రమే నువ్వు చెయ్యి అని. నా స్థూల శరీరంలో ఉన్నటువంటి భౌతిక పరమాణువులు వాటి కలయికతో ఏర్పడినటువంటి అణు సముదాయాలు, కణాలలో ఉన్నటువంటి కేంద్రకాలు, కణాల మధ్యలో ఉన్నటువంటి అనేక జీవన సరళికి ఉపయోగపడేటటువంటి కణాలు, కణాల లోపల ఉన్నటువంటి ద్రవాలు ఏ కణాల బయట ఉన్నటువంటి ద్రవాలలో తేలుతున్నాయి, నా శరీరము కూడా అంతరిక్షంలోని ఓ అద్భుతమైనటువంటి అతి సూక్ష్మమైనటువంటి ద్రవములో తేలుతోంది. నా శరీరము కూడా ఒక కణమే. ఈ కణము లోపల కొన్ని రసాలున్నాయి. ఈ కణము బయట కొన్ని రసాలు ఉన్నాయి." రసోవైసః " అనే ఉపనిషత్ వాక్యము ఈ స్థితిని గురించి చెబుతోంది.

మీరు చాలా జాగ్రత్తగా ఆ మానసిక స్థితిలోకి వెళ్ళడానికి ప్రయత్నం చెయ్యండి. మీ అంతట మీరు ఏమీ ఆలోచించకండి. చెప్పింది వినండంతే. సముద్రంలో మునిగినట్లు మన లోపల అనేక

జీవరసాలున్నాయి. నెత్తురుంది. కళ్ళలో ఉన్నటువంటి నీరు ఉంది. లాలాజలం ఉంది. ఇవంతా మన శరీరం లోపల ఉన్నాయి. శరీరం బైట సముద్ర జలం ఉంది తేమ ఉంది. అంతరిక్ష రసాలు ఉన్నాయి. ఇక్కడ కూర్చున్నటువంటి మీరు ఒక ప్రాణ సముద్రంలో కూర్చుని ఉన్నారు. అది ఒక ఫ్యాక్ట్. దాన్ని మనం ఇంతవరకూ గుర్తించలేదు. ఒక ప్రాణ సముద్రంలో కూర్చుని ఉన్నాం మనం. ప్రతి వ్యక్తి, ప్రతి జీవి, ప్రతి గ్రహము, సంపూర్ణ సృష్టి కూడా ఒక అనంతమైనటువంటి ప్రాణ సముద్రంలో తేలుతోంది.

నెత్తురులో రకరకాల కణాలు ఎలా ప్రవహిస్తున్నాయో, మనము ప్రాణ సముద్రంలో అలాగే ప్రవహిస్తున్నాం. ప్రాణ సముద్రంలో అతి సూక్ష్మ కణాలు మనం. రిలాక్స్‌డ్‌గా సూచనలను పట్టుకోండి. కణాలు లోపలికి కావలసినటువంటి శక్తి ధారలను స్వీకరించి అఖ్ఖర్లేనటువంటి శక్తి ధారలను బైటకి తోసేస్తాయి. అది జరుగుతోంది. ప్రతిరోజు జరిగే ప్రక్రియే అదే. లేకపోతే మన శరీరాలు ఇలాగ ఉండవు. కాని దాన్ని గమనించుకోవటానికి మన శరీరములో ఉన్నటువంటి ఈ సంతులన (బ్యాలన్స్) ఉంచుకోవటానికి ఒక విశేషమైనటువంటి శబ్దంతో, మనం, మన శరీరాన్ని స్పందింపచేస్తున్నాం. శరీరం లోపలికి పంపించి స్పందింపజేస్తున్నాం. బైటకి మీరేమి ఉచ్ఛారణ చేయకండి. వినండంతే. క్లీం, క్లీం ఆ విశాల ప్రాణ సముద్రంలో తేలండి. పూర్తిగా విశ్రాంతి చెందండి. ఈ శబ్దములో లీనమైపొండి.

క్లీం..... క్లీం.....

మన శరీరంలో ఉన్నటువంటివి trillions of కణాలు, సంస్కృతంలో దానిని శంఖము అంటాం. విష్ణువు చేతిలో ఉండే





శంఖము, ఈ సంఖ్య గురించే చెప్తోంది. అవన్నీ కూడా ఈ శబ్దానికి స్పందించి పరిపూర్ణమైనటువంటి బ్యాలెన్స్. బాహ్యంగా, లోపల కూడా (అంతర్‌బహిశ్చ) perfect equilibrium (పరిపూర్ణ సంతులన) పొందుతున్నాయి.

క్లీం క్లీం........

మనస్సుని మూలాధారం దగ్గరికి తీసుకెళ్ళండి. మనస్సును అక్కడే ఉంచుకోండి. ఇంకేం చెయ్యకండి. మీరు మీ యొక్క చేతనత్వాన్ని మూలాధారం దగ్గరకి తీసుకెళ్ళండి. మనస్సుని మూలాధారం దగ్గర ఉంచుకొని ఈ శబ్దము వినండి.

క్లీం క్లీం లం క్లీం లం

మూలాధార చక్రం దగ్గర మనస్సుంచుకోండి.

క్లీం లం క్లీం........

మీ శరీరంలో ఎక్కడైనా భౌతికమైనటువంటి అడ్డంకులున్నా చిన్న చిన్న ఉండల్లాంటివి వస్తే తూజా (హోమియో మందు) వేస్తూ ఉంటాం. దీని బదులు అలాంటివి వుంటే మీ మనస్సు వాటి మీద పెట్టుకొని ఈ శబ్దాన్ని వినండి. మెల్లిగా కరిగిపోతాయి అవి. శరీరంలో ఎక్కడెక్కడ ఉన్నాయో అక్కడక్కడ మీ మనస్సుని ముందు తిప్పుకోండి. అన్నింటి మీద ఒకేసారి మీరు దృష్టి పెట్టఖ్ఖర్లేదు. ఒక్కసారి అనుకోండి. అక్కడ మీ శరీరంలో మోచేయి దగ్గరో కణితి, మెడ దగ్గరో, ఎక్కడో అధిక పెరుగుదల కణుతులు లాంటివి ఏమి ఉన్నా వాటి మీద ఒక్కసారి మనస్సుని తిప్పుకోండి. లం అన్నప్పుడు ఆ ఉండలు లయమవుతున్నాయనుకోండి.

క్లీం లం క్లీం లం...

ఎక్కడ నుంచి ఈ శబ్దము యొక్క ఆవిర్భావమవుతుందో దాన్ని పట్టుకోవటానికి ప్రయత్నం చెయ్యండి.

క్లీం లం, క్లీం లం, క్లీం లం, క్లీం లం................

లక్ష్యాన్ని మరువకండి. జపం చెయ్యటంలేదు. మనం వినటం లేదు. మీరు ఈ నాదము ఎక్కడ నుంచి మీలో నుంచి ఆవిర్భవిస్తోందో వినండి. పూర్తి ప్రయత్నం చేయండి. మనస్సును స్వాధిష్ఠాన చక్రం మీదకి తెచ్చుకోండి.

క్లీం వం, క్లీం వం, క్లీం వం...................

శరీరంలో ఉన్నటువంటి సమస్త రసాల మధ్య సమత్వము

క్లీం వం.

అనంతమైన శూన్యము, అనంతమైనటువంటి రసప్రవాహము, అనంతమైనటువంటి ప్రాణ చేతనత్వంలో మనం తేలియాడుతున్నాము. మనము కూడా మన రక్తంలో ఉన్నటువంటి cells లాగా అంతరిక్షంలో ఉన్నటువంటి ప్రాణ ప్రవాహంలో కణ జీవులమే. మనము ఆ శరీరానికి కణాలలాంటి వారము. ఆ సమత్వం ఈ శబ్దంతో వస్తోంది.

క్లీం వం క్లీం వం క్లీం వం
క్లీం వం క్లీం వం క్లీం వం

క్లీం వం క్లీం వం క్లీం వం

ఇప్పుడిచ్చే సూచనల్ని జాగ్రత్తగా గమనించుకోండి. చెయ్యకండి. చెయ్యమన్నప్పుడు చేద్దురుగాని. క్లీం అంటాను నేను. క్లీం అన్న తరువాత





మూలాధార చక్రం దగ్గర నాలుగు దళాలున్నాయి. ఎడమ వైపు రెండు. కుడివైపు రెండు. లం,లం,లం,లం, నాలుగుసార్లు. దాని తరువాత మళ్ళీ క్లీం. స్వాధిష్ఠానంలో ఆరు దళాలు. ఎడమవైపు మూడు దళాలు. వం,వం,వం. కుడి వైపు మూడు దళాలు వం,వం,వం. అర్థం చేసుకోండి. అంచేత క్లీం, లం,లం,లం,లం,క్లీం.

క్లీం, వం,వం,వం,వం,వం,వం,క్లీం.

ఇది ఒక ప్రక్రియలాగా నిరంతర ఉచ్చారణ చేస్తూ ఉంటాను. మీరు క్రమము తప్పకుండా మీ మనస్సుల్ని అదే పద్ధతిలో తిప్పుకుంటూ ఉంటారు.

"క్లీం" మూలాధారము - లం, లం, లం, లం.

"క్లీం" స్వాధిష్ఠానం - వం, వం, వం, వం, వం, వం

మళ్ళీ క్లీం మూలాధారము -లం, లం, లం, లం.

మళ్ళీ క్లీం స్వాధిష్ఠానం - వం , వం, వం, వం, వం, వం

ఈ పద్ధతి కొంత సేపు చేసుకుంటూ వింటూ మనస్సుని తిప్పుకోండి. మూలాధారము నుంచి మొదలెడతాం మనం.

క్లీం, లం, లం, లం, లం.

క్లీం వం వం వం వం వం వం

క్లీం లం లం లం లం.

క్లీం వం వం వం వం వం వం.

క్లీం లం లం లం లం.

క్లీం వం వం వం వం వం వం.

క్లీం లం లం లం లం.

క్లీం వం వం వం వం వం వం.

క్లీం వం వం వం వం వం వం క్లీం

క్లీం.............

మనస్సుని మూలాధారం దగ్గరకి తీసుకెళ్ళి మీరు కూడా క్లీం అని మనస్సులోనే అనుకోండి. ఒక్కసారి అని ఊరుకోండి. మూలాధారం నుంచి అలా శబ్దం పైకి అనొద్దు, మనస్సులో అనుకోండి.

క్లీం క్లీం క్లీం క్లీం క్లీం క్లీం క్లీం

ఆ క్లీం అనే శబ్దము ఎక్కడ నుంచి వస్తోందో పట్టుకోవడానికి ప్రయత్నం చేయండి. గమనించండి. ఉచ్చారణ చెయ్యఖ్ఖర్లేదు. ఒకసారి అని ఊరుకుని మీలోంచి ఎక్కడ నుంచి ఆ శబ్దము ఆవిర్భవిస్తోంది అని గమనించండి. క్లీం అని అంటున్నాం మనం. మనస్సులో ఉచ్చారణ చేశాం. మీ యొక్క శరీరం లోంచి కాని లోపల నుంచి కానీ, బైట నుంచి కానీ, ఆ శబ్దం ఎక్కడ నుంచి వస్తోందో పట్టుకోండి.

క్లీం.....

ఎవరి సాధన వాళ్ళదే. కళ్ళు మూసుకుని పట్టుకోండి. తీవ్రత తెచ్చుకోండి. ఇక్కడ తెచ్చుకోలేకపోతే ఇంటి దగ్గర ఏం తెచ్చుకుంటారు. తీవ్రమైనటువంటి ప్రయత్నం చెయ్యండి పట్టుకోవటానికి. effort. మీరు నిద్రపోతూ కూర్చోవటం కాదు. పట్టుకోండి సౌండ్ ఎక్కడినుంచి వస్తోందో. active, dynamic meditation సక్రియ ధ్యానం.





క్లీం.......

ఈ శబ్దము తప్ప మరి ఏదన్నా వినిపించిందంటే మీ మనస్సు డైవర్ట్ అయినట్టే. ఇది తప్ప ఏం వినిపించకూడదు.

క్లీం..... క్లీం.....

అలాగ ఎప్పుడు మనస్సు చలిస్తే అప్పుడు ఉచ్చారణ చేసుకోండి. కాని ఎంత తక్కువ ఉచ్చారణ చేసి ఎక్కువ మనస్సు ద్వారా దాన్ని పట్టుకోవడానికి ప్రయత్నం చేస్తే అంత మంచిది. మంత్రోచ్చారణ కాదు మీకు కావలసింది. ఆ మంత్ర శబ్దము, ఈ శరీరం నుంచి ఎక్కడ నుంచి వస్తోంది ముందది గమనించండి. ఒకసారి ఉచ్చారణ చేసుకోండి లేకపోతే ఒక ఐదుసార్లు అనుకోండి.

క్లీం క్లీం క్లీం క్లీం క్లీం....

ఎక్కడ నుంచి వచ్చింది ఆ శబ్దం పట్టుకోండి. దాన్ని హాయిగా గా effort చెయ్యమన్నాను కాని తలనొప్పి తెచ్చుకోమనట్లే.

క్లీం...........

మనస్సుని చెదరనివ్వకండి. ఒక పది నిమిషాలు ఇక మాట్లాడను నేను. మీ మనస్సుని ఎటూ వెళ్ళనివ్వకండి. మనస్సు చెదురుతుంటే క్లీం అనుకోండంతే. చెదరనివ్వకండి మనస్సుని పది నిమిషాలు. మనస్సును శబ్దము మీద కేంద్రీకరించండి.

క్లీం..........

మీరు లక్ష్యాన్ని మరచిపోయి ఎక్కడికో వెళ్ళిపోతే ఎలా? ఏ ప్రయోగం చేస్తున్నామో మనస్సక్కడే ఉండాలి. ఎక్కడో భూమంతా చుట్టొస్తే ఏం లాభం మీకు.

క్లీం..........

అగాధమైనటువంటి సముద్రాన్నుంచి నీటి బుడగ మెల్లిమెల్లిగా పైకి ఎలా వచ్చి బద్దలు అవుతుందో చేతనత్వ రససాగరంలోంచి ఈ శబ్ద తరంగాలు బుడగలాగా అయ్యి పైకొచ్చి ' క్లీం ' అనే శబ్దంతో బద్దలౌతున్నాయి . ఆ ఉదాహరణ గుర్తు చేసుకుంటూ ఆ నీటి బుడగల్ని చూసుకుంటూ పైకి రండి.

క్లీం........ క్లీం.......... క్లీం........

మనస్సుని ఎటూ పోనివ్వకండి.

**మన లక్ష్యము :-** ప్రయోగంలో క్లీం అనే శబ్దాన్ని వింటాం. వింటానికి ప్రయత్నం చెయ్యండంతే. చేతనత్వ సాగరంలో ఆ తరంగాలు, అనాహతనాదంగా వాటంత అవే ఉద్భవిస్తూ ఉంటాయి. మీరు వాటిని పట్టుకోలేకపోతే ఒక్కసారి మనస్సులో క్లీం అనుకోండి. దాన్ని వింటానికి ప్రయత్నం చెయ్యండి. క్లీం..... క్లీం............





# రుద్ర గ్రంథి లక్షణాలు

తెలియని వాళ్ళు ఇదంతా చేయటం మొదలెడితే ఇంక చికాకుల్లో పడతారు. అందుచేత ఈ క్యాసెట్ మీరు వింటూ వుండండి. విని చెప్పినట్లు చెయ్యండి. సాధన ఇంకా ఎక్కువ చెయ్యాలి మీరు. ఇది సరిపోదు. కాని ఎందుకు సరిపోతుంది అంటే మీరేమీ చెయ్యలేదు. నేను ఉచ్చారణ చేసిందంతా మీరు కూడా లోపల ఉచ్చారణ చేసుకుని ఇంత తీవ్రంగాను సాధన చేస్తారు కాబట్టి క్యాసెట్ పెట్టుకునే చెయ్యండి. మొదట్లో బాగా అలవాటు అయ్యేంత వరకు మీరు చెయ్యాలని ఏమీ లేదు. క్లీం, లం, వం, ఈ మూడింటిని మనము ఉపయోగించు కుంటున్నాము.

క్లీం అనేది మనకు త్రి గ్రంధి భేదనలో ఉపయోగపడుతుంది. రుద్ర గ్రంధి అనేది శరీరంలో లేదు. ఇటీజ్ ఎ కాంప్లెక్స్. ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్ , సుపీరియారిటి కాంప్లెక్స్ అని రెండు పదాలు వాడు తుంటాము మనము. హీన భావన - లేకపోతే నేను చాలా గొప్పవాణ్ణి అనేటటువంటి భావన - హిందిలో దానిని 'కుంఠా' అనే వాళ్ళము. మరి తెలుగులో ఏమి అంటామో నాకు తెలీదు. హీన భావన అనేస్తే సరిపోతుందేమో ! అర్థం అయిందా. అంటే సైకలాజికల్‌గా మనం ఫీల్ అవుతాము. వాడెవడో చాలా గొప్పవాడు.ఇంక వాడి ముందు నేనేమి మాట్లాడేది. అది హీనత్వం.

సుపీరియారిటి చాలా ఎక్కువ ఉండవచ్చు. వాళ్ళకేం వచ్చు. ఇదో కాంప్లెక్స్. ఇది రుద్ర గ్రంధి. " రోర యతీతి రుద్రః " ఏడ్చేవాడు రుద్రుడు. కొన్ని మాటలు మనకి అర్థం తెలియకపోవుట వలన, మనం

ఈజీగా వాడేస్తాము. రుద్ర అంటే శివుడు అని కాదు అర్థం. రోదించే వాడు అని. ఏడుస్తూ వచ్చాం మనము ఏడుస్తూ వెళ్ళి పోతాము. నిరంతరము ఏడుపే. మనకు 80 మార్కులు వస్తే 85 ఎందుకు రాలేదని ఏడుపు, 90 మార్కులు వస్తే 95 మార్కులు ఎందుకు రాలేదని ఏడుపు, ఉద్యోగం రాకపోతే ఉద్యోగం ఎందుకు రాలేదని ఏడుపు. వెయ్యి రూపాయిల ఉద్యోగం వస్తే 2,000 రూపాయల ఉద్యోగం ఎందుకు రాలేదని ఏడుపు. "రోర యతీతి రుద్రః" అది రుద్ర కాంప్లెక్స్.

అంటే మీరు ఇవాళ చేసినటువంటి సాధన దాన్ని బ్రేక్ చేస్తుంది. అలా బ్రేక్ అయిందాన్ని మళ్ళీ మనం ఏర్పర్చుకోకూడదు. ఖచ్చితంగా ఇవాళ మీరు చేసినటువంటి అరగంట సాధనలో మీలో ఉన్నటువంటి ఆ వీపింగ్ కాంప్లెక్స్ నాకు లేదే అనేటటువంటి కాంప్లెక్స్ గ్యారంటీగా పోతుంది. అది జరగకపోతే దాన్ని బీజ మంత్రం అనం. కాని మళ్ళీ మనం తెచ్చేసుకుంటాము. రామకృష్ణ పరమహంస చెప్పుండేవాడు గంగా నదిలో స్నానం చేశాక పాపాలు మళ్ళీ ఎలా వస్తాయో? ఎలా వస్తాయంటే నువ్వు మట్టి కొట్టుకుపోయినటువంటి తువ్వాలో, ఏదో తీసుకువెళ్ళావు. లుంగీ ఏదో కట్టుకు వెళ్ళావు. నది ఒడ్డున పెట్టుకున్నావు. స్నానం చేశావు. మళ్ళీ బయటకు వచ్చి ఆ లుంగీనే కట్టుకుంటావు. ఆ చీరే కట్టుకుంటావు మళ్ళీ ఆ మాలిన్యాన్ని అంతా మనం తెచ్చేసుకుంటాము. గనుక ఇది అయిపోగానే భగవద్గీత యొక్క ఆరవ అధ్యాయాన్నీ మనం పారాయణ చెయ్యాలి రోజూ. పారాయణ అవగాహన కావాలి అంటే శ్లోకాలు చదువుకోవటమే.

శ్లోకాలు చదువుకుంటే రిజల్ట్స్ రావు. మీరు శ్లోకాలన్నీ అవగాహన చేసుకోండి. ఈ క్లాసులో అవగాహన చేసుకున్న తరువాత, ఆ శ్లోకాలు మళ్ళీ ఒకసారి చదివితే ఐడియా వచ్చేస్తుంది. అందుచేత భగవద్గీత





యొక్క 6వ అధ్యాయం మీకో ఫార్ములా ఇస్తుంది. మీకు ఏ విధమైనటువంటి మాలిన్యం అంటుకోకుండా, జీవితంలో ఏ విధమైనటువంటి కష్టాలు రాకుండా, జీవితంలో ఏ విధమైనటువంటి బాధలు లేకుండా ఒకే ఒక ఫార్ములా మీకు ఇస్తుంది మీ బాధ్యతలు మీరు నిర్వర్తించండి. కోరికలు కోరుకోకండి. ప్రొద్దుట మనం చదువుకున్నటువంటి రెండు శ్లోకాల అంతరార్థం అది.

*" అనాశ్రితః కర్మఫలం కార్యం కర్మ కరోతి యః ।*
*న సన్న్యా సీ చయోగీ చ న నిరగ్ని ర్నచా క్రియః ॥" (భ॥ గీ॥ 6 - 1)*

అర్థం :- శ్రీ భగవానువాచః కర్మ ఫలాపేక్ష లేకుండా కర్తవ్యాలను ఆచరించే వాడే నిజమైన సన్యాసి, యోగి అవుతాడు. అంతే కాని అగ్ని హోత్రాది కర్మలు మానివేసినంత మాత్రాన కాడు.

కర్మ ఫలాన్ని ఆశ్రయించకుండా ఎవడైతే కర్మ చేస్తాడో వాడే నిజమైనటువంటి యోగి. వాడే నిజమైనటువంటి సన్యాసి.

*" యం సన్న్యాస మితి ప్రాహుః యోగం తం విద్ధి పాణ్డవ ।*
*నహ్యసన్న్యస్త సంకల్పో యోగీ భవతి కశ్చన ॥ " (భ॥ గీ ॥ 6 - 2)*

అర్థం:- సంకల్పాలను వదిలి వేయకుండా ఎవడూ యోగి కాలేడు. అందుచేత ఏది అవుతే మన సాంఖ్య యోగమో, మన భగవద్గీత మన ప్రాచీన మునులు సన్యాసం అన్నారో, అదే యోగము కూడా. కాని సన్యాసము - యోగము అన్న రెండు పదాలకు సంకల్పరహితుడు అవ్వాలి తప్ప సంకల్పరహితుడు అవకుండా వాడు యోగి కాలేడు

అని ప్రొద్దున్న చదువుకున్నాము మనము. తరువాత మూడవ శ్లోకానికి వెళదాము.

*ఆరు రుక్షో ర్మునేర్యోగం కర్మకారణముచ్యతే ।*
*యోగారూఢస్య తస్యైవ శమః కారణ ముచ్యతే ॥ (భ॥గీ॥ 6 -3)*

అర్థం:- యోగమును పొందకోరిన మునికి కర్మ సాధన మరియు దానిని బాగుగా సాధించినట్లైతే మునికి కర్మ నివృత్తి సాధనమనియు చెప్పబడినది.

## శ్రీ కృష్ణుడు చెప్పిన సూత్రం

యోగి అవ్వాలి - యోగ సాధన చెయ్యాలి అని కోరుకునేవాడికి ఆ జగద్గురువు అయినటువంటి శ్రీకృష్ణుడు చెప్పేటటువంటి ఫార్ములా - నువ్వు పనులు ఎంత ఎక్కువ చెయ్యగలుగుతావో అంత ఎక్కువ చెయ్యి. ఆరు రుక్షో ర్మునేర్యోగం కర్మకారణ ముచ్యతే. ఆరు రుక్షం అంటే ఎక్కటం. అనే మీరు యోగ సాధనలో మెట్లు ఎక్కాలి అంటే మీరు పనిని వదిలెయ్యటం కాదు. పనిని ఎంత ఎక్కువ చెయ్యగలిగితే అంత ఎక్కువ చెయ్యాలి. విద్యార్థులు అయితే ఇంకా ఎక్కువ చదవాలి. తల్లి దండ్రులు అయితే ఇంకా ఎక్కువ బాధ్యతలు స్వీకరించాలి. ఉద్యోగస్తుడైతే ఉద్యోగంలో ఉన్నటువంటి బాధ్యతలు ఎక్కువ స్వీకరించాలి. బాధ్యతలు ఎక్కువ స్వీకరించకుండా ఎవరూ యోగంలో నిష్ణాతులు కారు. అందుకే గురువులు అందరూ ఏం చేస్తారు? అనేకమంది శిష్యుల బాధ్యతలు స్వీకరిస్తారు.

ఏ బాధ్యతలు స్వీకరిస్తారు. నాకు తలతనొప్పిగా ఉంది మాస్టారూ. నాకు కడుపునొప్పిగా ఉంది మాస్టారూ, నేను ఆలోచించలేకపోతున్నాను మాస్టారూ, నాకు ఉద్యోగం లేదు మాస్టారూ,పరీక్షల్లో మార్కులు వేయించండి మాస్టారు. ఇదంతా ఏమిటి? భౌతికమైనటువంటి బాధ్యతలేగా. మీరున్న బాధ్యతల్ని వదిలేసి మేము యోగ సాధన చేస్తున్నాం అంటే కుదరదు. క్లీం సాధన చేస్తున్నప్పుడు లం,వం అంటున్నాము గనుక మేము ఇంట్లో పనులు చెయ్యము, మేము ఇంట్లో బాధ్యతలు స్వీకరించము, మేము స్వీకరించటం కుదరదు అంటే ఎట్లా?





## యోగి ప్రవర్తన ఎలా ఉంటుంది?

"ఆరు రక్షోర్మునేర్యోగం కర్మకారణ ముచ్యతే" - యాక్టివిటీ. మీరు ఎంత యాక్టివ్‌గా ఉంటారు అన్నది ప్రూఫ్. ఇంట్లో బాధ్యతలు తీసుకోవాలి. కుటుంబ బాధ్యతలు తీసుకోవాలి. స్నేహితుల బాధ్యతలు తీసుకోవాలి. ఎంతమంది బాధ్యతలు మీరు రాత్రి మరియు పగలు స్వీకరిస్తారో అంత మంచిది. బజారుకు వెళ్తున్నారు ఏదైనా కావాలని చెప్తారేమో అని చెప్పకుండా వెళ్ళి పోతుంటారు చాలా మంది. యోగి అలా చెయ్యడు. పక్కింటి వాళ్ళను కూడా అడుగుతాడు. నిజంగా అడగకండి చాలా పనులు చెప్తారుమీకు. ఒక ఉదాహరణ చెప్పాను అంతే. (వల్లిపర్స్ - మాష్టారు హాస్యంగా అన్నారు. కామన్‌సెన్స్ ఉపయోగించి ఎంత ఎక్కువ బాధ్యతలు స్వీకరించగలరో అంత తీసుకోండి.)

అంటే ఏమిటి? ఆ యోగ సాధనలో ఎంత బాధ్యతలు మీరు స్వీకరించగలుగుతే అంత బాధ్యతలు స్వీకరించండి.

" యోగారూఢస్య తస్యైవ శమః కారణముచ్యతే ". మీరు యోగారూఢులై పోయారనుకోండి ఎన్ని బాధ్యతలు స్వీకరించినా కూడా, మీరు బాధ్యతలు స్వీకరించారు అని తెలీదు. అది అలవోకగా, తేలికగా చేయగల్గుతారు. మొత్తము ప్రపంచము యొక్క బాధ్యతను యోగి స్వీకరిస్తాడు. గురువులు ఎందుకు స్వీకరించగలుగుతారు, అంటే అది అంత సులభం అయిపోతుంది వాళ్ళకి. కూరగాయలు తీసుకువచ్చి ఎంత త్యాగము చేశామో అంటారు. చాలామంది ఇళ్ళల్లో నేను చూస్తాను అది. వాళ్ళు ఏం చేస్తారు? మార్నింగ్ వాక్ - అప్పుడు వెళ్ళి కూరలు తీసుకొచ్చి ఇంట్లో పడేస్తారు. పడేశాక ఇంట్లో వాళ్ళని రోజంతా

దెప్పిపొడవటమే! నేను కదా మార్నింగ్ వెళ్ళి మీరందరూ నిద్ర పోతుంటే కూరగాయలు తీసుకొచ్చి పెట్టాను , నేను తెచ్చిన కూరగాయలు కదా మీరందరూ తింటున్నారు అని. ఇంక ఆ కూరలు తినాలనిపించదు.

కానీ యోగికి ఆ భావన రాదు. మీరు ప్రయత్నం చేసారా నటన అవుతుంది. దానంతట అదే మీకు ఆ భావన అవగాహనలోకి వస్తుంది.నేను చెయ్యలేదు. నా ద్వారా గురువే చేస్తున్నాడు అనేటటువంటి మాటలు దయచేసి నోటి నుంచి రానీయకండి. నా ద్వారా గురువే చేస్తున్నాడు అంటే నువ్వు ఉన్నావుగా ఇంక మళ్ళీ గురువు ఎక్కడి నుంచి వస్తాడు. ఉంటే గురువే వుండాలి లేకపోతే నువ్వు ఉండాలి. ఇద్దరూ ఒక్క ఒరలో ఉండలేరు.

**నేను పని చేస్తున్నాను అనే భావన మీకు ఉన్నంత వరకు మీ ద్వారా గురువు పని చెయ్యలేడు.** జాగ్రత్తగా అర్థం చేసుకోండి. కబుర్లే అనుకోండి అది. నేను ఆ స్థితికి వెళ్ళాలనుకుంటున్నాను. తప్పులేదు. **కాని ఆ స్థితికి వెళ్ళిపోయాను అనే భ్రమ వస్తే మీకు ప్రమాదం.** అదే భ్రమని మీరు ఇంక అంటిస్తారు. ఆ భ్రమ చాలా తేలిక కూడా. ఎందుచేత మీకు అలా అనిపిస్తుంది నేను చెయ్యటం. లేదులే అని. నువ్వు చెయ్యక ఎవడు చేస్తున్నాడు. మరి గురువు నా ద్వారా చేస్తున్నాడని నాకు ఎప్పుడు తెలుస్తుందీ? పురిటి నొప్పుల కథ చెప్పాను కదా.

మొదటి సారి పురిటి కొచ్చింది, అమ్మాయి వాళ్ళమ్మతో ఏం చెప్పిందట "అమ్మా నాకు పురిటి నొప్పులు వస్తే నన్ను నిద్ర లేపు." హాస్పిటల్‌కి వెళ్ళాలి అని. నేను లేపఖ్ఖర్లేదు నువ్వే నన్ను లేపుతావు అంది తల్లి. అంచేత గురువు మన ద్వారా పని చేస్తున్నాడా లేదా.





గురువు యొక్క సామర్థ్యము, గురువు యొక్క ఆ లీలలు, గురువు యొక్క ఆ ఆకర్షణ, గురువు యొక్క ఆ వ్యవహార సరళి మీలో ప్రతిబింబిస్తే గురువే చేస్తున్నాడు. ప్రతిబింబించిందని మీరు గుర్తించారంటే గంగలో దిగినట్లే. ఆనందించండి. అది వేరే విషయం. అంత వరకు లేని గురువు ఎప్పుడు పడితే అప్పుడు మీ ద్వారా పని చేస్తాడు. చెయ్యకపోవచ్చు మూల పడేసి వుండొచ్చు. గొడుగుని వర్షం పడితే తప్ప వాడం మనం. అందుచేత గొడుగుకి ఉపయోగం లేదనుకుంటే ఎట్లా?గురువు ఎవర్ని ఎప్పుడు ఉపయోగించుకుంటాడో తెలీదు. కాని మీరు మాత్రం ఏం చెయ్యాలి? నిరంతరము కర్మ. అసలు పని లేకుండా అకర్మణ్యంగా ఉండకూడదు. ఏదో ఒక పనిని కల్పించుకోవాలి. మీ బాధ్యతలతో పాటు స్నేహితుల బాధ్యతలు కల్పించుకోవాలి, పూనుకుతిరగాలి. పూనుకు తిరుగుతే వాళ్ళు ఇదంటారు ,అదంటారు తప్పదు. ఫలం ఉన్నటువంటి చెట్లకి రాళ్ళు విసురుతారు. లేకపోతే ఏం వుంది వాళ్ళని ఎవర్నీ పట్టించుకోవద్దు అంటారు. గొడవ వదిలిపోతుంది. కానీ మీరు అడగాలి. అందుచేత

*ఆరు రుక్షోర్ముే నేర్యోగం కర్మ కారణముచ్యతే,*
*యోగారూఢస్య తస్యైవ శమః కారణ ముచ్యతే" (భగీ॥ 6 - 3)*

అర్థం:- ధ్యాన యోగాన్ని సాధించదలచిన మునికి నిష్కామ కర్మ యోగమే మార్గము. యోగ సిద్ధి పొందినవాడికి కర్మ త్యాగమే సాధనం.

యోగా రూఢులై పోయారు. గురువు యొక్క భావనలో, గురువు యొక్క భావ తరంగాలలో లీనమైపోయారు. మీకు ఇంక నివృత్తి లేదు. సమయం ఉండదు. మీరు చేస్తున్న కొద్దీ పనులు యొక్క తీవ్రత ఇంకా ఇంకా ఎక్కువే అవుతాయి. పనుల తీవ్రత ఎక్కువౌతుంది అని మీరు బాధపడ్డారో యోగా రూఢులు కాలేరు.

"కర్మ కారణ ముచ్యతే" కర్మ చేస్తూ పోండి. ఇంకా బరువు వచ్చి మీద పడుతూ ఉంటుంది. మనకి ఎలా ఉంటుంది? ముఖ్యంగా విద్యార్థులకి నేనిచ్చే సబ్జక్ట్ నేర్చుకోరు. ఇంపార్టెంట్ ప్రశ్నేనా? ఇంపార్టెంట్ ప్రశ్న అయితే ఈ సంవత్సరం వస్తుందా.' కారణ ముచ్యతే' - అంటే విద్యార్థుల యొక్క బాధ్యత ఏమౌతుంది. సబ్జెక్ట్ నేర్చుకోవాలి. మనం ఎంత సబ్జక్ట్ నేర్చుకుంటున్నాము. అందుకని మీకు చెప్పేది అది. మీరు ఇప్పుడు ఇక్కడ శిబిరంలో కూర్చొని ఇంకో పని ఏమీ లేనప్పుడు గాయత్రీ మహా విజ్ఞాన్ మూడు పుస్తకాలు ఎందుకు మథించరు? మథించాల్సిందే అది. "కర్మ కారణ ముచ్యతే" . చేయాలి అనుకుంటున్నాము కనుక చేస్తాము.

## యోగా రూఢుని చేతనత్వం

మెల్లి మెల్లిగా కాల క్రమేణా బాధ్యతలు పెరుగుతూ పోతాయి. పెరుగుతూ పోయినప్పుడు " శమః కారణ ముచ్యతే" అంత బాధ్యతలలో కూడా మీరు నిర్లిప్తంగా ఉండగల్గితే బాధ్యతలు స్వీకరిస్తాము, బాధ్యతలు కూడా నేరవేరుస్తాము కాని నా ద్వారా గురువు చేశాడనేటటువంటి మాట కూడా నోట్లోంచి రాదు. ఎందుచేత అంటే నీవు ఉండవు. బాహ్య ప్రపంచానికి నీ శరీరం కనిపిస్తు ఉంటుంది. కాని నిజంగా వీడు ఉండడు."అల్లా మాలిక్ " అనే శిరిడీ సాయికి, నేను"అల్లా మాలిక్ " అనటంలో చాలా తేడా ఉంది. శిరిడీ సాయికి వాక్ శక్తి ఉంది కనుక, మానవ శరీర ధారి కనుక ఆ మాట అంటాడు. కాని ఇంకా ఏమంటాడు ఈ ద్వారక మాయి లో ఐదు అడుగుల శరీరమే శిరిడీ సాయి అనుకుంటే మీ అంత పరమ మూర్ఖులు లేరు అని కూడా చెబుతాడు చాలా సార్లు. ఆ చేతనత్వం వేరు. అది యోగారూఢుని యొక్క చేతనత్వం. " శమః కారణ ముచ్యతే " వాడు యోగారూఢుడు





అని మనకి ఎలా నిర్ధారణ అవుతుంది? వాడు అయ్యాడో, కాలేదో కాదు. **నేను అయ్యానో లేదో అది ముఖ్యం.** అది గుర్తుంచుకోండి మీరు. మీ కోనం సాధనలు చేనుకుంటున్నారు ఇంకెవరో, ఏమనుకుంటారో అని కాదు. అందుచేత మీరు యోగా రూఢులు అయ్యారా లేరా అన్నది బాధ్యతలలో మీరు మునిగిపోయినా మీ నెత్తి మీద ఎలాంటి పరిస్థితులు వచ్చిపడినా, రాళ్ళని కురిపించినా, పువ్వులు కురిసినా, మీరు శ్రమ అనుకోకూడదు. "శమః కారణ ముచ్యతే " శాంతి శాంతి శాంతిః ఏ బాధా ఉండదు. కాని నాకు ఆ బాధ లేదని నీవు గమనించావనుకో మళ్ళీ నీవు ఉన్నట్లే.

అప్పుడు "కర్మ కారణ ముచ్యతే" ఓ. కే ఇంకా నేను ఆ స్థితికి ఎదగలేకపోయాను...... ఏమైందిట స్వీకరించు. ఆ పనులను, బాధ్యతలు స్వీకరించు. ***కాని స్వీకరించే ముందు మన అర్హత చూచుకోవాలి ఆ బాధ్యత ఎత్తగలనా అని.*** దాన్ని గమనించుకోండి. లేదు గురువే అంతా చూచుకుంటాడు అనే దమ్ము ఉంటే మరి ఇంకా అంతా గురువే. నీకావల్సినా సరే, నీకు అక్కర్లేక పోయినా సరే, ప్రాణాలు పోయినా సరే, ప్రాణాలు ఉన్నా సరే. ఆ స్థితికి మనము ఇప్పుడే రాలేము. ఆ పరిస్థితికి ఒప్పుకోకండి మీరు. వివేకం - మీరు ఎంత బరువుని మోయగలరో చూచుకోండి.

మీరు అనుకున్న దానికంటే ఒక్క అడుగు ముందుకు వెళ్ళండి ఏమీ ఫరవాలేదు. రెండో అడుగు మాత్రం ముందుకు వెళ్ళకండి. ఒక అడుగు ఇంకా వెనకాతల ఉంటే మనము గబుక్కున అడుగు వెనక్కి తీసేస్తే వెనక్కి రాగలుగుతాము. రెండో అడుగు వేశారో ఇరుక్కుపోతారు. ఆ కామన్ సెన్స్ ఉంచుకుంటూ-

*యదా హి నేన్ద్రియార్థేషు న కర్మ స్వనుషజ్జతే।*
*సర్వ సంకల్ప సన్న్యాసీ యోగా రూఢస్త దోచ్యతే॥ (భగీ ॥ 6 - 4)*

అర్థం:- ఇంద్రియ విషయాల మీద కానీ. కర్మల మీద కానీ ఆసక్తి లేకుండా సంకల్పాలన్నీ విడిచి పెట్టినవాడిని యోగారూఢుడంటారు.

పని చేయమంటాడు, చేస్తున్నాను అనుకోకు అంటాడు, ఎలా? మనం అలాంటి పనులు చాలా చేస్తాం. సైకిల్ త్రొక్కుతున్నాము. సడన్ బ్రేక్ వేయకపోతే మీరు సైకిల్ త్రొక్కినట్టు తెలీదు. అన్నం అరుగుతుంది. కడుపు నొప్పి రాకపోతే మీరు అన్నం హరాయించుకుంటున్న సంగతి తెలీదు.

నెత్తురు ప్రవహిస్తుంది సుమారు 6 వేల మైళ్ళు. ఒక్కసారి ఉఫ్ ఉఫ్ అంటే 6 వేల మైళ్ళు నెత్తురు మీ శరీరంలో ప్రవహిస్తుందని మీకు తెలుసా! పుట్టిందగ్గర నుంచి శరీరం వదిలే వరకు ఈ 6 వేల మైళ్ళ ప్రవాహాలు నిమిషానికి 72 సార్లు జరుగుతూ ఉండాల్సిందే. ఈ కర్మ మీకు అనుభూతిలో ఉందా? లేదు కదా! అలాగే అన్నీ జరుగు తున్నాయి. ఇది ఎంత సులభంగా చేసుకోగలుగుతున్నారు. ఊపిరి పీల్చడానికి ఏమి శ్రమ పడుతున్నారు. అంటే జలుబు చేయలేదు అనుకుందాము. జలుబు ఉంటే బాధ పడొచ్చు అది వేరే విషయం.

దానికి కారణం ఉంది మళ్ళా. జలుబు చేయకపోతే మీరు ఊపిరి పీలుస్తూనే ఉన్నారుగా శ్రమ లేకుండా. కాని నిరంతరం మీరు ఊపిరి పీలుస్తూనే ఉన్నారు. నిరంతరం రక్త ప్రసరణ జరుగుతూనే ఉంది. నిరంతరం అరుగుదల జరుగుతూనే ఉంది. నిరంతరం మీరు పని చేస్తూనే ఉన్నారు బాహ్య జగత్తులో . ఏ క్షణంలో మీరు బాహ్య జగత్తులో పని చేయటం లేదో ఆ క్షణం నుంచి మీకు భగవంతునితో ఉన్న సంబంధం తెగిపోయినట్లే. ఈ కాలంలో కలియుగమని దీనిని





ఎందుకంటామంటే పని చెయ్యకుండా డబ్బు పుచ్చుకోవటం, పని చెయ్యకుండా ఎగ్గొట్ట గలగడం చాలా గొప్ప అనుకుంటున్నాం. కానీ **ఏ ఏ క్షణాలలో మీరు కర్మ నుంచి దూరం అవుతారో, బాధ్యతల నుంచి దూరం అవుతారో మీకు భగవంతునితో సంబంధం తెగిపోయినట్లే.**

## ధ్యానం యొక్క లక్ష్యం గుర్తుందా?

ధ్యానం చేస్తున్నాం అంటారు. ధ్యానం యొక్క ఉద్దేశాన్ని సరిగా పట్టుకోకపోతే అది కూడా బాధ్యతల నుంచి దూరం అయినట్లే జాగ్రత్త. ఎందుచేత? రావణుడు కూడా గొప్ప తపస్వే. కాని రావణాసురుడు అంటున్నాం. ఏ ఋషికి తీసిపోతాడు సాధనలో? ఏ మెడిటేటర్ కంటే రావణాసురుడు తక్కువ? ఆ మాటకొస్తే ఏ రాక్షసుడు తక్కువ తపస్సులో. ప్రతి రాక్షసుడు తపస్సు చేసినవాడే. మనకంటే ఇంకా తపస్సంటే ఏమిటో తెలీదుగాని వాళ్ళందరూ తపస్సు చేసినవాళ్ళే. అంచేత తపస్సు కాదు అక్కడ ముఖ్యం. తపస్సు నువ్వు ఏ దృష్టితో చేస్తున్నావు అన్నది ముఖ్యం. నా కోరికలు తీరడానికి అని నువ్వు ఏ పని చేసినా రాక్షసుడివే. నా భార్య కోసం చేస్తున్నాను, నా పిల్లల కోసం చేస్తున్నాను, నా మార్కుల కోసం చేస్తున్నాను అని చేసినా తప్పే. అది వద్దు అంటున్నాడు.

*సర్వ సంకల్ప సన్న్యాసీ యోగారూఢ స్త దోచ్యతే!! " (భ॥ గీ॥ 6 - 4 )*

ఆ సైకలాజికల్ మేకప్ మీకు అర్థం అయిపోవాలి. మరి ఆ విధంగా జీవించగలిగితే కోరికలు ఉండకూడదు, పనులు జరగాలి. అన్నం హరాయించుకోవాలని కోరిక కోరి ఇదిగో ఈ ముద్ద బాగా అరగాలి అని ఎవరన్నా కోరుకొని అన్నం తింటున్నారా? నాకు

తెలిసున్నంత వరకు మనం మొదలు పెట్టాలి ఆ సాధన. అలా చేయక పోయినా ప్రతి వాడికి ఆహారం అరుగుతోందిగా? మరి హరాయించుకోవాలని సంకల్పం లేకుండా అది జరుగుతున్నప్పుడు, రక్తప్రసరణ జరగాలి అనుకోకుండా రక్తప్రసరణ జరిగినప్పుడు, వినాలి అనుకోకుండా వినగలిగినప్పుడు, చూడాలి అనుకోకుండా చూడగలిగినప్పుడు, చెయ్యాలి అనుకోకుండా ఎందుకు చెయ్యలేరు మీరు? సింపుల్ లాజిక్.

### *పోగొట్టుకోవలసింది ఏమిటి?*

మీరు అడ్డుపుల్ల వేసుకున్నారక్కడ ఎప్పుడో దానికి. అడ్డుపుల్ల వేసుకున్నామా క్లీం బీజ సాధనలో. పతంజలి యోగ సూత్రాలలో కూడా ఇది చాలా కష్టం అంటాడు. పోగొట్టుకోమంటాడు దాన్ని. ఏది? **నేను చేస్తున్నాను అనేటటువంటి భావన**. పండితులు కూడా పోగొట్టుకోలేరు. కానీ పండితులు కాని వారు మాత్రం చాలా సులభంగా పోగొట్టుకోగలరు. అది రాయలేదు పతంజలి. నేను చెప్తున్నాను అనుకుంటే ఆ పాండిత్యం అడ్డు తగులుతుంది. ఆ భావన అర్థం చేసుకోండి. మీరు వంట చేస్తున్నారు - సరిగ్గా చేయండి. వంట నేను యోగ స్థితిలో చేస్తున్నాను అనుకుంటూ ఉప్పు అనుకొని పంచదార వేసేశాను అంటే కుదరదు. యోగారూఢుడు ఏది చేసినా ఎప్పుడూ చాలా సరిగ్గా ఉంటుంది జాగ్రత్త. బాధ్యతలు మీరు అందరివీ స్వీకరించి ఒకదానికొకటి చేస్తే కొంపలంటుకుపోతాయి. మీ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించడమే కాకుండా అందరి బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తూ ***వాటంతట అవి జరుగుతున్నాయి అని గుర్తుంచుకోండి***. మళ్ళీ మళ్ళీ ఆ భావనను అర్థం చేసుకోండి.





*యదా హి నేంద్రియార్థేషు న కర్మ స్వనుషజ్జతే " (భ॥ గీ॥ 6 - 4)*

**అర్థం:-ఎవడు శబ్దాది విషయములందు, కర్మలయందు, ఆసక్తి నుంచడో-**

***విద్యార్థి చదవాలి కనుక చదువుతాడు. గంటల కొద్దీ చదువుతాడు. విషయం అవగాహన చేసుకోవటానికి చదువుతాడు. పరీక్షల్లో ఈ ప్రశ్న వస్తుంది కనుక చదువుతాడు. చదువుతూ ఉంటాడు. వాడి పని చదువుతూ ఉండటమే. ఆ పని చేయకుండా నీవు మెడిటేషన్ చేసాను, జపం చేసాను, ఫలానాది చేసాను అంటే అది తప్పు. బాధ్యతలన్నీ చేసుకుంటూ మిగతా సమయాలలో ఇది చేసుకుంటే అది కరెక్ట్.***

### *యోగికి, మనకి ఉన్న తేడా*

భగవద్గీత యొక్క 6వ అధ్యాయము అసలు చాలామంది చదవరు. చదివి ఉంటే భారతీయ జాతి చరిత్ర ఇలా ఉండేది కాదు. స్పష్టంగా చెబుతున్నాడు అక్కడ. కళ్ళు చూస్తున్నాయి.నువ్వు ఆపగలుగుతున్నావా? ఆ క్యాలెండర్‌ని చూస్తూ నీతో మాట్లాడుతున్నా క్యాలెండర్ ఉందని తెలుసు నాకు. అక్కడేదో మెరుస్తుంది. కన్ను దాని పని అది నిరంతరమూ చేసుకుంటుంది. దోమ కుట్టింది. దేంట్లోనైనా బాగా లీనమైతే తప్ప ఆ స్పర్శ కూడా తెలుస్తుంది కదా. ఇంకోటి కూడా గుర్తుంచుకోండి. వాడు లీనమైపోయినా శరీరం దాని పని అది చేసుకుంటుంది. నిద్రలో దోమ కుట్టిందని తెలియకపోవచ్చు. కానీ స్పర్శ ఉంటుంది, ఒత్తిగిల్లుతాడు కూడా, కదులుతాడు కూడా. ఇవన్నీ వాటి పని అవి చేసుకుంటున్నాయి కదా. మరి మీ జీవిత విధానంలో

చేసేటటువంటి పనులు ఎందుకు వాటంతట అవే చేయనీయటం లేదు. అదే యోగికి, మనకు తేడా. అంతకంటే ఇంకో మార్గం లేదు. యోగ సాధనలో మీరు మంత్ర జపాలు చెయ్యఖ్ఖర్లేదు. జరుగుతున్నటువంటి పనులను జరగనివ్వండి.

## తప్పు ఎక్కడ జరుగుతోంది మనలో?

చదువుకోవాలి. టైమ్‌టేబుల్ వేసుకుని కూర్చుంటాడు. వెంటనే లేచిపోతాడు. లేచిపోయి ఏంచేస్తాడు? ఏం చెయ్యడు. ఏదో పనుండి లేస్తే సరే. నాలుగు గంటలు చదవాలని కూర్చుంటాడు. లేదా నాలుగు గంటలు మంత్ర జపం చెయ్యాలని కూర్చుంటాడు. కూర్చోగానే తిక్క పుడుతుంది. లేచిపోతాడు. లేచి ఏం చేస్తాడు? ప్రక్కింటి వాళ్ళతో కబుర్లు చెప్పడం కానీ, స్నేహితులతో కబుర్లు చెప్పడం కానీ చేస్తాడు. అంతే కదా!.

ముఖ్యమైన పని ఉంటే నువ్వు చదవమన్నా చదవవు. కానీ మనం చేసేదేంటి తప్పు? చదువుకోవాల్సిన విద్యార్థి చదువుకోవాలి. తల్లిదండ్రులు వారి రకరకాలైనటువంటి బాధ్యతలు స్వీకరించాలి. ఉద్యోగ విషయాలనేటటువంటి బాధ్యతలు ఉంటాయి, వ్యాపారం అనేటటువంటి బాధ్యతలు ఉంటాయి. వ్యక్తిగతమైన బాధ్యతలు ఉంటాయి. ఈ రకరకాలైనటువంటి బాధ్యతలను వదిలేసి మనం చేస్తున్నది ఏమిటి? కనీసం మూడు గంటలు జపం చెయ్యమన్నాను, చెయ్యవు కదా!. ఆరు గంటలు చేసి చూపిస్తాను మాస్టారూ అంటాడు. కూర్చుంటాడు పాపం. వెంటనే కూర్చోగానే లేచిపోవాలనిపిస్తుంది. లేచి వెళ్ళి నువ్వు చేసే ఘనకార్యం ఏమిటి? ఇంద్రియాలు వాటి పని అవి చేస్తున్నాయి కదా. ఏం చేస్తాం? నేను చేయలేకపోతున్నాను మాస్టారూ అని గోల పెడతారు. ఆ గోల పెట్టడం కంటే చెయ్యగలిగేదేదో చెయ్యి,





అంతా నటన అయిపోతే ఎట్లా. ఫార్స్ అయిపోతే ఎట్లా! మనని మనం మోసగించుకోవద్దు! ఆ మోసం శ్రీ కృష్ణుడు ఒప్పుకోడు.

## మీ మోసాన్ని మీరు గుర్తించండి

అందుకే శ్రీ కృష్ణుడు అంటే ఎవరికీ ఇష్టం ఉండదు. కృష్ణ భక్తులు చాలా తక్కువ. కృష్ణ భక్తులమనే పేరుతో వాళ్ళని వాళ్ళు మోసగించు కొనేటటువంటి వాళ్ళు చాలా మంది ఉన్నారు. కృష్ణుడు అలాంటి భజనలు చేయమని ఎప్పుడూ చెప్పలేదని నా నమ్మకం. ఎందుకంటే భగవద్గీత చదువుతాను కదా. ఇలా చెయ్యి అంటున్నాడు. మీ బాధ్యతలను మీరు సక్రమంగా నిర్వర్తిస్తూ మీకు ఎంత సమయం ఉంటుందో మీరు చూసుకోండి. మీరు మీ బాధ్యతలు చేసుకుంటూ పోతుంటే, సమయం అనలేమి ఉండదు. మనం పెంచుకుంటూ పోతుంటాము పనిని, గాభరాపడిపోతాము. చాలా పనులు తొందరగా చెయ్యగలిగేవి చాలా ఆలశ్యంగా చేస్తాము. నిద్ర లేచిన తరువాత కాలేజీకి సిద్ధం కావటానికి 10 నిముషాలు చాలు. అంతకంటే ఎక్కువ సమయం పట్టదు మీరు స్నానం చేసి, గడ్డం గీసుకొని, మిగతా పనులన్నీ చేసుకొని డ్రస్సప్ అయిపోవటానికి.

కానీ చాలా మందికి మూడు గంటల సమయం పడుతుంది. మరి మిగతా రెండు గంటల 50 నిముషాలు ఏం చేసాడుట? ఏం చేసాడంటే - న్యూస్ పేపర్ చూశాడుట, టి.వి. చూశాడుట. ఇలా రకరకాలైనటువంటి అనవసరమైన పనులతో మనల్ని మనం మోసం చేసుకుంటున్నాము. ఆ మోసాన్ని జాగ్రత్తగా పట్టుకోండి మీరు. ఇవేం దరిదాపులలోకి రానివ్వకండి. చేయలేకపోతున్నానూ అంటే ప్యూర్ నటన. ఆ నటనకి స్వస్తి చెప్పండి ఈ శిబిరంలో. చేయలేకపోవటం ఏమిటి?

ఎందుకు చేయలేరు? వచ్చారిక్కడికి, కూర్చున్నారు. మూడు గంటలు జపం చెయ్యమన్నాను. చెయ్యరు. ఏం చేస్తారు? ఎదుటి వాళ్ళలో లోపాలు చూస్తారు. అది వద్దు. ఇక్కడ ఉన్నవాళ్ళు ఈ సాధనకి వచ్చినవాళ్ళు. అది మానుకోండి.

*యదా హి నేంద్రియార్థేషు న కర్మ స్వనుషజ్జతే " (భ॥ గీ॥ 6 - 4)*

## *పరిపూర్ణంగా పని చెయ్యండి*

యోగారూఢుడు అవ్వాలంటే , యోగ స్థితిలో ఉండాలంటే మీరు ఏం చెయ్యక్ఖర్లేదు. జరుగుతున్న దాన్ని పరిపూర్ణంగా చెయ్యటం నేర్చుకోండి. మీరు ఎక్కడ ఉన్నారో అక్కడ సరిగ్గా పని చెయ్యటం నేర్చుకోండి. చాలాసార్లు నేను చెప్తాను కదా! ఆఫీసులో ఉన్నప్పుడేమో రామా! రామా! అంటాడు. ఇంట్లో ఉన్నప్పుడు లేదా రాముడి దగ్గర కూర్చున్నప్పుడు ఫైళ్ళు గుర్తుకు వస్తాయి వాడికి. ఆఫీసులో ఫైల్ పని పూర్తి చేసేసుకొని ఇంటి దగ్గరకి ఆ ఫైల్‌ని మనస్సులోకి తీసుకురాకపోతే, ఇంటి దగ్గర నువ్వు సవ్యంగా పని చేయగలుగుతావు, ఆఫీసులోనూ చేయగలుగు తావు. ఆ భావన ఉంచుకుంటూ-

*ఉద్ధరే దాత్మ నా త్మానం నాత్మాన మవసాదయేత్ ।"*
*ఆత్మైవ హ్యాత్మనో బంధు రాత్మైవ రిపు రాత్మనః ॥" (భ॥ గీ॥ 6-5)*

అర్థం:- తన మనస్సే తనకు బంధువూ, శత్రువూ కూడా. కనుక మానవుడు తనకు తానే ఉద్ధరించుకోవాలి. తన ఆత్మను ఆధోగతి పాలు చేసుకోకూడదు.

## *గురువుగారు చెప్పినట్టుగా పాత్రతను పెంచుకోవాలి*

మరి ఇదంతా ఏ గురువు యొక్క అనుగ్రహంతో జరుగుతుంది. ఏ గురువూ మీకు సహాయపడలేడు జాగ్రత్త. ఎవరు చెప్పినా నమ్మకండి మీరు. *ఇంత వరకు నాకు తెలిసినంత వరకు ఎవరికీ ఏ గురువు*





*సహాయపడలేదు. సహాయపడగలిగేటటువంటి దమ్మే రామకృష్ణ పరమహంసకి ఉంటే ఒక వివేకానందకే ఎందుకు ఇస్తాడు తన శక్తినంతా. అందరికీ ఇవ్వవచ్చు కదా?*

అంత ఆప్యాయత ఆయనలో గనుక ఉంటే విశ్వ కళ్యాణం కోసం నిజంగా ఆయన అంత గాభరాపడిపోయి ఉంటే - ఎవరు ఆయన? రామకృష్ణ పరమహంస. ఒక్క వివేకానందునికే ఎందుకిచ్చాడు. శారదాదేవికి కూడా ఇవ్వాలి. *పాత్రత మీరు పెంచుకోలేకపోతే ఏ గురువూ మీకు ఏమీ చెయ్యలేడు.* పాత్రత మీరు పెంచుకొన్నాక మీరు గురువుని అడుక్కోవక్ఖర్లేదు. మీరు ఏ గురువు కోసం పరిగెత్తుకుంటూ, వెతుక్కుంటూ వెళ్ళక్ఖర్లేదు. నాయనా బాబూ! అని మీ చుట్టూ తిరుగుతూ ఉంటారు గురువులు. వివేకానందుడు వస్తే రామకృష్ణ పరమహంస పని ఏమయ్యిందో తెలుసు కదా. ఇన్నాళ్ళు ఎదురు చూడాలా అని ఏడుస్తాడు. *గురువుని ఏడిపించేటటువంటి శిష్యులు కావాలి. పని చెయ్యకుండా కాదు.* అలా బాగా ఏడిపించగలం మనం. "అలా ఏడిపించేటటువంటి శిష్యులు కాదు. వీడు లేకపోతే నా గతి ఏమవుతుంది! అనే బాధ గురువుకి రావాలి". వివేకానందే వచ్చి ఉండకపోతే రామకృష్ణ పరమహంస గతి ఏమయ్యేదో. ఆలోచించండి కాస్త.

అలాంటి శిష్యులుగా మారాలి. పాత్రత పెంచుకోవాలి. "ఉద్ధరేదాత్మనాత్మానం ". మీకు ఎవ్వరూ సహాయపడరు. అది గుర్తుంచుకోండి. గురువు ఎంతవరకు చెయ్యగలడంటే ఇదిగో ఇది చేసుకోండి. ఇలా సింపుల్ టెక్నిక్స్ ఉన్నాయి అంటాడు. ఏంటా సింపుల్ టెక్నిక్ మొదటిది , అనుకున్నది తక్షణము చేసేయండి. వాయిదా వెయ్యకండి. రెండవదేంటంటే ఎంత అనుకున్నారో అంతకంటే ఒక

ఆకు ఎక్కువ చెయ్యండి. రెండు గంటలు చదువుతాను అనుకున్నారు. రెండు గంటల పదిహేను నిమిషాలు చదవండి. అంతే తప్ప ఒక గంట యాభై తొమ్మిది నిమిషాల 59 సెకండ్‌కి లేవకండి. ఒక సెకండ్ తగ్గించకండి. వీలైతే ఒక సెకండ్ పెంచుకోవడం నేర్చుకోండి. దీనికి ఏ గురువు మీకు సహాయపడలేడు. మిమ్మల్ని మీరు చూసుకోవాల్సిందే.

*ఉద్ధరే దాత్మ నా త్మానం నాత్మాన మవసాదయేత్ ।*
*ఆత్మైవ హ్యాత్మనో బంధు రాత్మైవ రిపు రాత్మనః ॥ (భ॥ గీ॥ 6 - 5)*

అర్థం:- తన మనస్సే తనకు బంధువు, శత్రువు కూడా. కనుక మానవుడు తనను తానే ఉద్ధరించుకోవాలి. తన ఆత్మను అధోగతిపాలు చేయకూడదు.

చెప్పినట్టు గనుక మీ ఆత్మ చెయ్యగలిగితే, మీ మనస్సు చెయ్యగలిగితే అంతకంటే పెద్ద స్నేహితుడు మీకు లేడు. చెయ్యలేకపోతే మీ మనస్సుని మించినటువంటి శత్రువు ఇంకొకడు లేడు. ఇంక ఎక్కడా వెతుక్కోకండి గురువు కోసం, పాత్రతను పెంచుకోండి.





## ఎంతవరకు బాధ్యతలు నిర్వర్తించాలి?

పాత్రత ఎలా పెంచుకోవటం? చెప్పిన సాధనలు చేసుకోవడమే. ఏమి సాధన చేసుకుంటారు. మీకు నచ్చిన సాధనలు చేసుకోండి. అందరు కలిసి ఉన్నప్పుడు అందరూ కలిసి చేసే సాధనలు చేసుకోండి ప్లస్ బాధ్యతను విస్మరించకండి. కాని బాధ్యత అంటే మోహం కాదు జాగ్రత్త. ఆ గీతని మీరు ఏర్పరచుకోవలసిందే. ఏది కరెక్ట్ ఏది తప్పో ఎవడూ చెప్పలేదు. " ఉద్ధరే దాత్మ నా త్మానం " ఎంతవరకు పిల్లలకి చెయ్యాలి. మీరు చెయ్యగలిగినంత అంతే, మీ సామర్థ్యాన్ని బట్టి, మీ స్థోమతను బట్టి.

లేకపోతే మీ పిల్లవాడు డాక్టర్ అయిపోవాలి, మీ పిల్లవాడు ఇంజనీర్ అయిపోవాలి, అని కోరుకుంటారు. అవడు. మీరు అనుకున్నా అవడు. వాడి ప్రారబ్ధ కర్మ వాడ్ని ఎక్కడికి తీసుకు వెళుతుందో అక్కడికి వెళతాడు వాడు. ఎందుకు వాడిని బాధపెట్టడం,వాడిని ఏడిపించటం. ఆ భావన ఏమి జరుగుతుందో అదే జరుగుతుంది. కాని అందువల్ల చదివించటం మానేస్తే ఎలా. మీ బాధ్యతలు ఎలా చెప్పటం, ఏం చెయ్యాలో రక రకాలైనటువంటి ప్రశ్నలు, రకరకాలైనటువంటి ఆన్సర్స్ మీకు మీరే తెలుసుకోవాలి.

*ఉద్ధరే దాత్మ నా త్మానం నాత్మాన మవసాదయేత్ ।*
*ఆత్మైవ హ్యాత్మనో బంధు రాత్మైవ రిపు రాత్మనః ॥ "(భ॥ గీ॥ 6 -5)*

### ఇంద్రియాలకి లొంగకండి

తన్ను తానే ఉద్ధరించుకోవలెను. తన్ను తాను అధోగతిని పొందించు కొనకూడదు. ఇంద్రియాలను జయించినచో తనకు తానే

బంధువు, జయించనిచో తనకి తానే శత్రువు. మీకు బాధగా ఉంటుంది కూర్చోవాలంటే. ఒ.కె. బలవంతంగా కూర్చోండి. పుస్తకం ముందు కూర్చున్నాం. చదవాలనిపించడం లేదు. క్లాస్ బుక్ కావచ్చు, గాయత్రి బుక్ కావచ్చు. మీ ముందు ఏ పుస్తకం ఉంటే అది చదవాలని పించదు. అది సింపుల్ లాజిక్. ఏదైనా అంతే. పెద్ద దూరం వెళ్ళఖ్ఖర్లేదు మీరు. ఏది చదవాలని తీస్తారో అది తప్ప మిగతావన్నీ చదవాలనిపిస్తుంది మీకు. అది చెయ్యకండి మీరు. ఏది చదవాలని తీస్తారో అది పూర్తయ్యే వరకు రెండో పుస్తకం జోలికి వెళ్ళకండి. అది రూల్ మీరు గుర్తుంచు కోవడానికి.

*బన్ధురాత్మా త్మన స్తస్య యే నాత్మై వాత్మనాజితః ।*
*అనాత్మనస్తు శత్రుత్వే వర్తే తాత్మైవ శత్రువత్ ॥ " (భ॥ గీ॥ 6 - 6)*

అర్థం :- మనస్సును స్వాధీనపరచుకున్నవాడికి తన మనస్సే బంధువు. మనస్సుని జయించని వాడికి మనస్సే ప్రబల శత్రువులాగా ప్రవర్తిస్తుంది.

" బంధురాత్మా త్మన స్తస్య యే నాత్మై వాత్మనాజితః ". ఎవడి మనస్సు వాడికి బంధువు. " యే నాత్మై వాత్మనాజితః " ఎవడయితే తనను తాను జయించుకోగలిగాడో.

ఏమి చెయ్యదలుచుకున్నావో దాన్ని చేసెయ్యి. నేను చెయ్యలేక పోతున్నాను మాస్టారూ. మీ **ఆవేదన శుద్ధ అబద్ధం**. కబుర్లు అంతే అది గుర్తుంచుకోండి మీరు. ఆ తీవ్రత గుర్తుంచుకోండి నేను చెప్తున్నప్పుడు. మీ ఆవేదనకు అర్థం లేదు. ఎందుకు అంటే నేను 2 గంటలు చదవాలి అనుకుంటే నేను చదవలేకపోయాను అంటే ఇంక మీ ఆవేదనకు అర్థం ఏమి ఉంది. ఎవరు ఆపారు మిమ్మల్ని? ఎవడూ ఆపటం లేదు. మీ మనస్సే ఎదురు తిరుగుతుంది. ఎదురు తిరిగిన మనస్సుని ఎవరూ ఏమి చెయ్యలేరు.





## *నిన్ను నువ్వు సంస్కరించుకో*

ఏ గురువూ ఏమి చెయ్యలేడు. మిమ్మల్ని మీరు సంస్కరించు కోవలసినదే. ఏది చేసుకుంటే బాగుంటుందో అది చెప్పగలడు. ఏ గురువైనా మీకు అంతవరకు సహాయం చేయగలడు. ఈ విషయాన్ని మీరు చదువుకోండి. ఈ విషయాల్ని మీరు అవగాహన చేసుకోవడానికి ప్రయత్నం చెయ్యండి. యేనాత్మై వాత్మనాజితః. ఎవడైతే తన ఆత్మను తాను గెలుచుకుంటాడో వాడి ఆత్మ బంధువు లాగా ప్రవర్తిస్తుంది.

*" అనాత్మనస్తు శత్రుత్వే వర్తతా త్మైవ శత్రువత్ "*

జయించనిచో నేను చేస్తాను అనుకుని ఒళ్ళు నెప్పిగా ఉంది, కాళ్ళు నొప్పిగా ఉన్నాయి, తలనొప్పిగా ఉందని మానేస్తాడు. తలనొప్పిగా ఉందని నువ్వు మానేశావు. ఒళ్ళు నొప్పిగా ఉందని మానేశావు. ఏం చేశావు? ఏం చేశావని. ఇంకొకనితో కబుర్లు చెప్పావు. ఆ చెప్పే కబుర్ల బదులు మంత్ర జపం చేసుకోవచ్చు కదా. ఆ చెప్పే సోది కబుర్ల బదులు చదువుకోవచ్చు కదా. నాకు ఒంట్లో బాగోలేదు అన్నావు. చదవటం మానేశావు, సాధన మానేశావు చాలా మంచిది. కరెక్టే ఒంట్లో బాగా లేకపోతే మానేయాల్సిందే. మానేసి నువ్వు ఏం చేశావని. ఆ చేసేదేదో ఇదే చెయ్యొచ్చు గదా. అప్పుడు నీ యొక్క మనసే నీకు బంధువు అవుతుంది. అలా చెయ్యలేదు నీ యొక్క మనస్సు నీకు శత్రువు అవుతుంది. మరి ఎవరిది తప్పు ఇక్కడ?

**అడుగులు వేయటం ప్రారంభించు:-** గురువు గారేం చేస్తారు, గురువుగారు ఏమీ చెయ్యలేరు. ముందు ఆ భ్రమ నుంచి మీరు బయటపడండి. గురువు యొక్క ఆశీర్వాదం వల్ల ఏం చెయ్యగలరు? గురువు అంటే మిమ్మల్ని ఉత్సాహపరచగలడు, దిగజారిపోకుండా. ఏం

ఫరవాలేదు. ఇలాగే మేము దిగజారము, మేము కూడా ఇదే దారి వెమ్మట వెళ్లాం. ఇదే కరెక్ట్ పద్ధతి. మీరేమి నిరాశ చెందక్కర్లేదు. ఇలాగే ముందుకు వెళుతూ ఉంటాము,ఒక అడుగు వేస్తూ ఉంటాము. ఒక అడుగు వెనక్కు వేస్తూ ఉంటాము. రెండు అడుగులు ముందుకి వేస్తూ ఉంటాము. మళ్ళీ మూడు అడుగులు వెనక్కి వెళుతూ ఉంటాము, మళ్ళీ నాలుగు అడుగులు ముందుకు వేస్తాము. లైఫ్ సైకిల్‌లో జరిగేది ఇదే. ప్రతి గురువుయొక్క జీవిత చరిత్రలోనూ ఇదే జరుగుతుంది. లేకపోతే వెంకయ్య స్వామికి పన్నెండు ఏళ్ళు ,శిరిడీ సాయికి పదమూడు ఏళ్ళు ఎందుకు పడుతుంది స్థిరత్వం పొందటానికి. 24 గంటలూ ఆ స్థితిలో ఉన్నటువంటి వ్యక్తులను చూసి మనము వాళ్ళకంటే చాలా తొందరగా వెళ్ళిపోవచ్చు.

మీ శరీరంలో ఉన్నటువంటి అవకతవకలు, మీ శరీరంలో ఉన్నటువంటి లోటుపాట్లను పట్టించుకోకండి. పడిపోండి ఏమీ ఫరవాలేదు. తల తిరిగి పడిపోతారు అంతే కదా. సాధన చేస్తూ చచ్చిపోతారు అంతే కదా. నాకు బాగా గుర్తు. ఒక గురువుగారు శిష్య సముదాయముతో బదరీనాథ్ వెళ్ళాడు. ఆ శిష్యుల్లో బాగా డబ్బున్నటువంటి ఒక శిష్యుడికి హార్ట్ ఎటాక్ వచ్చింది. అందుచేత అందరూ అయ్యో పాపం, అయ్యో పాపం అనేవాళ్ళే? లేకపోతే ఎవరూ పట్టించుకునే వాళ్ళే కాదు కదా! అక్కడ గందరగోళంగా ఉంటే ఆఖరికి గురువుగారే దగ్గరికి వెళ్ళారు ఏమయ్యింది అని అడిగారు. అదిగో ఫలానా అన్నారెవరో. అంత అదృష్టం కూడానా వాడికి అన్నారు. ఏంటంత అదృష్టం? బదరీనాథ్ యాత్రకు వెళ్ళి. బదరీనాథ్ వంటి పవిత్ర క్షేత్రంలో చావు రాదు వాడికి. అంత పుణ్యాత్ముడా వాడు అన్నారు. సాధన చేస్తూ శరీరం పడిపోతే అంతకంటే కావలసినది ఏమిటి? సాధన చేస్తూ గనుక





శరీరం పడిపోతే ఖచ్చితంగా రెండవ జన్మలో **అంతకంటే ఎక్కువ సాధన చేసే స్థితికి ఎదగగలుగుతారు.**అంచేత లేనిపోని గందరగోళాలు పెట్టుకోకండి. **కాని సాధన చేస్తూ బాధ్యత వదిలేస్తే ఆ సాధన రాక్షస సాధన అవుతుంది.** ఆ సాధన మీకు ఉపయోగపడదు. స్టూడెంట్స్ చదువుకోండి, డాక్టర్స్ వైద్యం చెయ్యండి, ఎవరెవరికి ఏ బాధ్యతలు ఉన్నాయో ఆ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించిన తర్వాత మాత్రమే యోగ సాధన చెయ్యాలి. మరి మా బాధ్యతలు తీరటం లేదు గదా మాస్టారూ. ఈ భావనలో బాధ్యతలు చెయ్యడానికి - జపం చెయ్యడానికి - తిట్టటానికి ఏమైనా తేడా ఉందా? తిట్టినా సాధనే అది. జపం చేసినా సాధనే. ఎంచేత? మీకు సంకల్పాలేమి లేవు. బాధ్యత ఉంది గనుక చేస్తున్నారు. బాధ్యత లేకపోతే చెయ్యరు.

ఇదే " యోగారూఢ స్థితి " - అది అర్థం చేసుకోండి. మీరు సాధన చేస్తున్నారు. సాధన చెయ్యాలి. అంచేత సాధన మానేస్తారేమో మానేయకండి. సాధన మానేయమని నేను చెప్పటంలేదు. బాధ్యతలకి ఎక్కువ ప్రాముఖ్యతనివ్వండి. **కాని బాధ్యతలకి ఎక్కువ ప్రాముఖ్యతనిస్తూ సాధనకి మీరు సమయాన్ని వెచ్చించలేకపోతే దోషం** మీది. సాధన చెయ్యటానికి టైమ్ లేనటువంటి వ్యక్తి ఎవడూ లేడు. ఆఖరికి అలెగ్జాండర్, నెపోలియన్, జూలియస్ సీజర్ రకరకాలైనటువంటి మిలటరీ జర్నల్స్ వీళ్ళందరికీ కూడా సాధన చెయ్యడానికి టైమ్ ఉన్నప్పుడు, మనకి టైమ్ లేదనుకుంటే మనల్ని మనం మోసగించుకోవడమే. అంచేత టైమ్ లేదనేటటువంటి మాట ఏ సాధకుడు చెప్పలేడు. అలాంటి పరిస్థితి లేదిక్కడ. అంత బిజీగా ఎవడూ లేడు. ఆఖరికి రోజుకి 18,20 గంటలు పనిచేసే జవహర్‌లాల్ నెహ్రూకి కూడా ఒక అరగంట సేపు శీర్షాశనము వేసే టైమ్ ఉండేది. ఇంకా ఏం చేశాడో

చెప్పడుగా! వాళ్ళు చేసే సాధనలు. ఇందిరాగాంధీకి ఆనందమయి మా చెప్పేటటువంటి సాధనలు చేసుకోవడానికి టైమ్ ఉండేది. ఇందిరా, నెహ్రూల కంటే మీరు బిజీ అనుకుంటే నాకు చాలా ఆనందం. అంతటి గొప్పవాళ్ళు నాకు పరిచయమయ్యారు అని. కాని నేను నమ్మను మీరు అంతటివారంటే! అందుచేత దానిని మీరు మీ మనస్సులో ఉంచుకొని

*" బంధురాత్మా త్మన స్తస్య యే నాత్మై వాత్మనాజిత: "*

## గురువులు నాట్యం చేస్తారు

ఎవడు మనస్సుని లొంగదీసుకున్నాడో, ఎవడి మనస్సు వాడి చెప్పు చేతల్లో ఉంటుందో అంతకంటే అద్భుత జీవి ప్రపంచంలో ఉండడు. గురువులు వాడి చుట్టూ డ్యాన్స్ చేస్తారు. ఎందుచేతనంటే వాడేమనుకుంటే అది చేయగలడు. మనస్సు వశంలో లేదు. రావణాసురుడు అయితే మాత్రం గురువులు ఏం చేయగలిగారు? చంపగలిగారు గాని వాడిని. వాడు, రాముడికి పనికి రాలేదు. ఏ ఋషికి పనికి రాలేదు. అందుచేత మనోనిగ్రహం చేత కానటువంటి వాళ్ళు ప్రయత్నం చేయండి. మొత్తం మీద ఆత్మ సంయమన యోగం - ధ్యాన స్థితి - క్లీం సాధన - మీకు చెప్పేటటువంటి విషయం ఒక్కటే.

## నిమిషం కూడా ఖాళీగా ఉండకండి

అనుకున్నది అనుకున్నట్లు చెయ్యండి. ఒక్క నిమిషము ఖాళీగా ఉండకండి. ఒక్క నిమిషము కూడా ఖాళీ టైమ్ ఉండకూడదు. మరి నిద్రో - నిద్రపోకండి. పడిపోండి. నేను చెప్పేది అదే. నేను చేసి చూపించాను కూడా అది. మీరు నిద్రను ఆపకోడానికి ప్రయత్నం చెయ్యకండి. మీరు నిద్రను తప్పించుకోలేరు. ఆ స్థితి వచ్చినప్పుడు





పడుకోండి. అంతవరకు అవసరమైతే ఏదో ఒకటి చేస్తూ ఉండండి. పనికి వచ్చేది చేయండి. మంత్ర జపాలే అని కాదు. బాధ్యతలు ముందు చూడండి. ఆ రోజు బాధ్యతలు మీరు ముందు పూర్తి చేసిన తరువాత మీ ఉద్యోగ ధర్మం కూడా పూర్తి చేసుకున్నాను అని పూర్తి నమ్మకం వచ్చిన తరువాత సాధనకి ప్లానింగ్ వేసుకోండి. మీరు ఆ ప్లానింగ్ ఎలా కావాలన్నది నాతో చర్చించవచ్చు.

*" అనాత్మనస్తు శత్రుత్వే వర్తేతా త్మైవ శత్రువత్ " ( గీత 6 - 6)*

ఎవడి మనస్సు వాడు చెప్పినట్టు వినదో, ఇంక వాడి కంటే దౌర్భాగ్యుడు ప్రపంచంలో ఎవడూ ఉండడు. ఎందుకంటే వాడి మనస్సే వాడికి శత్రువు. ఇంక వేరే శత్రువుని ఎవరూ వెతక్ఖర్లేదు. వాడు నాకు శత్రువు. వీడి వల్ల నా జీవితం పాడైపోయింది అని మీరేమీ అనుకోక్ఖర్లేదు. జీవితము పాడైపోయింది నీ మనస్సు వల్లే. అంతకంటే భయంకర మైనటువంటి శత్రువు మీకు లేడు. జాగ్రత్త! మనస్సు మిత్రుడైతే అద్భుత మైనటువంటి మిత్రుడు. శత్రువైతే అద్భుతమైనటువంటి శత్రువు. రెండూ ఎక్స్ట్రీమ్ ఎన్డ్స్.

*జితాత్మన: ప్రశాంతస్య పరమాత్మా సమాహిత: ।*
*శీతోష్ణ సుఖదు:ఖేషు తథా మానావ మానయో: ॥ (భ॥ గీ॥ 6 - 7)*

అర్థం:- ఆత్మను జయించిన ప్రశాంతచిత్తుడు పరమాత్మ సాక్షాత్కారం నిరంతరం పొందుతూ శీతోష్ణాలు, సుఖదు:ఖాలు, మానావమానాల పట్ల సమ భావం కలిగి ఉంటాడు.

మరి మీ మనస్సును జయించటం ఎలా? చెప్పడమైతే చెప్పేశాను! చేసుకోరా నాయనా అని. గురువు వదలడు. ట్రిక్స్ చెప్తూనే ఉంటాడు. ఏదో ఒకటి నీకు అప్లై అవదా? మనస్సును జయించిన వాడును..... పరమశాంతితో కూడినవాడును అయిన మనుష్యుడు

జితాత్ముడు అవుతాడు. ఆ తర్వాత మీరు జాగ్రత్తగా చూడండి. పరమశాంతి - శాంతి అనలేదు.

### శాంతికీ, పరమశాంతికీ తేడా ఏమిటి?

అక్కడికి తీసుకెళ్ళటానికి క్లీం సాధన యొక్క అంతములో క్లీం అనేటటువంటి శబ్దము ఎక్కడనుంచి వస్తుందో పట్టుకోమన్నాడు. అది పరమశాంతి. ఆ పరమశాంతి నుంచి వస్తుంది.The peace that passeth understanding అన్నాడు క్రీస్తు. అవగాహనకు కూడా అందనటువంటి శాంతి.The peace that passeth understanding. ఆ పరమ శాంతి క్లీం సాధనలో వస్తుంది. ' క్లీం ' అనేటటువంటి శబ్దము వినమన్నా వినండి. వింటూ ఉండండి అంతే. కాని వింటూ పని చేసుకోండి. అంబా అని దూడ అరిచిందిట- అందుకని ధ్యానం చేసుకోలేకపోయానంటారు. కుక్క అరుపు మీద ధ్యానం చెయ్యవయ్యా అన్నాన్నేను. దైవ సాధన ఎలాగోలా ఎగ్గొట్టాలని తప్ప పట్టుదల భావం లేదు. వచ్చిన గొడవ అది. చాలా తేలిక, ఎంత కుదించేశాడంటే - అందుకే జగద్గురువు అయ్యాడు శ్రీ కృష్ణుడు. పరమశాంతి ఆ స్థితి నిరంతరము మీరు ఉండేదే. ఆ స్థితే లేకపోతే మీ ఉనికి లేదు.

పరమశాంతమైనటువంటి ఆ స్థితి కోసం వెంపర్లాడండి. కోటీశ్వరుడు అయిపోండి మీరు. ప్రపంచంలో ఉన్న అన్ని సుఖాలు తెచ్చేసుకోండి. మిమ్మల్ని మాత్రం నిద్ర పోనివ్వను అని అన్నాడనుకోండి. ఒప్పేసుకుంటాం మనం. పిచ్చివాళ్ళం ఒప్పుకున్నాక తెలుస్తుంది ఏమౌతుందో. నిద్ర పోకుండా కోట్లు మీరు ఏమీ చేసుకోలేరు. గ్యారంటీగా మూడవరోజు ఆ కోట్లన్నీ ఇచ్చి నిద్రపోవడానికి ప్రయత్నిస్తారు. చాలామంది కోటీశ్వరుల పరిస్థితి అంతే. చాలామంది





నాకు పర్సనల్‌గా తెలుసు. ఏమీ చెయ్యలేడు. తూర్పు ఎటుందో చూసుకొని దణ్ణం పెట్టేసుకోండి అన్నాను.

### నిద్ర పరమశాంత స్థితి

నిద్ర ఇవ్వలేం, మీకు ఎంతో అతిశయోక్తిగా అన్పించవచ్చు. ఎందుచేత? నిద్ర ముఖ్యం ఎందుకు అంటే అది పరమశాంతికి తీసుకెళుతుంది. అది ఖచ్చితం. ఆ స్థితిలో మీరు నిరంతరమూ ఉండొచ్చు. నిద్రపోతు న్నప్పుడే కాదు మెలకువగా వున్నప్పుడు కూడా ఆ స్థితిలో ఉండొచ్చు మీరు. ఆ ' క్లీం ' అనేటటువంటి శబ్దము ఎక్కడినుంచి వస్తుందో, క్లీం అనే శబ్దమే వాడు. ఏ శబ్దమైనా సరే. ' క్లీం ' నే నేను ఎందుకు ఉపయోగించుకోమంటున్నాను అంటే అనేక పాజిటివ్ పాయింట్స్ మరియు నెగటివ్ పాయింట్స్ అన్నిటినీ కూడా సమానం చేస్తుంది. పాజిటివ్ ఎక్కువగా ఉన్నా కష్టమే. నెగటివ్ ఎక్కువగా ఉన్నా కష్టమే. " సమత్వం యోగ ఉచ్యతే " - అని చెప్పాను గదా. దాని కోసం దాన్ని ఉపయోగించుకోండి. కాని మనస్సుని జయించినవాడు ఉండే విచిత్రమైనటువంటి పరమ శాంత స్థితి -అసలు ఆ నిరపేక్షత ఇంక దేంతోను పోల్చలేనటువంటి మానసిక స్థితి లేకపోతే, జీవించి ఉండడు. ఆ శూన్యం, ఆ eternity దాన్ని మనం ఒప్పేసుకుంటున్నాం. దాన్ని మళ్ళీ మళ్ళీ ఏం చెపుతాడు........

*జితాత్మనః ప్రశాంతస్య పరమాత్మా సమాహితః*
*శీతోష్ణ సుఖదుఃఖేషు తథా మానావ మానయోః (గీత॥ 6 - 7)*

అర్జునుడు కూడా గందరగోళం పడిపోయి ఉంటాడు. ఏం చెప్తున్నాడో ఏమో అర్థంగావటం లేదు. అంచేత మళ్ళా ఒక మెట్టు కిందికి దిగాడు. పోనీలే. పరమశాంతి స్థితిలో ఉండలేవు నువ్వు.

## అన్ని పరిస్థితులలో సమానంగా ఉండు

అయితే ఒక పని చెయ్యి- ". శీతోష్ణ సుఖ దుఃఖేషు తథా మానావమానయోః" అవమానం జరుగుతున్నా, మిమ్మల్ని పొగుడుతున్నా , ఒకేలాగ ఉండడానికి ప్రయత్నించండి. సుఖం వచ్చినప్పుడు మనల్ని ఇతరులు పొగుడుతున్నప్పుడు బ్యాలెన్స్‌డ్‌గా ఉండమంటాడు. మన లోపల నుంచి ఒక అల ఆనంద వెల్లువలా వస్తూ ఉంటుంది. వచ్చిందంటే గంగలోకి దిగాడే వీడు.

అంచేత బ్యాలెన్స్‌గా ఉన్నామనుకుంటే కాని సుఖం రాదు. రెండు వైపులా సమానంగా ఉండాలి అవమానం జరిగినా. ప్రాక్టీస్ చెయ్యండి దాన్ని. దానికి మీరు ఏమి సాధన చెయ్యాలి? ఏ మంత్ర జపం చెయ్యాలి? మీరు ఏ స్థితిలో ఎక్కడ ఉన్నారో,అదే పెద్ద సాధన అయిపోతుందప్పుడు. అంచేత నిరంతర సాధనకి అద్భుతమైనటువంటి సోపానాలు చెప్తాడు ఆరవ అధ్యాయంలో. శీతోష్ణ సుఖ దుఃఖేషు. నాకు బాగా గుర్తు .

గురుదేవుల దగ్గరికి హరిద్వార్ వెళ్ళినప్పుడు - ఎండాకాలములోనే వెళ్ళడానికి వీలుండేది నాకు. ఆయన గదిలోకి వెళ్ళగానే, వెంటనే లేచి ఫ్యాన్ స్విచ్ వేసేవారు. అప్పటిదాకా ఫ్యాన్ ఉండేది కాదు. ఆయన ఫ్యాన్ వేసుకునే వారు కాదు. ఎవరైనా వెళితే ఫ్యాన్ వేసేవారు. మేము బయటికి వెళ్ళిపోగానే ఆఫ్ చేసేవారు. " శీతోష్ణ సుఖ దుఃఖేషు " ప్రాక్టీస్‌కి ఏ గురువులైన ఎవరైన అంతే, ప్రాక్టీస్ మర్చిపోతే మళ్ళీ కష్టమే. కింగ్ కాంగ్, దారాసింగ్‌లు ఎక్సర్‌సైజులు చేసి బలవంతులు అయ్యారు. తరువాత ఎక్సర్‌సైజులు మానేశారనుకోండి ఏమౌతుంది? రెండో రోజునే వెళ్ళి కొట్టేయవచ్చు





వాళ్ళని. ఎంచేత? వాళ్ళ శరీరాలు చాలా పెద్దవి. అంచేత సాధన నిరంతరమూ చూసుకుంటూ ఉండాల్సిందే గురువులయినా కూడా. ఒక్కొక్కళ్ళు ఒక్కొక్క టైపులో డెవలప్ చేసుకుంటారు. మీరు ఎండాకాలములో మాడిపోనక్కర్లేదు. శీతాకాలంలో వణికి పోనక్కర్లేదు. ఈ భావన గుర్తుంచుకోండి.

## అవగాహనతో సాధన చేయండి

" శీతోష్ణ సుఖ దుఃఖేషు తథా మానావ మానయోః " చల్లగా ఉన్నా, వేడిగా ఉన్నా ఒకే మానసిక స్థితి ఉండాలి. అయితే ప్రాక్టీస్ చేస్తాను అని వేడి టీ నోట్లో పోసుకున్నారనుకోండి, నోరు కాలుతుంది. మరి అలాంటి పిచ్చిపనులు చెయ్యకండి. సాధన చేసేది విత్ కామన్‌సెన్స్. చూసుకోండి మీరు ఎంత భరించగలరో, ఎంత భరించలేరో. భరించగలిగితే మాత్రము ఆ బాధను కాని, ఆ బరువును గాని పోగొట్టుకోటానికి ప్రయత్నం చేసారనుకోండి. మళ్ళీ నలహా గుర్తుంచుకోండి. చాలామంది దీనిని కరెక్ట్‌గా అవగాహన చేసుకోరు. ఫ్యాన్ వేసుకోకండి. ఎ.సి వేసుకోకండి. ఏమీ వేసుకోకండి. ఎంత వరకు? భరించలేని స్థితి వచ్చేంత వరకు. భరించలేని స్థితి రాగానే ఆ వస్తువు మీ దగ్గర ఉంటే ఉపయోగించుకోండి, లేకపోతే చెయ్యగలిగేది ఏమీ లేదు కదా. ఉంటే కదా మీరు ఉపయోగించుకొనేది. అంచేత ఉన్నప్పుడు మీరేమి బాధపడక్కర్లేదు. కాని మీ సంయమనం ఎంత ఉందో, ఎంత ఓర్చుకోగలరో చూసుకోండి. బాగా ఆకలిగా ఉంది. భోజనం దగ్గరికి వచ్చారు. ఆగండి. బంధువులని భోజనం దగ్గర కూర్చోపెట్టి మాత్రం ఆపకండి. ఈ ప్రాక్టీస్ మీ ప్రాక్టీస్. మీది ఆ కామన్‌సెన్స్ యాస్పెక్ట్. ఆ అవగాహన యాస్పెక్ట్ ముఖ్యము.

జ్ఞాన విజ్ఞాన తృప్తాత్మా కూటస్థో విజితేంద్రియః ।
యుక్త ఇత్యుచ్యతే యోగీ సమలోష్టాశ్మ కాంచనః ॥ (భ॥ గీ॥ 6-8 )

అర్థంః- శాస్త్రజ్ఞానం వల్ల, అనుభవ జ్ఞానం వల్ల సంతృప్తి చెందినవాడు, నిర్వికారుడు, ఇంద్రియాలను జయించినవాడు, మట్టినీ, రాతినీ, బంగారాన్నీ సమదృష్టితో చూసేవాడు యోగి అని చెప్పబడతాడు.

## జ్ఞానము - విజ్ఞానము

ఇక్కడ ఒక చాలా అద్భుతమైనటువంటి సాధనా విధానాన్ని జస్ట్ అలా చెప్పి వదిలేసాడు. కావాలనే వదిలేసాడనిపిస్తుంది. ఎంచేతనంటే చాలా అద్భుతమైనది అని చెప్తాననుకోండి దాన్ని పట్టుకుంటారు. నేను తప్పు చేశానేమో. కాని ఎందుకు ఆ తప్పు చెయ్యాల్సి వచ్చిందంటే, భగవద్గీతలోని ఆ గొప్పదనం చాలా మందికి తెలీదు. లాహిరీ మహాశయ ద్వారా బాబాజీ మానవజాతికి అందించిన క్రియా యోగం అంతా ఈ ఒక్క శ్లోకంలోనే ఉంది. ఈ ఒక్క శ్లోకంలోనే మొత్తం చెప్పేశాడు. అలా 700 శ్లోకాలు చెప్పాడు. అంటే మనకు తెలీనటువంటి రాబోయే యుగానికి ఉపయోగపడే ఎన్ని సాధనలను గీతలో నిబిడీకృతం చేశాడో!

శ్రీ కృష్ణుడు ఏం చెప్తున్నాడు-"జ్ఞాన విజ్ఞాన తృప్తాత్మా"- లాహిరీ మహాశయ సాధన అందరూ చెయ్యలేరు. క్రియా యోగము భారతదేశంలో ప్రసిద్ధి చెందలేకపోవటానికి కారణం అదే. కండిషన్ ఏంటక్కడ- జ్ఞాన విజ్ఞాన తృప్తాత్మా. ఎవరైతే సైన్స్ అండ్ టెక్నాలజీలో తృప్తుడై ఉన్నాడో వాడు ఈ కండిషన్‌కి రావాలి. జ్ఞానము అంటే సైన్స్. విజ్ఞానము అంటే టెక్నాలజీ. దీంట్లో పండిపోయి ఇంక విసుగెత్తిపోయి, ఇంక టెక్నాలజీలో కూడా, సైన్స్‌లో కూడా చివరి వరకు వెళ్ళిపోయాము అనేటటువంటి స్థితికి ఎవరు వచ్చారు? పాశ్చాత్యులు వచ్చారు. అందరూ





రారా మళ్ళా? వాళ్ళకి "కూటస్థో విజితేంద్రియః" అన్నది అర్థం అవుతుంది. లాహిరీ మహాశయ యొక్క ఉద్దేశ్యంలో ఆ టెక్నాలజీ (విజ్ఞానం)తో పాటు సైంటిఫిక్ యాటిట్యూడ్(జ్ఞానం) రెండూ ఉండాలి. ఈ రెండు మానసిక స్థితుల దృష్టికోణం ఉన్న వ్యక్తులకు మాత్రమే లాహిరీ మహాశయ సాధన ఉపయోగపడుతుంది. మనలో చాలామందికి జ్ఞానము, విజ్ఞానము ఉంది. కాని ఈ జ్ఞానము, విజ్ఞానము మనము ఉపయోగించకూడని చోట ఉపయోగిస్తున్నాము.

వాజ్‌పేయ్ ప్రభుత్వం ఎలా నడపాలి? రష్యాలో ఏం జరుగవలసి ఉన్నది? అలాంటి విషయాలు ఇతరులు మాట్లాడుకుంటుంటే చాలాసార్లు విన్నాను. నాకూ అర్థం కాలేదు. మొన్న తెనాలి వెళ్తున్న ట్రైన్‌లో వాళ్ళేదో మాట్లాడేసుకుంటున్నారు. ఇంత జరిగిపోతోందా ప్రపంచంలో అని నిజంగా ఆశ్చర్యపోయాను. అది అతిశయోక్తిగా ఏమీ చెప్పటంలేదు. జ్ఞానము ఉంది, విజ్ఞానము ఉంది కానీ తృప్తి లేదు, ఆ మాట్లాడుకొంటున్న వాళ్ళకి. గందరగోళం అది. అంత విజ్ఞానంతో క్లింటన్ ఎలా జయించాలో? వాడేమి చేస్తున్నాడో, వాడు ఆ కేస్ లోంచి ఎలా బయటపడాలో అన్న విషయాలు మాట్లాడుతున్నారు. అసలు క్లింటన్ కేస్‌లో ఇరుక్కుపోయాడని కూడా నాకు తెలీదు.

క్లింటన్ గురించి తెలియాలంటే అసలు పేపర్ ఎప్పుడైనా తెరిచి చూస్తేగా నేను. వాళ్ళు డిస్కస్ చేసుకొని అంతా చెప్పేస్తున్నారు అన్‌ఫార్చునేట్ ఏంటంటే క్లింటన్‌కి వీళ్ళు తెలీదు. తెలిసుంటే వీళ్ళని లాయర్స్‌గా పెట్టేసుకొని ఉండేవాడు. జ్ఞానం, విజ్ఞానం వుంది కాని వీళ్ళకి తృప్తి లేదు. ఇంతా మాట్లాడుకొని చివరికి ఏమి చేస్తాడు? వాడు చేస్తున్న ఉద్యోగంలో - మా ఆఫీసరంత పరమవెధవ లేడు అంటాడు. ఏ విధంగానూ తృప్తి లేదు. ఇంక వాళ్ళకి జ్ఞాన, విజ్ఞాన తృప్తాత్మా?

ఎలా వుంటుంది? జ్ఞానము ఉంది, విజ్ఞానము ఉంది. కాని తృప్తి లేదు.

### *" కూటస్థో విజితేంద్రియః "*

కూటస్థ చైతన్యము - విశేషమైనటువంటి పదము. మనము భగవద్గీతలోని 18వ అధ్యాయం చదువుకుంటాం గాని దాని విశేష లక్షణాలు మనకు బోధపడవు. ప్రస్తుతము ఆజ్ఞా చక్రము అనేటటువంటి భావనను మనం ఎంతవరకు తెలుసుకోవాలి అంటే - అజ్ఞా చక్రము జాగృతమైపోతే - మన అజ్ఞల్ని మనస్సు వింటుంది. ఆజ్ఞా చక్రము జాగృతము కాకపోతే మనస్సు యొక్క ఆజ్ఞల్ని మనం వింటాం. అంతే తేడా! గురువు ఉంటాడు అక్కడ. ఏం గందరగోళం పడకండి. మనస్సు మీరు చెప్పిన మాట వింటే మీ ఆజ్ఞను నిర్వర్తిస్తే మీకు ఆజ్ఞా చక్రము మీద కంట్రోల్ ఉంది. మనస్సు చెప్పినట్లు మీరు విన్నారనుకోండి ఆజ్ఞా చక్రము మీద మీకు కంట్రోల్ లేదు.

జ్ఞాన విజ్ఞాన తృప్తాత్మా కూటస్థో విజితేంద్రియః
యుక్త ఇత్యుచ్యతే యోగీ సమలోష్టాశ్మ కాంచనః (భ.గీ. 6-8)

రెండవ ప్రశ్న - ప్రపంచంలో ఉన్నటువంటి సంపత్తినంతా కూడా వారు తూష్ణీ భావంతో చూడగలగాలి. అప్పుడు కాని క్రియా యోగంలో విజేతలు కాలేరు. భౌతికమైనటువంటి వెంపర్లాట ఉన్నది. భౌతికమైనటువంటి ధన సంపద కావలనుకునే వాళ్ళకి క్రియా యోగ దీక్ష క్లిక్ అవదు. మీరనుకోవచ్చు చేయగలనని. కాని ఆ మానసిక స్థితి రాకుండా క్రియాయోగం ఫలితం ఇవ్వదు.

### *ముల్లా నశిరుద్దీన్ అందించిన సూత్రం*

ముల్లా నశిరుద్దీన్ చాలా మంచి ఫ్రెండ్ నాకు. చాలా పిచ్చి పిచ్చి పనులు చేస్తూ వుంటాడు. వాడి దగ్గరికి ఒకడు వచ్చాడు. వచ్చి "





నాకు శాంతి లేదు. నాకున్నంత అశాంతి ప్రపంచములో ఎవడికీ లేదు'' అన్నాడు. మూల్లా నశీరుద్దీన్ గారు అన్నారు కదా! "సరే ఒక పని చెయ్యి. ఓ యాభైవేల రూపాయిలు తీసుకురాగలవా'' అన్నాడు. ఎందుకు అని అడగలే. ఎందుచేతంటే ముల్లా నశీరుద్దీన్ గురించి ఒక మంచి అభిప్రాయం ఉంది వాడికి. వీడు డబ్బు అదీ ఏమీ తీసుకోడు ఎవరి దగ్గరా అని. సరే ఎందుకు అని అడక్కుండా ఎందుకో తెమ్మంటున్నాడులే అని తీసుకొచ్చేసాడు. ముల్లా ఏం చేశాడు? యాభైవేల రూపాయిలు తేగానే తీసుకొని పారిపోయాడు. ఇంక వీడి భయం 50 వేలు పోయాయని. ముల్లా నశీరుద్దీన్ వెంట వీడూ పరిగెట్టాడు. ఎవడు? అశాంతితో బాధ పడుతున్నవాడు. ఇంక పరిగెట్టించి, పరిగెట్టించి..... చివరికి ఆయన అలసిపోయి, వీడు అలసిపోయాక "బాబు ఇదిగో నీ డబ్బు " అన్నాడట. వాడు అమ్మయ్య అన్నాడు. "చూశావా శాంతి వచ్చింది నీకు'' అన్నాడు. శాంతి వదులు కోవటంలో లేదు, ఇచ్చుకోవటంలో ఉంది అదీ వచ్చిన గొడవ. వదులుకున్నంత మాత్రాన మీ వస్తువులు ఎక్కడకీ పోవు. అది గుర్తుంచుకోండి.

### *మీదైన సంపదను ఎవరూ దూరం చేయలేరు*

ప్రకృతిలో ఉన్నటువంటి ఆ అద్భుతమైన సత్యాన్ని మీరు గుర్తించటం లేదు. పోవు మీ వస్తువులు. పోతే అవి మీ వస్తువులు కావు. దొంగలు వచ్చి పడ్డారు మాస్టారూ అంటారు. నాకు బాగా గుర్తుంది. గుంటూరు వచ్చాక తాళం వెయ్యటం నేర్చుకున్నాను గానీ, నేను నాజీవితంలో ఎప్పుడూ తాళం వెయ్యలేదు. 4 సంవత్సరాల పాటు ఓపెన్ రోడ్ మీద ఒక గదిలో నేను ఉంటున్నప్పుడు టేప్‌రికార్డ్ ఉండేది. అన్నీ ఉండేవి. తాళాలు వెయ్యకుండానే నేను యూనివర్సిటీకి వెళ్ళేవాడిని, వచ్చేవాడిని. అనంతపూర్‌లో మా క్వార్టర్స్‌కి నేనెప్పుడూ

తాళం వెయ్యలేదు. ఏ వస్తువులూ పోలేదు. మీ వస్తువులు కానివి పోతాయి. అందుచేత తాళం వెయ్యటం మానకండి. నిజంగా మీకు ఆ ధైర్యం ఉంటే వదులుకోండి. నాకేమీ అభ్యంతరములేదు. దాందేముందీ! పోతేపోయాయి అనుకున్నవాడికి అన్నీ పోవచ్చు. కామన్‌సెన్స్ యాస్పెక్టుని మీరు జాగ్రత్తగా అర్థం చేసుకోండి. మీది కాని వస్తువుని మీరు ఎంత కాలం జాగ్రత్తగా పెట్టుకోగలరు. తుమ్మితే ఊడిపోయే ముక్కుని పట్టుకోగలరా. మీదయిన వస్తువుని ప్రకృతి మీ నుంచి వేరు చెయ్యలేదు, చెయ్యదు. అసంభవం అది. ప్రకృతికి ఉన్న ధర్మాలు అవి.

మనిషి యొక్క ధర్మాలు అయితే ఇవాళ మీరు తాగుడు తాక్కూడదు అంటాడు, రేపు తాగుడు తాగొచ్చు అంటాడు. ప్రకృతిలో అలా జరుగదు. అందుచేత "సమలోష్టాశ్మ కాంచనః" మీదైనటువంటి, హక్కు ఉన్నటువంటి డబ్బు ఖచ్చితంగా మీదగ్గర ఉంటుంది. మీకు హక్కు లేనటువంటిది మీరు ఉంచుకున్నా, మీరు ఉపయోగించుకోలేరు. చాలా సార్లు మనం గమనిస్తూనే ఉంటాము కదా. చాలా డబ్బుంటుంది. ఏమీ చేసుకోలేరు పాపం. భోజనం దగ్గరకు వస్తాడు. వెండి కంచాలు పెడతారు. బంగారు గ్లాసులు పెడతారు. ఏమి వేస్తారు. వాడికి ఇంత జావ పోస్తారు. ఎందుచేత? డయాబిటిస్, బి.పి.. ఏం చేస్తాడు వాడు? వాడి చుట్టూరా చూట్టానికి వచ్చినటువంటి బంధు వర్గాలు ఉంటారు. వాడింటికి వస్తారు. కాని వాళ్ళ దగ్గర డబ్బుల్లేవు. వాళ్ళు హాయిగా తింటారు. చాలా మంచి వాడు అని అంటారు. రకరకాలయినటువంటి ఉదాహరణలు తీసుకోవచ్చు.

ఈ ఉదాహరణలలో ఉన్నటువంటి మానసిక స్థితిని పట్టుకోండి మీరు. ఆ మానసిక స్థితిలో డబ్బు మీకు ఎంత అవసరమో అంతా





వస్తుంది. పరమ శాంతి స్థితిలోకి గనుక మీరు వెళ్ళిపోతే ప్రపంచములోని వనరులన్నీ మీవే. ఏ గురువూ ఇంత వరకు ఎవరినీ ఏమీ అడగలేదు. గురువు దగ్గరకే మీరు వెళ్ళి వాడికి అవసరమైనవి మీరు ఇస్తారు తప్ప, ఆ గురువు మీ దగ్గరనుంచి ఏమీ ఆశించడు. ఏ గురువు ఎవరిని ఏమి అడిగాడు? అడిగితే వాడు గురువు కాడు. కాని ఇస్తారు. వాడికి వస్తుంది అది. ఎందుకు వస్తుందంటే ఆ పరమ శాంతి స్థితి వల్ల.

ఇప్పుడే పుట్టిన వాడు ఏమీ అడగడు. కానీ వాడి చుట్టూ ఉన్నటువంటి వాళ్ళు వాడి బాధ్యతల్ని నిర్వర్తిస్తారు. మళ్ళా కొత్త కొత్త బాధ్యతలు ఎక్కడికో అక్కడికి వెళ్ళి చుట్టించుకోడు. వాడి చుట్టూరా ఉన్నటువంటి వ్యక్తులకు వాళ్ళకి తగినటువంటి బాధ్యతలన్నీ వాళ్ళకి చెప్తూ, తనకున్నటువంటి బాధ్యతల్ని నెరవేరుస్తూ వుంటాడు. వాళ్ళూ ట్రై చేస్తారు. వీడూ ట్రై చేస్తాడు. వనరులు అవే సమకూరుతాయి. అది గుర్తుంచుకోండి. ఆ మానసిక స్థితి ఉన్న వాళ్ళకి ఈ శ్లోకం బాగా పని చేస్తుంది.

జ్ఞాన విజ్ఞాన తృప్తాత్మా కూటస్థో విజితేంద్రియః ।
యుక్త ఇత్యుచ్యతే యోగీ సమలోష్టాశ్మ కాంచనః ॥ *(భ॥ గీ॥ 6-8 )*
సుహృన్మిత్రా ర్యుదాసీన మధ్యస్థ ద్వేష్య బన్ధుషు ।
సాధుష్వపి చ పాపేషు సమబుద్ధి ర్విశిష్యతే ॥ *(భ॥ గీ॥ 6-9)*

అర్థం:- శ్రేయోభిలాషి, స్నేహితుడు, శత్రువు, ఉదాసీనుడు, మధ్యస్థుడు, విరోధి, బంధువు, సాధువు, దురాచారి - వీళ్ళందరి పట్ల సమబుద్ధి కలిగినవాడే సర్వోత్తముడు.

## ప్రత్యుపకారము కోరకండి

ఇంకా మానసిక స్థితి ఎలా ఉండాలో మనం జీవితంలో ఏ విధంగా ప్రవర్తించాలో చెప్పుకుంటూ వెళ్తున్నాడు. ప్రత్యుపకారము కోరకయే మేలు ఒనర్చిన వారి యందును నేను నీకు సహాయము

చేసాను కదా! నువ్వు తిరిగి నాకు ఏమి ఇస్తావు? అంటే బిజినెస్ అయ్యింది అది. కాని గురువులు మనకన్నా తెలివైన వాళ్ళు. వేంకటేశ్వరస్వామి రూపంలో బిజినెస్ మొదలెట్టారు. దత్తస్వామి ***అవతారమే వేంకటేశ్వర స్వామి అవతారమని నాకు చాలా ఆలస్యంగా తెలిసింది*** కొన్ని విశేషమైన టువంటి పరిస్థితులలో. మరి ఏమి చేస్తారు. బిజినెస్ తప్ప ఇంకొక భాష మీకు రాదాయె. అంచేత బిజినెస్ భాషే మాట్లాడుతున్నాడాయన. కాని బిజినెస్ చెయ్యకూడదు గురువుతో. అది గుర్తుంచుకోండి. ప్రత్యుపకారము కోరకుండా మేలు ఒనర్చిన వారి యందు ప్రతి ఫలము కోరి, మేలు చేయని వారి యందు నువ్వు మేలు చేసేటప్పుడు నీకేమి లాభమౌవుతుందో అడగకూడదు. రివర్స్‌లో వీడు ఎవడో నాకేదో చేస్తున్నాడు కనుక నేను తిరిగి వాడికేదో చెయ్యాలని ఆలోచించకూడదు. ఒకటి నువ్వు చేస్తున్నటువంటి దాని వల్ల నీకేమీ లాభమవుతుంది. రెండు నీకు మేలు చేస్తున్నందుకు నువ్వు రిటర్న్ ఇవ్వాలి. లేకపోతే నీవు వాడికి మేలు చేస్తున్నావు కనుక నీకు రిటర్న్ రావాలి.

ఈ రెండింటి గురించి వాడు ఆలోచించడు. చేయవలసిందేదో చేస్తాడు. శత్రువుల యందు, మధ్యవర్తుల యందు, ద్వేషింపబడదగిన వారి యందు, బంధువుల యందు, సజ్జనుల యందు, పాపుల యందు సమభావం కలిగి యుండు వాడే శ్రేష్ఠుడు. సైకలాజికల్ ప్రాసెస్‌లో మానవవీయ సంబంధ బాంధవ్యాల గురించి చెప్తున్నాడు. మీరు ఏమి చేసినా బంధువులకైనా చేస్తారు. కోపము వస్తే శత్రువుల పైన ఆక్రమణ చేస్తారు, లేదూ స్నేహితులతో కలిసిమెలిసి సినిమాకి వాటికి వెళ్తారు. లేకపోతే కొంతమందికి ఉదాసీనులు వాడెవడో రోడ్డు మీద వెలుతున్నాడు వాడికేమైతే నాకేంటి. ఉదాసీనత. ఏ సంబంధం ఉన్నా కూడా ఒక





మానసిక స్థితిని మనం ఉంచుకోగలిగితే, ఆ మానసిక స్థితి ఎలా ఉంటుందో తదుపరి శ్లోకంలో చెపుతున్నాడు.

*యోగీ యుంజీత సతత మాత్మానం రహసి స్థిత: ।*
*ఏకాకీ యత చిత్తాత్మా నిరాశీ రపరిగ్రహ:॥ (భ॥ గీ॥ 6-10 )*

అర్థం:- యోగి ఏకాంత స్థలంలో ఒంటరిగా ఉండి, ఆశలను వదిలి, ఇంద్రియాలను, మనస్సును వశపరచుకొని, ఏమీ పరిగ్రహించకుండా చిత్తాన్ని ఆత్మ మీదే నిరంతరం నిలపాలి.

## *శాంత స్థితిలోకి వెళ్ళే మార్గాలు*

ధ్యాన యోగమునభ్యసించి యోగి ఏకాంత ప్రదేశమున ఒంటరిగా ఉన్నవాడై మనస్సును, ఈ మానసిక స్థితిలోకి తెచ్చుకోవాలి. ఏ మానసిక స్థితి తెచ్చుకోవాలని చెప్పుతున్నాను? మానవవీయ సంబంధ బాంధవ్యాలు. శత్రువులు ఉంటారు, మిత్రులు ఉంటారు, మధ్యవర్తులు ఉంటారు,స్నేహితులు ఉంటారు, చాలా కావలసిన వారు ఉంటారు. వీళ్ళందరితోనూ నీవు ఎలా ప్రవర్తించాలో నీకు తెలియాలి అంటే ధ్యానయోగమున ఈ సాధన అభ్యాసం చేయమంటున్నాడు.

ధ్యానయోగములో మీరు ఏమి చెయ్యాలి? దేనిమీద మీరు ధ్యానం పెట్టాలి? ఆ పరమశాంత స్థితి. ఆ పరమ శాంత స్థితికి మీరు రకరకాలైనటువంటి విధానాలతో వెళ్ళవచ్చు. ఒకటి ఇవాళ ఇప్పుడే చెప్పాన్నేను " క్లీం " అనే సాధనతో వెళ్ళవచ్చు లేదా మన అనుగ్రహ మాలా మంత్రం ఉంది. దీని ద్వారా కూడా వెళ్ళవచ్చు.

ఓం భూర్భువః స్వః హ్రీం శ్రీం క్లీం
తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి
ధియో యోనః ప్రచోదయాత్
హ్రీం శ్రీం క్లీం ఓం క ఏ ఈ ల హ్రీం
హ స క హ ల హ్రీం స క ల హ్రీం శ్రీం.

అక్షరాలు కాదు. అక్షరాల మధ్య ఉన్నటువంటి గ్యాప్‌ని పట్టుకోండి. మళ్ళీ చెబుతున్నాను అర్థం చేసుకోండి. మంత్రోచ్చారణ కాదు ముఖ్యం ఇక్కడ. మంత్రోచ్చారణ చేస్తున్నారు మీరు. కాని మంత్రోచ్చారణ కాదు మీకు కావలసింది, మంత్రం మధ్య ఉన్నటువంటి సంధి. మంత్రం ఒక అక్షరంలోంచి ఇంకొక అక్షరంలోకి వెళ్ళేటప్పుడు పరమశాంతి వస్తుంది. లేకపోతే మీరు పట్టుకోలేరు. న్యూట్రల్‌లోకి రాకుండా గేర్ మార్చలేరు.

అదే విధంగా ఒక అక్షరం ఉచ్చారణ చేసి రెండవ అక్షరానికి మీరు వెళ్తూన్నప్పుడు ప్రతిసారి ఆ పరమశాంతి స్థితి మీకు ఖచ్చితంగా వస్తుంది. ఓం భూ భూర్ భువః మధ్య గ్యాప్ ఉంది. స్వః భువః స్వః మధ్యన గ్యావ్ ఉంది. స్వః హ్రీంకి మధ్య గ్యావ్ ఉంది. తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ప్రతి అక్షరమునకు - అక్షరమునకు మధ్య గ్యాప్ (సంధి) ఉన్నది. ధీ నుంచి మరి ఎలా జంప్ చేశావు?.

ఎక్కడో శూన్యంలోకి వెళ్ళావు, లేకపోతే అక్షరాలు కలసిపోతాయి కదా. కలవలేదు అక్షరాలు. ధీమహి, మ నుంచి హ కి వచ్చావు. ధియోయోనః ప్రచోదయాత్ నః నుంచి ప్ర కి వెళ్ళావు, మళ్ళీ మధ్యన





గ్యాప్ వచ్చింది. ప్రచోదయాత్, హ్రీం- యాత్ నుంచి మళ్ళా హ్రీం కి వచ్చావు మధ్యన గ్యాప్ ఉందక్కడ. ప్రతి అక్షరానికి మధ్య గ్యాప్ ఉంది. శ్రీం, క్లీం, ఓం క ఏ ఈ కి మధ్య గ్యాప్ ఉంది. హ స క హ ల హ్రీం, స క ల హ్రీం శ్రీం. అలాగ ప్రతి అక్షరమునకు మధ్య సంధి ఉంటుంది.

*****

# సంధి - మౌనం

ఆ మౌనస్థితిలో ఉండిపోండి. కాని ఉండిపోయి మీరు పనిచేయలేని స్థితిలోకి వెళ్ళిపోతున్నారు. అది అవ్వకూడదు. కాని ఆ స్థితి మీకు 52 సార్లు వస్తుంది అనుగ్రహమాల మంత్రములో . మీరు ఈ మంత్రోచ్ఛారణ చేస్తున్నప్పుడు 52 అక్షరాలున్నాయి. 52 సార్లు గ్యారంటీగా ఆ పరమశాంతి స్థితి వచ్చింది మీకు. అందుచేత మీకు ఆ స్థితి రాకపోవడం అంటూ ఏమీ లేదు. గమనించుకోవడం లేదు మీరు. మంత్రం చేసేటప్పుడు బాగా స్పీడుగా చేయవచ్చా? లేక..... మెల్లగా చెయ్యాలా? ఇదైనా చేయవచ్చు. అప్పుడు కలసిపోయి శబ్దం మాయమైపోయింది. ఏదైనా లక్ష్యం అదే. ఏదైనా లక్ష్యం ఏమిటంటే ఈ శబ్దాలు పోవాలి. నిశ్శబ్దంలోకి వెళ్ళాలి. ఓం...భూ.... ఇప్పుడు అర్థమైంది కదా. ఆ నిశ్శబ్దాన్ని పట్టుకోండి. అక్షరానికి, అక్షరానికి మధ్య ఉన్నటువంటి నిశ్శబ్దాన్ని - ఓం ........ భూర్.....భువః. భూర్ నుంచి భు కి వచ్చారు. మధ్యలో నిశ్శబ్దం ఉంది. మిస్ అయ్యారు దాన్ని. భువః స్వః........వః ........ స్వః.... కి మధ్య మళ్ళీ నిశ్శబ్దం వచ్చింది. పట్టుకోవట్లేదు ఆగిపోతున్నాం. ఫరవాలేదు. పట్టుకోవాలని తెలిసింది కదా. ఎక్కడ చూడాలో చూడవలసిన పాయింట్ అర్థం అవుతుంది కదా!

*ఓం ........ భూర్.....భువః........ స్వః*

*హ్రీం - శ్రీం - క్లీం - తత్స - వి - తు - ర్వ - రే - ణ్యం - భ - ర్గో - దే - వ - స్య - ధీ - మ - హి - ధి - యో - యో - నః - ప్ర - చో - ద - యాత్ - హ్రీం - శ్రీం - క్లీం - ఓం -క - ఏ - ఈ - ల - హ్రీం, హ - స - క - హ - ల- హ్రీం - స - క - ల- హ్రీం - శ్రీం.*

ప్రతి అక్షరంలో గ్యాప్.





ఏకాకి - అదే ఏకాకి అంటే. ఏ- కి, కా - కి మధ్య ఉన్నటువంటి గ్యాప్. absolute unity. ఆ గ్యాప్‌లో అందరూ సమాహితమైపోతారు. సంహిత అంటారు వేదంలో దీన్ని. ఆ గ్యాప్ అక్కడే ఉంది. మీలోనే ఉంది. ఎవర్ని పట్టుకోవాలంటే ఏం చెప్తారు గురువులు మాత్రం. అదిగో అక్కడే ఉంది బాబు - చూడు అంటారు. మీకేంటి శబ్దాలు అర్థమయ్యాయి కాని నిశ్శబ్దం అర్థమవ్వడం లేదు. కాని ఆ నిశ్శబ్దం లేకపోతే శబ్దమురాదు . ఏ నుంచి కా అక్షరాల్లోకి జంప్ చేయగలగడం అంటే నిశ్శబ్దం ఉన్నట్లేగా. నిశ్శబ్దం లేకపోతే ఎలా ఉంటుంది. క్యాసెట్ రికార్డ్ చేసి ఫాస్ట్ ఫార్వార్డ్ పెట్టండి. ఏమీ అర్థం అవ్వదు. కి.....కి.... కి అని అంటుంది అది. అందుచేత ఆ నిశ్శబ్దాన్ని పట్టుకుంటే ఎంత పవర్ జనరేట్ అవుతుందో దాని గురించి చెబుతున్నాడు.

*యోగీ యుంజీత సతత మాత్మానం రహసి స్థితః ।*
*ఏకాకీ యత చిత్తాత్మా నిరాశీ రపరిగ్రహః ॥ (భ॥ గీత॥ 6 - 10)*

అర్థం :-యోగి ఏకాంత స్థలంలో ఒంటరిగా ఉండి, ఆశలను వదలి, ఇంద్రియాలనూ - మనస్సును వశపరచుకొని, ఏమీ పరిగ్రహించకుండా చిత్తాన్ని ఆత్మ యందే నిరంతరం నిలపాలి.

మీరు ఏంచేస్తున్నా కూడా- ఈ అనంత ఏకాకి అయిన శాంత స్థితినుంచి అని బయటకొస్తాయి. మంత్రమే అక్ఖర్లేదు. మీరు ఒక తిట్టు తిట్టినా ఆ తిట్టులోని అక్షరాల మధ్య శూన్యం వస్తుంది. రాదా? దాన్ని పట్టుకోవచ్చు. అప్పుడు అది కూడా మంత్రమే అవుతుంది. అందుచేత మంత్రమే వద్దు అనకూడదు. మంత్రం చేస్తే మంచి వాతావరణం ఏర్పడుతుంది. అంతకంటే ఏం లేదు. కాని సూత్రం ప్రకారంగా తప్పేమీ లేదు. అందుచేత ఎదుటివాడు మాట్లాడుతుంటే ఎదుటివాడి మాటల్లో ఉన్నటువంటి సైలెన్స్‌ను పట్టుకోండి. **అదే రాబోయేటటువంటి ఒకే భాష.** చాలామంది నన్ను అడుగుతుంటారు సంస్కృతమా? ఇంగ్లీషా.

రాబోయే ఒకే భాష అని. నేనేం చెప్పేది. అది ఈ మౌన భాష. దీనికి ఏ పేరు పెట్టుకుంటే ఆ పేరే పెట్టుకోండి మాటల మధ్య ఉన్నటువంటి గ్యాప్ ఇంగ్లీషు అయినా, జర్మన్ అయినా, సంస్కృతం అయినా ఒక్కటే.

Dog - God గ్యాప్ ఒక్కటే, అర్థాలు మారతాయి. కాని అర్థాలు మారినా Dog అన్నా God అన్నా ఫరవాలేదు. ఎంతవరకు? D - o - g. D నుంచి o కి ఎలా జంప్ అయ్యాము. మీకు ఆ శబ్దములో ఆ మార్పు ఎలా వచ్చింది. అంత అద్భుతమైనటువంటి ప్రక్రియ మనం గమనించుకోవటం లేదు. అంతకంటే ఏం లేదు. అదే ఇక్కడ మీకు నేర్పించేది. చావకొట్టి చెవులు మూసి మిమ్మల్ని తీసుకెళ్ళేది ఆ నిశ్శబ్దంలోకే. మీరు గ్యారంటీగా వెళతారు. అయితే మీరు కొంచెం ఎక్కువ సహకరించాలి నాకు. ఇవాళ ప్రొద్దున్న మిమ్మల్ని ఎక్కువ సాధన చేయించి వాయించలేదు . మెల్లి మెల్లిగా వాయించాలి కదా. ఒక్కసారే వాయిస్తే పారిపోతారు. రుచి చూపి వాయించాలి.

అందుచేత Dog - God ఈ అక్షరాలైనా, వేద మంత్రాలైనా అ .. ఉ .. మ్,అ నుంచి ఉ లోకి వెళ్ళారు. ఉ లో నుంచి ఉ..మ్ అద్భుతమైనటు వంటి మంత్రం ఎందుకయిందంటే మ్..మ్..మ్..దిగిపోతున్నారు మీరు ఆ పరమశాంతంలోకి. దిగండి.

శ్రీం క్లీం ఓం హ్రీం - అన్నీ బీజ అక్షరాలు మ కారంతోనే అంతమవుతాయి. ఎందుకు అంతమవుతాయంటే అక్కడ మొట్టమొదటిసారి మౌనంలోనికి జారతారు మీరు. ఉం .... ఏకాక్షి. ఇంక అక్కడ రెండవ వాడు ఉండడు. మౌనమైనటువంటి భాష. మౌనం అంటే వాక్కు లేని స్థితి కాదు. వాక్కు ఎక్కడ నుంచి ఉద్భవిస్తుందో ఆ స్థితి. అక్కడ నుంచి అన్ని భాషలు వస్తున్నాయి. అందుకే ఆ





మౌనంలోకి గనుక వెళ్ళిపోతే యోగికి తెలియని భాష లేదు. తెలియని సబ్జెక్ట్ లేదు.

ఈ ఊళ్ళోనే(గుంటూరులో) నీళ్ళ కావడి మోసే రంగన్నబాబు గారు అనే రామ భక్తుడు మొన్న మొన్నటి వరకు ఉన్నారు. అఫ్‌కోర్స్ ఆయన గురించి విన్నాను. కావడి మోస్తే రెండణాలో, మూడణాలో ఇచ్చేవారట గుంటూరులోనే. 16 అణాలు అయిన తరువాత దాచమని ఒక వ్యక్తికి ఇస్తే నువ్వు నాకెప్పుడిచ్చావు? అన్నాడు ఆయనని. వాడికి ఆ 16 అణాలు రంగన్న గారి ఆశీర్వాదం కంటే ఎక్కువ లాభం అనిపించింది. దానికేముంది? ఏవరి ఇష్టం వారిది, కాని ఏం జరిగిందిట అంటే ఆయన ఏదో అటువైపు ఒక రావి చెట్టు క్రింద కూర్చునేవాడట. నీళ్ళు పోసి 2 అణాలో ఎంతో తీసుకునేవాడు.

ఈయన ఎవరి అరుగు మీద కూర్చునేవాడో, ఆ ఇంటి అల్లుడు పెద్ద ఇంజనీరు. సాధారణంగా అతనికి సెలవులు దొరకవట. రంగన్నబాబు ఒకరోజు అడిగారుట, మీ అల్లుడు ఎప్పుడు వస్తాడని - మా అల్లుడికి సెలవులు దొరకవు: జర్మనీ నుంచి ఏదో ఒక స్పెషల్ ప్లాంట్ వచ్చింది. ఒక మెషీన్ దానిని installation చేయాలి. దానిని installation చెయ్యడానికి 5నెలలో, 6 నెలలో పడుతుందిట. 200 మంది కూలీల చేత చేయిస్తున్నాడు, రాడు అన్నాడు. ఆహా అన్నాడు ఈయన. ఆ రోజు సాయంత్రం వచ్చాడు అల్లుడు. ఏమైంది అంటే యంత్రం పాడైపోయింది. జర్మనీ నుండి నిపుణుడు రావాలి. మాకెవ్వరికి తెలియదు. ఎక్కడ ఏ భాగం పోయిందో, ఏమైందో అన్నాట్ట అల్లుడు. కూతురు కూడా వచ్చింది. వచ్చాక రంగన్నబాబుగారు అల్లుడుతో " ఏంటి బాబు ఏదో యంత్రం పాడైందిట కదా " అని అనడిగారు.

అవునండీ! చాలా ప్రమాదం కూడా జరిగిపోయింది. ముక్కలు, ముక్కలు అయిపోయి యంత్రం పడిపోయింది. దానిని ఎలా ఎరేంజ్ చేయాలో మాకర్థం కావడం లేదు అన్నారట. "అంత కష్టపడటానికి ఏముందయ్యా ఒక బోల్ట్ ఉంటుంది చూడు మధ్యలో ఎక్కడోను, ఆ బోల్ట్ సరైన స్థలంలో పెడితే మిగతావన్నీ అమరిపోతాయి" అని చెప్పాడుట. నవ్వుకున్నాట్ట ఆ ఇంజనీర్. ఈయన చెప్పేదేంటి? బోల్ట్ ఏంటి? పెట్టడం ఏంటి? అమరటం ఏంటి? అని. సరే ఈ లోపల జర్మనీ నుంచి పై అధికారులు రావాలి కదా అందువల్ల ఉన్నాడు అతను, వారం 10 రోజులు.

ఆ పై అధికారి వచ్చాడు. బుర్రబద్దలు కొట్టుకుంటున్నాడు. నిపుణుడికి అర్థం కాలేదు. ఈయన అల్లుడు నోరుజారాడు. మా దేశంలో ఉన్నాడండీ రంగన్న బాబుగారు, భలే మూఢ విశ్వాసం మాకు. ఆయన చెప్పాడు- మెషీన్ మధ్యలో ఒక బోల్ట్ ఉందిట. దాన్ని సవరించమని చెప్పాడు అని. వెంటనే ఆ నిపుణుడికి తప్పెక్కడో అర్థమైపోయింది. సరి చేశాడు. యంత్రం బాగైపోయింది. మరి ఆ రంగన్నబాబుకి ఎక్కడ నుంచి వచ్చింది ఆ సర్వజ్ఞత్వం?' రాం రాం ' అని మనమూ అనుకుంటున్నాం. స్థూపాలు కూడా కట్టించి పారేస్తున్నాం. నాకు తెలియదు మీరు కట్టారో లేదో కాని మరి సర్వజ్ఞత్వం రాలేదు. ఎందుకు రాలేదంటే ఆ నిశ్శబ్దం లోకి వెళ్ళడం లేదు.

ఎక్కడ చూడాలో అక్కడ చూడటం లేదు. అన్ని చోట్ల చూస్తున్నారు మీరు. ' రాం రాం ' అన్నా ఆ నిశ్శబ్దంలోకి వెళ్ళండి. ఉచ్చారణ పట్టుకోకండి. ఆ నిశ్శబ్దం సర్వత్రా ఉంది. కాని ఆ భాష మీకు సర్వజ్ఞత్వం ఇవ్వకపోతే , పరమశాంతి ఇవ్వకపోతే మీరు పట్టుకోలేరు. నటన మాత్రమే ఇది. ఏం ఫరవాలేదు. అర్థం అయ్యింది





కదా ఎక్కడ చూడాలో? సాధన చేయండి, తప్పక సాధిస్తారు, ఎప్పటికో అప్పటికి.

*యోగీ యుంజీత సతత మాత్మానం రహసి స్థితః*
*ఏకాకీ యతచిత్తాత్మా నిరాశీరపరిగ్రహః ( భ.గీ. 6 - 10 )*

అర్థం:-ధ్యానయోగమునభ్యసించు యోగి ఏకాంత ప్రదేశమున ఒంటరిగా నున్నవాడై మనస్సును , దేహేంద్రియములను స్వాధీనమొనర్చుకుని, ఆశలేని వాడై వరులనుండి ఏమియూ స్వీకరింవక ఎల్లప్పుడునూ మనస్సును ఆత్మయందే లయమొనర్చుచుండవలెను.

దేనితో అనుసంధానం అయి ఉండాలి వాడు, ఈ మౌనంతో. కనుక ఈ మౌనంతో ఎదుటివాడు చేసాడో లేదో, మిగిలినవాళ్ళు సరిగా చేస్తున్నారా లేదా అని నువ్వు రియాక్ట్ అయ్యావనుకో. మౌనం మిస్ అయినట్లేగా. మరి ఎదుటివాళ్ళ చేత పని చేయించలేకపోయావనుకో? మౌనం, మిస్ అయినట్లేగా. మరి ఎట్లా రెండూ మీరే చెబితే.

డాగ్, గాడ్ రెండూ మౌనంలో ఉన్నాయి. డాగ్, గాడ్ మౌనం ఒకటే. అక్షరాల కూర్పు మారింది అంతేగా. అందుచేత మౌనంలో ఆ సర్వజ్ఞత్వంలోఎదుటివాళ్ళని ప్రేరేపణ చేసేటటువంటి టెక్నిక్స్‌ని మీరు ఉపయోగించుకోవచ్చు , మౌనంగా ఉండి. విసిగిపోయి బ్లడ్ ప్రషర్ వచ్చేసిందనుకోండి. నేను మౌనంలో ఉన్నానంటే ఎట్లా. అందుచేత బ్లడ్ ప్రషర్. డయాబీటీస్ ఉన్నవారి మాట మీరు నమ్మకండి. చాలా జాగ్రత్త. ఎందుకంటే వాళ్ళు గ్యారంటీగా మౌనంలో లేరు. ఉండేవాళ్ళకి బ్లడ్‌ప్రషర్, డయాబిటీస్ రాదుగా !!!

అందుచేత యోగి ముందు "యోగీ యుంజీత సతత మాత్మానం రహసి స్థితః" తనే ధ్యానయోగమును అభ్యసించి యోగి ఏకాంత ప్రదేశమున ఒంటరిగా ఉన్నవాడై దీనిని చేయాలి. ఈ ఏకాంత ప్రదేశము

బయట లేదు. లోపల ఉన్న సంధి అక్షరము - అక్షరమునకు మధ్య ఉన్న గ్యాప్ అది. ప్రతిరోజూ ఒక అరగంట దీనిని అభ్యాసం చేసుకోండి. ఇదే అభ్యాసం క్లీం బీజంతో చేయించాను నేను. అంతకంటే వేరే ఏం లేదు. దాని వల్ల లాభం ఏంటంటే, మీ స్వాధిష్టాన చక్రం, మూలాధార చక్రం సవరించబడతాయి. అనేక జన్మల సంస్కారాలు వాటి మీద ఆవరించి ఉన్నాయి. వాటిని నేను కడిగితే తప్ప మీరు మౌనాన్ని చేరుకోలేరు. లోపలికి ప్రవేశించలేరు. అంచేత సాధన చేసుకోండి. క్లీం ఎలా చేసుకోవాలో చెప్పాను మీకు. చేసుకోండి అది. స్టూడెంట్స్ చేసుకోవచ్చు. డాక్టర్స్ చేసుకోవచ్చు. బిజినెస్ పీపుల్ చేసుకోవచ్చు. ఎప్పుడు చేసుకోవచ్చు, ఎప్పుడైనా చేసుకోవచ్చు. భోజనం చేసిన తరువాత చేసుకోవచ్చా? ఖచ్చితంగా చేసుకోవచ్చు. భోజనం చేసిన తరువాత మీరు మాట్లాడుతారు కదా. మాట్లాడకుండా మీరు మౌనంగా ఉండరు కదా. అందుచేత మీరు ఏ ఏ పరిస్థితులలో మాట్లాడుకోగలరో ఆ అ పరిస్థితులలో మీరు సాధన చేసుకోవచ్చు. కాని సాధన ఉద్దేశ్యం అర్థం చేసుకోండి. క్లీం.... లం.... వం.....

క్లీం అనేది మీ రుద్ర గ్రంధిని బేధిస్తుంది. రుద్రగ్రంధి అంటే ఏంటో చెప్పాను కదా. ' రోదయతీతి రుద్రః ' మీరు దేని కోనం విచారపడతారో డబ్బు కోసమో, ఆరోగ్యం కోసమో, దేనికో దానికి వెంపర్లాడుతుంటారు కదా. రుద్రగ్రంధి మొత్తం మీద పరిష్కారం చేస్తుంది. లం వాననలు - భౌతిక జగత్తులో జన్మించడానికి ఆధారమైనటువంటి వాననలను పోగొడుతుంది. వం రుచిని పోగొడుతుంది. రుచి వల్లే కదా మనకు ఈ ఆవేదనంతా కూడా. అభిరుచి లేకపోతే, నిశ్శబ్దం మీద గనుక మనం అభిరుచి తెచ్చుకోగలిగితే అద్భుతంగా ఉంటుంది కదా. లం, వం రకరకాలుగా తిప్పి తిప్పి





చెప్పాను. మీరూ అలాగే చేయాలనేమి లేదు. మీరూ తిప్పి తిప్పి చేసుకోవచ్చు. ఉద్దేశ్యం ఏమిటి? క్లీం అన్నప్పుడు రుద్రగ్రంధి.

రుద్రగ్రంధి అంటే ఏమిటి? వెంపర్లాట. ఇది కావాలి, అది కావాలి, ఇది జరుగలేదు... అది ఎటుపోతోంది అనే బాధ . లం- భౌతిక శరీరంలో రకరకాలైనటువంటి ట్యూమర్స్, రకరకాలైనటువంటి వార్ట్స్, ఓవర్ గ్రోత్స్ అంటుంటాం కదా. వాటిని సరి చేస్తుంటుంది. వం - రక్తప్రసరణ, జ్యూసెస్,పాన్‌క్రియాటిక్ జ్యూసెస్ అని కాలేయంలో వచ్చేటటువంటి రకరకాలైనటువంటి గ్యాస్ట్రిక్ ట్రబుల్స్. వాటి మధ్య సంతులనాన్ని తీసుకొస్తుంటుంది. అది మనకు చాలా అవసరం. మనకు ఈ కాలంలో ఇలా ఉపయోగపడుతుంది ఈ సాధన. చివరకు క్లీం.

మీ ఇష్టం అన్నాగా, ఏదైనా చేసుకోవచ్చు. ఎలాగైనా చేసుకోండి. కాని 2,3 సార్లు వినండి ఆ క్యాసెట్‌ని. ఎన్ని రకాలుగా చేసుకోవచ్చో చెప్పాను. మీరు ఇంకా చాలా కొత్త రకాలుగా డెవలప్ చేసుకోవచ్చు. కాని ఉద్దేశ్యం ఏంటీ - రుద్రగ్రంధి భేదన. అంటే ఏమిటి?

*మానావమానయో స్తుల్య స్తుల్యో మిత్రారివక్షయోః ।*
*నర్వారమ్భ వరిత్యాగీ గుణాతీతన్స ఉచ్యతే ॥ (భ॥గీ॥ 14 - 25)*

అర్థం :- ఎవడు మానావ మానములందు, శత్రుమిత్రుల పక్షము నందు కూడా సమముగా ఉండునో, సకల కర్మల యందు కర్తృత్వాభిమానమును పరిత్యజించునో అట్టి పురుషుడు గుణాతీతుడని చెప్పబడుచున్నాడు.

సుఖం, దుఃఖము, మానము, అవమానము, శీతోష్ణ సుఖ దుఃఖములు వీటిని అధిగమించేటటువంటి శక్తిని ఈ శబ్దము ఇస్తుంది మీకు. దానికి తగినటువంటి మెంటల్ ప్రిపరేషన్ మీకు చేస్తుంది. లం అనేటటు వంటిది, భౌతిక శరీర నిర్మాణానికి ఉపయోగపడుతుంది. ఎముకలలో ఏమైన సమస్య ఉంటే సరి చేస్తుంది. వం అనేది జ్యూసెస్,

" రసోవైనః " ద్రవ స్థితి ఏదైనా ఉంటే ఉపయోగపడుతుంది. ఈ మూలాధార, స్వాధిష్ఠాన చక్రాలు శుభ్రపడితే తప్ప తర్వాత స్థితికి మనం వెళ్ళలేం. అంచేత తర్వాత స్థితికి వెళ్ళడానికి దీనిని అభ్యాసం చేసుకుంటూ ఉండండి. ఈసారి అనుగ్రహా మాలా మంత్రం చేస్తున్నప్పుడు ఒక గంట సేపు చేసుకోమన్నాను. గ్యాపులు పెట్టుకుంటూ వెళ్ళండి. ఇలాగ - అలాగ చేయాలనేమి లేదు. ఉద్దేశ్యం ఏమిటి అంటే శబ్దాతీత స్థితికి వెళ్ళడం. వేగంగా చేయమనటంలో కూడా అదే అర్థం. బ్లర్ అయిపోతాయిగా ఒక అక్షరంలో నుంచి ఒక అక్షరం. మళ్ళా ఏమైపోతుంది, ఆ మౌనంలోకే వెళతారు మీరు.

*శుచౌ దేశే ప్రతిష్ఠాప్య స్థిరమాసన మాత్మనః ।*
*నాత్యుచ్ఛ్రితం నాతినీచం చేలాజినకుశోత్తరమ్ ॥ ( భ॥గీ॥ 6 - 11)*

అర్థం :- పరిశుభ్రమైన భూమి యందు క్రమముగా ఒక దాని పైన మరొకటి దర్భాసన, మృగచర్మ, వస్త్రములను పరచుకొనవలెను. ఆ ఆసనము ఎక్కువ ఎత్తైనదిగానీ, ఎక్కువ నిమ్నముగా గానీ ఉండరాదు. అలాగా తనదైన ఆసనమును స్థిరముగ (కదలకుండునట్లు, కల్పించుకొని) సాధన చేయాలి.

మరి ఎక్కడ చేయాలి మౌనసాధన? - ఏకాంత ప్రదేశంలో.ఏ విధమైనటువంటి ఆశలు లేకుండా, ఏ విధమైనటువంటివి కావాలి అని కోరకుండా. అపరిగ్రహం- దేనిని స్వీకరించకుండా అనే మానసిక స్థితి ముఖ్యం. నేను ఎందుకు చేస్తున్నానంటే మా కుర్రవాడికి ఆరోగ్యం చేకూరాలి, ఎందుకు చేస్తున్నానంటే మా అమ్మాయి పెళ్ళి పోవాలి ......... దానికి ఇటువంటి సాధన చేయకండి.

ఇప్పుడుచెబుతున్న సాధన - క్లీం లం వం. నేను చెప్పానుగా దేనికి చేసుకోవాలో, ఏ ఉద్దేశ్యంతో చేసుకోవాలో. ఇప్పుడు చేసేటటువంటి సాధన దేనికి చేస్తున్నాం - ఆ మౌనం కోసం. అక్షరానికి





అక్షరానికి మధ్య ఉన్నటువంటి మౌనం. ఈ మాటలో కూడా మౌనం ఉందిగా.

*అ - క్ష - రా - ని -కి -మ - ధ్య - ఉ - న్న - టు- వం -టి -మౌ - నం*

ప్రతి అక్షరానికి మధ్య ప్రతి వాక్యానికి మధ్య మౌనం ఉంది. దాన్ని వినండి మీరు. అదీ గురువు. ఆ జ్ఞానాన్ని వినండి. ప్రయత్నించండి దానికోసం. ప్రయత్నం చేస్తూ కూర్చుందాం మనం. ఎలా కూర్చుందాం?

*శుచౌ దేశే ప్రతిష్ఠాప్య స్థిరమాసన మాత్మనః ।*
*నాత్యుచ్ఛ్రితం నాతినీచం చేలాజినకుశోత్తరమ్ ॥ ( భ॥గీ॥ 6 - 11)*

శుచి అన్న శబ్దానికి రెండు అర్థాలున్నాయి. సంస్కృతంలోనే ఆ అందం తీసుకురాగలం మనం. శుచి అనేది పావక, పవమాన, శుచి అనేటటువంటి 3 రకాల మానసిక స్థితులలో ఒకటి. పావక, పవమాన గురించి నేను చాలాసార్లు చెప్పాను. శుచి అనేటటువంటి దానికి మన వాడుక భాషలో ఏంటంటే సంకల్పం. శుచౌ- సంకల్పంతో కూర్చోవాలి. ఇంతసేపు కూర్చుంటాను. ఇక కదిలే ప్రసక్తే లేదు ఏమైనా. శుచిగా ఉన్నటువంటి ప్రదేశంలో చీమలు, దోమలున్నాయిగా ఏం చేస్తాం. సర్దుకుపోతాం. కాని సాధ్యమైనంతవరకు మీరు ఏం చేసుకోవాలంటే డిస్టర్బ్ కాకుండా ఉండాలి, ఎందుచేతనంటే - ఆ నిశ్శబ్దంలోకి, ఆ మౌనంలోకి వెళ్ళడానికి చేస్తున్న ప్రయత్నంలో ఇవన్నీ కూడా అడ్డు తగుల్తాయి మనకి. కాని ఇవన్నీ అడ్డు తగుల్తాయని సాధన మానేస్తే అవన్నీ సమకూరవు గ్యారంటీగా. అంచేతా బ్యాలెన్స్ చేసుకుంటూ

## స్థిర మాసన మాత్మన

స్థిరమైనటువంటి ఆసనంలో, ఏ ఆసనంలో కూర్చోవాలి? సాధ్యమైన టువంటి. నా సలహా ఏంటంటే మీరందరూ పద్మాసనం

నేర్చుకోండి. ఎందుచేతనంటే రేపు యోగిక్ ఫ్లైయింగ్ క్లాసెస్ చేసినప్పుడు మీరు జంప్ చేస్తారు. ఇక్కడ కూర్చుంటారు, రేపు అక్కడకు ఎగుర్తారు.

పద్మాసనంలో కూర్చోకపోతే క్రింద పడతారు. పద్మాసనం వేస్తే కాళ్ళు క్రిందకు వేళ్ళాడవు. ప్రాక్టీస్ చేయండి. అది ఒకరోజు, రెండు రోజులలో రాదు. నూనె రాసుకోండి. ఏదో ఒక అవస్థపడండి మరి. ఏం చేస్తాను నేను. కాని దీనికి, వయస్సుకి సంబంధం లేదు. కంగారు పడకండి. కాని వం సాధన చేసి, లం సాధన చేసి మీకు మోకాళ్ళ నెప్పులు ఉన్నాయంటే మీరు చేయలేదన్నమాటే. అందుచేత అన్నీ సరి అవుతాయి. ఎగరాలి బాగా, కాని ఇక్కడ ఎగరకండి. ఆ సాధన చేస్తున్నప్పుడు - కాస్త పక్కకో, అక్కడకో, ఆ డాబా మీదకో వెళ్ళండి. ఇక్కడ మాత్రం ఖచ్చితంగా యోగిక్ ఫ్లైయింగ్‌లో, చెప్పాగా నేను చేసేది ఏం లేదని, నేను చేయించేది లేదని చెప్పటంలేదా, మీరే చేసు కుంటారని, మీ బాడీ ప్యూరిఫై అయిపోతే చెప్పినట్లు మీరు చేసుకుంటే ఖచ్చితంగా మీకు యోగిక్ ఫ్లైయింగ్ వస్తుంది. అప్పుడు ఇది సరిపోదు. డన్‌లప్ పరుపులు వెయ్యాలి - ఇక్కడ. లేకపోతే టప్ అని కొట్టుకుంటుంది. కొట్టుకోనివ్వండి. దానికేముంది. ఒకసారి యోగిక్ ఫ్లైయింగ్ వస్తే తప్పేం లేదు. అంచేత-

*శుచౌ దేశే ప్రతిష్ఠాప్య స్థిరమానన మాత్మనః ।*
*నాత్యుచ్ఛ్రితం నాతినీచం చేలాజినకుశోత్తరమ్ ॥ (భ. గీ. 6 - 11)*

ఖచ్చితంగా మీరు పద్మాసనం ప్రాక్టీస్ చేసుకోండి. వయస్సుతో నిమిత్తం లేదు. గ్యారంటీగా క్లీం,లం,వం చేస్తే అన్నీ పోతాయి. పోలేదంటే చేయలేదని అర్థం అంతే. ఇంక మధ్యలో నో సొల్యూషన్. కొన్ని పద్ధతులు ఉన్నాయి దానికి. ముందే మేం పద్మాసనం వేసుకోలేము





కదా! ముందు ఇలాగే కూర్చోండి. ఎందుచేతనంటే ఏకాంతంలోకి వెళ్ళడానికి, మౌనంలోకి వెళ్ళడానికి పద్మాసనం అఖ్ఖర్లేదు. పద్మాసనాలు రేపు చేయబోయే ప్రయోగాలకి కావాలి. అందుచేత కుదరలేదు కనుక మానేశాము అని చెప్పకండి నాతో. నా సలహా ఏంటంటే సాధన చేసేటప్పుడు పద్మాసనంలో కూర్చోమనే! కనీసం భోజనం చేసి నాలుగన్నర గంటలు దాటాలి. ఇది కండీషన్. చాలా జాగ్రత్తగా దాన్ని గమనించుకోండి పద్మాసనం ఈ సాధన చేసుకోవడానికి వెయ్యాలి. పద్మాసనం వేసేది ఆసనాలు నేర్చుకొనటానికి కాదు. ఇప్పుడు చేయబోయే సాధనకి అసలు పుస్తకాలలో ఆరు గంటలు అన్నాడు.

*శుచౌ దేశే ప్రతిష్ఠాప్య స్థిరమానన మాత్మనః*
*నాత్యుచ్ఛ్రితం నాతి నీచం చేలాజినకుశోత్తరమ్ (భ.గీ. 6 - 11 )*

మరీ పైకి కూర్చోకండి, మరీ క్రిందకి కూర్చోకండి. ఎందుకంటే ఫ్లైయింగ్ జరుగుతుంది అక్కడ. జంపిగ్స్ వస్తాయి సాధనలో. అందుకని ఆ కండీషన్ పెట్టాను. యోగిని కనుక నా ఎముకలు విరగవు అనుకుంటే ఎట్లా. అందుచేత సుమారు ఆరున్నర అంగుళాల ఎత్తు రఫ్‌గా, అంతకంటే ఎక్కువ అఖ్ఖర్లేదు. మీరు కూర్చునేటటువంటి ఆసనం కొంచెం ఎత్తు ఉండాలి, 3,4 అంగుళాలు ఉండాలి. లేదా 6 అంగుళాల ఎత్తు అన్నా వుండాలి. మీ మీ ఆసనాలు మీరు తెచ్చుకోగలిగితే చాలా మంచిది. ఎందుకంటే ఆసనాలు కూడా విశేషమైనటువంటి ఛార్జ్ పొందుతాయి.

అందుచేత రేపట్నించి ఎవరి ఆసనాలు వాళ్ళు తెచ్చుకోటానికి ట్రై చేయండి. ఆసనాలకి కాస్త ఖాళీ ఉంచుకొని ఒకళ్ళ ఆసనం ఒకళ్ళకి తగలకుండా ఉండేలా చూసుకోండి. ఈ సాధన రేపు చేయబోతున్నాం గనుక.

## చేలాజిన కుశోత్తరమ్

క్రింద దర్భాసనం, దాని పైన చర్మం, దాని పైన వస్త్రం ఈ మూడింటికి విశేషమైనటువంటి సాధనా ఉద్దేశ్యాలున్నాయి. దర్భాసనం మీద కూర్చుని చేసేటటువంటి సాధన. చేలాజినం అంటే జింక లేక పులిచర్మం అంటారు. కాని మనక్కూడా చర్మం ఉందని నా డౌట్. అంచేత మనం గుడ్డ వేసుకొని కూర్చుంటే మన చర్మం కూడా ఆసనంగా పనిచేస్తుందని నా భావన. కాని ఇక్కడ మాత్రం మీరు రేపు ఏదైనా ఒక బట్ట, సిల్కు బట్టలు వద్దు, ఖద్దరు కాని, కాటన్ కాని స్క్వేరిష్‌గా ఉండాలి. 2 అడుగులు, 3 అడుగులది తెచ్చుకొని దాని మీద కూర్చుందాం. ఎరుపు రంగు తీసుకుందాం. తరువాత మీ ఇష్టం. కూర్చుని మనస్సును ఏకాగ్రపరచి మనోవ్యాపారములను అరికట్టి అంతఃకరణ శుద్ధి కొరకు ధ్యానాన్ని అభ్యసించవలెను. ధ్యానం ఎలా అభ్యసించాలో మనం ఇంతసేపు మాట్లాడుకున్నాం కదా. శరీరం గురించి చెప్తున్నాడు వినండి.

*సమం కాయశిరోగ్రీవం ధారయన్నచలం స్థిరః*
*సంప్రేక్ష్య నాసికాగ్రం స్వం దిశశ్చానవలోకయన్ ॥ (భ.గీ. 6 - 13 )*
*ప్రశాన్తాత్మా విగతభీ ర్బ్రహ్మచారి వ్రతే స్థితః*
*మనస్సంయమ్య మచ్చిత్తో యుక్త ఆసీత మత్పరః॥( భ.గీ. 6 - 14 )*

అర్థం :- ధ్యానం చేయువాడు శరీరం, శిరస్సు, కంఠము, సమముగా నిలిపి కదలక స్థిరంగా నున్నవాడై, దిక్కులను చూడక నాసికాగ్రమును వీక్షించును. ప్రశాంత హృదయుడై, నిర్భయ మనస్కుడై, బ్రహ్మచర్య వ్రతనిష్ట కలిగి మనస్సును బాగుగా నిగ్రహించి, నా యందు చిత్తము గలవాడై నన్నే పరమగతిగా నమ్మి, సమాధియుక్తుడై ఉండవలెను.





అది ఏమిటీ, ఎలా ఉండాలి అనేది రేపు చూద్దాం. ఒకసారి కళ్ళు మూసేసుకోండి. నడుం తిన్నగా పెట్టుకోండి. పద్మాసనం వేసుకోగలిగే వాళ్ళు వేసేసుకోండి. కాని రేపు దానికి తగినటువంటి బట్టలు వేసుకొస్తే ఇంకా మంచిది. గాలి లోపలికి వెళ్తున్నప్పుడు రెండు నాసికల్లోంచి, కనుబొమ్మల మధ్య క్రిందన ఎక్కడో ఎంటర్ అవుతుందో మన శరీరంలోకి మీకే తెలుస్తుంది అది. అక్కడ దృష్టి పెట్టుకోండి రిలాక్స్‌డ్‌గా. మౌనంలోకి వెళ్ళిపోండి......... శ్వాసను తక్కువ చేయఖ్ఖర్లేదు, ఏమీ చేయఖ్ఖర్లేదు. అలా కళ్ళు మూసుకొని రిలాక్స్ అయిపోండి.

ఇవాళ నేను 5 గంటల నుంచి ఇప్పటి వరకు చెప్పింది గుర్తు చేసుకోండి. ఏమి జరిగిందో జ్ఞప్తి చేసుకోవడమే, సాధన చేయటం. ఏం లేదు. కూర్చున్నారు, ఏం చెప్పానో, ఏం చేయించానో, మీరేం చేసారో! ఈ క్షణం వరకు మీరు ఏం విన్నారో అంతా జ్ఞప్తికి తెచ్చుకోండి. నేను మళ్ళా కళ్ళు తెరవమన్నప్పుడు, మాట్లాడకుండా కాగితం, పెన్ను తీసుకొని రాసేయండి. పుస్తకాలు మీ దగ్గర ఖచ్చితంగా ఉండి ఉండాలి.

కొత్తగా వచ్చిన వాళ్ళైనా సరే వాళ్ళు కూడా రాయాల్సిందే. నేను కళ్ళు తెరవమన్నప్పుడు ప్రక్కవాళ్ళతో ఏమీ మాట్లాడకండి, చూడకండి. కాగితం, పెన్ను తీసుకొని రాసేయండి. లేనివాళ్ళు కళ్ళు మూసుకొని మళ్ళీ గుర్తు చేసుకోడానికి ప్రయత్నం చేయండి.

# ఆధ్యాత్మికత - పరిణామ క్రమం

ఆధ్యాత్మిక విజ్ఞానం అనేది ఏ ఉద్దేశ్యంతో మనం నేర్చుకుంటున్నాము, దాని లక్ష్యం ఏమిటో అతి స్పష్టంగా మనకు తెలిస్తే తప్ప ఈ దీక్షల యొక్క రహస్యం మనకు అర్థం కాదు. రకరకాలైనటువంటి అవగాహనలు, రకరకాలైనటువంటి విమర్శలు ఆధ్యాత్మికత మీదున్నాయి.

మనం ఇక్కడ నేర్చుకుంటున్నది ఏంటంటే పరిణామ క్రమాన్ని మన చేతుల్లోకి తీసుకోవడం. ***ఆధ్యాత్మికత అంటే సింపుల్‌గా ఒక్క లైన్ డెఫినిషన్, పరిణామ క్రమాన్ని మన చేతుల్లోకి తీసుకోవడం.*** మరి పరిణామ క్రమాన్ని మన చేతుల్లోకి తీసుకోవడానికి ప్రకృతి దాన్ని 7 వర్గాలుగా విభజించింది. అందువల్ల మనకి 7భూమికలున్నాయి. 7 దీక్షలున్నాయి, 7 కేంద్రాలున్నాయి, 7 రంగులున్నాయి, సప్త ఋషులున్నారు, సప్త సముద్రాలున్నాయి. అన్నీ ఏడు ఏడు ఉండటానికి కారణం ఏంటంటే మన యొక్క పరిణామ క్రమము 7గా విభజింపబడింది. కాని పృథ్వీ మీద ఉన్నటువంటి జీవకోటి యొక్క పరిణామ క్రమము 12గా విభజింపబడింది. అక్కడ ఆ గందరగోళాన్ని మనం కాస్త జాగ్రత్తగా అర్థం చేసుకుంటే తప్ప ఈ దీక్షా విధానాలు, మనం చేస్తున్నటువంటి సాధనల యొక్క అంతరార్థం మనకు బోధపడదు.

## *దేవాలయాలు - ఆధ్యాత్మిక సాధన*

ఓ కలం కొనుక్కునే ముందు దానిని మనం ఉపయోగిస్తామా, ఉపయోగించమా అని ఆలోచిస్తాము, మన దగ్గర డబ్బులున్నాయి





కదా అని పనికిరానిది కొనము. ఒక సైకిల్ కొనాలన్నా, ఒక స్కూటర్ కొనాలన్నా ఏదైనా ఒక వస్తువును మనం కొనాలంటే దానిని ఉపయోగించకుండా కొనం. కొంటే ఏమంటాం వాడ్ని, మూర్ఖుడు అంటాము.

మరి ఆధ్యాత్మిక సాధన యొక్క రహస్యాన్ని తెలుసుకోకుండా వాటిని ఎందుకు చేస్తున్నాము, ఎందుకు ఉపయోగపడతాయి, తెలుసుకోకుండా ఒక విశాల మానవ సముదాయము ఆధ్యాత్మిక సాధన చేస్తోంది. చేయడమే కాకుండా ఆధ్యాత్మిక సాధనకు కేంద్ర బిందువైనటువంటి దేవాలయాలను - దానికి తప్ప మిగతా వాటికి ఉపయోగించుకొంటోంది.

అందుచేత మనము ఇక్కడ చేసేటటువంటి ప్రయత్నాలు రెండున్నాయి. ఒకటేంటంటే ఆధ్యాత్మికతను పరిణామ క్రమంతో జోడించుకొని, పరిణామక్రమంలో మన పాత్ర, పరిణామ క్రమంలో మనం ఏం చేయాలి అనేది నిర్ణయించుకోవడానికి తగిన సాధన సంపత్తిని ప్రోది చేసుకుంటూ, ఈ సాధన సంపత్తి మాత్రమే ఉండవలసినటువంటి దేవాలయాలను దోష భూయిష్ఠంగా ఉంచకుండా, దేవాలయాలలో జరగవలసినటు వంటి కార్యక్రమాలు ఇవి అని తెలియచేయాలి. అంటే ఏమిటి, అటు వంటి దేవాలయాలను మనం నిర్మించాలి. ఇప్పుడున్నటువంటి దేవాలయాలలో మీరు దీనిని తీసుకొచ్చి పెట్టలేరు. ఎందుచేతంటే ఆ దేవాలయ సంఘటన, ఆ దేవాలయం నిర్మాణమే అననుకూలంగా ఉంటుంది. ఈ విధమైనటువంటి పరిణామక్రమాన్ని తెలుపటానికి దీన్ని మళ్ళీ మనస్సులో గుర్తుంచుకోండి. మీరు ఆధ్యాత్మిక సాధకులై ఉంటే క్లీం

అనేసి, ఓం అనేసి అనుగ్రహమాలామంత్రం జపం చేస్తే ఎందుకూ పనికిరాదది. అది ఎప్పుడు పనికొస్తుంది, వాటిని ఉపయోగించుకోగలిగితే, ఉపయోగించుకోకపోతే పెట్టుకొని ఏం లాభం? ఇప్పుడు శ్రీకరమూర్తి లేడు.(ఇతను మాస్టరుగారి కంప్యూటర్ వర్క్ చేసేవాడు. ఆయన ఊహలకి కంప్యూటర్ ద్వారా రూపం ఇచ్చేవాడు) నా షేపులు మారిపోతున్నాయి. ఏదీ గీయ లేకపోతున్నా కంప్యూటర్‌లో. పెట్టుకొని కూర్చున్నానది. రోజూ టుక్ టుక్ అంటున్నదది. అంతే అది, అనుకున్న పరిణామలు, ఫలితాలు రావట్లా, రావట్లేదని నాకు ఎందుకు తెలుసు?దేని కోసం దానిని ఉపయోగించుకోవాలో దాన్ని ఉపయోగించుకోనేటటువంటి వ్యక్తి ఉపయోగించుకొని ఏ ఫలితాలు తీసుకొచ్చాడో తెలుసు గనుక.

### ఋషుల యొక్క జీవిత విధానాలు

అదే ఆధ్యాత్మికతలో మీరు ఉపయోగించుకోండి. ఋషుల యొక్క జీవిత చరిత్రలు, ఋషుల యొక్క జీవిత విధానాలు తెలుసుకోండి. మన ఆదర్శాలు దాని కంటె తక్కువ స్థాయిలో మీరు ఆధ్యాత్మిక వ్యక్తులు అవుదామనంటే అవ్వరు. అదొక్కటే లక్ష్యం. సైంటిస్టు అవ్వాలంటే మీరు సైన్సు బట్టీ కొడితే లాభం లేదు. ఒక్క భారతీయుడి పేరు నోబుల్ ప్రైజ్ విన్నర్స్‌లో మనకు కనిపించదు. కాని కోట్లు కోట్లు మనం తగలేస్తాం రీసెర్చ్‌కి. కోట్లు కోట్లు రూపాయలు మనము బి. యస్. సీ. కి, గ్రాడ్యుయేట్స్‌కి పెడుతున్నాము. మా కాలేజీలోనే కొన్ని లక్షల రూపాయల కెమికల్స్ ప్రతీ సంవత్సరం సింక్‌లో పారబోస్తున్నాము. "మా కాలేజీలోనే". మిగతా కాలేజీలలో మీరే ఊహించుకోండి. అంటే ఇన్ని కోట్ల కోట్ల రూపాయలు ఉపయోగించుకుంటూ ఏం సైంటిస్టులను తయారుచేస్తున్నాం మనం?





అసలు సైన్సు అంటే ఏమిటో తెలియని వాళ్ళని తయారు చేస్తున్నామని నా నమ్మకం. గాఢమైనటువంటి నమ్మకం ఏంటంటే ఈ రోజులలో సైన్సు అంటే ఎవ్వరికి తెలియదు. ఏం తెలుసు? వాళ్ళు బట్టీ కొడతారు. వాళ్ళు బట్టీ కొట్టిన ఫార్ములాలు కాగితం మీద పెడతారు. వాళ్ళు కరెక్టుగా బట్టీ కొట్టారా లేదా? మనం దానికి మార్కులు వేస్తాం.

### మేధస్సు- సూత్రాలను ఉపయోగించుకోగలుగుతున్నారా?

కాని ఆ సూత్రాలను ఉపయోగించుకోగలుగుతున్నారా? లేదా? ఉపయోగించుకుంటున్నారు వాళ్ళు ఖచ్చితంగా. సైన్సులో అభివృద్ధి కనిపిస్తూనే ఉందిగా. విదేశాలలో అందరూ సైంటిస్టులు అని నేననటం లేదు. విదేశాలలో ఉన్నటువంటి ప్రతి వాడికి అద్భుతమైనటువంటి మేధస్సు ఉందని నేనటం లేదు. అసలు సైన్సుని ఎలా ఉపయోగించు కోవాలో తెలిసిన వాళ్ళు కొద్దిమంది ఉన్నారు గనుక వాళ్ళు చంద్రమండలంలోకి వెళ్ళిపోతున్నారు. కుజగ్రహంలోకి వెళ్ళిపోతున్నారు. శుక్రగ్రహంలోకి పంపించేయగలుగుతున్నారు స్పుత్నిక్స్‌ని, రాకెట్స్‌ని వాటిని.

రకరకాలైనటువంటి ఆధునిక పరికరాలు ఈ ఇంటర్‌నెట్, వెబ్, కంప్యూటర్ ఇవన్నీ ఇండియాలో ఎందుకు అభివృద్ధి కాలేదు. ఎందుకు అభివృద్ధి కాలేదు అనే దానికి ఒక విచిత్రమైనటువంటి ఆవేదన ఉంది. విదేశీయులు కూడా గాభరా పడిపోయే ఊహకందనటువంటి, అద్భుతమైనటువంటి వేద విజ్ఞానము మన దగ్గర ఉన్నది. ఆ వేద విజ్ఞానాన్ని కేవలం 2,3 మాటలు నేర్చుకున్నటువంటి వ్యక్తులు ఆ విదేశాలకే వెళ్ళి అద్భుతమైనటువంటి భౌతిక ప్రగతిని సాధించ గలుగుతున్నారు. అంతేకాని యోగా పేరుతో తప్పులు చెపుతున్నారనటం

లేదు. వాళ్ళు చెపుతున్నవి వేదాలలో చెప్పినటువంటివే. ఆ విధానాలే చెపుతున్నారు కాని పరిపూర్ణత లేదు వాళ్ళకు కూడా. పరిపూర్ణత ఉన్నటువంటి కొంత మంది వ్యక్తులు పరిపూర్ణత్వం వైపుకు మానవ జాతిని తీసుకువెళ్ళదలచుకుంటే వాళ్ళకి వాళ్ళ దేశాలలో గుర్తింపు లేదు, గౌరవం లేదు. దానిని మనం గుర్తుంచుకోవాలి.

## ఋషులు అయ్యే దీక్షను స్వీకరించండి

ఇది మనం సాధించాలి అంతే తప్ప, ఇక్కడ కూర్చొని ఓం భూర్భువః స్వః క్లీం హ్రీం శ్రీం హాం ఫట్ అంటే ఏం లాభం లేదు. మారాలి మీరు. ఏ క్షణం నుంచి మారతారు మీరు? ఎమ్.బి.బి.ఎస్. క్లాసులో ఎంటర్ అయిన క్షణం నుంచి వాడు డాక్టరే. డాక్టరు అని పిలుస్తాం మనం. బ్రాకెట్స్‌లో పెడతాం. కాని వాడు డాక్టరు అవుతాడు కదా గ్యారంటీగా. అలాగే మీరు ఋషులే. అందులో సందేహం ఏమీ లేదు. ఆ ఋషిమయ జీవితంలో జీవిస్తాం అనే నిర్ణయమే దీక్ష, ఆ దీక్ష ఎవ్వడు ఇవ్వడు మీకు. చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. దీక్ష ఎప్పుడు కూడా కోర్సు పూర్తి అయిపోయిన తర్వాతే ఇవ్వతగినది, ఇస్తారు. దానినే "దీక్షాంత సమారోహము" ( కాన్వొకేషన్) అంటాము. బి.ఎస్.సి. డిగ్రీ ఎప్పుడు ఇస్తారు? పరీక్ష ముందు ఇస్తారా? పరీక్షల్లో మీరు పాసైపోయిన తరువాత, మీరు ఏ శ్రేణిలో పాసయ్యారో తెల్సిన తరువాత అంతా కలిసి ఒక్క సమారోహంగా, ఒక ఉత్సవంగా జరుపుకుంటారు.

అందుచేత దీక్ష ఒక పండుగ లాగా మారాలి. అందుచేత దీక్ష మీరు స్వీకరించుకొని మేము ఆ స్థాయిలో గొప్ప వాళ్ళమవుతాము అని సాధన చేయాలి. మరి మీకు పరీక్ష పెట్టేదెవరు? మీకు సిలబస్ చెప్పేదెవరు? సిలబస్ మనకు ఎలా తెలుస్తుంది? మనం గనక కాస్త




కళ్ళు తెరుచుకొని, మనం ఉన్నచోటనే దాన్ని గమనించుకోగలిగితే, మీరు ఎక్కడ ఉన్నారో అక్కడే ఎగ్జామినర్ ఉన్నాడు. ప్రశ్నా పత్రం ఉంది, విద్యార్థి ఉన్నాడు, ఫలితం కూడా ఎప్పుడో కాదు ఆ క్షణంలోనే తెల్సిపోతుంటుంది. మళ్ళా ఎప్పుడో మీరు ఆలోచించి చేయనక్కరలేదు. ప్రతీ క్షణము కూడా మీకు పరీక్షే. అది మీరు జ్ఞప్తికి ఉంచుకోండి. అంతే తప్ప ఆషామాషీగా గనుక మీరు ఈ వ్యవహారంలో తలదూరిస్తే, మళ్ళీ మనం కూడా ఒక పెద్ద తప్పుకి జన్మనిచ్చిన వాళ్ళమౌతాము. అది జరుగకుండా కాపాడుకోండి. ఎలాగూ జరగన్వను నేను. చూస్తూనే ఉంటాను. కాని కేవలం నా మీద ఆధారపడకండి మీరు. మీరు కూడా చాలా జాగ్రత్తగా ఈ విషయాన్ని గుర్తుంచుకోండి.

## వేదావతరణ జరిగిపోయింది

వేద విజ్ఞానం ఖచ్చితంగా తిరిగి భూమ్మీద అవతరించినది. భూతకాలం వాడాను నేను. జాగ్రత్తగా గమనించుకుంటూ ఉండండి రాబోతున్నది కాదు. వచ్చేసింది. ఒక పుస్తకం రాయాలనుకుంటాడు ఒక రచయిత. వాడు కాగితం మీద కలం పెట్టకముందే పుస్తకం అంతా వాడి మనసులో ఉంటుంది. లేకపోతే వాడు రచన మొదలుపెట్టలేడు. ఒక అధ్యాయం తర్వాత ఒక అధ్యాయం రాయడు ఎవ్వడూ కూడా. నవల రాయాలంటే తెలుసు కదా మీకు.

సినిమా మీరు చూడటానికి వెళ్ళకముందే సినిమాలోని ప్రతి సంఘటన కూడా రీలు బద్ధమై ఆ ప్రొజక్టర్ ముందు ఉంది. మళ్ళీ మీరు మొదటి నుంచి చూస్తారు. అలాగే వేద విజ్ఞానం భూమ్మీద తన పరిపూర్ణమైనటువంటి, విస్తృతమైనటువంటి శక్తితో అవతరించింది. దాన్ని మీరు దర్శించగలగాలి.

### దర్శనం ఎలా ఉండాలి?

ఆ దర్శించడానికి వేద విజ్ఞానం యొక్క మొత్తం విస్తృతిని మనం ఓం అనేటువంటి అక్షరంతో సూచించుకుంటాము. అ,ఉ,మ లో మనం చెపుతున్నది జాగ్రదావస్థ, స్వప్నావస్థ, సుషుప్తావస్థ. ఈ జాగ్రదావస్థనే " క్లీం " సాధన అంటాము. స్వప్నావస్థనే " శ్రీం" సాధన అంటాము, నిద్ర, సుషుప్త స్థితిని " హ్రీం" సాధన అంటాము. అందుచేత ఓంకారం దేనిగా మారుతుంది అంటే హ్రీం, శ్రీం, క్లీం గా మారుతుంది. ఎందుకు ముందు హ్రీం పెట్టాం అంటే మనకు జాగ్రదావస్థ ముందు వస్తే ప్రకృతిలో సుషుప్తి వస్తుంది. సుషుప్తి నుంచి స్వప్న స్థితిలోకి దిగుతాము. స్వప్న స్థితిలో నుంచి జాగ్రదావస్థితిలోకి దిగుతాము. ఈ గమనాన్ని మీరు చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. అందుకే 15వ అధ్యాయంలో భగవద్గీతలో తల్లక్రిందులైనటువంటి చెట్టుని చూపిస్తారు. మన జీవితాలు కూడా శీర్షాసనాలు వేయాలి. మీ యొక్క ప్రాముఖ్యత భౌతిక జగత్తులో సున్నా అవ్వాలి. సూక్ష్మ జగత్తులో కొంచెం పెరగాలి. నిద్రా స్థితిలో పరిపూర్ణత్వం రావాలి. ఆ స్థితికి ఎదగాలి.

### బాధలు ఎందుకు వస్తున్నాయో గమనించండి

కాని మన జీవితాల యొక్క గందరగోళం ఎలా ఉంది? భౌతిక స్థితిలో వచ్చేటటువంటి మార్పులకు ఆధ్యాత్మికతకు లింకు పెట్టుకుంటున్నాం. లింకు పెట్టుకోఖర్లేదు అని చెబుతుంది ఆధ్యాత్మికత. మరైతే భౌతిక జీవితంలో మరింత కష్టమయంగా జీవించాల్సిందేనా? వేళ్ళు గట్టిగా ఉండాలంటే వేళ్ళకి భూమి నుండి శక్తి అందుతూ ఉంటే పైన ఉండే చెట్టు పచ్చగా ఉంటుంది. ప్రతి ఆకు ఆకుపచ్చగానే





ఉంటుంది. ఏ ఆకు ఎండిపోదు. ఆకు ఎండిపోయింది అంటే అర్థం ఏంటన్నమాట. ఆ ఆకుకు సంబంధించినటువంటి వ్రేళ్ళు భూమి లోపల నశించాయి అని అర్థం. అందుచేత మనం నిద్రా స్థితిలో ఈ భౌతిక జగత్తులో ఇచ్చేటటువంటి వ్రేళ్ళని సమానంగా చూసుకోగలిగితే భౌతిక జగత్తులో కష్టాలు ఎందుకు ఉంటాయి? ఉండవు. ఉండకూడదు. కాని మీరు కావాలని కష్టాలు ఆహ్వానం చేస్తే? ఎవరు ఏమి చేయగలరు?

### అర్హత ఉంటేనే పరీక్ష

బి.యస్సీ. చదువుతున్నాడు విద్యార్థి, కాలేజీకి వెళతాడు, వస్తాడు బాగానే ఉంటుంది. కాని సంవత్సరము పూర్తవుతుందే అప్పుడు కష్టంగా ఉంటుంది. పరీక్షలో ఉండేటటువంటి కష్టాన్ని ఎదుర్కోవాలని వాడికి తెలీదా? బి.ఎస్.సి లో చేరాడంటే అర్థం నీవు ఖచ్చితంగా ఆ కష్టాన్ని ఎదుర్కోవాలని. అలాంటి కష్టాలే వస్తాయి సాధకుడికి. వాడు ఆహ్వానించుకున్నటువంటి కష్టాలు. వాడు అర్థం చేసుకున్నటువంటి కష్టాలు మాత్రమే వస్తాయి. మిగతావి రావు వాడికి.

అంచేత సాధకుడి జీవితంలో కష్టాలు ఉంటాయా, ఉండవా అంటే మామూలు వ్యక్తి జీవితంలో కంటే పరీక్షలు ఎక్కువ ఉంటాయి. చదువుకునే వాడికే పరీక్షలు ఎక్కువ ఉంటాయి. కాని చదువు మానివేసిన వాడికి ఏముంటుంది? అంతా హాయిగానే ఉంటుంది. అంచేత చదువు మానివేసిన వాడ్ని చూసి చదువుకుంటున్న వ్యక్తి ఈర్ష్య పడ్డాడనుకోండి. వాడి ఈర్ష్యకి అర్థం లేదు. వాళ్ళు చాలా ఆనందంగా ఉన్నారు మాస్టారు అంటే సరే మంచిది, బాబు నువ్వు కూడా చదువు మానేయ్, నువ్వు కూడా అంత ఆనందంగానే ఉంటావు అంటాను.

అనేక రకాలైనటువంటి అనుమానాలు తిరిగి తిరిగి వస్తాయి గనుక మీకు నేను చెబుతున్నాను. సుఖంగా ఏం ఉండదు. కాని ఆనందంగా మాత్రం ఉంటుంది. కనుక పరిణామ క్రమాన్ని అర్థం చేసుకొని మీ జీవిత విధానాన్ని మీదైనటువంటి రీతిలో మీరు మలుచుకోవచ్చు.

మళ్ళీ ఆ మాటని చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. మీదైనటువంటి రీతిలో మలచుకుంటారు. ఋషులు చెప్పినటువంటి రీతిలో మీరు మలచుకోరు. ఒకసారి ఆ సత్యాలు మీకు అర్థమైనట్లైతే, ఒకసారి మీరు ఆ స్థితికి ఎదిగిపోతే మళ్ళీ మీకు పూర్తి స్వేచ్ఛే. మీకు ఇలాగే జీవించాలని ఆజ్ఞ లేదు. ఇలాగ జీవించాలి, అలాగ జీవించాలి అనేటటువంటి ఆలోచన కూడా పరిపూర్ణంగా మీ మీదే ఉంటుంది.

## భౌతిక జగత్తు - జీవితం

ఈ అవగాహన మనసులో ఉంచుకొని, భౌతికజగత్తులో మనం ఎలా జీవించాలి అనేటటువంటి దాన్ని క్లీం బీజ సాధనలో అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం. భౌతిక జగత్తులో అంటే? జాగ్రదావస్థలో. జాగ్రదావస్థలో మన జీవితం 5 ఇంద్రియాలకి లొంగిపోతుంది. శబ్ద, స్పర్శ, రూప, రస, గంధ పై నుంచి క్రిందకి వస్తున్నాం మనం. శబ్దం, శబ్దం నుంచి స్పర్శ, స్పర్శ నుండి రూపం,రూపం నుండి రుచి, రుచి నుండి గంధము. సాధన రివర్స్ గేర్‌లో వెళ్ళాలి కదా! క్రింద నుంచి పైకి ఎక్కుతాము మనము. కాని ఈ సాధన పరిపూర్ణత్వం కాదు. ఈ సాధన మనం ఏం చేసినా ఎక్కడ చేసుకుంటున్నాము? భౌతిక జగత్తులో జాగ్రదావస్థలో చేసుకుంటున్నాం మనం. కాని మన లక్ష్యం ఏమిటి? జాగ్రత్, స్వప్న, సుషుప్తి ఈ మూడింటిని దాటి వెళ్ళిపోవాలి." శివం, శాంతం, అద్వైతం, చతుర్థం





మన్యం తే స ఆత్మ " అంటాడు వేదాలలో ఈ స్థాయిని.' శివం' అంటే మంగళకరంగా మన భౌతిక జీవితం ఉండాలి. మనకి మంగళం జరగాలి. మంచి జరగాలి, మన చుట్టూ ఉన్న వాళ్ళకి కూడా మంచి జరగాలి అదే శివం. శాంతం- సూక్ష్మ జగత్తులో ఆవేశాలు అవి వస్తుంటాయి కదా! అవేమీ నీకు లేకుండా శాంతంగా ఉండాలి. సూక్ష్మ జగత్తులోని మనః స్థితి అది - కారణ జగత్తులో గాఢ నిద్రలో అద్వైతం అక్కడ. నువ్వు తప్ప ఇతరులు లేరు. మిగతా వాళ్ళ ఉనికి ఏమి తెలియదు. ఇది అద్వైతం. ఇది కాకుండా చతుర్థం. నాలుగవ స్థితి ఒకటుంది. అదే తురీయ స్థితి.

## వేద విజ్ఞానానికి నిచ్చెనలు మూడు

అక్కడ ఈ వేద విజ్ఞానం మొదలవుతుంది. అంచేత మీరు క్లీం అనుకోండి. హ్రీం అనుకోండి. ఏదైనా అనుకోండి. వేద విజ్ఞానం మాత్రం కాదు. వేద విజ్ఞానానికి నిచ్చెనలు మాత్రమే. అది కూడా మనం గమనించుకోవాలి. అంచేత వేదం అంటే పుస్తకాలన్నీ చదివేసి, విశ్వకర్మ మంత్రాలను వినేసి, వేదమంత్రాలన్నీ స్వరంగా మీరు పాడగలగడం వల్ల మీకు ఆ చతుర్థ తురీయ స్థితి వస్తుందా అంటే రాదు. ఎందుకు రాదో ఈ వేదాలు చదువుతున్న పండితులను చూస్తుంటే మనకి తెలుస్తూనే ఉంది కదా!

అనంతపూర్‌లో నేను డాక్టర్‌గా పనిచేస్తున్నప్పుడు తిరుపతి నుండి శ్రీం సాధన, శ్రీ సూక్తం సుస్వరంగా చదివేటటువంటి 15,16 మంది పిల్లలు వచ్చారు. చాలా అద్భుతంగా ఉంది వర్చస్సు వాళ్ళది. కూర్చుని శ్రీ సూక్తం చదవబోతున్నారు. నేను అప్పుడు ఎక్కడికో వెళ్ళబోతున్నాను. కాని మరి శ్రీ సూక్తం అనేసరికి నేచురల్‌గా

లొంగిపోతాంగా. చదవండి అన్నాను. చాలా ఆనందంగా చదివారు. ఆ స్వరం, ఆ గొంతుక ఇప్పటికీ నేను మరిచిపోలేను. అంతా స్వర బద్ధంగా, లయ బద్ధంగా చదివారు, తరువాత వాళ్ళు అడిగిన దాన్ని చూస్తే నాకు ఆ స్వరం మీద, ఆ వేదమంత్రాల మీద అనుమానం వచ్చింది. ఇప్పుడు అనుమానం లేదనుకోండి. ఆ రోజు వచ్చింది ఇంత అద్భుతంగా శ్రీ సూక్తం చదివేవాళ్ళకి అడుక్కోవలసిన అవసరం ఏం వచ్చింది? అని.

ఆ ప్రశ్నకి జవాబు మీకు ఈ సాధనలో దొరుకుతుంది. మీరు చతుర్థ స్థితికి వెళితే ఈ శ్రీ సూక్తాలు పనిచేస్తాయి. కరెంట్ కనక్షన్ ఇవ్వకుండా మీటరుని తెచ్చిపెట్టేస్తే అన్ని రకాల కరెంట్ గూడ్స్ తెచ్చిపెట్టేస్తే అవి పనిచేయవు. ఆధ్యాత్మిక జగత్తులో పరిస్థితి ఇది. చతుర్థ స్థితి. పరిణామ క్రమం మీ జీవితాలలో ప్రతిబింబించాలి అంటే ఆ శక్తి మీ జీవితాలలోకి దిగాలి అంటే మీ మానసిక స్థితి జాగ్రత్, స్వప్న, సుషుప్తావస్థలని దాటాలి. కాని దాటక ముందే ఆ ఫలితాలు మీకు కనిపించడం మొదలెడతాయి. దానికి ఆశ్చర్యమేముంది? గుంటూరు స్టేషన్ రాకముందే, గుంటూరు గురించి అవగాహన ఉన్నవాళ్ళకి ఆ లక్షణాలు కనిపిస్తాయి. కొన్ని బోర్డులు, లాండ్ మార్క్‌లు చూసి గుంటూరుకి దగ్గర పడ్డాం అని తెలుస్తుంది.

అలాగే ఆ అద్వైత స్థితిని దాటి చతుర్థ స్థితికి వెళ్ళకముందే దాని ఫలితాలు లభిస్తాయి. కాని పరిపూర్ణత రానంతవరకు మీరు ఆ స్థితిలో నిలదొక్కుకోలేరు. మళ్ళీ మళ్ళీ మనం డిస్టర్బ్ అయిపోయి క్రిందకి వచ్చేస్తూ ఉంటాము.

### దీక్ష - నిర్వచనం

దీక్ష యొక్క నిర్వచనం చెప్పాను మీకు. దీక్ష అంటే పరిణామ క్రమాన్ని అర్థం చేసుకొని, పరిణామ క్రమాన్ని తన చేతిలోకి తీసుకొని




మిగతా వాళ్ళందరికీ కొన్ని కోట్ల సంవత్సరాలు పట్టే పరిణామ క్రమాన్ని, కొన్ని సంవత్సరాలకి కుదించుకోగల్గే అద్భుతమైనటువంటి సాధనా విధానం. అందుచేత పరిణామ క్రమంలో మీరు వేగంగా ముందుకు వెళుతూ ఉన్నప్పుడు మీ యొక్క గమ్యాలు, లక్ష్యాలు సాధారణ మానవజాతి కంటే వేరుగా ఉంటాయి. అందుచేత వాళ్ళతో మీరు పోల్చుకుంటే నచ్చదు. వాళ్ళ పద్ధతి, జీవన విధానం వేరు. మీరు ఖచ్చితంగా అలౌకికమైనటువంటి వ్యక్తులే. ఈ భౌతిక జగత్తుకు సంబంధించి నటువంటి వ్యక్తులు కారు. ఇది మీరు మనసులో పెట్టుకుంటే చాలామంది మీ మీద వేసేటటువంటి నిందల్ని మీరు పట్టించుకోరు. పట్టించుకుంటే క్రిందకి పడిపోతాం.

### ఇంద్రియాలను మలచుకోవటం

క్లీం బీజ సాధన జాగ్రదావస్థలో మనం ఎలా జీవించాలో భగవద్గీత మొదటి ఆరు అధ్యాయాలలో చెప్తుంది. ఆరవ అధ్యాయము పరిపూర్ణమైనటువంటి సాధనా విధానాన్ని ఇచ్చేనన్తుంది. ఐదు ఇంద్రియాలను, ఐదు తత్త్వాలను పరిణామ క్రమాన్ని అర్థం చేసుకోవడానికి ఏ విధంగా మలచుకోవాలో, మన జీవితాన్ని ఇతరుల మీద ఆధారపడకుండా జీవించడానికి కావలసిన మార్గ దర్శక సూత్రాలని ఇస్తుంది. ఆరవ అధ్యాయము మొత్తము క్లీం సాధన యొక్క పరిపూర్ణమైన రహస్యాన్ని అందచేస్తుంది.

దీనిలో భాగంగా నిన్న సన్యాసము - యోగము గురించి చదువుకున్నాము. ఈ రెండింటికి మధ్య పూర్వ కాలంలో ఉన్న తేడాలను చదువుకున్నాము. ఇప్పుడు యోగికి - సన్యాసికి మధ్య గల తేడా ఎవరికీ తెలియదు. సన్యాసి అనేవాడు అన్నీ వదిలేసుకుంటాడు. యోగి

అనేవాడు అన్నీ చేస్తాడు. కాని కర్మఫలాన్ని వదిలేనుకుంటాడు. ఖచ్చితమైన సాధకులు లేకపోవడానికి కారణం ఈ తేడాని, ఈ విషయాన్ని మర్చిపోవటము. ఒక సన్యాసి అయినా యోగి అయినా వారి ఉద్దేశ్యము ఈ జీవితము యొక్క పరిణామము దేని కొరకు? దీనికి మొట్టమొదటి నిర్వచనం భగవద్గీత చెప్పేది - నీవు ఎక్కడున్నావో అంతకంటే మంచి స్థలంలో నీవుండలేవు. అంతకంటే అద్భుతమైన స్థలము మీకు సాధనకు దొరకదు. అంతకంటే మంచి స్థలానికి నువ్వు వెళ్ళాలనుకుంటే ఖచ్చితంగా నీవు సాధకుడివి కావు. అందరూ తీర్థ యాత్రలకి వెళుతున్నారని నీకు వీలు లేకపోయినా వెళుతుంటే తప్పు. దీనిని అసిధారా వ్రతము అంటాము. అంటే కత్తి మీద సాములాంటిది. సెలవు ఉంది. సెలవు పెట్టి యాత్రలకు వెళ్ళొచ్చా? వెళ్ళకూడదా? తెలీదు. ఏది సరైనది? అదే అర్జునుడికి కూడా నిరంతరము గందరగోళం. మొత్తం భగవద్గీతలో ఎన్నిసార్లు అడుగుతాడో తిరిగి తిరిగి. నువ్వు రెండు చెప్పకు. ఒకటి చెప్పు, చేసేస్తా అంటాడు. ఎలా చెప్తాము ఒకటి? చెప్పలేము.

## *సంకల్పం - టైమ్ టేబుల్*

ప్రతి వ్యక్తికి ఏ రోజుకారోజు నియమాలు మారిపోతూ ఉంటాయి. కాలేజీకి వెళ్ళవచ్చా? వెళ్ళకూడదా? సి.ఎల్ పెట్టొచ్చు. కాని పరీక్ష రోజు సి.ఎల్ పెట్టొచ్చా. మీకు మీ పరిణామ క్రమం తెలిస్తే తప్ప మీరు నిర్ణయించుకోలేరు. మీ టైమ్ టేబుల్ తెలియాలి కదా! ఇది మనకున్న విచిత్రమైన పరిస్థితి. టైమ్ టేబుల్స్ ఉన్నాయి. చక్రీయ క్రమం ఉంది. ఆ విషయం మనం మరచిపోయాం. ప్రతిరోజు యజ్ఞం చేసేటప్పుడు టైమ్ టేబుల్ చెప్పుకుంటాము. ఎక్కడ నుంచి మొదలెడతాం? మహా విష్ణోరాజ్ఞయా, ప్రవర్త మానస్య అద్య బ్రాహ్మణః





ద్వితీయ పరార్థే. ఏ ద్వితీయ పరార్థే? తెలీదు. ఆ తరువాత " శ్వేత వరాహకల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే జంబూద్వీపే, భరత వర్షే భరత ఖండే............."

ఈ టైమ్ మరియు స్పేస్ కంటిన్యూటీని మనం ఎక్కడ నుంచి లాగుతున్నాం? సృష్టి ఆది నుంచి. మరి పరిణామ క్రమం అంటే ఇదంతా తెలియాలి, నేర్చుకోవాలి. ఇది తెలియకుండా మేము ఆధ్యాత్మిక వేత్తలము అంటే కబుర్లు చెప్పడమే అవుతుంది.సాధనలు చేస్తున్నాం మనం. ఏంటా సాధనలు?

*శుచౌ దేశే ప్రతిష్ఠాప్య స్థిరమాసన మాత్మనః ।*
*నాత్యుచ్ఛ్రితం నాతినీచం చేలాజినకుశోత్తరమ్ ॥ (భ.గీ. 6 - 11)*

సమాధి స్థితిలోకి వెళ్ళిపోయాడు. అంటే వెళ్ళడానికి ప్రయత్నం చేస్తున్నాడు. మరి సమాధి స్థితిలోకి వెళితే ఏమవుతుంది? ఆ రహస్యాన్ని కూడా అర్థం చేసుకోండిక్కడ. మీరు కూర్చోవటం ఎలాగైనా కూర్చోండి. బాహ్యమైనటువంటి దానిలో మీరు చూసుకోవలసింది రెండే రెండు ఇక్కడ. మీరు కూర్చున్న చోట చీమలు, దోమలు ఉంటే మీరు ఖచ్చితంగా సమాధి స్థితిలోకి వెళ్ళలేరు. కాబట్టి అలాంటివి లేకుండా చూసుకోండి. వీలైతే చాలామంది కలిసి కూర్చోగలిగితే ఇంకా లాభం వస్తుంది.

## *సామూహికత యొక్క ఆవశ్యకత*

చాలామంది అంటున్నాము అంటే ఆధ్యాత్మికత వ్యక్తిగతమైనటువంటి సాధన కాదని గుర్తుంచుకోండి. బి.ఎస్.సి డిగ్రీ మీరు ఒక్కళ్ళే కూర్చుని చదువుతున్నారా? మీకొక్కరికే పాఠం చెబుతున్నాడా లెక్చరర్? ఒకడి దగ్గర 20 మంది ట్యూషన్‌కి చేరారు.

ఇంకోడి దగ్గర 50మంది చేరారు. మీ పిల్లవాడిని ఎవరి దగ్గరకి పంపిస్తారు. 20 మంది దగ్గరకు కాకుండా 50 మంది ఉన్న దగ్గరకి పంపిస్తారు మీరు. అదే సూత్రం ఇక్కడ వర్తిస్తుంది. ఇంట్లో చేసుకుంటాం సార్ అంటారు. ఇంట్లో ఏమి తెలుస్తుంది మీకు చేసుకోవటానికి? ఎల్.కె.జి. చదువే ఇంట్లో చదువుకోలేరు. చెప్పగలమా మనం? చెప్పగలిగితే స్కూల్‌కి పంపించంగా మనం. దాని కోసం 5,000 రూ॥లు డొనేషన్. ఏం చెబుతారు అక్కడ? 'అ' ని 'అ' అనే చెబుతారు, 1 ని 1 అనే చెబుతారు. 5,000 రూ॥లు ఇచ్చి అక్కడ చేర్పిస్తున్నారు. అందుకని ఏకాంతంలో చేసుకోడానికి ప్రయత్నించకండి. మీలో ఏకాంతాన్ని తయారు చేసుకోవాలి తప్ప ఇంట్లో చదువుకుంటాం అనే జాడ్యాన్ని మీరు వదలండి. మన పండుగలన్నీ కూడా సామూహికమైనటువంటి పండుగలు.

## *స్వాతంత్ర్య సంగ్రామంలో వేద జ్ఞానం*

వినాయక చవితిని సామూహిక పండుగగా మార్చాకనే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. మన భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రను చూస్తే గోఖలే ఈ వేద విజ్ఞానాన్ని అర్థం చేసుకొని మొదటిసారిగా వినాయక చవితిని, వినాయక నవరాత్రులుగా సామూహికంగా జరుపుకొనేందుకు వీలుగా మార్చాడు. అలా మారిస్తే గాని మనకు స్వాతంత్ర్యం రాలేదు. గణేశుడు మూలాధార చక్రానికి అధిపతి. చాలా పెద్ద ఆధ్యాత్మిక వేత్తలు మన స్వాతంత్ర్య సంగ్రామంలో ఉన్నటువంటి నాయకులు. మరి ఇప్పుడున్నటువంటి లీడర్స్? ఇలా దిగజారిపోవటం అనేది పోవాలంటే మీరు **ఒంటరిగా సాధన చేయడం మానేయండి**. సామూహికంగానే చేసుకోవాల్సి వస్తుంది. ఉదాహరణకి ఉప్పు సత్యాగ్రహమే చేశారు, అది చిన్న పనే? కానీ అది





అద్భుతమైనటువంటి శక్తిగా మారిందంటే మరింత మంది ఒక చోటకి చేరారు కనుకే. అలా చేరకపోతే జరుగదు అది. 108కుండీల కంటే 1008 కుండీల యజ్ఞం గొప్పదా? అల్పమైనదా? ఎందుకు గొప్ప? 1000 మంది చేరారు కనుక, అంతకంటే ఏమీ లేదు. అది అర్థం అయికూడా సామూహిక మైనటువంటి సాధనలు చేయలేకపోతే అది భ్రష్టుపట్టినట్టే కదా.

## *దేవాలయాలలో వ్యక్తిగత సాధనా?*

శమీకుడు, సూతుడు మొదలైన అనేకమంది మహానుభావులు నందన వనములో శ్రీకృష్ణుని నిర్యాణం అయిన మరుక్షణమే సత్ర యాగము మొదలుపెట్టినారు 1000 మంది కలిసి. అంతకంటే తక్కువ మంది ఋషులు ఉండకూడదు. ఋషులు ఆ స్థాయిలో ఉన్న వ్యక్తులు. 5000 సంవత్సరాల నుండి రాత్రింబగళ్ళు చేస్తూ ఉంటే వాళ్ళకే సామూహికత సరిపోవటం లేదు. మనకి సాధనలో ఆ సామూహికత లేకపోతే చేయకండి. అంచేత మీరు ఎప్పుడు చేసినా సామూహికంగా చేయండి. అందుకే **దేవాలయాలు** ఉండేవి. దేవాలయాలలో ఆ సామూహిక సాధన ఎప్పుడైతే ఎగిరిపోయిందో అప్పటినుంచి అంతా పోయింది.

ఇప్పటికీ తిరుపతిలో ఉండే శక్తి ఏమిటి? ఆ సామూహిక శక్తే. నామజపం జరగాలి. కొన్ని కోట్ల మంది అక్కడకు వెళ్ళి "ఓం వెంకటేశ్వరాయనమః " అంటుంటే ఎన్ని కోట్ల జపం అయిపోతుందో అక్కడ తెలుసుకోండి. మరి శక్తి రాక ఏమౌతుంది. శక్తి అంటే అంతే. రహస్యం అంటూ ఏమీ లేదు. ఈ విషయం తెలిస్తే దాన్ని మీరు అభివృద్ధి చేసుకోవచ్చు. అలాంటి మంత్ర జపముతో శక్తివంతమైన దేవాలయాలు

కావాలి. ఎలాంటి దేవాలయాలు? డబ్బు కోసం, భౌతిక సంపద కోసం, భగవంతుడ్ని దేవురించే వ్యక్తులను ప్రక్కన పెట్టడం. వాళ్ళు మంచి వాళ్ళా, చెడ్డవాళ్ళా అన్న చర్చ చేయకండి. ఎదుటి వాడు తప్పు చేస్తున్నాడనే భావన వచ్చిందో మీకు, మీరే ఔట్.

## సంకల్పంలో శుభ అనేది భౌతిక జగత్తులో మంగళకరమైనది

మనవేమి చేయాలి? దాన్ని గురించి చెబుతున్నా నేను. పరిణామక్రమంలో రహస్యం బోధపడాలి అంటే సంకల్పంలో " శ్వేత వరాహ కల్పే, వైవస్వత మన్వంతరే ......... శుభకరణే, శుభయోగే అంటారు. ఎందుకు శుభ......... అనే మాట పెట్టారు అక్కడ? ప్రతీది శుభమైనదే కనుక. ప్రతీది మంగళకరమైనదే కనుక . " " శివం, శాంతం, అద్వైతం, చతుర్థమ్, మన్యంతే స ఆత్మా " అని ఇందాక చెప్పాను కదా. భౌతిక జగత్తులో ఏమి చేసినా మంగళకరంగా ఉండాలి కనుక, మంగళకరమైన వటువంటి అనే దాని పేరు శివం- శుభం. శుభం అనే వ్రాసేస్తాము అంటే సినిమా అయిపోయిందన్నమాట అంతే కదా. దాని వెనకాతల ఎంత వేద విజ్ఞానం యొక్క సంస్కారాలు ఉన్నాయో! అందుకనే ఏదైనా పూర్తి అయిపోతే శుభం అంటాం. అందుచేత భౌతిక జగత్తులో ఏది జరిగినా కూడా అది శుభమే, శివమే." శుభ నక్షత్రే, శుభ కరణే, శుభ యోగే " అన్నమాట అందుకు వాడతాము. కానీ అక్కడ మీయొక్క నక్షత్రం రావాలి. మీయొక్క కరణం రావాలి. మీ యొక్క యోగం రావాలి.

## శరీరం బయట జరిగే మార్పులకి స్పందిస్తుంది

ఈ మూడు మీ యొక్క వ్యక్తిగతమైనటువంటివి. మిగిలినవంతా అందరికి. అంటే తిధి, వారం అవన్నీ అందరికి మామూలే. కానీ యోగ,





నక్షత్ర, కరణం ఈ మూడూ వేరు వేరు. ఈమూడింటి మధ్య సంబంధంలో మళ్ళా ఏడు వస్తాయి. దాన్ని మీరు "శుచౌ దేశే ప్రతిష్ఠాత్మా " దాన్ని శుచౌ, దేశేలో పట్టుకోవాలి. ఎలా పట్టుకుంటారు మీరు? సూర్యుడు ఉదయించాడా లేదా? అనేది కళ్ళుమూసుకొని చెప్పవచ్చు. కిటికీ తలుపులు తెరచి ఉన్నాయా లేదా? అనేది కళ్ళుమూసుకొని చెప్పవచ్చు మీరు. ఎలా తెలుస్తుంది మీకు కళ్ళు మూసుకొని ఉన్నా? శరీరం బయట జరిగే పరిణామాలకి ప్రతిస్పందిస్తూనే ఉంటుంది. మీరు కనుక మౌనంగా ఉండి దీనికి స్పందించకుండా ఉండగలిగితే ఇది పట్టేసుకోగలుగుతారు. ఇవాళ ఏమి వారం అన్నది మీరు క్యాలెండర్‌లో చూసుకోనఖ్ఖర్లేదు.

## వారాలలో ఉన్న రంగుల తేడా

సూర్యుడి నుంచి వస్తున్నటువంటి కిరణాలను పట్టుకొనే పద్ధతి తెలుసుకుంటే శనివారం వచ్చేటటువంటి కిరణాలు అన్నీ కూడా శనిగ్రహం మీద ఆధారపడి ఉంటాయి. నీలం రంగులో అనేక షేడ్స్ ఉన్నట్లే, ఎరుపు రంగులో అనేక షేడ్స్ ఉన్నట్లే , శనివారం నాడు నీలం రంగు యొక్క స్థాయిలు మారుతూ ఉంటాయి. మంగళవారం నాడు ఎరుపు రంగు యొక్క స్థాయిలు మారుతూ ఉంటాయి. ఈ స్థాయిలు మారటాన్ని మీరు పట్టుకోవచ్చు. పట్టుకోలేకపోతున్నారు మీరు ఎందుకని?

## తిథి, వార, నక్షత్రాలు - సూర్యునిలోని మూడు రంగులు

కళ్ళు మూసుకొని కూర్చుంటే పట్టుకోలేరు మీరు ఎప్పటికీ. పట్టుకోవాలి దాన్ని. ఇది పట్టుకొని ఏం చేస్తారు మీరు?" స్థిర మాసన మాత్మనః " మీ ఆత్మలో మీ మనస్సును స్థిరం చేయాలి. ఆత్మ అంటే

సూర్యుడు. " సూర్యాత్మ జగతస్తు షశ్చ " అంచేత సూర్యుని నుంచి, ఆత్మ నుంచి వచ్చే కిరణాలు మూడు రకాలుగా మారతాయి. తిథి, వార,నక్షత్రాన్ని బట్టి మారతాయి. కానీ దాన్ని గమనించుకోవాలంటే పట్టకం(ప్రిజమ్) ఇక్కడ పెట్టేస్తే కనిపిస్తాయి. పట్టకాన్ని పెట్టి, స్పెక్ట్రో మీటర్‌ని పెట్టి చూస్తే ఆ రంగుల్లో తేడాని మీరు పట్టుకోవచ్చు. దాన్ని అలా పట్టుకోకుండా ఎక్కడ నుంచి పట్టుకుంటున్నాం?స్పెక్ట్రో మీటర్‌ని పెట్టి రంగుల తేడాని గమనిస్తున్నాం. కంటితో గమనించలేమా? అక్కడ నలుపుగా ఉందిగా, అక్కడ పసుపుగా ఉంది,ఆ రెండింటికి మధ్య ఆకుపచ్చ ఉంది. దాని యొక్క షేడ్స్ తక్కువ ఉన్నాయనేటటువంటి తేడా కంటికి కనిపించడం లేదు కదా! ఈ చెట్టు రంగుల ఆకుపచ్చదనం వేరు, ఆ చెట్టు యొక్క ఆకుపచ్చదనం వేరు. ఇదే కనుక కళ్ళు మూసుకొని మీరు మీ మనస్సుని " స్థిర మాసన మాత్మనః " మౌనం చేసుకొని ఉండగలిగితే ఆత్మ, సూర్యుని నుంచి వచ్చే కిరణాలలో తేడాని మీరు పట్టేసుకోగలిగితే మీకే తెలుస్తుంది. ఏ తిథో, ఏ వారమో, ఏనక్షత్రమో మీరు పంచాంగం చూడఖ్ఖర్లేదు. ఆ సాధన చెప్పాడు అక్కడ. మీరు కళ్ళు మూసుకొని కృష్ణా అని అది చేసి, ఇది చేసి కూర్చుంటే ఏమీ అవదు.

## మీ మనస్సే సహాయకారి

నిజంగానే సాధకులకు పెద్ద పులి చర్మాన్ని వేసుక్కూర్చుంటే సిద్ధి వచ్చే మాటైతే ఎంత హాయో! నాలుగు పెద్ద పులులని చంపేసి తెచ్చేసు కుందాం. ఏమీ మార్పు రాదు మీలో అలా చేస్తే. పిచ్చి భ్రమ అంతే. ఆ భ్రమ ఉన్నంత వరకు మీరు యోగ సాధకులు ఏం అవుతారు? బాహ్య జగత్తులో ఉన్న ఏ వస్తువు మీకు సహాయపడదు. ఏది సహాయపడుతుంది మీకు? మీ మనస్సు సహాయపడుతుంది. వీధి దీపం క్రింద కూర్చుని చదువుకునేవాడికి ఎక్కువ మార్కులు రావచ్చు.





ఎ.సి రూమ్‌లో మెత్తటి పరుపులు వేసుకున్న వాడు హాయిగా గుర్రుపెట్టి నిద్రపోతాడు తప్ప చదువుకోలేడు అనలేము. అంచేత బాహ్యమైన పరిస్థితుల ద్వారా యోగసాధన చేద్దాం అనే భ్రమ వదులుకోండి. భగవద్గీత మొట్టమొదట మీకు చెప్పేది అదే. మరిక్కడేం చెప్పింది? అది చెప్పేది తన భాషలో చెపుతూనే ఉంటుంది. పాపం చాలా స్పష్టంగా చెపుతుంది. మనమేం చేస్తాం. మన భాషలోకి మార్చుకుంటాం అంతే. గురువుగారు ఎప్పుడూ చెపుతూ ఉంటారు. "రాజుగారు రాజ మహిషిని దర్శించి వచ్చారు రాజ భవనానికి అన్నారుట " సంస్కృతం అప్పుడే నేర్చుకుంటున్నటువంటి వాడు మహిషి అంటే గేదె అని కూడా అర్థం ఉంది. అందుచేత అనువాదం చేశాడు. " రాజుగారు రాజు గేదెని దర్శించుకుని రాజ భవనానికి వచ్చారని". అంచేత మన అనువాదాలు కూడా అలాగే ఉంటాయి.

సూర్యుడు నీ యొక్క ఆత్మే. సప్త ఋషి వేదిక్ టెస్టు ఆప్లికేషన్‌లో చెప్పాను నేను. అభిలాక్షణిక కిరణాలు జీవాత్మది, మనస్సుదే. ఈ భౌతిక శరీరం యొక్క ధర్మాలు, రంగులు మీకు చెప్పటానికి ప్రయత్నం చేస్తాం అని. కానీ మేం ప్రయత్నం చేసి చెప్పాం అనుకోండి, మీరు కరెక్టు చేసుకోవాలి కద్దా! మాస్టారు, మీరు చెప్పిన కిరణ ధర్మాలు కరెక్టుగానే ఉన్నాయి అని.

అది చెప్పటం పెద్ద కష్టమేమీ కాదు. ఏది ఎరుపు రంగో, ఏది పసుపు రంగో చెప్పటంలో కష్టమేముంది? కానీ ఎరుపు, పసుపు కాదక్కడ. చాలా స్పష్టంగా చెప్పాను మీకు, అక్కడ ఇదంతా కూడా మానసిక ప్రవృత్తులని, ఆ మానసిక ప్రవృత్తులు ఎలా ఉంటాయన్నది స్పష్టంగా ముద్రించబడి ఉంటుంది. రంగులు అంటే మానసిక ప్రవృత్తులే. ఉదాహరణకు కోపం- ఎరుపు, శాంతం - నీలం.

## తక్షణమే మీరొక పని చేసేస్తున్నారు

ఓర్పు , క్షమ ఉంటే మొదటి కిరణం పని చేస్తోందని భావం. రెండవ కిరణం ఆ మానసిక స్థితి మీరు గుర్తించగలరా, గుర్తించలేరా ఏమిటి? ప్రేమ- ప్రజ్ఞ. అందువల్ల పెద్ద కష్టమేం కాదది. మీరు ఏదో సాధనలు చేసేయ్యాలని అనుకుంటారు. ఏ సాధనలు చెయ్యనక్కర్లేదు. అవగాహన పెంచుకోండి. ఆ అవగాహన మీరు మనస్సులో తిప్పుకోవచ్చు. దీన్ని ఉపయోగించుకోండి మరి.

| గ్రహాలు గుణాలు | కిరణాలు | అభివ్యక్తి |
|---|---|---|
| 1. సూర్యుడు సంకల్పం | అన్ని కిరణాల సమన్వయం | తక్షణమే ఆలోచన క్రియారూపం దాల్చుట |
| 2. చంద్రుడు ప్రేమ, ప్రజ్ఞ | సుషుమ్న, సురాదన | సహనము, క్షమ |
| 3. కుజుడు క్రియ | ఉదావసు | పనిలో కౌశలము |
| 4. బుధుడు సమన్వయము | విశ్వకర్మ | స్థూల, సూక్ష్మ కారణ క్షేత్రాలలో |
| 5. గురుడు విజ్ఞానం | ఉదన్వసు | ప్రకృతియే గురువు |
| 6. శుక్రుడు భక్తి | విశ్వవ్యచ | నిరంతర స్మరణ (లక్ష్యం) |
| 7. శని వ్యవస్థ | విశ్వవ్యచ | లక్ష్య సాధన కొరకు అందరూ వేర్వేరు బాధ్యతలు కలసి నిర్వహించుట |
| 8. రాహువు | హరికేశ | అమృతత్వ సాధనలు మృతులను |
| 9. కేతువు | హరికేశ | జీవింప చేయుట |





వేద విజ్ఞానాన్ని అంటే సూర్యుణ్ణి. సూర్యుడు అంటే సప్త కిరణాలు. ఆ సప్త కిరణాలు పట్టుకోవాలి మీరు. ఆ సప్త కిరణాలల్లో ***విశ్వకర్మ అనేటటువంటి కిరణము తక్షణమే ఆలోచనలని రూపుదాల్చేలా చేస్తుంది.*** ఇది మొట్ట మొదట నేర్చుకోవాలి యోగసాధకుడు. జపం మొదలెట్టాలి. ఎప్పుడు మొదలెట్టాలి! అనే కన్నా ఏ పని చేసినా మీరు తక్షణమే చేసెయ్యాలి అనేది చూసుకోండి. పొద్దున్న రెండున్నరకి నాకు సలహా ఇవ్వబడింది. కామన్‌సెన్సు ఉన్నవాడు ఏం చేస్తాడు? రెండున్నరకి ఆ సలహా ఇస్తే ప్రొద్దున్నే లేచి చేస్తాడు. తక్షణమే చేసేయడానికి అలవాటు పడాలి. అది అలవాటు పడితే మీరు చేసి తీరుతారు.

తక్షణమే చేసేటటువంటి అలవాటు మీకు వచ్చేస్తే ప్రపంచంలో ఏ శక్తి మిమ్మల్ని ఆపలేదు. కానీ మొదటి కిరణం అలాంటిది. ఏడే కిరణాలు ఉన్నాయి. మన జీవితంలో ఎనిమిదవది లేదు. ఆ ఎనిమిదో కిరణము భీష్ముడైనా అవ్వాలి, లేదా కృష్ణుడైనా అవ్వాలి. ఏడు కిరణాలే ఉన్నాయి. ఆ తర్వాతి కిరణాలు మన పరిణామ క్రమాన్ని దాటి వెళ్ళిపోతాయి. ఇటు భీష్ముడు ఎనిమిదవ సంతతే. అటు కృష్ణుడూ ఎనిమిదవ సంతతే. మొదటి ఏడు సంతతులకి మృత్యువు ఉంది. మిగితా వాళ్ళకి మృత్యువు లేదు. ఇచ్ఛామరణం ఉంది. వాళ్ళు చనిపోవాలంటే చనిపోతారు. చనిపోను అనుకుంటే చనిపోరు. ఆ వేద విజ్ఞానాన్ని మీరు సొంతం చేసుకోండి. అందువల్ల ఈ క్రింది శ్లోకం సూర్యుని యొక్క నాల్గవ కిరణం- సంతులనకి సంబంధించినది.

*శుచౌ దేశే ప్రతిష్ఠాప్య స్థిరమాసనమాత్మనః ।*
*నాత్యుచ్ఛ్రితం నాతి నీచం చేలాజినకుశోత్తరమ్ ॥(భ.గీ. 6-11)*

విశ్వకర్మా కిరణం

రంగులు పట్టుకున్నాము. బాగానే ఉంది. మీకు ఎరుపు రంగయితే నచ్చదు. మీకు లేత నీలం కూడా నచ్చదు. నాత్యుచ్ఛ్రితం నాతి నీచం సాధకుడు ఎప్పుడూ కూడా నాలుగవ కిరణంలో ఉంటాడు. అది గుర్తుంచుకోండి. ఆ కిరణం పేరు విశ్వకర్మా కిరణం. మధ్య భాగం ఆ సంధిలో ఉంటాడు వాడు. అక్షరాల్లో ఉండడు. అక్షరాలు మధ్య నున్న సంధిలో ఉంటాడు వాడు. అక్షరాల ఉచ్ఛారణ చెయ్యడు వాడు. ఆ నాలుగో కిరణం పేరే విశ్వకర్మా కిరణం. కానీ అది పట్టుకోండి నాత్యుచ్ఛ్రితం నాతి నీచం. ఆరు అంగుళాల ఎత్తు మీద కూర్చోవాలా? 4 అంగుళాల ఎత్తు ఉన్నదాని మీద కూర్చోవాలా? మీ ఇష్టం. మీకు ఏది సుఖంగా ఉంటే దాని మీద కూర్చోండి. మామూలు తలం కంటే కొంచెం ఎత్తు ఉండాలి. అది మాత్రం అవసరం. కానీ మనస్సులో ఏం చేస్తుంటారు మీరు? ఆ రంగులు వస్తుంటాయి కదా! ఆ సూర్యకిరణాలు వస్తుంటాయి కదా! మరీ చల్లగా ఉన్నా నచ్చదు మీకు. మరీ వేడిగా ఉన్నా కూడా నచ్చదు కదా! అదే లాజిక్ ఇక్కడ. పరిణామక్రమంలో ఆ కిరణాలని మీరు పట్టుకుంటున్నప్పుడు అంటే శ్వేతవరహా కల్పే దగ్గర నుంచి మొదలు పెట్టి ఈ సెకను దగ్గరికి వస్తారు మీరు. మళ్ళా బ్రహ్మ యొక్క మృత్యువు కాలానికి అంటే కల్పాంతం వరకు వెనక్కి వెళ్ళి పోతారు మీరు.

*తత్రైకాగ్రం మనః కృత్వా యత చిత్తేంద్రియ క్రియః*
*ఉప విశ్యా సనే యుంజత్ యోగమాత్మ విశుద్ధయే॥(భ.గీ॥ 6 - 12)*

అర్థం :- మనో వ్యాపారములను అరికట్టి అంతః కరణ శుద్ధి కొరకు ధ్యానమును అభ్యసించవలెను అన్నాడు. ఎలా అభ్యసిస్తాం? ధ్యానం అంటే ఏమిటి? అన్నది అవగాహన లేదు చాలా మందికి. యోగ సాధకులకి ధ్యాన స్థితి రావాలి.





# ధ్యాన స్థితి రావటానికి ముందు మీరు ఆరు స్థితులు దాటాలి

యమ, నియమ, ప్రత్యాహార, ఆసన, ప్రాణాయామ, ధారణ. ఈ ఆరూ లేకుండా తిన్నగా మీరు ధ్యానానికి వెళ్ళిపోదామనుకుంటే ఎలా? అలాంటి వాళ్ళం మనం. దాని క్రింద 6 స్థితులున్నాయని కూడా మనకు తెలియదు. ఏంటీ ఆ ఆరు స్థితులు చాలా జాగ్రత్తగా చూసు కోండి. యమ, నియమాలు - ఇవి చిన్న అభ్యాసంతో - నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్, నేచర్ ఈజ్ మై మాస్టర్ అనేటటువంటి భావనతో వచ్చేస్తుంది. అవన్నీ అభ్యాసం చెయ్యకుండా మాత్రం ధ్యాన స్థితి రాదు. ఆసనం మీకు ఏది సుఖంగా ఉంటే అది. శరీర భ్రాంతి మీకు కలగకుండా ఉండేటటువంటి ఏ ఫోజులోనైనా కూర్చోవచ్చు, పడక్కుర్చీలో కుర్చోవచ్చు. ఎలా అయినా ఫర్వాలేదు. ప్రాణాయామము అంటే ఉచ్ఛ్వాస నిశ్వాసలు క్రమబద్ధం చేసుకుంటాం. క్రమబద్ధం చేసుకున్నాక, ఇంద్రియాలకు భౌతిక జగత్తుకు సంబంధించిన అభిరుచులు కాకుండా, ఈ రుచిని అలవాటు చేస్తాం మనం. ఈ రుచి కలుగ చేస్తే ధారణ వస్తుంది. కాసేపు దాని మీద ఉంటుంది. బయటకు వెళుతుంది. మళ్ళీ వస్తుంది బయటకు వెళుతుంది. తర్వాత ధ్యానము.

ధ్యానములు చేసేవాడు వాడి దృష్టి దేని మీద ఉంటుంది-ఈ రెండే వుంటాయి. ఆ తేడా అర్థం చేసుకుని అభ్యాసం చెయ్యండి. ఇది అభ్యాసం చెప్పానే ఇందాక ఆ జ్ఞానం అంతా మీ మస్తిష్కంలో రిఫ్లక్ట్ అవుతుంది. ఎలా రిఫ్లక్ట్ అవుతుందో కూడా చెబుతాను మీకు.

## సమాధి స్థితిలో నేనే మీరు

మనం కూడా మాట్లాడుతునప్పుడు వివరించడానికి ఒక ఉదాహరణ ఇచ్చి చెప్పాలనుకుంటాం. ఆ ఉదాహరణ ఏదో ఫ్లాష్‌లో వస్తుంది. ఇంక దాన్ని మాటల్లో చెప్పడానికి మీరు అవస్త పడతారు. సరైన మాట దొరకదు. నానా గందరగోళం పడతారు కదా! అదీ ధ్యాన స్థితి అంటే. ఆ ఇన్‌ట్యూషన్‌ని, ఆ ఫ్లాష్‌ని, దాన్ని పట్టుకోండి. ఎలా పట్టుకుంటాం ఆ ధ్యానస్థితి? ఋషులు చెప్పేదేమిటంటే పుస్తకాలు మీరు చదవఖ్ఖర్లేదు. దేన్నీ మీరు పట్టుకోనక్కర్లేదు. ధ్యానస్థితిలోకి కనుక మీరు వెళ్ళిపోతే, దాని తర్వాత స్థితి సమాధి స్థితి. ఆ సమాధి స్థితిలో మీరు ఉండరు. మీరు ఏ విషయం మీద ధ్యానం చెయ్యటానికి ప్రయత్నిస్తున్నారో, దాన్ని మీరు లోపల నుంచి బయటి నుంచి కూడా చూడగలగుతారు. అదే ఉంటుంది. దర్శనమిస్తుంది. ఇప్పుడు మిమ్మల్ని చూస్తున్నాను నేను. ఎంత చూసినా మీ భౌతిక శరీరం వరకే వెళ్ళగలను నేను.

సమాధి స్థితిలో ఉండి చూస్తే నేనే మీరు అయిపోతాను. అంచేత మీ యొక్క మొత్తం సంస్కారాలు, మీ యొక్క భూత, భవిష్యత్ వర్తమాన సంస్కారాలు మీకు ఎంత తెలుస్తుందో, నాకూ అంత తెలుస్తాయి. ఆ సమాధి స్థితిలో మీరు నిరంతరం ఉండగలిగితే అంతా నిరంతరం తక్షణమే తెలుస్తుంది. అది తక్షణమే తెలియాలంటే మీకు మొదటి లక్షణం రావాలి. అనుకున్నది, ఆలోచించినది చేయవలసినది తక్షణమే చేసెయ్యటం అన్నది అవగాహన రావాలి. ఇది సూర్యుని యొక్క మొదటి కిరణం. అంచేత ఖాళీగా కూర్చున్నాం అనుకోండి కళ్ళు మూసుక్కూచున్నాం ఏమీ అవటం లేదు అనకండి ధ్యాన స్థితిలోకి





వెళితే గదా! అవటానికి ఏదన్నా. మరి ధ్యాన స్థితిలోకి వెళ్ళటానికి ఏం చెయ్యాలి? అది ఇవాళ అభ్యాసం చేసి నేర్చుకుందాం. ధ్యాన స్థితి గురించి ఒకవేళ నేను చెప్పకపోతే గుర్తు చేయండి. అంచేత

*సమం కాయశిరో(గ్రీవం ధారయ న్నచలం స్థిర: ।*
*సం(ప్రేక్ష్య నాసికా(గ్రం స్వం దిశశ్చా నవలోకయన్ ॥ (భ.గీ॥ 6 -13)*

అర్థం:- శరీరమూ, శిరస్సూ, కంఠము కదలకుండా సమంగా, స్థిరంగా ఉంచి, దిక్కులు చూడకుండా ముక్కు చివరన దృష్టి నిలిపి ప్రశాంత చిత్తంతో ధ్యానం చేయాలి.

## *సమం కాయశిరోగ్రీవం – ధ్యానంలో ఏకం చేయాలి*

శరీరమును, శిరస్సును సమానం చెయ్యమన్నాడు. ఎందుచేత మనం సమానం చెయ్యాలంటే పంబ్లర్ అంటారు ఇంగ్లీష్‌లో సమానంగా ఉందో లేదో గోడ కరక్టుగా వచ్చిందో లేదో చూస్తాము 'వడంబంతో '. అలా సమానంగా ఉందా లేదా? అని చెప్పటం లేదు. చాలా సార్లు ఆధ్యాత్మికతకి ఆ దోషం ఎక్కడి నుంచి వచ్చిందో నాకు ఇప్పటికీ అర్థం కాలేదు. సమానంగా తూకం వేసి వంట చెయ్యమన్నాం అనుకోండి. కేజి బియ్యం, కేజి నీరు, కేజి ఉప్పు, కేజి పప్పు వేశాం. సమానంగా తూకం వేశాంగా కరెక్టేనా? తప్పా అలా చేస్తే? భాష ప్రకారం తప్పు కాదు. కానీ భావం ప్రకారం ఖచ్చితంగా తప్పే. '' సమం కాయశిరో(గ్రీవం''సరిగ్గా కూర్చున్నానా మాస్టారు. అది బయటకు కనిపించదు. ఈ శ్లోకం దానికి సంబంధించినది కాదు. మహాత్ములకు, మామూలు వ్యక్తులకు సంబంధించినటువంటి సూక్తం ఒకటుంది. '' వచస్యేకం మనస్యేకం కరణ్యేకం'' అని, అంటే మనస్సులో ఉన్నదే వాక్కులో చెబుతాడని. ఆ వాక్కు రూపంలో ఉన్నదే చేతలరూపంలోకి వస్తుంది మహాత్ములకి. మామూలు వ్యక్తులకి ఆలోచనలు ఒకలాగా

ఉంటాయి, చేతలు ఒకలాగా ఉంటాయి. అంచేత " సమం కాయంశిరోగ్రీవం " లో శిరస్సు- జ్ఞానము ఆలోచనలు. అంచేత - ఆలోచనలు, ఆచరణకి, వాక్కుకి మధ్య ఉన్న సంబంధం ఇది. ఈ మూడూ ఒకేలాగా ఉండాలి. మరి వీడు కళ్ళు మూసుకొని కూర్చున్నాడు. కళ్ళు మూసుకొని కూర్చుంటే ఈ మూడూ ఒకేలా ఎలా అవుతాయి. ఎలా. చేస్తారు ఒకటి. అలా చేయటమే ధ్యానమంటే. దాన్ని చాలా జాగ్రత్తగా అవగాహన చేసుకోండి. మీకు అర్థం అయిపోతుంది ఆలోచించుకుంటే, నేను చెప్పఖర్లేదు ఇక్కడ.

### ఆలోచన ఆచరణగా మారాలి

" సమం కాయశిరోగ్రీవం " శిరస్సులో ఉన్నటువంటి ఆలోచన కళ్ళు మూసుకొని కూర్చుని దేని గురించి ఆలోచిస్తున్నారు మీరు? ఈ దేశ కాల పరిస్థితులలో ఈ యజ్ఞం, ఈ క్రియ నేను చేస్తున్నప్పుడు ఫలితాలు రావటానికి. దాన్నే కదా సంకల్పం చేస్తున్నాను అంటాం, అప్పుడది ఆలోచన అయింది. శరీరం అప్పుడు ఏం చెయ్యాలి? ఈ కార్యాన్ని చెయ్యాలి దీన్ని బ్యాలెన్స్‌లో ఉంచుకొని. గ్రీవం వణికిపోతూ ఉందనుకోండి, ఏం చేస్తాడు వాడు? టెన్షన్ తప్పుతుంది వాడికి, అంచేత ఈ త్రీ ఇన్‌వన్ పద్ధతిలో మీరు ధ్యానానికి కూర్చున్నప్పుడు ముందు రెడీ చేసుకోవాలి దేని గురించి ఆలోచించబోతున్నారు అని. ఆలోచించిన దాన్ని ఈ గ్రీవం ద్వారా మీరు క్రిందకి దింపాలి. గ్రీవం ద్వారా క్రిందకి దింపటమంటే అర్థం అవుతోందా? మీకు ఇంత చెప్పినా ఆలోచనలు వస్తాయి. ఆలోచనల యొక్క కేంద్ర బిందువులు ఏర్పడతాయి. సహస్రారం, ఆజ్ఞాచక్రం ..... క్రిందకు దిగాలంటే విశుద్ధి ద్వారా దిగుతాయి. విశుద్ధి ఎక్కడుంది? గ్రీవంలో.





### ధ్యానం ద్వారా దింపుతారు

అందుకనే నేను చెప్పింది రాయండి అంటే మీరు రాయలేకపోతే దిగదు ఇక్కడ. వ్రాయడం అంటే గ్రీవ, కంఠ, ఆకాశ తత్త్వం వాక్కుని కాగితం మీద పెట్టటం. మాకు అర్థం అయిపోయాయి మాస్టారు అంటే దిగదు అది క్రిందకి. అంచేత ఆ ఆలోచనా విధానాలు సహస్రారం నుంచి క్రిందకి దిగి విశుద్ధి చక్రం దగ్గర ఉండిపోతే ఏమౌతుంది?

ఆలోచన వాక్కు రూపంలోకి వచ్చింది. నేను చేసేస్తాను, ఇది చేసేస్తాను ఇంకెందుకు మాస్టారు మీరు ఏమీ గాభరాపడకండి అంటారు. వాక్కు కూడా చాలా సిన్సియర్‌గానే అంటావు. కానీ అది ఎక్కడ ఆగింది? గ్రీవం దగ్గర ఆగింది. అది క్రిందకి దిగాలి. మిగతా నాలుగు చక్రాల్లోకి దిగాలి. అదీ మీరు చేయాలి ధ్యాన యోగంలో. అది చేస్తే ధ్యాన పద్ధతికి అర్థం ఉంది కాని, నేను కళ్ళు మూసుకుని కూర్చున్నాను, ఏదేదో అయిపోవాలి మాస్టారూ అంటే ఎట్లా? కళ్ళు మూసుకుని కూర్చుంటే అన్నీ అయిపోతుంటే చాలా బావుంటుంది గానీ అవ్వదు.

అంచేత అంత అద్భుతమైనటువంటి సాధనా సమరం చెయ్యాలి అక్కడ.మీ సహస్రార, ఆజ్ఞా చక్రాల్లో ఉండేటటువంటి ఆలోచన (శిరస్సు) నుంచి మీ యొక్క పరిణామ క్రమానికి సంబంధించినట్లు వాక్కు ద్వారా మార్చుకోవాలి. ఎలా మార్చుకుంటాం? మీరేం కూర్చోనఖర్లేదు. కంప్యూటర్‌లో అందుకే అద్భుతమైనటువంటి సాధన ఉంది జస్టిపై అని, డీఫాల్ట్ సిస్టమ్ మీరు ఓపెన్ చేస్తే అది డీఫాల్ట్ సిస్టమ్‌లోనే ఓపెన్ అవుతుంది మీరు మార్చుకుంటే. భౌతిక శరీరమే మీ యొక్క పరిణామ క్రమానికి సంబంధించిన డీఫాల్ట్‌లో పుడుతుంది. అది ఏం చెయ్యదలచుకుంటే అదే చెయ్యండి. అవగాహన. దాన్ని

ఎక్కడికి దింపుకోవాలి మీరు, వాక్కు రూపంలో ముందు రాసుకొని దింపుకోవాలి. దాన్నే గురుదేవులు ఆత్మబోధ, తత్వబోధ అన్నారు. వాక్కు రూపం ఇచ్చుకుని ఏం చెయ్యాలి (అనాహతం) మీరు దేన్ని ముట్టుకున్నా ఆ స్పర్శ దాని మీద తగలాలి. " దృష్టి"(మణిపూరకం) దేన్ని చూసినా ఆ రుచి(స్వాదిస్థానం) కోసమే చెయ్యాలి. చివరికి దీన్ని పొంది ఆ వాసన (మూలాధారం), ఆ సంస్కారాలు ఎలా అవ్వాలి? అనేటటువంటి భావనతో ఈ సాధన చేస్తాం మనం. సమం కాయ శిరోగ్రీవం............

ఎంత అద్భుతమైనటువంటి సాధనా విధానాలు ఆ జగద్గురువు నేరుగా ఓపెన్‌గా చెప్పేశాడు. మనం మాత్రం ఏం చేస్తాం. బట్ట ఏమి అయి ఉండాలి? సిల్కు బట్ట అయి ఉండాలా? ఊలు బట్ట అయి ఉండాలా? పెట్టుకో ఊలు బట్ట, సిల్కు బట్ట, అక్కడే ఉంటావు. మీరు మారాలి. మనం మారాలి. మనం మారితే యుగం మారుతుంది అని కదా ఆధ్యాత్మికత చెప్పేది. అది గుర్తుంచుకోండి. శ్లోకాలు చదువుతాను ఇప్పుడు.

ఇందాక చెప్పినటువంటి భావ పరంపర అంతా మీ మనస్సులోకి రానివ్వండి. రానిచ్చిన తర్వాత నేను శ్లోకాలు చదివిన తర్వాత ఆపుతాను. ఒక్క 5 నిమిషాలు మీరు మనస్సులో బేరీజు వేసుకొన్న తర్వాత కాగితం మీద పెట్టండి. ఇప్పుడు ఏం చెప్పుకున్నామో ఆ భావాన్ని. పేజీలు, పేజీలు రాయక్కర్లేదు. ఆ భావాన్ని మీరు కాగితం మీద దింపటానికి ప్రయత్నం చెయ్యండి అదే ధ్యాన స్థితి. మీకు అర్థం అవుతుంది. **సమంకాయ శిరోగ్రీవం** అంటే ఏంటి? ఈ ఆలోచన మీ మనస్సులో దూర్చాను నేను. నేను చెప్పింది రాసుకోవాలి. దేని రూపంలోకి వస్తుంది? తర్వాత కలంతో స్పర్శతో కాగితం మీద దిగుతుంది. కానీ కాగితం మీద దింపేందుకు ముందే దిగిపోతుంది అది. తర్వాత ప్రింటౌట్





తియ్యటమే. కాగితం మీద మీరు రాస్తూ ఆలోచించరు. కొంచెం అవగాహన చేసి రాసుకోండి ఇది. మీకు అద్భుతమైనటువంటి బీజాలుగా పడుతుంది ధ్యాన యోగానికి.

## శ్రీ కృష్ణుడు కూడా దీక్ష కోసం కష్టపడ్డాడు

దీక్షా పరంపరలో ప్రపంచం విస్మరించినటువంటిది పూర్వకాలం భారతదేశంలో, ఈజిప్టులో, గ్రీకు దేశీయులలో, హిమాలయ నాగరికతలో ఈ దీక్షా విధానం బహుళ ప్రచారంలో ఉండేది. బహుళ ప్రచారంలో ఉండటమే కాకుండా ఆ దీక్షకి పెద్ద పెద్ద వాళ్ళు అప్లికేషన్స్ పెట్టుకుంటూ ఉండేవారు. నేను మీకు ఎప్పుడూ చెబుతూ ఉంటాను. జగద్గురువు అయిన శ్రీ కృష్ణుడి కంటే వెయ్యి సంవత్సరాల ముందు నుంచి విశేషమైన దీక్షా విధానాలు అప్పుడు వాడుకలో ఉండేవి. **చాలా కష్టపడితే తప్ప శ్రీకృష్ణుడికి కూడా ఆ దీక్షా విధానంలో స్థానం ఇవ్వబడలేదు.** బలరాముడికి అసలు ఇవ్వబడలేదు. ఈనాడు కూడా ఆ విశేషమైనటువంటి గుప్త దీక్షా విన్యాసాలు జరుగుతూనే ఉన్నాయి. చేరేవారు చేరుతూనే ఉన్నారు. కానీ అవి గుప్తంగానే ఉన్నవి. అందులో చెప్పబడేటటువంటి విషయాలు బయటకు చెప్తే ఓ చిన్న శిక్ష వేస్తారు. ఏడు మైళ్ళ లోతున సముద్రంలో పాతేస్తారు. ఆ విషయం చెప్పిన వారిని. అది చాలా చిన్న శిక్ష వాళ్ళు విధించేటటువంటి శిక్షల్లో.

ఈ దీక్షయొక్క భాష దేవతల యొక్క భాష. ఆ భాషను మనం కనుక అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తే మనదైనటువంటి విధానంలో, గురు శిష్యపరంపరలో వచ్చేటటువంటి దీక్షా విధానంలో మీకు అందచేసే టటువంటి అర్హత లేదు. కానీ, ఆ దీక్షకు కావలసినటువంటి *పాత్రత మీరు సంపాదించుకోగలిగితే, గురువే వెతుక్కుంటూ వచ్చి దీక్ష*

ఇస్తాడు మీకు. కానీ గురువు యొక్క భాష అర్థం కావాలి. గురువులకి మూడు లక్షణాలు ఉంటాయని చెప్పుకుంటున్నాం కదా!

*గురుర్బ్రహ్మ, గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః*
*గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః.*

## *మనం గురువుల దృష్టిలో ఎంత?*

సర్వ వ్యాపకమైనటువంటి, సర్వజ్ఞుడైనటువంటి, సర్వ సమర్థుడైన టువంటి గురువులు ఒకే భాషలో మాట్లాడతారు. వేరు వేరు భాషల్లో వాళ్ళు మాట్లాడరు. వాళ్ళకి ఈ ప్రపంచం అంతా ఒకే కుటుంబం. ఈ ప్రపంచమంతా, భూమి మాత్రమే కాదు. భూమికి అవతల ఎక్కడో ఉన్నటువంటి ధ్రువ నక్షత్రం, సప్త ఋషి మండలానికి కేంద్రమైనటు వంటి ధ్రువ నక్షత్రానికి గురువు నారదుడు. భూమి యొక్క స్థితే ముఖ్యమైనది కాదు. భూమి మీద ఉన్నటువంటి మానవ సమూహం ఎంత? గురువుల యొక్క సమూహాన్ని గురించి ఆలోచించుకుంటే మనం మన శరీరంలో ఉన్న బ్యాక్టీరియాకు ఎంత ప్రాముఖ్యాన్ని ఇస్తామో, విష జీవులకు ఎంత ప్రాముఖ్యతనిస్తామో వాటిని వదిలించు కోవడానికి ఎంత ప్రాముఖ్యతనిస్తామో, గురువుల దృష్టిలో మనం కూడా అదే విధంగా ఉంటాము. అందుకే అంత గుప్తంగా ఉంటారు. అంచేత ఆ జగద్గురువు కూడా చాలాసార్లు కావాలని ఆ మాట వాడతాడు. *గుప్త విద్య ఇది చాలా రహస్యమైనది*, అని మీకర్థమైపోయింది కదా.

## *దీక్షా ప్రకరణలో మీరు వాహకాలు మాత్రమే*

శ్రీ కృష్ణుడు అంతటివాడు చెప్పదలచుకోకుండా రహస్యంగా ఉంచదలచినప్పుడు, మనలాంటి వాడికి ఆ రహస్యం అర్థమైపోయింది





అంటే అది శ్రీ కృష్ణుడి యొక్క దౌర్భాగ్యమై ఉంటుంది. మనం ఆ కోణంలో ఆలోచించాలి. భగవద్గీతను కానీ, భారతీయ ఋషుల యొక్క ఆధ్యాత్మికతను కానీ, వాటి నిజమైన స్థాయిలో అర్థం చేసుకోవాలి. అంటే ముందు మనం మన యొక్క స్థితిని అవగాహన చేసుకొని, ఎంత, తుచ్ఛమైన క్రిమికీటకాదుల కంటే నీచమైన బ్రతుకులు బతుకుతున్నామో అర్థం చేసుకోవాలి. ఎందుకింత స్పష్టంగా చెబుతున్నాను?

*ఈ సంవత్సరం లోపల ఈ దీక్షా విధానాలు కనుక బహిర్గతం కాకపోతే సుమారు 24 కోట్ల సంవత్సరాల వరకు మానవజాతికి ఈ దీక్షలు లభ్యం కావు. కొట్టుకుపోతాయి.* కేవలం మీ యొక్క వంకనుపయోగిఇచుకొని, ఈ విధానాలు మానవజాతికి అందించబడుతున్నాయి. మీరు ఉపయోగించు కుంటారా లేదా? నేను చాలా స్పష్టంగా చెప్తున్నాను. ఇది ప్రశ్న మాత్రమే, మీకు ఎంత అర్థమౌతుంది అన్నది వేరే ప్రశ్న. ఎందుకు చెప్తున్నానంటే మిమ్మల్ని భయపెట్టడానికి కానీ , మిమ్మల్ని తిట్టడానికి కానీ ,చెప్పడం లేదు. ఎంత అద్భుతమైనటువంటి అవకాశం మీకు అయాచితంగా లభ్యమౌతోందో తెలియాలి. ఇంత అద్భుతమైనటువంటి అవకాశాన్ని ఎలా ఉపయోగించుకోవాలో ఆలోచించడానికి చెబుతున్నానే తప్ప ఎదుటివాళ్ళని కించపరచడం, ఎదుటివాళ్ళని మీకు చేతకాదనటం గురువుల యొక్క పద్ధతి కాదు.

## *అర్జునుడికే అర్థం కాలేదు*

ఆ చెప్పడంలో ఉద్దేశ్యం ఏమిటంటే ఇంత అద్భుతమైనటువంటి అవకాశం మీ ముందుందని అర్థం కావడం లేదు మీకు. అర్థమైంది అనిపిస్తుందోమో చాలా జాగ్రత్తగా గమనించండి, మీకు అర్థం కావడం లేదు. భగవద్గీత యొక్క చివరి అధ్యాయమైన 18 వ అధ్యాయములో కూడా ఆ జగద్గురువు, అర్జునుడి లాంటి శిష్యుడికి, మామూలు శిష్యుడు

కాదు. అర్జునుడు శివుడితో భుజాలు చరచి పాశుపతాస్త్రాన్ని గెల్చుకున్నటువంటివాడు, ఊర్వశే స్వయంగా వస్తే తల్లీ అని పిలవగలిగినటువంటివాడు, ఇంద్రుడి యొక్క అర్థ సింహాసనాన్ని అధిష్టించినటువంటి వ్యక్తికే అర్థం కాలేదు. భగవద్గీతలో తిరిగి తిరిగి అడుగుతాడు, నాకేం అర్థం కావటం లేదు నీవేం చెబుతున్నావో అని. మనం దాని మీద వ్యాఖ్యలు వ్రాసేస్తాము. వ్యాఖ్యలు చేసేసుకుంటాము దానిమీద. దాని గురించి ఏదేదో మాట్లాడుకుంటూ ఉంటాము. జాగ్రత్త. అంటే వ్యాఖ్యలు చేసుకోవద్దనా? అర్థం అయింది అనిపిస్తే జాగ్రత్త మీకు అర్థం అవలేదు. మీకు అర్థం అయింది అంటే తిన్నగా నీకు సర్వజ్ఞత్వం లభిస్తుంది.

## అడుగుతూ ఉండండి

ఒకే మెట్టులో ఎగురుతారు మీరు, ఈ మానవీయ స్థితి నుండి దైవీ స్థితికి కొంచెం ఖాళీ కూడా ఉండదు. వెను వెంటనే మీరు దైవత్వం వైపుకి వెళ్ళిపోతారు భగవద్గీత అర్థమైతే. అందువల్ల భగవద్గీత యొక్క వ్యాఖ్యలు అఖ్ఖర్లేదు మీకు, కానీ చదువుతూ ఉండాలి. లెఖ్ఖల్లో ఒక సమస్యకి జవాబు రావటం లేదు. ఏం చేస్తాం? మళ్ళీ మళ్ళీ చేస్తాం. ఉపాధ్యాయుడిని అడిగినా మళ్ళీ అదే సూత్రం చెబుతాడు. వాళ్ళేం సూత్రం మార్చలేదు కదా. రెండుసార్లు, నాలుగుసార్లు అనేక జన్మల్లో అనేకసార్లు అడుగుతూ వెళుతూ ఉండాలి. అడుగుతూ, వెళుతూ ఉంటే ఏదో ఒకచోట ఆ సంఘటన ఘటితమౌతుంది. కొందరికి ఇప్పుడే ఘటితం కావచ్చు. మీరు ఎన్ని వేల జన్మల బట్టి ఈ ఆవేదనల్లో ఉంటున్నారో ఎవరికి తెలుసు?





## గురువులకే సమయం పట్టింది

రామకృష్ణ పరమహంస లాంటి వ్యక్తికి, కబీర్‌దాసు లాంటి వ్యక్తికి, శివాజీకి గురువైనటువంటి సమర్థ గురు రామదాసులాంటి వ్యక్తికి 16వ ఏట వరకు తన జీవిత పరమార్థం తెలియదు. గురువుగారు వ్రాసుకున్నారు -" ఆడుతూ, పాడుతూ జీవించాను నా 16వ ఏట వరకు " అని. అందరూ ఎలా జీవించారో అలాగే జీవించారు గురువుగారు. ప్రాథమిక పాఠశాల వరకే చదువుకున్నారు. 16వ ఏటికి మనలో చాలామంది ఆయన కంటే ఎక్కువ చదువుతాం భౌతిక జగత్తులో. ఒకసారి ఆయన గురువు ఆయన ముందుకు వచ్చి ప్రత్యక్షమయ్యాక మారిపోయాడు ఆయన. ఆ మార్పు ఈ శిబిరంలో మీకు సంఘటితం కావచ్చు. కానీ సిద్ధంకండి.పాత విషయాలను పట్టుకొని, పాత సంస్కారాలను పట్టుకొని అలాగ వ్రేలాడుతుంటే మార్పు ఎలా వస్తుంది? రాదు. ఎంతో అద్భుతమైన జీవితం కావాలని కోరుకుంటున్న వ్యక్తికి మళ్ళీ ఆ పాత సంస్కారాలే, మళ్ళీ ఆ పాత కోరికలే వెంటాడుతుంటే ఎలా? దానికి గురువులు అందచేసేటటువంటి మార్గం ఏమిటంట" మౌనం ". దేవ భాష. గురవుల యొక్క భాష. ప్రకృతి యొక్క భాష కూడా మౌనమే. ఆ మౌనాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చెయ్యండి. అంటే మీరు మౌనంగా అయిపోవాలి.

## మౌనం గురించి ఎందుకు చెప్తున్నాను నేను?

మౌనం యొక్క భాష మనస్సు యొక్క భాష కాదు. ఆలోచనలు లేకుండా, వాక్కు లేకుండా, శబ్దములు లేకుండా మనస్సు మనుగడ సాగించలేదు. అది ఏదో ఒకటి అనుకుంటూ ఉండాలి. ఏదో ఒక

ఆలోచన శబ్ద రూపం దాలుస్తూ ఉంటేనే మనస్సు వింటుంది. శబ్దాన్ని ఆపేస్తే, మనస్సు యొక్క శబ్దరహిత స్థితి " సరూప - అరూప " స్థితులలో అరూప స్థితులలో యంత్రాలు వస్తాయి. అక్కడ అక్షరాలు లేవు. గీతలే ఉంటాయి. యంత్రాలను కూడా అధిగమించి అరూప స్థితిని కూడా అధిగమించి మనస్సును దాటి " మనసస్తు పరాబుద్ధే యోబుద్ధే పరసస్తు సః ", బుద్ధిని కూడా అధిగమించి వెళ్ళాలి. అంటే ఏంటి? మనస్సు రకారకాలైనటువంటి ఆలోచనలని మీ ముందు ఉంచుతుంది. ఒకే భాష, మౌనం గురించి వివరిస్తున్నాను, అర్థం చేసుకోండి. ఆ మౌనం దేనికుపయోగపడుతుంది మీకు? రహస్యాలను అర్థం చేసుకోవడానికి, భగవద్గీత లాంటి పుస్తకంలో, వేదాలలాంటి పుస్తకాలలో, మిస్టరీస్ అనేటటువంటి ఒక విశేషమైన దీక్షా ప్రకరణలో ఉన్నటువంటి భాష అర్థం అవటానికి చెబుతున్నా మీకు ఇదంతా.

## మౌనం యొక్క ఆనందం ముందు ఇవి ఎంత

ముందు మన యొక్క నికృష్ట స్థితిని అర్థం చేసుకోవాలి. మనిషి యొక్క ఆనందాన్ని ఒకటి అనుకో, అంటాడు ఋషి. ఎలాంటి మనిషి యొక్క ఆనందం. ఓ 18, 20 ఏళ్ళ వయస్సులో ఉన్నటువంటి, సంపూర్ణ ప్రపంచానికి చక్రవర్తిత్వాన్ని పొందినటువంటి రాజు పరిపూర్ణ ఆరోగ్యంతో, తన మాట వినేటటువంటి మంత్రి, సేనాపతి, ఇతర సభ్యులు ఉన్నటువంటి యువకుని యొక్క ఆనందాన్ని ఒకటి అనుకుంటే, గంధర్వ లోకంలోని వాని యొక్క ఆనందం దానికి వంద రెట్లు అన్నాడు. అలాగే వెళుతూ ఉంటుంది. దానికి కొన్ని కోటి రెట్ల ఆనందం ఈ మౌనం యొక్క భాష మీకు అందచేస్తుంది. ఆ ఆనందం గురించి మీకు అసలు అవగాహన ఏముంది? చక్రవర్తిత్వం గురించి ఎందుకు? మీకు ఒక మంచి ఉద్యోగం




వస్తే చాలు మీరు బ్రహ్మానంద పడిపోతారు. ఇంకా సంపూర్ణ జగత్తు యొక్క చక్రవర్తిత్వ ఆనందాను భూతి, ఆశ కూడా మనకి కలుగదు. కానీ మౌనంలోకి కనుక మీరు వెళ్ళగలిగితే, ఆ దేవ భాషలోకి కనుక మీరు వెళ్ళగలిగితే, ఆ ఆనందం మీ సొంతమౌతుంది అంటుంది తైత్తరీయోపనిషత్.

## మనస్సు - బుద్ధి

ఆ మౌనం యొక్క భాషలో రెండు విషయాలు ఉంటాయి. ఒకటి మనస్సు , రెండవది బుద్ధి. ముందు ఈ రెండింటినీ మీరు చాలా బాగా అర్థం చేసుకోండి. మనస్సు మీకు ఉన్నటువంటి అనుభూతుల కంటే ఎక్కువ స్థాయిని ఊహించలేదు. మీరు చాలా జాగ్రత్తగా ఈ విషయాన్ని తిరిగి తిరిగి మననం చేసుకోండి. నేను చెప్పినదంతా అర్థం అయిపోయిందనుకోకండి. మీకింకా అర్థం కాలేదు, నేను చెప్పినటు వంటి భావం.

ప్రపంచంలో ఉన్నటువంటి గురు స్థాయిలో ఉన్న వ్యక్తులు తప్ప మనో పరిధిని దాటి జీవించటంలేదు. మనో పరిధిలో మీరు ఏ స్థితిలో జీవించగలుగుతున్నారు? మీకు ఇప్పటికే వచ్చినటువంటి అనుభూతుల యొక్క వివరణ మాత్రమే మీ మనస్సు యొక్క శ్రేణులలో ఉంటుంది. అంతకంటే ఎక్కువ ఉండదు. మీకు అనుభూతిలో లేనటువంటి, మీకు తెలీనటువంటి విషయాల గురించి మీరు ఆలోచించలేరు. ఒకవేళ మీ ముందే ఉందనుకోండి అయినా మీరు దాన్ని గుర్తించలేరు. అమెరికాలో రెడ్ ఇండియన్ ట్రైబ్స్‌లో మామిడి పండు ఎప్పుడూ చూడనటువంటి వాడికి మీరు మామిడి పండు అని తెల్పకుండా మీరు రుచి చూపించారు అనుకుందాం ఒక గ్లాస్‌లో పోసి.

వాడు గుంటూరు వచ్చాడు. వాడి ముందు మామిడి పండు పెట్టాం మనం. తెలీదు వాడికి.

ఆ స్థితిలో ఉన్నాం కనుక మనకి ఆ భగవంతుడు గురించి, సమాధి గురించి, యోగ విద్య గురించి మనం మాట్లాడుకుంటూ ఉంటాం. గంటలు గంటలు చర్చించుకుంటూ ఉంటాం. తప్పేం లేదు. చర్చించు కోకపోతే మీరు ఆ లోతులలోకి వెళ్ళలేరు. ఆ చర్చించుకుంటున్నప్పుడు, మీరు - మీ యొక్క హద్దులని ఎప్పుడూ మరచిపోకండి. మనం దేని గురించి చర్చించుకుంటున్నామో, దాని గురించి మనకు అవగాహన ఉంటే చర్చించుకోవచ్చు. అవగాహన లేకుండా చర్చించుకోవద్దు. యోగము గురించి చర్చించుకుందాం. నేను దీన్ని మీ ముందు పెడుతున్నానని చెప్పాను. మీ యొక్క మౌనం, మనస్సును, బుద్ధిని దాటి ఉండేటటువంటి భాషను అర్థం చేసుకోవడానికి మనస్సు మిమ్మల్ని ఎక్కడికి తీసుకెళ్ళగలదో, బుద్ధి మిమ్మల్ని ఎక్కడికి తీసుకెళ్ళగలదో స్పష్టమైన అవగాహన గురించి చెబుతున్నాను. ఏం చెప్పాను మీకు?

## మనస్సు యొక్క పరిధి

మనస్సు ఇది వరకు మీలో ఉన్న సంకుచితమైనటువంటి, మీకు గుర్తున్నటువంటి విషయాల గురించి మాత్రమే జ్ఞానం ఇవ్వగలదు. చర్చించగలదు. తెలీని విషయాల గురించి చర్చించలేదు. మాట్లాడలేదు. ఎక్స్‌ప్లెయిన్ చెయ్యగలదు. ఎలా ఉంటుంది అంటే తియ్యగా ఉంటుంది. అంటే మనకి తెలిసున్నటువంటి రకరకాల తీపులు ఉన్నాయి. పంచదార తీపి ఉంది. తేనె యొక్క తీపి ఉంది. ఏదని అడుగుతాము. ఏ తీపి అని అడిగితే, సమస్య వస్తుందప్పుడు. మీరు





చెప్పినటువంటి తీపులు ఎదుటివాడికి కూడా తెలిసి ఉండాలి. మీరు పుల్లని ద్రాక్ష పండు మాత్రమే తిని ఉండి ఉంటే, వాడు పులుపు లేని ద్రాక్ష మాత్రమే తిని ఉండి ఉంటే, చెప్పినప్పుడు అది ద్రాక్ష పండు వలె ఉంటుంది అంటే మళ్ళా కొంపలంటుకుంటాయి. వాడికి పులుపు, వీడికి తీపి గుర్తుకొస్తాయి. ఇద్దరికి తెలియదు అసలు రుచి. ఇలాంటి లౌకికమైనటువంటి దానిలోనే ఇంత ఘోరమైన ప్రమాదంలో మీరు ఇరుక్కోగలిగినప్పుడు, మనకు అనుభూతి లేనటువంటి విషయాల గురించి చర్చించటం ఎంత మూర్ఖత్వమో ఆలోచిస్తే, దానంతట అదే మౌనం వచ్చేస్తుంది. దేని గురించి మనకు తెలీయదో, దేని గురించి మనకు అవగాహన లేదో, దాని గురించి మనం చర్చించం. మరి ఇదంతా మనం ఇప్పుడు చేస్తున్నదేమిటి? మనం మాట్లాడుకుంటున్నది ఏమిటి?

## నిత్యము ఆ శాంత స్థితిలోకి వెళుతూనే ఉన్నాము

ఇదంతా ఎందుకు అంటే ప్రతీ క్షణం ఉచ్ఛ్వాస, నిశ్వాసాలు జరుగు తున్నప్పుడు ప్రతిసారి మీరు ఆ బ్రహ్మానందంలోకి వెళ్ళి వస్తూ ఉంటారు. కనుక అలాంటి బ్రహ్మానందమైనటువంటి స్థితి ఉన్నదీ అని మీ మనస్సు పట్టుకోలేకపోయినా, మీ బుద్ధి వెనకాతల ఉన్నటువంటి ఆ మానసిక స్థాయి పట్టుకోవాలి. అలాంటి అనుభూతి ప్రతిరోజూ వస్తూ ఉంటుంది మనకు. దాన్ని మనం గుర్తు తెచ్చుకోవడానికి ప్రయత్నించవచ్చు. జ్ఞప్తికి తెచ్చుకోవడానికి చేసిన ప్రయత్నమే ఈ సాధనలన్నీ కూడా. మళ్ళా మీకు జ్ఞప్తికి వస్తుంది. జ్ఞప్తికి వచ్చిందా, లేదా? జ్ఞప్తికి వస్తే మీరు సర్వజ్ఞులు అయిపోతారు. మీరు సర్వవ్యాపకులు, సర్వ సమర్థులు అయిపోతారు. సర్వ వ్యాపకులు కానంతవరకు అది కేవలం ఒక మానసిక నినాదమే అవుతుంది తప్ప అనుభూతి పరంగా రాదు. అది ఒకటి గుర్తుంచుకోండి.

### మనస్సు యొక్క మరొక రూపాలే శ్వాస - వాక్కు

మనస్సు యొక్క అతి సూక్ష్మమైనటువంటి రూపాన్ని ఋషులు రెండు విధాలుగా గుర్తించారు. ఒకటి శ్వాస - రెండు వాక్కు. వాక్కు, శ్వాస రెండూ ఇంచుమించు ఒకటే. మన ఊపిరితిత్తులలో గాలి లేకుండా వాక్కు రాదు. అంచేత వాక్కు రావాలంటే మన లోపల శ్వాస ఉండాలి. ఆ శ్వాస యొక్క విభిన్నమైనటువంటి భాగాలుగా విడుదల చేసేటటు వంటి విధానమే వాక్కు లేక స్వరము. ఈ రెండింటినీ మీరు ఉపయో గించుకోవచ్చు మీరు మనస్సుని దాటడానికి. మనస్సుని లయం చేసుకోవడానికి, మన లక్ష్యం ఏంటి అని గుర్తు చేసుకోండి. మనస్సుని పట్టుకొని- అంటే మన దగ్గరే సంచితమైనటువంటి అనుభూతులని పట్టుకొని, ఏ అనుభూతులు మన మనస్సుని పట్టుకొని ఉన్నాయో. అనేక జన్మలలో ఉన్నటువంటి, అనేక మానవ జన్మలే కాదు ఇతర జన్మలలోనివి కూడా. జంతువులుగా జన్మ ఎత్తి ఉంటాం. వృక్షాలుగా జన్మ ఎత్తుంటాం. ఖనిజాలుగా జన్మనెత్తి ఉంటాం. వీటన్నిటి యొక్క అనుభూతులను మనం ప్రక్కన పెట్టేయగలగాలి. వదిలేసుకోగలగాలి మనం. వదిలేసుకున్న తర్వాత ఏం అవుతుందీ?

### అభ్యాసం ఏం చెయ్యాలి ?

ఏ అనుభూతీ లేనటువంటి స్థితి ఒకటి వస్తుంది. ఏ అనుభూతీ లేనటువంటి స్థితిని మీరు విశ్లేషణ చెయ్యకుండా ఉండి ఉంటే, బుద్ధి ద్వారా పట్టుకోకుండా ఉండి ఉంటే, బుద్ధిని కూడా దాటి మీరు లోపలికి వెళ్ళిపోతారు. *మనస్సుని ఉపయోగించేటటువంటి రెండు విధానాలు చెప్పేను కదా. ఒకటి వాక్కు, రెండవది శ్వాస. శ్వాసను*





*ప్రాణాయామం అంటాం. వాక్కును మంత్రం అంటాం. ఇది శ్వాస ద్వారానైనా, మంత్రం ద్వారానైనా మీరు బుద్ధి యొక్క స్థితిని దాటి దాని వెనుకనున్న ఆ విశేషమైనటువంటి మౌనం యొక్క భాషను అర్థం చేసుకోవాలి.* ఎలాగన్నదే మన అభ్యాసం చెయ్య బోతున్నాం. జాగ్రత్తగా అర్థం చేసుకోండి. లెక్చర్‌లో తక్కువ, అభ్యాసంలో ఎక్కువ ఇప్పుడు చేస్తాం. అనుగ్రహ మాలామంత్రమే జపం చేస్తాం ఓ అరగంట సేపు. కానీ ఎలా జపం చేస్తాం? ఆ జపం యొక్క ఉద్దేశ్యం ఏమిటి? అది అర్థం చేసుకొని జపం చేస్తాం. ప్రతీసారి ఆ వైజ్ఞానికమైన విధానంలో, పద్ధతి ప్రకారమో అభ్యాసం చేస్తూ ఉంటాం.

### మనం చెయ్యబోయే ప్రయోగం

ప్రయోగం యొక్క ఉద్దేశ్యం ఏంటి? ఏంటి మనం ఇప్పుడు చెయ్యబోయేటటువంటి ప్రయోగం. మనస్సు యొక్క , వాక్కు, శ్వాస యొక్క సంబంధితమైనటువంటి రూపాన్ని గుర్తించటం. ఈ మంత్ర జపం చేస్తున్నప్పుడు మీకు ఇవి అనుభూతిలోకి వస్తాయి. ఇది గుర్తించటానికి ప్రయత్నం చెయ్యండి. ఎక్కడికో వెళ్ళిపోకండి మనస్సుతో.

మాస్టారు చెప్పారు మాలామంత్రం ఇదిట. ఈ టకారాలన్నీ ప్రక్కన పడేయండి. ఏం చెయ్యబోతున్నారు ఇవాళ? జపం చేసేది అనుగ్రహ మాలా మంత్రం కానీ ఆ మంత్రాన్ని మనం సుమారు అరగంట సేపు ఆపకుండా చేద్దాం. మంత్రంలో మనం లీనంకాము. మంత్రాన్ని వేగంగా చేయండి. అర్థాన్ని వివరణ చెయ్యము. ఏంటి మన ఉద్దేశ్యం? మనస్సుకి రెండు రూపాలు ఉన్నాయి. ఒకటి వాక్కు స్వరూపం. అనుగ్రహ మాలామంత్రాన్ని ఉపయోగించి శ్వాస రూపాన్ని పట్టుకోవటానికి ప్రయత్నం చేస్తాం. వాక్కు యొక్క స్వరూపాన్ని

పట్టుకోవటానికి ప్రయత్నం చేస్తాం. మనస్సును పట్టుకోవటం ఎందుకు? ఇన్నాళ్ళు మనం మనస్సు.... మనస్సు.... అని చెప్పాం కానీ నిజానికి మనస్సు మన శరీరంలో ఎక్కడుంది? ఏ శాస్త్రవేత్తకి ఇంతవరకూ తెలీదు. ఇంక ఏ అవగాహనకి వచ్చాడు అంటే మనస్సు శరీరమంతా వ్యాపించి ఉందేమో తెలియదు అని తెలుసుకుంటాం ఇవాళ. ఎక్కడుంది మనస్సు? వాక్కు రూపంలో, శ్వాస రూపంలో.

## శ్వాస ప్రక్రియను గమనించండి

ఉచ్చారణ చెయ్యబోతున్నటువంటి ఈ మెకానిజమ్ గుర్తించండి. ఎక్కడ్నుంచి ఆ శబ్దం ఉత్పత్తి అవుతున్నది? ఎక్కడ్నుంచి శ్వాస ప్రక్రియ మీ శరీరంలో జరుగుతోంది? మనం ముందు ఇంగిత జ్ఞానంతో విశ్లేషణ చేసుకుంటాం- ఏం చేసుకుంటాం - విశ్లేషణ? మన ముక్కులోంచి శ్వాసలోనికి వెళుతుంది. శ్వాస బయటకు వస్తుంది. ముక్కు లోంచి కనుక శ్వాస లోపలికి, బయటకు వస్తూ ఉంటే చనిపోయిన వాడికి గనుక మనం ఒక యంత్రాన్ని పెట్టి శ్వాస లోపలకి, బయటకి పంపించగలిగితే బ్రతుకుతాడు వాడు. అంచేత శ్వాస ముక్కులోంచి వెళ్ళి బయటకు వస్తోంది అనేది నిజమైనప్పటికీ కూడా ఆ శ్వాసను మన శరీరంలో ఉపయోగించుకొనేటటువంటి ఏదో ఒక పరికరం ఉన్నదని మనకు తెలీదు.

మనకి, శాస్త్రవేత్తలకి అర్థం అయింది ఎంతవరకు? గాలి పీలుస్తున్నాం, ఆక్సిజన్, కార్బన్‌డైయాక్సైడుగా మారుతుంది. అంటే భౌతికమైనటువంటి ప్రక్రియ జరుగుతూ ఉంది. ఇలా మారేటటువంటి ప్రక్రియ మనం ఎక్కడైనా చేసుకోగలిగితే మనస్సు అక్కడ ఉండాలి కదా! అక్కడ జీవం ఉండాలి కదా! అది జరగటం లేదు.





## మంత్రాన్ని ఎలా ఉపయోగించాలి ?

అంచేత మళ్ళీ మనం ఇవాళ ఈ అనుగ్రహ మాలామంత్రం చేస్తున్నప్పుడు మనం చెయ్యబోయేటటువంటి ప్రయోగాలు గమనించు కోండి. శ్వాస అంటే ముక్కే కదా! హృదయమే కదా అవి కాక, ముక్కు, హృదయం ఏం చేస్తున్నాయో తెలియకపోతే మీరు గురువులని మించి పోయినట్టే కదా! మీకు తెలియదు. పట్టుకోండి ఎక్కడుందో అది.

అలాగే వాక్కు. శబ్దోత్పత్తి ఎక్కడినుంచి జరుగుతుంది. అది కూడా తెలియదా మాస్టారు! స్వరపేటికలు కదులుతున్నాయి అక్కడ్నించి వస్తోందంటారు. మూగవాడికి కూడా స్వరపేటికలు ఉంటాయి. మనకన్నా కూడా చాలా ఆరోగ్యంగా ఉంటాయి. వాడు మాట్లాడలేడు. అంచేత స్వర పేటికలు,ఈ భౌతికమైన శరీర నిర్మాణం వెనుక ఎక్కడో ఆ మనస్సు అనేటటువంటి శక్తి స్పందిస్తోంది. ఆ మనస్సు యొక్క శక్తిని దాటి బుద్ధి యొక్క శక్తిలో ప్రవేశించి, బుద్ధి యొక్క స్థాయిని కూడా అధిగమించటానికి మనం ఈ అరగంట సేవ చెయ్యబోయేటటువంటి అనుగ్రహ మాలామంత్రాన్ని ఉపయోగించుకోబోతున్నాం. ఎలా? వినండి. అంతే. మొదలుపెట్టకండి, తరువాత కలసి చేసుకొందాం.

ఓం......... ఉచ్చారణ చేసారు మీరు. హ్రీం......... ఉచ్చారణ చేసారు మీరు. ఈ శబ్దాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి? స్వర పేటికల యొక్క కదలిక నుంచి వస్తున్నాయి సరే. స్వర పేటికను అలా కదల్చాలి అనే భావన వచ్చాక కదా శబ్దం వస్తోంది. ఆ భావన ఎక్కడ నుంచి వస్తోంది? మీరు మంత్రోచ్చారణ చేస్తోన్నప్పుడు మనస్సుని, ఆ బిందువు దగ్గరికి తీసుకు వెళ్ళడానికి ప్రయత్నం చెయ్యండి.

## ఏం గమనించబోతున్నాం?

ప్రతి శబ్దాన్ని మీరు ఉచ్చారణ చేస్తున్నారు. చేయటానికి ముందు ఆ అక్షరాన్ని ఉచ్చారణ చేయాలని సంకల్పం వస్తుంది ముందు. ఆ సంకల్పం రాకుండా , మీరు ఆ అక్షరాలని ఉచ్చారణ చేయలేరు. మరి ఆ సంకల్పం ఎక్కడ నుంచి వస్తుంది? దాన్ని పట్టుకోండి. పట్టుకున్నాం బాగానే ఉంది. ఈ సంకల్పాన్ని ఉచ్చారణ చేయటానికి, ఆ వాక్కు ఉచ్చారణ చేయటానికి శ్వాస ఉండాలి మీలో. ఆ శ్వాస మీ ఊపిరి తిత్తులలోకి వెళ్ళింది సరే. అక్కడ్నించి ముక్కులోంచి బయటకు వెళ్తోంది సరే. అక్కడ్నించి ఈ సంకల్పం ఈ శబ్దావళిగా మారే ఈ ప్రక్రియ ఎలా జరుగుతోందో, దాన్ని మనం గమనించబోతున్నాం. అది నేను ఉచ్చారణ చేస్తుంటాను. నాతో పాటు మీరు ఉచ్చారణ చేస్తుండండి. పెదవులను దాటి చెయ్యకండి.

వీలైనంత వరకు నాతో పాటు లీనమైయ్యేందుకు ప్రయత్నం చెయ్యండి. కళ్ళు మాత్రం తెరవకండి. కదలవచ్చు. నేను ఆపకుండా చేస్తాను. మళ్ళీ నేను ఆపు అనేంతవరకు చెయ్యండి. చెయ్యబోయే ప్రక్రియ శబ్దం - శ్వాస. మన శరీరంలో ఇవి రెండు అద్భుతమైనటువంటి శక్తిధారలు. వాక్ శక్తి ధారలు - వాయువు యొక్క శక్తి ధారలు. ఎక్కడి నుంచి వ్యాపిస్తున్నాయి అనేది మనం పట్టుకోబోతున్నాం. నడుం నిటారుగా ఉంచుకొని చేతుల్ని ఒళ్ళో పెట్టి సుఖంగా కూర్చోండి. అవసరమైతే కదలండి. కళ్ళు మూసుకొని శ్వాసని గమనించండి. దృష్టి రెండు అక్షరాల మధ్య ఉన్నటువంటి మౌనం మీద ఉండాలి. *ఓం భూర్ భువః స్వః హ్రీం శ్రీం క్లీం తత్స వితుర్వరేణ్యం భర్గోదేవస్యధీమహి ధియోయోనః ప్రచోదయాత్ హ్రీ శ్రీం క్లీం ఓం క ఏ ఈ ల హ్రీం హ స క హ ల హ్రీం స క ల హ్రీం శ్రీం.*





## జపాలు-పూజలు...దీక్షకి మెట్లు మాత్రమే

ఈ సాధనా శిబిరంలో ముఖ్యంగా మనం దీక్షల గురించి మాట్లాడు కుంటున్నాం. " హ్రీం శ్రీం క్లీం" అనేటటువంటి దీక్షలలో క్లీం అనేటటువంటి దీక్ష మూలాధారం, స్వాధిష్ఠాన చక్రాలకు సంబంధించినటువంటి దీక్ష. ఈ దీక్షలకు ఆధారం భగవద్గీతలోని

మొదటి 6 అధ్యాయములు - " క్లీం బీజ దీక్ష ".

6 నుంచి 12 అధ్యాయములు - " శ్రీం బీజ దీక్ష ".

13 నుంచి 18 అధ్యాయములు - " హ్రీం బీజ దీక్ష ".

మనం క్లీం బీజం గురించి చర్చించుకుంటున్నాం. 6వ అధ్యాయం గురించే చర్చించుకుంటున్నాం. 6వ అధ్యాయం పరిపూర్ణమైనటువంటి క్లీం బీజ దీక్షకి సారంలాంటిది. అర్జున విషాద యోగము, కర్మయోగము, విజ్ఞాన యోగము, కర్మసన్యాస యోగము ఐదు అధ్యాయాల తరువాత ఆరో అధ్యాయం వస్తుంది.

మూలాధారం నుంచి విశుద్ధి, విశుద్ధి నుంచి ఆజ్ఞ స్థాల జగత్తులో సాధకుడు అయినటువంటి వ్యక్తి జీవితాన్ని ఎలా మలచుకోవాలో ఇంతకంటే తక్కువలో మీరు సాధకులు కాలేరు అని చెబుతుంది. ప్రయత్నిస్తూ ఉండండి. మీరు రకరకాలైనటువంటి మంత్ర జపాలు చేస్తూ ఉంటారు. రకరకాలైనటువంటి యజ్ఞాలు, సాధనలు చేస్తూ ఉంటారు........ గురువుల దగ్గరికి వెళుతూ ఉంటారు. అదంతా సంసిద్ధతే తప్ప దీక్ష మాత్రం కాదు.

## మీరు మారాలి

మొదటి దీక్షే క్లీం బీజ దీక్ష. అంతకంటే తక్కువ దీక్షలు ఏమీ లేవు. అంచేత ఆ దీక్షా విధానం మానవ జాతి ఇంకా గుర్తించలేదు. కనుక మనం ఆలోచించుకుంటే మన జీవిత విధానంలో దీక్షలు స్వీకరించ లేదు. దీక్ష అనేటటువంటి పదంతో మనం అవగాహన పెంపొందించు కుంటున్నాం. దాని కొరకు ప్రయత్నం చేస్తున్నాం. కానీ పరిపూర్ణంగా మారిపోవటం లేదు.

ఇంటర్మీడియట్ చదువుతున్న కుర్రాడు, ఇంజనీరింగ్‌లో అయినా చేరవచ్చు, మెడికల్ కాలేజీలో అయినా చేరవచ్చు. ఇంజనీరింగ్‌లో చేరితే చదివేటటువంటి విధానాలు వేరుగా ఉంటాయి. మెడికల్ కాలేజీలో చేరితే ఆ విధానం వేరు. మెడిసన్‌లో కాని, ఇంజనీరింగులో కాని సీటు రాకపోతే దుఃఖం వస్తుంది. ఈ విధమైన తేడా దీక్ష పూర్తిగా స్వీకరించకపోతే సాధకుడికి రావాలి. ఆ తేడా మన జీవితాలలో రాకపోతే మామూలు వ్యక్తులకు ఏది ఉత్సాహం కలుగచేస్తుందో, ఏది ఆనందం కలుగచేస్తుందో అది మీకు కూడా ఆనందం కలుగచేస్తే, మీరు మామూలు మనుష్యుల కంటే ఏంటిట తేడా? మోసగాడు అనేటటువంటి ఇంకొక పదం కలుపుకున్నటువంటి వారవుతారు.

అంచేత మీరు భక్తులు కారు, గురువు మీద ప్రేమ లేదు. మీ జీవితాలు మారాలని మీరు కోరుకోవటం లేదు. ఏంటి మీరు కోరుకునేది? మామూలు వ్యక్తులు ఏ భౌతిక సుఖాలను కష్టపడి చెమటోడ్చి సంపాదించుకొంటున్నారో మీరు ఒక బద్ధకిస్టులుగా, బాధ్యతా రహితమైనటువంటి వ్యక్తులుగా పనిపాటలు చేయనటువంటి





వ్యక్తులుగా దాన్ని పొందాలని ప్రయత్నిస్తున్నారు. అందువల్ల భారతీయ ఆధ్యాత్మికత తన గౌరవాన్ని కోల్పోయింది.

దీక్ష లేనటువంటి వ్యక్తి సాధనకు అర్హుడే గాని, దీక్షకు అర్హుడు కాడు. దీక్ష వల్ల వచ్చేటటువంటి లాభాలకు అర్హుడు కాడు. అది మనము గమనంలో ఉంచుకోవాలి. పరిపూర్ణమైనటువంటి మార్పు వస్తుంది. అందుకే క్లీం బీజ దీక్షను - ద్విజత్వము అని కూడా అంటూ ఉంటాము. ఒక విధంగా మృత్యువే అది. భౌతికమైనటువంటి మీ బంధాలకు, భౌతికమైనటువంటి మీ కోరికలకు, భౌతికమైనటువంటి మీ అనేక మానసిక స్థితులకు ఫుల్‌స్టాప్. మరి ఫుల్‌స్టాప్ పెట్టి ఏం చెయ్యాలి? వదిలేసి పారిపోవాలా? బాధ్యతలన్నీ గంగలో వదిలేసి, ఇంకోడి మీద నెట్టేసి వెళ్ళిపోవాలా? దానికి ఒప్పుకోడు జగద్గురువు.

బాధ్యతలన్నీ మీరు స్వీకరించండి. మీకు చాతనైనంత పరిధిలో పరిపూర్ణంగా చేస్తూ ఉండండి. మీరు ఎక్కడ ఏ విధంగా ఉన్నారో, అక్కడ ఆ విధంగానే ఉండండి. అక్కడ ఒక పరిపూర్ణమైనటువంటి గురువు యొక్క శిష్యుడిగా, గురువు యొక్క పర్యవేక్షణలో గురువే కనుక మీకు ఆ బాధ్యతలు అప్పచెప్పి ఉంటే మీరు ఎంత జాగ్రత్తగా దాన్ని చేస్తారో, అంత జాగ్రత్తగా మీ కుటుంబములో ఉన్నటువంటి పరిస్థితులను, మీ స్నేహితులలో ఉన్నటువంటి పరిస్థితులను, మీకు ఏ విధమైనటువంటి సంబంధ బాంధవ్యాలు ప్రకృతి ఇచ్చిందో ఆ సంబంధ బాంధవ్యాలను పరిపూర్ణంగా చేసుకొంటూ, మౌనాన్ని గుర్తించటానికి ప్రయత్నం చెయ్యండి. మౌనాన్ని గుర్తించటానికి రకరకాలుగా మీరు మంత్రాన్ని మార్చేసుకోవచ్చు. ఏది మార్చుకున్నా మౌనం మారదు. మనకి అదృష్టము ఆ విశ్వ వ్యాపకుడైనటువంటి విష్ణువు యొక్క అనుగ్రహము కూడా లభించింది అన్న నిరూపణ ఏమిటంటే విష్ణు సహస్రనామ

స్తోత్రము - ఆ మౌనంలో మీరు విష్ణు సహస్ర నామాన్ని విన్నారు, కాని విష్ణు సహస్రనామంలో కూడా విష్ణు సహస్ర నామాన్ని వినరు మీరు. ఆ విష్ణువు యొక్క నామావళి మధ్యనున్నటువంటి గ్యాప్ (సంధి) ఆ సంధి మీరు ఏ పని చేస్తున్నా గమనించుకోవచ్చు. మిమ్మల్ని ఎవరైనా తిడుతూ ఉన్న, ఆ తిట్ల మధ్య ఉన్నటువంటి, అక్షరాల మధ్య ఉన్నటువంటి, సంధిని మీరు గమనించుకోవచ్చు.

ఓ సినిమా పాట వింటూ ఉంటే, ఆ సంధిని మీరు గమనించుకోవచ్చు. ఒక శబ్దము ఉత్పత్తి అయింది, రెండవ శబ్దము ఉత్పత్తి అయింది. ఈ రెండు శబ్దాల మధ్య ఖచ్చితంగా ఎక్కడోక్కడ ఆ ఉత్తుంగ తరంగము క్రింద పడిపోయి ఉంటుంది. ఆ......... ఊ ........ మ్ కంటిన్యూటీ లేదక్కడ. గమనించుకోవడం లేదు మనం. పట్టుకోలేకపోతున్నాము - అది వేరే విషయం. కాని ఆ..... ఊ...... ఈ రెండు శబ్దాల మధ్య ఖచ్చితంగా ఎక్కడోక్కడ నేను జీరో పాయింట్‌కి వచ్చేశాను. ఆ..... నుంచి ఆ జీరో పాయింట్‌కి రాకపోతే, శబ్దములో స్పష్టత ఉండదు. ఒక అక్షరానికి, ఒక అక్షరానికి మధ్య మీరు తేడా గమనించుకోరు. ఈ తేడా ఇక్కడ ఈ గ్యాప్‌లో ఉంది. గమనించుకోలేరు. గ......మ మధ్య గ్యాప్ ఉంది.

అంచేత ఆ సర్వవ్యాపకత్వమైనటువంటి ఆ మౌనము - సైలెన్స్ ఈజ్ గోల్డ్ అని సాయిబాబా అంటూ ఉంటాడు. మౌనం ఎందుకు "మౌనవ్యాఖ్యా ప్రకటిత పరబ్రహ్మ తత్త్వం" - ఆ పరబ్రహ్మ తత్త్వానికి మౌనం వ్యాఖ్య.దాన్ని ప్రకటీకరిస్తుంది. ఆ మౌనాన్ని పట్టుకోండి. ప్రతి సంఘటనలో ఆ మౌనంలో కనిపిస్తుంది మీకు. ఏ వాక్యంలోనైనా అది అంతే! ఏ శబ్దములో అయితేనేం అది! ఎందుచేత అక్షరాలని గమనించుకోవటం లేదు మనం. అక్షరానికి అక్షరానికి మధ్య





ఉన్నటువంటి మౌనంలోంచే అన్నీ పుట్టుకొస్తున్నాయి.

*ఋచో అక్షరే పరమే వ్యోమన్ యస్మిన్ దేవా అధి విశ్వేనిషేదుః ।*
*యస్తన్న వేదా కింఋచా కరిష్యతి య ఇత్త ద్విదుస్త ఇమేసమాసతే ॥*

*(ఋగ్వేదం ప్రథమ మండలం 158వ సూక్తం)*

అందులో వేద మంత్రం స్వయంగా రూపుదాల్చి అనంతమైనటువంటి మౌనంలో నేను నిబిడీకృతమై ఉన్నాను. మీకు అన్ని రకాలైనటువంటి శుభాలు చేకూర్చటానికి. కానీ మీరు దాన్ని పట్టుకోలేకపోతే "కింఋచా కరిష్యసి...... " నేను మంత్రాధి దేవతను - ఏమి చేయగలను. ఏమీ చేయలేను. నువ్వు ఆ మౌనాన్ని పట్టుకో, శబ్దాలను పట్టుకోకు. శబ్దాలకు అవతల ఉన్నటువంటి ఆ మౌనాన్ని పట్టుకోవటానికి కావలసినటువంటి అనేక సాధనా విధానాలు ఈ క్లీం బీజ సాధన -"ఆత్మ సంయోగం " గీత యొక్క ఆరో అధ్యాయం ఆత్మ సంయమన యోగములో మనం చర్చించుకుంటున్నాం.

చర్చించుకుంటూ 16వ శ్లోకంలోకి రండి. ప్రొద్దున 15 వరకు చదువుకున్నాం మనం. ఏం చదువుకొన్నాం 15వరకు.

*సమంకాయ శిరోగ్రీవం ధారయ న్నచలం స్థిరః ।*
*సంప్రేక్ష్య నాసికాగ్రం స్వం దిశశ్చా నవలోకయన్ ॥(భ॥ గీ॥ 6 - 13)*

ఏ దిశను గమనించుకోకుండా, ఒక అక్షరం మనం ఉచ్చారణ చేస్తే ఒక దిశ వచ్చేస్తుంది. దిశ అంటే ఉత్తర, దక్షిణ, పూర్వ, పశ్చిమ అనేది కాదు. దిశ అంటే ఓరియంటేషన్. ఒక ఆలోచనా ధోరణికి మీరు వెళ్ళిపోతారు. కమలము - పువ్వు వైపు వెళ్ళిపోతారు. కలము - పెన్ను వైపు వెళ్ళిపోతారు. చిన్న చిన్న అక్షరాల మార్పులో దిశలు మారిపోతూ ఉంటే - దిశశ్చానవలోకయన్ - ఆ దిశలను మీరు గమనించుకోకండి.

శబ్దాలు వస్తూ ఉంటాయి, వెళ్తూ ఉంటాయి. ఏ విధమైనటువంటి శబ్దాలు వచ్చినా " సమంకాయ శిరోగ్రీవం ". శిరస్సుకు, గ్రీవమును, శరీరాన్ని సమానంగా పడేసేయ్యండి. శిరస్సులో ఏమి వస్తాయి -ఆలోచనలు ఉద్భవిస్తాయి? గ్రీవ - కంఠంలో ఏమి వస్తాయి - శబ్దాలు ఉద్భవిస్తాయి. కాయము - శరీరము మొండెంలో ఏమి వస్తాయి? ఆ అక్షరాలకు తగినటువంటి భౌతికమైనటువంటి మార్పులు వస్తాయి. సమంకాయ శిరోగ్రీవం - బ్యాలెన్స్‌డ్‌గా ఉండిపోండి. రెండు వైపుల సున్నితపు త్రాసులో పదార్థాలు సమానంగా ఉంటే సమానం అంటాం. అప్పుడది కుడివైపుకి వెళ్ళదు. ఎడమ వైపుకి వెళ్ళదు. ఎక్కడుంటుంది. విశుద్ధి చక్రం దగ్గర ఉండిపోతుంది.

శబ్దం ఎక్కడ నుండి ఉత్పత్తి అవుతుందో - శబ్దం ఎక్కడ సమసిపోతుందో - అక్కడ ఉండిపోండి. ఉత్పత్తి, సమసిపోవటం ఒకేచోట జరుగుతోంది. కాని ఉత్పత్తి కెరటం ఇలా వచ్చింది మళ్ళీ అది ఎక్కడ ఉత్పత్తి అయిందో, అక్కడికే వెళ్ళిపోతుంది. మళ్ళీ ఇంకో అక్షరం, మళ్ళీ ఇంకో అక్షరం, కాని తేడా ఎక్కడ వస్తోందీ? అక్షరాల యొక్క వేవ్‌లెంగ్త్ అంటే పొడుగాటి అక్షరం, పొట్టి అక్షరమా, లావు అక్షరమా, వెడల్పు అక్షరమా గురువా, లఘువా, ఈ అక్షరాలు కాని ఈ అక్షరాల యొక్క ఉత్పత్తి స్థానం మారదు. దాన్నే కూటస్థము అన్నాము. కేంద్రము అన్నాం. రకరకాల పేర్లు పెడతారు వాళ్ళు. ఏ పేర్లు చెప్పబడినా ఈ మౌనం గురించే చెప్పబడుతోంది.

ఆ మౌనాన్ని ' సంప్రేక్ష్య నాశికాగ్రం స్వం ' విశుద్ధి - ఆజ్ఞా చక్రం మధ్య - ఇక్కడ విశుద్ధి చ్రకం ఉంది. (కంఠస్థానంలో) ఇక్కడ ఆజ్ఞాన చక్రం ఉంది. (కనుబొమ్మల మధ్య) ఈ రెంటి మధ్య ఎక్కడో





తేల్తాం మనం, ఎక్కడ తేల్తామో పట్టుకోవాలి. అందుకే వాక్కు(విశుద్ధి), శ్వాస (ఆజ్ఞ) పట్టుకోండి అని చెప్పింది. చేసుకొంటూ ఉండటమే, మంత్రము - ఎలా ఉచ్ఛారణ చేసారు? మంత్రం యొక్క అర్థం ఏంటి? మంత్రం యొక్క భావం ఏంటి? అదేది మీకవసరం లేదు. ఏంటి అవసరం - మంత్రంలో ఉన్నటువంటి అక్షరాల కూర్పులో ఒక అక్షరానికి, ఇంకొక అక్షరానికి - మధ్య వచ్చేటటువంటి ఖాళీ, మధ్యన వచ్చేటటువంటి లోయ - మధ్యన వచ్చేటటువంటి నంధి మీద మీ మనస్సు ఉందా? ఎంత ఫాస్ట్‌గా మాట్లాడినా, ఎంత గబగబగా మనం మాట్లాడేసినా కూడా ఆ సంధి ఉందక్కడ. లేకపోతే ఒక అక్షరానికి, ఇంకొక అక్షరానికి మధ్య మీకు తేడా తెలియదు. తేడా తెలిసింది అంటే సంధి వుంది. అక్కడ మౌనం వుంది.

ఆ మౌనాన్ని కనక మీరు పట్టుకుంటే " దిశశ్చానవలోక యన్"- ఆ అక్షరాలు ఏ దిశ వైపు మిమ్మల్ని తీసికెళ్తున్నాయో దాన్ని చూడవద్దు. మీరు కనుక మంత్రజపం చేయగలిగితే, ఈ విధంగా సాధన చేయగలిగితే తక్షణమే మీకు లభించేటటువంటి ఫలితాలున్నాయి ఇక్కడ. ఎప్పుడో మీరు సాధన చేస్తే ఎప్పుడో ఫలితాలు వస్తాయంటే ఆధ్యాత్మిక యొక్క వైజ్ఞానికత ఒప్పుకోదు. అన్నం ఇప్పుడు తిన్నానంటే ఇప్పుడు కడుపునిండుతుంది. మంచి నీళ్ళు త్రాగానంటే ఇప్పుడు దాహం తీరుతుంది. విత్తనం మొలకెత్తి మర్రిచెట్టుగా మారటానికి సంవత్సరాలు పట్టచ్చుకాని, మొలకెత్తటానికి సంవత్సరాలు పట్టదు. మొలకెత్తటం మీకు కనిపిస్తుంది. మెల్లిమెల్లిగా దాని యొక్క పరిణామక్రమంలో వచ్చేటటువంటి మార్పులు క్షణక్షణం కనిపిస్తూ వుంటాయి. రోజురోజుకి మీకు అది విశాలత్వం వైపు ఎలాగ మారుతుందో కనిపిస్తుంది. కనుక ఈ సాధన - విశుద్ధి చక్రం యొక్క సాధన అని పేరు పెట్టుకోండి

మీరు. ఏదైనా పేరు పెట్టుకోండి. కాని మీరు చేస్తోంది ఏంటి? అక్షరము, అక్షరము మధ్య ఉన్నటువంటి పరబ్రహ్మం - దాన్ని మీరు ఎప్పుడైతే పట్టుకుంటారో - ప్రశాంతాత్మ - అనంతమయినటువంటి ప్రశాంతత మీకు లభిస్తుంది.

ఈ సాధనతో ఈవాళే మీ మననప్పులోది అదో రకమయినటువంటి పీస్ - శాంతి చల్లదనం అనుభవించి వుంటారు. ఆ ప్రశాంతత ఖచ్చితంగా వస్తుంది ఎప్పుడు చేసినా. మంచు ముట్టుకుంటే చల్లదనం వచ్చినట్టే, నిప్పు ముట్టుకుంటే వెచ్చదనం వచ్చినట్టే ఆ మౌనం వైపు మీరు ఎప్పుడయితే వెళతారో, మొట్టమొదట మీకు దొరికేది శాంతి. ప్రశాంతి నిలయం. అందుకే మొత్తం వేదాలు, మొత్తం ఉపనిషత్‌లు వేదాంతం యొక్క ప్రతి ఉపనిషత్ యొక్క చివరి కోరిక ఓం శాంతి శాంతి శాంతిః - ఋషులు శాంతిని అడుగుతారు. ఇంకేమీ అడుగరు. అదే లేదు మీకు.

ఎంత డబ్బు వున్నా, భౌతికమయినటు వంటి వనరులు వున్నా , విజ్ఞానం వున్నా, ఎంత జ్ఞానం సంపాదించుకున్నా, ఏది సంపాదించుకున్నా, ఆవేదన ఎందుకుంది? అంటే శాంతి లేదు.

శాంతి బాహ్య జగత్తులో లేదు - అనేటటువంటి ఒక చిన్న కామన్‌సెన్స్‌ని పట్టుకోగలిగితే చాలా మంచిది. దీన్ని మరచి పోతున్నాం మనం. బాహ్య జగత్తులో లేదు శాంతి. బయట దొరకదు మీకు. ఏం లాభం మీరు బయట వెతుక్కుంటూ ఉంటే?

అందుకే చాలా మంది మహానుభావులు, ఆధ్యాత్మిక జగత్తులో ఉన్నటువంటి వ్యక్తుల్ని భలే అద్భుతంగా విమర్శ చేస్తారు. ఏం చేస్తారుట? ఆధ్యాత్మిక జగత్తులో ఉన్నటువంటి వ్యక్తులు ఒక నల్లపిల్లిని





వెతుకుతున్నారట. నల్లపిల్లిని ఏ రోజు వెతుకుతున్నారట - అమావాస్య నాడు. అదీ ఓ గదిలో . అది కూడా స్పెషల్ గది. ఎలాంటిదట లోపల కోల్‌తార్‌తో పూసివున్నటువంటి గది. అక్కడ టార్చి లేదు. ఏం లేదు. వెదుకుతున్నారట. ఎలా వెతుకుతున్నారటా? కళ్ళు మూసుకుని వెతుకుతున్నారట. సరే బానే ఉంది. ఎలాంటి పిల్లిని - అక్కడలేనటు వంటి నల్లపిల్లిని. ఎంత అద్భుతంగా సాధన యొక్క మూర్ఖత్వాన్ని ఎత్తి చూపించాడు.

ఎంటక్కడ? మీరు శాంతి కావాలనే వెతకాలి తప్ప, ఆధ్యాత్మికత దగ్గర కోరికలు తీర్చుకోవటానికి రాకండి. ఫస్ట్ పాయింట్, అదీ జరిగేటటువంటి తప్పు. రెండో పాయింట్ ఏంటి? శాంతి మీ భౌతిక ప్రపంచంలో దొరకదు. కూతురికి పెళ్ళయితే శాంతిరాదు. మీరు ప్రైంమినిస్టరు అయితే ఖచ్చితంగా శాంతి రాదు. ఉన్నటువంటి శాంతి పోతుంది. అందుచేత శాంతిని ఎక్కడ వెతకాలి? ఈ మౌనంలో వెతకండి. ప్రశాంతాత్మ : అక్కడ లభిస్తుంది. మొత్తము ఆధ్యాత్మిక యొక్క లక్ష్యము శాంతి . ఓం శాంతి శాంతి శాంతి: ఆది భౌతిక , ఆది దైవిక, ఆధ్యాత్మికమైన శాంతి. రకాలయినటువంటి శాంతుల కొరకు ఆధ్యాత్మికత వైపు రండి. మరి మిగతావి జరుగుతాయా, జరగవా? తమాషా ఏంటంటే శాంతంగా ఉన్నటువంటి వ్యక్తికి అన్నీ సమకూరుతాయి. మనం చెయ్యగలిగేది ఏంలేదు. కాని సమకూరుతాయని, శాంతి వేపు వస్తే మీ మనస్సే మీకు తెలుపుతుంది. దిశశ్చానవలోకయన్: దిశను చూడకండి మీరు. ఎటువైపు వెళతారు మీరు. మీకు కొద్ది లాభాలు వస్తున్నాయా? ఏం లాభాలు వచ్చాయి? అందుకే నేను నవ్వుతూ చెప్పారనుకుంటారు చాలామంది, నేను నవ్వుతూ ఏం చెప్పలేదు. చాలా సీరియస్‌గానే చెప్పాను. మీరు ఏ దిశ వైపూ వెళ్ళకూడదు. బిందువు దగ్గరే ఆగాలి.

అనుగ్రహమాలా మంత్రం చేస్తే మాకు ఏం లాభం వస్తుంది సార్? అంటే ఎవరో - "ఉన్నది ఊడుతుంది సార్" అన్నాను - అశాంతి పోయి శాంతి లభిస్తుంది మీకు. గ్యారెంటీగా శాంతి లభిస్తుంది. మీకు శాంతిని మించి కావలసింది ఏదైనా వుందా! చూసుకోండి మీరు. మీకు ఎప్పుడు ఎప్పుడు ఆనందం వచ్చిందో, ఆ సంఘటలన్నీ మీరు గుర్తుచేసుకోండి. ఆ సంఘటనలన్నీ కూడా కోరిక రహితమయినటువంటి స్థితి వల్ల వస్తాయి మీకు.

యూనివర్శిటీలో ఫస్ట్ క్లాస్ రావాలి. బాగా కష్టపడి చదివారు. రిజల్ట్ వచ్చాయి. ఫస్ట్‌క్లాస్ వచ్చింది. ఏమయిందా క్షణంలో మీకు? కోరిక తీరింది. రెండో కోరిక ఇంకా ఉద్భవించలేదు. బి.యస్.సి. లో ఫస్ట్‌క్లాస్ వచ్చింది. ఫలానా యూనివర్శిటిలో సీట్ వస్తుందా నాకు? ఎమ్.ఎస్.సి లో చేరాలనే కోరిక ఇంకా ఉద్భవించలేదు. మార్కులు చూసుకుంటే అప్పుడు తెలుస్తుంది. వస్తుందో రాదో. అంచేత ఆ క్షణంలో కోరిక రహితమైనటువంటి స్థితిలో, మీకు ఆనందం వస్తుంది. ప్రతీ ఆనందము అంతే.

కారు కొనాలని మీరు చాలా ప్లాన్ చేస్తారు. 3 లక్షల రూపాయలు ఎలాగోలాగా మీరు కూడబెట్టి కారు కొన్నారు. కారు ఇంటి ముందు వచ్చి ఆగింది. కోరిక తీరింది. చాలా ఆనందిస్తారు మీరు. శాంతిగా ఫీల్ అవుతారు. కోరికాతీతమైనటువంటి స్థితి. కాని అప్పుడే మీ ఫ్రెండ్ కూడా కారు కొన్నానని చెప్పాడు. ఫినిష్. ప్రమాదం అక్కడ జరిగింది. మీరు వాళ్ళ దగ్గరికి వెళ్ళి చెప్పబోయారు కారు కొన్నానని. అంటే ఆ చెప్పటంలో ఉద్దేశ్యమేమిటంటే మీకు కారు లేదు అని చెప్పటం మీ ఉద్దేశం. మనం అలా అనుకుంటున్నాం. అని మనకి కూడా తెలియదు చాలాసార్లు. కాని వారు కూడా కారు కొన్నారని ఎప్పుడైతే తెలిసిందో





మీరు షాక్ తిన్నారంతే! అర్థం ఏంటి?- ఇదే ప్రమాదం జరుగుతోంది.

అందువల్ల దిశశ్చానవలోకయన్ - ఆ మానసిక స్థితి తెచ్చుకోండి. దిశ తిప్పుకోండి. అద్భుతమైనటువంటి శాంతి తక్షణమే మీకు లభిస్తుంది. ప్రశాంతాత్మ - విగతభీః - ఏ భయమూ లేదు వాడికి. కోరికలుంటే కదా భయం. కోరికలే లేకపోతే భయం ఏంటి? 1964లో నేను మా స్నేహితుడు- పక్కపక్క ఇళ్ళే - ఇంటర్మీడియట్ రిజల్ట్ వస్తున్నాయి. నీకు ఏం భయం లేదా అని? అడిగారు. భయంలేదండి . భయం ఎందుకు - అన్నారు. అంత బాగా పరీక్షలు రాశావా? అన్నాను. అసలు నేను పరీక్షలు రాస్తేగా అన్నాడు. ప్రశాంతాత్మ విగతభీః ఏదైనా కోరిక ఉండి, ఆ కోరిక యొక్క ఫలితం కోసం మీరు ఎక్స్‌పెక్ట్ చేస్తూ వుంటే, భయం ఉంటుంది. మౌనంలోకి వెళ్లిపోయారనుకోండి మీరు - ఇంక మీకు భయం ఏముంటుంది? అందుచేత ఈ లక్షణాలు మీకు రాలేదు అంటే మీరు మంత్రంజపం చెయ్యలేదు, నటన చేసారు. టెస్ట్. అందుచేత భగవద్గీత అద్భుతమైనటువంటి సాధనా గ్రంధము.

సాధన. ప్రతి శ్లోకంలో ముందు సాధన చెప్తారు. తరువాత ఫలితాలు చెప్పారు. పైన సాధన ఎలా చేయ్యాలో చెప్తారు. మౌనంలోకి ఎలా వెళ్ళాలో చెప్పారు. వెళ్తే ఏమవుతుంది -'ప్రశాంతాత్మ '- విగతభీత- బ్రహ్మచారీ- వ్రతేస్థితః- పెళ్ళిచేసుకోలేదు. బ్రహ్మచారి - ఆ బ్రహ్మచారిత్వం గురించి శ్రీకృష్ణుడు- మాట్లాడడు. బ్రహ్మము అంటే మౌనము - మౌనాన్ని మించినటువంటి బ్రహ్మము లేదు. అది ఎక్కడవుతే చరిస్తుందో దాన్ని బ్రహ్మచర్యము అంటారు. మీ మనస్సు గనుక ఆ మౌనంలో చరిస్తే అదే నిజమైన బ్రహ్మచర్యము. కాని మిగతా బ్రహ్మచర్యాలన్ని కూడా మనకు సాధన స్థితి బట్టి అవసరమౌతాయి.

## బ్రహ్మచారీవ్రతేస్థిత

ఏ వ్రతాన్ని తీసుకున్నారు? మంత్రజపం చేస్తాను. మౌనం అంటే ఏంటో అర్థం చేసుకున్నాను. ఇంక నేను దాన్ని వదలను అనేటటువంటి వ్రత దీక్షను తీసుకుని 'వ్రతేస్థితః' - అక్కడే వుండి పోయాట్ట వాడు. ।

*మనస్సంయమ్యమచ్చిత్తో యుక్త ఆశీత మత్పరః ॥ (భ.గీ. 6-14)*

మనస్సుని పూర్తిగా సంయమించుకున్నాట్ట. ఎంత చెప్పుకున్నా అలవాటు మళ్ళీ మనల్ని బయటకు లాగుతుంది. మళ్ళీ మనం ఇంకోళ్ళు ఏం చేస్తున్నారు. పక్క వాళ్ళు ఏం చేస్తున్నారు? మనం ఏం చేస్తున్నాం? వద్దు - దిశశ్చానవలోకమన్, అసలు మీరు ఎటు వెళ్తున్నారో కూడా చూడకండి. సెంటర్‌లోకి వచ్చేయిండి. చక్రం స్పీడ్‌గా తిరుగుతూ ఉంటుంది. కానీ - సెంటరు కదలదు. స్థిరంగా ఉంటుంది. ఆ స్థిరంగా ఉండే ఒక బిందువు ఉంటే తప్ప చక్రం తిరగలేదు. ఏక్సిల్ అంటాం చూశారా? అది స్థిరంగా ఉంటుంది. అది కూడా తిరిగిపోతూ ఉంటే చక్రం తిరగదు. స్థిరంగా ఉండాలది. అస్థిరత్వం ఉంటే ఎంత చక్రాన్నయినా తిప్పచ్చు మీరు. శ్రీకృష్ణుని యొక్క చక్రం తిప్పటంలో ఉన్నటువంటి అంతరార్థం అదే. ఏమి చెయ్యవద్దనటంలో ఉన్నటు వంటి అంతరార్థం అదే!

ఆ మౌనం ఆ భయ రహితమయినటువంటి స్థితి - ఆ ప్రశాంతమయి నటువంటి స్థితి -ఆ బ్రహ్మ చర్యము అనేటటువంటి స్థితిని- మనస్సయమ్య - మనం మళ్ళీ బుద్ధి నుంచి మనస్సులోకి వచ్చేస్తుంటాం. మళ్ళీ ప్రవహిస్తూ ఉంటుంది. మళ్ళీ సంయమనం - మళ్ళీ వెనక్కి రండి - మళ్ళీ ఆ మౌనంలోకి వెళ్ళండి. మచ్చిత్తో - బుద్ధిని దాటి ఉన్నటువంటి స్థితిని - చిత్తము అంటాము. దాన్ని మనం





తర్వాత 18వ అధ్యాయంలో చదువుతున్నప్పుడు కానీ చిత్తము యొక్క అసలయిన భావం అర్థం కాదు. ప్రస్తుతం మనస్సు, బుద్ధి దాటి ఉన్న స్థితి అది అని గుర్తుంచుకోండి. మచ్చిత్తో యుక్త ఆశీత మత్పరః కూర్చుండిపోయారు అక్కడ. క,ఏఈ,ల హ్రీం - ఏమన్నా ఫర్వాలేదు. క - ఏ కి మధ్య ఉన్న మౌనం. ఏ - ఈ ల కి మధ్య ఉన్న మౌనంలోకి ఎక్కడయితే వెళ్ళిపోయిందో మత్పరః - అక్కడ స్థిరంగా ఉండండి. లక్షణాలు చెబుతూనే ఉన్నాను. మీరు కనుక అక్కడ ఉంటే ఆ లక్షణాలు సహజంగానే మీకు వస్తాయి. వీటిని మీరు వెతుక్కోనక్కర్లేదు. వీటిని మీరు బలవంతంగా తీసుకోక్కర్లేదు.

*ప్రశాంతాత్మా విగతభీ బ్రహ్మచారీ వ్రతేస్థితః (భ.గీ. 6-14)*

అభ్యాసం చేస్తూ ఉండండి. ఎలా అభ్యాసం చేస్తూ ఉంటారు. ఎలా అయినా అభ్యాసం చేస్తూ ఉండండి. ఏ పని చేస్తున్నా , ఆ మౌనంలో ఉండవచ్చు. మౌనంలో ఉండటానికి ప్రయత్నం చేయవచ్చు. అదే శ్రీ కృష్ణుడు అన్నది. నేను యుద్ధంలో పాలు పంచుకోను, కానీ యుద్ధంలో ఉంటాను అన్నాడు. ఉన్నాడు యుద్ధంలో. మొత్తం యుద్ధంలో చక్రం తిప్పింది అతనే. అతన్ని మించి ఇంకొకడెవరు యుద్ధం చెయ్యలేదు. పేరుకు రకరకాలైనటువంటి మనుషులు యుద్ధం చేశారు కానీ, వాళ్ళందరినీ కదిలించి చేయించింది, వాళ్ళందరినీ యుద్ధ జ్వాలలోకి చొప్పించి భస్మం చేయించినటువంటి అద్భుతమైన మౌనం ఉన్న వ్యక్తి అతను. ప్రశాంతమైనటువంటి వ్యక్తి , భయరహిత స్థితిలో ఉన్న వ్యక్తి, బ్రహ్మచర్యంలో ఉన్న వ్యక్తి ఎవరూ అంటే శ్రీకృష్ణుడే.

ఆ మౌనమే మీరు కూడా. ఆ స్థితిలో ఉన్నప్పుడు అందరూ ఒకలాగే వుంటారు. అలా ఉండగలిగేదే అద్వైతమైనటువంటి స్థితి. రెండో శబ్దము లేదక్కడ. రెండో వ్యక్తి లేడు. మనస్సు ఉంటే తప్ప రెండోది

రాదు. కానీ ఇవేమీ ఆగవు. జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఎక్కడ భారతీయ ఆధ్యాత్మికత పూర్తిగా దిగజారిపోయిందీ అంటే, ఈ స్థితిలో ఉండి పనులన్నీ చెయ్యాలి కానీ, ఈ స్థితిలో ఉన్నామనుకొని పనులన్నీ మానేశారు. **ఆ స్థితిలో ఉన్నవాళ్ళు అసలు ఏ పనీ మానరు. అసంభవ మది.** మౌనంలో ఉన్నవాడు పనులేమీ మానలేడు. ఎంచేతనంటే అన్నీ వినిపిస్తూ ఉంటాయి వాడికి. మనమే మాట్లాడు కుంటూ ఉంటాము. నేను వాడు వచ్చాడా అంటాను. నా ఉద్దేశ్యం ఏమిటంటే ఫలానా వాడు వచ్చాడా అని. విన్నవాడి ఉద్దేశ్యం ఏమిటంటే వాడు ఇంకోళ్ళ గురించి ఆలోచిస్తూ ఉంటాడు. ఇది ఎందుకు జరిగిందంటే మౌనంగా లేకపోవటం వల్ల. ***ఎవరి దిశలు వాళ్ళవి అవటం వల్ల గందరగోళం అవుతుంది తప్ప***, మౌనంగా ఉండిపోతే, ప్రతి ఒక్కరి యొక్క కార్యకలాపాలకు మీరు కేంద్రమైపోతారు. కారణం ఏమిటంటే అక్కడ ప్రతిస్పందన లేదు. దిశ లేదు. కాబట్టి ఏ దిశవైపు వెళ్ళగలిగితే, ఆ దిశ వైపు వెళ్ళటానికి వీలుగా ఏర్పడేటటువంటి శక్తి ఈ శ్లోకంలో చెప్పబడింది.(భ.గీ. 6-14)

మనో నిగ్రహం గల యోగి ఈ ప్రకారముగా ఎల్లప్పుడూ మనస్సును ఆత్మ ధ్యానము నందు నిలిపి ఉంచుతాడు. ఆత్మ ధ్యానము నందు నిలిపినప్పుడు మీకు ప్రస్తుతము ఉన్నటువంటి అవగాహన ఏంటి అంటే- ఆత్మకి కోరికలు ఏమీ లేవు. నిజమా అది? అసలు ఈ సృష్టి మొత్తం ఆత్మ వల్లే ఏర్పడింది అని మర్చిపోతారు మీరు. మీకున్నటు వంటి కోరికలు ఆత్మకి లేవు. కాని ఈ సృష్టి, ప్రపంచము, ఈ జగత్ అంతా కూడా ఆత్మ యొక్క శక్తే, ఆత్మ యొక్క విన్యాసమే, అన్న విషయాన్ని మర్చిపోకండి మీరు. కాని ఎప్పుడయితే మీరు మీ ముసుగు వేస్తారో- ఆత్మ యొక్క కోరికలు అర్థం కావటంలేదు. మరి ఆత్మ యొక్క





కోరికలు అర్థం చేసుకొని జీవించటం ఎలా? నా మనస్సు యొక్క కోరికల్ని చంపుకొని నా మనస్సులో జరిగే భావాలను అదుపులో పెట్టుకొని, ఇంకోడు చెప్పినట్టు జీవించటం ఎలా? ఆత్మ చెప్పినట్టు జీవించటం ఎలా? చాలా కష్టం. మనస్సు లొంగదు అంటున్నారు.

మళ్ళా మనల్ని మనం మోసం చేసుకొంటున్నాం. ఉద్యోగం చేస్తున్నప్పుడు మీరు ఏం చేస్తున్నారు. మీ ఇష్ట ప్రకారం చేస్తున్నారా? మీ బాస్ చెప్పినట్టు చేస్తున్నారా! మీ బాస్ మీద కోపం వచ్చింది. ఇంటి కొచ్చి పెళ్ళాం, పిల్లల్ని చావకొడ్తారు తప్ప నాకు తెలిసినంత వరకు ఎవడూ బాస్‌ని చావకొట్టలే! ఇంతవరకు వినలేదు మరి. ఇది విన్నాక ఎవడైనా చావకొడితే అది కొత్తదవుతుంది. అంటే మనో నిగ్రహం ఉన్నట్టా లేనట్టా మీకు? ఆఫ్ట్రాల్ ఒక భౌతిక బాస్ దగ్గర మనో నిగ్రహం ఉంటుంది కానీ, జగన్నియంతైనటువంటి శక్తి వద్దకు వెళ్ళాలంటే మీకు మనో నిగ్రహం రావటం లేదు.

ఏది మంచిదో నాకు తెలియదు అని అడిగారు కదా. నేనదే చెప్తాను వాళ్ళకి. " బాబూ కంప్యూటర్ చాలా మంచిది. బయోకెమిస్ట్రీ చాలా గొప్పది " - బయోకెమిస్ట్రీ గొప్పదే కాదని ఎవడన్నాడు - కంప్యూటర్ అదీ గొప్పదే కాదని ఎవరన్నారు. అంతకంటే ఏం చెప్పేది. ఎవడైనా ఏం చెప్తాడు. కానీ, ఈ ఉదాహరణ ఏం చెప్తోంది? మీకు అవసరమైన చోట ఇతరుల సలహా మీరు ఖచ్చితంగా తీసుకొంటారు. వెళ్ళి మరీ అడిగి తీసుకొంటారు. విసిగించి మరీ తీసుకొంటారు.

మీలోనే ఆ కేంద్రస్థానం ఉంది. ఆ మౌనంలో సర్వజ్ఞత్వము అనేటటువంటి శక్తి ఉంది. సర్వ వ్యాపకత్వము అనేటటువంటి శక్తి ఉంది. సర్వ సమర్థత అనేటటువంటి శక్తి ఉంది. మీరు అక్కడికి

వెళ్ళలేకపోతే అంతకంటే పరమ మూర్ఖత్వం ఏముంది? అందుకే చాలాసార్లు విసుక్కొంటాడు శ్రీ కృష్ణుడు. శ్రీకృష్ణుడు లాంటి వ్యక్తి విసుక్కోవటం అనేది, నిజంగా అర్జునుని యొక్క గొప్పతనమే అది. శ్రీ కృష్ణుడి క్కూడా విసుగు కలిగించాడు.

ఎంచేత - అక్కడ చాలాసార్లు చెప్తాడు శరీరంలో ఉన్నటువంటి నన్ను-

*అవజానన్తి మాం మూడా మానుషీం తనూమా(శితమ్।*
*పరంభావ మజానన్తో మమ భూత మహేశ్వరమ్॥ (భ॥గీ॥ 9-11)*

అర్ధము:-నాయొక్క పరతత్వమును ఎరుంగని అవివేకులు సర్వభూత మహేశ్వరుడును, మనుష్యదేహమును ఆశ్రయించిన వాడను అగు నన్ను అవమానించు చున్నారు.

జాగ్రత్తగా అర్థం చేసుకోండి శ్రీ కృష్ణుడి వాక్కులు ఇవి.

శ్రీ కృష్ణుడికి మాత్రమే పరిమితాలు అనుకోవటం అనవసరం. శ్రీ కృష్ణుడు మాత్రమే ఆ పనులు చేయగలిగినప్పుడు మనం ఎందుకు చదువుకోవటం, మనం కూడా ఆ స్థితికి వెళ్ళగలం కనుక, మనలో కూడా ఆ స్థితి ఉంది కనుక, చెప్పాడు-

*యుఞ్జన్నేవం సదా త్మానం యోగీ నియత మానసః ।*
*శాన్తిం నిర్వాణ పరమాం మత్సంస్థామధి గచ్ఛతి ॥ (భ॥ గీ॥ 6 - 15 )*

అర్ధం:- అలాంటి యోగి ఆత్మానుభం మీద మనస్సును నిరంతరం నిలిపి, నా ఆధీనంలో ఉన్న మోక్షప్రదమైన శాంతిని పొందుతున్నాడు.

మానవ శరీరం ఆశ్రయించినటువంటి నన్ను ఆ మౌన స్థితిలో ఉన్నటువంటి కూటాన్ని గుర్తించగలేనటువంటి వారిని మూఢులు అనక ఏమంటాం. మిధ్యాచార అనక ఏమంటాం, అంటాడు. మీరందరు





మిధ్యాచారులే, పరమ దొంగలే. స్పష్టంగా తిడతాడు.

*ఇష్టాన్ భోగాన్ హి వో దేవా దాస్యన్తే యజ్ఞభావితాః*
*తైర్దత్తాన ప్రదాయైభ్యో యో భుంక్తే స్తేన ఏవ సః॥ (భ॥గీ॥3-12)*

అర్ధము:- మనుజుడు చేయు యజ్ఞములచే సంతోషించి దేవతలు వారికి ఇష్టములైన భోగములనిత్తురు. అట్లు వారిచే నియ్యబడిన ఆ భోగవస్తువులను వారికి సమర్పింపకయే ఎవడు అనుభవించునో అతడు దొంగయే అగును.

స్తేనయేవ సహ:- స్తేన అంటే దొంగ. తెలిసి కూడా చేయకపోవడం. అంతేగా మరి దొంగతనమంటే. అంచేత అర్ధమవుతోంది ఇది. చాలా గొప్పదని తెలిసినా అయినా నీయొక్క భావాలని ఒక మామూలు ఫిజికల్ బాను దగ్గర కంట్రోల్ చేయగలిగినంత పాటి, కంట్రోల్ చేయలేకపోతున్నారంటే అంతకంటే మూర్ఖత్వం ఏముంటుంది.

*ఇష్టాన్ భోగాన్ హి వో దేవా దాస్యన్తే యజ్ఞభావితాః*
*తైర్దత్తాన ప్రదాయైభ్యో యో భుంక్తే స్తేన ఏవ సః॥ (భ॥గీ॥3-12)*

అర్ధము:-మనుజుడు చేయు యజ్ఞములచే సంతోషించి దేవతలు వారికి ఇష్టములైన భోగములనిత్తురు. అట్లు వారిచే నియ్యబడిన ఆ భోగవస్తువులను వారికి సమర్పింపకయే ఎవడు అనుభవించునో అతడు దొంగయే అగును.

ఈ శరీరమే శ్రీ కృష్ణుని యొక్క శరీరం కాదు. మీ శరీరం కూడా ఆశ్రయించి ఉంది ఆ ఆత్మ తత్వము. ఆ ఆత్మ తత్వము యుఞ్జన్నేవం సదాత్మానం : ఆ మనో నిగ్రహం గల యోగి ఈ ప్రకారముగా ఎల్లప్పుడూ మనస్సును, ఆత్మ ధ్యానము నందు నిలిపి నా యందున్నట్టిదై నా స్వరూపమైనదియు, ఉత్కృష్ట రూపమైనదియు పరమానంద రూపమైనదియగు శాంతిని పొందుచున్నాడు.

మీరు కనుక ఆ మౌనాన్ని పట్టేసుకొన్నట్టయితే - ఎందుకు పట్టుకోలేరు. ఎదురుకుండానే ఉంది. ఒక అక్షరం నుంచి ఇంకో

అక్షరంలోకి వెళ్తున్నారు. వెళ్ళినప్పుడు ఖచ్చితంగా మౌనం గుండానే వెళ్ళాలి మీకు ఇంకో దారి లేదు. ఇంకో దారి లేదని మీకు తెలిసినప్పుడు అక్కడే, మనస్సు కనుక పెట్టుకోగలిగినట్లయితే నేను మాట్లాడుతున్నప్పుడు కూడా మీరు ఈ మాటలు వినఖర్లేదు. ఈ మాటల మధ్య ఉన్నటువంటి మౌనాన్ని మీరు పట్టుకోగలినట్లయితే ఏమవుతుందంటాడు.

*శాన్తిం నిర్వాణ పరమాం మత్సం స్థామధి గచ్ఛతి ॥(6-15)*

ఈ భావం పట్టుకొన్నటువంటి వారు తొందరలో ధర్మాత్ములై పోతారు. అంచేత కరెక్టయిన అవగాహనకు వచ్చారు. ఎక్కడ చూడాలో, ఎక్కడ పట్టుకోవాలో అక్కడ పట్టుకొన్నాడు. దేవాలయాలలో పట్టుకోఖర్లేదు మీరు. మంత్రాలలో పట్టుకోఖర్లేదు, వేదాలలో పట్టుకోఖర్లేదు. మరైతే ఈ విద్యా వేదిక్ సొసైటీ ఎందుకు మాస్తారు? ఆత్మ- ఆత్మ యొక్క కోరికలు. నా యొక్క, మీ యొక్క కోరికలుకావు. అక్కడ చెబుతున్నాడు మళ్ళా.

*ప్రశాంతాత్మ విగతభీ బ్రహ్మచారి వ్రతే స్థితః ।*
*మన స్సంయమ్య మచ్చిత్తో యుక్త ఆసీత మత్పరః ॥(భ॥ గీ॥ 6 - 14)*

ఆర్థం:- ప్రశాంత చిత్తంతో భయం విడిచిపెట్టి, బ్రహ్మచర్యం వ్రతం అవలంబించి మనోనిగ్రహం కలిగి బుద్దిని నామీదే లగ్నం చేసి, నన్నే పతిగా, గతిగా భావించి ధ్యానం చేయాలి.

ఆత్మ ఏం కోరుకుంటోంది. ఆ జీవాత్మ ఏం కోరుకుంటోంది. దాన్ని పట్టుకోండి మీరు. దాన్ని పట్టుకోవటం లేదు. మీరు మీ శరీరం ఏం కోరుకుంటోందో పట్టుకొంటున్నారు. ఆఖరికి మనస్సు కోరుకుంటున్న దాన్ని కూడా మనస్సుకి ఇవ్వటంలేదు. మనస్సు ఏం చెబుతోంది?.





మూడు గంటల పాటు కూర్చుంటానంటోంది. శరీరం దోమలు కుడ్తున్నాయంటుంది. శరీరానికి లొంగిపోతారు మీరు. అంచేత అసలు మీరు, మీ మనస్సు చెప్పిందే వినటం లేదు.

ఏం చెప్తున్నాడు శ్రీ కృష్ణుడు ఆత్మ చెప్పింది. ఆ మౌన స్థితిలో ఉన్నదేం చెప్తుందో అది. దాన్ని వేదాలు మనకు అందచేస్తున్నాయి. ఆత్మ ఏం చెప్తుంది - అపౌరుషేయమైనటువంటి, సర్వవ్యాపి అయినటువంటి, సర్వ సమర్థమైనటువంటి, ఆ సోర్స్ - ఆ కేంద్రము నుంచి వచ్చేటటువంటి సంఘటనలు, మన కోరికలు కావని చెప్తోంది. ఆత్మ యొక్క కోరికలు మీరు ఆపలేరు. అదే శ్రీకృష్ణుడు అర్జునునకు కూడా చెప్తాడు మహా భారత యుద్ధాన్ని. నువ్వు ఆపలేవు. యుధిష్ఠరుడు సాధారణమైనటువంటి వ్యక్తి కాడు. యుధిష్ఠరుడు యమధర్మ రాజు యొక్క అంశమే.

సిరీస్ అనే నక్షత్రము - భౌతికమైన పృధ్వికి యమ ధర్మరాజు పాత్ర నిర్వహిస్తుంది. అది ఈ క్లాసెస్‌లో మెల్లిమెల్లిగా మనం చదువుకొందాం. సిరీస్ మానవజాతికి చాలా జ్ఞానాన్ని, ఆత్మ జ్ఞానాన్ని అందించ వలసినటు వంటి బాధ్యత ఉంది. ఒకేసారి అంతా చెప్పలేను కాని, మధ్య మధ్యన ఇలా వచ్చినప్పుడు పాయింట్స్ మీరు గుర్తు చేసుకొంటూ ఉండండి. చివరలో ఎప్పుడో అన్నీ కలుపుకుందాం.

పాండవులకి వాళ్ళుచేయదలచుకున్నటువంటి కార్యక్రమాలు పూర్తయిపోయాయి. మహానిర్వాణానికి బయలుదేరారు. అది మహా నిర్వాణము కాదు. మహా ప్రస్థానం. దానికి బయలుదేరారు. ఒకళ్ళ తర్వాత ఒకళ్ళు పడిపోవటం మొదలుపెట్టారు. ద్రౌపది పడిపోతుంది. తరువాత నకులుడు, సహదేవుడు, భీముడు,అర్జునుడు అందరూ

పడిపోతారు, కానీ చివరికి యుధిష్ఠరునితో పాటు ఒక కుక్క వెళ్తుంది. **ఆ కుక్కే - సిరీస్ అనేటటువంటి నక్షత్రం.** ఇంగ్లీష్‌లో డాగ్‌స్టార్ అని దానికి పేరు. అది ధర్మరాజు వెంట వస్తుంది. కానీ ఈ విషయం ఎందుకు ఇక్కడ చెప్తున్నాను అంటే ధర్మరాజు ప్రయత్నం చేస్తాడు

అసలు మహా భారత యుద్ధం జరగకుండా ఉండటానికి. పాండు రాజు యుధిష్ఠరుడు దగ్గరకొచ్చి చెప్తాడు. నాయనా నువ్వు నిద్ర పోయి అద్భుతంగా ఇంద్రప్రస్థ రాజ్యాన్ని ఏలుతున్నావు, స్వర్గావతరణ భూమి మీదకి దింపావు, కాని దాని వల్ల ఒకానొక వ్యక్తి మనస్సులో ఈర్ష్యా ద్వేషాలు రగులుతున్నాయి. ఇది ఖచ్చితంగా మహాభారత యుద్ధానికి, సమస్త కురు వంశ నాశనానికి దారి తీస్తుంది అని చెపుతాడు. పితృ లోకంతో సంబంధం పెట్టుకోవటానికి రాబోయే 2 , 3 సం॥లలో టెలిఫోన్‌లే వచ్చేయవచ్చు. మన వరకు వస్తుందో, రాదో చెప్పలేము కాని, మీలో కొంత మంది ఈ సాధన చేయగల్గితే పితృ వంశీయులతో మాట్లాడుకోవచ్చు. అది చేయగల్గితే ఇంకోటి కూడా చెప్తాను నేను. మీరు అది చేయగల్గితే 27గురు కలసి మూడు పూటలా యజ్ఞం చేయగల్గితే పితృ లోకం నుంచి వచ్చే వ్యక్తులు మీతో పాటు కూర్చోని సలహాలు ఇచ్చే సంఘటనలు, ఈ రోజో, రేపో జరగవచ్చు. ఈ 2 , 3 రోజులలో జరిగాయి కూడా. మీరు గమనించుకోలేదు. ఎందుకు? "దిశశ్చా నవలోకయన్" లేదు కనుక.

మీరు మౌనంలో ఉంటే మీకు వాళ్ళు కనిపించే వారు. కాని అది ఎందుకు చెపుతున్నాను అంటే వచ్చారు కనుక జరుగుతోంది. కనుక 27 అనే సంఖ్యను, మీరు స్థిరంగా పెట్టగల్గితే సాధ్యమే. నేను గమనించుకుంటే మీకు ఏంటి లాభం? నేను చెప్పింది సరైందో, కాదో, అబద్ధం చెప్పానో మీకు ఏమి తెలుసు. అందుచేత మీరు కనుక





ఆ స్థితిని తెచ్చుకోవాలంటే - ఎందుకు ఇది చెప్పాను?. పాండు మహారాజు యుధిష్ఠరునితో మాట్లాడటమన్నది అసంభవమైనటువంటి కార్యం కూడా కాదు. రేపు రాబోయే కొన్ని సంవత్సరాలలో శ్రాద్ధాలు, ఆ సంవత్సరికాలు అవి పెడుతూ ఉంటాము కదా, అప్పుడు ఖచ్చితంగా **పితరులు మీతో వచ్చి మాట్లాడుతారు. ఆ రోజులు రాబోతున్నాయి.** పాండు మహారాజుతో యుధిష్ఠరుడు మాట్లాడాడు. మహాభారత యుద్ధం తప్పదు అన్నాడు. తప్పిస్తాను అన్నాడు యుధిష్ఠరుడు.

జూదంలో ద్రౌపదితో సహా ఓడిపోవటం ఈ ప్లాన్‌తో చేసినదే అతను. చాలా మందికి అర్థం కాదు అది. ఒక స్త్రీ కి అవమానం జరుగుతున్నప్పుడు భర్త అయినటువంటి వాడు నోరు మూసుకొని కూర్చోడు. అర్జునుడి లాంటి వాడు అసలు నోరు మూసుకొని కూర్చోడు. ఒక వేళ కూర్చున్నా భీముడు ఊరుకోడు. ఈ వాగ్దానం వాళ్ళ దగ్గర తీసుకుంటాడు అతను. ఈర్ష్య వల్ల కదా, మహాభారత యుద్ధం వస్తుందని పితరులు చెప్పారు. ఈర్ష్య ఎందువల్ల ఉంది? ఇంద్ర ప్రస్థ నగరం మనం ఇంత అద్భుతంగా చేసాము, ఇచ్చేద్దాం వాళ్ళకి అంటాడు. లేకపోతే ఎవరైనా అలాంటి జూదం అడతారా!

చాలా మంది మేము చాలా తెలివిగల వాళ్ళమని అనుకుంటూ ఉంటారు. మరి భీష్ముడు, ద్రోణుడు........ మోసం జరుగుతూ ఉంటే చూస్తారా. మోసం జరుగుతుంటే కదా, చూసి ఊరుకోవటానికి. ఎవడైనా కావాలని ఓడిపోతూ ఉంటే ఎవరు మాట్లాడగలరు! ఎవరు ఏమీ మాట్లాడలేరు. కావాలని ఓడిపోతే మాట్లాడతామా? కావాలని ఓడిపోతున్నాడు యుధిష్టరుడు. పాండవుల యొక్క మానసిక స్థితి అది. అది అర్థం కానటువంటి వ్యక్తులు మహాభారతం మీద రాసేటటువంటి

విన్యాసాలు అవంతా. ఏం చేద్దాం? భరిద్దాం వాటిని కూడా. కాని ఆ విషయం ఏ దృష్టి కోణంతో చెప్తున్నానో అర్థం అవుతోంది కదా మీకు.

అలాంటి యుధిష్ఠరుడు మహాభారత యుద్ధం జరగకుండా ఉండటానికి ప్రయత్నం చేసినా చివరికి ఏమైంది. ఆ ప్రయత్నమే మహాభారత యుద్ధానికి నాంది అయిపోయింది. లేకపోతే ఇంకా చాలా రోజులు పట్టేదేమో.

***అవగాహన చేసుకోండి ఆత్మ యొక్క కోరికలు ఎలా మారతాయో. అందుచేత మీరు కార్యాలు ఆవకండి, మంచి పని ఏదో ఒక దానిని ధైర్యంగా ముందుకు దూకి మీ స్వార్థ రాహిత్యంతో చేయండి.***

పాండురాజు యుధిష్ఠరునితో ఏం చెప్పాడు మహాభారత యుద్ధం తప్పదు అని. ఇంత పెద్ద యమ ధర్మరాజుకి పుత్రుడైనటువంటి - కాలము యొక్క సంపూర్ణ నియమాలు పరిపూర్ణంగా అవగాహన చేసికొన్నటువంటి, ధర్మరాజు ఏం ట్రై చేసాడు? యుద్ధం అపటానికి నిర్ణయం తీసికొన్నాడు. ద్వేషం దేనివల్ల వస్తోందో, దాన్నే వాళ్ళకి అప్పగించేస్తే ప్రమాదం లేదు కదా! కాని ఆ సంఘటనే మహాభారతానికి నాంది అయిపోయింది.

ఆత్మకి దగ్గరగా మనం ఉన్నప్పుడు మనం ఏం చేసినా, అది సరైనది అవుతుంది. ఆత్మ దగ్గర ఉన్నప్పుడు ఏం చేశాడు యుధిష్ఠరుడు? మంచి చేయటానికే ట్రై చేసాడు. ***కాని ఆత్మ ఏం కావలనుకొంటుందో, అదే జరుగుతుంది. నువ్వు ఏం కావాలనుకోంటావో అది జరుగదు.*** మళ్ళీ గుర్తు చేసుకోండి. సాధకుడు యొక్క జీవితంలో, వ్యక్తుల యొక్క





జీవితంలో ఈ పరిస్థితులను గమనించడమే క్లీం సాధన . దీన్ని మహాభారత యుద్ధం మనకు ఇంత బాగా తెలియ చేస్తుందీ. అందుకే మహాభారత, రామాయణాలు ఇప్పటికీ కూడా మహా గ్రంధాలు అయ్యాయి సాధకులకి. ఇది మనకి చాలా క్లియర్‌గా తెలుస్తున్నది. మిగతా వాళ్ళకి కథలుగా అన్పిస్తాయి. అదీ ఋషులు యొక్క గొప్పతనం. అంత అద్భుతంగా సంఘటనలను మలిచారు. సాధకులకు కావలసింది సాధకులకు దొరుకుతుంది. సోషియాలజిస్టులకు కావలసింది సోషియాలజిస్టులకు దొరుకుతుంది. ఎవరికి ఏమీ అక్కరలేదు. మాకు నిద్ర పట్టటం లేదు బామ్మా! మాకు కథ చెప్పు - కథ చెప్పటానికి ఉపయోగపడుతుంది. ఎ టు జెడ్ ఆ ఆత్మ యొక్క సర్వజ్ఞత్వము, సర్వవ్యాపకత్వము, సర్వసమర్థత రామాయణములో దొరుకుతుంది మహాభారతంలో దొరుకుతుంది.

***యుఞ్జన్నేవం సదా త్మానం యోగీ నియత మానసః ।***
***శాన్తిం నిర్వాణ వరమాం మత్సం స్థామధి గచ్ఛతి ॥ (భ॥ గీ॥ 6 - 15)***

అర్థం :- అలాంటి యోగి ఆత్మానుభవం మీద మనస్సును నిరంతరం నిలిపి, నా ఆధీనంలో ఉన్న మోక్ష ప్రదమైన శాంతిని పొందుతున్నాడు.

ఈ విధంగా మనో నిగ్రహం చేసికొని మీరు ఆ మౌనంలో ఉంటారు. కానీ పనులు జరుగుతూ ఉంటాయి. మాట్లాడుతూ ఉంటారు కానీ, మనసెక్కడుందీ - మాటల మీద లేదు. మాటల యొక్క ఉత్పత్తి స్థానంలో ఉంటుంది. మాట్లాడుతూ ఉన్నంత సేపూ, మీరు ఆ మౌనంలో ఉండొచ్చు. నేను మౌనంలో ఉండొచ్చు. మీరూ మౌనంలో ఉండి, మాట్లాడకుండా ఉండవచ్చు, లేక మనసునిండా గజిబిజి అయిన ఆలోచనలు నింపుకొని అనలైన మౌనాన్ని పోగొట్టుకుంటూ ఉండొచ్చు. అంచేత మాట్లాట్టం మానేయకుండా

ఉండటం మౌనం కాదు. మాటల వెనకాతల ఉన్నటువంటి సోర్సు దాన్ని అర్థం చేసుకోండి.

*శాంతిం నిర్వాణ పరమాం మత్సంస్థా మధి గచ్ఛతి ।*

ఇది నా యందు ఉన్నటువంటిది. నా అంటే ఎవరు "శ్రీకృష్ణుని యందు" నీ యొక్క మౌనంలో ఆ పరమ శాంతి స్థానంలో ఉన్నటువంటిది, అది నా స్వరూపమే - శ్రీకృష్ణుని స్వరూపం కాదు. నా స్వరూపము, నువ్వు కూడా నా స్వరూపమే. ప్రపంచంలో ఉన్నటువంటి ప్రతి వస్తువుకి కూడా నా స్వరూపమే. ఉత్కృష్టమైనటువంటి, మోక్ష రూపమైనటువంటి పరమ రూపమయిన శాంతిని పొందుచున్నారు.

మరి శాంతిని పొందాను నేను. ఇష్టం వచ్చినట్టు జీవించవచ్చునా! తొందరగా ప్రశ్నలు వస్తాయి. తొందరగా జవాబిస్తాడు. అందుకే దీన్ని లాబొరేటరీ మాన్యువల్ కంటే చాలా గొప్పదనిపిస్తుంది నాకు. ప్రతి చోటా శిష్యునికి, సాధకునికి ఎక్కడ, ఎక్కడ అనుమానం వస్తుందేమో అని చెప్పాం కదా. మౌనంలో ఉంటే ఇష్టం వచ్చినట్టు తినొచ్చు కదా, ఇష్టం వచ్చినట్టు తిట్టెయ్యవచ్చు కూడా! ఇష్టం వచ్చినట్టు చంపెయ్యవచ్చు కదా! నేను ఎక్కడున్నాను. మౌనంలో ఉన్నాను. మౌనంలోఉండి నువ్వు ఇష్టం వచ్చినట్టు చెయ్యగలవా? అనే అనుమానం రాదు వీడికి. మౌనంలోఉన్నప్పుడు అది ఏం చేస్తే అది చేస్తాడు వీడు.' మౌనవ్యాఖ్య ప్రకటిత పరబ్రహ్మతత్వం ' ఇంక నీ ఇష్టం వచ్చినట్టు చేస్తావు మౌనంలో ఉండి. చేశాను అంటే ఎట్టా అవుతుంది? ఇష్టము వచ్చింది అంటే - మౌనం పోయింది. మీకు ఒకటి ఇష్టం అయింది అంటే ఇంకోటి ఇష్టం లేనిదే కదా!





*సమశ్శత్రౌ చ మిత్రే చ తథా మానావ మానయోః ।*
*శీతోష్ణ సుఖదుఃఖేషు సమస్సంగ వివర్జితః ॥ (భ॥ గీ॥ 12 - 18 )*

సుఖ దుఃఖము, మానము, అవమానము, చల్లదనము వేడి ఇవి లేకుండా ఉండాలి మీకు. ద్వంద్వాలు లేకుండా ఉండాలి మీకు. నాకు ఇష్టం వచ్చింది చేశాను అంటే గంగలో దిగావు. మంచి పనైనా చేసి ఉండవచ్చు కాక. అంచేత ఏం చెప్తారు? మరి ఆ స్థితి రాకుండా మనల్ని మనం ఎలా కాపాడుకోగలం?

*నాత్యశ్న తస్తుయోగో స్తి నచై కాంతమనశ్నతః ।*
*న చాతి స్వప్న శీలస్య జాగ్రతోనైవ చార్జున ॥ (భ॥ గీ॥ 6 - 16 )*

అర్థం :- సమత్వం యోగ ఉచ్యతే - అన్నాం కదా! అంచేత అర్జునా! ధ్యాన యోగమునకు ఈ సాధన చేయదలుచుకొన్నవాడికి, అధికముగా భుజించు వానికిని, బొత్తిగా భుజింపని వానికిని, అట్లే అధికముగా నిద్రించువానికిని, అలాగే బొత్తిగా నిద్రించక - ఎల్లప్పుడూ మేలుకొని ఉండువానికి కలుగనే కలుగదు. ముఖ్యంగా నొక్కి మరీ చెప్పాడు.

సమత్వం యోగ ఉచ్యతే -కావలసినంత తిను, కావలసినంత నిద్రపో, ఎలా తెలుస్తుందీ మనకి? ఎక్కువ నిద్రపోతున్నది, తక్కువ నిద్రపోతున్నదీ అనేది ఎవడు చెప్తాడూ ఇమ్మీడియట్‌గా రెండవ శ్లోకంలో సమాధానం ఇస్తాడు.

*యుక్తాహార విహారస్య యుక్త చేష్టస్య కర్మను ।*
*యుక్త స్వప్నావ బోధస్య యోగో భవతి దుఃఖహా ॥ (భ॥ గీ॥ 6 - 17 )*

అర్థం :- ఆహార విహారాలలో, కర్మలలో, నిద్రలో, మేల్కోవడంలో పరిమితి పాటించే యోగికి సర్వ దుఃఖాలూ పోగొట్టే యోగ సిద్ధి కలుగుతుంది.

ఈ యోగము- ఏ యోగము - మౌనాన్ని పట్టుకొనేటటువంటి యోగం. విశుద్ధి చక్రము, ఆజ్ఞా చక్రము మధ్య ఉన్నటువంటి స్థితి ఇది. విశుద్ధి అనేది శబ్దము, అజ్ఞా అనేది గురువు చెప్పేది. ఆత్మ చెప్పేది.

ఈ ఆత్మకి, మీ మనస్సుకి మధ్యనున్నటువంటి స్థితి అది - దాన్ని పట్టుకోవటానికి మనం ప్రయత్నం చేస్తున్నాం. ఎలా ప్రయత్నం చేస్తున్నాం. ఈ ఆత్మలు, పరమాత్మలు విశుద్ధి చక్రాలు మనకర్థం కావు కాని - వాక్కు మన దగ్గర ఉంది కదా! ఆ వాక్కులు ఉచ్ఛారణ చేసుకొంటూ ఓమ్‌లో లీనమైపోయాము. మౌనంలోకి భూర్ ...... భూ .... ర్ భూకి మధ్య మళ్ళీ గ్యాప్ వచ్చింది. భూర్‌కి భూకి మధ్య మళ్ళా గ్యాప్ వచ్చింది. మళ్ళా, మళ్ళా గ్యాప్ వచ్చింది.

అంచేత మంత్రమే అఖ్ఖర్లేదు, ఎదుట వ్యక్తి మాట్లాడుతూ ఉన్నా కూడా, ఆ మౌనాన్ని నిరంతరం పట్టుకోవచ్చు. దాన్ని మీరు పట్టుకొంటూ ఉండి, ఏం చెయ్యాలీ? అన్నాడు - యుక్తాహార విహారస్య - యుక్తమైనటువంటి ఆహారం తీసుకోండి, మీరు ఏం తింటున్నారో అనవసరం, ఎంత తింటారో అనవసరం అన్నాడు. మీకు కడుపు నిండితే చాలు, కడుపు నిండిన తర్వాత తినొద్దు.

ఆ విధంగా ఎస్. ఎస్. వై (సిద్ధ సమాధి యోగా) అద్భుతమైనటువంటి సాధనా విధానం ఇచ్చారు. మిగిపోయింది కదా అని చెత్త కుండీలో పడేసినట్టు తింటే ఎట్లా అంటారు వాళ్ళు. కడుపు నిండాలి మళ్ళా అది చూసుకోండి. కడుపు నిండిన తర్వాత యుక్తాహార విహారస్య యుక్త చేష్టస్య కర్మసు - విహారము - పనులు చేస్తున్నారు మీరు. ఉద్యోగాలు చేసుకొంటున్నారు. రీసెర్చ్ వర్క్ చేసుకొంటున్నారు....... ఎంత వరకు చదువుకోవాలి మీరు? అలసట వచ్చేంత వరకు. మీకు అలసట వస్తే ఇంక చదవలేరు. దాన్ని ఇక్కడ అభ్యాసం చేయండి. పుస్తకాలు చదవమన్నాను. మీ సామర్థ్యాన్ని బట్టి రోజుకు 3 పుస్తకాలు చదవవచ్చు. చదవలేదంటే అర్థం ఏమిటి? ఉత్తమమైన ఆహారం మీరు చేయలేదు, యుక్త చేష్టస్య కర్మసు మీరు





చేయగలిగినంత చేయలేదు. ఎదుటివారు ఒక పేజీ చదివి అబ్బా అన్నాడు కనుక, నేను ఒకపేజీ చదివిన తరువాత " ," చూశాను నేను కనుక వాడికంటే ఎక్కువ చదివాను నేను అలా చేయవద్దు. యుక్తచేష్టస్య కర్మసు. మీ ప్రయత్నంలో కూడా మీరు చేయగలిగినంత, ఆధ్యాత్మిక జగత్తులో మీరు చేయగలిగినంత చేయండి. అంటే ఏంటి?.

*మీరు అలసిపోయి పడిపోవాలి.* ఈ పుస్తకాలు ప్రింట్ చేయడానికి. ప్రింట్ చేసిన వాళ్ళ అవస్థ కంటే చదవడానికి ఎక్కువ అవస్థ పడాలి. అది నిదర్శనం. వాళ్ళు అలసిపోయి పడిపోయేలాగానే వచ్చారు నా దగ్గరికి. అంచేత ఆ భావం " యుక్తాహార విహారస్య " బ్యాలెన్స్‌డ్ ఫుడ్ అని కాదు. తగినంత అనేది ఎంతవరకు వస్తుంది? పడిపోయేంత వరకు - చేసి చూడండి ఒక రెండు, మూడు రోజులు. ఎంత అద్భుతంగా ఉంటుందో. ఆ జీవిత విధానం ఎంత తృప్తిగా ఉంటుందో! యుక్తాహార విహారస్య యుక్త చేష్టస్య కర్మసు: ఇక్కడితో ఆగాడా? ఇంకొక అడుగు ముందుకు వెళ్ళాడు " యుక్త స్వప్నావ బోధస్య " అప్పుడు మౌనాన్ని మీరు పట్టుకోగలిగారు.

ఈ గురుత్వాన్ని మీరు పట్టుకోగలిగారు. అంటే అర్థం ఏమిటి? అంటే మీ స్వప్నాల మీద కూడా మీకు అధికారం వస్తుంది. అంటే మీకు నచ్చినటువంటి స్వప్నమే వస్తుంది తప్ప మీకు ఇష్టం లేని స్వప్నం రాదు. అవసరం లేని స్వప్నం రాదు. ఒక యోగి యొక్క స్వప్నాలు స్వప్నాలు కావవి. జరగబోయే సంఘటనల ప్రతిబింబాలవి. ఆ స్థితి మీకు వస్తే తప్ప, మీ సాధన పరిపక్వం కాదు. అసలు మొదలు కాలేదు అది. మీరు పరీక్ష పెట్టుకోవడానికి 6వ అధ్యాయంలో ఎన్ని రకములైన సూత్రాలు ఇచ్చాడో చూసుకోండి.

వెుదటి స్థితి ఏంటంటే - అక్షరాల మధ్య గ్యాప్ చూసుకోమన్నాడు. "సమంకాయ శిరోగ్రీవం " అని సూచన ఇచ్చాడు. " ప్రశాంతాత్మ విగతభీ ...." అని చెప్పాడు. తరువాత " యుక్తాహార విహారస్య " కనుక మీరు చేసుకుంటే **అలసిపోయి పడిపోతే భవిష్య దర్శనం అవుతుంది.**

దీనికి యోగి అవ్వఖ్ఖర్లేదు. దీనికి ఆధునిక శాస్త్రవేత్తలు అద్భుతమైనటువంటి ఉదాహరణ. రీసెర్చ్ చేస్తూ ఉంటారు. ఎలా చేస్తారు వాళ్ళు? అలసి పడిపోయే వరకు. 10 గం॥లకి ఆఫీసుకి వెళ్ళి సాయంత్రం వచ్చేస్తే అక్కడ్నించి రీసెర్చ్ డేటా ఏమీ రాదు మనకి. అలసి పడిపోతేగా. 10 గం॥లకి వస్తాడు వాడు బస్‌లో. 4 గం॥లకి మళ్ళా బస్ పట్టుకోవాలని ల్యాబ్ మూసేసి వెళ్ళిపోతాడు. ఇంక అలసిపోయి ఏం పడిపోతాడు వాడు. పూర్వకాలపు వైజ్ఞానికులు, ఇప్పటికీ నిజంగా సైన్స్ వర్క్ చేసేటటువంటి వాళ్ళు. వారు ఎలా చేసేవారు? అది మీకు తెలుసు కదా!

రాత్రి, పగలు ల్యాబ్‌లోనే ఉంటారు. పూర్తిగా అలసి పోయి పడిపోయిన తరువాత స్వప్నంలో వాళ్ళందరికీ రీసెర్చ్ వివరాలు వచ్చిన అనేక సంఘటనలు మీకు చెప్పాను నేను. " యుక్త స్వప్నావ బోధస్య " మీరు భౌతికంగా పూర్తిగా అలసిపోతే తప్ప ఫలితం రాదు. ఎందులో అలసి పోవాలి? మీరు భగవంతుడిచ్చిన, ప్రకృతి ఇచ్చిన బాధ్యతలు నిర్వర్తించటంలో. ఆ బాధ్యతలు మీరు అనుకున్నట్టు జరిగాయా లేదా? అన్నది మీరు పట్టించుకోకూడదు. మీరు బాధ్యతగా పూర్తి చేస్తారు దాన్ని. శరీరం అలసి పోయి పడిపోయేంత వరకు చేస్తారు. అది చాలు.

అలానే మంత్ర జపాలు, సాధనలు కూడా చేసుకుంటూ వెళుతూ ఉంటే, ఒకానొక స్థితిలో ఈ మూడు, నాలుగు రోజులలో మీరు చేస్తే





నాలుగవ రోజు ఖచ్చితంగా ఈ స్థితి వస్తుంది. అంత కంటే మీరు ఎక్కువ ప్రయత్నం చేయఖ్ఖర్లేదు అనేది నా గ్యారంటీ. కానీ ఆ ప్రయత్నం చేసి మీరు పడిపోతే కదా, పడిపోతే మీరు పరిగెట్టుకొని నా దగ్గరకి వచ్చి మాస్టారుగారు మందివ్వాలని అడగకండి. ఏమీ అవదు మీరు ఇక్కడ పడిపోతే. కానీ తిండి మానేసి పడిపోతే నేనేం చెయ్యలేను దానికి. "యుక్తాహార విహారస్య యుక్తచేష్టస్య కర్మసు యుక్త స్వప్నావ బోధస్య" క్రమక్రమంగా మీ స్వాప్నిక జగత్తు మారటం మొదలు పెడుతుంది. స్వాప్నిక జగత్తు ఇంక స్వప్నం అవదు. అది యదార్థం అవటం మొదలు పెడుతుంది. అది యదార్థం అయినప్పుడు భౌతిక జగత్తు స్వప్నంలా కనిపిస్తుంది. మీరు చాలా గొప్పదను కుంటున్నటు వంటి ఈ జగత్తుకి అసలు అప్పుడు విలువ ఉండదు. కనుక " యోగోభవతి దుఃఖ హ" అప్పుడు ఆ యోగికి ఏ విధమైన దుఃఖము రాదు. ఈ భావన గుర్తుంచుకోండి.

అంచేత క్లీం సాధనలో చెప్పిన స్థితులు ఒక దాని తర్వాత ఒకటి గుర్తుంచుకోండి. మంత్ర జపం చేస్తారు. నియమిత కాల పరిమాణంలో అరగంట చేస్తానని ఒప్పుకున్నారు, గంట చేస్తానని....... చేస్తే ఏమి అవ్వాలి?" ప్రశాంతాత్మా విగతభీ ర్బ్రహ్మచారి వ్రతే స్థితః " అనే అనుభూతి మీకు రావాలి.

ఈ అనుభూతులు, వచ్చిన తరువాత మెల్లిమెల్లిగా మీరేం చేస్తారు. బాహ్య జగత్తులో ఇంటా బయటా మీరు ఏ పనిచేస్తున్నా కూడా మీ మనస్సును ఆ సంధి, ఆ ఆత్మ యొుక్క స్థానంలో పెట్టుకోవటం నేర్చుకొంటారు. ఎప్పుడైతే ఆత్మ యొుక్క స్థానంలో మీరు పెట్టుకోవటం నేర్చుకొంటారో మెల్లిమెల్లిగా ఈ జాగ్రదావస్థ కంటే, మీకు స్వప్నావస్థ ఎక్కువ నిజమైనదిగా అనిపించటం మొదలుపెడుతుంది. ఇప్పుడు మీకు స్వప్నాలు ఎలా అనిపిస్తున్నాయి - కలలు అంటున్నారు.

అప్పుడు ఈ భౌతిక జగత్తు కల అనిపిస్తుంది. భౌతిక జగత్తు కల అనిపించటమే కాకుండా కొన్ని వేల జన్మల యొక్క అనుభూతులు మీకు స్వాప్నవిక జగత్తులోంచి మీరు పొందగలుగుతారు. ఇదంతా ఎలా జరుగుతుంది? ఏ విధంగా జరుగుతుంది అనేది రేపు చెప్పుకుందాం.

ఒకసారి కళ్ళు మూసుకోండి. ఇప్పుడు చెప్పిన దాన్ని చెప్పినంత వరకు మననం చేసుకోండి. కళ్ళు మూసుకొని శ్లోకాలు వినండి.

*సమంకాయ శిరోగ్రీవం ధారయ న్నచలం స్థిరః ।*
*సంప్రేక్ష్య నాసికాగ్రం స్వం దిశశ్చా నవలోకయన్ ॥ (భ॥ గీ॥ 6 - 13)*
*ప్రశాంతాత్మ విగతభీ బ్రహ్మచారి వ్రతే స్థితః ।*
*మన స్సంయమ్య మచ్చిత్తో యుక్త ఆసీత మత్పరః ॥(భ॥ గీ॥ 6 -14)*

అర్థము:- శరీరము, శిరస్సు, కంఠము కదలకుండా సమంగా, స్థిరంగా వుంచి, దిక్కులు చూడకుండా ముక్కు చివర దృష్టి నిలిపి, ప్రశాంత చిత్తంతో, భయం విడిచి పెట్టి, బ్రహ్మచర్య వ్రతం అవలంభించి, మనో నిగ్రహం కలిగి, బుద్దిని నామీదే లగ్నం చేసి, నిన్నే పతిగా, గతిగా భావించి ధ్యానం చేయాలి.

*యుఞ్జన్నేవం సదా త్మానం యోగీ నియత మానసః ।*
*శాన్తిం నిర్వాణ పరమాం మత్సంస్థామధి గచ్ఛతి ॥ (భ॥ గీ॥ 6 - 15 )*

అర్థము:- అలాంటి యోగి ఆత్మానుభవం మీద మనస్సును నిరంతరం నిలిపి, నా అధీనంలో వున్న మోక్షప్రదమైన శాంతిని పొందుచున్నాడు.

నాత్యశ్న తస్తుయోగో స్తి న చైకాన్తమనశ్నతః ।
న చాతి స్వప్న శీలస్య జాగ్రతోనైవ చార్జున ॥ (భ॥ గీ॥ 6 - 16 )

అర్థము:- అమితంగా భుజించే వాళ్ళకీ, భొత్తిగా తినని వాళ్ళకి, అత్యధికంగా నిద్రపోయే వాళ్ళకి, అసలు నిద్రపోని వాళ్ళకి యోగం సిద్ధించదు.





యుక్తాహార విహారస్య యుక్త చేష్టస్య కర్మసు ।
యుక్త స్వప్నావ బోధస్య యోగో భవతి దుఃఖహా ॥(భ॥ గీ॥ 6 - 17 )

అర్థము:- ఆహార విహారాలలో, కర్మలలో, నిద్రలో, మేల్కొనడంలో పరిమితి పాటించే యోగికి సర్వదుఃఖాలు పోగొట్టే యోగసిద్ధి కలుగుతుంది.

వీటిని మనస్సులోకి దిగనివ్వండి. అది మీదై పోవాలి.

## *గర్భగుడి*

ప్రపంచ ఆధ్యాత్మిక జగత్తులో మనం చేస్తున్నటువంటి ప్రయోగము ఒక అద్భుతమైనటువంటి ప్రయోగము "దీక్షలు"the mysteries of initiations. పూర్వకాలం దేవాలయంలో గర్భగుడిలో చాలా చీకటిగా ఉండేది. హారతి ఇస్తున్నప్పుడు తప్ప, మూల విరాట్ దర్శనము అయ్యేది కాదు. దానికి ఒక విశేషమైనటువంటి కారణం ఉండేది. కారణజగత్తు లేక సుషుప్తి అవస్థ యొక్క అనుభూతి మనకి ఎలా ఉంటుంది? చీకటిగా ఉంటుంది. నిద్ర అంటే అజ్ఞానంగా ఉండే స్థితి అనే అనుభూతి మనది. కాని ఆధ్యాత్మిక జగత్తులో అది కారణ జగత్తు. సృష్టి అంతటికి కూడా అదే కారణము.

# దీక్షా రహస్యం

అంచేత ఆ మూల విరాట్ ఎప్పుడూ కూడా ఆ చీకటిలో ఉండేవాడు. మనలో జ్యోతి కనుక వెలిగితే, మనలో ఉన్నటువంటి సంస్కారాలను హారతి కర్పూరంలాగా వెలిగించుకోగలిగితే, మూల విరాట్ దర్శనము అవుతుంది. అదొక ఫండమెంటల్ ఆధ్యాత్మిక బోధ దేవాలయాలలో జరిగేది. ఇప్పుడో మెర్క్యూరీ లైట్స్ , ట్యూబ్ లైట్స్ అన్నీ అక్కడ పెట్టేశారు. తప్పేం కాదది, పరిణామ క్రమంలో ఆ మూల విరాట్ కూడా వెలుతురులోకి రావలసిందే. అది తప్పా, ఒప్పా అని కాదు కాని, ఆ " The mysteries of initiations ", ఆ దీక్ష యొక్క రహస్యము పోగొట్టుకున్నాం మనం. వాటిని మళ్ళీ మనము బయటకు తీసుకొస్తున్నాము. అది గుర్తుంచుకోండి.

అంచేత సహజంగానే ఈ క్లాసులలో ముందుకు, వెనక్కి వెళ్తుంటాము. మనము ముందు, వెనక్కి వెళ్తుండటమే కాకుండా ఇంకొక విలక్షణమైనటువంటి, ఇది వరకు జరగనటువంటి ప్రయోగమొకటి - మనకి ప్రద్యుమ్న అనేటువంటి కారణ పురుషుని యొక్క జీవితం ఆధారంగా మనం టి.విలో చూశాము దాన్ని. యక్ష, గంధర్వ, నాగ, ఈ మూడూ అది భౌతిక శక్తుల యొక్క ఉపయోగము అక్కడ మనం చేసుకొంటున్నాము. అది మీరు గమనించుకోవాలి.
(ఈ రోజు టి. వి.లో ప్రద్యుమ్న కథ వచ్చింది. దాని గురించి వివరించారు మాష్టారు.)

## 27 సంఖ్య ప్రాముఖ్యత

27 నక్షత్రాలకి సరిపోయేటటువంటి 27 వ్యక్తులు నిరంతరం ఉంటే కాని నేను మీకు దాన్ని చూపించలేను. అది జరగటం





జరుగుతోంది. దానికి ఇంక మీ యొక్క ఎంత సహాయ సహకారాలు ఉంటాయన్నది మీ ఇష్టం. ఈ కోణంలో కనుక మనం అర్థం చేసుకుంటూ మనం చేసేటువంటి ప్రయోగాలు రెండూ గుర్తుంచుకోండి.

భగవద్గీతలో, భాగవతంలో, రామాయణంలో, మహా భారతంలో దీక్షల పరంపర ఉంది. తుంపర తుంపరగా ఎక్కడ పడితే అక్కడ, ప్రతి ఒక్క సాధకుని పేరుతో ఋషి యొక్క పేరులో, సంఘటనలో అనేక రహస్యమైనటువంటి సాధనలు ఇవ్వబడ్డాయి. అంచేత నిన్న చెప్పాను. ఇవ్వాళ చెప్తున్నాను. ఎక్కడైనా మీకు ఆ రహస్యము అనే పదం కనిపిస్తే మీకు అర్థమయింది అనిపిస్తే మీరు చాలా ప్రమాదంలో చిక్కుకున్నారు. మీకు అర్థం కాలేదు ఎంచేత? అర్థం అయితే ఒక రహస్యమైన విద్య, మీ చేతిలో ఉంటే మీకు ఎలాంటి శక్తులు రావాలి. ఆ ఋషులు కాని, ఆ సంఘటనలు చెప్పబడుతున్నటువంటి పరిస్థితులు మీ జీవితంలో రావాలి.

అంచేత నిరంతరము అర్జునునికి - శ్రీ కృష్ణుడు ఇది రహస్యము, ఇది రహస్యము అని చెప్తే, మీరు అది చదివేసుకుంటూ పోతే మీకు ఆ రాజవిద్య - రాజ గుహ్యము, ఇది చాలా గుప్తమైన రహస్యము అని నిరంతరము శ్రీ కృష్ణుని లాంటి ఒక జగద్గురువు, అర్జునుని లాంటి ఒక శిష్యునికి రహస్యము అని చెప్తూ ఉంటే అది మీకు అర్థమైపోతూ ఉంది అంటే, ఇంక ఆయన మతిపోయిందనుకోవాలి. ఆయనకి ఆ శ్రీ కృష్ణునికి ఇవాళేం మాట్లాడుతున్నాడో తెలియదు. శ్రీ కృష్ణుడు నోటితో చెప్తూ - అది రహస్యమంటాడేంటి? అక్కడ మన కలియుగం యొక్క అంధకార యుగం అర్థమౌతుంది.

## రహస్యం

అని ఎప్పుడయితే చెప్పబడిందో అక్కడ ఒక విశేషమైనటువంటి యోగ విద్య సాధనా క్రమం చెప్పబడుతూ ఉంది. దాన్ని మనం చేధించుకోవాలి.

ఆ యోగ విద్య ఏమిటి? యోగ విద్య ఏమిటీ అని తెలుసుకుంటే ప్రోది చెందుతుంది. ఆ శక్తి మూడు రకాలు. సర్వజ్ఞత్వము, సర్వ వ్యాపకత్వము, సర్వ సమర్థత. ఇవి వచ్చి తీరాలి మీకు. ఇంజనీరింగ్ చదివిన వాడు ఎలాగయితే బిల్డింగ్స్ కట్టగలడో, మెడిసిన్ చదివినటు వంటివాడు ఎలాగయితే బాధలను నివారించగలడో, యోగవిద్య చదువుకొన్నటువంటి వాడికి ఈ మూడు లక్షణాలు రాకపోతే, వాడు యోగవిద్య చదవలేదని అర్థం. సాధించలేదు అని అర్థం. కాని వాళ్ళు చాలా స్పష్టంగా మేము ఏమి దాచుకోము అని చెప్పారు. సైంటిఫిక్ నిజాలు, ఆటమ్ బాంబ్ ఎలా తయారుచేయాలో అన్నది ఎంత సులభంగా తెలుసుకోవచ్చు. మనం చాలా చోట్ల చదువుతాం. కాని ఎంతమంది ఆటమ్ బాంబ్ తయారు చేయగలరు. అంతా ఓపెన్ సీక్రెట్స్ పుస్తకాలలో రాసున్నది. ఫార్ములాలు ఉన్నాయి. E = mc2 అనేది ఆటోమాటిక్ ఎనర్జీ ఫార్ములా ఉంది. ఇది చాలా రహస్యమైనది అని వాళ్ళు చెప్తూ ఉంటే మీకు, రహస్యం తెలిసిపోయింది అన్నారనుకోండి మీరు," ఏది తయారు చేయండి చూద్దాం ఆటమిక్ బాంబ్." అదే సమస్య ఇక్కడ కూడా ఉంది. దాన్ని మనం ఈ క్లాస్‌లో బ్లాస్ట్ చేసేస్తున్నాం. అర్థం చేసికోవటానికి ప్రయత్నం చేస్తున్నాం.

అర్థం చేసుకోటానికి ప్రయత్నం చేస్తూ క్లీం - బీజ సాధన భౌతిక జీవితంలో ఒక యోగి యొక్క జీవిత విధానం ఎలా ఉండాలీ? వాడి





ఆలోచనా విధానం ఎలా ఉండాలీ? ఆ ఆలోచనా విధానంలోని మార్పే మిమ్మల్ని యోగులను చేస్తుంది. సాధనలు మిమ్మలను యోగులను చెయ్యలేవు.

## దృష్టికోణం

ఆర్టిస్టు ఉన్నాడు. ఆ చెట్టును చూస్తే వాడికి కనిపించేటటువంటి రంగుల యొక్క కలయిక మనకి కనిపించదు. ఓ బొటానిస్ట్ ఉన్నాడు, చూస్తాడు, ఆ చెట్టును చూడగానే అర్థమవుతుంది అక్కడ నైట్రోజన్ తక్కువయిందా, ఫాస్ఫరస్ తక్కువయిందా చెట్టుకు కావలసినటువంటి హంగులన్నీ సమకూరుతున్నాయా? అందులో ఉన్నటువంటి లోపాలేంటి అని. ఓ యోగి చూస్తే బీజ రూపంలో ఉన్నటువంటి ఆ వృక్షము, రేపు ఏ విధమైనటువంటి జంతువుగా మారుతుంది, ఆ జంతువు ఏ విధమైనటువంటి వ్యక్తిగా మారుతాడు, ఆ వ్యక్తిగా మారినప్పుడు ఎవరు గురువుగా మారతారు, అనేటటువంటి కోట్ల కోట్ల సంవత్సరాల పరిణామము ఒక యోగికి అర్థమవుతుంది. మనము చూస్తున్నాం ప్రతిక్రియ లేదు. అంచేత **యోగ విద్య అనేది మీరు సాధనల వల్ల వస్తుంది అని మాత్రం అనుకోవద్దు. మొదటి రహస్యమది.**

కలం, కాయితం పట్టుకోవటం వల్ల రాయటం రాదు. కాని అవి ఉంటే రాయటం వచ్చినవాడు రాయగలడు. ముందు ఆలోచనా విధానంలోని మౌలికమైనటువంటి మార్పు మీకు రావాలి . రాకపోతే ఈ దీక్షలకు కాని, ఈ భగవద్గీతలకు కాని, రామాయణాలకు కాని, వేటికి విలువుండదు. అందరు చదువుతారు, అందరు చెప్పేదే కాని దృష్టికోణం ఏమిటి? సాయి దగ్గరకు వెళ్ళాం, నాకు ఏం లాభం

అయ్యింది అనుకుంటారు. లాభం ఎందుకు - చాలా సులభంగా, చాలా అదృష్టవంతుడు అని మనం ఎవరిని అనుకొంటాం. వాడే పనీ చెయ్యక్కర్లేకుండా బ్యాంక్‌లో డబ్బుంది, వాడు తింటూ కూర్చుంటాడు, వాడు త్రాగాలంటే త్రాగొచ్చు , తినాలంటే తినొచ్చు. వాడికి ఆరోగ్యం బాగానే ఉంటుంది. ఏం తిన్నా వాడి ఆరోగ్యం పాడవదు. వాడు చాలా అదృష్టవంతుడు. అనుకుంటాం. నిజమా? ఏం నేర్చుకొన్నాడు వాడు జీవితంలో తింటం, త్రాగటం, పడుకోవటం, ఉద్యోగానికి వెళ్ళటం, రావటం. మన జీవితాలలో సూర్యోదయం నుంచి, సూర్యాస్తమయం వరకు మీరు ఏం నేర్చుకొంటున్నారు. ఏ అవగాహనకు వచ్చారు?

## మూడు స్థితులు

మూడు స్థితుల్లో మీకు లభిస్తుంది. దాన్నే బలి చక్రవర్తి కథలో వామనుడు యొక్క మూడు పాదాలుగా చెప్పుకొన్నాం. గాయత్రీ మంత్రం యొక్క మూడు స్థితులుగా చెప్పుకొంటాం. భూర్భువః స్వః అని. తాంత్రిక సాధనలోకి వెళ్తే హ్రీం, శ్రీం, క్లీం అని చదువుకొంటాం లేదూ పూర్తిగా వేదిక్ విజ్ఞానంలోకి వెళ్ళాలి అనుకొంటే అ,ఉ,మ అని చదువుకొంటాం. మాకవేమీ అక్కర్లేదు. పూర్తిగా మనస్సును ఉపయోగించి అర్థం చేసుకొంటాం అంటే జాగ్రదావస్థ, స్వప్నావస్థ, సుషుప్తావస్థ అని చదువుకొంటాం. అర్థం చేసుకొంటున్నాం బాగానే ఉంటాయి. మాటలన్నీ ఒకే విషయం గురించి చెప్తున్నాయి. కానీ ఆ ఒకే చెట్టు గురించి బోటనిస్ట్ ఒకలాగా చూస్తాడు, ఆర్టిస్ట్ ఒకలాగా చూస్తాడు, సైకలాజిస్ట్ ఒకలాగా చూస్తాడు, యోగి ఒకలాగా చూస్తాడు. ఆ తేడా మీరు మర్చిపోకండి.

మన భారతీయ సాంప్రదాయము యొక్క గొప్పతనము ఏంటంటే, పరిపూర్ణత. బీజము నుంచి పరిపూర్ణమైనటువంటి ముక్త





స్థితిలోనికి వెళ్ళే వరకు జరిగేటటువంటి ప్రతీ మార్పునూ మనం గమనిస్తాం. హైడ్రోజన్ పరమాణువు యొక్క పరిపూర్ణ పరిణామక్రమంలో గతి ఏమవుతుందది అనేది యోగికి తెలుసు. ఒక చీమ వాడి కంటి ముందు నుంచి వెళ్తూ ఉంటుంది. అది సృష్టి క్రమంలో ఎక్కడ నుంచి వచ్చింది, ఎక్కడికి వెళ్తుంది యోగికి తెలుస్తుంది. ఎంత బాగా తెలుస్తుంది అంటే శిరిడీ సాయి కథల్లో మనం దీన్ని తెలుసుకొంటాం. ఒక బల్లి గురించి గురూజీకి చెప్తాడు, ఇంకో ఊర్నించి ఇంకో బల్లి వచ్చి మనం ఎలాగయితే కుటుంబంలో బంధువుల్ని వాళ్ళని కలుసుకొంటామో అట్లా కలుసుకొంటుంది అని. అలాగే జరుగుతుందక్కడ. మానవ జన్మ ఎత్తిన తరువాత భ్రష్టుపట్టి ఎలాంటి హీన స్థితిలో జన్మించారో ఒక కప్పగా, పాముగా చెప్తాడు. మన కంటి ముందు అనేక విషయాలు, అనేక వస్తువులు విడిపోతూ ఉంటాయి. వాటి యొక్క పరిణామ క్రమం మనకి అర్థం కావటం లేదు. **ఆ పరిణామ క్రమాన్ని తెలుసుకొని జీవించేటటువంటి వ్యక్తిత్వాలే యోగులు.** తస్మాత్ యోగీభవార్జునా అని ఈ క్లీం బీజ సాధనలో 6వ అధ్యాయంలో మనం నేర్చుకొంటున్నాం.

అంత అద్భుతమైనటువంటి లక్ష్యాన్ని మనం మనస్సులో పెట్టుకొని జీవించదలచుకొన్నప్పుడు మన భౌతిక జీవితంలో ఉండవలసిన దృష్టికోణం ఎలా ఉండాలి? దాన్ని మనం చర్చించుకుంటూ భగవద్గీత యొక్క తర్వాత శ్లోకాలకు వెళదాం.

**జీవించే విధానం** :- ఎలా జీవిస్తారు? ఏ విధంగా అతని మానసిక స్థితి ఉంటుంది? నిత్య జీవితంలో ఎలా తింటాడు?....... అన్నీ చెబుతాడు శ్రీ కృష్ణుడు ఏదీ వదలడు. నిన్న చదువుకున్నటువంటి శ్లోకాలను ఒకసారి చదువుకొని తరువాత శ్లోకాలకి వెళదాం.

*నాత్యశ్నతస్తు యోగో౽స్తి న చైకాన్త మనశ్నతః ।*
*న చాతిస్వప్నశీలస్య జాగ్రతో నైవ చార్జున ॥ (భ॥గీ॥ 6-16)*

ఎక్కువ తినడు. ఎక్కువ మాట్లాడడు. ఎక్కువ పడుకోడు. తక్కువ పడుకోడు.

*యుక్తాహార విహారస్య యుక్త చేష్టస్య కర్మసు*
*యుక్త స్వప్నావ బోధస్య యోగో భవతి దుఃఖహా ॥( భ॥ గీ॥ 6 - 17)*

ఎక్కువ తినడు. తక్కువ మాట్లాడతాడు. ఎక్కువ మాట్లాడడు.......

అంతా బాగానే ఉంది. ఇదంతా చేస్తే మీరు యోగి అవుతారా? అవ్వరు. నియమం ఒకటి చెప్పాడు. ఎందుకు మీరు అదంతా చెయ్యాలి? భౌతిక జగత్తులో మీకు ఆరోగ్యం వస్తుందా!మీరు ఆహారం మానేయటం వల్ల సాధనలు చేయటం వల్ల మీ రోగాలు నివృత్తి అయ్యాయా? అయితే మంచిదే, అవుతాయి కూడా. కానీ దాని కోసం కనుక మీరు భగవద్గీత దగ్గరకు వచ్చారో ఒప్పుకోనంటున్నాడు ఆ జగద్గురువు. ఏమంటాడు? " యుక్త స్వప్నావ బోధస్య" ఇదంతా ఎందుకు అవ్వాలి అంటే స్వాప్నిక జగత్తులో అడుగు పెట్టడానికి. స్వాప్నిక జగత్తులో అడుగు పెట్టడమంటే కంప్యూటర్ గురించి ఒక వ్యక్తి కల కన్నాడు. దాన్ని భూమి మీదకు దింపాడు. విద్యుత్ గురించి ఒక వ్యక్తి కల కన్నాడు. భూమి మీదకు దింపాడు. వాళ్ళు స్వప్నావ బోధకులు.

## లక్ష్య సాధన

మన జీవితంలో ఏ లక్ష్యాన్ని మనం సాధించాలి అనుకుంటామో దాన్ని సాధించవచ్చు. నేను కోటీశ్వరుడిని అయిపోవాలి........ ఎవడైనా చేసేయగలడు అది. కాస్త మంకుతనం ఉండి, పట్టుదల ఉన్నవాడు ఏదైనా చేయగలడు. దానికి యోగవిద్య అని పేరుపెట్టుకోవక్ఖర్లేదు మనం. ఎలాంటి దాన్ని యోగవిద్య అని పేరు పెడతారు? ఇది వరకు





ప్రపంచంలో లేనటువంటి వస్తువులని క్రిందకి దింపడం. అంచేత ఈనాడు సైంటిస్టులనే పేరుతో చెలామణి అవుతున్న అందరూ కూడా యోగులే. యోగులకి చెప్పే ప్రతి లక్షణం వాళ్ళలో మనకు కనిపిస్తుంది.

" యుక్త స్వప్నావ బోధస్య " యోగ సాధన చేస్తున్న వాడికి ఒక స్వప్నం ఉండాలి. ఆదర్శం, లక్ష్యం ఉండాలి. ఎలాంటి లక్ష్యం? మీ ఇష్టమొచ్చిన లక్ష్యం ఉండటానికి వీలు లేదు. మీ ఇష్టమొచ్చిన లక్ష్యం ఉంటే నువ్వు రాజకీయవేత్తవు అవుతావు, వ్యాపారవేత్తవు అవుతావు తప్ప...... యోగివి అవ్వవు. నీ యొక్క లక్ష్యం ఏమిటి? **ఆత్మబోధ.** పరిణామ క్రమంలో ఏ చైతన్యమైతే నీవుగా పరిణితి చెంది ఈనాడు ఫలానా దేశకాల పరిస్థితుల్లో, ఫలానా పేరు గల వ్యక్తిగా చెలామణి అవుతుందో, అది పరిణామ క్రమాన్ని అర్థం చేసుకొని దానికి అనుగుణ్యంగా జీవితాన్ని తన చేతిలోకి తీసుకోగలిగే విద్య. అర్థం చేసుకోండి.

ఆధ్యాత్మిక జగత్తులో మన సమూహము చేసేది ఇది. మనం ముక్తి కోరటం లేదు, ఇంకోటి కోరటం లేదు........ మనం ఏం చేసుకోవాలను కుంటున్నాం. ప్రకృతి యొక్క పరిణామక్రమం ఏమిటి? పరిణామ క్రమంలో మనము కూడా భాగాలే అని తెలుసు, మనకు ఇష్టమున్నా, లేకపోయినా అందులోని భాగాలమే మనం. దానిలో పాలు పంచు కుంటున్న మనం ప్రకృతి ఎటు తీసుకెళ్తుందో అటు పరిణామ క్రమానికి మనం ఎంత దోహదం చేయగలము అన్నది చేయాలి. దాంట్లో మొదటి అడుగుగా మనం చూసే స్వప్నము ఏమిటి? మన జీవితాలలో రాబోయే 24 కోట్ల సంవత్సరాల పరిణామ క్రమాన్ని అర్థం చేసుకొని ఈ శిబిరంలో తొమ్మిది రోజులలో, తరువాత మళ్ళీ మనం 24 కోట్ల

సంవత్సరాల తరువాత ఎక్కడ కలుసుకుంటాం, ఏ స్థితిలో కలుసుకుంటాం అనే దానికి ఒక అవగాహన రావాలి. అదే మన లక్ష్యం. దీనికి సంబంధించిన నిర్దిష్టమైన ప్రణాళిక ఇంకా పెట్టుకోలేదు మనం.

" యుక్త స్వప్నావ బోధస్య " అప్పుడేమౌతుంది "యోగో భవతి దుఃఖహ" ఈ యోగం మీకు ఏ విధమైనటువంటి కష్టాన్ని రానీయదు.

*యదా వినియతం చిత్తం ఆత్మన్యేవావతిష్ఠతే ।*
*నిస్పృహ స్సర్వ కామేభ్యో యుక్త ఇత్యుచ్యతే తదా ॥ (భ॥గీ॥ 6 - 18)*

అర్థం :- ఇట్లు సాధనచే స్వాధీనమైన మనస్సు ఆత్మ యందే ఎప్పుడూ లగ్నమై ఉండి విషయ సుఖము లన్నింటి యందూ ఎట్టి ఆసక్తి లేక ఉండునో, అప్పుడు యోగికి సిద్ధి కలిగినదన్నమాట.

యుక్తాహారం చేసుకో, యుక్తమైన నిద్ర పో,యుక్తమైన స్వప్నావ బోధ తెలుసుకో అని పైన చెబుతుంటే ఖచ్చితంగా మనకు ఒక అనుమానం వస్తుంది. ఇంతకీ యుక్తమంటే ఏమిటి? నేను ఒకటి చెబుతాను, ఇంకోళ్ళు ఇంకోటి చెబుతారు. ఆ జగద్గురువుకి మనమీద చాలా అద్భుతమైన నమ్మకం ఉన్నది. అంచేత దాని అర్థం చెబుతున్నాడు. ఏమని చెబుతున్నాడు. "యుక్త ఇత్యుచ్యతే తదా " యుక్తమైనటువంటి మాటకి అర్థమిది. ఏంటది"యదా వినియతం చిత్తం ఆత్మన్యేవావతిష్ఠతే"

*యుక్తాహార విహారస్య యుక్త చేష్టస్య కర్మసు*
*యుక్త స్వప్నావ బోధస్య యోగో భవతి దుఃఖహా*
*యదా వినియతం చిత్తం ఆత్మన్యేవావతిష్ఠతే*
*నిస్పృహ స్సర్వ కామేభ్యో యుక్త ఇత్యుచ్యతే తదా (భ॥గీ॥ 6 -17, 18 )*





అర్థం :- ఇట్లు సాధనచే స్వాధీనమైన మనస్సు ఆత్మ యందే ఎప్పుడూ లగ్నమై ఉండి విషయ సుఖము లన్నింటి యందూ ఎట్టి ఆసక్తి లేక ఉండునో, అప్పుడు యోగికి సిద్ధి కలిగినదన్నమాట.

సమాధి, యోగ సిద్ధి, చిత్తము, మనస్సు, ఆత్మ వీటికి మనమిచ్చే అర్థాలు వేరు, యోగ సాధనలో మనం తీసుకోవలసిన అర్థాలు వేరు.

మనస్సు అంటే నిన్న, మొన్న కూడా మనం చెప్పుకున్నాము. మనకి ***ఖనిజ జగత్తు నుంచి పరిణామ క్రమంలో ఈ రోజు సాధనకు కూర్చున్న మనకి వచ్చే అనుభవ పరంపరలన్నింటినీ కలిపి మనస్సు అంటాం.*** అంచేత మనస్సులో దానికి సొంతమైనదంటూ ఏమీ లేదు. అది ఒక గ్రంథాలయం లాంటిది. అంచేత మీ మనస్సులో ఇది వరకు లేనిదాన్ని మీరు పట్టుకోలేరు. ఉన్నదాన్ని మీరు తరచి తరచి చూసుకోగలరు, తెలుసుకోగలరు. దానికే సబ్‌కాన్షియస్‌నెస్ అని ఇంకొక పేరు. దీనిలో సబ్‌కాన్షియస్‌నెస్ మనస్సులో ఏమి ఉంటుంది? మీ యొక్క ప్రతి అనుభూతి ఉండటమే కాకుండా, ఇంకాస్త లోతుగా వెళితే ప్రపంచం యొక్క సబ్‌కాన్షియస్‌నెస్, ప్రపంచంలో ఇంతవరకు ఏం జరిగిందో, ఈ క్షణం వరకు ఏం జరిగిందో, ఏ వ్యక్తికి ఏ ఏ అనుభూతులు వచ్చాయో అవంతా కూడా మొత్తం ఎలా ప్రోది అవుతుందో అలా ప్రోది అవుతూ ఉంటుంది మనస్సు.

### *ఏం చెబుతున్నాడు శ్రీకృష్ణుడు ?*

యోగులు అవదల్చుకుంటే, యోగ సాధకులు అవదల్చుకుంటే ముందు మనస్సుని ఉపయోగించుకోవటం మానేయండి. ఎంచేత? మనస్సు ఏం చేస్తుంది? అనుభూతుల్ని రికార్డ్ చేస్తుంది. ఎప్పుడైనా, ఏదైనా అవసరం వస్తే , ఇదివరకు అలాంటి అనుభూతి వస్తే మీరు

ఏం చేశా? తిరిగి అదే చేయమంటుంది. దాన్నే మనం ఇంకొక భాషల్లో ఏం చెప్పుకోవచ్చు అంటే ఈ కాలపు ఇంజనీర్ల యొక్క మానసిక స్థితి చూడండి. మొన్న గోదావరి వరదలలో కాటన్ దొర కట్టించిన వంతెన కొట్టుకుపోతే ఇంజనీర్లంతా ఏం చేశారంటే, గ్రంధాలయానికి పరుగెట్టారు. ఎందుకు? కాటన్ దొర గారు ఇలాంటి పరిస్థితి వస్తే ఏం చేశారో తెలుసుకోవటానికి. మనస్సు అది చేయగలదంతే.

పాతది ఇది వరకెప్పుడో జరిగిపోయింది, దాన్ని మళ్ళీ తిరిగి చేస్తారు. మన జీవిత విధానం, మనం ఆలోచించే విధానం మొత్తం కూడా ఇది వరకు లాంటి పరిస్థితులు వస్తే, ఇతరులు ఏం చేశారో అని చూస్తాం. సమాజంలో దాన్ని స్టాండర్డ్‌గా పెట్టుకొంటాం మనం. దాన్నే చట్టాలు అంటాం. కానీ ఇదంతా ఏంటి? మనం సొంతంగా ఏమీ చేయదల్చుకోలేదు. ఇలాంటి పరిస్థితులన్నీ వచ్చే ఉంటాయి, మళ్ళీ ఇప్పుడు వస్తాయి. చక్రీయ గమనంలో ఇలాంటి పరిస్థితులు తిరిగి వచ్చినప్పుడు అప్పుడు వాళ్ళేం చేశారో, అదే చేస్తూ ఉంటాము. చివరికి ఏం అవుతుంది మీకు? ఆ చక్రీయ గమనంలో అల్లా ఇరుక్కుపోతూ ఉంటారు. మనస్సు అంత కంటే మిమ్మల్ని ఎక్కడికీ తీసుకెళ్ళలేదు. దాన్ని వదిలేయమన్నాడు. వదిలేసి ఏం చెప్పాడు.......

*యదా వినియతం చిత్తం ఆత్మన్యేవావతిష్ఠతి ,*
*నిస్పృహ స్సర్వకామేభ్యో యుక్త ఇత్యుచ్యతే తదా॥( భ॥ గీ॥ 6 - 18 )*

## లయం చేయడమంటే ?

ఈ మనస్సుని ఆత్మలో లయం చేయమన్నాడు. నిన్న చెప్పాను నేను. ఆత్మలో లయం చేయడమంటే ఏంటి? మీరు మనస్సుకు ఏది సుఖం అనుకుంటారో అది చేస్తారు. క్రొత్త విషయాలు జోలికి వెళ్ళలేం





మనం. ఒక నిర్ణయం తీసుకొని, ఒక కొత్త విషయం మీద అడుగు వేసే ధైర్యం లేదు. మనము ఎప్పుడూ ఏం చూస్తాం? ప్రభుత్వ ఉద్యోగం కోసం చూస్తాం. ఎందుకు కావాలి మనకది. ఓ వ్యాపారం ఎందుకు పెట్టలేము? మనస్సుతో జీవిస్తున్నాం కనుక. ధైర్యం లేదు. ధైర్యంగా చేసేవాళ్ళు పైకి ఎదగటం చూస్తున్నాం మనం. ఒకళ్ళు ఒక రెసిడెన్షియల్ కాలేజ్ పెట్టి కోట్లుసంపాదిస్తే వాడి దగ్గరకు మనం వెళ్ళి 200 రూపాయలకి పని చేయగలం కానీ, మనం ఒక కాలేజ్ పెట్టలేం. ఓ వంద మందికి ఉద్యోగాలు ఇవ్వలేం. వాడు మనకంటే తెలివైన వాడా? మనకంటే ఎక్కువ అవగాహన ఉన్నవాడా? వాడికి ఏముంది? ధైర్యం ఉంది. ధైర్యం ఒక్కటే సరిపోతుందా? సరిపోదు. కష్టపడ గలగాలి. వచ్చిన గొడవ అది. రెసిడెన్షియల్ కాలేజ్ పెడితే మీకు నిద్ర రాదు. ఎవరైనా లెక్చరర్ ఉద్యోగం చూసుకొని వెళ్ళిపోయాడనుకోండి, ఆ పాఠం ఎవరు చెప్పాలి? మీ సొమ్మేం పోయింది. ఉద్యోగం చేస్తున్న వాడు పోతాడు ఇంకోచోటుకి. ఆత్మకి , మనస్సుకి తేడా అది. ఆ తేడా అర్థం చేసుకోండి.

## భవిష్యత్తు ఎలా తెలుస్తుంది

ఎందుకు భాద్యత తీసుకునే వారు పైకి ఎదుగుతారు అంటే మనస్సును వదిలేసి భవిష్యత్తులోకి దూకగలిగే ధైర్యం చూపించగలుగుతున్నారు కనుక. ఆ ధైర్యాన్ని ఇక్కడ చూపించమంటున్నాను. మనస్సు ప్రక్కన పడేయండి. ఇది వరకు ఏం జరిగిందో ప్రక్కన పడేయండి. ఏది జరగబోతోందో దాన్ని పట్టుకోండి. ఏది జరగబోతోందో ఎప్పుడు తెలుస్తుంది? మనస్సును వదిలేస్తే తప్ప ఏది జరగబోతోందో మీకు తెలీదు. మనస్సును వదిలేయడం నేర్చుకోండి. మనస్సును వదిలేయా లంటే ఏముండాలి మీకు. ఏ సంకల్పం

ఉండకూడదు. ఏ విధమైనటు వంటి కోరికలు ఉండకూడదు. ఏదైనా ఒక కోరిక ఉంటే ఏమౌతుంది? ఆ కోరిక మీద మీ దృష్టి ఉంటుంది తప్ప, భవిష్యత్తు మీద దృష్టి ఉండదు. అది ఒక ట్రిక్ ఆఫ్ మైండ్. ఆ మానసిక స్థితిని తెచ్చుకోమంటు న్నాడు. దాన్నే ధ్యానం అని చెబుతున్నాడు. సమాధి అని చెప్తాం. రకారకాలైన పేర్లు చెబుతాం. కానీ అసలైనటువంటి రహస్యం ఏంటక్కడ ?మానసిక స్థితిలో క్షణ క్షణము రేపు ఏం జరుగబోతుందో అని ఆరాటం. వ్యాపారవేత్తకి రేపు కొనటానికి ఎవరు వస్తారో! వాళ్ళ చేత ఎలా కొనిపించాలనే ప్లాన్ వేసికొని కూర్చుంటాడా? వారి యొక్క మానసిక స్థితిని చూసుకొని, ఆ వచ్చిన వాళ్ళ అవసరాలను చూసుకొని తన ప్రవర్తనను తక్షణమే మార్చుకుంటూ ఉంటాడు. చిన్న వ్యాపారంలోనే ఆ పని చేస్తూ ఉంటే విశాలమైనటువంటి పరిణామ క్రమాన్ని ఆత్మ ద్వారా గమనించుకోటానికి కావలసినటువంటి శక్తి ఎలా వస్తుంది? **మీరు ఏమీ చేయకుండా ఉండటం వల్ల వస్తుంది.**

ఆ భవిష్యత్‌ని కనుక మీరు పట్టుకోవాలి అంటే ' నిస్పృహ సర్వ కామేభ్యో' ఏ విధమైనటువంటి కోరికలు లేకుండా, ఏ విధమైనటువంటి స్పృహ లేకుండా ఉండే మానసిక స్థితి వృద్ధి చేసుకోవాలి. ఇలాంటి మానసిక స్థితి మనం ఎప్పుడు అనుభవించలేదు కనుక ఇలాంటి స్థితి ఒకటి ఉంటుంది అని మనకు తెలీదు. మరి ఏమి చేయాలి అని అనుమానం వస్తుంది. వెంటనే దానికి జవాబు చెబుతాడు శ్రీకృష్ణుడు.

*యథా దీపో నివాతస్థో నేజ్గతే సోపమా స్మృతా,*
*యోగినో యత చిత్తస్య యుఞ్జతో యోగమాత్మనః॥ (భ॥గీ॥ 6 - 19)*





అర్థం- గాలి లేని చోట దీపం చలింపక స్థిరముగా నెట్లు వెలుగునో, అట్లే ఈ యోగ సాధనచే మనస్సును జయించు యోగికి చిత్తం స్థిరమై యుండును.

ఈ యోగ సిద్ధి, ఆత్మతో యుక్తమైనటువంటి స్థితి ఎలా ఉండాలి అంటే గాలి పారనటువంటి స్థలంలో దీపం వెలుగుతున్నట్లుంది. ఎలా వెలుగుతూ ఉంటుంది, నిశ్చలంగా కదలిక లేకుండా ఎలాగ నిర్మలంగా, స్థిరముగా వెలుగుతూ ఉంటుందో, అలాగ మీరు స్థిరమైపోండి. కాని చీకటి కాదది వెలుతురుంది. దీపము అనేటటువంటి ఉదాహరణ ఇవ్వటానికి కారణం మీరు కళ్ళు మూసేసుకొని, అన్ని ఇంద్రియాల్ని మూసేసుకొని నేను యోగినై పోయాను అనుకుంటారు. ఏమీ అవ్వలేదు. నువ్వు నిద్రపోతున్నావు. కూర్చుని నిద్రపోగల్గుతున్నావు. నాకు చాలా మంది తెల్సు. క్లాసులో నుంచుని నిద్ర పోతూ పాఠం చెప్పగలిగే వ్యక్తులు. వాడు యోగి కాదు కదా!

ప్రస్తుతం యోగ సాధన చేసే ధ్యానము నిద్రావస్థలోకి తీసికెళ్ళి పోయేదిగా మారిపోయిందని గుర్తుంచుకోండి.

### *తటస్థంగా ఉండాలి*

డైనమిక్ మెడిటేషన్ (సక్రియ ధ్యానము) అనేటటువంటి మాట నిద్రా స్థితిలోనికి వెళ్ళకుండా ఉండటానికి వాడవలసి వస్తోంది. సక్రియ ధ్యానము ఎలా ఉండాలి? ప్రతిదీ మీకు తెలుస్తూ ఉండాలి. కాని, దేనికి మీరు స్పందించరు. దీపం వెలుగుతోంది. దీపం ముందు నుంచుని ఒకడు హత్య చేసేయవచ్చు , ఒకడు భజనలు పాడేయవచ్చు, ఒకడు రక రకాలైనటువంటి పుస్తకాలు చదువుకుంటూ ఉండవచ్చు ....... దీపం వీటన్నింటిని చూస్తూ ఉంటుంది. కాని ఎలా చూస్తూ ఉంటుంది? నిస్పృహతో. చెయ్యొద్దు అనదు, చెయ్యమనదు,

చేస్తే ఆపదు, చెయ్యకపోతే చెయ్యమనదు. ఏ విధంగా అయితే దీపము అన్నిటికీ సాక్షిగా ఉంటుందో , మన యొక్క చేతనత్వము కూడా ఆ స్థితిలో ఉండాలి. కళ్ళు మూసుకొని కూర్చోమంటే, ఉత్తినే కళ్ళు మూసుకొని కూర్చోమని కాదు. అంతా గమనిస్తూ ఉండాలి. కాని కళ్ళు తెరుచుకొంటే గమనిస్తున్న మీరు దేన్ని గమనిస్తున్నారో అటువైపు వెళ్ళిపోతారు మీరు. అటు వెళ్ళకుండా ఉండటానికి మొట్ట మొదట ఏం చెప్తాం? కళ్ళు మూసుకు కూర్చోండని అంటాం. కాని కళ్ళు తెరుచుకొని యుద్ధం చేస్తున్నప్పుడు కూడా నువ్వు, ఆ స్థితిలో ఉండవచ్చని అర్జునునికి చెప్తున్నాడు. మహాభారత యుద్ధం చేస్తున్నప్పుడు అతను ఎప్పుడూ ఉపయోగించని, ఎప్పుడో నేర్చుకొన్నటువంటి అస్త్రాలనీ కూడా ప్రయోగించాల్సి వస్తుంది అర్జునునికి. మరప్పుడు కళ్ళుమూసుకొని ధ్యానం చేస్తూ కూర్చొంటానని అంటే ఎట్లా? అంచేత ఆ మానసిక స్థితి యొక్క సక్రియత అర్థం చేసుకోండి.

*యథా దీపో నివాతస్థో నేఙ్గతే సోపమా స్మృతా,*
*యోగినో యత చిత్తస్య యుఞ్జతో యోగ మాత్మనః ॥(భ॥గీ॥ 6 -19)*

అర్థము:- ఆత్మయోగం అభ్యసించే వాడు మనస్సు, గాలిలేని చోట ఉండే దీపం లాగా నిలకడగా వుంటుంది.

## చేతనత్వం హిమాలయాలంత ఎదగాలి

ఇది యోగ విద్య. క్లీం బీజ సాధన అంటే మనం క్లీంలోకి దిగాలి. కాని లోపలికి దిగినప్పుడు వెంటనే ఏం జరగాలి? లోయలోకి దిగుతున్నారు మీరు. లోయలోకి దిగుతూ ఉంటే, పక్కన కొండ ఏమవుతుంది? పైకి లేస్తుంది. రెండు జరుగుతాయి. లోయలోకి దిగుతున్నప్పుడు మీరు ఏ లోయలోంచి క్రిందికి దిగుతున్నారో, అదీ





దిగటమే. రెండో వైపు ఏం జరుగుతుందీ, కొండ ఎత్తు పెరుగుతూ ఉంటుంది. కొండ అక్కడ పెరక్కపోతే మీరు దిగటం లేదు అని అర్థం.

అందువల్ల క్లీం....... అనేటటువంటి బీజమును పట్టుకొని చేతనత్వం లోయల్లోకి దిగమని చెప్పానో, ఒక వైపు మీరు లోయలోకి దిగుతున్నప్పుడే చేతనత్వము యొక్క ఎత్తులు, హిమాలయపు ఎత్తులు మీకు తగులుతా ఉంటాయి. హిమాలయాలకు వెళ్ళి సాధన చేయమంటానికి కారణం అది. ఆ ఫిజికల్ మ్యానిఫెస్టేషన్ వాడికి కళ్ళ ముందు ఉంటుంది. బొమ్మ పెట్టుకొన్నట్టే మనం. అంచేత ఆ భావాన్ని అర్థం చేసుకోండి. మీకు అర్థం అయిపోతే అందులో కష్టం ఏం లేదు. అర్థం కాకపోతే మళ్ళీ అర్థం చేసుకోండి. ఏం చెప్పాను నేను. క్లీం.... 'క్లీం'అనేటటువంటి దాన్ని దేనికి మనం ఉపయోగించుకొంటున్నాం. మూలాధార చక్రంలో ఉన్నటువంటి వాసనలు - స్వాధిష్ఠానచక్రంలో ఉన్నటువంటి అభిరుచులు - అవి రెండే మనల్ని గంగలోకి దింపుతాయి - వాటిని అధిగమించటానికి.

## స్పందనలు

'రాం' అంటే వచ్చేటటువంటి ఆవేదన కాని, ఆప్యాయత కాని, అనుగ్రహ భావము కాని అల్లా అంటే రాదు మనకి. నోటితో చెప్తూ ఉంటాం. అల్లా అన్నా , రాం అన్నా ఒకటే అని. ఇంకోళ్ళ సంగతెందుకు నాకు రాదు:-'రాం' అంటే వచ్చేటటువంటి స్పందన, ఇంకోటంటే రాదు. ఎంచేత? వాసనలు- మూలాధార చక్రం అడ్డు తగులుతోంది మనకి. అభిరుచులు వేరు. శ్రీరామ శర్మ ఆచార్య అంటే ఇష్టం. రజనీష్ మీద రుచి లేదు. ఉదాహరణకు చెప్తున్నాను. ఎంచేత అది! శ్రీరామ శర్మ ఆచార్య గురించి ఏం తెలుసు మనకి. రజనీష్ గురించి ఏం తెలుసు

మనకి. నిజంగా వాళ్ళ యొక్క యోగ సాధనలు గురించి కాని, వాళ్ళు ఆధ్యాత్మిక జగత్తులో ఎక్కినటువంటి ఎత్తులు కాని, ఏం తెలుసు మనకి. ఏమీ తెలియదు. వాళ్ళు గొప్పవాళ్ళు. అందులో సందేహం లేదు. కాని మన అభిరుచి రజనీష్ అంటే వెగటు పుట్టిస్తుంది. శ్రీరామ శర్మ ఆచార్య అంటే కళ్ళమ్మట నీళ్ళు వస్తాయి. ఒకళ్ళని మెచ్చుకోవటం తప్పే,ఇంకొకళ్ళని గౌరవించకపోవటం కూడా తప్పే. మరేం చేయాలి? మీరు మూలాధారము, స్వాధిష్ఠాన చక్రములలో ఉన్నంత వరకు, దాని యొక్క ప్రభావం ఉన్నంత వరకు ఏం చేసినా అది ఖచ్చితంగా తప్పే అవుతుంది.

అది పోగొట్టుకోటానికి క్లీం బీజ సాధన చేస్తున్నాం. దాన్ని పోగొట్టుకోటానికే మనం భగవద్గీత యొక్క 1 నుంచి 6వ అధ్యాయము వరకు ' క్లీం' బీజ సాధనలో ఆ జగద్గురువు అందచేసినటువంటి రహస్యమయ విధి విధానాలను నేర్చుకోటానికి ప్రయత్నం చేస్తున్నాం.

### మీ ప్రయత్నాలేంటి ?

ఏమని అర్థం చేసుకున్నాం. క్లీం........ ఎక్కడి కెళ్ళాలి మీరు? క్లీం శబ్దం ఎన్ని సార్లు ఉచ్ఛారణ చేసారు మీరు? అది ముఖ్యం కాదు అని కదా ఇప్పుడు అర్థం చేసుకొన్నారు. శబ్దం ఎప్పుడు ఉచ్ఛారణ చేసినా, మీరు ఏంటి గమనించుకోవాలి! శబ్దం యొక్క ఉత్పత్తి స్థానాన్ని పట్టుకోవాలి. ఈ ఒక్క చిన్న విషయాన్ని పట్టుకొని మహేష్ యోగి అంత పెద్ద సంస్థని నిర్మించుకొన్నాడు. ట్రాన్సెడెంటల్ మెడిటేషన్ అంటే ఇంతే. నిజమే- ఇంతే . చేయండి మీరు. కారు నడపటం ఏముంది ఇగ్నీషన్ ఆన్ చెయ్యటం, గేరు మార్చటం, ఆక్సిలేటర్ నొక్కటం, వెళ్ళిపోతుంది కారు. ఇదీ అంతే ప్రాక్టీస్ అయిపోతే. ఆ ఆధ్యాత్మికత





యొక్క రహస్యమైన ద్వారాలు ఆటోమాటిక్‌గా తెరుచుకొంటాయి. అది అర్థం చేసుకోండి. ఈ ఉదాహరణలోనే మీరు చేయవలసినటువంటి సాధనా విధానం మొత్తం వచ్చేసింది.

### బ్రహ్మ - శివుడు అంటే ఏంటి ?

గాలి లేని చోట ఉన్న దీపము ఏ ప్రకారం కదలక నిశ్చలముగా ఉండునో, అలా ఉండాలి మీరు. క్లీం..... (అనాలి) క్లీం..... క్లీం..... క్లీం...... శబ్దం ముఖ్యం కాదక్కడ. శబ్దం ఉత్పత్తి అయి లయమవుతోంది. బ్రహ్మ, శివుడు వారే. ఉత్పత్తి అవటాన్ని బ్రహ్మ అంటాం. లయ మవటాన్ని శివుడు -రుద్రుడు అంటాం. ఉత్పత్తి అయి, లయమయ్యే ముందు, కొంత సేపు క్లీం అనేటటువంటి శబ్దం మీరు వింటున్నారు, అంతేగా జరిగేది.

మళ్ళీ దాన్ని ఈ కోణంలో ఆలోచిస్తూ ఉచ్ఛారణ చేసుకోండి. క్లీం.........క్లీం....... మీరు మాయం అయిపోలా. మీరు 3,4 సార్లు క్లీం అన్నప్పుడు ఎక్కడున్నారు? ఏదైనా గుర్తుకు వచ్చిందా మీకు. అది నిరంతరం ఉంచుకోవటమే '' *సమాధి* ''. కానీ అది ఉపయోగించుకోవాలి.

### తెల్ల కాయితంలాంటిది సమాధి

సమాధి స్థితి వచ్చేస్తే, మీకేం లాభం లేదు. తెల్ల కాగితం ఉంటే ఏం లాభం? కానీ తెల్ల కాగితం ఉంటే మీరు రాయదల్చుకున్నది రాయగలరు. రాసి ఉన్న కాగితం ఎందుకూ పనికి రాదు. అంచేత మనస్సును వదిలేస్తాం. మనస్సు అంటే ఏంటి? రాసి ఉన్నటువంటి పాత కాగితం. అంచేత కంప్యూటర్‌లో ఏం చేస్తాం? పాత ఫైల్ మూసేసి,

మనకి. నిజంగా వాళ్ళ యొక్క యోగ సాధనలు గురించి కాని, వాళ్ళు ఆధ్యాత్మిక జగత్తులో ఎక్కినటువంటి ఎత్తులు కాని, ఏం తెలుసు మనకి. ఏమీ తెలియదు. వాళ్ళు గొప్పవాళ్ళు. అందులో సందేహం లేదు. కాని మన అభిరుచి రజనీష్ అంటే వెగటు పుట్టిస్తుంది. శ్రీరామ శర్మ ఆచార్య అంటే కళ్ళమ్మట నీళ్ళు వస్తాయి. ఒకళ్ళని మెచ్చుకోవటం తప్పే,ఇంకొకళ్ళని గౌరవించకపోవటం కూడా తప్పే. మరేం చేయాలి? మీరు మూలాధారము, స్వాధిష్ఠాన చక్రములలో ఉన్నంత వరకు, దాని యొక్క ప్రభావం ఉన్నంత వరకు ఏం చేసినా అది ఖచ్చితంగా తప్పే అవుతుంది.

అది పోగొట్టుకోటానికి క్లీం బీజ సాధన చేస్తున్నాం. దాన్ని పోగొట్టుకోటానికే మనం భగవద్గీత యొక్క 1 నుంచి 6వ అధ్యాయము వరకు ' క్లీం' బీజ సాధనలో ఆ జగద్గురువు అందచేసినటువంటి రహస్యమయ విధి విధానాలను నేర్చుకోటానికి ప్రయత్నం చేస్తున్నాం.

## మీ ప్రయత్నాలేంటి ?

ఏమని అర్థం చేసుకున్నాం. క్లీం........ ఎక్కడి కెళ్ళాలి మీరు? క్లీం శబ్దం ఎన్ని సార్లు ఉచ్చారణ చేసారు మీరు? అది ముఖ్యం కాదు అని కదా ఇప్పుడు అర్థం చేసుకొన్నారు. శబ్దం ఎప్పుడు ఉచ్చారణ చేసినా, మీరు ఏంటి గమనించుకోవాలి! శబ్దం యొక్క ఉత్పత్తి స్థానాన్ని పట్టుకోవాలి. ఈ ఒక్క చిన్న విషయాన్ని పట్టుకొని మహేష్ యోగి అంత పెద్ద సంస్థని నిర్మించుకొన్నాడు. ట్రాన్స్‌డెంటల్ మెడిటేషన్ అంటే ఇంతే. నిజమే- ఇంతే . చేయండి మీరు. కారు నడపటం ఏముంది ఇగ్నీషన్ ఆన్ చెయ్యటం, గేరు మార్చటం, ఆక్సిలేటర్ నొక్కటం, వెళ్ళిపోతుంది కారు. ఇదీ అంతే ప్రాక్టీస్ అయిపోతే. ఆ ఆధ్యాత్మికత





యొక్క రహస్యమైన ద్వారాలు ఆటోమాటిక్‌గా తెరుచుకొంటాయి. అది అర్థం చేసుకోండి. ఈ ఉదాహరణలోనే మీరు చేయవలసినటువంటి సాధనా విధానం మొత్తం వచ్చేసింది.

## బ్రహ్మ - శివుడు అంటే ఏంటి ?

గాలి లేని చోట ఉన్న దీపము ఏ ప్రకారం కదలక నిశ్చలముగా ఉండునో, అలా ఉండాలి మీరు. క్లీం..... (అనాలి) క్లీం..... క్లీం..... క్లీం...... శబ్దం ముఖ్యం కాదక్కడ. శబ్దం ఉత్పత్తి అయి లయమవుతోంది. బ్రహ్మ, శివుడు వారే. ఉత్పత్తి అవటాన్ని బ్రహ్మ అంటాం. లయ మవటాన్ని శివుడు -రుద్రుడు అంటాం. ఉత్పత్తి అయి, లయమయ్యే ముందు, కొంత సేపు క్లీం అనేటటువంటి శబ్దం మీరు వింటున్నారు, అంతేగా జరిగేది.

మళ్ళీ దాన్ని ఈ కోణంలో ఆలోచిస్తూ ఉచ్చారణ చేసుకోండి. క్లీం..........క్లీం....... మీరు మాయం అయిపోలా. మీరు 3,4 సార్లు క్లీం అన్నప్పుడు ఎక్కడున్నారు? ఏదైనా గుర్తుకు వచ్చిందా మీకు. అది నిరంతరం ఉంచుకోవటమే '' *సమాధి* ''. కానీ అది ఉపయోగించుకోవాలి.

## తెల్ల కాయితంలాంటిది సమాధి

సమాధి స్థితి వచ్చేస్తే, మీకేం లాభం లేదు. తెల్ల కాగితం ఉంటే ఏం లాభం? కానీ తెల్ల కాగితం ఉంటే మీరు రాయదల్చుకున్నది రాయగలరు. రాసి ఉన్న కాగితం ఎందుకూ పనికి రాదు. అంచేత మనస్సును వదిలేస్తాం. మనస్సు అంటే ఏంటి? రాసి ఉన్నటువంటి పాత కాగితం. అంచేత కంప్యూటర్‌లో ఏం చేస్తాం? పాత ఫైల్ మూసేసి,

కొత్త ఫైల్ తెరుస్తాం. అది బ్లాంక్‌గా ఉంటుంది. దాంట్లో ఏం చేస్తున్నారు మీరు?

కొత్తగా కావలసినది వ్రాస్తాము. క్లీం.... క్లీం..... అనే మాట అనక ముందు అది అనాలి అనుకున్నారు కదా మీరు. అనుకోకుండా ఆ శబ్దాన్ని ఉత్పత్తి చేయలేరు కదా. ఆ స్థితి నుంచి క్లీం అనే శబ్దము పైకి లేచింది. పైకి వచ్చి ఎక్కడ మళ్ళా లయం అయిపోతుంది? ఏ సంకల్పంలో అయితే క్లీం అనే శబ్దము ఉత్పత్తి అయిందో, మళ్ళీ ఆ సంకల్పంలోకి లయం అయిపోతుంది. క్లీం అనే శబ్దం వచ్చింది. మళ్ళీ క్లీం అనే శబ్దం ఆ లోయలోకి పడిపోయింది. క్లీం అనే శబ్దమేనా అలా పడిపోయేది? అన్ని శబ్దములు కూడా అక్కడ్నించి వచ్చి, మళ్ళీ లయమవుతాయి.ఆ సాక్షీ స్థితి మీద నిరంతరము మనస్సు, ఏ విధంగా అయితే గాలి లేనటువంటి దీపం వలె నిశ్చలముగా ఉంటుందో అలా స్థిరంగా ఉండాలి. ఈ శబ్ద తరంగాలన్నీ కూడా లేస్తూ ఉంటాయి. మీరు మాత్రం నిశ్చలంగా వాటికి సాక్షిగా ఉంటారు. ఈ చేతనత్వ పరిధిలోకి ముందు రండి.

*యత్రో వరమతే చిత్తం నిరుద్ధం యోగ సేవయా।*
*యత్ర చైవాత్మ నా త్మానం పశ్యన్నాత్మని తుష్యతి ॥(భ॥ గీ॥ 6 -20 )*

*సుఖ మాత్యన్తికం యత్తత్ బుద్ధిగ్రాహ్య మతీన్ద్రియమ్ ।*
*వేత్తి యత్ర న చైవాయం స్థితశ్చలతి తత్త్వతః ॥ ( భ॥ గీ॥ 6 - 21 )*

*యం లబ్ధ్వా చావరం లాభం మన్యతే నాధికం తతః ।*
*యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణా పి విచాల్యతే ॥ (భ॥ గీ॥ 6 -22)*

*తం విద్యా ద్దుఃఖ సంయోగ వియోగం యోగ సంజ్ఞితమ్ ।*
*స నిశ్చయేన యోక్తవ్యో యోగో నిర్విణ్ణచేతసా ॥ ( భ॥ గీ॥ 6 - 23 )*





అర్థం:-ఏ స్థితిలో మనస్సు యోగాభ్యాసం వల్ల నిగ్రహించబడి శాంతిని పొందుతుందో, యోగి ఎప్పుడు పరిశుద్ధమైన మనస్సుతో పరమాత్మను తనలోనే సందర్శిస్తూ సంతోషిస్తున్నాడో, ఇంద్రియాలకు గోచరించకుండా బుద్ధి వల్లనే గ్రహించబడే అనంత సుఖాన్ని అనుభవిస్తున్నాడో, ఆత్మతత్త్వం నుంచి ఏ మాత్రమూ చలించడో, దేనిని పొంది, దానికి మించిన లాభం మరొకటి లేదని భావిస్తాడో, ఏ స్థితిలో స్థిరంగా ఉండి, దుర్భరదుస్సహ దుఃఖానికయినా కలత చెందడో, దుఃఖాలకు దూరమైన అలాంటి దానినే యోగమంటారు. దిగులు పడకుండా దీక్షతో ఆ యోగాన్ని అభ్యసించాలి.

### ఎక్కడ నుంచి వస్తోంది శబ్దము

అర్థమైంది మాస్టారు మీరు చెప్పింది. మనస్సు నిశ్చలంగా ఉంచుకోగలుగు తున్నాను నేను. నేను పట్టుకున్నాను దాన్ని అంటారు. దేన్ని పట్టుకోవాలి? క్లీం అనే శబ్దమును కాదు. క్లీం అనేటటువంటి శబ్దము ఎక్కడ నుంచి ఉత్పత్తి అవుతోందో, ఆ స్థానాన్ని పట్టుకోండి. అది మీ లోపల ఉందా, బయట ఉందా ఎక్కడుంది?

ప్రీ కన్సీవ్డ్ నోషన్స్ పెట్టుకోకండి. మనస్సును ఉపయోగించుకోవచ్చు. మనస్సు చేసే పిచ్చి పనులు ఇలాగే ఉంటాయి. క్లీం...... హృదయం లోంచి వస్తోంది మాస్టారు. బయట నుంచి వస్తోంది. గంగలో దిగారు. ఇదంతా మనస్సు చేసే పిచ్చి చేష్టలు ఇవేమీ వద్దు. వీటిని మీరు ప్రక్కన పెట్టుకోగలగాలి ముందు. ఈ సాధన చేస్తున్నప్పుడు ఎక్కడ నుంచి వస్తోందో పట్టుకోండి దాన్ని. ప్రయత్నం చేయండి. పట్టుకోగలిగారని ఎలా తెలుస్తుంది?

నాలుగు శ్లోకాలలో నియమాలు చెబుతాడు. మీరు కనుక ఆ స్థితిని పట్టుకోగలిగితే మీకే మవుతుంది? యోగాభ్యాసం చేత నిగ్రహించబడిన మనస్సు, ఎచ్చట పరమశాంతి పొందుచుండునో మొట్టమొదట మీ జీవితంలో ఆ పరమశాంతి వస్తుంది.

అందుకే వేదాలలో, ఉపనిషత్తులలో తిరిగి తిరిగి ఈ మాట తప్ప ఇంకే మాట వాడరు. అది తప్ప అన్నీ అడుగుతాం మనము. మనం వేదాల జోలికి ఎందుకు వెళ్తాం? శాంతి కోసం వెళ్ళం మనం. మిగతా కోరికలు తీర్చుకోవటానికి వెళ్తాం. కానీ వాడేమి చెప్తాడు" ఓం శాంతి శాంతిః ". క్రీస్తు కూడా ఏమంటాడు? " ది పీస్ దట్ పాసెత్ అండర్ స్టాండింగ్" మీకు అనుభవమే లేదు శాంతి ఎలా ఉంటుందో, అలాంటి పరమశాంతి యోగాభ్యాసం చేత నిగ్రహించబడ్డ మనస్సు ఎచ్చట పొందుచుండునో, ఎచ్చట పరిశుద్ధమైన మనస్సు ఆత్మను సందర్శించుచూ ఉండునో, అప్పుడు యోగి తనయందే ఆనందమును బడయచుండును.

## రెండు పరీక్షలు

శాంతి వచ్చింది కానీ శాంతి ఒక్కటే రాదక్కడ. ఆనందం కూడా వస్తుంది మీకు. ఆనందంగా ఉంది మాస్టారు. నిజంగా చాలా ఆనందంగా ఉంది. మరి ఆ ఆనందం మీకు వచ్చింది ఎలాంటిది! వైకెరీయస్ అనే ఒక మాట ఉంది ఇంగ్లీషులో. ఇప్పుడు సినిమా హీరో విలన్‌ని బాదేస్తున్నాడనుకోండి, మనం ఈలలులేస్తాం. ఎందుకు వేస్తాం అంటే, ఆనందం పొందుతున్నాం కనుక. ఆనందం ఉంది మీరు కొట్టలేరు. ఖచ్చితంగా నేను మాత్రం కొట్టను. నాకంత ధైర్యం లేదు. కానీ హీరో కనుక విలన్‌ని చావగొడుతూ ఉంటే నేను ఆనందిస్తాను. అలాంటి ఆనందమా? దానిని వైకెరీయస్ అనందం అంటారు. లేకపోతే నిజంగా మీరు స్వయంగా ఆనందాన్ని అనుభూతి చెందుతున్నారా! అనే దానికి శ్రీ కృష్ణుడు పరీక్షలు పెడుతున్నాడు.

ఎలాంటిదట అది. స్వానుభవం వల్ల మనస్సు లయమై ఏ మాత్రం చలింపకుండునో, దేనిని పొందిన పిదప ఇతరమగు ఏ





లాభమును అంతకంటే గొప్పదానిగా అనిపించదో ఇంక ఏ కోరిక లు మీలో ఉద్భవించవో అలాంటి స్థితి రావాలి.

కోరికలు ఉద్భవిస్తే హీరో విలన్‌ని చావగొట్టినప్పటిలాంటి అనందమే అది. మీకు స్వయంగా ఆ అనుభవం రాలేదు.అది గొప్పది అని అర్థమైంది అంతే. లేకపోతే మీరు ఆనందించరుగా. కానీ ఆనందం సొంతగా అనుభూతిలోనికి రాలేదు కనుక మళ్ళీ మళ్ళీ ఆ స్థితి చెదిరిపోతుంది.

క్లీం...... క్లీం.... లేక ఏవిధమైనా ఇతర శబ్ధముల లయ సాధన అయిన అజేయమైనటువంటి శక్తినిస్తుంది అంటాడు మహేష్ యోగి. ఈ సాధన ద్వారా ఒక దేశాన్నే పూర్తిగా అజేయం చేయవచ్చు. ఈ మానసిక స్థితిలో ఉన్నపుడు, సాధకుడు ఏ అస్త్రము ప్రయోగించినా, ఆ అస్త్రం అతన్ని చేధించుకొని వెళ్ళలేదు. ఇటువంటి అజేయ స్థితి సహజంగా వస్తుందక్కడ. మీ యొక్క సహజమైన స్థితి అది. మా కొస్తుందా మాస్టారు. అంత గొప్పవాళ్ళే మీరు. మీరు వదిలేసుకొంటే ఎవరేం చేస్తారు. అంచేత దానిని పొందిన పిదప *ఇతరమగు* ఏ **లాభమునూ** అంతకంటే గొప్పదానిగా తలంపకుండునో, దేని యందు ఉన్నవాడై ***మహత్తరమైన దుఃఖము చేత కూడా చలింవకుండునో,*** ఈ రెండు పరీక్షలు చేసుకుంటూ ఉండండి మీరు అన్నాడు జగద్గురువు.

ఈ క్లీం అనే, మౌలికమైనటువంటి సాధన దీక్ష మీరు తీసుకోవటం వల్ల, ఏం రావాలి? మీకే కోరికలు ఉండవు. దానికంటే ఇంక ఏది గొప్పదని అనిపించదు . ఎంత పెద్ద దుఃఖము వచ్చినా కూడా చలించరు.

## గురుదేవుల వైజ్ఞానిక ఆధ్యాత్మికత

దుఃఖ సంబంధం లేక అత్యంత అనందదాయకమైన ఆ యోగ స్థితినే యెరుగవలయును. అట్టి ఆత్మ సాక్షాత్కార రూపమగు యోగము, దుఃఖము చేత కలత నొందనిది. ధీరమైన మనస్సుచే పట్టుదలతో సాధింపవలయును. ఏంటా పట్టుదల? క్లీం........ ఎక్కడ మొదలయిందో అక్కడే పడుతున్నది. మళ్ళీ అర్థం చేసుకోండి. అది అవగాహనకు రావాలి తప్ప గ్రుడ్డిగా చేయకండి. అదే " వైజ్ఞానిక ఆధ్యాత్మికత " అని గురుదేవులు శ్రీరామశర్మ ఆచార్య మొత్తుకొనేది. గ్రుడ్డిగా ఇన్నాళ్ళు మంత్ర జపాలు చేసుకొని పోతున్నాం తప్ప ఈ స్థితి రాలేదు. మరి అదంతా వృధాయేనా? వృధా కాదు. అది చేసారు కనుకే ఇది మీకు ఇప్పుడు చెప్పేది అర్థమవుతుంది. అందరినీ వచ్చి వినమనండి. విసుగు పుట్టి పారిపోతారు వాళ్ళు. మీకెందుకు విసుగు పుట్టడం లేదు మీకు ఈ అవగాహన వచ్చేస్తోంది కనుక. దాన్ని నిలబెట్టుకోలేకపోతున్నాం మనం అంతే .

## ఎవరు చెప్పినా అదే స్థితి

నిలబెట్టుకోవటానికి ఏం చేస్తున్నాం? 'క్లీం' నిలబెట్టుకోలేకపోతున్నామని చెప్పి క్లీం అన్నా. ఇంకో శబ్దము ఉచ్ఛారణ చేసిన అనాలి అనే సంకల్పంతోనే వచ్చింది కదా. ఎక్కడ నుంచి వచ్చింది ఆ సంకల్పం? క్లీం...... ఉచరించబడి లయం అయిపోయింది. ఉచ్చారణ తెలుస్తోంది కదా నాది. ఎక్కడ లయమైపోయింది అది.

సృష్టి, స్థితి , లయం... ఒకదాని తరువాత ఒక్కటి చక్రీయగమనంలో ప్రతి అక్షర ఉచ్చారణలో జరుగుతువుంటుంది. ఈ స్థితినే పతంజలి "సః పూర్వేషామపి గురుః కాలేన అనవచ్ఛేదాత్ " అన్నాడు. దానినే-





గురుర్బ్రహ్మా, గురువిష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।
గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీగురువేనమః ॥

' క్లీం' శబ్దము ఆ బిందువులోనే లయం అవుతుంది దాన్ని భావాతీతము అన్నాడు మహేష్ యోగి. కొత్త కొత్త పేర్లు పెడతారు మరి. ఏం చేస్తారు పాత పేర్లతో గందరగోళమవుతోంది. సమాధి అంటే అర్థమవటం మానేసింది. భావాతీతమంటే అర్థమవుతోంది. ఏం పట్టుకున్నా ఉన్నది ఒకే స్థితి. ఎవరు ఏం చెప్పినాదీన్ని గురించే చెప్పారు. అద్వైతం అని చెప్తాం కదా! అది తప్ప ఇంకేం లేదు. అంచేత మహేష్ యోగి చెప్పినా, శ్రీరామశర్మ ఆచార్య చెప్పినా ఏ భాషలో చెప్పినా ఈ మౌనం గురించే. ఎక్కడ బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల కలయిక సమాప్తం అవుతుందో - సృష్టి , స్థితి, లయమవుతుందో ఆ బిందువును పట్టుదలతో సాధించండి. అది చెప్తారక్కడ. ఆ పట్టుదల " యోగో నిర్విణ్ణ చేతసా " కదలకూడదు వాడు.

' క్లీం'' క్లీం'

కానీ మనస్సేం చేస్తుంది. ' క్లీం' కాలేజీకి వెళ్ళాలి,' క్లీం' కాఫీ వస్తోందో లేదో, ఏమైందక్కడ మళ్ళా పట్టుదల పోయే. మనస్సు జోలికి వెళ్ళకండి మీరు. పట్టుకు రండి దాన్ని. లాక్కు రండి దాన్ని. ఎక్కడికి ళ్ళినా పట్టుకోండి క్లీం... అని. కానీ క్లీం శబ్దము కాదు మీరు పట్టుకోవలసింది. క్లీం ఎక్కడ నుంచి ఉత్పత్తి అవుతుందో, మళ్ళీ క్లీం అనే శబ్దము ఎక్కడ లయమైపోతుందో దాన్ని పట్టుకోండి. దానికి ఎంత అద్భుతంగా సాధనా విధానాన్ని ఉదాహరణతో చెప్పాడో చూడండి.

యత్రో పరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా ।
యత్ర చైవాత్మనా త్మానం పశ్యన్నాత్మని తుష్యతి ॥ ( భ॥గీ॥ 6-20)

అర్థం:- యోగాభ్యాసం చేత నిగ్రహింపబడిన మనస్సు ఎచట పరను శాంతిని బొందుచుండునో,ఎచట(పరిశుద్ధమైన) మనస్సుచే ఆత్మను సందర్శించుచూ (అనుభవించుచు) యోగి తనయందే ఆనందమునుబడయుచుండునో

క్లీం...... క్లీం.....

" యత్ర చైవాత్మ నాత్మానం " ఎక్కడ నుంచి అది లేచి ఎక్కడ పడుతుందో అక్కడే ఉన్నాడు వాడు. వాడు దాన్నే చూసి ఆనందిస్తున్నాడు.

*సుఖ మాత్యన్తికం యత్తత్ బుద్ధిగ్రాహ్య మతీన్ద్రియమ్ ।*
*వేత్తి యత్ర న చైవాయం స్థితశ్చలతి తత్త్వత: ॥ ( భ॥ గీ॥ 6 - 21)*

అర్థం:-ఎచటనున్నవాడై యేగి(ఇంద్రియములకు)గోచరంకానిదియు,(నిర్మల) బుద్ధిచే గ్రహింపబడదగినదియు అంతయు లేనిదియునగు సుఖమును అనుభవించు చుండునో, మరియు స్వానుభవమునుండి ఏమాత్రం చలింపకుండునో.

## *ఇంకోళ్లకి అర్థం కానిదేంటి?*

ఇంద్రియాతీతమైనటువంటి, భావాతీతమైనటువంటి బుద్ధి కూడా దేన్ని పట్టుకోలేదో అటువంటి ఆత్యన్తికమైనటువంటి సుఖం. ఆ యోగమును సాధించవలెను. ( ఆత్యన్తికమైన సుఖమూ అంటే - ఆ సుఖము మీకు తప్ప ఇంకోళ్ళకు అర్థం కాదు) సంగీతంలో గమకం అంటారట - వాడేదో పాడేస్తూ ఉంటాడు. ఒక మెరుపులా మెరుస్తూ ఉంటుంది. సంగీతం వచ్చిన వాళ్ళకి ఎలా ఉంటుంది? ఊగిపోతూ ఉంటారు వాళ్ళు. వాళ్ళకు అది సుఖమాత్యన్తికం ,ఆత్యన్తికమైనటువంటి సుఖం .ఆ సుఖం ఇంకోళ్ళకు అర్థం కాదు.

అలాగే ఏంటి క్లీం అంటాడు పిచ్చివాడు అంటాడు. వాడికి పిచ్చిగానే ఉంటుంది. వాడికి అది తెలీదు.





*సుఖ మాత్యన్తికం యత్తత్ బుద్ధిగ్రాహ్య మతీన్ద్రియమ్ ।*
*వేత్తి యత్ర న చైవాయం స్థితశ్చలతి తత్త్వత: ॥ (భ॥గీ॥ 6- 21)*

అర్థం:-ఎచటన్నవాడై యేగి(ఇంద్రియములకు)గోచరంకానిదియు,(నిర్మల) బుద్ధిచే గ్రహింపబడదగినదియు అంతయు లేనిదియునగు సుఖమును అనుభవించుచుండునో, మరియు స్వానుభవమునుండి ఏమాత్రం చలింపకుండునో.

ఎక్కడ నుంచి ఆ సుఖం వస్తోందో అది అర్థమయిందో ఇంక అక్కడ నుంచి ఎలా పోతాడు వాడు. చలించడు. అది రానంత వరకు మాత్రం పట్టుదల కావాలి మీకు. ఆ సుఖమును, మించినటువంటి సుఖము ప్రపంచంలో లేదు, అని కోట్లాది కోట్ల సాధకుల యొక్క ఖచ్చితమైన ఉవాచ. వాళ్ళని నమ్మ లేకపోతే ఏం చేస్తాం ఇంక మనం. ఒక ఋషిని, ఒక యోగిని అబద్ధమంటే ఏంటో తెలీనటువంటి వాళ్ళు చెప్పింది నమ్మలేకపోతే ఎట్లా?

*యం లబ్ధ్వా చావరం లాభం మన్యతే నాధికం తత: ।*
*యస్మిన్ స్థితో న దు:ఖేన గురుణా పి విచాల్యతే ॥ (భ॥గీ॥6 -22)*

అర్థం :- దేనిని పొంది పిదప ఇతరమగు ఏ లాభమును అంతకంటె గొప్పదానిగ తలంపకుండునో, దేనియందున్నవాడై మహత్తర దు:ఖముచేగూడ చలింపకుండనో,

## *నేను చెప్పటం లేదు*

అది ఎలాంటి స్థితి? అది పొందిన తరువాత ఇంక అంతకంటే గొప్పదైనటువంటి లాభం లేదు అని మీకు అనిపిస్తుంది. అది నేను ఖచ్చితంగా చెప్పగలను. ఇంత సులభంగా అంత ఆనందం వస్తుందా అని అనుమానం మీకు. కళ్ళు మూసుకు కూర్చొని క్లీం అనేసరికల్లా లాభం వస్తుందా? వస్తుంది. ఖచ్చితంగా వస్తుందది. నేను చెప్పటం లేదు శ్రీ కృష్ణుడు చెప్తున్నాడు.

*యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః ।*
*యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణా పి విచాల్యతే ॥ (భ॥గీ॥ 6- 22)*

అర్థం :- దేనిని పొంది పిదప ఇతరమగు ఏ లాభమును అంతకంటె గొప్పదానిగ తలంపకుండునో, దేనియందున్నవాడై మహత్తర దుఃఖముచే గూడ చలింపకుండనో.

ఆ స్థితిలో కనుక మీరు ఉంటే ఎంత బాధలు వచ్చినా, ఎన్ని కష్టాలు వచ్చినా కూడా మీకు ఏ విధమైనటువంటి బాధా చలింపచేయదు.

*తం విద్యా ద్దుఃఖ సంయోగ వియోగం యోగ సంజ్ఞితమ్ ।*
*స నిశ్చయేన యోక్తవ్యో యోగో నిర్విణ్ణచేతసా ॥ ( భ॥గీ॥ 6- 23)*

అర్థం :- దుఃఖసంబంధము లేశమైననులేని అట్టి స్థితినే యోగము ( అత్మైక్యము, అత్మసాక్షాత్కారము ) అని యెఱుగవలయును. అట్టి ఆత్మసాక్షాత్కారరూప యోగము దుఃఖముచే కలతనొందని ధీర మనస్సుచే పట్టుదలతో సాధింపదగియున్నది.

ఆ స్థితిని విద్య అని తెలుసుకొంటే దుఃఖము అనేది నీ జోలికే రాదు. ఎప్పుడూ కూడా యోగ సజ్ఞితమ్ - దాన్ని యోగము అనేటటువంటి, సంజ్ఞ లేక సంకేతముతో పిలుస్తారు. " సనిశ్చయేన యోక్తవ్యో యోగో నిర్విణ్ణ చేతసా'' అంచేత నిశ్చితమైనటువంటి, దృఢమైనటువంటి భావనతో ఈ సాధన చేసుకోవాలి.

## గురువుల వాక్కు వజ్రం లాంటిది, మరి మన వాక్కో?

అంచేత ఈ సాధనా విధానంలో ఉన్నటువంటి గొప్పతనాన్ని చెప్పటంలో, గురువుల యొక్క ఆశీస్సులకి, మన యొక్క వాక్కుకి తేడా చూడండి. *గురువు యొక్క వాక్కు నిష్ఫలం కాదు.* మీరు చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. మన యొక్క వాక్కుకి, గురువుల యొక్క వాక్కుకి చాలా తేడా ఉంది.





భగవద్గీతని ఎందుకు చదవమంటామంటే అది గురువు యొక్క వాక్కు కనుక. జగద్గురువు యొక్క వాక్కు కనుక. ఏంటి తేడా? వాక్కుకి ఇంకో పేరుంది అక్షరము అని. అక్షరము అంటే నాశనము లేనిదని. అంచేత ఎప్పుడో చెప్పాడు 5,000 క్రిందట శ్రీ కృష్ణుడు అంటే 5,000 సంవత్సరాల క్రిందట శ్రీకృష్ణుడు చెప్పినంత మాత్రాన ఇప్పుడది ఫలించదా అంటే ఖచ్చితంగా ఫలిస్తుంది. అందుకే అక్షరమైందది. మన యొక్క అక్షరాలకి వాళ్ళ యొక్క అక్షరాలకి తేడా అదే. మన యొక్క అక్షరాలు కూడా ఆ ఆత్మ స్థితి నుంచే, ఆ సంకల్పరహిత స్థితి నుంచే ఉద్భవిస్తున్నాయి. లయమవుతున్నాయి. కాని వాటి మీద మనకి దృష్టి లేదు. అందువల్ల వాటికి సంకల్ప శక్తి ఉండదు. నిర్వీర్యంగా ఉంటాయి.

యోగికి, అంటే శ్రీ కృష్ణుని లాంటి గురువులకి వాటి మీద దృష్టి ఉంది. ఆత్మ అద్వైతము కనుక, శాంతము కనుక, సకల సమర్థవంత మయినది కనుక ఆ స్థితి లోంచి వచ్చిన ప్రతి వాక్కు సత్యమవుతుంది. ఎప్పుడూ ఎటర్నల్ ట్రూత్స్ , నిత్య, శాశ్వత, సనాతన నూతన సత్యాలివి. అంచేత అప్పుడు శ్రీ కృష్ణుడు చెప్పింది ఇప్పుడూ కరెక్టే. సూర్యుడు తూర్పున ఉదయించును అన్నాడనుకో ఎవడైనా - 5,000 సంవత్సరాల క్రిందట చెప్పారు మాస్టారు ఇప్పుడు తప్పు అంటారా మీరు?. ఎప్పుడూ కరెక్టే అది. అంచేత ఆ వాక్కు వెనకాతల ఒక జగద్గురువు యొక్క శక్తి పనిచేస్తుంది. మీరు కనుక ఆ స్థితికి వెళ్ళటానికి ప్రయత్నం చేస్తే మిగతావి నేను చూసుకొంటాను. ప్రయత్నం మీరు చెయ్యాలి.

ఆ ప్రయత్నం మీరు చేయలేకపోతే ఏ గురువు ఏం చెయ్యలేడు. మీరు కష్టపడండి. మీరు చేసుకోండి. చేస్తే వచ్చే స్థితి ఎలా ఉంటుందో మీకు అందచేస్తాను అని గ్యారెంటీ ఇస్తున్నాడు జగద్గురువు. కబుర్లు

చెప్పటంలేదు. జగద్గురువు చెప్తున్నాడది. ఏ లక్షణాలు చెప్పాడు. మళ్ళీ మళ్ళీ జాగ్రత్తగా మీరు అర్థం చేసుకోండి.

*యత్రో పరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా ।*
*యత్ర చైవాత్మనా త్మానం పశ్యన్నాత్మని తుష్యతి ॥(భ।గీ। 6-20)*

అర్థం:- యోగాభ్యాసం చేత నిగ్రహింపబడిన మనస్సు ఎచట పరమ శాంతిని బొందుచుండునో,ఎచట(పరిశుద్ధమైన) మనస్సుచే ఆత్మను సందర్శించుచూ (అనుభవించుచు) యోగి తనయందే ఆనందమునుబడయుచుండునో

## ఆనందం - సుఖం

ఆ ఆనందం అనేటటువంటిది మీరు బయట ఎక్కడా వెతుకోక్కర్లేదు. మీకు సంకల్పరహితమైనటువంటి ఆ బిందువుని, శబ్దోచ్ఛారణ జరిగి, శబ్దోచ్ఛారణ ఎక్కడ లయమైపోతుందో, ఆ బిందువుని కనుక మీరు పట్టుకుంటే "పశ్యన్నాత్మని తుష్యతి" మీకు అనంతమైన ఆనందం వస్తుంది. రెండోది మీకు ఏం చెప్పాడు?

*సుఖ మాత్యన్తికం యత్తత్ బుద్ధిగ్రాహ్య మతీన్ద్రియమ్ ।*
*వేత్తి యత్ర న చైవాయం స్థితశ్చలతి తత్త్వత: ॥ (భ।గీ। 6-21)*

అర్థం:-ఎచటనున్నవాడై యేగి(ఇంద్రియములకు)గోచరంకానిదియు,(నిర్మల) బుద్ధిచే గ్రహింపబడదగినదియు అంతయు లేనిదియునగు సుఖమును అనుభవించుచుండునో, మరియు స్వానుభవమునుండి ఏమాత్రం చలింపకుండునో,

ఇంద్రియాతీతమైనటువంటి,మీ బుద్ధి కూడా ఊహించలేనటువంటిదది. జాగ్రత్తగా అర్థం చేసుకోండి. మనస్సు అనలేదు బుద్ధి అన్నాడు. మనస్సు భూతకాలం, బుద్ధి భవిష్యత్ కాలం. బుద్ధి కదా రేపేమి జరగబోతోందో చెప్తుంది. మనస్సు చెప్పదు. ఇలా జరుగుతుందని నీవూహించలేకపోతే నీకు బుద్ధి లేదా అంటాం. అంచేత "బుద్ధి గ్రాహ్యమతీన్ద్రియమ్ " ఊహించలేనటువంటి భవిష్యత్తులో





కూడా కోట్ల, కోట్ల సంవత్సరాల వరకు నిరంతరం ఉండే సుఖం "సుఖమాత్యన్తికం" నీకు మాత్రమే అర్థమవుతుంది. అంచేత ప్రక్కవాడికి దాన్ని గురించి నువ్వు చెప్పుకున్నా వనుకో, నవ్వుతాడు నిన్ను చూసి. ప్రక్కవాణ్ణి అడగద్దు. నీకు తెలుస్తుంది ఆ అద్భుతమైనటువంటి అత్యన్తికమైనటువంటి సుఖం అంటే ఏంటో.

*సుఖ మాత్యన్తికం యత్తత్ బుద్ధిగ్రాహ్య మతీన్ద్రియమ్ ।*
*వేత్తి యత్ర న చైవాయం స్థితశ్చలతి తత్త్వత: ॥ (భ। గీ। 6-21)*

అర్థం:-ఎచటనున్నవాడై యేగి(ఇంద్రియములకు)గోచరంకానిదియు,(నిర్మల) బుద్ధిచే గ్రహింపబడదగినదియు అంతయు లేనిదియునగు సుఖమును అనుభవించుచుండునో, మరియు స్వానుభవమునుండి ఏమాత్రం చలింపకుండునో,

## గురువుల బాధ

ఆ తత్త్వాన్ని కనుక నువ్వు అర్థం చేసుకొంటే మరి నువ్వక్కడ్నించి కదలవు." స్థితశ్చలతి తత్త్వతః" అక్కడ స్థిరమైపోతాడు. అక్కడ ప్రతిష్ఠితమైపోతాడు. " యం లబ్ధ్వా చాపరం లాభం " ఆ లాభాన్ని, ఆ ఆత్యన్తికమైనటువంటి సుఖాన్ని, ఆ కేంద్ర బిందువుని, ఆ కూటస్థ చైతన్యాన్ని రకరకాలైనటువంటి పేర్లు దానికి. పేర్ల యొక్క గందరగోళంలో పడకండి, ఆ స్థితి గురించే చెప్తున్నారందరూ. దాన్ని గనుక మీరు పట్టుకుంటే " యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తత: " అంతకంటే గొప్పదైనటువంటి లాభం ప్రపంచంలో ఎక్కడా ఉండదు. ఆ గ్యారెంటీ ఋషులది. అంత అద్భుతమైనటువంటి లాభము ఇంత సింపుల్‌గా వస్తుంది అన్నా వదిలేస్తున్నారే అని గురువుల బాధ. పట్టుకోండి దాన్ని. ఇలాంటి సమయం మళ్ళీ రాదు అని చెప్తున్నాను కదా! 1999 నుండి 2000 వరకు మీరు ఏం చేస్తే అది ఒక 24 కోట్ల సంవత్సరాల పాటు మీతో ఉంటుంది. మరి మీ ప్రారబ్ధం

మీతో ఉంచుకొంటారో 10రూపాయల నోటు మీతో ఉంచుకొంటారో, 1000 రూపాయల నోటు మీతో ఉంచుకొంటారో " యం లబ్ధ్వా చాపరం లాభం " అనేటటువంటిది ఏ లాభం మీరు పొందితే ఇంక ఏ లాభము కూడా మీకు దానికంటే గొప్పది కాదు అని తెలిసినటువంటి లాభాన్ని మీరు మీతో ఉంచుకొంటారో " యధేచ్ఛసి తధా కురు ".

*యం లబ్ధ్వా చావరం లాభం మన్యతే నాధికం తతః ।*
*యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణా పి విచాల్యతే ॥(భ॥ గీ॥ 6 - 22 )*

**అర్థం :-** దేనిని పొంది పిదప ఇతరమగు ఏ లాభమును అంతకంటె గొప్పదానిగ తనంపకుండునో, దేనియందున్నవాడై మహత్తర దుఃఖముచేగూడ చలింపకుండనో,

## *కష్టసుఖాలు సముద్రపు అలల్లా వస్తాయి*

అలా చెప్పాడు కదా అని మళ్ళా ఇది చేస్తే మీకు బాధలు రావేమో అనుకొంటారు. అది గ్యారెంటీ లేదన్నాడు. అంతా సుఖమే వచ్చేస్తుంది అనుకోకండి. చాలా నిజాయితీగా ఉంటారు గురువులు. మిమ్మల్ని మోసగించరు. మీ కోసమే సార్ ఇది తగ్గిస్తున్నాను ధర అంటాడు, మన కోసమే తగ్గించాడా వాడు. ధర అందరికి ఒకేలాగ చెప్తారు వాళ్ళు. అంచేత దుఃఖాలు వస్తాయి. మామూలు దుఃఖాలు రావు. అద్భుతమైనటువంటి సుఖం వచ్చిందంటే ఖచ్చితంగా అద్భుతమైన టువంటి నష్టము వస్తుంది. కోట్ల కోట్ల రూపాయలు వస్తున్నాయనుకోండి ఒక సంస్థకి. వాడికి నష్టం రావటం మొదలుపెడితే కోట్లలోనే రావాలి. లేకపోతే నష్టం అనిపించుకోదు.కోట్ల రూపాయలు లాభం వచ్చి వాడికి 99 లక్షల రూపాయలు నష్టం వచ్చిందనుకోండి. అప్పటికి లక్ష రూపాయలు లాభం వచ్చింది వాడికి . నష్టం రావాలంటే ఖచ్చితంగా కోట్ల లెవల్లోనే రావాలి. అంచేత ఆత్యన్తికమైనటువంటి, అద్భుతమైన టువంటి సుఖం మీకు వస్తుంది. అది ప్రకృతి నియమం నాయనా ఆ





లెవల్లోనే దుఃఖాలు వస్తాయి. కాని ఏమవుతావు, విచలితుడివి కావు. గాభరా పడవు నువ్వు. దుఃఖం నిన్ను అంటదు. అది గ్యారెంటీ అంటాడు.

*యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాపి విచాల్యతే॥ ( భ॥ గీ॥ 6 - 22 )*

అంచేత చాలా నిజాయితీగా గురువులు జరగబోయేది చెప్పారు. అస్తమానం సుఖంగా ఉన్నా నేను గురువు దగ్గరికి వెళ్ళినప్పటి నుంచి సుఖంగా ఉన్నాను అనుకొంటే జాగ్రత్త. నువ్వు మోసపోతున్నావు. ప్రస్తుతం సుఖంలో ఉన్నాం, తర్వాత గ్యారెంటీగా దుఃఖమొస్తుంది. అది ప్రకృతి నియమం, ద్వంద్వం అది. అంచేత దాన్ని గురించి పట్టించుకోకండి. కాని ఆ మానసిక స్థితి, ఆ స్థితిలోకి కనుక మీరు వెళ్ళకపోతే ఏ విధమైనటువంటి ఆత్యన్తికమైనటువంటి, అతి గురుత్వమైనటువంటి, అతి బాధాకరమైనటువంటి కష్టాలు కూడా నిన్ను విచలితుణ్ణి చేయలేవు. "తం విద్యాద్దుఃఖ యోగ వియోగం". దీన్ని తెలుసుకొని దుఃఖ సంబంధము ఏ విధముగాను లేనటువంటి దాన్ని గుర్తు చేసుకోండి.

## *కష్టాలే సుఖాలైన వేళ*

మళ్ళా చెప్పాడు శ్రీ కృష్ణుడు అక్కడ - దుఃఖమొస్తుంది అన్నది మీకు రాదు నాయనా చూసేవాడికి అనిపిస్తుంది వీడు దుఃఖంలో ఉన్నాడు అని - వీడు దుఃఖంలో ఉండడు. నేను చాలాసార్లు చెప్పానది. దీనికి పెద్ద యోగ స్థితే అఖ్ఖర్లేదు అని. ఎ.సి. రూమ్స్‌లో ఎండా కాలంలో పడుకోవాల్సినటువంటి, చాలా డబ్బున్నటువంటి వాళ్ళ పిల్లలు - రవీ కాలేజీలో చేరుతారు చదువుకోవటానికి. క్రొత్త సినిమా రిలీజైంది. ఎండాకాలం. గుంటూరులో ఎండలు. ఫస్టు డే, ఫస్ట్ షో చూడాలి. లైన్‌లో నుంచున్నాడు, చెమటలు కక్కుతున్నాడు. నువ్వు అనుకుంటు న్నావు,

వాడు వెర్రివాడు చెమటలు కక్కుకుంటూ ఉన్నాడని. వాడు ఆనందంగానే ఉన్నాడు. మీరు కూడా చాలా భయంకరమైనటువంటి దుఃఖంలో ఉన్నారనిపిస్తుంది చూసేవాళ్ళకి. మీకేమీ అనిపించదు. ఎంచేత?

" తం విద్యా ద్దుఃఖ సంయోగ వియోగం " ఆ దుఃఖంతో లేశ మాత్రం కూడా మీకు సంబంధము ఉండదు. చూసేవాళ్ళకనిపిస్తుంది, వీడు చాలా బాధలు పడిపోతున్నాడు, ఏ గురువు దగ్గరకు వెళ్ళడు, వీళ్ళు సాధన చేయటం వల్ల ఏం అయింది అని. మీకనిపించిందనుకో నువ్వు ఆ సాధనను అర్థం చేసుకోలేదసలు." తం విద్యా ద్దుఃఖ సంయోగ వియోగం యోగ సంజ్ఞితమ్ " దీనినే యోగము అనే పేరుతో పిలుస్తారు. "స నిశ్చయేన యోక్తవ్యో యోగో నిర్విణ్ణచేతసా" అట్టి ఆత్మ సాక్షాత్కార రూపము యోగము. దుఃఖముచే కలతనొందదని, దుఃఖము వల్ల మీరు ఈ సాధనను, మానని దృఢమైన మనస్సుచే పట్టుదలతో సాధింప తగియున్నది. అందుచేత ఒక్కసారి ఆ మానసిక స్థితిలోకి వెళ్ళిపోదాం. ఏం చెప్పుకున్నామో ఒక్కసారి గుర్తు తెచ్చుకోండి కళ్ళు మూసుకొని. ఆ మౌనంలోకి వెళ్ళిపోండి. శబ్దముకాదు మీరు చూడాల్సింది. శబ్దము వెనకాతల ఉన్న శాంతిని. సాక్షీ స్థితిని, మౌనాన్ని.

### మనకు దీక్ష ఇచ్చేది ఎవరు?

దీక్షా విధానాలు మనం నేర్చుకుంటున్నాం. ఇవి నేర్చుకుంటున్నాం అంటే ప్రతి క్షణం మనం దీక్షను స్వీకరిస్తున్నాం. **మనకు దీక్ష ఇచ్చేది ఎవరు? ఆ జగద్గురువైనటువంటి- ఆ మౌనం. పరాస్థితిలో ఉన్న సమాధి స్థితి. దాన్ని మనం గురు శక్తి , గురు సత్తా అంటూ ఉంటాం.** ఆ దీక్షను మనం మర్చిపోతూ ఉంటాం.





మళ్ళా స్వీకరిస్తూ ఉంటాం. ఆ దీక్షను నిరంతరం గుర్తు ఉంచుకొనే స్థితికి ఈ వారం రోజులలో మనం ఎదగాలి అని నా కోరిక. అప్పుడు మనం ఇళ్ళకు వెళ్ళాక కూడా, ఈ మానసిక స్థితిని ఉంచుకోగలుగుతాం. ఈ మానసిక స్థితిని ఉంచు కోవటమే. మీరేం చేస్తున్నారనేది ముఖ్యం కాదు. ఆ మౌన స్థితిలో ఉండి, ఏ విధమైనటువంటి మానసిక స్థితిలో జీవించాలనేది భగవద్గీత యొక్క 6వ అధ్యాయంలో- క్లీం ,

12వ అధ్యాయంలో-శ్రీం ,

18వ అధ్యాయంలో-హ్రీం

సాధనలను నేర్చుకొంటాం. మిగిలిన అధ్యాయాలు ఏంటీ? వీటి యొక్క వివరణ మాత్రమే.

### సమిత్‌పాణి

6వ అధ్యాయంలో ఉన్న మానసిక స్థితిని నిత్య జీవితంలో ఎలా తెచ్చుకోవాలి అనేది 1 నుంచి 5 అధ్యాయాలలో ఉంది. 12వ అధ్యాయములో చెప్పినటువంటి మానసిక స్థితిని మనం ఎలా తెచ్చుకోవాలి అని చెప్పేవి 7 నుంచి 11 అధ్యాయాలు. 18వ అధ్యాయములో చెప్పినటువంటి మానసిక స్థితిని మనం ఎలా తెచ్చుకోవాలి అని చెప్పేవి 13 నుంచి 17 అధ్యాయాల వరకు. భగవద్గీత యొక్క దీక్షా పరమైనటువంటి సూత్రాన్ని అర్థం చేసుకోవటానికి భౌతిక జగత్తులో ద్విజత్వాన్ని పొందినటువంటి సాధకుడు సాధన చేయాలి. ఉపనిషత్ కాలంలో ఋషుల ఆశ్రమాలకి ఇప్పుడు మీరు చేస్తున్న దీక్షా కార్యక్రమాన్ని నేర్చుకోవటానికి సమిత్‌పాణియై వెళ్ళేవారు. ఆ సమిధలు తీసుకెళ్ళటంలో ఉండే అంతరార్థం ఏమిటంటే- గురువుకి

అప్పుడు యజ్ఞ యాగాదులు చేస్తూ ఉంటే దానికి కావలసినవి ఎండి పోయిన సమిధలు. మిగతా సామాగ్రి అంతా దొరుకుతుందే కానీ, ఎండిపోయినటువంటి కఱ్ఱలు తక్షణమే దొరకవు. అంచేత గురువుకి కావలసిన సమిధలు తీసుకెళ్ళేటటువంటి (సింబాలిజమ్) ప్రతీక చెప్పారు. సమిధ అగ్నిలో పడి, అగ్నిగా మారినట్లే, శిష్యుడు గురువులో (మౌన స్థితిలో) తాను కూడా గురువు అవుతాడు.

### పరాస్థితిలో ఉద్భవించే తరంగాలు

ఇప్పుడు మనం సమిత్ పాణియై వెళ్ళక్కర్లేదు. ఏ పాణియై వెళ్ళాలి?సమాధి స్థితి పాణియై వెళ్ళాలి. అంటే నేను ఆ స్థితిలో ఉండటానికి ఒప్పుకుంటున్నాను. ఇక మిగతాదంతా కూడా, ఆ స్థితిలో ఉండటానికి ప్రయత్నమే తప్ప, ఏమీ లేదు. మనం అనుగ్రహ మాలా మంత్రం చేసినా ఆ స్థితే,టి.వి.చూస్తున్నా ఆ స్థితిలోనే ఉండాలి. ఏ స్థితి?" మౌనం". పరాస్థితి నుంచి ఉద్భవించే తరంగాలవి. ఏ తరంగాలు! చేతనత్వపు తరంగాలు ఉద్భవిస్తున్నాయి. ఆ తరంగాలు పడిపోతున్నాయి. లేస్తున్నాయి, పడిపోతున్నాయి సముద్రంలో అలలు లేచి పడిపోతుంటే సముద్రానికి ఏమౌతుంది? సముద్రం, సముద్రం లానే ఉంటున్నది. చేతనత్వం యొక్క స్థితి, చేతనత్వం లానే ఉంటుంది. ఆ స్థితి వినటానికి " ఇంతేనా? ఏముంది అందులో? " అనిపిస్తుంది. అంచేత జగద్గురువు చాలా స్పష్టంగా చెప్పాడు. ఏమని చెప్పాడు.

*ఇష్టాన్ భోగాన్ హి వో దేవా దాస్యన్తే యజ్ఞభావితాః*
*తైర్దత్తాన ప్రదాయైభ్యో యో భుంక్తే స్తేన ఏవ సః॥ (భ॥గీ॥3-12)*

అర్థము:- మనుజుడు చేయు యజ్ఞములచే సంతోషించి దేవతలు వారికి ఇష్టములైన భోగములనిత్తురు. అట్లు వారిచే నియ్యబడిన ఆ భోగవస్తువులను వారికి సమర్పింపకయే ఎవడు అనుభవించునో అతడు దొంగయే అగును. యత్రో పరమతే





చిత్తం నిరుద్ధం యోగ సేవయా।

*యత్ర చైవాత్మ నాత్మానం పశ్యన్నాత్మని తుష్యతి॥ (భ॥ గీ॥ 6 - 20 )*

అర్థం:- ఏ స్థితిలో మనస్సు యోగాభ్యాసం వల్ల నిగ్రహించబడి శాంతిని పొందుతుందో, యోగి ఎప్పుడు పరిశుద్ధమైన మనస్సుతో పరమాత్మను తనలోనే సందర్శిస్తూ , సంతోషిస్తున్నాడో,

ఆత్మని ఆత్మలోనే చూస్తాడు. మొట్టమొదట అంతే అర్థం అవుతుంది. అక్కడ లేచింది శబ్దము, పడిపోయింది. శబ్దము మొదలు చివర అంతే. మొదట్లో అంతకన్నా అవగాహన కూడా కాదు మనకి. దాంతోనే తృప్తి అవుతాడు. ఆత్మని తుష్యతి. అతనికి అతనే తృప్తి చెందాడు. కానీ మెల్లగా ఏమి అవుతుంది?

సుఖ మాత్యన్తికం యత్తత్ బుద్ధిగ్రాహ్య మతీన్ద్రియమ్।
*వేత్తి యత్ర న చైవాయం స్థితశ్చలతి తత్త్వతః॥( భ॥ గీ॥ 6 - 21 )*

అర్థం:-ఎచటనున్నవాడై యోగి(ఇంద్రియములకు)గోచరంకానిదియు,(నిర్మల) బుద్ధిచే గ్రహింపబడదగినదియు అంతయు లేనిదియునగు సుఖమును అనుభవించు చుండునో, మరియు స్వానుభవమునుండి ఏమాత్రం చలింపకుండునో,

### ఇంద్రియాలు ఏ స్థితిలో పనిచేయవు

మెల్లిమెల్లిగా ఇంద్రియాతీతమైనటువంటి ఆ విభూతి వస్తుంది. విశుద్ధి చక్రం దగ్గర ఆకాశమే ఉండేది. విశుద్ధి చక్రము దగ్గర ఉండేటటువంటి తత్త్వము ఆకాశము. ఆకాశానికి లక్షణాలు, గుణాలు ఏవుంటాయి? ఇంద్రియాలు అక్కడ పనిచేయవు. ఎప్పుడు? శబ్దోచ్చారణ జరిగితే. మౌనంలో చెవులు ఏ పనీ చెయ్యవు. అంచేత బుద్ధి గ్రాహ్య మతీన్ద్రియమ్. అతీంద్రియం, ఇంద్రియాతీతమైనటువంటి బుద్ధి ద్వారా మాత్రమే పట్టుకొనగలిగినటువంటి, ఆ ఆత్యన్తికమైనటువంటి సుఖమును, మనం మెల్లిమెల్లిగా అర్థం

చేసుకొంటాం.'' వేత్తి యత్ర న చైవాయం స్థితశ్చలతి తత్త్వత: ''అప్పుడు దాని యొక్క తత్వాన్ని అర్థం చేసుకొని చెదరకుండా ఉంటాడు. అర్థం అయ్యిందా ఆ స్థితి ఏంటో. ఆ స్థితి మీకు పట్టుకోవటానికి దొరికిందా లేదా? దానికి పరీక్ష చెప్తున్నాడు జగద్గురువు.

## ప్రపంచంలో పొందగలిగేది

'' యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తత: '' ఆ స్థితిలోకి వచ్చేసి పట్టుకోగలిగితే, ఇంక అంతకు మించిన లాభము ప్రకృతిలో లేదు అని మనకు స్పష్టంగా బోధపడిపోతుంది. శ్రీ కృష్ణుడు చెప్పాడు కనుక కాదు. శ్రీకృష్ణుడు గ్యారెంటీ ఇస్తున్నాడని అర్థం అయితే ఖచ్చితంగా ఈ అనుభూతి వస్తుంది మనకి. అర్థం కానంత వరకు రుబ్బుతూ ఉండటమే, ఆ స్థితిలో పడుతూ ఉండటమే. ఆ స్థితి వచ్చేస్తే మొట్ట మొదట మీకు తెలిసేందంటే ఈ స్థితి కాక ప్రపంచంలో పొందగలిగేది ఏమీ లేదని.

'' యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తత: '' అక్కడ స్థితమైనప్పుడు గురుతరమైనటువంటి ఎన్ని కష్టాలు వచ్చినా, బాధలు వచ్చినా అతడు చలించడు. రెండు వ్యతిరేకాలు చెబుతున్నాడు. ఒకటి చాలా సుఖము, రెండోది చాలా దుఃఖము వచ్చినా కూడా అవి అలా అనిపించవు అని. బయట వాళ్ళకి అనిపిస్తుంది, మీకు ఇంత దుఃఖము వచ్చేసింధా అని. అంటే దుఃఖ పడాలి కాబోలు అనుకుంటాడు. కానీ వీడికి మాత్రం అది దుఃఖము అనిపించదు.

'' తం విద్యా దుఃఖ సంయోగ వియోగం యోగ సంజ్ఞితమ్ '' ఈ విద్య ఎలా ఉంటుందంటే ఏ విధమైనటువంటి దుఃఖము వాడితో సంయోగం చెందదు. అంటే దుఃఖ స్పర్శ వాడికి అంటదా! ఏ రకమైన





దుఃఖము వాడికి అంటదు. బాధ్యత కాబట్టి చేస్తాడు తప్ప, బాధ ఉంది కనుక చేయడు.

*తం విద్యా దుఃఖ సంయోగ వియోగం యోగ సంజ్ఞితమ్ ।*
*స నిశ్చయేన యోక్తవ్యో యోగో నిర్విణ్ణచేతసా ॥ ( భ॥ గీ॥ 6 - 23 )*

అర్థము:- దుఃఖసంబంధము లేశమైననూ లేని అట్టి స్థితినే యోగము (ఆత్మైక్యము, ఆత్మ సాక్షాత్కారము) అని ఎరుగవలెయును. అట్టి ఆత్మసాక్షా త్కార రూప యోగము దుఃఖముచే కలతనొందని ధీర మనస్సుచే పట్టుదలతో సాధింపదగి యున్నది.

## చిత్రమైన అనుభూతి

అలాంటి ధీరమైన మనస్సుతోనే, పట్టుదలతోనే ఈ మౌన సాధన, పరమ స్థితి సాధన క్లీం సాధన చేయవలసి ఉన్నది. ఇందాక మనం చెప్పుకున్న సాధనల ఫలితాలు వివరిస్తున్నాడు.

*సఙ్కల్ప ప్రభవాన్ కామాన్ త్యక్త్వా సర్వానశేషత: ।*
*మనసై వేన్ద్రియ గ్రామం వినియమ్య సమన్తత:॥ ( భ॥ గీ॥ 6 - 24)*

*శనై శ్శనై రుపరమేత్ బుద్ధ్యా ధృతి గృహీతయా ।*
*ఆత్మ సంస్థం మన: కృత్వా న కిఞ్చిదపి చిన్తయేత్ ॥(భ॥గీ॥ 6 - 25 )*

అర్థం:- సంకల్పం వల్ల కలిగే సకల వాంఛలను సంపూర్ణంగా విడిచిపెట్టి, ఇంద్రియాలన్నింటినీ సమస్త విషయాల నుంచి మనస్సుతోనే మళ్లించి, బుద్ధి ధైర్యంతో మనస్సును ఆత్మ మీదే నెమ్మదిగా నిలిపి చిత్త శాంతి పొందాలి. ఏ మాత్రము ఇతర చింతనలు పొందకూడదు.

సంకల్పములు వదిలేస్తాము. మౌనంలో సంకల్పములు లేవు. ఏం చెప్పుకున్నాం మనం ఇందాక? మనం సాధన చేస్తున్నప్పుడు సంకల్పం చేస్తుంటే తప్ప శబ్దోచ్ఛారణ చేయలేము. ఓం..... అనాలి. ఓం అనిన తరువాత భూర్ భువః స్వః అనాలి. తరువాత హ్రీం......

అనాలి. ఇదంతా సంకల్పమే కదా. లేకపోతే అదే వరుసలో మంత్రాల ఉచ్చారణ చేయలేరు మీరు. మెల్లిమెల్లిగా మీకు విచిత్రమైన అనుభూతి వచ్చి ఉంటుంది. మంత్రాక్షరాలు దొర్లటం మొదలుపెడతాయి. ఇంక మీ సంకల్పం ఏమీ లేదు. కొంచెం వేగంగా చేస్తున్నప్పుడు మీరు గమనించి ఉంటారు. గులకరాళ్ళ మీద కాలు పడుతున్నప్పుడు కాలు ఎలా జారుతుందో, శబ్దాలు అలా జారతాయి. ఇక మీ సంకల్పం ఉండదక్కడ. మంత్రం దాని పని అది చేసుకుంటూ ఉంటుంది. అలాంటి స్థితి ఒకటి వస్తుంది మంత్ర జపానికి. మౌన స్థితి పొందటానికి ముందు సాధకుడు ఏ ప్రయత్నం చేసినా సరే మంత్ర జపమే అక్కర్లేదు. ఏ విధమైన సాధన చేసినా కూడా, ఆ సాధన ఏ విధమైన సంకల్పములు లేని స్థితి నుంచి వెలువడుతుంది. సంకల్పం లేకుండా పనులు ఎలా చేయగలుదు తాము?

### ఎటో వెళ్లిన మనస్సు

మీరు విష్ణు సహస్రనామం ఎట్లా చదువుతున్నారు. గుర్తు చేసుకోండి అది. అప్పుడు అర్థం అవుతుంది నేను చెప్పినదేమిటో. బాగా అలవాటు పడితే ఏవౌతుందంటే మనస్సు ఎక్కడికో వెళ్ళిపోతుంది. మంత్రాలు చదివేస్తూ ఉంటారు. మీకు కంఠతా రాదు లలితా సహస్రనామం గుర్తుంచుకోండి. మీకు కంఠతా వచ్చింది కాబట్టి చదివేసారేమో! పుస్తకం మూసి చదవండి మీకేమి రాదు. మధ్యలో అంటే 30 శ్లోకాలు.... చదివేసాక మనస్సు ఎక్కడికో వెళ్ళిపోయింది. మళ్ళా శ్లోకం చదువుతాం. మళ్ళా గుర్తుకు వస్తుంది మనస్సు ఇక్కడలేదని. చుట్టుప్రక్కల చూస్తాం. ఇది నాకు జరిగిన సంఘటనే. మీకు జరిగింది కాదు. చూస్తే మీ మొహాలలో ఆశ్చర్యం కనిపించదు. అంటే శ్లోకాలు నేను బాగా చదువుతున్నానన్నమాట. మంత్రం





చదువుతున్నాననేటటువంటి సంకల్పం లేదు. మనస్సు ఎక్కడ ఉంది? ఎక్కడో ఉంది. మరి అది చేయగలిగినప్పుడు ఇదెందుకు చెయ్యలేరు. కానీ తేడా ఉంది ఇక్కడ. పై ఉదాహరణలో మనస్సు ఎక్కడికో వెళ్ళిపోయింది. ఇక్కడ మనస్సు మౌనంలో లీనమైపోయి ఉంటుంది. ఆ తేడా వస్తుంది సాధనలో. ఇప్పుడు ఏమైంది? మనస్సు బాహ్య జగత్తులోకి వెళ్ళిపోయింది. ఎక్కడో తిరుగుతుంది. కానీ ఈ సాధన చేస్తున్నప్పుడు, ఈ జపం చేస్తున్నప్పుడు దొర్లుతుంది ఆ మంత్రం. దొర్లుతుంది ఆ మంత్రాక్షరము. అప్పుడు మీరు మనస్సులో లేరు, బుద్ధిలోకి వెళ్ళారు. పై ఉదాహరణలో మనస్సు బాహ్య జగత్తులో లీనమైనది. ఇక్కడ బుద్ధిలో లీనమైనది. దాన్ని వివరిస్తు న్నాడు అర్థం చేసుకోండి.

సంకల్పం వలన కలిగెడు కోరికలన్నిటిని పూర్తిగా విడిచి పెట్టి మనస్సుచే ఇంద్రియాలు నలుప్రక్కల నుండి బాగుగా నిగ్రహించి, (బాహ్య జగత్తుకు వెళ్ళకుండా) ధైర్యముతో కూడిన బుద్ధిచే, ఆత్మయందే లయం చేయాలి. ధైర్యము, ధైర్యము, ధైర్యము అనే మాట చాలా చోట్ల వాడుతున్నాడు. (ఇందుకు ధైర్యమెందుకు అనే ప్రశ్న రావాలి మీకు) అక్కడ ఆ రహస్యం ఉంది. దీని ముందు ఏ మాట అన్నాడు? ఆత్మ సాక్షాత్కార యోగము దుఃఖముచే కలతనొందదు అని. ధీర మనస్సుచే అంటే ధైర్యము ఉన్న మనస్సుతో, (ధైర్యం కావాలి మీకు) ధైర్యం ఎందుకు కావాలంటే, చాలా అద్భుతమైనటువంటి లాభాలు వస్తాయి కనుక. మామూలు వ్యక్తి చెప్పడం లేదు, శ్రీ కృష్ణుడు చెబుతున్నాడు. మరి ఆ లాభాలు ఏమైనా కన్పిస్తున్నాయా మీకు.

## మనస్సుని ఎదిరించే ధైర్యం కావాలి

నాకూ కనిపించటం లేదు. ధైర్యం ఉంటే తప్పు చెయ్యం. ధైర్యం అంటే ఏది? నీ ప్రక్కవాళ్ళు అడుగుతారు. నువ్వు గాయత్రీ చెయ్యటం మొదలుపెట్టేవా? అందుకే నీకు తలనొప్పి వచ్చింది. చెయ్యని వాడెవడికీ తలనొప్పి రాదా ఈ ప్రపంచంలో? వీడు గాయత్రీ చేస్తున్నాడు కాబట్టి వచ్చింది అంటాడు. ధైర్యం కావాలి. గాయత్రీ వల్ల తలనొప్పి రాలేదు. మిగతా కారణాల వల్ల తలనొప్పి వచ్చింది అని తెలియాలి. అదే విధంగా అద్భుతమైనటువంటి సుఖము, ఇంతకంటే లాభం ప్రపంచంలో మరొక్కటి లేదు అని చెబుతున్నాడు ఆ మౌనం గురించి, ఆ పరాస్థితి గురించి. అనిపిస్తోందా మనకది? ఎన్ని రకాలుగా చూసుకున్నా - ఏంటి అక్కడ మనకి లాభం, ఏంటిట అక్కడి గొప్ప అని. మీ మనస్సే మీకు ఎదురు తిరుగుతుంది. అందుకే మనస్సుని నిగ్రహించుకోవాలి. అంతే కాక ఆ సుఖానికి తగిన లెవల్లో దుఃఖాలు వస్తాయి. తట్టుకోవాలి. శ్రీకృష్ణుడు, ఋషులు, యోగులు కోట్లాది సంవత్సరాల బట్టి చెప్పే మాటలే ఇవి. మనకి అవగాహన లేకపోవచ్చుగాక, కాని ధైర్యం ఉండాలి. లేకపోతే రెండవ రోజు వదిలి పెట్టేస్తాం. మనం కొన్ని నియమాలు పెట్టుకుంటాం.

ప్రతీ అమావాస్య- పౌర్ణమికి ఏదో చేద్దామని. మొదటి అమావాస్యకి కొంతమంది చేస్తారు. రెండవ అమావాస్యకి నేను గుర్తు చెయ్యవలసి వస్తుంది. ఎందుచేత? చెప్పినటువంటి నియమాలు, చెప్పినటువంటి నియమాలు వెనక ఉన్న రహస్యాలు అర్థం కావు మనకి. ఎందుకు చెయ్యమంటున్నామో అది చెప్పినా అర్థం కాదు. అప్పుడేం కావాలి? ధైర్యం కావాలి. లేదూ నేను దీన్ని ఆచరించి తీరతాను





అనుకోవాలి. ఆచరించటం వల్ల ఏమౌతుంది. అప్పుడు ఆ మానసిక స్థితి ఎలా వస్తుంది." శనైశ్శనై రుపరమేత్ బుద్ధ్యా ధృతి గృహీతయా " పోతూ ఉంటుంది మనస్సు కాబట్టి.

శనైశ్శనై రుపరమేత్ బుద్ధ్యా ధృతి గృహీతయా।
ఆత్మ సంస్థం మనః కృత్వా న కిఞ్చిదపి చిన్తయేత్ ॥(భ॥గీ॥ 6 - 25 )

అర్థము:- ఇంద్రియాల నుంచి మనస్సు మళ్లించి, బుద్ధిని ధైర్యంతో ఆత్మమీదే నెమ్మదిగా నిలిపి చిత్త శాంతి పొందాలి. ఏ మాత్రమూ ఇతర చింతనలు చేయకూడదు.

ఆ మౌనంలోకి వెళ్ళనున్నాం. క్లీం ఇంకేం ఆలోచించవద్దు అంటాడు. " న కిఞ్చిదపి చిన్తయేత్ " ఏం ఆలోచించకండి మీరు అంటే మౌనంగా ఉండి పొమ్మనా? మౌనంగా ఉండద్దు మీరు. మంత్రోచ్చారణ కొనసాగించండి మీరు. మంత్రోచ్చారణ కొనసాగిస్తున్నప్పుడు ఇంక దేని మీదా దృష్టి ఉండకూడదు. మనస్సు ఎక్కడికో వెళ్ళిపోతూ ఉంటుంది. వెళ్ళిపోతూ ఉంటే ఏం చెయ్యాలట?" బుద్ధ్యా ధృతి గృహీతయా " బుద్ధి ద్వారా, శక్తి ద్వారా దాన్ని లాక్కురావాలి, చాలా మంచిది, చాలా గొప్పది, చాలా అద్భుతమైనది అని గుర్తు చేసుకుంటూ-

శనైశ్శనై రుపరమేత్ బుద్ధ్యా ధృతి గృహీతయా।
ఆత్మ సంస్థం మనః కృత్వా న కిఞ్చిదపి చిన్తయేత్ ॥(భ॥గీ॥ 6 - 25 )

యతో యతో నిశ్చరతి మనశ్చఞ్చల మస్థిరమ్।
తతస్తతో నియమ్యైత దాత్మన్యేవ వశం నయేత్ ॥ (భ॥గీ ॥ 6 - 26)

అర్థము:- ఇంద్రియాల నుంచి మనస్సు మళ్లించి, బుద్ధిని ధైర్యంతో ఆత్మమీదే నెమ్మదిగా నిలిపి చిత్త శాంతి పొందాలి. ఏ మాత్రమూ ఇతర చింతనలు చేయకూడదు. చంచలము, అస్థిరము అయిన మనస్సు ఏయే విషయాల మీదకు వెళుతుందో, ఆయా విషయాల మీద నుంచి దానిని మళ్ళించి ఆత్మ మీదే నిలకడగా ఉంచాలి.

మనస్సు వింటుందా? ఎక్కడికెక్కడికో పోతూ ఉంటుంది మధ్యలో, పోనీ దాని స్వభావం అది.ఎక్కడికెక్కడైనా వెళ్ళనివ్వండి దాన్ని. కానీ మళ్ళీ మీ ప్రయత్నాల వల్లే 'వశం' న యేత్ వశం చేసుకుని మళ్ళీ ఆ గ్యాప్‌లోకి తీసుకురావాలి. మళ్ళీ ఆ సంధిలోకి తీసుకురావాలి. అక్షరము, అక్షరములకు మధ్య ఉన్నటువంటి సంకల్ప రహితమైనటు వంటి, ఏ స్థితిలోంచి శబ్దము ఉత్పత్తి అయి మళ్ళీ ఏ స్థితిలోకి శబ్దం పడిపోతోందో, ఆ స్థితిలోకి మనస్సుని తీసుకురావాలి.

## స్పందనలో ఏకత్వం ఎందుచేత?

అంచేత వాడు మౌనంగా కూర్చోలేడు. చాలా తీవ్రమైనటువంటి ప్రయత్నం చేస్తాడు వాడు. ఈ లోపల మనస్సు మళ్ళా ఎక్కడికో వెళ్ళిపోతుంది. వెళ్ళిపోతే ఏంచెయ్యాలి? పై రెండు శ్లోకాల్లో చెప్పాడు.

*శనై శ్శనై రుపరమేత్ బుద్ధ్యా ధృతి గృహీతయా,*
*ఆత్మ సంస్థం మనః కృత్వా న కిఞ్చిదపి చిన్తయేత్ ॥(భ॥గీ॥ 6 - 25 )*

అర్థము:- ఇంద్రియాల నుంచి మనస్సు మళ్లించి, బుద్ధిని ధైర్యంతో ఆత్మమీదే నెమ్మదిగా నిలిపి చిత్త శాంతి పొందాలి. ఏ మాత్రమూ ఇతర చింతనలు చేయకూడదు.

మెల్లిమెల్లిగా తీసుకురండి. భౌతిక జగత్తులో అనేక కష్టాలు ఉంటాయి. అనేక సుఖాలుంటాయి, అనేక కోరికలు ఉంటాయి. ఇవన్నీ కూడా ఏమిటి? ఆ ఆత్మ అనేటటువంటి ఒకే ఒక విశాలమైనటువంటి, అనంత మైనటువంటి చేతనత్వం . వచ్చే స్పందనలు ఆ చేతనత్వం నుంచే వస్తాయి కనుక అంతా ఒకే లాగ వుంటాయి. కనుకే అది చెప్పే మాటలకు ఒకేలాగ స్పందిస్తున్నాం. ఒకేలాగ ఎందుకు స్పందించగలుగుతున్నాం? **ఒకే చేతనత్వం ఉంది కనుక.** ఒకే అనుభూతి ఉంది కనుక. ఆ ఒకే అనుభూతి కలిగినటువంటి చేతనత్వంలో ఓ కష్టం వచ్చినా, సుఖం వచ్చినా, ఏది వచ్చినా





' నకిఞ్చిదపి చిన్తయేత్ '. దాన్ని గురించి వాడేమి ఆలోచించడు. సాధకుడాలోచించడు. నిరంతరం సాధనలో కూర్చుంటాడు. మరి బాధలు ఒప్పుకుంటాయా ఏమిటి? కెలుకుతూ ఉంటాయి. కెలుకుతూ ఉంటే ఏం చెయ్యాలి?

*యతో యతో నిశ్చరతి మనశ్చఞ్చల మస్థిరమ్ ,*
*తత స్తతో నియమ్యైత దాత్మన్యేవ వశం నయేత్ ॥(భ॥ గీ॥ 6 - 26)*

అర్థం :- చంచలమూ, అస్థిరమూ అయిన మనస్సు ఏ ఏ విషయాలమీదకు వెళుతుందో ఆయా విషయాల నుంచి దానిని మళ్ళించి ఆత్మ మీదే నిలకడగా ఉంచాలి.

## శ్రీకృష్ణుడు కూడా చెయ్య లేనిది

మీ యొక్క ప్రయత్నంతోనే మళ్ళీ మళ్ళీ దాన్ని తీసుకొచ్చి పట్టుకోండి. ఎందుకు నీ యొక్క ప్రయత్నంతోనే అని అన్నాడు?వాళ్ళకి తెలుసు శిష్యుల యొక్క ప్రయత్నం వల్లే జరుగుతుందని." గురువుగారూ మీరు నా నెత్తిన చెయ్యిపెట్టండి, నా బదులు సాధన చేసెయ్యండి" అంటారని. అదొక్కటే జగద్గురువు అయిన శ్రీకృష్ణుడు కూడా చెయ్యలేడు. ఈ సాధన, ఈ విధానాన్ని మీరు మాత్రమే చేసుకోవాలి. ఎక్కడెక్కడికి మనస్సు వెళితే అక్కడక్కడ నుంచి మనస్సుని మీరే తీసుకురావాలి తప్ప ఒక వ్యక్తి మీ బదులు దాన్ని చెయ్యలేడు.

*ప్రశాన్త మనసం హ్యేనం యోగినం సుఖ ముత్తమమ్,*
*ఉపైతి శాన్తరజసం బ్రహ్మభూత మకల్మషమ్॥ (భ॥గీ॥ 6 - 27)*

అర్థం:- ప్రశాంతమైన మనస్సు కలిగినవాడు, కామ క్రోధాది ఉద్రేక కారణాలకు అతీతుడు, పాపరహితుడు ,బ్రహ్మ స్వరూపుడు అయిన యోగ పురుషుడికి పరమ సుఖం లభిస్తుంది.

ఎందుకు మిమ్మల్ని అలా చెయ్యమన్నాడు. ఎందుకు ఆ విధంగా చెయ్యమన్నాడు? ప్రశాంత మనసం హ్యేనం

ప్రశాంతమైనటువంటి మనస్సు మీకే లభిస్తుంది. ఏ విధమైనటువంటి ఆ వేదనలు మీ మనస్సులో ఉండవు. బయట ఎటువంటి చికాకులయినా ఉండవచ్చు. బాహ్య పరిస్థితులు మిమ్మల్ని మంటల్లోకి తోసేస్తూ ఉండి ఉండవచ్చు. ప్రహ్లాదుడికి ఏం జరిగింది? కానీ ప్రహ్లాదుడి స్థితి ఎలా ఉంది? అదీ ప్రశాంత మనసం హ్యానం. చాలా మంది ఈ సాధనలో ఓ ప్రశ్న వేస్తూ ఉంటారు. ఈ బాధ లేకుండా ఉంటే మేం చెసెయ్యగలుగుతాం అని. అది అడగొద్దు అంటాడు శ్రీకృష్ణుడు. జరగదు అది. ఎందుచేత జరగదు అంటే, ఆ బాధ లేని స్థితే ఉంటే, ఈ స్థితి ఏమిటో అర్థం కాదు. మీకు ప్రశాంతత ఎప్పుడు లభిస్తుంది? బయట మంటెక్కుతూ ఉంటే. బయట మంటలు లేకుండా నేను ప్రశాంతమైన సాధన చేస్తాననుకుంటే ఎలా చెయ్యగలవు నువ్వసలు? అసంభవము. అంచేత సాధనకి కుంతిదేవి కూడా అదే అడుగుతుంది, నాకు దుఃఖం ఇయ్యి బాబు అని. దుఃఖం లేకుండా నేను చాలా సుఖంగా ఉన్నప్పుడు సాధన చేస్తాను అంటే చెయ్యలేవు. చేసినా సాధనలో తీవ్రత ఉండదు. అంచేత బాధలు, కష్టాలు భగవంతుడి వైపు తీసుకెళ్ళేటటువంటి అద్భుతమైన వరాలు. ఆ వరాలని మనం వదిలేసుకుంటున్నాం. మళ్ళీ దాన్నే ఇక్కడ గుర్తు చేస్తున్నాడు.

*ప్రశాన్త మననం హ్యానం యోగినం సుఖ ముత్తమమ్।*
*ఉపైతి శాన్త రజనం బ్రహ్మభూత మకల్మషం॥* *(భ॥గీ॥ 6 - 27)*

అర్థం:- ప్రశాంత చిత్తుడు, కామ క్రోధాది వికారములు లేని వాడను, బ్రహ్మరూపమును పొందిన వాడును, దోషరహితుడు అగు ఈ ధ్యాన యోగిని సర్వోత్తమమగు సుఖము పొందుచున్నది.

మీకు సర్వోత్తమైన సుఖం వస్తుంది. ఈ సాధనలో వాడు అలా కూర్చుండి పోయి ఆ విధమైన స్థితిలో వాడు ఉంఢిపోయి ఆ మౌనము



భగవద్గీత – దీక్షలు

ఆ సమాధి స్థితి,ఆ గ్యాప్ కనుక పట్టుకోగలిగితే అంతకు మించిన సుఖం ప్రపంచంలో ఏదీ లేదన్న గ్యారెంటీ మాత్రం అందరు ఇచ్చేది. సమస్త ఋషులు, సమస్త యోగులు ఈ ఒక్క విషయంలో తేడా చూపరు. వారు చెప్పేదేమంటే అంతకు మించినటువంటి సుఖము మరి వేరేదీ లేదు అని. దాన్ని పొందుతున్నావు కదా! మరి కష్టంలో నువ్వు ఎలా ఉన్నావు అంటాడు? కష్టంలో ఉన్నాం అంటే అర్థం ఏమిటి? నువ్వు ఆ స్థితిని అనుభూతి చెందలేదు. సరే ప్రయత్నం చెయ్యి

*యతో యతో నిశ్చరతి మనశ్చఞ్చల మస్థిరమ్।*
*తతస్తతో నియమ్యైతదాత్మ న్యేవ వశం నయేత్॥* *(భ॥గీ॥ 6 - 26)*

అర్థము:- మనస్సు నిన్ను ఎక్కడెక్కడకికి తీసికెళ్ళిపోతుందో? వద్దు, వెళ్ళకు మనస్సుతో పాటు, మళ్ళీ మళ్ళీ మళ్ళీ ఆ సరైన పాయింట్ వైపుకి తీసుకురా దాన్ని.

*ఉపైతి శాన్త రజనం బ్రహ్మ భూత మకల్మషం*

ఏ విధమైనటువంటి విషయమూ లేనటువంటి ఆ బ్రాహ్మీ స్థితిని నీవు పొందగలుగుతావు.

*యుఞ్జన్నేవం సదాత్మానాం యోగీ విగత కల్మషః*
*సుఖేన బ్రహ్మ సంస్పర్శం అత్యన్తం సుఖమశ్నుతే॥* *(భ॥గీ॥ 6 - 28)*

అర్థం :- ఇట్లెల్లప్పుడు ఆత్మాను సంధాన మొనర్చుచు సాధనలు సల్పు యోగి మలిన రహితుడై అనాయాసముగ నాశరహితమగు శాశ్వతమగు బ్రహ్మానందమును పొందును.

అంచేత నీ మనస్సుని ఎల్లప్పుడు ఆత్మ యందే నిలుపుతూ ఉండు. నువ్వు ఏది చేస్తున్నా ఆత్మ యందే ..... అంటే ఏది? ఆత్మ అంటే అర్థం అయింది కదా ఇప్పుడు? ఏ విధమైనటువంటి వికారాలు లేనటువంటి, ఏ విధమైన సంకల్పాలు లేనటువంటి, ఏ విధమైన కోరికలూ లేనటువంటిది. ఓ నిశ్చల మైనటువంటి - ఏ విధంగా గాలి

రహితమైనటువంటి స్థితిలో దీపము కదలకుండా, మెదల కుండా ఎలా స్థిరంగా ఉంటుందో అలా ఆ ఆత్మ యొక్క చేతనత్వంలో ఏ విధమైన స్పందనా లేకుండా ఉండిపోతాడు. ఉండిపోతే ఏమవుతుందిట వాడికి?

### *ఎదురు చూసిన పెన్నిధి లభించిన వేళ*

***సుఖేన బ్రహ్మ సంస్పర్శం అత్యన్తం సుఖమశ్నుతే। (భ।గీ।6-28)***

బ్రాహ్మీ స్థితి యొక్క స్పర్శ అప్పుడు వాడికి తగులుతుంది. దాన్నే స్పర్శ దీక్ష అంటాం. గురువు ఇచ్చే స్పర్శకాదు. ఆ బ్రహ్మ యొక్క స్పర్శ, గురుసత్తా యొక్క స్పర్శ అత్యంత సుఖాన్ని ఇస్తుంది. ఒకసారి ఆ సుఖం పొందిన తరువాత ఇంకవాడు' నదుఃఖేన గురుణాపి విచాల్యతే' ఎంత భయంకరమైనటువంటి దుఃఖం వాడి నెత్తి మీద వచ్చి పడినా వాడు కదలడింక. ఏ విధమైనటువంటి మార్పురాదు వాడికి.

*సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని।*
*ఈక్షతే యోగ యుక్తాత్మా సర్వత్ర సమదర్శనః॥ (భ॥గీ॥ 6 - 29)*

అర్థం :- ఆ యోగసిద్ధుడగు మహాత్ముడు సర్వభూతములయందు ఆత్మను, ఆత్మ యందు సర్వభూతములను దర్శించుచు, నానాత్వమందు ఏకత్వమును, ఏకత్వమందు నానాత్వమును దర్శించుచు సమదృష్టి కలిగియుండును. ఆత్మనే యోగి తన నిజ స్వరూపముగ గాంచును.

అర్థం అయినట్లున్నా పై శ్లోకంలో బెదిరిస్తాడు జగద్గురు. అంత సులభంగా వచ్చెయ్యదది. ఈ అనుభూతి నీకు వచ్చింది. అత్యంత ఆనందదాయకమైనటువంటి అనుభూతి నీకు వచ్చింది. మళ్ళీ పోతూ ఉంటుంది, వస్తూ ఉంటుంది. మళ్ళీ పోతూ ఉంటుంది. వచ్చి పోతే





అది ఇంకా బాధ. అంతేకదా! అద్భుతమైనటువంటి సుఖాన్ని అనుభవించాం. మళ్ళీ ఏమయిందా సుఖం? పోయింది. క్రిందకు ఎందుకు పడ్డావు? మనస్సుని నువ్వు వశం చేసుకోలేదు. అసలు మనస్సుని వశం చేసుకుని, అక్కడే ఉంచుకుంటే ఆ సుఖం నుండి నువ్వు తప్పుకోలేవు. ఆ సుఖం నుంచి తప్పుకోకుండా ఉండాలి అంటే ఏం చెయ్యాలి, ఆ సుఖాన్ని సరైనదిగా చెయ్యాలి. అంటే ఏం చెయ్యాలి? దానికి సూచన చెపుతున్నాడు.

సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని।
*ఈక్షతే యోగ యుక్తాత్మా సర్వత్ర సమదర్శనః॥(భ॥గీ॥ 6 - 29)*

అర్థం :- ఆ యోగసిద్ధుడగు మహాత్ముడు సర్వభూతములయందు ఆత్మను, ఆత్మ యందు సర్వభూతములను దర్శించుచు, నానాత్వమందు ఏకత్వమును, ఏకత్వమందు నానాత్వమును దర్శించుచు సమదృష్టి కలిగియుండును. ఆత్మనే యోగి తన నిజ స్వరూపముగ గాంచును.

ఆ యోగంతో కూడినటువంటి వాడు చరాచర ప్రాణి కోటి యందు సమదృష్టి గలవాడై, తన్ను సర్వ భూతములందు ఉన్నవాడిగను, సర్వభూతములు తన యందున్నదిగను, చూచుకొనుచున్నాడనుకోడు వాడు. వాడికి తెలుస్తుంది. అనుకోవటం వేరు, తెలియటం వేరు. ఆ మౌన స్థితి, ఆ బ్రాహ్మీ స్థితి కనుక మిమ్మల్ని ముట్టుకుంటే ఆ స్పర్శ కనుక మీకు తగిలితే.....

### *తలని పోగొట్టుకున్న వివేకానంద*

వివేకానంద రామకృష్ణపరమ హంసని అడుగుతూ ఉండేవాడు " నాకు ఆ ఫీలింగ్, ఆ స్పర్శ ఎలా ఉంటుందో అది ఇయ్యమని". ఈయన వస్తుందిలే అనేవాడు. ఎప్పుడో ఒక రోజు వివేకానంద, ఆయన స్నేహితుడు కలకత్తాలో ఉన్నప్పుడు (రామకృష్ణ పరమహంస అక్కడికి

కొంచెం దూరంలో దక్షిణేశ్వరంలో ఉన్నాడు) కూర్చుని మెడిటేషన్ చేయటం మొదలెట్టినప్పుడు వివేకానంద ఇంక అరవటం మొదలు పెట్టేడు." నాశరీరమో, నాశరీరమో, నా శరీరమో" అని. తల ఒక్కటే ఉందిట. శరీరం ఎక్కడికి పోయిందో తెలియలేదుట వివేకానందకి. శరీరం అక్కడే ఉంది. కాని శరీరం ఉందనే అనుభూతి పోయిందతనికి

ఈ పక్కనున్న స్నేహితుడికి ఏం చెయ్యాలో తెలియక పరిగెత్తేడుట రామకృష్ణ పరమహంస దగ్గరికి. " అనుభవించనీ వాడి ఖర్మ . నేను చెప్తే వినలేదు. కావాలన్నాడు కదా ఆ అనుభూతి వచ్చింది కదా! అవస్థపడనీ తెలుస్తుందదేమిటో "అన్నాడు. అన్ని చోట్ల తానే ఉన్నాను అనే అనుభూతి రావటానికి ముందు వీడు మాయమవుతాడు, వాడు లుప్తం అవుతాడు. వీడు లుప్తం అయినప్పుడు అన్ని చోట్ల వీడే ఉంటాడు. అది చాలా తమాషాగా ఒక్కొక్క సాధకుడికి ఒక్కొక్కలాగా వస్తుంది. వివేకానంద కొచ్చినట్లే రాదు. ఆయన సంస్కారాలు వేరు మన సంస్కారాలు వేరు. ప్రతీ వ్యక్తి సంస్కారాలు వేరు. కానీ ఈ భావం మాత్రం గ్యారెంటీగా ధృడపడుతుంది, ఏ భావం?

*సర్వభూత స్థమాత్మానం సర్వభూతాని చాత్మని।*
*ఈక్షతే యోగ యుక్తాత్మా సర్వత్ర సమ దర్శనః॥ (భ॥గీ॥ 6 - 29)*

**అర్థం:-** యోగ సిద్ధి పొందినవాడు సమస్త భూతాల పట్ల సమభావం కలిగి, సర్వభూతాలలో తన ఆత్మనూ, తన ఆత్మలో సర్వ భూతాలనూ సందర్శిస్తాడు.

అన్ని భూతాలలోనూ తనున్నాడు. తమాషా అయినటువంటి అసంభవమైనటువంటి సంభవం అది.

## ఉరిశిక్ష పడినా యోగి అయ్యాడు

ఇదే అనుభూతి వచ్చింది. ఈ అనుభూతి వల్లే స్వాతంత్ర్య సంగ్రామంలో బాంబులు వెయ్యాలి,అది వెయ్యాలి,ఇదివెయ్యాలి.





హింస లేకుండా స్వాతంత్ర్యం రాదు- అనేటటువంటి వ్యక్తి హఠాత్తుగా, యోగిగా మారిపోయాడు. యోగిగా అప్పుడే మారిపోయాడు. జైలులో ఉన్నాడు, ఒక బాంబు కేసు - కకోరీ బాంబు కేసులో ఇరుక్కున్నాడు. గ్యారెంటీగా ఉరిశిక్ష పడుతుంది అనుకున్నారు జైల్లో వున్నప్పుడు. ఈ భావం గల శ్లోకమే చూశాడు అరవిందో.

*" వాసుదేవస్సర్వమితి స మహాత్మా సుదుర్లభః " (భ।గీ। 7-19)*

**అర్థము:-** జగత్తు సర్వమూ వాసుదేవమయం అనే జ్ఞానంతో నన్ను ఆశ్రయిస్తాడు.

రెండిటికీ అర్థం ఒకటే, అంటే ఏమిటి?

" సర్వభూత స్థమాత్మానం సర్వభూతాని చాత్మని " అంటే సర్వ భూతములలోనూ తాను ఉన్నట్లు, అందరూ ఉన్నట్లు అనుభూతి వచ్చేసి ఈక్షతే - అంటే చూస్తాడు ఎప్పుడు? యోగ యుక్తాత్మా - ఈ యోగంలో ఉన్నటువంటి వాడు సర్వత్రః సమదర్శినః - అన్ని చోట్లా కూడా

ఆ బ్రాహ్మీ స్థితిలో అరవిందో ఉన్నప్పుడు, జైలు యొక్క కిటికీ ఊచల్లో కూడా కృష్ణుడు కనిపించేవాడుట. జైల్లో సెంట్రీ ఉంటాడు కదా!వాడిలో కూడా కృష్ణుడు కనిపించాడుట. కోర్టుకు తీసుకువెడితే, జడ్జిలో కృష్ణుడు కనిపించాడుట. ఇంకేం మాట్లాడతాడు? ఎవరితో మాట్లాడుతాడు? ఇంక ఏదో మాయ జరిగింది. ఆ బ్రాహ్మీ స్థితిలో ఉన్నప్పుడు చెప్పాను కదా, ఏ మాయలయినా జరిగిపోతాయి. అసంభవాలన్నీ కూడా ఆ స్థితిలో సంభవాలు అయిపోతూ ఉంటాయి. జైలు నుంచి బయటపడ్డాడు. బయటపడ్డాక తార్వారులో ఒకచోట ప్రసంగం ఇస్తాడు ఆ అనుభూతిని గురించి. ఇదే అనుభూతి

*సర్వ భూత స్థమాత్మానం సర్వభూతాని చాత్మని।*
*ఈక్షతే యోగ యుక్తాత్మా సర్వత్ర సమ దర్శనః॥ (భ॥గీ॥ 6 - 29)*

అర్థం:- యోగ సిద్ధి పొందినవాడు సమస్త భూతాల పట్ల సమభావం కలిగి, సర్వభూతాలలో తన ఆత్మనూ, తన ఆత్మలో సర్వ భూతాలనూ సందర్శిస్తాడు.

## ఈ శరీరం మీ సంకల్పమే

ఈ స్థితి ఉన్నప్పుడు ఏం జరుగుతుంది. యో మాం పశ్యతి సర్వత్ర - నన్నే అన్నిచోట్లా చూస్తాడు. ఎవడి నోట్లోంచి ఏ మాటలు వచ్చినా, ఆ పరాస్థితిలోంచి వచ్చేవే. ఈ శరీరము కూడా పరాస్థితిలోంచి వచ్చినదే అని. అర్థం అవుతుంది అప్పుడు వాడికి పరాస్థితిలో నేను ఈ సంకల్పం దాల్చాలనే సంకల్పం లేనిదే ఈ శరీరం రాదు అని.

" యో మాం పశ్యతి సర్వత్ర " - (భ॥ గీ॥ 6 - 30 )

అన్నిచోట్లా నన్నే చూస్తాడు. ప్రతీచోట తనే ఉన్నాడు. అన్ని చోట్లా తననే చూస్తాడు.

యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి।
తస్యాహం న ప్రణశ్యామి స చ మేన ప్రణశ్యతి ॥ (భ॥ గీ॥ 6 - 30 )

అర్థం: - అన్నింటి యందు నన్నును, నా యందన్నింటిని దర్శించువానికి నేనెన్నడును లేకుండా పోను, నాకును అతడు లేకుండా పోడు.

## భగవంతుని ప్రతిజ్ఞ

గీతలో చాలా చోట్ల ఉంటాయి. వీటిని " ప్రతిజ్ఞా శ్లోకాలు " అంటాం. ఎవరి ప్రతిజ్ఞలు? జగద్గురువు ప్రతిజ్ఞలు, మనలో ఉన్నటువంటి ఆ సమాధి స్థితి యొక్క ప్రతిజ్ఞ, ఆ అత్యంత సుఖదాయకమైనటువంటి దైవీ శక్తి యొక్క ప్రతిజ్ఞ. ఆ స్థితిని గనుక తెచ్చుకోగలిగితే, ఏ స్థితిని? ఆ స్థితిలో నువ్వు చూస్తున్నావు ఎదురుగుండా వాళ్ళని. వాళ్ళు వేరుగా లేరు. నాలోనే ఉన్నారు. నువ్వెక్కడున్నావు? వారిలోనే ఉన్నావు అనేటటువంటి అతి చిత్రమైనటువంటి అనుభూతి మెల్లిమెల్లిగా వస్తుంది. ఆ అనుభూతి ఎప్పుడయితే మీకు వస్తుందో




" యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి " - ఆ బాధ్యతంతా నాదే అంటాడు. ఎవరి బాధ్యత? ఆ సాధకుడి యొక్క బాధ్యత. ఆ మౌనం వరకు వెళ్ళే ప్రయత్నం మీది. ఆ మౌనాన్ని మీరొకసారి పట్టేసుకొని, ఆ మౌనం మీద ఎక్కి కూర్చున్నాక మీరేం చెయ్యఖ్ఖర్లేదు. "తస్యాహం న ప్రణశ్యామి స చ మే న ప్రణశ్యతి ". వాడు నా నుంచి దూరం కాలేడు. వాడి నుంచి నేను దూరం కాలేను. ఇంకంతే ఒకళ్ళతో ఒకళ్ళు " జామ్ " అన్నమాట.

సర్వ భూత స్థితం యో మాం భజత్యే కత్వమాస్థితః ।
సర్వథా వర్తమానో పి స యోగీమయి వర్తతే॥ ( భ॥ గీ॥ 6 - 31 )

అర్థం :- నాతో తాదాత్మ్యమును పొంది సర్వ భూతములందు వసించు నన్ను భజించు యోగి లోకముందెట్లు వర్తించినను నాయుందే స్థితి గలిగి యుండును.

ఈ విధముగా ఎవడు సమస్త భూతములయందు ఉన్న నన్ను అబేధ బుద్ధితో. సర్వత్ర ఒకే పరమాత్మయను భావమున సేవించుచున్నాడో, అట్టి యోగి ఏ విధముగా ప్రవర్తించుచున్నవాడైననూ సమాధి నిష్ఠ యందున్నను, లేక వ్యవహారము సలుపుచున్నను, నా యందే, ఆత్మయందే ఉన్నవాడగును.

## సముద్రం ఒకటే కాని అలలు వేరు

ఈ శ్లోకము భారతీయ ఆధ్యాత్మికతను చాలా తగలెట్టింది. జగద్గురువు యొక్క తప్పు కాదు. సాధకుని యొక్క తప్పు. నీ ఇష్టం వచ్చినట్లు చెయ్యడానికి లైసెన్స్ ఇచ్చాడు అనిపిస్తుంది. దాని ముందు రెండు శ్లోకాల్లో చెప్పుకున్నాడు. రెండు స్థితులు నీకు వచ్చి ఉండాలి "యో మాం పశ్యతి సర్వత్ర సర్వంచ మైపశ్యతి ". సాధన చేస్తున్నాడు. ఆ సమాధి స్థితిలో ఉండటానికి ప్రయత్నం చేస్తున్నప్పుడు. నువ్వు ఏ సమాధి స్థితిలో ఉండి ఈ శరీరం దాల్చావో, అదే సమాధి స్థితిలో ఉండి

ఎదుటివాడు శరీరం దాల్చాడు. ఇనుము, ఇనుములా ప్రవర్తిస్తోంది. రాగి, రాగిలా ప్రవర్తిస్తోంది. మామిడి చెట్టు, మామిడి చెట్టుగా ప్రవర్తిస్తోంది. వీటన్నిటి ఆ ప్రవర్తనకి ఆధారం ఏమంటే ఆ సమాధి స్థితి "యో మాం పశ్యతి సర్వత్ర సర్వంచ మైపశ్యతి ".

ఆ మౌనమే లేకపోతే, సమాధి స్థితే లేకపోతే, అ సంబంధమే లేకపోతే అలలు లేవు. కానీ మన ఇండియన్ ఓషన్‌లో వచ్చేటటువంటి అలలు, అమెరికా దేశంలో, న్యూజిలాండ్ దేశంలో, ఆస్ట్రేలియా దేశంలో చుట్టూరా వున్న సముద్రములో వచ్చేటటువంటి అలలు వేరు, వేరుగానే ఉన్నాయి కదా. ఒకటి న్యూజిలాండ్ దగ్గర వస్తుంది. ఒకటి అమెరికాలో వస్తుంది. ఇలా రకరకాలైనటువంటి అలలు వస్తున్నాయి. మరి సముద్రమో?"అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్" సముద్రం మధ్య ముక్క ముక్కలు లేవు. అంచేత అమెరికా భూభాగం దగ్గర ఉన్నటువంటి సముద్రం యొక్క అల అయినా, భారతీయ భూభాగం దగ్గర ఉన్నటువంటి సముద్రం యొక్క అల అయినా, తన యొక్క వాస్తవికతను తెలుసుకుంటే వాటి మధ్య బేధం ఏముందీ? అలలు అలా వేరుగానే ఉన్నాయి. అందులో తేడా ఏమీ రాదు. మీరు ఏమీ మారరు.

మీ దృష్టికోణం మారుతుంది అంతే. మీరు ఆలోచించేటటు వంటి స్థితి, నేను భారతదేశం ఒడ్డునున్నటువంటి అలను, నేను అమెరికన్ అలను అనుకోవు. ఎంచేత? ఆ అల సమసిపోయాక అ నీళ్ళు ఎక్కడికి పోతాయి? అవి మళ్ళా నీళ్ళలో కల్సిపోతాయి. కల్సిపోయిన ఆ నీరు అక్కడే ఉంటుంది. ఆ నీరు ఎక్కడికి పోయింది? సముద్రంలోకి.





## అలల ఉత్పత్తి స్థానం మీకు తెలుసా ?

అలాగే ఈ ఆత్మ చైతన్యం యొక్క. ఆత్మ యొక్క చైతన్యం నుంచి ఇన్ని శరీరాలు అలలుగా నర్తిస్తున్నాయి. వీటి వేళ్ళు ఎక్కడ ఉన్నాయి? ఆ మౌనంలోనే, ఆ సమాధి స్థితిలోనే ఉన్నాయి. అర్థం చేసుకోండి దాన్ని. మీ శరీరం అనేటటువంటి ఒక అల, నా శరీరం అనేటటువంటి ఒక అల, పృథ్వి అనే గ్రహం అల.... కుజ గ్రహం అనేటటువంటి అల, భగవంతుడికే తెలియాలి ఎన్ని గెలాక్సీలు ఉన్నాయో, వాటన్నిటి అలలు ఎక్కడి నుంచి వచ్చాయి? ఈ విశాలమైన చేతనత్వం నుంచే. దానికి మౌనం అని పేరు పెట్టాం. మౌనం కాదది. మౌనం అని ఎందుకనిపించింది అంటే ఇంద్రియాల్ని ఉపయోగించి దాన్ని పట్టుకోలేకపోతున్నాం. ఆ మౌనంలోనే ఈ టి.వి, జెమినీ టి.వి. యొక్క అలలు లేవా? మీకు మామూలుగా ఉంది. ఆకాశం ఖాళీగా ఉంది. ఏముందక్కడ? ఏమీ లేదు అక్కడ. కానీ అంతా ఉంది అక్కడే.

ఈ విధంగా ఆ మౌనంలోంచే అన్ని రసాలు బయటకి వస్తున్నాయి. టి.విలలో ఎన్ని రకాల బొమ్మలు వస్తాయి. బొమ్మలన్నీ కూడా, శరీరాలన్నీ కూడా అవే అలలు. ఆ అలలు "యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి. " అవన్నీ విద్యత్ అయస్కాంత తరంగాల రూపం దాలుస్తున్నాయి. ఇవన్నీ కూడా చైతన్యం యొక్క కణాల రూపం ధరిస్తున్నాయి. ఆకాశంలోఉన్నప్పుడల్లా అవి విద్యుదయస్కాంత తరంగాలే కదా! మనకి కనిపించే బొమ్మలన్నీ ఒక టి.వి.లో కనిపిస్తున్నాయా? బొమ్మలన్నీ విద్యుదయస్కాంతాల తరంగాలే కదా! అలాగే మానవ శరీరధారులందరూ కూడా ఆ చేతనత్వపు తరంగాలే. కానీ ఒక బొమ్మ కర్రగా ఉంటుంది. ఒకటి హీరోయిన్‌గా ఉంటుంది. ఒకటి హీరోగా ఉంటుంది. ఒకటి విలన్‌గా ఉంటుంది. టి.విలోని

బొమ్మలన్నీ,రూపాలన్నీ కూడా విద్యుదయస్కాంత తరంగాలే చేతనత్వం యొక్క భిన్న రూపాలే.

యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి ।
తస్యాహం న ప్రణశ్యామి న చ మే న ప్రణశ్యతి ॥ (భ॥ గీ॥ 6 - 30)

అర్థం: - అన్నింటి యందు నన్నును, నా యందన్నింటిని దర్శించువానికి నేను లేకుండా పోను, నాకును అతడు లేకుండా పోడు.

ఇది ఎప్పుడయితే మీకు అర్థం అయిందో ఎప్పుడయితే మీరు చూస్తూ ఉంటారో మీరెక్కడికి పోతారు? వాడెక్కడికి పోతాడు? వాడంటే ఎవరు? ఆ చైతన్యము. ఆ శ్రీ కృష్ణుడు కాదు. ఆ శ్రీ కృష్ణుడనే అల వచ్చింది 5 వేల సంవత్సరాల క్రిందట, అది పోయింది. కానీ ఆ అల ఏ జీవిత విధానాన్ని జీవించి వెళ్ళిందో, ఆ అల మాత్రం ఎప్పుడూ సమసిపోదు. దాన్ని కనుక మనం పట్టుకుంటే

సర్వ భూత స్థితం యో మాం భజత్యే కత్వమాస్థితః ।
సర్వథా వర్తమానో పి స యోగీమయి వర్తతే॥ ( భ॥ గీ॥ 6 - 31)

అర్థం :- నాతో తాదాత్మ్యమును పొంది సర్వ భూతములందు వసించు నన్ను భజించు యోగి లోకముందెట్లు వర్తించినను నాయుందే స్థితి గలిగి యుండును.

ఆ స్థితిలో ఉన్నటువంటి వాడు తప్పు పని ఎలా చెయ్యగలడు? అది అర్థం చేసుకోండి మీరు. నేను సిగరెట్ కాలుస్తున్నాను. నేను గొప్ప పని చేస్తున్నాను. నేను యోగ స్థితిలో ఉన్నాను అని, అయినా సిగరెట్టు కాలుస్తున్నాను అని నిన్ను నువ్వు మోసగించుకుంటున్నావు. యోగ స్థితిలో ఉన్నవాడికి సంకల్పాలు ఏమీ ఉండవు. సంకల్పాలు లేని వాడికి సిగరెట్ కాల్చాలనే కోరిక ఎలా వస్తుంది? ... చేయించుకుంటున్నావు,అది జరుగదు.అసలేం జరగదు. ఆ ... స్థితి నీ ద్వారా ఒక విశేషమైనటువంటి బాధ్యతాయుతమైనట్టు





కోట్ల కోట్ల సంవత్సరాలకి కూడా పనికి వచ్చేటటువంటి పని చేయిస్తుంది. అంతకంటే తక్కువ స్థాయిలో అది చెయ్యలేదు. అంతకంటే తక్కువ ఆలోచన దానికి రాదు. వచ్చింది అది. నీ యొక్క నికృష్ట తత్వం ఉందే దాన్ని సూపర్ ఇంపోజ్ చేస్తున్నాం మనం. చెయ్యకండి అది. అంచేత మనం ఏమి చేస్తున్నా ఆత్మ అది చెయ్యటం లేదు. ఆత్మ మనం ఏమి చేస్తున్నామో అది చెయ్యటం లేదు. ఆ ఆత్మ యొక్క స్థితిని కనుక మనం పట్టుకోగలిగితే. ఆ మౌనాన్ని కనుక మనం పట్టుకోగలిగితే.....

సర్వ భూత స్థితం యో మాం భజత్యే కత్వమాస్థితః ।
సర్వథా వర్తమానో పి స యోగీమయి వర్తతే॥ ( భ॥ గీ॥ 6 - 31 )

అర్థం :- నాతో తాదాత్మ్యమును పొంది సర్వ భూతములందు వసించు నన్ను భజించు యోగి లోకముందెట్లు వర్తించినను నాయుందే స్థితి గలిగి యుండును.

అన్నిచోట్లా, అన్ని స్వరూపాలలో ప్రతిచోటా ఆ చేతనత్వం ఉంటుంది. హిరణ్య కశ్యపుడు ఈ స్థంభంలోఉన్నాడా? అన్నాడు. ఖచ్చితంగా నాకు అనుమానం. ఒక బొద్దింక కనుక అక్కడికి వచ్చుంటే, బొద్దింకలు ఆ కాలంలో ఉన్నాయో లేదో నాకు తెలియదు. అంటే ఆ హిరణ్య కశ్యపుడి బ్రెయిన్‌లో ఆ తరంగాలు వచ్చి, ఆ బొద్దింకలో ఉన్నాడా? అని అంటే ఖచ్చితంగా చెప్పి ఉండేవాడు ప్రహ్లాదుడు. అందులో కూడా ఉన్నాడు అని. ప్రహ్లాదుడు చెప్పాడు కనుక, ఆ నరసింహస్వామి ఆ బొద్దింకలోంచి ఎలా వచ్చేవాడో నాకైతే ఐడియా లేదు. కానీ వస్తాడు. ఆ భావన ప్రతి చోట్లోనుంచీ రావచ్చు. నరసింహస్వామి బొద్దింకలోనే వస్తాడు. నేను చెప్తే రాడు. ప్రహ్లాదుడు చెబితే వస్తాడు. అంచేత ప్రహ్లాదుడు

యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి ।
తస్యాహం న ప్రణశ్యామి న చ మే న ప్రణశ్యతి ॥ (భ॥ గీ॥ 6 - 30 )

బొమ్మలన్నీ,రూపాలన్నీ కూడా విద్యుదయస్కాంత తరంగాలే. ఒకే చేతనత్వం యొక్క భిన్న రూపాలే.

యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి ।
తస్యాహం న ప్రణశ్యామి న చ మే న ప్రణశ్యతి ॥ (భ॥ గీ॥ 6 - 30 )

అర్థం: - అన్నింటి యందు నన్నును, నా యందన్నింటిని దర్శించువానికి నేనెన్నడును లేకుండా పోను, నాకును అతడు లేకుండా పోడు.

ఇది ఎప్పుడయితే మీకు అర్థం అయిందో ఎప్పుడయితే దీన్నే మీరు చూస్తూ ఉంటారో మీరెక్కడికి పోతారు? వాడెక్కడికి పోతాడు? వాడంటే ఎవరు? ఆ చైతన్యము. ఆ శ్రీ కృష్ణుడు కాదు. ఆ అల. శ్రీ కృష్ణుడనే అల వచ్చింది 5 వేల సంవత్సరాల క్రిందట, అది పోయింది. కానీ ఆ అల ఏ జీవిత విధానాన్ని జీవించి వెళ్ళిందో, ఆ అల మాత్రమే ఎప్పుడూ సమసిపోదు. దాన్ని కనుక మనం పట్టుకుంటే

సర్వ భూత స్థితం యో మాం భజత్యే కత్వమాస్థిత: ।
సర్వథా వర్తమానో పి స యోగీమయి వర్తతే॥ ( భ॥ గీ॥ 6 - 31 )

అర్థం :- నాతో తాదాత్మ్యమును పొంది సర్వ భూతములందు వసించు నన్ను భజించు యోగి లోకముందెట్లు వర్తించినను నాయుందే స్థితి గలిగి యుండును.

ఆ స్థితిలో ఉన్నటువంటి వాడు తప్పు పని ఎలా చెయ్యగలడు? అది అర్థం చేసుకోండి మీరు. నేను సిగరెట్ కాలుస్తున్నాను. చాలా గొప్ప పని చేస్తున్నాను. నేను యోగ స్థితిలో ఉన్నాను అని, అయినా సిగరెట్టు కాలుస్తున్నాను అని నిన్ను నువ్వు మోసగించుకుంటున్నావు. యోగ స్థితిలో ఉన్నవాడికి సంకల్పాలు ఏమీ ఉండవు. సంకల్పాలే లేని వాడికి సిగరెట్ కాల్చాలనే కోరిక ఎలా వస్తుంది? వచ్చింది, చేయించుకుంటున్నావు,అది జరుగదు.అసలేం జరగదు. ఆ చైతన్య స్థితి నీ ద్వారా ఒక విశేషమైనటువంటి బాధ్యతాయుతమైనటువంటి





కోట్ల కోట్ల సంవత్సరాలకి కూడా పనికి వచ్చేటటువంటి పని చేయిస్తుంది. అంతకంటే తక్కువ స్థాయిలో అది చెయ్యలేదు. అంతకంటే తక్కువ ఆలోచన దానికి రాదు. వచ్చింది అది. నీ యొక్క నికృష్ట తత్వం ఉందే దాన్ని సూపర్ ఇంపోజ్ చేస్తున్నాం మనం. చెయ్యకండి అది. అంచేత మనం ఏమి చేస్తున్నా ఆత్మ అది చెయ్యటం లేదు. ఆత్మ మనం ఏమి చేస్తున్నామో అది చెయ్యటం లేదు. ఆ ఆత్మ యొక్క స్థితిని కనుక మనం పట్టుకోగలిగితే, ఆ మౌనాన్ని కనుక మనం పట్టుకోగలిగితే.....

సర్వ భూత స్థితం యో మాం భజత్యే కత్వమాస్థిత: ।
సర్వథా వర్తమానో పి స యోగీమయి వర్తతే॥ ( భ॥ గీ॥ 6 - 31 )

అర్థం :- నాతో తాదాత్మ్యమును పొంది సర్వ భూతములందు వసించు నన్ను భజించు యోగి లోకముందెట్లు వర్తించినను నాయుందే స్థితి గలిగి యుండును.

అన్నిచోట్లా, అన్ని స్వరూపాలలో ప్రతీచోటా ఆ చేతనత్వం ఉంటుంది. హిరణ్య కశ్యపుడు ఈ స్థంభంలోఉన్నాడా? అన్నాడు. ఖచ్చితంగా నాకు అనుమానం. ఒక బొద్దింక కనుక అక్కడికి వచ్చుంటే, బొద్దింకలు ఆ కాలంలో ఉన్నాయో లేదో నాకు తెలియదు. అంటే ఆ హిరణ్య కశ్యపుడి బ్రెయిన్‌లో ఆ తరంగాలు వచ్చి, ఆ బొద్దింకలో ఉన్నాడా? అని అంటే ఖచ్చితంగా చెప్పి ఉండేవాడు ప్రహ్లాదుడు, అందులో కూడా ఉన్నాడు అని. ప్రహ్లాదుడు చెప్పాడు కనుక, ఆ నరసింహస్వామి ఆ బొద్దింకలోంచి ఎలా వచ్చేవాడో నాకైతే ఐడియా లేదు. కానీ వస్తాడు. ఆ భావన ప్రతి చోట్లోనుంచీ రావచ్చు. నరసింహస్వామి బొద్దింకలోనే వస్తాడు. నేను చెప్తే రాడు. ప్రహ్లాదుడు చెబితే వస్తాడు. ఎంచేత ప్రహ్లాదుడు

యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి ।
తస్యాహం న ప్రణశ్యామి న చ మే న ప్రణశ్యతి ॥ (భ॥ గీ॥ 6 - 30 )

అర్థం: - అన్నింటి యందు నన్నును, నా యందన్నింటిని దర్శించువానికి నేనెన్నడును లేకుండా పోను, నాకును అతడు లేకుండా పోడు. చూడటంలోనే ఉంది.

ఆ భావనలోనే ఉంది. ఆ భావనని మనం ఇక్కడ నుండి నిరంతరం చెయ్యమనేదది. ప్రొద్దుణ్ణించి, సాయంత్రం వరకూ మీరు ఆ దృష్టితో ఉండండి. మరి మౌనంగా ఉండమంటే, మౌనంగా ఉంటే తప్ప ఆ దృష్టి రాదు. కానీ కేవలం మౌనంగా ఉంటే ఆ దృష్టి రాదు. **ఆ దృష్టిలో *ఉండాలనే కోరిక ఉండి మౌనంగా ఉంటే గ్యారెంటీగా ఆ దృష్టి* వస్తుంది.** ఎందుకు వస్తుంది? అది మీ యొక్క సహజ స్థితి కనుక. ఇప్పుడున్నదంతా మనం పైన వేసుకున్నటువంటి ముసుగు. కానీ పైన వేసుకున్న ముసుగుల గురించి నేను చాలాసార్లు చెప్పాను కదా. జవహర్‌లాల్ నెహ్రూ తండ్రి మోతీలాల్ నెహ్రూకి ఒక అలవాటు ఉండేది. చొక్కా గుండి తిప్పుకోవటం అలవాటు. అలా అనుకోవడం వల్ల కేస్ ఓడిపోయాడు. ఇంత మేధావి? గుండీ అలా అనుకోవటం వల్ల కేస్ ఓడిపోయాడు అంటే అంతే. మనం అలా అలవాటు చేసుకున్నాం. ఈ శరీరమే నేను . నా ఖర్మ ఇంతే. ఈ బాధలన్నీ నావే! ఎవడు అనుకోమన్నాడు. అనుకుని ఒదులుకోవటం లేదు మనం.

ఇక్కడ ఈ దీక్షా శిబిరంలో ఆ ధైర్యం ఉండాలి అన్నీ ఒదులుకోవటానికి, దేని కోసం ఒదులుకుంటున్నారు. సాధారణమైన దాని కోసం కాదు. అంతకంటే మించినటువంటి ఆనందానుభూతి, అంతకంటే మించినటు వంటి వస్తువు ప్రపంచంలో మరి లేదు అని అనుకుంటూ కూడా దాని కోసం కూడా మీరు త్యాగం చెయ్యలేకపోతే, అసలు మీరు ఎంత పెద్ద త్యాగులో అర్థం అవుతుంది. అంతచేత రామకృష్ణ పరమహంసని కొంతమంది డబ్బున్న వాళ్ళు వచ్చి మీరు ఎంత త్యాగులో అన్నీ వదిలేశారు అన్నారుట. సిగ్గుపడ్డాడట రామకృష్ణ పరమహంస. మీరలా





అనకండి, నాకు చాలా సిగ్గు వేస్తోందన్నాడుట." కాదండి, మీరు చాలా త్యాగాలు చేశారు " అంటే నిజమైన త్యాగం మీరు చేశారు అన్నాడుట రామకృష్ణ పరమహంస. ఎంతో అద్భుతమైనటువంటి సమాధి స్థితి కోసం నేను రూపాయిలని, కాగితం ముక్కల్ని వదిలేశాను. మీరు ఆ అద్భుతమైనటు వంటి స్థితి నాకు వద్దు అని కాయితం ముక్కల వెంట పడుతున్నారు. మీరు గొప్ప త్యాగులా? నేను గొప్ప త్యాగినా?అన్నాడుట రామకృష్ణ పరమహంస.

అంచేత మీరు గుర్తు పెట్టుకోండి త్యాగ స్థితిలో ఋషుల కంటే గొప్పవాళ్ళు మీరు. కానీ ఆధ్యాత్మిక స్థితిలో మాత్రం ఋషుల కంటే చాలా తక్కువే. కానీ త్యాగం మాత్రం మీదే గొప్పది. అంతటి గొప్ప త్యాగం మీరు చెయ్యకండి. త్యాగం చేసి గొప్పతనాన్ని పొందండి అని చెపుతూ......

*సర్వ భూత స్థితం యో మాం భజత్యే కత్వమాస్థితః ।*
*సర్వథా వర్తమానో పి స యోగీమయి వర్తతే ॥ (భ।గీ। 6-31)*

*ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యోర్జున ।*
*సుఖం వా యది వాదుఃఖం స యోగీ పరమోమతః ॥(భ।గీ। 6 - 32 )*

అర్థం:- సమస్త భూతాలలో ఉన్న నన్ను భేద భావం లేకుండా నన్ను సేవించే యోగి ఎలా జీవిస్తున్నప్పటికీ నాలోనే ఉంటాడు.

అర్జునా! సమస్త జీవులు సుఖదుఃఖాలను తననిగా తలచేవాడు యోగులలో శ్రేష్ఠుడని నా అభిప్రాయం.

మళ్ళీ అసలైన అంశానికి వస్తాడు. ఈ దీక్ష, ఈ సాధన ఇచ్చాడు. మీరా స్థితికి వెళ్ళిపోతే, ఇంత కబుర్లు చెప్పఖర్లే. ఆ స్థితే మిమ్మల్ని చూపుతుంది. మరి రానంతవరకు ఏమి చెయ్యాలి? అర్జునా సమస్త ప్రాణులయందును, సుఖమును గానీ, దుఃఖమునుగానీ తనతో పోల్చుకొనుచూ, ఎదుటివాడికి బాధ వచ్చినా అది - నీ బాధగా

అనుకోగలగాలి, అంచేత గురువులు కనుక మీకు సహాయం చేస్తూ ఉంటే వాళ్ళేదో సహాయం చేస్తున్నారనుకోకండి. మీకు ముల్లు గుచ్చుకుంటే మీరు ముల్లు తీసుకుంటారా? తీసుకోరా? మరి మీ బాధ కూడా వాళ్ళ బాధలాగా కన్పిస్తుంది కాబట్టి వాళ్ళు మీ ముల్లుని తీసేస్తారుట. ఇంక వాళ్ళ గొప్పేంటిట? మీకు భలే అంశాలు దొరుకుతాయి. అసలు గురువులకి కృతజ్ఞతే చూపించఖ్ఖర్లేదు. జాగ్రత్త అలాంటి ఆలోచనలు రానీకండి. ఆ స్థితి గురించి చెపుతున్నాడు.

ఆ స్థితి ఎంత అద్భుతంగా ఉంటుందంటే ప్రతీ ప్రాణి యొక్క బాధ, వాడి బాధలాగే అనిపిస్తుంది. మదనమోహన మాలవ్యా ఆ మాట అనగలిగాడు. అందుకనే శ్రీరామశర్మ ఆచార్యకి, భౌతిక జగత్తులో గురువు అవ్వగలిగాడు. ఏం చెప్తాడు? నాకు ఏ కోరికలు లేవు. నాట ఈ రాజ్యం వద్దు, ఈ సుఖం వద్దు...... బాధతో ఉన్నవాడి బాధన నేను తీర్చగలిగితే చాలు. నాకు స్వర్గం అఖ్ఖర్లేదు. ఏదీ అఖ్ఖర్లేదు అనేటటువంటి భావన ఎప్పుడు వస్తుంది? అంటే తలనొప్పిగా ఉంది అనుకోండి. ఇది వినాలని అనిపిస్తుందా? ఏంటి? ముందు ఆ తలనొప్పి పోవడం ఎలా అని ఆలోచిస్తారు కదా.

అంచేత ఈ ఆధ్యాత్మిక సాధనను ఎందుకు తిట్టేడు శ్రీ కృష్ణుడు - అంటే ఇక్కడ, చాలామంది యోగులకి ఒక పెద్ద రోగం ఉంటుంది. నీ ఖర్మ, నీ ప్రారబ్ధం, నీ బాధని అనుభవించు" అంటారు. వాడి వస్తే తెలుస్తుందా బాధ. ఎదుటి వాడికొచ్చిన బాధ ఏమిటి? ప్రారబ్ధ అనుభవించు అంటాడు. వాడికీ వస్తే డాక్టర్ దగ్గరికి పరిగెడతాడు. అంచేత ఈ యోగ స్థితిలో, నిన్ను నువ్వు అలా మోసగించుకుంటావేమో! నువ్వు సుఖంగా ఉన్నావు కదా! మామూలు సుఖము కాదు





ఆత్యన్తికమైనటువంటి సుఖము - అంతకంటే సుఖము అనేటటువంటి. **ఆత్మానుభూతి సుఖము పొంది, ఆగిపో. ఆత్మానుభూతి సుఖమును పొందితే పొందేవు నీవు. ఎదుటివాడి బాధను మాత్రం కించపరచకు.** చాలా జాగ్రత్తగా ఉండాలి యోగసాధనలో. దీన్ని మననం చేసుకోండి మీరు. నేను చెప్పింది మీకు ఖచ్చితంగా అర్థం అయి ఉండదు. అంచేత ఈ శ్లోకంలో ఉన్న అంతరార్థాన్ని అర్థం చేసుకోండి. మీరు సుఖంగా ఉన్నా, మీరు ఎంత సుఖమైన జీవితం గడిపినా, ఎదుటి వాటి బాధను నీ బాధగా చూడలేకపోతే, ఆధ్యాత్మిక జగత్తులో మీకు ప్రవేశం ఉండదు. అంతా విన్నాడు అర్జునుడు. బుర్ర తిరిగిపోయింది. తికమకపడ్డాడు. మనస్సు చాలా చంచలంగా ఉంది.

"యతో యతో నిశ్చరతి మనః చంచలమస్థిరమ్"

తీసుకొచ్చెయ్యి. అక్కడి నుంచి మళ్ళీ తీసుకొచ్చేయి అన్నాం. అసంభవం అది చెయ్యలేను అన్నాడు.

అర్జున ఉవాచ:-

యో యం యోగస్త్వయా ప్రోక్తస్సామ్యేన మధుసూధన ।
ఏత స్యాహం నపశ్యామి చఞ్చలత్వాత్ స్థితిం స్థిరామ్ ॥(భ।గీ।6- 33 )

అర్థం:- ఓ కృష్ణా! మనోనిశ్చలత్వముతో సిద్ధింపదగిన ఏ యోగమును, నీవు ఉపదేశించితివో, చెప్పిన యోగమంతా దేని మీద ఆధారమైంది?

మనో నిగ్రహం మీద. నువ్వు మనస్సుని కంట్రోల్ చేసేసుకో. అంతా అయిపోతుంది అన్నావు. దాని యొక్క స్థిరమైన నిలకడను మనస్సు యొక్క చపలత్వము వలన నేను తెలుసుకొనజాలకున్నాను, నువ్వు చెప్పిందేదో నాకు అర్థం కావటం లేదయ్యా, చంచలంగా ఉండే మనస్సుని పట్టుకొని నువ్వు స్థిరంగా ఉంచు అంటావు. ఎలా? నేను

చెయ్యలేను అన్నాడు.

*చఞ్చలం హి మనః కృష్ణా ! ప్రమాథి బలవద్దృఢమ్ ,*
*తస్యాహం నిగ్రహం మన్యే వాయోరివ సుదుష్కరమ్ ॥(భ॥గీ॥ 6-34)*

అర్థం :- మనస్సు అంత సులభంగా లొంగుతుందా ఏమిటి? మనస్సును నిగ్రహించుట, వాయువును బంధించుట కంటే కష్టతరమని తలచెదను.

అంచేత నువ్వు చెప్పేది ఏం జరిగేది కాదు కృష్ణా! నువ్వు చెప్పేది చాలా బాగా చెప్పావు. ఇంత అద్భుతంగా ఉంది, అంత అద్భుతంగా ఉంది. ఏముంది? అక్షరం - అక్షరం మధ్య దూరిపో అన్నావు. ఎక్కడ దూరిపోవాలి? ఎలా దూరగలను? అసంభవం అన్నాడు.

శ్రీ భగవాన్ ఉవాచ :-

*అసంశయం మహాబాహో! మనో దుర్నిగ్రహం చలమ్ ,*
*అభ్యాసేన తు కౌన్తేయః వైరాగ్యేణ చ గృహ్యతే ॥ (భ॥గీ॥ 6 - 35 )*

అర్థం :- కౌన్తేయా! మనస్సు నిస్సందేహంగా చంచలమైనది. దాని నిరోధము కూడా కష్టసాధ్యమే అయినను అసాధ్యము మాత్రం కాదు. దానిని సాధన వలనను వైరాగ్యము వలనను స్వాధీనమొనర్చు కొనవచ్చును.

ఇక్కడ రెండే రెండు అంశాలు చెప్పాడు. నువ్వు చెప్పేది నిజమే! గురువులలో ఉన్నటువంటి గొప్పతనమదే. నువ్వు చెప్పింది కరక్టేనన్నాడు. ఎందుచేత? కరెక్ట్ చెప్పాడు కనుక. అసంశయం మహాబాహో- అందులో సంశయమేం లేదు.

" మనో దుర్నిగ్రహం చలమ్ " - మనస్సుని నువ్వు అంత ఈజీగా నిగ్రహించుకోలేవు, కానీ రెండు పద్ధతులు ఉన్నాయి-"అభ్యాసేన తు కౌన్తేయః వైరాగ్యేణ చ గృహ్యతే" అలవాటు చేసెయ్యి దానికి. ఈ సమయంలో నేను కూర్చుని కదలను. గంటసేపూ నేను జపం చేసుకుంటా అని అంటే వస్తుందది. ఇవాళ కాకపోతే, రేపు కాకపోతే,





ఎల్లుండి, ఎల్లుండి కాకపోతే ఇంకో జన్మలోనైనా కంట్రోల్‌లోకి వస్తుంది. " వైరాగ్యేణ చ గృహ్యతే " - వైరాగ్యం కూడా కావాలి. కోరికలని నువ్వు పెంచుకుంటూ పోయి, నువ్వు ఈ సమాధి స్థితిని, ఈ అచింత్యమైనటువంటి స్థితిని ఈ అద్భుతమైనటువంటి ఆత్మ స్థితిని, పొందాలంటే పొందలేవు. అంచేత ఇది మాత్రం నువ్వు సాధన చేసుకుంటూ ఉండు. చేసుకుంటూ కోరికలని తగ్గించుకుంటూ వెళ్ళిపో.

*అసంయతాత్మనా యోగో దుష్ప్రాప ఇతి మే మతిః ,*
*వశ్యాత్మనా తు యతతా శక్యో వాప్తుముపాయతః ॥ (భ॥ గీ॥ 6- 36)*

అర్థం :- మనో నిగ్రహము చక్కగా అలవడని వారలకు ఈ యోగము సాధ్యము కాదు. కాని మనస్సును స్వాధీనమొనర్చుకొని, ప్రయత్నపరులై సాధన చేయు ఉపాయపరులకు ఇది సులభ సాధ్యమేయని నా అభిప్రాయం.

నిగ్రహింపబడినటువంటి మనస్సు ఉండకపోతే, ఎలాగు జరగదది నేనే ఒప్పుకుంటున్నాను. కానీ ఉపాయముచే ఖచ్చితంగా కంట్రోల్ అవుతుంది. దానికి నచ్చచెప్పండి. ఏ విధంగా నచ్చ చెప్తాం. పిల్లలకి ఏ విధంగా నచ్చచెప్తాం, చదువుకొనే పిల్లలకి ఏం చెప్తాం? చదువుకున్న తర్వాత వచ్చేటటువంటి అద్భుతమైనటువంటి స్థితిని, మీరు వర్ణించి చెపుతున్నారు కదా. చదువుకుంటే నువ్వు బాగుపడతావు. వాళ్ళు గొప్పవాడివి అంటారు, వీళ్ళు గొప్పవాడివంటారు. జీవితంలో నీవు పైకి వస్తావని చెపుతున్నాం కదా.

శ్రీ కృష్ణుడు అదంతా చెప్పకొచ్చాడు. దానికన్నా గొప్పదైనటువంటిది లేనే లేదు అని చెప్పినా కూడా నీ మనస్సు దానికేసి ఆకర్షింపబడకపోతే, వాయించుదాన్ని. ఒక నియమబద్ధమైన ప్రణాళికలో దాన్ని బిగించు. వైరాగ్యాన్ని సంపాదించుకోవటానికి ప్రయత్నం చెయ్యమన్నాడు అర్జునుణ్ణి. మళ్ళీ ప్రశ్న వచ్చింది....

అర్జున ఉవాచ :-

*అయతి శ్రద్ధయో పేతో యోగాచ్చలిత మానస: ।*
*అప్రావ్య యోగ సంసిద్ధం కాం గతిం కృష్ణ! గచ్ఛతి ॥ (భ॥ గీ॥ 6- 37)*

అర్థం:- కృష్ణా! శ్రద్ధతో కూడియున్న వాడును, కానీ నిగ్రహశక్తి లేనివాడు, యోగము నుండి దాటిన మనస్సు కలవాడును అగు సాధకుడు యోగ సిద్ధిని పొందజాలక, మరియు ఏ గతిని పొందుచున్నాడు?

నువ్వు చెప్పావు. నీ మాట మీద నాకు చాలా గౌరవం ఉంది. ఒప్పుకున్నాను. కానీ మనస్సు వినటం లేదు. ఒకరోజయింది, రెండు రోజులయ్యింది, 1998 నుంచి 1999 వచ్చింది జరుగుతూనే ఉంది, చెప్తూనే ఉన్నాం, చేస్తూనే ఉన్నాం, జరుగుతూనే ఉంది, కానీ వినటం లేదు. ఒకటి మాత్రం మాకు బాగా అర్థం అయ్యింది. మనస్సుని నిగ్రహించుకోలేను. నీ మాటల మీద నమ్మకం ఉంది, రెండూ ఉన్నాయి. మన పరిస్థితి కూడా అంతే కదా! చెప్పింది చాలా గొప్పదే, ఖచ్చితంగా వేం చేస్తాం అని నిర్ణయించుకున్నా మనస్సు వినటం లేదు. గందరగోళంలో ఉన్నటువంటి వ్యక్తి గతి ఏమవుతుంది? వైరాగ్యం తెచ్చుకో అన్నావు. కోరికలన్నీ చంపుకో అన్నావు, నేను కూర్చుని చేసుకుంటున్నాను. మనస్సుని నిగ్రహించుకోలేకపోతున్నాను. నాకు అర్థమైంది సంవత్సరాలు గడిచిపోతున్నాయి. ఏ మాత్రమైనా మనస్సుని నిగ్రహించుకోగలిగిన స్థితికి వచ్చానా అంటే అదీ రాలేదు. ఈ 18, 20 ఏళ్ళ నుండి పెట్టిన క్యాంప్‌లు. చేసినటువంటి సాధనలు అంతా హుళక్కేనా? ఇంకో 20 ఏళ్ళు తర్వాత ఇదే పరిస్థితి ఉండదని గ్యారెంటీ ఏమిటి? మరి అప్పుడు పరిస్థితి ఏంది?

*అయతిశ్రధయో పేతో యోగా చ్చలిత మానస: ।*
*అప్రావ్య యోగ సంసిద్ధం కాం గతిం కృష్ణ! గచ్ఛతి ॥ (భ॥గీ॥ 6- 37)*





అర్థం:- అర్జునుడు: శ్రద్ధ ఉన్నప్పటికీ మనో నిగ్రహం లోపించిన కారణంగా యోగంలో చిత్తం చలించినవాడు యోగసంసిద్ధి పొందకుండా ఏ గతి పొందుతాడు?

మరి ఏ గతికి వెళతాడు వాడు?

*కచ్చిన్నో భయ విభ్రష్ట శ్ఛిన్నాభ్ర మివ నశ్యతి ।*
*అప్రతిష్ఠో మహాబాహో విమూఢో బ్రాహ్మణ: పథి ॥( భ॥ గీ॥ 6 -38)*

అర్థం :- కృష్ణా! అట్టివాడు యోగ సాధన ఫలితముగా పరబ్రహ్మ స్థితి యందు స్థిరపడక వేదోక్త మార్గమును విడుచుట వలన ఎట్టి ఆశ్రయమును లేక ఉభయభ్రష్టుడై ఛిన్నభిన్నమగు మేఘము వలె నశించునా యేమి?

నిగ్రహించుకోలేనని అర్థం అయిపోయింది. భవిష్యత్తులో నిగ్రహించు కోగలనా అన్నది తెలియదు. భౌతిక జగత్తులో కోరికలని చంపుకున్నాను, కనుక నేను చెయ్యవలసినటువంటి అనేక పనులు నేను చెయ్యనే లేదు. ఉభయ భ్రష్టత్వం అయింది నాకు. భౌతిక జీవితంలో ఏదో కాస్త సుఖం పొందితే ఏంటిట. ఉదాహరణకి బాగానే తాగాను. పోన్లే వస్తే వచ్చిందిలే కాన్సరో, లివర్ ట్రబులో ఏం ఫర్వాలేదు. ఓ 20 ఏళ్ళో, 30 ఏళ్ళో అద్భుతంగా తాగుడు తాగగలిగేను కదా! నువ్వేమో తాగుడు తాగకూడదని వైరాగ్యం తెచ్చుకోమన్నావు. తెచ్చుకున్నాను. అటు తాగుడు తాగినా సుఖమూ లేదు, నువ్వు చెప్పేటటువంటి ఆత్యన్తికమైనటువంటి, అద్భుతమైనటు వంటి సుఖము కూడా నాకు రాలేదు. భ్రష్టత్వం వచ్చింది . భలే చెప్పావులే కృష్ణా అన్నాడు.

*కచ్చిన్నో భయ విభ్రష్ట: ఛిన్నాభ్ర మివ నశ్యతి ।*
*అప్రతిష్ఠో మహాబాహో: విమూఢో బ్రాహ్మణ: పథి ॥(భ।గీ।6-38)*

అర్థం :- కృష్ణా! అట్టివాడు యోగ సాధన ఫలితముగా పరబ్రహ్మ స్థితి యందు స్థిరపడక వేదోక్త మార్గమును విడుచుట వలన ఎట్టి ఆశ్రయమును లేక ఉభయభ్రష్టుడై ఛిన్నభిన్నమగు మేఘము వలె నశించునా యేమి?

గొప్పగా చెప్పావు ఓ కృష్ణా! బ్రహ్మ మార్గమున స్థిరత్వము లేనివాడగు మూఢుడు ఇహపరాలు రెండింటికీ చెడినవాడై చెదిరిన మేఘము వలే నశిస్తాడు. ఎగ్గొట్టడానికి చేసే ప్రయత్నం అర్జునుడి ఈ ప్రశ్న అడిగింది ఎవర్ని? అందువల్ల సాధన ఎందుకు చేయాలి అని?

*ఏతన్మే సంశయః కృష్ణ! ఛేత్తుమర్హస్యశేషతః ।*
*త్వదన్యస్సంశయస్యాస్య ఛేత్తా న హ్యుపపద్యతే ॥(భ॥ గీ॥ 6 - 39)*

అర్థం :- కృష్ణా ఈ సంశయమును నిశ్శేషముగా నిర్మూలింపుము. నీవు దక్కనొరులెవరును ఈ సందేహ నివారణ చేయజాలరు.

ఈ సంశయం నాకొచ్చింది. నీ కంటే ఇతరులెవరూ ఈ సంశయాన్ని దూరం చెయ్యలేరు. నువ్వు సమాధానం చెప్పు . పండితుల జోలికి వెళ్ళవద్దు. మొట్టమొదటి ప్రశ్న అది. అందుకే ఎప్పుడూ కూడా కామన్‌సెన్స్, లాజిక్‌తో ఆధ్యాత్మికతకు వచ్చారో, దెబ్బ తింటారు మీరు. దీనితో మనస్సుని నిగ్రహించుకోలేము. ఇన్నేళ్ళ బట్టి నేను ప్రయత్నం చేస్తున్నాను. మనస్సుని నిగ్రహించుకోలేకపోతున్నా.

నీ మాట మీద నాకు నమ్మకం లేదా? ఖచ్చితంగా ఉంది. అందరి పరిస్థితి అదే కదా! ప్రతీ సాధకుడి యొక్క పరిస్థితి అదే.

పోనీ నమ్మి అభ్యాసం చేస్తున్నాను . వైరాగ్యం కోసం ప్రయత్నం చేస్తున్నాను. అడుగు వేస్తున్నాను, ముందుకు వెడుతున్నాను. కానీ, ఎక్కడున్న వాడిని అక్కడే ఉన్నాను. ఈ పరిస్థితి కొనసాగదు అన్న నమ్మకమేమిటి? కొనసాగొచ్చు, కొనసాగితే చివరికేమౌతుంది? ఇహపరమైనటువంటి సుఖమూ రాలేదు, అటు ఊర్ధ్వ జగత్తులోనూ గతి లేదు కదా! ఇది నా సంశయము. ఇలాంటి సంశయం కనుక వస్తే, ఆత్మ దర్శనం పొందినటువంటి వ్యక్తుల మాటలను పట్టించు కోవాలి తప్ప. బయటి వాళ్ళని ఎవరిని అడుగకండి. అదీ మొదటి





పాయింట్. ఎవర్నో అడగటం ఎందుకు? భగవద్గీతని అడిగితే చాలు కదా! భగవద్గీత చెప్పినా మీకు నమ్మకం లేకపోతే, మీరు ఇంక ఎవరు చెప్పినా నమ్మరు. అంచేత ఈ ప్రశ్నల్ని, జవాబులని శాస్త్ర ప్రమాణం అని వేదాలు చెప్పాయి. ఋషులు చెప్పిన మాటలను మీరు వినండి తప్ప, ఆ కాలంలో, ఆ దేశ కాల పరిస్థితిలో నేను మహానుభావుణ్ణి, నేను గొప్పవాణ్ణి అని అనుకునేవాళ్ళు చెప్పే మాటలు వినకండి. ఇది కూడా ఒక హెచ్చరిక. ఎవడు ఏ స్థితిలో ఉన్నాడో తెలియదు కదా. సరే నువ్వడిగావు కదా చెప్తానన్నాడు భగవంతుడు.

*పార్థ! నైవేహ నాముత్ర వినాశస్తస్య విద్యతే ।*
*న హి కల్యాణ కృత్కశ్చిత్ దుర్గతిం తాతః గచ్ఛతి ॥(భ॥ గీ॥ 6-40)*

అర్థం :- పార్థా! అట్టి యోగభ్రష్టుడు, ఇహపరముల రెంటియందును గూడ నశింపడు. అనగా దుర్గతిని పొందడు. ఏలయన, నాయనా! మంచి పనిచేయు వానికెన్నడు దుష్ట ఫలితములు లేక దుర్గతి కలుగదు. (ఆత్మానుభూతికి యత్నించుట కంటే మంచి కార్యమేమి కలదు?)

అద్భుతమైనటువంటి ప్రతిజ్ఞా శ్లోకం. ఒక గ్యారెంటీ అన్నమాట. మీకసలు ఏం గ్యారెంటీ? మనకొచ్చేది రెండేళ్ళు గ్యారెంటీ , పదేళ్ళ గ్యారెంటీ మహా అయితే మీకు జీవితాంతం గ్యారెంటీ ఇస్తాడు. ఒకసారి నువ్వు ఈ మార్గంలోకి వస్తే ఒకసారి నీకు అర్థమపోతే ఆ గ్యాప్‌ని పట్టుకుని ఆ గ్యాప్‌లో దూరాలని అర్థం అయిపోతే "నహి కల్యాణ కృత్కశ్చిత్ దుర్గతిం తాతః గచ్ఛతి ". ప్రశ్న లేదసలు. వాడు దుర్గతిని పొందడు. అసంభవం అంటాడు.

ఓ అర్జునా! అట్టి యోగ భ్రష్టునికి ***ఈ లోకమందున కానీ, పరలోకమందున కానీ వినాశము కలుగనే కలుగదు.*** గుర్తు ఉంచుకోండి అది. రెండు చోట్లా గ్యారెంటీ ఇచ్చాడు. ఆ వాక్కు, అద్భుతమైనటువంటి వాక్కు ఒక వ్యక్తిది కాదు. ఆ మౌనానిది.

ఆ సమాధి స్థితిది. ఆ బ్రాహ్మీ స్థితిది. ఆ జగద్గురువు యొక్క వాక్కు అది. ఏం చెప్తున్నాడక్కడ?

*పార్థ! నైవేహ నాముత్ర వినాశస్తస్య విద్యతే।*

నువ్వు కావాలనే అడుగుతున్నావు. ఏం అడుగుతున్నావు. ఇహలోకం పోయింది, పరలోకం పోయింది. అంటే, ఇహలోకమూ పోదు, పరలోకమూ పోదు. గ్యారెంటీ అది. ఎందుకు గ్యారెంటీ? ఏంటీ అథారిటి? నేను శ్రీకృష్ణుణ్ణి కనుక చెబుతున్నాను, చెప్పరు గురువులు ఎప్పుడు అలా.

నేను గురువుని కాబట్టి అని కాదు. దాని వెనకాతల ఒకలాజిక్ ఉండాలి. ఒక కామన్ సెన్స్ ఉండాలి. ఏంటా కామన్‌సెన్స్? " న హి కల్యాణ కృత్కశ్చిత్ దుర్గతిం తాతః గచ్ఛతి " మంచి పని చేసేవాడికి చెడుఫలితాలు రావు. కర్మ సంబంధం అయినటువంటి, నిర్వచనం- నువ్వు ఏది నాటుకుంటావో దాన్నే కదా కోసుకునేది. నువ్వు ఏది నాటుకుంటున్నావు? నీకు తెలుసునో తెలియదోఅది వేరే విషయం. నువ్వు దేన్ని పట్టుకోవటానికి ప్రయత్నం చేస్తున్నావు? అనంతమైన, అద్భుతమైనటువంటి శక్తిని. కల్యాణ కరమైనటువంటి శక్తిని.

ఈ సమస్త సృష్టికి కారణమైనటవంటి శక్తిని పట్టుకోవటానికి కదా ప్రయత్నిస్తున్నావు? అసలునువ్వు ఎక్కడ చూస్తున్నావు? ఎక్కడ చూడాలో, అక్కడ చూస్తున్నావు. నువ్వు చూసేటటువంటి దృష్టి కూడా దోషం కాదు. నువ్వు ఎక్కడో చూడటం లేదు. ఒక రూపంలో చూడటం లేదు. మౌనంలోకి చూస్తున్నావు. గ్యాప్‌లో చూస్తున్నావు. అతను





ఎక్కడున్నాడో అక్కడే చూస్తున్నావు. నువ్వు చూడలేకపోయినా అది నిన్ను చూస్తుంది. తెలిసి పట్టుకున్నా , తెలియకుండా పట్టుకున్నా ప్లాస్టిక్ వైర్ కవరింగ్ అది. (ఏమీ షాక్ కొట్టదు)

ప్రతిచోట చిన్న గ్యాప్ ఉంది. వెళ్ళి వెళ్ళి చెయ్యి అక్కడే పడింది. ప్లాస్టిక్ కవర్ ఉంది అనుకుంటున్నావు నువ్వు. నాకు మనస్సు చంచలంగాఉంది. ఇది చెయ్యలేకపోతున్నాను. అది చెయ్యలేక పోతున్నాను అనే ప్లాస్టిక్ కవర్ ఉంటే షాక్ ఎలా కొడుతుంది. సాధకుడు చంచలమైన మనస్సు ఆత్మను కప్పివేసి ఉంటే ప్లాస్టిక్ కవర్ వలె, ఆత్మాను భూతి ఎలా వస్తుంది అని సందేహపడుతున్నాడు? ఏమీ ఫర్వాలేదు.

ఎంత చిన్న గ్యాప్ ఉన్నా షాక్ కొడుతుంది. ఆత్మానుభూతి దక్కుతుంది. ఫలితాలు వస్తాయి. మనం షాక్ గురించి కాదు కదా చెప్తున్నాం, గ్యాప్ గురించి చెప్తున్నాం. అంచేత గంటసేపు రుబ్బేం ఇందాక. గ్యారెంటీగా షాక్ కొట్టి ఉంటుంది.

న హి కల్యాణ కృతశ్చిత్ దుర్గతిం తాత గచ్ఛతి ॥

శ్రీ కృష్ణుని యొక్క వాక్కు, ఆ గురుసత్తా యొక్క వాక్కు ఇది. అంచేత ఇహలోకము మీకు చెడదు. పరలోకము కూడా మీకు చెడదు.

ప్రాప్య పుణ్యకృతాం లోకాన్ ఉషిత్వా శాశ్వతీ స్సమాః ।
శుచీనాం శ్రీమతాం గేహే యోగ భ్రష్టో భిజాయతే ॥( *భ॥గీ॥ 6 - 41)*

అర్థం :- యోగభ్రష్టుడు పుణ్యకర్మలు చేసేవాడు పొందే ఉత్తమలోకాలు చేరి, చిరకాలం అక్కడ భోగాలు అనుభవించిన అనంతరం సదాచార సంపన్నులైన భాగ్యవంతుల ఇంట్లో జన్మిస్తాడు.

ఇది రేపు చదువుకుందాం మనం. ఇవాళ చదువుకున్న దాని గురించి ఒక్క నిమిషం మౌనంలోకి దూరిపోండి మళ్ళీ.

*న హి కల్యాణ కృతశ్చిత్ దుర్గతిం తాత గచ్ఛతి ॥*

ఇహలోకము, పరలోకము రెండూ, ఈ క్షణంలో సర్దేసుకోండి హాయిగా. ఆ గ్యారెంటీని నువ్వు ఇచ్చావని ఇందాకే చదివాం. ఆ గ్యారెంటీ కా ర్డ్ ఇచ్చేయ్యాలి అని అడగండి. కళ్ళు మూసుకోండి.





# మౌన సాధన

నిత్య నూతనమైన భారతీయ సనాతన ఆధ్యాత్మికత రాబోయే రోజులలో అత్యద్భుతమైనటువంటి కొత్త పంథాను అనుసరించబోతుంది. దానికి క్రాంతి దూతలుగా, అగ్ర దూతలుగా పనిచేయడానికి మనమే బాధ్యత స్వీకరించాం. ఎవరూ చెప్పలేదు మనకి. మనమే ఆ విధంగా చేయటానికి ప్రయత్నం చేస్తున్నాం. ఆ బాధ్యతలో భాగంగా దీక్షలు అనేటువంటి పదాన్ని - ఇనీషియేషన్ అనేటువంటి పదాన్ని అవగాహన చేసికోవటానికి ప్రయత్నం చేస్తున్నాం. యుగ యుగాల బట్టి ఇతర గ్రహాల నుంచీ కూడా అనేక ఆధ్యాత్మిక సంస్థలు వ్యక్తుల్ని, దీక్షితుల్ని చేస్తున్నాయి. ఆ సంస్థలు ఇప్పటికీ ఉన్నాయి. ఇతర గ్రహాల నుంచి వచ్చినటువంటివి.

మనలోనే ఆ గ్రహాలతో సంబంధం ఉన్నటువంటి - దీక్ష తీసుకున్నటువంటి - వ్యక్తులు ఉండవచ్చు. కాని అవంతా చాలా రహస్యంగా, చాలా గుప్తంగా ఉంచడమనేది ఒక ఆనవాయితీగా ఉంది. ఇప్పుడు ప్రయత్నం ఏం జరుగుతోంది అంటే ఆ గుప్తత్వం - ఆ సీక్రెట్‌నెస్ అనేటువంటి మాట - దాన్ని తెరవలేం మనం. అది ఎప్పుడూ గుప్తంగానే ఉంటుంది. కాని ఆ గుప్త విద్యను తెలిసికోవటానికి కావలసినటువంటి ఆలోచనా సరళిని నేర్చుకోవచ్చు.

మనం సైంటిస్టులు కాకపోయినా, సైంటిస్ట్ చెప్పినదాన్ని అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేయొచ్చు. -' ఈనాడు జరుగుతోంది ' అదే కదా - మనం ఒక ఫోన్‌ను కాని, ఒక టి.వి. ని కాని, ఒక టేప్ రికార్డర్‌ని కాని, ఒక కంప్యూటర్‌ని కాని, మనంతట మనం తయారు చేయలేం.

కాని, టెక్నాలజీ వృద్ధి అవటం అంటే అర్థం ఏంటన్నమాట - తయారు చేసినటువంటి ఒక జీనియస్,రహస్యాన్ని తెలుసుకొన్నటువంటి వ్యక్తులు తమ విద్యను అందచేస్తే - ఆ విద్యను అవగాహన చేసుకొని ఉపయోగించుకోగలం. దానిలోని మెలుకువలు మనకు తెలియవు. అది రహస్యంగానే ఉంటుంది. కంప్యూటర్ ఉపయోగిస్తున్నంత మాత్రాన కంప్యూటర్ రహస్యాలు మనకు తెలియనఖ్ఖర్లేదు. గబుక్కున అది ఎక్కడైనా పని చేయకపోతే, ఇంక మళ్ళా ఆ గుప్త విద్య తెలుసున్న వాళ్ళ దగ్గరికే వెళ్ళాలి మనం. కాని ఉపయోగించుకోవచ్చు ఆ పంథాన్ని. ఆ తేడా అర్థం చేసుకోండిక్కడ.

ఆ గుప్త విద్య ఈ రెండు మూడు క్లాసుల వల్ల అర్థం అయిపోతుందా? అసంభవం. కానీ ఏం చెయ్యవచ్చు? ఆ గుప్త విద్యకు సంబంధించినటు వంటి పై పై జ్ఞానాన్ని, మీరు ఈనాడు ఆధునిక వైజ్ఞానిక పరికరాన్ని ఎలా ఉపయోగించుకుంటున్నారో, అలా ఉపయోగించుకోవచ్చు మరి. ఆ వైజ్ఞానిక పరికరాలను, వైజ్ఞానికత అంటే ఏంటో తెలియకుండా ఉపయోగించుకోవటంలో ఎలాగ అభివృద్ధి చెందుతున్నామో, అలాగే ఆధ్యాత్మికతలోని రహస్యాలను కూడా తెలిసికొని, మనము కొన్ని విషయములలో అద్భుతమైనటువంటి మార్పులు, చేర్పులు చేసుకోగలుగుతాం. అలా చేసికోగలగటానికి మనము మొట్టమొదట ఉపయోగించుకొనే మంత్రం ఏంటంటే - అనుగ్రహ మాలా మంత్రం.

అంచేత మళ్ళా ఇప్పుడు ఒక గంట సేపు అనుగ్రహ మాలామంత్రాన్ని, దానిలోని రహస్యాన్ని తెలుసుకోవటానికి కావలసినట్టుగా ఉచ్చారణ చేసుకొంటూ వెళతాం. ఆ ఉచ్చారణలోనే ఆ మంత్రము - తన యొక్క అస్థిత్వాన్ని తెలుపుతుంది. అంచేత మీరు





ప్రతిరోజూ మంత్ర జపం చేస్తున్నప్పుడు, నిన్న చేసిన మంత్ర జపానికి, ఇవాళ చేసినటువంటి మంత్ర జపానికి ఖచ్చితంగా తేడా తెలుస్తుంది. నిన్న మనం చేసాం కదా గంట సేపు. ఇవాళ చేస్తాం ఇప్పుడు. చేసినప్పుడు మీరు గుర్తుంచుకోండి. ఆ ఓల్టేజ్‌ని చూడండి. మంత్రోచ్ఛారణ మనం చేస్తున్నప్పుడు మంత్రం యొక్క శబ్దము మీద దృష్టి పెట్టుకోకండి.

మళ్ళీ వివరిస్తాను దాన్ని, ఒక్కొక్క ముక్కని అలా వినండి మీరు. ఓం........ ఓం అనాలని అనుకుంటేనే కదా ముందు అంటాను నేను. ' ఓం ' అనటానికి ముందు మిగతా ఆలోచనలకి స్వస్తి చెప్పి, రకారకాలైనటువంటి ఆలోచనలు నా మనసులోకి వస్తున్నాయి. అవే ఈ వాక్ ప్రవాహము. నాకే కాదు, మీకు కూడా - ఏదైనా ఒక విషయం గురించి కాని, దాని గురించి కాని, మాట్లాడదలుచుకుంటే - ఒక అక్షరం తరువాత, ఒక అక్షరంని శబ్దములుగా కూర్చి, వాక్యములుగా కూర్చి, ప్రవహింపచేస్తుంది. ఎలా జరుగుతోంది ఆ కూర్పు. ఏం జరుగుతోందీ! అదే రహస్యము. అంతకంటే ఏం రహస్యం లేదు.

ఇది ఎలా జరుగుతోంది. మాట్లాడుతుంటారు మీరు. ఈ లోపల ఏదో తలంపు వస్తుంది. ఈ ఉదాహరణ బావుందని. గబుక్కున మీరు ఇది వరకు చెప్పబోయేటటువంటి మాటల్ని తిప్పేసుకొని మళ్ళీ కొత్త కొత్త పదాలనుకూర్చుకొని, కొత్త కొత్త వాక్య నిర్మాణాలు గావించుకొని మాట్లాడేస్తున్నాం కదా ఆగకుండా! ఈ ఆగకుండా మనం మాట్లాడేటువంటి స్థితి ఉందే, దాన్ని పరాస్థితి అంటాం. దాన్నే పరమాత్మ అంటాం. బ్రహ్మ అంటాం. పర - అపర అనేటటువంటి మాటలు ఎక్కడనుంచి వస్తున్నాయి ఆ స్థితిని తెలుపుతుంది. ఆ స్థితి మీలో ఉండబట్టే మాట్లాడగలుగు తున్నారు. ఇంక రహస్యం ఏమిటి? ఆ స్థితి ఉన్నా, దాన్ని అనుభూతి

చెందలేక పోతున్నారు. ఎందుకు అనుభూతి చెందలేకపోతున్నారు మీరు? దాని యొక్క అనుభూతిని, మీ వరకు రానియ్యటం లేదు. మనం మాట్లాడుకుంటూ ఉంటున్నాం. మీకు ఇష్టమైన పాట వస్తుంది. మీకిష్టమైనటువంటి పాట ఏ టి.విలో నుంచో, రేడియో లోంచో వస్తుంది. మాట్లాడుకుంటున్నాం, చాలా తీవ్రంగా ఇంకో విషయం మీద. ఏం చేస్తాం గబుక్కున మాట్లాడటం ఆపేస్తాం. మాట్లాడటం ఆపేసి ఏం చేస్తాం? వింటానికి ప్రయత్నం చేస్తాం. అంతేకదా! అందుకే దానవాగ్రణి వింటే అంటాడు ప్రహ్లాదుడు.

*ఇందుగలడందు లేడను సందేహము వలదు చక్రీ సర్వోపగతుం*
*డెందెందువెదకిచూచిన అందందేగలడు. దానవాగ్రణి వింటే -*

(భాగవతంలో) ప్రహ్లాదుడు - తన తండ్రి హిరణ్యకశ్యపునితో అంటాడీ మాట, "ఇక్కడ ఉన్నాడు, అక్కడ ఉన్నాడు. నీకేం సందేహం అఖ్ఖర్లేదు". దానవాగ్రణి చూస్తే అనాలి కదా! అలా అనకుండా వింటే అన్నాడు. శబ్ద బ్రహ్మం గురించి మాట్లాడుతున్నాడు. ఎవరు ఆధ్యాత్మికత గురించి మాట్లాడినా శబ్దం యొక్క స్వరూపానికి వెళ్తాం మనం.

శబ్దం యొక్క మూల స్వరూపానికి వెళ్ళి ఆ మూల స్వరూపంలోంచి మీకు కావలసినటువంటి శబ్దాలు ఉత్పత్తి చేయగలిగేటువంటి శక్తి, ఈ శరీరానికి మాత్రమే ఉంది. మానవ శరీరానికి మాత్రమే ఉంది. మిగతా శరీర ధారులు, అశరీర ధారులు అసలు మాట్లాడలేరు. గంధర్వులు కాని, నాగలోకానికి సంబంధించినటువంటి వ్యక్తులు గాని, యక్షులు కాని, అసలు మాట్లాడలేరు. కలర్స్‌తో వాళ్ళ వాళ్ళ భావాన్ని సంప్రేక్షణ చేయగలరు. ట్రాన్స్‌మిట్ చేయగలరు, దానికి వాక్ లేదు. రంగు ఉన్నదంతే. ఇతర జీవాలకి కొన్ని అస్పష్టమైనటువంటి శబ్దాలు ఉన్నాయి. కుక్క యొక్క





శబ్దము, ఆవు యొక్క శబ్దము. వాటికి ఆ అనంతమైనటు వంటి శబ్దములో పరా - చేతనత్వములోంచి కావలసినటువంటి శబ్దాలను కూర్చుకొని, వాటిని బయటకు తెచ్చేటువంటి శక్తి లేదు.

ఆ అద్భుతమైనటువంటి శక్తి మనిషికి ఉంది. ఋషులు ఏం చెప్తున్నారు? శబ్ద బ్రహ్మము - ఈ శబ్దమే నిర్మాణానికి కారణము. మీరు ఏది తయారు చేయాలనుకొన్నా ముందు దానికి శబ్దముల కూర్పు లేకపోతే ఆ వస్తువు ఏర్పడదు. టెలిఫోన్ ముందు శబ్దముల కూర్పు - బెల్ అనేటువంటి మనిషిలోంచి వచ్చింది. కాని మిగతా వాళ్ళలో కూడా వచ్చి ఉండవచ్చు. ఏంటి? ఇక్కడ మాట్లాడుతున్నటువంటి శబ్దాలు? దూరంగా ఉన్నటు వంటి వాళ్ళకి వినపడాలి అనేటువంటి ఆలోచన శబ్దముల కూర్పు. ఆ శబ్దముల కూర్పు, ఒక వస్తువుగా మారుతూ ఉంటుంది. పద - అర్థము, అర్థవంతమైనటువంటి పదాల కూర్పుగా మారుతూ ఉంటుంది. దాన్ని మనము పదార్థము అంటాం.

ఆ శక్తితోనే ఈ శరీరాన్ని నిర్మింప చేసుకొని అందులోనే మనం ఇరుక్కుపోయాం. డబ్బు మనమే కదా ముద్రణ చేయటం మొదలెట్టాం. ఇప్పుడు ఆ కాయితం ముక్కల్లో ఇరుక్కుపోయాం. అలాగే శబ్దాలను మనమే తయారు చేసుకొని శబ్దాలతో ఈ శరీరాన్ని తయారు చేసుకొని, ఈ తయారు చేసుకొన్నటు వంటి శరీరంలో ఇరుక్కుపోయాం మనం. ఇరుక్కుపోయి బయటకు రాలేకపోతున్నాం మనం. అదీ రహస్యం. అదీ మిస్టరీ.

ఎందుకలా జరిగింది? నేనే తయారు చేసుకొన్నటువంటి దాంట్లో నేనే ఎలా బంధితుణ్ణి అవుతాను అనేటటువంటి ప్రశ్న వస్తూ ఉంటుంది అందరికి. సింపుల్ జవాబు డబ్బే. డబ్బుకి విలువ ఎవడు తయారు

చేసాడు? మనిషే తయారు చేసుకొన్నాడు. తయారు చేసుకొన్నాక ఇప్పుడు అది లేకపోతే బ్రతక లేని స్థితిలోకి వచ్చాడు. ఎవడు ఇరుక్కోమన్నాడు వాడ్ని? అలాగే శరీరములో ఇరుక్కున్నాడు. బయట పడాల్సింది ఎవడు ఈ విషవలయంలోంచి?ఎవరికి వారే బయట పడాలి.

అంచేత ఈ శబ్దముల తరంగాలు, ఏ చేతనత్వము నుంచి ఏర్పడుతున్నాయి అంటే ఎక్కడైతే శబ్దరహితమైనటువంటి, ఆలోచనా రహితమైనటువంటి స్థితి ఉన్నదో ఆ **పరాస్థితి** నుంచి. ఆ పరాస్థితిలోంచి ఒక కాంతి, ఒక కిరణము ఈ విధంగా చేస్తే బాగుంటుంది అనేటటు వంటి ఒక ఆలోచన వస్తుంది. దాన్ని **పశ్యంతి** అన్నాం.

ఆ ఆలోచన వచ్చాక ఆలోచనలకి రకరకాలైనటువంటి మాటలతో ఒక స్వరూపాన్ని ఇస్తాం మనం. మనకే అనిపిస్తుంది ఈ స్వరూపం బాగలేదు అని. అప్పుడేంటి దాన్ని ఉచ్ఛారణ చేయం మనం. మళ్ళీ మార్చుకొంటాం దాన్ని. ఉచ్ఛారణ చేయబోయే ముందు మనం అనుకొనేటటువంటి మాట ఎదుటి వాడిని అనబోతూ, పోనీలే ఇంత తీవ్రమైనటువంటి మాట ఎందుకనటం అని-ఆ మాటను అప్పటి కప్పుడు మార్చేసు కుంటాం. దాన్ని **మధ్యమ** అంటాం. బయటకు వచ్చేస్తుంది ఆ మాట అదే **వైఖరి.**

ఈ నాలుగు స్థితులు మంత్ర జపంలో జరుగుతూ ఉంటాయి. నాలుగు స్థితులు పర, పశ్యంతి, మధ్యమ, వైఖరి స్థితులు. మీరు మంత్ర జపం చేస్తున్నప్పుడు ఈ నాలుగు స్థితులును గమనించు కోండి. ఇందులో కూడా చాలా స్పష్టంగా ఋషులు ఏం చెప్పారంటే మొదటి మూడూ అదృశ్యంగానే ఉంటాయన్నారు. పరా, పశ్యంతి, మధ్యమ కంటికి కనిపించవు. ఇవి మానవేతర ప్రాణుల యొక్క వాక్కు. కంటికి





కనిపించనటువంటి వాక్కులు, చెవులకు వినిపించనటటువంటి వాక్కు. చెవులకు వినిపించేటటువంటి వాక్కు ఏంటి -" వైఖరీ వాక్కు" మాత్రమే. ఇప్పుడు అనుగ్రహ మాలా మంత్రము జపం చేయటానికి సంకల్పం చేసికొన్నాము. అది సంకల్పం చేద్దామని మనస్సులో అనుకున్నా, అది మీకు తెలియదు. ఎంత వరకు మీకు మంత్రంలో విన్పించింది. 'ఓం' మాత్రమే విన్పించింది. కాని నేను అనుకొన్నదేంటి వద్దులే లెక్చర్లు చాలా కొట్టేశాం, అనుగ్రహ మాలా మంత్ర జపం చేద్దాం అని.

'ఓం' అనగానే మాళ్ళా ఇంకో ఆలోచన వచ్చింది. నేను నాలుగు స్థితులు చెప్పాను కదా! వైఖరీ వాక్, మధ్యమ వాక్, పశ్యంతి వాక్, పరావాక్ అని, దాన్ని ఇంకా స్పష్టంగా చెప్పలేక పోయానేమో? ఈ ఆలోచన వచ్చింది. ఈ ఆలోచన వాక్కు రూపంలో వచ్చిందా? రాలేదు. అంటే ఏ రూపంలో వచ్చిందన్న మాట. పశ్యంతి రూపంలో వచ్చింది. అంతే కదా! వాక్కు రూపంలో లేదు. కానీ నాకొక దృశ్యం వచ్చింది. ఇది స్పష్టంగా నేను చెప్పలేకపోయాను అని.

అలాగే మీరు ఓం అన్నప్పుడు మీలోనే ఏవో భావాలు వస్తాయి. ఆ భావానికి అనుగుణ్యంగా ఆ మంత్రాన్ని పూర్తిగా ఉచ్ఛారణ చేయటమో, మధ్యలో ఆపటమో, ఆ మంత్రాన్ని ముందుకు లాగటమో, వెనుకకు లాగటమో చేస్తాం. భావం అర్థమవుతోంది కదా! ఉచ్ఛారణ చెయ్యాలి అనేటటువంటి సంకల్పము - పరాస్థితి, వెనకాతల ఉందసలు, కాని వెనకాల ఉన్నటువంటి పరాస్థితి మనకు తెలియదు. మనం లాక్కొచ్చి ఓం. ఓం..... వద్దులే - అనుగ్రహ మాలా మంత్రం చాలా పెద్దదైపోతుంది. రెండక్షరాల మంత్రం "ద్రాం" ఉంది కదా! అది చేద్దాం అన్నామనుకో! మళ్ళా సంకల్పం మారింది. కానీ 'రాం'

అంటే అందరికి తెలుసున్నది ఏంటో. నిన్నే కంప్యూటర్‌లో 'హస్ క్షఫ్రేమ్' అనే మంత్రం విన్నాను నేను. మన శ్రీయంత్ర విద్యలో 'హస్ క్షఫ్రేమ్' బావుంది కూడాను. కాని అది చెప్తే ఎంత మంది ఉచ్చారణ చేయగలరు? అలా అనేక భావాలు రకరకాలుగా వస్తున్నాయి కదా! మరి మీకు కూడా ఇలాగే రకరకాల భావాలు వస్తాయి. రానివ్వండి.

అంచేత ఈ రకరకాలైనటు వంటి మంత్రాలలో, ఏ మంత్రం మీరు ఉచ్చారణ చేయాలనేటటువంటి సంకల్పము వస్తుందో ఆ సంకల్పము పరాస్థితి. అర్థమయిందా? ఓం...... భూర్భువః స్వః ఎన్ని సంకల్పాలు వచ్చాయక్కడ. ఓం, భూర్ తర్వాత భు వహః స్వః ఐదు సంకల్పాలు వచ్చాయక్కడ.మీలో ఐదు పరాస్థితులు ఎక్కడ కలిగాయో గమనించుకోవటం లేదు. అర్థమవు తోందా! ప్రతి వాక్కు , ప్రతి అక్షరము పరాస్థితిలోంచే బయటకు వస్తుంది ఏ మాటైనా సరే. తెనాలికి వెళ్ళాను. నే - ను- తె -నా - లి. ప్రతిదీ పరాస్థితిలోంచే వస్తుంది. వాక్ - ఆ వాక్ యొక్క పరాస్థితిని గమనించు కోవాలి. అది మంత్ర జపం చేస్తున్నప్పుడు చేయవలసింది.

మరి నేను తెనాలి అనే మాటను కూడా ఉపయోగించుకొని పరాస్థితిని పట్టుకోవచ్చు కదా! పట్టుకోవచ్చు. కాని తేడా ఉంది. 'రామా' అనే పరాస్థితిలో వచ్చేటటువంటి సంకల్పాల సమూహము, రాముడికి సంబంధించినవి వస్తాయి. అంతే కదా. మీ దగ్గరకి ఆకర్షింపబడతాయి. ఇంకో వాక్కు ఏదో ఉచ్చారణ చేస్తారనుకోండి, ఆ వాక్కుకి సంబంధించినటువంటి ఆలోచనలు మీ దగ్గరకు వస్తాయి. సరస్వతీ అనగానే డబ్బు గురించి, శక్తి గురించి, ధనం గురించి, శత్రువుల గురించి ఆలోచనలు మీకు రావు. మీకు ఏ సమూహము వస్తుంది? విద్య గురించి, చదువు గురించి, జ్ఞానం గురించి, తెలివి తేటల గురించి.





ఎంచేత? ఒక్కొక్క వాక్కు, ఒక్కొక్క అక్షరానికి మనము ఒక విశేష జ్ఞాన సముదాయాన్ని పరాస్థితిలో ఉంచుకొన్నాం. అందువల్ల అనుగ్రహ మాలా మంత్రాన్ని గనక మనం పట్టుకోగలిగితే మూడు రకాలైనటువంటి శక్తి కేంద్రాలు ప్రకృతిలో ఏవైతే ఉన్నాయో - ఏదైతే ఈ పరమ జ్ఞానానికి ఆధారమో ఆ అగ్ని, చంద్ర, సూర్య విద్యలన్నింటికి - కేంద్రీభూతమైన స్థానము. కనుక దీన్ని అనుగ్రహ మాలా మంత్రం అన్నాము.

అంచేత చేసేది ఏదో ఒకేలాంటిది అయినప్పుడు అనుగ్రహ మాలా మంత్రాన్ని మనం దీనికి ఉపయోగించుకోగలిగితే భౌతిక జగత్తులో ఎక్కువ లాభం వస్తుంది. అది గుర్తుంచుకోండి. సంకల్పము పరాస్థితిలో ఉన్నప్పుడు అంతా ఒకటే. సముద్రంలో అలలు రానప్పుడు సముద్రం అంతా ఒకటే. అలలు వచ్చాక, ఇండియన్ ఓషన్ దగ్గర అల, ఫసిఫిక్ ఓషన్ దగ్గర ఉన్న అల అనే తేడా వచ్చేస్తుంది. ఇండియన్ ఓషన్ దగ్గరయితే మనకి దగ్గరగా ఉంటుంది. మిగతా సముద్రాల దగ్గర అయితే ఆ దేశకాల పరిస్థితులలో ఏ సముద్రము ఏ జియోలాజికల్ భూభాగానికి దగ్గరగా ఉందో, ఆ జ్ఞానం మీకు వస్తుంది. దీన్ని గుర్తుంచుకొని అనుగ్రహ మాలా మంత్ర జపాన్ని మనం చేస్తున్నప్పుడు, స్టార్టింగ్ పాయింట్ 'ఓమ్' అల లేచింది, భూర్ అల లేచింది, భువః ఇంకో అల లేచింది. ఏమైంది లేచే ముందు మళ్ళా పారుతుంది. అది లేచి అలా పడటం, లేచి అలా పడటం, అనేటటువంటి తరంగాలు మీరు గమనించుకోండి.

ఇంక ఈసారి వరసగా 4,5 సార్లు నాన్ స్టాప్‌గా చేసుకొందాం మనం. చేసినప్పుడు, నిన్న లాగే ఇంత మంది కలసి చేస్తున్నప్పుడు గందర గోళం అవుతుంది. కాబట్టి నేను ఉచ్చారణ చేస్తూ ఉంటాను.

మీరు నాతో కలసిపోండి. కళ్ళు మూసుకోండి. ఇంక శరీరం ఎలా పెట్టాం, చేతులు ఎలా ఉన్నాయి, అంత అవసరం కాదు ఇక్కడ. అలలు చూడాలి ముఖ్యంగా. కాని శబ్దమును మొదట చూడటం ముఖ్యం కాని, శరీరం ఎలా ఉందో ముఖ్యం కాదు. వీలైనంత వరకు మీరు ఏం చేసుకోవాలి? ఇబ్బంది లేకుండా చూసుకోవాలి. ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే కదలండి. కూర్చోటంలో, తిమ్మిరెక్కటం వస్తే దయచేసి కంటిన్యూ చేయకండి ఎప్పుడూ కూడా. సాధనలో తిమ్మిరులు అవి వస్తే లేచిపోండి. తిమ్మిరిపోవాలి. లేకపోతే ఆ తిమ్మిరి పడితే అది ఏ స్థితిలో అగి పోతుందో చెప్పలేం మనం.

అంచేత తిమ్మిరి వచ్చినా కదలకూడదు కాబోలు అని కూర్చోబాకండి. మీకు తెలుస్తూనే ఉందిగా తిమ్మిరి వచ్చిందని. ఇంక కదలకపోతే ఎట్టా? తెలియకపోతే మనం చేయగలిగేది ఏమీ లేదు. దాన్ని మనస్సులో గుర్తుంచుకోండి మొదలెడదాం.

*ఓం భూర్భువః స్వః హ్రీం, శ్రీం, క్లీం, తత్స వితుర్వరేణ్యం*
*భర్గోదేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్*
*హ్రీం శ్రీం క్లీం*
*ఓం క ఏఈ ల హ్రీం*
*హ స క హ ల హ్రీం*
*స క ల హ్రీం, శ్రీం.*

శబ్దములు కాదు, అక్షరములు కాదు. అక్షరముల యొక్క ఉత్పత్తి స్థానములోకి వెళ్ళాలి మీ మనస్సు. మనం మంత్ర జపం చెయ్యటం లేదు. మంత్రంలో ఉన్నటువంటి ప్రతి అక్షరము ఏ స్థితిలోంచి ఆవిర్భవిస్తుందో, సృష్టింపబడుతుందో అక్కడకు వెళ్ళాలి. ఆ సృష్టి కర్తలు మీరే - ఎలా దాన్ని సృష్టించుకోగలుగుతున్నారో





గమనించుకోండి. ఓం.........భూర్.........భువః స్వః హ్రీం......శ్రీం.........క్లీం.........తత్ సవితుః వరేణ్యమ్ భర్ గో దేవస్య ధీమహీ ధియో యోనః ప్రచోదయాత్ హ్రీం..... శ్రీం...... క్లీం..... ఓం..... క ఏ ఈ ల హ్రీం......... హ స క హ ల హ్రీం...... స క ల హ్రీం శ్రీం..... ఈ మౌనం లోంచి ఈ అక్షరాలన్నీ వస్తున్నాయి? దాన్నే కూటస్థ చైతన్యము అని చెప్పి శ్రీకృష్ణుడు ఎంత అద్భుతంగా దాన్ని గురించి చెప్పాడో? ఎంత పెద్ద దుఃఖం వచ్చినా వాడు చలించడు.. అంత కంటె పెద్ద ఆనందము ప్రపంచంలో లేదు, అనేటటువంటి అనుభూతి చెందగలిగే టటువంటి ఆ బిందువు మనకి ఏ విధమైనటువంటి స్పందన ఎందుకు కలగచేయటం లేదు అనే తపన మీలో రావాలి.

మీరు చేయగలగు తున్నారు. కానీ బిందువును పట్టుకోలేకపోతున్నారు. ఆ బిందువు ఉందక్కడ. ఆ బిందువే అక్కడ లేకపోతే అక్షరాల పరంపర మనలోంచి రాదు. పట్టుకోండి దాన్ని. ఆ పాయింట్ ఎక్కడ నుంచి ఆ సంకల్పము మీకు వస్తుందో? - శబ్దము ఉచ్చారణ చేయాలని - మళ్ళీ మళ్ళీ నేను చెప్పే మాటను అర్థం చేసుకోండి. యాంత్రికంగా చేస్తున్నారు. యాంత్రికత వద్దు. సంకల్పము 'ఓం' అనేటటువంటి శబ్దము ఉచ్చారణ చెయ్యాలని నేను సంకల్పించాను. మీరు విన్నారు. వినగానే మీరు కూడా స్పందించారు. అంటే ఆ క్షణంలో మనమంతా ఒకటే. 'స' అక్షరాన్నికి స్పందించారు, 'వి' స్పందించారు, 'తు' స్పందించారు. సమానమైనటువంటి స్పందన ఒకే సోర్స్ నుంచి వస్తుంది. లేకపోతే ఎలా స్పందిస్తారు మీరు? మరి ఆ ఏకత్వం మనకి అనుభూతిలోకి రావాలి.

దాన్నే "శివం, శాంతం, అద్వైతం, చతుర్థం మన్యంతే స ఆత్మ" అంటారు - పరాస్థితిని గురించి రకరకాల పేర్లతో, వేదాలలో చెప్పారు.

ఈ చేతనత్వపు స్థితి అనేక అద్భుతాలు చేయగలుగుతోంది. సంపూర్ణ సృష్టిని, ఆ చేతనత్వమే నిర్మిస్తోంది. ఆ చేతనత్వంలోకి సంపూర్ణ సృష్టి లీనమైపోతోంది. సృష్టి , స్థితి, లయ కారమైనటువంటి ఆ గురుతత్వం అదే. ఈ బిందువే మీలోంచి ఎక్కడ నుంచో వస్తుంది. దయచేసి మీలోంచి ఎక్కడ నుంచో వస్తుందంటే హృదయం దగ్గర నుంచీ, కనుబొమ్మల మధ్య నుంచో, ఎక్కడ నుంచో వస్తుంది అనేటటువంటి భావన తెచ్చుకోకండి. అనిపిస్తే సరే ఏది అనిపిస్తే అది చేయనివ్వండి. అనుభూతి చెందండి. మీరు తీసికెళ్ళి మీ మనస్సును అక్కడ పెట్టకండి. మీరు గైడ్ చేయకండి దాన్ని. అది ఎటు తీసికెళ్తే అటు, కాని దేన్ని పట్టుకోమంటున్నాను.

ఆ సంకల్పం - ఆ ఉచ్చారణ నేను విన్నాను అనే సంకల్పము. ఆ ఉచ్చారణ నేను చేస్తున్నాను అనేటటువంటి సంకల్పమే. ఆత్యన్తికమైనటువంటి సుఖం ఇస్తుందంటాడు శ్రీకృష్ణుడు. ఆ సుఖానుభూతి దాని గురించి ప్రయత్నం చేయండి. శబ్దాల మాయలో మళ్ళీ పడిపోకండి. మంత్రం యొక్క మాయలో పడిపోకండి అందరూ. మనం లక్షల లక్షల మంత్రాలు చేసినా ఏమీ అవదు.

ఇలా మనం మంత్రం చేస్తే ఏమో ఈ క్షణంలోనే అయిపోతుందో ఏమో ఓం......మ్.......... భూర్ భువ స్వః హ్రీం శ్రీం క్లీం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ హ్రీం..... శ్రీం....... క్లీం...... ఓం........ కఏఈ ల హ్రీం, హసకలహహ్రీం, సకల హ్రీం శ్రీం.

మంత్రోచ్చారణలో తేడా గమనించుకోండి? ఏం చేస్తాం ఇప్పుడు అక్షర సముదాయాన్ని గ్యాప్ ఇచ్చుకొంటున్నాం. కాని అక్షర సముదాయం తరువాత ఇచ్చిన గ్యాప్‌లో మీ మనస్సు ఏం చేయాలి?





అక్షర సముదాయం మధ్య ఉన్న సంధిని పట్టుకోవాలి. ఓం.......అ-ఉ-మ భూర్ భువః స్వః - భూర్ భువః స్వః ఈ గ్యాప్ హ్రీం, శ్రీం, క్లీం ఈ గ్యాప్‌లు తత్, సవితుః, స,వి కి మధ్య గ్యాప్ వితుః కి మధ్య గ్యాప్ వరేణ్యమ్ వ,కి,రే,కి మధ్య గ్యాప్ రే,కి,ణ్య కి మధ్య గ్యాప్ ఈ అక్షర సముదాయాలను, పదాలను ఉచ్చారణ చేస్తున్నప్పుడు గ్యాప్ ఇచ్చినప్పుడు, ఆ అక్షర సముదాయాల మధ్య ఉన్నటువంటి గ్యాప్‌లోకి దూరండి. మళ్ళీ మళ్ళీ మనస్సుని దాని మీద తిప్పుకోండి. దీన్నే వేదాలలో జటా పాఠం అంటాం. అంటే ఏంటి? ఉచ్చారణ చేసి మళ్ళీ ముందుకి వెనకకి వెళ్తారు. మనం ఉచ్చారణ చేయించలేదు. ముందు వెనక్కి కాని వరేణ్యమ్ వ తర్వాతే వచ్చింది. రే తర్వాత ణ్య వచ్చింది, అనేక పదాలను చూసుకొని ఆ సంధిలోకి, ఆ గ్యాప్‌లోకి దూరండి.

అందుకు ఆ మంత్రం మధ్య గ్యాప్ ఇచ్చేది నేను. ఇది చేయండి ఈసారింక ఓ.......మ్ భూర్..... భువః....స్వః......తత్... ...సవితుః....స్వః...సవితుః..... వరేణ్యమ్...... భర్గో....... దేవస్య......ధీమహీ.......ధియో.......యోనః ....... ప్రచోదయాత్..... హ్రీం..... శ్రీం..... క్లీం....... ఓం..... క - ఏ- ఈ - ల - హ్రీం ........... హ - స- క - హ - ల హ్రీం, స - క - ల హ్రీం.

ఓం... భూర్ భువః ............. సకల హ్రీం శ్రీం.

ఓం... భూర్ భువః ................ సకల హ్రీం శ్రీం.

ఓం... భూర్ భువః ........... సకల హ్రీం శ్రీం.

మళ్ళీ శబ్దంలోకి వెళ్ళిపోతూన్నరు. ఎంత వేగంగా అన్నా కూడా శబ్దం కాదు మీరు పట్టుకోవాల్సింది మౌనాన్ని పట్టుకోండి. ఒక శబ్దం నుంచి ఇంకో శబ్దానికి వెళ్తున్నప్పుడు వచ్చేటటువంటి సంధి, ఏకాగ్రత - సంధి

- ఆ మౌనం మీద ఉంచుకోండి.

ఓం..... భూర్ భువః స్వః హ్రీం శ్రీం క్లీం తత్స వితుర్వ రేణ్యం భర్గో దేవస్య ధీమహీ ధియో యోనః ప్రచోదయాత్ హ్రీం శ్రీం క్లీం. ఓం క ఏ ఈల హ్రీం హసక హలహ్రీం, సకల హ్రీం శ్రీం.

మౌనమే మీకు ప్రతి రెండు అక్షరాల తర్వాత గుర్తు రావాలి.

ఉచ్ఛారణ చేస్తున్నా, చెయ్యకపోయినా మౌనం యొక్క దృష్టి రావాలి. మంత్రం ఆపేసినా మంత్రం చేస్తున్నా ఆ మౌనం, 'అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్' ఆ మౌనమే అఖండంగా అన్నిచోట్లా వ్యాపించి ఉంది. స్పేస్ - మంత్రం ఆపేసినా ఆ స్పేసే మంత్రం ఉచ్ఛారణ చేస్తున్నా - ఆ స్పేస్‌లోకి వెళ్తున్నారు. ఆ గ్యాప్‌లో ఓం భూర్ భువః స్వః.... సకలహ్రీం శ్రీం.

గ్యాప్. ఉచ్ఛారణ ఆపినా, వేగంగా చేసినా, మధ్యలో ఆపేసినా, సగంలో ఆపేసి సగం వేగంగా చేసినా, ఈ మౌనం యొక్క గమనం మీద దృష్టి పోనివ్వకండి. దాన్ని పట్టుకోండి. "యుక్త ఆశీతమత్సర:" - దానితో యుక్తమై పోవాలి. ఆ మౌనంలో నుంచి ఈ శబ్దాలు ప్రవహిస్తూ ఉంటాయి.

ఓం భూర్ భువః స్వః ........ సకలహ్రీంశ్రీం.

ఫ్యాన్ చప్పుడు విన్పించిందా - మైక్‌లో శబ్దం విన్నా - శబ్దాలు వినకండి, మౌనాన్ని వినండి. మౌనం మౌనాన్ని వినాలి మీరు. శబ్దాన్ని వింటున్నారు. మంత్రోచ్ఛారణ చేస్తున్నప్పుడు మీకు ఆ తేడా తెలుస్తుంది. మౌనం పట్టుకున్న శబ్దము, ఉచ్ఛారణ చేసేటువంటి వ్యక్తి శబ్దంలో తేడా ఇప్పుడు అర్థం అయి ఉంటుంది మీకు. మౌనాన్ని పట్టుకొన్నప్పుడు వచ్చేటటువంటి శబ్దము ఎలా ఉంటుందో మెల్లిమెల్లిగా అవగాహనకు వస్తోంది కదా మళ్ళీ గమనించుకోండి దాన్ని.





ఓం భూర్ భువః స్వః హ్రీం , శ్రీం, క్లీం, తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ హ్రీం, శ్రీం, క్లీం, ఓం కఏఈల హ్రీం, హసకహలహ్రీం, సకలహ్రీం శ్రీం.

బిందువు శ్రీచక్రం మధ్యలో ఉన్నటువంటి బిందువు ఈ మౌనమే. ఒక్కసారి ఆ కాంటాక్ట్ వస్తే ఆ బిందువులోంచి ఎంత కరెంట్ అయినా ప్రవహిస్తుంది. అద్భుతమైనటువంటి శక్తి ప్రవాహము ఆ మధ్య ఉన్నటువంటి పాయింట్‌లో ఉంది. ఆ సంధిలో ఉంది. పట్టుకోండి ఆ బిందువుని. మౌనంలోకి వెళ్ళిపోండి. అనుగ్రహ మాలా మంత్రంలోని ప్రతి అక్షరం మధ్య సంధి, పరాస్థితి, ఋతుంభరా ప్రజ్ఞ, సమాధి స్థితి అంతా అవే, వాటికే పేర్లు. 52 స్థితులు ఉన్నాయి మధ్యన. గ్యాప్స్ సంధి, సంహితలు ఏదైనా పేరు పెట్టుకోండి వాటికి ఉపయోగాన్ని బట్టి.ఈ సమాధి స్థితిని నిరంతరము పట్టుకోవాలి మీరు. ఎప్పుడు ఏ మంత్రము ఉచ్ఛారణ చేసినా, ఇప్పుడు అనుగ్రహ మాలా మంత్రం ఉచ్ఛారణ చేస్తున్నాం కనుక అనుగ్రహ మాలా మంత్రంలో ఉన్నటు వంటి సమాధి స్థితిని పట్టుకొంటున్నాం.

ఓం భూర్ భువః స్వః హ్రీం , శ్రీం. క్లీం.
తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి
ధియోయోనః ప్రచోదయాత్ హ్రీం. శ్రీం. క్లీం.
ఓం క ఏ ఈ ల హ్రీం.
హసకహల హ్రీం.
సకల హ్రీం శ్రీం.

## హెచ్చరిక

'క్లీం' బీజ సాధన ద్వారా (భగవద్గీత 6 వ అధ్యాయము) ఆత్మస్థితి పొందటం వలన కాలాన్ని **సహజంగానూ, అప్రయత్నంగానూ** పరిపూర్ణంగా సద్వినియోగం చేయటం జరుగుతుంది.

12 వ అధ్యాయము (శ్రీం) వనరులన్నింటినీ 'భక్తి' దేనిమీద ఉందో దాని కొరకు పూర్తిగా ఉపయోగించుకునేటట్లు ఉండే మానసిక స్థితిని తెస్తుంది.

18 వ అధ్యాయము (హ్రీం) పరిణామ క్రమములో సాధకుడు తన పాత్రను పూర్తిగా నిర్వహించగలిగేటట్లు చేస్తుంది.

పుస్తక పరిమాణము మరీ పెద్దదవుతుందని శ్రీం, హ్రీం బీజ సాధనలు క్లుప్తంగా ఇవ్వబడుతున్నాయి. మళ్ళీ, మళ్ళీ అధ్యయనము చేసి భావాన్ని అర్థము చేసుకొని నిరంతరము క్లీం, శ్రీం, హ్రీం మానసిక స్థితిలో ఉండగలుగుతారని ఆశిస్తున్నాము.

పబ్లిషర్స్

# " శ్రీం " బీజ సాధన
# " హ్రీం " బీజ సాధన

# " శ్రీం " బీజ సాధన ....."హ్రీం" బీజ సాధన

భగవద్గీత 7 నుంచి 18 అధ్యాయాల వరకు సూచన ప్రాయంగా
ఉపన్యసించిన తేదీలు:- 7-3-99 నుంచి 13-3-99 వరకు.

## విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | సూర్యకిరణ విజ్ఞానము | 401 |
| 2. | సంపూర్ణ సృష్టి ఎలా నిర్మించబడింది? | 427 |
| 3. | యోగమంటే ఏమిటి? | 473 |
| 4. | తీర్థస్థలాలకు వెళ్ళి ఏం చూస్తాము? | 483 |
| 5. | శ్రీం బీజ సాధన ఎలాంటిది? | 489 |
| 6. | పరస్పర సహకారమే శ్రీం బీజ సాధన | 534 |
| 7. | కలౌ సంఘే శక్తిః | 556 |






# " శ్రీం" బీజ సాధన

ఓం.................. ఓం............. ఓం...........
గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః।
గురుసాక్షాత్ పరబ్రహ్మా తస్మైశ్రీ గురువేనమః ॥
అఖండ మండలా కారం వ్యాప్తం యేన చరాచరమ్।
యత్పదం దర్శితం ఏన తస్మైశ్రీ గురవేనమః॥
ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్॥
ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్॥
ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్॥

## సూర్య కిరణ విజ్ఞానం

'శ్రీం' బీజ సాధన యొక్క ఈ మొదటి రోజు " విజ్ఞాన యోగం" గురించి మొదలు పెడదాం. ఈ విజ్ఞాన యోగం భగవద్గీత యొక్క ఏడవ అధ్యాయం. సూర్యకిరణ విజ్ఞానంలో 7వది (ఏమిటి) - ? సూర్యకిరణ విజ్ఞానంలో 7వ కిరణం - వ్యవస్థ. వ్యవస్థ అంటే ఆర్గనైజేషన్ విజ్ఞానం అంటే మొత్తం ఆర్గనైజ్ చేసుకోవటం. ఆర్గనైజేషన్ చేసుకోవటం అంటే వ్యవస్థీకృతం చేసుకోవాలి అంటే ముందు మొదటి ఆరు ( అరు కిరణాల్ని) తెల్సుకోవాలి. ఏమిటి ఆ మొదటి ఆరు?

1. సంకల్పము 2. ప్రేమ లేక ప్రజ్ఞ 3. కర్మ 4. సంతులనము 5. విజ్ఞానము 6. భక్తి 7. వ్యవస్థ

(ఆ రోజు క్లాస్‌కు వచ్చిన ప్రతి ఒక్కరి చేత ఈ 7 కిరణాలను చెప్పించటం జరిగింది.)

7వది వ్యవస్థ. ఆర్గనైజేషన్ కొరకు క్లాసులు. నేనే చెప్పుకుంటూ పోతే ఎలా? నాకొచ్చు. నాకోసం నేను క్లాసులు పెట్టటం లేదు." ప్రేమ - ప్రజ్ఞ " ఈ రెండు ఒకటని చాలా మందికి తెలియటం లేదు. ప్రేమ రెండు, ప్రజ్ఞ మూడు అని చాలా మంది చెప్తున్నారు. అంటే అది ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే మన శరీరంలో ఎక్కడ, ఏది ఏ పని చేస్తోందో తెలియడం లేదు. ఆ సరే! ఇంకా ఎవరైనా చెప్తారా - పుస్తకం చూడకుండా చెప్పాలి ఈ సారి -

జవాబు:- సంకల్పము, ప్రేమ-ప్రజ్ఞ, కర్మ, సంతులనము, విజ్ఞానము, భక్తి , వ్యవస్థ.

అంచేత మొట్ట మొదట నేను 7వ అధ్యాయం చెప్పలేను గదా! దీన్ని మీరు నెమరు వేసుకోండి ముందు. ఇది పూర్తి అయితే తప్ప తర్వాత క్లాసుకు వెళ్ళలేను. ఇది పూర్తవ్వాలి.

మీలో ఎవరైనా సరే సంకల్ప మంటే ఏమిటో చెప్పండి?

### *సంకల్పమంటే ఏమిటి?*

ఏ కర్మ కాండలోనైనా సంకల్పంలో శ్వేతవరాహకల్పే , వైవస్వత మన్వంతరే , కల్పము అంటాం. కల్పం అంటే ఏమిటి ' సంకల్పము కల్పన ' అంటే ఏమిటి? - ఊహ

" సం "- అంటే మంచి: సంకల్పమంటే - మంచి ఊహ.

ఎదుట వాడ్ని పాడిచెయ్యాలనిపించిందనుకోండి అది సంకల్పమవ్వదు! అంతేగా ! అంచేత సంకల్పం తీసుకుంటున్నామంటే అర్థం ఏమిటి? అర్థమౌతోంది గదా. సంకల్పం చేసుకుంటున్నారు -





ఎప్పుడు? ఎక్కడ? యజ్ఞం చేసే ముందు సంకల్పం చేసుకుంటున్నాం అంటారు. అంతే గానీ అసలు సంకల్పమంటే ఏ కిరణం పట్టుకుంటున్నారన్నమాట! మొదటి కిరణాన్నే గదా పట్టుకుంటున్నారు! మొదటి కిరణానికి జ్యోతిష్య శాస్త్రంలో ఏం చెప్పబడింది?

జవాబు:- ఆత్మ.

జ్యోతిష శాస్త్రంలో కానీ, సంఖ్యా శాస్త్రంలో కానీ సంకల్పానికి ప్రతి నిధిగా ఎవర్ని చూపిస్తారు?

జవాబు:- సూర్యుణ్ణి

సూర్యుణ్ణి చూపిస్తారు గదా! అందుచేత సంకల్పమంటేనే సూర్యుడు.

సూర్యుడంటే ఇంకో అర్థముంది. సూర్యుడు అంటే వేదము. మనము చెప్పుకునే భాషలో దాన్ని

*ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహ మవ్యయమ్ ।*
*వివస్వాన్ మనవే ప్రాహ మనురిక్ష్వాకవేఽబ్రవీత్ ॥* *(భ.గీ 4 - 1)*

అర్థం:-శ్రీ భగవానుడు - వినాశంలేని ఈ యోగం నేను పూర్వం సూర్యుడికి ఉపదేశించాను. సూర్యుడు మనవుకూ, మనువు ఇక్ష్వాకుడికి బోధించాడు.

అందుచేత సూర్యుడు అంటేనే యోగవిద్య అని అర్థము. అందుచేత ఒకటి అనే సంఖ్యకు అర్థమేంటి - యోగవిద్య అనే గదా! యోగ విద్య అంటే మంచి ఊహ. అందుచేత ఒకటి అనేది,- సంకల్పము అనేది మంచి ఆలోచనకి మాత్రమే వర్తిస్తుంది. మిగతా ఆలోచన్లు అవి ఏమైనా గానీ స్వకేంద్రితమైన ఆలోచనలు సంకల్పము కాదు..

అర్జున విషాద యోగానికి - సూర్యునికి ఎలా సంబంధం ఏర్పడుతుంది?

1వ కిరణం=1వ అధ్యాయం (భగవద్గీతలో) అవుతుంది. భగవద్గీత వేదాల యొక్క సారము.

సర్వోపనిషదోగావో దోగ్ధాగోపాలనందనః।
పార్థోవత్స : సుధీర్ భోక్తా దుగ్ధం గీతామృతం మహత్॥

వేదాలు, ఉపనిషత్తులు, ఆత్మజ్ఞానము, యోగ విజ్ఞానము అనేటటు వంటి గోవులనుంచి పాలలాగా పితికానంటాడు శ్రీకృష్ణుడు. అంటే మొత్తం సూర్యకిరణ విజ్ఞాన మంతా అందులో ఉండి ఉండాలి.

1కి - సూర్యుడికి - ఆత్మకి - సంకల్పానికి - ఒకటవ అధ్యాయానికి ఏ విధమైనటువంటి సంబంధం ఉంది? అది ఆత్మ విద్య అని చెప్పుంటే, ఏదో చదువుకుంటూ పోతే ఏం లాభం? వీటికి సంబంధించిన ఊహ ఉండాలి. కల్పన - ఎలాంటి కల్పన ఉండాలి? " సం"కల్పం ఉండాలి మొదట. అందుచేత " ఊహే" ఇదంతా। ఈ ప్రశ్నలన్నీ మీ అంతట మీకే ఉదయించి మీరు వ్రాసుకోవాలి. ఇవ్వాళ ఈ క్లాసు అయిపోగానే 15 నిమిషాలు విరామం ఇస్తారు గదా!

మీరు ఇప్పుడు నేను చెప్పిందంతా పూర్తిగా నోట్సులా వ్రాయాలి. ఈ క్లాసులో చెప్పింది చాలా జాగ్రత్తగా గమనించుకోండి. మిగతా వాళ్ళు వ్రాయకూడదని కాదు. వాళ్ళ మీద ఆంక్షలు లేవు. క్లాసు చేస్తామన్న వాళ్ళని నేను తోమలేక పోతే ఏదో క్యాజువల్‌గా వచ్చి చూసిపోయే వాళ్ళని నేనేం చెయ్యగలను. అంచేత వాళ్ళు కష్టపడి వ్రాస్తే చూస్తాను. కష్టపడి మేం నేర్చుకోవటానికి ప్రయత్నం చేస్తాం అనే వాడికి ఎక్కడా అభ్యంతరం లేదు.





'శ్రీం' బీజ సాధనలో గల ఆహార నియమాలు గానీ,దాని కయ్యే ఖర్చుగ్గానీ తయారైయిన వాళ్ళకీ విషయం, అలాగే నేర్చుకుంటామని ఊరంతా తరలి వచ్చినా వినండి, చెయ్యండి నాకేం అభ్యంతరం లేదు. భావం అర్థం చేసుకోండి. క్లాసులకి ఎవరైనా రావచ్చు. డిగ్రీ కావాలంటే మాత్రం ఆ కాలేజీలో పరీక్ష వ్రాయాలి. అంతే తేడా -

ఆ భావం మీకు అర్థం కాక మేం రావచ్చా? అని అడిగితే రాకూడదు. మేము రాకూడదేమోననుకున్నామండి! ఇదంతా సంకల్పం లేకపోవటమే! సంకల్పమంటే మంచి ఊహ. మీకు మంచి ఆలోచనుంటే ఈ గందర గోళాలు రావు. నేర్చుకోవాలనే ఆలోచనుందనుకోండి గొడవేం ఉంది? నేర్చుకోండి, ఎవరు రావద్దన్నారు? చాలా జాగ్రత్తగా గమనిస్తాను. మళ్ళా కాలేజీ నుంచి వచ్చాక రాయలేకపోయారనుకోండి మళ్ళీ అదే చెప్తా. మీ బుజ్జికది ఎక్కాక కానీ తర్వాత క్లాస్‌కి వెళ్ళను నేను. మీరు చెప్పగల్గాలి లేకపోతే ఎందుకు స్కూల్ పెట్టటం. పురాణ కాలక్షేపాలు చాలా ఉన్నాయి. ఏదైనా గుడికి వెళ్ళి వినండి కథలు, ఇష్టమొచ్చినన్ని కథలు చెప్తారు వాళ్ళక్కడ. మీరు గూడ కథలు చెప్పుకోవచ్చు కానీ ఇక్కడ నేర్చుకోవాలి మీరు. ఇంతకీ నా ప్రశ్న ఆత్మకి సంకల్పానికి , ఆత్మకి - అర్జున విషాదయోగానికి గల సంబంధమేమిటి?

చాలా సార్లు చెప్పాను. అసలు అర్జున విషాద యోగమంటేనే " అది " అని కూడా చాలా సార్లు చెప్పాను. అది గుర్తు చేసుకోండి. " ఆత్మ" గురించి మీకు నచ్చింది చెప్పండి. అది తప్పైతే నేను కరక్ట్ చేస్తాను. తప్పు చెప్తానేమోనని గాభరా పడటం ఎందుకు?ఆత్మ ఇంకా మోహంలోనే ఉండి ఈ భౌతికమైనటువంటి సంబంధ, బాంధవ్యాలు తెంచుకోలేక బాధ పడుతున్నది.

సంకల్పానికి - దానికి సంబంధమేమిటి?అది చెప్పండి, అందరూ చెప్పవచ్చు. క్లాస్‌కి వచ్చి వెళ్ళేవాళ్ళు, వింటున్న వాళ్ళూ చెప్పవచ్చు. సబ్జక్ట్‌ని నేర్చుకోండి మీరు. ఇందాకెవరో ఒక తప్పు స్టేట్‌మెంట్ ఇచ్చారు. "ఆత్మగా దిగి వచ్చినటువంటి అర్జునుడు మోహగ్రస్తుడై బాధ పడతాడు "అని. ఆ వ్యాకం తప్పు. ఆధ్యాత్మిక జగత్తులో అందులో తప్పేంటో చెప్పగలరా? " ఆత్మగా "దిగి రాలేదు.' ఆత్మగా ' భాష జాగ్రత్తగా నేర్చుకోవాలి. భాష ఉపయోగించుకోవటంలోనే మీకు సబ్జెక్ట్ ఎంత వచ్చో అర్థమౌతుంది. ఆత్మగా ఎలా దిగి వస్తుంది - ఆత్మే అది, ఏం దిగి రాదు. అర్జునుడిగా ఉన్నటువంటి ఆత్మకదా! అర్జునుడుగా ఉన్న ఆత్మ బాధ పడింది. ఇందులో సంకల్పం ఎక్కడుంది?

మొదటి కిరణం ఎక్కడుంది? సంకల్పం మెక్కడుందో చూపించండి?

సంకల్పమంటే " మంచి ఆలోచన " అని గదా! అక్కడ సంకల్పం ఎందుకు? అర్జునుడు ఏమన్నాడు?

*హృషీకేశం తదా వాక్యం ఇద మాహ మహీపతే ।*

అర్జున ఉవాచ:

*సేనయో రుభయో ర్మధ్యే రథం స్థాపయ మేచ్యుత ॥(భ।గీ। 1 -21 )*

కురురాజా । అప్పుడు అర్జునుడు యుద్ధసన్నద్ధులైన దుర్యోధనాదులను చూసి, గాండీవం ఎత్తిపట్టి శ్రీ కృష్ణుడితో అచ్యుతా । రెండుసేనల మధ్య నా రథాన్ని నిలబెట్టు అన్నాడు.

అది మంచి ఆలోచన కాదుగా! సంకల్పమెలా అయింది? అర్జున విషాద యోగమే మొదటగా ఎందుకు వ్రాశాడు? తప్పుగదా! అర్జున విషాద యోగంతో భగవద్గీత మొదలౌతుంది. సూర్యకిరణ విజ్ఞానం కూడా మొదలౌతుంది.





ప్రతి ఆత్మ యొక్క భౌతిక జగత్తులోని యాత్ర సంకల్పంతోనే ప్రారంభమౌతుంది." అందుకే దానిని సౌభాగ్య సూర్యోదయం" అన్నారు. గురువుగారు చెప్పిన " సౌభాగ్య సూర్యోదయం" అదే!

జాగ్రత్తగా ప్రశ్నలు వినండి గుర్తుంచుకోండి. సరైన ప్రశ్నకి - ఆటోమాటిగ్గా సరైన జవాబు వస్తుంది. ప్రశ్నలోనే జవాబు ఉన్నది.

యుద్ధరంగానికి రావటమే " సంకల్పం" ఎందుచేత? మంచి ఊహ ఎలా అయిందది? మీరు చెప్పాల్సిందేమిటంటే, నాకు జవాబు కావాలి.

సంకల్పము ' అర్జున విషాద యోగము ' సూర్య కిరణాలు మానవుడి యొక్క పుట్టుక దాంతోనే గదా (విషాదంతోనే అంటే ఏడ్పుతోనే గదా) మొదలౌతుంది. అది సంకల్ప మెలా అయింది అని?

ధర్మం నిలబెట్టటం కోసం చేశారుగాబట్టి అది మంచి సంకల్పమైంది. అంటే చెడు మీద మంచిని జయించటం గదా! అదీ ధర్మం కోసం చేశారు గదా!మీరు చెప్పింది నేను వ్యతిరేకించటం లేదు. మిమ్మల్ని సవ్యంగా ఆలోచించే వైపుకు తోస్తున్నాను. ధర్మం కోసం పాటు పడుతున్నాడు అర్జునుడు, కదా?

అంచేత అది మంచి సంకల్పమే. కానీ నాకు తెల్సి వున్నంత వరకు 'మహాభారత యుద్ధం' అన్నదమ్ముల (పాండవులు, కౌరవులు) మధ్య జరిగింది. సంకల్పం మెక్కడుంది అక్కడ! " మాకు రాజ్యం ఇవ్వలేదనే గదా కొట్టుకున్నారు." నాకు తెల్సున్నంత వరకు. మీకది అతిశయోక్తిగా అన్పించవచ్చు! కానీ వ్యాసుడు తప్పుచేయడు.

అర్జున విషాద యోగం ఖచ్చితంగా సూర్య కిరణ విజ్ఞానం యొక్క మొదటి కిరణమే. మీరు అది నేర్చుకోవాలి, తెలుసుకోవాలి.

మూడవవాడు - నాకిది అద్భుతమైన అవకాశం అనుకున్నాడు.

ఇలా మనం చేసిన ఒకే ఒక్క పనిని గురించి మూడు రకాలుగా ఆలోచించవచ్చు.

శిక్ష - అనేది సూర్యుని యొక్క ఏ కిరణం? అంచేత ఈ శిక్ష ,2వ కిరణం.శిక్ష - ఎడ్యుకేషన్ కాని ' శిక్ష ' అనే పేరులోనే తెలుస్తోంది కదా! ఎడ్యుకేషన్ అంటేనే పనిష్మెంట్. అంచేత పనిష్మెంట్ లేకుండా ఎడ్యుకేషన్ రాదు. అందుచేత మీకు రాలే! ఇప్పుడు నేను పనిష్మెంట్ ఇవ్వడం మొదలెడుతోంటే ఆటోమాటిగ్గా సూర్యకిరణమంటే శిక్ష అని సాంఖ్య యోగమని, అది నేర్పాలంటే శిక్షించాలని తెలుస్తుంది కదా !. సో శిక్ష అంటే ఎడ్యుకేషన్ అర్థమైంది గదమ్మా. కరెక్టుగానే అర్థం చేసుకున్నారు. ఉపయోగించుకుంటున్నారు కూడా.

కాలాన్ని ఎలా సద్వినియోగం చేశారు? అడిగే ప్రశ్నను జాగ్రత్తగా విని ప్రశ్నకు మాత్రమే జవాబు చెప్పండి. మీరు కాలాన్ని సద్వినియోగం చేశామంటున్నారు. ఎలా చేశారో చెప్పండి. కాలాన్ని సద్వినియోగం చేయటం నేర్పకుండానే సద్వినియోగం చేశామంటే ఎలా కుదురుతుంది ఏం చేశారు? బిగ్‌బాస్‌ని (శ్రీకృష్ణుణ్ణి) చూడటం కూడా కాలాన్ని సద్వినియోగం చేయడమే. సరే! అది ఒప్పేసుకుంటున్నా! ఇంటి విషయాలు ఇక్కడ ఆలోచన రాకుండా చూస్తున్నా!

ఒకరి జవాబు, ఇంటి విషయాల ఆలోచన లేకుండా (మాస్టారు చెప్పిన) ఇక్కడ చెప్పిన విషయాలు పదే, పదే మననం చేసుకున్నా - సరే రైట్.

ఇంకొకరి జవాబు (సరిగా వినిపించలేదు) స్పష్టత లేదు.





' శ్రీం' సాధనలో మైక్ ఉపయోగించటం కూడా ఒక వనరే కదా! నేర్చుకోండది. చాలా అవసరం రేపిదంతా. ఈ టెక్నాలజీ కూడా మీరు ఉపయోగించుకోవల్సి వస్తుంది. అయినప్పటికి మైక్ సెట్ రాలా. వాయిస్ 'లో' గా ఉంది (జవాబు చెప్తోందామె) క్యాసెట్ రాశాను. అనుగ్రహ మాలా మంత్రం చేశాను. గురుచరిత్ర పారాయణ చేశాను. మా స్నేహితురాలికీ విషయాలు ప్రొద్దున్నుంచి చెప్తున్నాను.

ఇంకొకరి జవాబుః ' క్లీం' బీజసాధన చేస్తున్నాను. సూర్యకిరణాల పేర్లు, సంకల్పము, ప్రజ్ఞ, విజ్ఞానము, సంతులనము, భక్తి, వ్యవస్థ అని తెల్సింది.

మరొకరి జవాబుః క్యాసెట్ రాసుకున్నాను. ఈ రోజు మేం ఆలశ్యంగా వచ్చాము. విషయాలంతగా తెలియలేదు. తర్వాత అంతా తెల్సుకుంటాను. టైమ్ వేస్ట్ చెయ్యకండి. ఏం ఉపయోగించు కున్నారో చెప్పండి. నాక్కావల్సింది మీరేం నేర్చుకున్నారు? టైమ్‌ని మీరెలా సద్వినియోగం చేసుకున్నారు అంతే!

ఇంకో జవాబుః క్యాసెట్ రాశాను. యజ్ఞానికెళ్ళి వచ్చాను.( 3 నిమిషాలు గ్యాప్) తర్వాత నేనడిగిందేమిటంటే ప్రశ్న చాలా జాగ్రత్తగా వినాలి. నేనడిగిందేమిటంటే మీరు రోజల్లా ఏం చేశారో నాకు అవసరం. మీరు యజ్ఞంలో పాలు పంచుకున్నారా? లేదా? మీరేం చేశారో నాకొద్దు. నేనడుగుతున్నదేమిటంటే కాలాన్ని ఎలా సద్వినియోగ పర్చారు. మీరు చెప్తోందంతా ఏంటేంటో, కాలాన్ని ఎలా ఉపయోగించుకున్నారో చెప్తున్నారు. **ఎలా సద్వినియోగ పర్చుకున్నారో చెప్పరు.** ఆ తేడా గమనించుకుని చెప్పండి. ఇంక అదే చెప్తూ కూర్చుంటే టైం వేస్ట్ అవుతుంది.

కాలంతో పాటు శారీరక - మానసిక నిర్మాణాల్లో మార్పు :- ఒక పసివాడి పెరుగుదల మనకి రోజు రోజుకు కన్పిస్తుంది కదా! మెల్ల మెల్లగా ఒక సంవత్సరం, 2 సంవత్సరాలు అలా రేట్ ఆఫ్ గ్రోత్ తగ్గుతూ వస్తుంది. గమనించారా అది మీరు. పిల్లవాడి ఎదుగుదలలో చిన్నప్పుడు తల్లి గర్భంలోంచి రాగానే రోజులలోనే పెరుగుదలలో మీకు తేడా కన్పిస్తుంది. తర్వాత ఓ 14 ,15 ఏళ్ళు వచ్చాక ఇక గ్రోత్ ఉండదు. మానసిక, శారీరిక నిర్మాణం 14 సంవత్సరాల నుంచి స్టార్ట్ అవుతుంది. జాగ్రత్తగా ఆ సాంఖ్య యోగాన్ని అర్థం చేసుకోండి. 2వ కిరణం గురించి చెప్తున్నా నేను. ఆ చెప్తున్నప్పుడే , మీరందరు చెప్పిన వాటిల్లోని లోపాలు మీ కర్థమౌతాయి.

మొదటి 7 సంవత్సరాలు భౌతిక శరీర నిర్మాణం జరుగుతుంది. తర్వాత 7 సంవత్సరాలు అంటే 14 సంవత్సరాల వరకు, కామమయ శరీరము లేక యాస్ట్రల్ బాడీ, కోరికల శరీరము నిర్మించబడుతుంది. 14 నుంచి 21 సంవత్సరముల వరకు వాస్తవంగా రియల్ ఎడ్యుకేషన్ (నిజమైన విద్య) అప్పుడే జరుగుతుంది. ఇంటర్మీడియట్ దాటుతాడు వాడు. ఇంటర్మీడియట్ నుంచి ఇంక దార్లో పడతాడు. 21వ సంవత్సరాల వరకు మనోమయ కోశ నిర్మాణం జరుగుతుంది. అక్కడ నుంచి ఇది మూడేళ్ళు.

ఇప్పుడు మొదటి 7 సంవత్సరాల్లో శరీరంలో చాలా ఫాస్ట్‌గా వచ్చేటటువంటి మార్పులు, తర్వాత 7 సంవత్సరాల్లో మార్పులు ఎందులో వస్తాయి? కోర్కెల్లో. ఆ తర్వాత 7 సంవత్సరాల్లో మార్పులు మనస్సులో వస్తాయి. అంటే అర్థమేంటి? ఇవన్నీ ఆగిపోతాయనా? అన్నీ ఒకేసారి జరిగిపోతూ ఉంటాయి. మనస్సు ఎదుగుతున్నప్పుడు శరీరానికి కావల్సిన ఆహారం గాని, కోరికలకు కావల్సిన ఆహారం గాని మనం





స్వీకరిస్తూనే ఉంటాము. ఇక్కడ శిశువును గురించి నేనిచ్చిన ఉదాహరణ అర్థం చేసుకోండి. మాటలు రావటం లేదు మాస్టారు: ఆహారం తీసుకోవటం లేదు మాస్టారు(ఇలా పిల్లల తల్లి దండ్రులు వచ్చి మాస్టారికి చెప్తుంటారు) ఇవి పిల్లల గురించి వచ్చే కామెంట్స్.

మీ మనోమయ కోశం గురించి ఈ విధమైన కామెంట్స్ ఎప్పుడైనా వచ్చాయా? అది ఇప్పుడు మీకు నేను నేర్పుతున్నది. మళ్ళీ జాగ్రత్తగా అర్థం చేసుకోండి. పిల్లవాడు ఆహారం తీసుకోకపోతే సరాసరి నా దగ్గరికి తీసుకోస్తారు. తింటం మానేశాడు సార్ అని కదా? **మరి మనోమయ కోశానికి మీరేం ఆహారం ఇన్తున్నారు?** ఈక్వేషన్ వేసుకోండి అక్కడ.

*కర్మ యోగంలో కాలాన్ని సద్వినియోగం చేసుకోవడం ఎలా?*

మనోమయ కోశమన్నా , కర్మ యోగమన్నా ఒకటే. నేను సాంఖ్య యోగం నుంచి కర్మ యోగానికి జంప్ చేసన్తా నీకు కాలాన్ని సద్వినియోగము చేసుకోవడం ఎలా అన్నది నేర్పడానికి ప్రయత్నం చేస్తున్నా. మీరు తప్పులు ఏమి చేసాం అన్నది ఆలోచించకండి, అసలు ఆ ఎడ్యుకేషన్ లేనేలేదు. మీరు జాగ్రత్తగా అర్థం చేసుకోండి. కాలాన్ని సద్వినియోగం చేసుకోవడం ఎలా?

ఒకసారి మహాత్మా గాంధీ " ఊడ్వడం ఎలా" అనే దాని మీద 14 పేజీలు వ్యాసం వ్రాశాడు. ఎంత ఈజీగా ఊడుస్తారో మీరు. ఓసారి ఆయన వ్రాసిన ఊడ్వడం ఎలా అన్న వ్యాసం చదవండి. మీకు ఆ తేడా తెల్సుస్తుంది. (మనస్సులో ఊడ్వడం అంటే ఏమిటి) అందుచేత మీరు ఇంటి పనులు చేస్తున్నారు. ఆశ్రమం పనులు చేస్తున్నారు. మేము సాధనలు చేయలేక పోతున్నాం మాస్టారు అంటే మీకసలు నేనేం చెప్తున్నానో అర్థం కాలా.

## కల్పం అంటే ఏమిటీ? కల్పాంతమంటే ఏమిటీ?

శ్రీం బీజ సాధనలో ఒక విషయం గుర్తుంచుకోవాలి. 7- అనే సంఖ్య మానవ జీవితం యొక్క మొత్తం స్టెప్స్‌ని (చరణాలని) అంటే మానవ జీవితం యొక్క పరిధిని ఒక స్టార్టింగ్ పాయింట్, ఒక చివర పాయింట్‌గా కనుక మనం పెట్టుకుంటే ఏడు అనే సంఖ్యలో మొత్తం (సంకల్పం నుంచీ వ్యవస్థ వరకు) కవరై పోతాయి. ***7 అనేటటువంటి సంఖ్యలో మొత్తం కవరైపోయినటువంటి విద్య - ఆధ్యాత్మికత.*** ఇది జాగ్రత్తగా గుర్తుంచుకోండి. అందువల్ల మళ్ళా 1-2-3 ఇవి చాలా ప్రాథమికమైన సంఖ్యలు. 1-2-3 వీటినే ఇచ్ఛా శక్తి , జ్ఞాన శక్తి , క్రియాశక్తి అంటాం. ఈ క్రమాన్ని గుర్తుంచుకోండి. ఒకటి ఎప్పుడూ సంకల్పమే! ఒకటి సంకల్పం ఎందుకైంది? కల్పం మొదలౌతుంది కనుక. సృష్టి యొక్క కల్పం మొదలౌతుంది ఒకటితో. కల్పము దేనితో అంతమౌతుంది, 7 ద్వారా. దీన్ని జాగ్రత్తగా గమనించాలి. దీంట్లో ఉన్న అద్భుతమైన రహస్యాలని గమనించగలిగితే ఈ క్షణమే మీకు ఆ మహా యోగీశ్వరికి మధ్య తేడా లేదు.

ఒకటి అంటే కల్పం మొదలు, 7 కల్పాంతం. ఒకటితో మొదలై 7తో అంతం అవుతుంది. అంటే వ్యవస్థతో అంతమౌతుంది. " ఉదాహరణకు వండాలి అనే ఒక అవగాహన వచ్చింది. ఇది చేద్దాం. అది చేద్దాం అనుకున్నారు. అదే సంకల్పం. వంటంతా వండేశారు. డైనింగ్ టేబిల్ మీదకి అన్నీ తెచ్చేసేసి ఏది ఎక్కడ పెట్టాలో ఏది అందుబాటులో పెట్టాలో, మంచి నీళ్ళ బాటిల్ ఎక్కడ పెట్టాలో అన్నీ పెట్టవల్సిన చోట పెట్టేస్తే పూర్తి అవుతుంది. అర్థమైందా పాయింట్ " మొత్తమంతేగా జరుగుతుంది ఏ విషయమైనా. ఏ పని చేసినా ఒకటి





నుంచి 7 స్టెప్స్ మీరు చేయగల్గితే ఆ పని పూర్తైపోతుంది. పని చెయ్యదల్చుకున్నా ఎక్కడో ఒక చోట ఆగుతారు. అప్పుడు మీరు సాధకులు కారు. మీరు! దాన్ని జాగ్రత్తగా అర్థం చేసుకోండి .

" ఆ బ్రహ్మ కీటజననీ వర్ణాశ్రమ విధాయినీ........ " (లలితా సహస్ర నామంలోంచి) ఆ బ్రహ్మ కీటజననీ అనటానికి కారణం ఒక కీటకం తన జీవితాన్ని ఎలా జీవిస్తుందో బ్రహ్మ కూడా అలాగే జీవిస్తాడు. ఏమీ తేడా లేదు.

*" ఉన్మేష నిమిషోత్పన్నా విపన్న భువనావళిః "*

కళ్ళు మూశారు, తెరిచారు. ఇందులో కూడా ఆ 7 స్టెప్స్ ఉన్నాయి. అది అర్థం చేస్కోండి. పుస్తకాల్లోకి చూడకండి. అందుకే నేను చెప్పాను. ఈ మానవ శరీరమే ఆ సాధన. అది ఎలా నేర్చుకోవాలీ? మానవ శరీరం గురించి మీరు బయట ఎంత చూచినా లాభం లేదు. భౌతిక శరీరాన్ని కోసి చూస్తే తప్ప డాక్టర్స్‌కి ఒక అవగాహన రావటం లేదు. హృదయం ఇక్కడుంది. కిడ్నీ అక్కడుంది. లివర్ ఇక్కడుంది. ఊహించుకోండి ఎంతైనా. కానీ కోసి చూస్తే తప్ప దాన్ని గురించిన అవగాహన మీకు రాదు. మీరు కొయ్యటం మొదలు పెట్టకండిప్పుడు. దాన్ని గురించి చెప్పటం లేదు నేను.

కానీ ప్రతి పని సంకల్పంతో మొదలౌతుంది. వ్యవస్థతో అంతమౌతుంది అనేటటువంటి అవగాహనకి మీరొస్తే చాలు. **మీరూ ఋషులే!** ఎక్కడ పని ఆగింది? వ్యవస్థ వరకు రాని పని అసంపూర్తి పని. పరీక్ష రాస్తాడు కుర్రాడు. గంట కొట్టగానే మొదలు పెడతారు. ఎడిషనల్ షీట్స్ మీద ఎడిషనల్ షీట్స్ తీసుకుంటాడు. అంతా రాసిన తర్వాత ఏం చేస్తాడూ? నీట్‌గా కడతాడు. నంబర్ ఆఫ్ ఎడిషనల్

షీట్స్ యూజ్డ్ రాస్తాడు. వాడి రోల్ నెంబర్ ఎక్కడ రాయాలో అక్కడ రాస్తాడు. ఎవరికి అందచేయాలో వారికి అందచేస్తాడు. అదీ వ్యవస్థ అంటే. ఇంతే జీవితంలో రహస్యం కూడా. మొత్తం వేదములోని రహస్యము. ఆ 7 చరణాలే! అందుకే ఈ సంపూర్ణ భూమండలాన్ని శాసించే ఋషుల సంఖ్య కూడా 7.

ఒక్కొక్క ఋషి ఒక్కొక్క సంఖ్యకి అధిపతి అంటే ఏంటి? ఒకటి - అంటే సంకల్పానికి స్పెషలైజేషన్. అందులో నిపుణుడన్న మాట. ఒక డాక్టర్ ఉన్నాడనుకోండి అతను ఈ .ఎన్. టిలో స్పెషలిస్ట్. ఇంకో డాక్టర్‌ని కుడి కన్ను స్పెషలిస్ట్ అంటాము. ఇంకో డాక్టర్‌ని ఎడమ కన్ను స్పెషలిస్ట్ అంటాం. ఎడమ కన్ను నిపుణుడుకి కుడి కన్ను ఎలా పని చేస్తుందో తెలియదు. కుడి కన్ను వాడికి ఎడమ కన్ను ఎలా పని చేస్తుందో తెలియదు. ***స్పెషలైజేషన్ అంటే ఏంటో తెల్సా? అతి తక్కువ విషయం గురించి చాలా ఎక్కువ తెలియటం.*** అంచేత పాపం వాడు నా ఎముక నొప్పెడుతున్నది అంటే మందు వెయ్యలేడు ఆ స్పెషలిస్ట్ . కానీ యమ్.బి.బి.ఎస డాక్టర్ దగ్గరికెళ్ళండి. అతనికన్నీ తెల్సి వుంటాయి. డైరెక్ట్‌గా మందు వేసేస్తాడు. మరి యమ్.డి. డాక్టర్ దగ్గరి కెళ్తే కొంపలెందుకు అంటుకుంటున్నాయి అంటే సంపూర్ణమైన వ్యవస్థ గురించి సవ్యమైన అవగాహన లేదు. వ్యవస్థ లేదు. అందువల్లనే అంత పెద్ద విద్య కూడా ఎందుకూ పనికి రాకుండా పోవటానికి కారణమైంది.

నువ్వు కుడి కన్ను డాక్టర్‌వి. దాన్ని గురించి చాలా బాగా తెల్సు. మరి ఎడమ కన్ను గురించి తెలియదాయె! అలాగే ఎడమ కన్ను స్పెషలిస్ట్. అతనికి కుడి కన్ను గురించి తెలియదు. ఇప్పుడు వీరిద్దరూ ప్రక్క ప్రక్కన కూర్చోవాలి. ప్రక్క ప్రక్కన కూర్చొని ఏం లాభం? ఎడమ





కన్ను గురించి ఇతనికి తెలియదు. కుడి కన్ను గురించి అతనికి తెలియదు, చివరికి మీ జాతకం రాసేదెవరూ? 8వ క్లాస్ కూడా పాసై ఉండదు. వాడికి చదువు రాదు, ఒక క్లీనికల్ లేబరేటరీ పెట్టుకుంటాడు. వాడు టెస్ట్ చేస్తాడు, వాడి రిపోర్ట్స్ ఎమ్.డి. డాక్టర్ చూస్తాడు. మందు దేన్ని బట్టి ఇస్తున్నారో చూస్కోండి. చాలా అవగాహనుంటే తప్ప ఈ వ్యవస్థను మీరు కూడదీయలేరు. వాళ్ళను నేను క్రిటిసైజ్ చేయటం లేదు. వాళ్ళ చదువు గురించి అభాండాలు వెయ్యడం లేదు. కానీ లోపం ఎక్కడుందో చూడండి.

1 నుండీ 7 స్టెప్స్ అనే సమగ్రమైన అవగాహన లేక ఖండ, ఖండంగా ఏదేని ఒక విషయం గురించి మీరు తెల్సుకుంటారో దానికి పరిపూర్ణత వుండదు. అందుకనే

*అఖండ మండలాకారం వ్యాప్తం ఏీన చరాచరం!*
*యత్పదం దర్శితం ఏీన తస్మై శ్రీ గురవేనమః !!*

అందుచేత ఆ గురువుకి - ఆ ఋషికి - ఆ అర్జునుడికి - మీ కన్ను రెప్ప మూసి తెరవడం దగ్గిరనుంచి స్టెప్స్ అర్థమైపోతే బ్రహ్మ యొక్క 7 స్టెప్స్ అర్థమైపోతాయి. రెండింటికీ ఏమీ తేడా లేదు. మేగ్నిఫికేషన్ అంతే. ఎందుచేత ఏమీ తేడా లేదు? స్టెప్స్ అవే! ఈ స్టెప్స్ కూడా యాక్చ్యువల్‌గా 7 లేవు. మూడే వున్నాయి.

## మూడే మూడు చరణాలు

1. ఇచ్ఛాశక్తి - సంకల్పము. ఇచ్ఛాశక్తి స్పష్టంగా లేకపోతే మిగతా రెండూ రావు. అందరికీ ఫస్ట్ క్లాస్‌లోనే పాస్ అయిపోవాలనుంటుంది. లేనిదెవరికి?. కానీ మా స్టూడెంట్స్ నేను చాలా స్పష్టంగా చెప్తాను. మీకు ఇచ్ఛ లేదయ్యా. ఉంటే ప్రపంచంలో ఏ శక్తీ మీకు ఫస్ట్ క్లాస్

ధృవ నక్షత్రం చుట్టూ తిరిగేటటువంటి ఒక పరిమాణం అది. మన పృథ్వీ సూర్యుడి చుట్టూ ఎలా తిరుగుతుందో, ఈ సూర్యుడు ధృవ నక్షత్రం చుట్టూ అలా తిరుగుతుంటాడు. కానీ వ్యవస్థ ఒకటే! భక్తి ఒకటే! విజ్ఞానం ఒకటే! సంతులనం ఒకటే. కర్మ ఒకటే. లవ్ విజ్‌డమ్ (ప్రేమ ప్రజ్ఞ) కిరణం ఒకటే. సంకల్పం ఒకటే. ఇది మళ్ళా మూడు భాగాలుగా చేసుకోండి. ఇవాళ చెప్పున్నది మళ్ళీ డిస్కస్ చేసుకోండి.

' క్లీం ' సాధనలో ఆరు భాగాలు - భగవద్గీతలోని - మొదటి ఆరు అధ్యాయాలు.

' శ్రీం ' సాధనలో ఆరు భాగాలు - తరువాత - ఆరు అధ్యాయాలు అంటే 7 నుండి 12 అధ్యాయాల వరకు ' శ్రీం '.

' శ్రీం ' అంటే ఏమిటి?' క్లీం ' అంటే ఎలాగయితే సమయాన్ని సదుపయోగం అని చెప్పామో, శ్రీం అంటే వనరుల యొక్క సదుపయోగం.

మీకెన్ని వనరులు ఉన్నాయో, ఉన్నవి 10 ఇంద్రియాలే. (అవే మన వనరులు) 10 ఇంద్రియాలలో ఏ ఒక్క ఇంద్రియం తగ్గినా మీకు మీ యొక్క వనరులని ఉపయోగించుకునేటటువంటి సామర్థ్యం అంత పరిమాణంలో తగ్గుతుంది. అంచేత ముఖ్యమైన వనరులెన్ని ?

వనరులు 10. అవే 5 జ్ఞానేంద్రియాలు + 5 కర్మేంద్రియాలు. వీటినే దశ (10) మహావిద్యలంటారు. ఒక్కొక్క ఇంద్రియానికి సంబంధించి నటువంటి ఒక్కొక్క మహావిద్య ఉంది.

*మహావిద్య అంటే ఏమిటి?*

మహావిద్య అంటే? విద్య అంటే ఏమిటి? మహావిద్య అంటే ఏమిటి? దశ మహావిద్యలంటారు కదా! ఎవరైనా చెప్పండి. కరెక్టే,కాని





నేను కోరుకునే జవాబు లేదు. ఒకటి గుర్తుంచుకోండి. మీరు చెప్పింది తప్పు కనుక నేను ఇంకో జవాబివ్వను. మీరు చెప్పింది కాకుండా నేర్చుకునే విధానం ఇంకోటి ఉందని చెప్తున్నాను. మీరు చెప్పింది తప్పు అనటంలేదు విద్య అంటే నేర్చుకునే విధానం, రైట్. ఇంకా ....... నేను అడిగిన ప్రశ్న నీకు గుర్తుంది కదా. ఎవరైనా చెప్పదలచుకుంటే జవాబు చెయ్యొత్తండి. మాష్టారు చెప్తారులే అనుకోవద్దు. మీరే చెప్పాలి మహర్లోక విద్య.

మహ అంటే మహాత్ములుండే లోకం. మహాత్ముల విద్య - మొత్తం ఆ లోకం విద్య. మహర్లోకానికి సంబంధించిన విద్య. (మీరు ఫండమెంటల్స్ మర్చిపోవద్దు) మళ్ళీ అడుగుతున్నాను. మనమందరం వెళదాం హిమాలయాలకి - దేనికి తపస్సు చేసుకోవడానికి. ఏం చేద్దాం వెళ్ళి? ఎవరు చెప్తారు.

*తపస్సంటే ఏమిటి?*

*జవాబుః-* తపస్సంటే సమయ సంయమనం, ఇంద్రియ సంయమనం, అర్థ సంయమనం, వాక్ సంయమనం. సంయమనం అంటే కంట్రోల్. అంతేగా. (ఈ జవాబు తప్పు)

*రెండవ జవాబుః-* సంయమనం అంటే - ధ్యాన, ధారణ, సమాధి - ఈ మూడు కలసి ఉంటేనే సంయమనం. మర్చిపోకండి అది. ఆ బేసిక్. అందుకే రిపిటేషన్. మీరేం ఖంగారు పడకండి. అది గుర్తుండటం చాలా కష్టం. ఎందుచేతనంటే ఆ విద్య మనం నేర్చుకోవటం లేదు అందుచేత, ఆ విద్యలోనూ ఫిజిక్స్ లేబ్‌లో చెప్పించినట్టే అప్పచెప్పిస్తాము.

*మహర్లోకం యొక్క విశిష్టత :-* మహా అనే పదం ఎక్కడొచ్చినా అది మహర్లోకానికి సంబంధించినదే. మహాభారతం మహర్లోకానికి సంబంధించినదే! మరి ఈ లోకాలు ఎలా వస్తాయి? ఆ లోకాల యొక్క సాధన - ఆ లోకాలను చేరుకోవడానికి మార్గం మూడు పుస్తకాలలో మనకు లభ్యమవుతుంది. రామాయణం, మహాభారతం,మహా భాగవతం. ఇవి ఎలా ఉంటాయి? ఏ విధంగా ఉంటుందనే విషయం తరువాత ఆలోచించుదాం గానీ ఈ మహర్లోకానికి వెళ్ళేటటువంటి డైరక్ట్ రూట్‌లో షార్ట్‌కట్స్‌ని - ఇనీషియేషన్స్ అంటాము- వాటినే దీక్షలంటాము మనం. వాటి యొక్క మొత్తం సినాప్సిస్ క్లుప్తంగా 700 శ్లోకాలు గా భగవద్గీతగా చెప్పబడింది.

భగవద్గీతలో 700 శ్లోకాలు మాత్రమే ఎందుకు ఉన్నాయి :- ఎందుకున్నాయంటే మనలో 7 చక్రాలున్నాయి.(తప్పు జవాబు) సూర్య కిరణాలు 7 కనుక 700 ఉన్నాయి. (ఒకరి జవాబు) మరి 700 ఎందుకున్నాయి. 7000 ఉంటే పోలా! వందే ఎందుకుండాలి?

*జవాబు:-* మన శరీరంలో ఆరు చక్రాలుకి యబై దళాలున్నాయి (రైట్) అవి దిగి వస్తే మళ్ళీ 50. మొత్తం 50 + 50 = 100 దళాలు. ఇంకా సింపుల్‌గా నేను అనుకున్న దానికంటే ఇంకా లోతుగా జవాబు వచ్చేసింది. ఆ జవాబు సరైనదే. ఇంకా ............ మనం వంద మంత్రాలే జపం చేస్తాము. సహస్రనామాలు చేస్తాం.

మళ్ళీ జవాబు :- మూలాధారం నుంచి మొదలుపెడతాం లెక్క. ఆజ్ఞ వరకు వెడతాం. మొత్తం దళాల సంఖ్య వందవుతుంది. (ఆజ్ఞ నుంచి సావిత్రి సాధన మొదలవుతుంది. దీనినే అంతఃకరణ సాధన అని అంటాము) మనస్సు + బుద్ధి + చిత్తం + అహంకారం = 4మళ్ళీ





| | |
|---|---|
| ఇదే క్రమంలో క్రిందకి దిగితే = | 4 |
| మొత్తం దళాలు 4 + 4 = | 8 |
| అప్పుడు మొత్తం దళాల సంఖ్య మూలాధారం నుంచి ఆజ్ఞ = | 50 |
| ఆజ్ఞ నుంచి మూలాధారం = | 50 |
| | ----- |
| | 100 |
| మనోబుద్ధి, చిత్త అహంకారాలు = (రెండుసార్లు) | 8 |
| | ------ |
| | 108 దళాలు |
| | ------------ |

(అందుకే మంత్ర జపం చేసే మాలలో ఉండే పూసల సంఖ్య 108.) అందులో ఉన్న రహస్యం ఇదే.

మాష్టారు:- ఇంకా..... ఆ ఆన్సర్ కరెక్టే - ఇంకా ఏమన్నా చెప్తారా?

భగవద్గీతలో 700 శ్లోకాలే ఎందుకు ఉన్నాయి?

దుర్గాసప్తశతిలో 700 శ్లోకాలే ఎందుకు ఉన్నాయి?

ఇప్పుడు అర్థమవుతోందా మీకు?

మన శరీరంలో 7 చక్రాలు చెప్పింది కరెక్టే. అయితే భాష పాలిష్ చేసి చెప్తాం. 700 శ్లోకాలున్నటువంటి ఏ పుస్తకం చదివినా అది శరీర విజ్ఞానాన్ని తెలుపుతుంది. శరీరంలో ఏదో ఒక భాగాన్ని స్పృశిస్తాయి. ఎలా స్పృశిస్తాయనే విషయమే చెప్పబోతున్నాను. ఆ సాధనలు ఇది వరకు ఎప్పుడూ కూడా బహిర్గతం చెయ్యబడలేదు. పూర్వకాలంలో కూడా వీటిని బహిర్గతం చెయ్యలేదు. ఇప్పుడు కూడా బహిర్గతం

ప్రస్తుతం మీకిచ్చినటువంటి హింట్ ఏంటీ? మీరేం ఖంగారు పడక్కర్లేదు. గురువు యొక్క భావనే నా భావనలనుకుంటే చాలు మీరు. ఆ గురువే చూపిస్తాడు మార్గం ఎలాగోలాగా? కానీ ''శ్రీం''ని మీరు పయోగించుకోకుండా,' క్లీం'ని ఉపయోగించుకోకుండా ఉంటే ఏ గురువూ తన భావనలను మీ కందచేయలేడు. అసంభవమది. స్టెప్స్ ఇవే. దానికి మీరేం చెయ్యలేరు. ఏం చెయ్యలేరు అంటే అర్థం

మీరు మీ కాలాన్ని సద్వినియోగం చేసుకోకుండా, మీకు లభించిన వనరుల్ని పూర్తిగా ఉపయోగించుకోకుండా ఉంటే అధ్యాత్మిక జగత్తులో ప్రవేశింపలేరు..

*దశమహావిద్యలేవీ? వాటినెలా ఉపయోగించుకోవాలీ? :-* 'శ్రీం' బీజ సాధన గురించి చెప్తూ ఇవన్నీ చెప్పుకొస్తున్నాను. ఈ దశ మహా విద్యలే మీకు లభించినటువంటి వనరులు. ఈ దశ మహా విద్యలు ఏవి? 10 ఇంద్రియాలే. వీటిని ఎక్కడ్నుంచీ నేర్చుకుంటున్నాం. 10 ఇంద్రియాలతో జాగ్రదావస్థ నుంచి స్వప్నావస్థ - స్వప్నావస్థ నుండి సుషుస్తావస్థను దాటితే మహర్లోకం వస్తుంది. ఆ విద్య వ్రాసి వున్నటువంటి పుస్తకాలు మన లైబ్రరిలో ఉన్నాయి. నా దగ్గరున్నటువంటి పుస్తకాలలో చాలా వివరంగా వ్రాసి ఉన్నది. మరి ఎప్పుడు చదువుతారు మీరు? 19 సంవత్సరాలుగా చదవండి అంటున్నా. ఇప్పుడు చదువుతారా?

ఇప్పుడైనా చదవండి. చెప్తున్నా గదా! రోజుకు 125 గంటలు చదవచ్చు. మీరు ఉపయోగించుకోవటం నేర్చుకుంటే టైం ఎక్స్‌ప్యాన్షన్ అర్థమౌతుంది. ఉపయోగించుకోకుండా ఎలా అర్థమౌతుంది! ప్రకృతిలో ఉన్న తమాషా ఏంటంటే లావోత్సే అనుకుంటూ 3 వేల కిలో మీటర్లు





నడవాలి అంటే మొదటి అడుగు వెయ్యాలి అన్నాడు. (లావోత్సే టైంలో కిలోమీటరు లేదేమో!) మైళ్ళు (దాన్ని గురించి మనం ఇప్పుడు దెబ్బలాడు కోవద్దు. అప్పుడు మైళ్ళున్నాయా? కిలోమీటర్లున్నాయా? అని) అంచేత ఆయన 3 వేల కిలో మీటర్లు నడవాలంటే ఏం చెయ్యాలి మీరు? ఏం గాభరా పడకుండా చిన్న అడుగులు వెయ్యాలి? పెద్ద అడుగులు వేస్తున్నారా? (అమితాబచ్చన్ లాంటి పొడవాటి వాళ్ళుంటే) ముందు ఈ రోజు కాలాన్ని , ఈ రోజు వనరుల్ని సదుపయోగం చేసుకోండి. మీరు వాటిని సదుపయోగం చేసుకుంటే ఏమౌతుంది? క్లీం కి, శ్రీంకి, హ్రీంకి తేడా ఉండదప్పుడు. తేడా ఎందులో ఉండదప్పుడు. మొదటి పాయింట్‌కి చివరి పాయింట్ మధ్యలో ఉన్న స్టెప్స్ అవే. కనురెప్ప తెరచి ముయ్యటం ఎలాగో బ్రహ్మ సృష్టిని మొదలు పెట్టి లయస్థితి కెళ్ళటం కూడా అంతే! అవే స్టెప్స్. అదే విధంగా ఇక్కడ కూడా అవే స్టెప్స్. సంకల్పం నుంచి వ్యవస్థ. సంకల్పంలో తేడాలు మీరు పట్టుకోగలరేమో ముందు గమనించుకోండి.

'క్లీం' సాధనలో మొదటిది అర్జున విషాద యోగం( ఒకటవ అధ్యాయం)

'శ్రీం' సాధనలో మొదటిది (7వ అధ్యాయం) జ్ఞాన విజ్ఞాన యోగం

'హ్రీం' సాధనలో మొదటిది 13వ అధ్యాయం-క్షేత్ర, క్షేత్రజ్ఞ విభాగ యోగం

సిమిలారిటీ కనిపిస్తోందా? అన్నీ ద్వంద్వాలు ఉన్నాయి అక్కడ. ఇక్కడ కాలంలో ఈ క్షణంలో ప్రతిసారి ఒక విశేషమైన పరిస్థితి

అయినా లెక్కలో ఒక లక్షకి తగ్గింది. మీరు మరలా వేసేయండి మాస్టారుగారు..'' మీరేం అడుగఖ్ఖర్లేదు '' ఏప్పుడో అయిపోయింది 12 లక్షలు. 'శ్రీ' మంత్రజపం దీని బాగస్వామ్యం ఎంత అని అడుతున్నా.

' శ్రీం ' అనేది వనరులను ఉపయోగించుకొని ఎక్కువ వనరులను తెచ్చుకోవటం. ప్రకృతిలోనే ఉందది. ధనం అదే పెరుగుతుంది. ఒక విత్తనం నాటితే వెయ్యి విత్తనాలు వస్తాయి. ఒక చెట్టు నాటితే, ఆ చెట్టు నుంచి అనేక విత్తనాలు రెండు కాదు, మూడు కాదు, చాలా విత్తనాలు వస్తాయి. మళ్ళీ అది నాటితే?' శ్రీం' బీజం యొక్క అలాంటి ఫలితాలు మీరు తీసుకు రావాలి. ఆ కాన్సెప్ట్ ఇప్పుడు లేదు. అంచేత ఆ తీవ్రమైన సంవేదనతో మీరు స్పందించకపోతే అది 'శ్రీం' బీజ సాధన కాదు. ఉత్తినే కూర్చుని శ్రీం... శ్రీం... శ్రీం.... అనుకుంటే ఏమౌతుంది? ఏమీ అవదు. గొంతు ఎండిపోతుంది. కాస్త మంచినీళ్ళు తాగాల్సి వస్తుంది. వనరులను ఉపయోగించుకోండి మొట్టమొదట.

*వనరులు ఏమిటీ? మీ దగ్గర ఏమి ఉంటే అది.*

మీ మాటలు వినేటటువంటి మనుష్యులు ఎంతమంది ఉన్నారు. ఆ లిస్ట్ రాలేదు ఇంతవరకు. నేను చాలాసార్లు చెబుతాను కదా. నాకు సమయదానం చేసేవాళ్ళు చాలామంది పేజీలకి పేజీలు పంపిస్తారు. ఆ లిస్ట్ నాకు ఇప్పటికీ గుర్తే.

వాళ్ళందరూ ఆ సమయాన్ని ఏం చేస్తున్నట్టు అని -

నాకు దానం చేశారో లేదో అని నాకు ఒక అనుమానం. నిజంగా వాళ్ళు ఆ సమయాన్ని నాకు దానం చేసి ఉంటే ఆ సమయాన్ని వాళ్ళు





ఉపయోగించుకోకూడదు. అంతేగా. సమయదానమని వ్రాసిచ్చారు. రోజుకు రెండు గంటలు..... నాలుగు గంటలు. మరి అలా నాలుగు గంటలు ఇచ్చినటువంటి వాళ్ళు ఇంతవరకు నాకు '' ఈ 4 గంటలు మేము ఏం చేసెయ్యాలి సార్! '' అని అడుగలేదు. దానం ఇచ్చేశారుగా! ఇచ్చేశారు సరే. మరి ఆ నాలుగు గంటలు వాళ్ళు నోరు మూసుకొని కూర్చోవాలి కదలకుండా. నేను పని చెప్పలేదనుకోండి వాళ్ళు ఏం చెయ్యాలి అప్పుడు. నిజంగా దానం ఇచ్చి ఉంటే ఆ ఆవేదన ఉంటే అడిగేవాళ్ళే కదా! '' నేనేం చెయ్యాలి '' అని. '' మమ్మల్ని చంపేస్తున్నారుసార్ మీరు 4 గంటల సమయ దానం ఇచ్చాను నేను. ఆ 4 గంటలు నేను నా సొంతపనులు చేసుకోలేను. కుటుంబ పనులు చేసుకోలేను........ మరి ఇప్పుడు 4 గంటలు ప్రతిరోజూ మేమేం చెయ్యాలని ఎవరైనా అడగారా?

అంచేత మీకు గుర్తు లేదు సమయదానం చేసినట్టు. సమయదానం చేసి మీరు ఏం చేశారు. మీరే వాడుకుంటున్నారు.ఆ స్థితిని ఏమంటాము మనం? మన నీచత్వమే కదా! ఆ భావన రావాలి. అంత నీచంగా జీవిస్తున్నాం మనం. ఎందుకంటే నేనా మాటలు వాడేది ఆ తీవ్రత వస్తే కానీ మీరు మారరు. ఎంత ఘోరమైనటువంటి తప్పు చేస్తున్నారో. ఇచ్చేసినటువంటి ధనాన్ని - అంటే ఏం మాట అంటున్నాను బిచ్చగాడి దాంట్లో మీరు డబ్బువడేశారు.

తరువాత అర్థం అయింది వాడికి కళ్ళు లేవని. గురువులకి కళ్ళు ఉండవుగా. ఉంటే ఇలా ఊరుకుంటారా ఏంటి? అంచేత ఏంచేశారు మీరు. బిచ్చగాడి దాంట్లోనుంచి ....... అదే చేశారు మీరు సమయ దానం ఇచ్చి , అంశ దానం ఇచ్చి. ఆ భావన మీకు నిజంగా

వస్తే సమయాన్ని ఇచ్చి ఉంటే దానిని క్లీం బీజ, శ్రీం బీజ సాధనకు ఉపయోగిస్తే మీరు నిజమైన సాధకులు.అది అర్థం చేసుకోండి.

అంచేత గురువులు అంత పనిచేయగలుగుతున్నారు. మనల్ని చూసి కాదు. మనం చూపేటటువంటి కృతఘ్నత. మనం వాళ్ళ పట్ల చూపించేటటువంటి భక్తి హీనత, వాళ్ళకి ఇవ్వనటువంటి విలువ...... మనం వాళ్ళకి ఏమీ ఇవ్వలేకపోయినా వాళ్ళు ఎందుకు మన వెంట పడుతున్నారు అంటే వాళ్ళు వాళ్ళ గురువులకి సమయ దానం ఇచ్చారు కాబట్టి " ఈ జీవితమంతా మీ పని చేస్తామని ". వాళ్ళ కోసం చచ్చినట్టు ఈ పని చేస్తున్నారు పాపం! అంతే మనకోసం మాత్రమే కాదు, అది అర్థం చేసుకోండి మీరు.

ఒకసారి సమయదానం ఇచ్చాము. నాకేం నేను ఒప్పుకోలేదు, మీరు ఇవ్వనూ లేదు. ఎంచేతంటే నేను చెప్పినట్టు మీరు చెయ్యటం లేదు. మీరు మీ ఇష్టమొచ్చినట్టు చేసి నాకిచ్చానంటే ఎట్లా? అంచేత నాకు సమయదానం ఇచ్చేటటువంటి వాళ్ళకి " అప్లికేషన్ ఇవ్వమన్నాను నేను" విని ఊరుకున్నారు, మీరూ ఊరుకున్నారు. హాయిగా ఉన్నారు. 4 గంటలు ఇచ్చామన్నవాళ్ళు ఏం చెయ్యాలి మాస్టారు అని అడుగలేదు. అంటే ఏం చేస్తున్నట్టు మళ్ళా. ఆ భావన అర్థం చేసుకోండి. ఎంత నీచమైన పరిస్థితి వస్తుందో! ఆ భావన రావటమే "శ్రీం బీజ సాధన ". ఆ ఆర్తి రానంతవరకు మీరు సాధకులు కాలేరు.

*" ఆర్తో జిజ్ఞాసు రర్థార్థీ జ్ఞానీచ భరతర్షభ " - (భ॥గీ॥ 7-16)*

అర్థం :- అర్జునా ! నన్ను సేవించే పుణ్యపురుషులు నాలుగు రకాలు - ఆపదలో వున్నవాడు, ఆత్మతత్త్వం తెలుసుకో గోరేవాడు, సిరిసంపదలు కోరేవాడు, ఆత్మజ్ఞానం కలిగినవాడు.





*అందరూ జ్ఞానులే అవలేరు. ఆర్తి లేని వాడు జ్ఞాని కాలేడు. కానీ జ్ఞానికి ఆర్తి ఉండదూ, అనేది పరమ మూర్ఖత్వం. జ్ఞానులకు చాలా ఆర్తి ఉంటుంది. చిన్న కుర్రవాడు బ్లేడ్ తీసుకుంటాడు పాకుతున్న వయస్సులో. ఇంతలో తల్లికి ఆ బ్లేడ్ కనిపిస్తుంది. తల్లికి తెలుసు జ్ఞానం ఉంది కాబట్టి బిడ్డ చేతిలో ఉన్న బ్లేడ్ వల్ల ప్రమాదమని తీసేస్తుంది. కానీ అవన్నీ కుర్రవాడికి తెలీదు. ఆర్తి ఎవరికి ఉంది? అంటే జ్ఞానం ఉన్నవాడికి ఆర్తి ఉందా? జ్ఞానం లేనివాడికి ఆర్తి ఉందా? అది అర్థం చేసుకోండి. అంచేత మీరేదో వైరాగ్యవంతులం అయిపోయాం, మాకేం జరిగినా బాధ కలగటం లేదు అని భావించుకోవద్దు. పండిత శ్రీరామ శర్మ ఆచార్య రాత్రిళ్ళు నిద్ర పోలేదు. కళ్ళు వెంబడి నీళ్ళు కార్చేస్తూ దిండు తడిపేస్తారు. ఎందుకు తడిపేస్తారు అంటే జ్ఞానం ఉంది కాబట్టి. అంచేత*

ఆర్తో, జిజ్ఞాసు, అర్థార్థీ, జ్ఞానీ - ఈ 4 వేరు వేరు కాదు.

ఆర్తి ఉన్నవాడికి జ్ఞానం లేకపోవచ్చు. కానీ జ్ఞానం ఉన్నవాడికి ఆర్తి తప్పని సరిగా ఉంటుంది. జిజ్ఞాస ఉంటుంది. అర్థార్థీ అవుతారు కూడా. ఈ భావన అర్థం చేసుకోండి.

*ఆర్తో జిజ్ఞాసు రర్థార్థీ జ్ఞానీచ భరతర్షభ ।*

7వ అధ్యాయంలోకి ప్రవేశించాము. నేనేం చెబుతున్నాను? నేనేం తిట్టడం లేదు. తర్వాత ఆ శ్లోకాలు చదివి వినిపించేస్తాను. గీత అయిపోయిందంటాను. మీకు 'శ్రీం' బీజ ప్రాథమిక సూత్రాలు అర్థమౌతున్నాయా ?ఆర్తి ఉంటుంది. కానీ డైరీ రోజు రాయటం లేదు అన్నారు ఎవరో. " ఆర్తి పెంచుకోవటమే " ఎలాగ? టేప్ వినటమే. మీ అంతట మీరు తిట్టుకోలేకపోతే, నా తిట్లు వినండి. మీ అంతట మీరు దాన్ని తెచ్చుకోవటమే. దానికి ఇంకొక విధానం లేదసలు.

అభ్యాసం చేసుకోండి. అంచేత ఆర్తితో కాలం వెళ్ళిపోతోంది నేనేం చెయ్యగలిగాను అనుకోండి. మీకు తెలీదు మాస్టారు నేను ఎంత బాధపడుతున్నానో అంటారు. అంతకంటే పరమ మోసం ఇంకొకటి ఉండదు. నీవు నిజంగా బాధపడితే సమయాన్ని సద్వినియోగం చేసుకుంటావు. ఎన్ని వనరులు ఉన్నాయో మీకు తెలుసా? ఓ సినిమా చూశాను నేను. పేరు గుర్తు లేదు. హీరోయిన్‌ని తీసుకొని ఎక్కడికో వెళతాడు. అక్కడ గూండాలు ఎదిరిస్తారు. కుంటివాడు కదా పాపం ఏం చెయ్యలేకపోతాడు. అంతలో పోలీసులు వచ్చి తిడతారు " రక్షించలేని వాడివి ఆమెను బయటకు ఎందుకు తీసుకొచ్చావు " అని. బాగా కోపం వచ్చేసి ఒకపాట పాడతాడు. ఎవరి దగ్గర? క్రీస్తు దగ్గరికి వెళ్ళి అసలు నీకు బుద్ధుందా? అది ఇచ్చావు, ఇది ఇచ్చావు కాళ్ళు లేని వాడిని చేశావు అంటూ పాట పాడి కళ్ళు తెరుస్తాడు. అదే సమయంలో రెండు కాళ్ళూ లేనివాడిని అతని భార్య తీసుకొని వస్తూ ఉంటుంది , వెంటనే వాడు చాలా ఆనందంతో క్రీస్తు దగ్గరికి వెళ్ళి కొవ్వొత్తి వెలిగించి నేను ఈ పని చేయగలను అని రేపటి నుంచి పనిని ప్రారంభిస్తాను, దానికి నీ ఆశీర్వాదం కావాలి అని వెళ్ళిపోతాడు. ఉదాహరణ అర్థం అయింది కదా! ఉన్న వనరులను కుంటివాడు కూడా ఉపయోగించుకోవచ్చు . రెండు కాళ్ళూ లేనివాడు కూడా ఉపయోగించుకోవచ్చు. నేను ఉపయోగించుకోను అనే ప్రబుద్ధుడికి ఏ వనరులూ మార్గ దర్శనం చేయలేవు.

భగవద్గీత యొక్క 7వ అధ్యాయము మొత్తం "జ్ఞాన, విజ్ఞాన యోగం". ఇంతసేపు నేను చెప్పింది జ్ఞానమూ - విజ్ఞానము గురించే. ఏ జ్ఞానాన్ని మీరు పట్టుకోవాలో అర్థం చేసుకోండి. ఈ సమాజము మిమ్మల్నేమి అంటుంది అని మీరు పట్టించుకోకండి. కుటుంబ





సభ్యులు.......... అనవసరం. వాళ్ళకే అది తెలిసుంటే గురువు అక్కర్లేదు. సమాజమే మిమ్మల్ని సరిగ్గా మార్గదర్శనం చేయగలిగితే ఎందుకీ గురువులు వాళ్ళూనూ! ఒక్కసారి గురువు దగ్గరకు వచ్చాక ధైర్యం తెచ్చుకోండి. అర్జున విషాద యోగం నుంచి జ్ఞాన విజ్ఞాన యోగం వరకు అర్థం చేసుకోండి. ఏం చెప్పాను ఇవాళ? 7వ అధ్యాయము మొత్తం ఇంతే.

ఏ జ్ఞాన-విజ్ఞానం ఉపయోగించుకోవాలీ? అన్నింటిని ఉపయోగించు కోలేరు. ఏ జ్ఞాన - విజ్ఞానాన్ని ఉపయోగించుకోగలరు? సమాజంలో ఉన్నటువంటి నియమాలు, సమాజానికి మీరు అడ్డు రానంత వరకు ఏ సమాజం మిమ్మల్నేమనదు. అంచేత సత్యసాయి వాళ్ళేం చేస్తారు? బట్టలిప్పుకుని తిరగకండి అవధూతల్లాగా. మామూలుగా ఉండండి. మీరు చేస్తున్నటువంటి పనులు, మీకు అవగాహన అయిన విషయాలు బయటకు చెప్పాల్సిన పని లేదు. ఎందుకు 10 మందికి చెప్పటం మీరేదో సాధన చేస్తున్నట్లు? ఈనాటికీ నాకు దగ్గరగా ఉన్న నా స్నేహితులకి నాగురించేమీ తెలియదు. 19 సంవత్సరములు నుంచీ నేను గుంటూర్లో ఉంటున్నాను. కేవలం కొన్ని కారణాల వల్ల ఈ సంవత్సరము నుంచే కాస్త కదలవలసి వచ్చింది కదా? లేకపోతే అసలెవడికీ పేరు తెల్సేది కాదు. నాకిష్టము లేదనే గదా చెప్తున్నాను.

కానీ 2000 సంవత్సరము వచ్చేశాక కూడా అక్కడ జరగాల్సినటువంటి పనులు ఇక్కడ కొంత సంఖ్యలో మనుష్యులు తయారైతేనే గానీ అక్కడ పని జరుగదు. వచ్చిన గొడవది. కానీ ఇది మీకు సంబంధించినటువంటి విషయం కాదు. నాకూ, గురువులకి సంబంధించినటువంటి విషయం. దాన్ని గురించి మీరు బాధపడకండి.

అలాగే మీ అక్షర సంపద, శ్వాస మీద ఆధారపడి ఉంటుంది. మనిషికి రోజుకి 21,600 సార్లు మాత్రమే శ్వాస పీల్చుకునేటటువంటి జనరల్ రూల్ ఏర్పరిచాడు భగవంతుడు. అలా పీల్చుకోగల్గితే 100 సంవత్సరాలు బ్రతుకుతారు. మందులు వాడక్ఖర్లేదు. ఏమీ వాడక్కర్లేదు. గ్యారంటీ అది. అది చెయ్యగల్గితే ? నేను చెయ్యడానికేముంది మాస్టారూ చూడండి అని గాలి బిగించేసి మళ్లీ అవసరం వచ్చినప్పుడది వదిలి చూశారా? నేను నిమిషానికి ఒక్కసారే పీల్చాను అంటే అలా కాదు. అప్రయత్నంగా పీల్చాలి. సహజంగా అలా గాలి తీసుకోగలగాలి. ఇలా సయుంఛిస్తే వచ్చేవి రిజల్ట్సు కావు.

శ్వాస తీనుకునే విధానం :- అంచేత శ్వాసకి, వాక్‌కి ఉన్నటువంటి సంబంధాన్ని మీరు జాగ్రత్తగా గమనించుకోండి. 21,600 శ్వాసలు 24 గంటలలో పీల్చుకునేటటువంటి ఒక వ్యవస్థ డిఫాల్ట్‌గా ప్రకృతి ఇచ్చింది. డిఫాల్ట్ సిస్టమ్ అంటే మీరు కంప్యూటర్ ఓపెన్ చేసినప్పుడు ఫాంట్ రంగు, అక్షరం ఎలా ఉంటుంది? ఇదంతా ముందే సెట్ చేసి ఉంటుంది. తర్వాత దాన్ని మీరు ఇష్టం వచ్చినట్లు మార్చుకోవచ్చు. అక్కర్లేదు ఉన్న దాంతోనే ఉపయోగించుకునేస్తాను అనేదాన్ని డిఫాల్ట్ సిస్టమ్ అంటారు. అది ఎప్పుడూ ' ఆన్ 'లో ఉంటుంది. అలాగ మానవుల యొక్క శరీర ధర్మము యొక్క రచన ఎలా ఉందంటే వారు రోజుకి 21,600 సార్లు శ్వాస పీల్చుకోవాలి. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

*' అక్షర పరబ్రహ్మ యోగంలో...... '*

ఇందాక చదివిన శ్లోకాన్నీ వివరిస్తున్నాను నేను. మన శ్వాస రోజుకి 21,600 కన్న ఎక్కువైపోతుంది. చాలా కోపం వస్తుంది, టెన్షన్ వస్తుంది, ఆయాసం వస్తుంది, దగ్గు వస్తుంది. ప్రతి సారి కూడా మీరు





ఎప్పుడెప్పుడు ఎగ్జర్ట్ అవుతారో అప్పుడప్పుడు, ఎక్కడెక్కడ మీకు శ్రమ ఉంటుందో అక్కడక్కడ ఏమౌతున్నది మీ యొక్క శ్వాస వేగం పెరుగుతున్నది. అందువల్ల 'శ్వాస' యొక్క వేగము శ్రమ లేకుండా నేర్చుకునేటటువంటి సెంటర్స్‌నే పూర్వ కాలంలో " ఆశ్రమాలు" అనేవారు'శ్రమ' లేనటువంటివి. ఇప్పుడు ఆశ్రమాలు దేవుడికి తెలియాలి ఎలా ఉన్నాయో. భారతదేశములో ఉన్న చాలా ఆశ్రమాలను మనం కరెక్టు లైన్‌లో పెట్టవల్సినటువంటి అవసరం ఉందని గమనించుకోండది.

ఆశ్రమాల విశిష్టత :- అది మీ ద్వారానే జరగాలి. ఆశ్రమాలు నేను ఒక్కడిని స్థాపించలేను గదా! ఆశ్రమాలు స్థాపించాలి అంటే మీ యొక్క సహాయ సహకారాలు కావాలి. 7 ఆశ్రమాలు స్థాపించబడటానికి 'కాకివాయి' వ్యవస్థ రెడీగా ఉన్నది. ఆ ఆశ్రమాల గురించి వివరణ మీకు త్వరలోనే అర్థం అవుతుంది. ఎందుకక్కడ పని ఆగినట్టు అనిపిస్తున్నా ఏమి ఆగలేదు. పనులన్నీ బాగానే జరుగుతున్నాయి.

కానీ అక్కడున్నటువంటి ఆశ్రమాలలో వశిష్ఠ ,గౌతమ , భరద్వాజ, అత్రి, విశ్వామిత్ర, జమదగ్ని, కశ్యపుడు ఆ ఏడు మంది ఋషులున్నారు గదా. ఇక్కడ పెట్టిన ఆసనాలు (జగజ్జనని ఆలయంలో 7 దిక్కులలో 7 సిమెంట్ దిమ్మెలు - సప్త ఋషులకు ఆసనాలుగా నిర్మించబడ్డాయి) కూడా వాళ్ళవే. ఎప్పుడో చేద్దామనుకున్న " హ్రీం" బీజ సాధన ఈ జులైలోనే నేను బయటకు వెళ్ళి వచ్చాక చేద్దామనుకున్నటువంటిది ఇప్పుడే క్లబ్ అయిపోయింది. ధాన్ని బట్టి మీ యొక్క ఎలిజబుల్టి తెలుస్తోంది. అది మీరు చూసుకోండి. ఉత్తినే ఏమీ చేయించడు గురువు. ఎప్పుడూ కూడా మీరు వచ్చారా ఇస్తాను అనరు. మీకు అర్హత ఉంటేనే అది జరుగుతుంది. కాని ఆ అర్హతని

ఏం చేస్తారో తెలీదు. వెధవల్లారా అని వాళ్ళను తిట్టటం. వాళ్ళు వెళ్ళిపోయాక ఈ వెధవ పని చెయ్యలేక పోతున్నా, ఎన్నాళ్ళో నా ఖర్మ అనుకోవటం, అనుకున్న తర్వాత భోజనం చెయ్యటం. భోజనం చెయ్యగానే ఆంధ్రప్రభో, ఆంధ్రజ్యోతో, టి.వియో ఏదో చూట్టం. చూడగానే సాయంత్రం పిల్లలు వస్తారు. పిల్లలు రాగానే వెధవలు, దయ్యాలు మళ్ళీ తయారయ్యారు అని తిట్టుకోవడం. దయ్యాలూ అది అని తిట్టుకొన్న తర్వాత సాయంత్రం పూట ఎవరో స్నేహితులు వాళ్ళూ వస్తే ఎంత బాధ పడుతున్నానో నేను, నేను కనుక ఈ ఇంటిని నడిపిస్తున్నాను, లేకపోతే ఈ ఇల్లు ఇలా ఉండేదా?అనుకోవటం. అవును సుమా నేనూ అంతేను నా వల్లే మా ఇల్లు నడుస్తోందని వచ్చిన వాళ్ళు కబుర్లు చెప్పటం. కబుర్లు చెప్పుకున్నాక తర్వాత టి.వి. చూట్టం చూసిన తర్వాత పడుకోవటం. ఇంతకంటే వేరుగా మీ జీవితాలు ఉన్నాయా? నాకు చెప్పండి ఒక్కసారి. ఏం ' శ్రీం' బీజం వస్తుంది. డైరెక్టుగా చెప్పేయ్యచ్చు. దివ్య దృష్టులేం అక్కర్లేదు దీనికి. దయ్యాలని కాకపోతే రాక్షసులంటారు. అంతే మాటలు కొంచెం మారుస్తారు. అంచేత

*అంతకాలే చ మామేవ స్మరన్ముక్త్వా కలేబరమ్*
*యః ప్రయాతి స మద్భావం యాతి నాస్త్యత్ర సంశయః॥(భ॥గీ॥ 8 - 5)*

అర్థం:- మరణ సమయంలో నన్నే స్మరణ చేస్తూ శరీరాన్ని విడిచిపెట్టినవాడు నా స్వరూపాన్నే పొందుతాడు. ఇందులో సందేహమేమీ లేదు.

" శ్రీం" బీజ సాధకులలో రావల్సిన మార్పు ఎలా ఉండాలి? :-ఏ రోజుకు ఆరోజు ఉన్న వనరులను ఎంత బాగా ఉపయోగించగలను అని ప్రణాళిక వేసుకోవాలి.

శ్రీం' బీజ సాధకుల లక్ష్యం ఏమిటంటే, చాలా బిజీగా వుంటారు వాళ్ళు. అసలు వాళ్ళకు తిట్టుకోవటానిక్కూడా టైమ్ ఉండదు.





విసుక్కోవడానికి టైం ఉండదు. మీ జీవితాల్ని అలా మలుచుకోండి." కాలాన్ని సద్వినియోగం చెయ్యడమనేది 'క్లీం' బీజంలో చెప్పబడింది."

కాలాన్ని మీరెలా ఉపయోగించుకోవాలి? :- కాలాన్ని మీరు ఉపయోగించుకోగల్గితే ? నాకు బాగా గుర్తు అనంతపూర్‌లో ఉన్నప్పుడు కూడా పి. హెచి. డి చేశాను. ఉద్యోగం లేదు. ఖాళీగా ఉన్నాను. ఒక రోజు అలా వెళ్తూ వుంటే ఒక చోట చాలా రష్ కన్పించింది. కుతూహలంతో ఆగాను ఏమిటి రష్ అని. " ఇక్కడ హోమియో మందులిస్తుంటారు " అన్నారు. హోమియో మందులిస్తున్నారు. నేను దానిని చూచాను, నచ్చింది నాకు. ఆయన దగ్గరకు ధైర్యంగానే వెళ్ళాను, అడిగాను నాకూ నేర్పిస్తారా అని. నేర్చుకునే వాళ్ళుంటే ఖచ్చితంగా నేర్పిస్తాను అన్నాడు. ఆ రోజు నుంచి 3 సంవత్సరాల వరకు నేర్చుకున్నాను. 60 వేల రూపాయల పుస్తకాలు ఆయన దగ్గరుండేవి. హోమియోపతిలో ఎప్పుడు ఏ టఫ్ కేసు వచ్చినా ముందు ఆయన నన్ను పిలిచేవాడు. పిలిచి డిస్కస్ చేసేవాడు. అలా చెయ్యాలి రామకృష్ణా! ఇలా చెయ్యాలి అని. ఇప్పుడు ఆ జ్ఞానం ఎలా ఉపయోగపడుంది? కాని అప్పుడు మాత్రం ఈ జ్ఞానం ఉపయోగపడుతుందని మాత్రం చెయ్యలేదు. అది ఒక జ్ఞానము. ఖాళీగా ఉన్నాను నేర్చుకున్నాను. రాత్రి 12 గంటలకు రమ్మనేవాడు. ఒంటి గంటకు రమ్మనే వాడు, వెళ్ళేవాణ్ణి. దాని తర్వాత ఆయన నిద్ర లేవక ముందే వెళ్ళిపోయి అక్కడున్నటువంటి పుస్తకాలలో ఆ రోజు వచ్చేటటువంటి స్పెషల్ కేస్‌లు రెడీ చేసుకుని, ఆయన నిద్ర లేచిన తర్వాత, మందులు కడుతూ ఉండేవాణ్ణి, 12 గంటల వరకు. మధ్యలో నాకు గుర్తు కూడా లేదు టీ త్రాగలేదని. రెండు మూడు నెలలు పోయిన తర్వాత ఆయన అడిగారు. అసలు నీవు 7 గంటలకో ఎప్పుడో వచ్చేస్తున్నావు? 12 గంటలకు

వెళ్తున్నావు మధ్యలో నీ పరిస్థితి ఏంటని? అప్పుడు నాకు గుర్తు వచ్చింది నేనేమీ తీసుకోలేదని.

తర్వాత మళ్ళీ మధ్యాహ్నం 3-30 కి వెళ్ళిపోయే వాడిని. మళ్ళీ రాత్రి ఒంటి గంట అయ్యేది. అప్పుడు విద్య వస్తుంది తప్ప ఎప్పుడో కల్యాణిగారు వస్తే పాపం అవిడ కనీళ్ళు తుడవటానికి మేము వెళ్ళి ఏదో చెప్పండి అంటే? ఏం చెప్పింది ఆవిడ? హోమియోపతి చెప్పానండి అంది. అమ్మయ్య అదైనా గుర్తుంది కనీసం, హోమియో పతి చెప్తున్నారని. ఇదంతా ఎందుచేత

*అంతకాలే చ మామేవ స్మర్మన్ముక్త్వా కలేబరమ్*
*యః ప్రయాతి స మద్భావం యాతి నాస్త్యత్ర సంశయః॥(భ.గీ. 8 - 5)*

అర్థం:- మరణ సమయంలో నన్నే స్మరణ చేస్తూ శరీరాన్ని విడిచిపెట్టినవాడు నా స్వరూపాన్నే పొందుతాడు. ఇందులో సందేహమేమీ లేదు.

రాత్రి పడుకునేటప్పుడు రేపు మీరు సాధించదలచుకున్నది ఏమీ లేదు. ఒక గమ్యం లేదు. ఒక లక్ష్యము లేదు. ఎప్పుడైనా ఒక గమ్యముంటే రేపు పరీక్ష ఉంటే ఎప్పుడూ చదవని కుర్రాడు కూడా 3 గంటలకి లేస్తాడు. లేపలేదేమని అమ్మ మీద విరుచుకు పడతాడు. రోజు లేపుతుంటే ఏమి చేస్తాడు లేవనంటాడు. ఎంచేత? " స్మరన్ముక్త్వా కళేబరం " ఆ సాధించదలచుకున్న దాన్ని ఆ లక్ష్యాన్ని గమనించు కుంటూ మీరు శరీరాన్ని వదలండి. అంటే ప్రాణాన్ని వదలమని గాదు. నిద్రలోకి వెళ్ళండి. అది గుర్తుంచుకోండి. ఎప్పుడూ దాన్నే గురువు గారు ఏం చెప్తారంటే -

" ఆత్మ బోధ - తత్త్వబోధ ":- ప్రతి రోజు ఒక క్రొత్త జన్మ. ప్రతి రాత్రి ఒక క్రొత్త మృత్యువు. దీన్ని మరి మనం ఎంతలా





సాధించగల్గుతున్నాం? దాన్ని బోర్డు మీద రాసుకోండి ఎదురుగుండా ఇవాళ. కనీసం చూసినప్పుడైనా గుర్తొస్తుంది." ప్రతి రోజు క్రొత్త జన్మ - ప్రతి రాత్రి క్రొత్త మృత్యువు " అంచేత మీరు " ఇవాళ చచ్చిపోతున్నారు " చాలా జాగ్రత్తగా వినండి. ఈ అద్భుతాలు మీకు ఖచ్చితంగా జరుగుతాయి. మీ యొక్క సాధనా తీవ్రత బట్టి ఉంటుంది. ఇవాళ పడుకున్నటువంటి వ్యక్తి (ఇండియాలో పడుకున్నటువంటి వ్యక్తి ) కరెక్టుగా కనుక స్మరణ చేసుకోగలుగితే శుక్ర గ్రహంలో పనులు రాత్రి పూర్తి చేసుకొని రేపు ఇక్కడ నిద్ర లేవచ్చు చాలా ఈజీగా. అదేం పెద్ద కష్టం కాదు. అసలా కోరిక ఉండాలి కదా ముందు. అంచేత

*యః ప్రయాతి సమద్భావం యాతి నాస్త్యత్ర సంశయః*

ఎవడు మరణ కాల మందు కూడా నన్నే స్మరించుచూ. శరీరమును విడిచి పోవుచున్నాడో అతడు నా స్వరూపమునే పొందుచున్నాడు. సంశయము మాత్రమూ లేదు. మీరు అసలు డౌట్ చెయ్యకండి అన్నాడు శ్రీకృష్ణుడు. ఇది ఎటర్నల్ ప్రిన్సిపుల్.

ది ఎటర్నల్ ప్రిన్సిపుల్ , ఏమిటది?:-

*యః ప్రయాతి సమద్భావం యాతినాస్త్యత్ర సంశయః*

ఇది ఎటర్నల్ ప్రిన్స్‌పుల్. శాశ్వతమైన నిత్య నూతనమైనటువంటి సనాతన సత్యము. ఆ వేదిక్ ప్రిన్స్‌పుల్. వేదిక్ ప్రిన్స్‌పుల్ అంటే ఏమిటి? రాత్రి నిద్ర పోతున్నప్పుడు ఏమి ఆలోచిస్తూ పడుకుంటారో ఖచ్చితంగా ఆ ఆలోచన రెండో రోజు ప్రొద్దున జరిగి తీర్తుంది. మేము ఎన్నో ఆలోచిన్నూ పడుకుంటాం మాస్టారూ జరగటం లేదు. ఆ ఎన్నో ఆలోచించటం వల్లే వస్తోంది గొడవ.

మా చెల్లెలు చాలా సార్లు అడుగుతుండేది నన్ను " మరి అన్నా నువ్వు అంత చెప్తున్నావు గదా మాకు మారుతీ కారు రావాలి అనుకుంటే

జన్మకు కారణమేమిటి? మన దృష్టి. మన దృష్టి కరెక్ట్‌గా ఉంటే అక్కడ తెల్ల గీత కన్పించదు. ఏం కన్పిస్తుంది? బిందువే కన్పిస్తుంది. అంచేత అన్ని మంత్రాలకి కూడా మూలము బిందువే. ఆ బిందువులో దృష్టి దోషాల వల్ల త్రిభుజాలు ఏర్పడవచ్చు, రేఖలేర్పడవచ్చు. రకరకాలైన టువంటివి ఏర్పడతాయి. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఈ రెండు మార్గాలకి కారణం ఏంటి? ఈ 2 శ్లోకాలు , శ్లోకాలు కాదు, ఈ రెండు శ్లోకాలలో చెప్పినటువంటి అర్థం, ఆ అంతరార్థం జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

*అగ్నిర్జ్యోతి రహ శుక్లః షణ్మాసా ఉత్తరాయణమ్ ,*

*తత్ర ప్రయాతా గచ్ఛంతి బ్రహ్మ బ్రహ్మవిదో జనాః॥(భ॥గీ॥ 8 - 24)*

అర్థం:- అగ్ని , ప్రకాశము, పగలు శుక్ల పక్షము, 6 నెలలు ఉత్తరాయాణ ఏ మార్గమునందు గలదో ఆ మార్గము నందు వెడలిన ఆ బ్రహ్మవేత్తలగు జనులు బ్రహ్మమునే పొందుచున్నారు. అగ్ని - ప్రకాశము, ప్రకాశము నుండి పగలు, పగలు నుంచి శుక్ల పక్షము, శుక్ల పక్షము నుంచి ఉత్తరాయణ మార్గము. ఇది ఒక మార్గము చెప్పాడు.

అగ్ని, ప్రకాశము, పగలు, శుక్ల పక్షము 6 నెలలుగా ఉత్తరాయణము ఏ మార్గము నందు గలవో, ఏ మార్గము నందు ఉత్తరాయణం గలదు అంటున్నాడో ఆ మాటలు మీరు జాగ్రత్తగా అర్థం చేసుకోగల్గితే కష్టమేమీ ఉండదు. మీకు ఉత్తరాయణం గుర్తురాకూడదక్కడ.

'రాజమహిషి'ని చూసి రాజు గారు సభకు వచ్చారు అని గురువు గారు అశ్వమేధ యజ్ఞంలో వ్రాశారు. సంస్కృతం వచ్చిన వాడికి 'మహిషి' అంటే గేదె అని అర్థం. అంచేత రాజుగారు ఏం చేశారుట. వెళ్ళి రాజుగారి యొక్క స్పెషల్‌గా మేపబడినటువంటి గేదెను దర్శించుకొని........... అదా అర్థం? ఉత్తరాయణం అనేటటువంటిది ఒక ఆయనం. ప్రకృతిలో





ఒక సంవత్సరములో జరిగేటటువంటి మార్పులు. సంవత్సరములో జరిగేటటువంటి ప్రతి మార్పులు మీ శరీరంలో ఒక శ్వాసలో జరుగుతోంది. అంచేత లోపలికి, క్రిందికి తిరుగుతున్నటువంటి 'శ్వాస' - ఊపిరి మీరు లోపలికి పీలుస్తున్నప్పుడు, క్రిందికి వెళ్తున్నప్పుడు దాన్ని అపానమంటారు. 'అపానము' అంటే క్రిందికి దిగుతున్నదని అర్థం. అంతే తప్ప అపానము వాయువని కాదు. ఇక్కడి అపానము లేకపోతే ఆ వాయువు క్రిందికి ఎలా దిగుతుంది, వాయువు పైకి వెళ్తుంది కాని ఆ వాయువులో ప్రాణ శక్తి ఏం చేస్తుంది? క్రిందకు లాగుతుంది. క్రిందకు లాగటం వల్ల ఏమౌతుంది?

*ధూమో రాత్రి స్తథా కృష్ణః షణ్మాసా దక్షిణాయనమ్,*

*తత్ర చాంద్రమసం జ్యోతిః యోగీ ప్రాప్య నివర్తతే ॥ (భ॥ గీ॥ 8 - 25)*

మన శరీరంలోంచి 'శ్వాస' క్రిందకు దిగుతుంది. ఈ క్రిందకు దిగుతున్నటువంటి 'శ్వాస' కృష్ణపక్షము. క్రిందికి దిగిన తర్వాత అక్కడొక అగ్ని వుంది కుండలినీ. ఆ కుండలినీయే లేకపోతే బ్రతుకలేడు. 98.4 డిగ్రీల టెంపరేచర్‌లో ఉండటానికి కారణం ఆ అగ్నే మనిషికి. ఆ అగ్ని కొంచెం వేడెక్కితే 'జ్వరం' వచ్చిందంటాము. కొంచెం తగ్గితే, ఇంకా తగ్గితే అసలు మనిషినే లేపేస్తాం. వాణ్ణి అగ్నిలో పడేస్తాం. అప్పటికైనా వాడికి అగ్ని వస్తుందేమోనని! అందువల్ల క్రిందకు మూలాధారానికి వచ్చాక శ్వాస, కుండలినీ అగ్నిలో పడి ప్రకాశముగా మారి, ఉత్తరాయణ మార్గంలో, ఉత్తరాయణం అంటే ఉత్తమోత్తమ స్థితికి వెళ్ళేటటువంటి మార్గమున చరిస్తూ ఉంటుంది. ఈ రెండు మార్గములలో క్రిందికి వెళ్ళే మార్గాన్ని మర్చిపోయి పైకి వెళ్ళేటటువంటి ఒక్క మార్గాన్నే కనుక మీరు పట్టుకుని ఏం చెయ్యాలి? అన్న దానికి భగవద్గీత 13వ అధ్యాయంలో చెప్పాడు. ( క్షేత్ర - కృష్ణ పక్షము - దక్షిణాయన మార్గము, క్షేత్రజ్ఞ -

యోగము - శుక్ల పక్షము- ఉత్తరాయణ మార్గము) 13వ అధ్యాయం అన్నా 13వ శ్లోకమన్నా ఒక్కటే. అది గుర్తుంచుకోండి భగవద్గీతలో. అంచేత 8వ అధ్యాయంలో 13వ శ్లోకమన్నా 13వ అధ్యాయమన్నా ఒకటే అర్థమొస్తుంది.

*ఓమిత్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరన్ మామనుస్మరన్*
*యః ప్రయాతి త్యజన్దేహం స యాతి పరమాం గతిమ్॥ (భగీ॥ 8 -13)*

అర్థం:- ఇంద్రియాలన్నిటినీ నిగ్రహించి, మనస్సును హృదయంలో నిలిపి, ప్రాణం శిరస్సులో ఉంచి, ఆత్మ యోగం అభ్యసిస్తూ బ్రహ్మను ప్రతిపాదించే ఓంకారమనే ఒక్క అక్షరాన్ని ఉచ్ఛరిస్తూ , నన్నే స్మరిస్తూ శరీరాన్ని విడిచి పెట్టేవాడు మోక్షం పొందుతాడు.

ఈ శరీరమున వదులుతున్నటువంటి శ్వాస ఎప్పుడైతే పైకి లేస్తుందో అప్పుడు మీరు "ఓం" అనేటటువంటి ఉచ్చారణ సహజముగా జరగాలి. ప్రయత్నించటం వల్ల గాదు.

మీరు 'ఓం' అనటం చేయగల్గితే, ఆ చేయగల్గటానికి కారణం ఏం చెప్తున్నాడు. 12వ శ్లోకంలో చెప్పాడు. 12వ శ్లోకమంటే ద్వాదశాదిత్యులు, భక్తియోగము, దాన్ని గురించి చెప్తూ

*సర్వద్వారాణి సంయమ్య మనో హృది నిరుధ్య చ ।*
*మూర్ధ్న్యాధాయాత్మనః ప్రాణం అస్థితో యోగధారణామ్ ॥ (భ।గీ।8-12)*

అర్ధము:- ఇంద్రియాలన్నింటినీ నిగ్రహించి , మనస్సును హృదయంలో నిలిపి, ప్రాణం శిరస్సులో ఉంచి , ఆత్మయోగము అభ్యసిస్తూ బ్రహ్మను ప్రతిపాదించే ఓంకారమనే ఒక్క అక్షరాన్ని ఉచ్ఛరిస్తూ, నన్నే స్మరిస్తూ శరీరాన్ని విడిచిపెట్టేవాడు మోక్షం పొందుతాడు.

'యోగ శక్తిని' సూర్యకిరణ విజ్ఞానము ద్వారా ఆజ్ఞా చక్రము నుండి సహస్రారము వరకు తెచ్చి సావిత్రి సాధన శరీరంలో ఉన్నటువంటి 9 ద్వారాలు కనుక మీరు మూసి వేయగల్గితే అప్పుడు





అది 'ఓం' కార సాధన అవుతుంది.

అప్పుడు క్లీం బీజన సాధన , శ్రీం బీజ సాధన, హ్రీం బీజ సాధనా కలిసి పోతాయి. వేర్వేరుగా మనం చదువుకుంటాం. కానీ ఒక్కసారి దాన్ని గురించి అవగాహన కొచ్చినప్పుడు అన్నిటినీ కలిపేస్తాం. దాన్ని మనస్సులో ఉంచుకొని కళ్ళు మూసుకోండి. ఉచ్చారణ చేయండి.

ఓం............... క్లీం................ శ్రీం.............. హ్రీం............ ఓం......

## *ధర్మం అపౌరుషేయం*

సాధారణంగా ఒక మంచి సంఘటన, ఒక అద్భుతమైన మార్పు జరిగినప్పుడు మనం పండగ చేసుకుంటాము, తీపి తింటాము. ఈ రోజు అలాంటి సంఘటనే జరిగింది. మన కుటుంబాలలోని ఒకరి పుట్టినరోజు. వాళ్ళ దగ్గర నించి స్వీట్స్ తీసుకొని వారికి గిఫ్ట్ ఇవ్వాలి మనం. ఆ గిఫ్ట్ గురువులే ఇచ్చారు ఈ రోజు. కాని ఆ గిఫ్ట్ ఒక వ్యక్తికి ఇవ్వబడినది కాదు. సర్వ మానవజాతికి ఇవ్వబడినది. గత కొన్ని సంవత్సరాలుగా మీతో నేను చర్చిస్తూనే వున్నాను. మన ఆధ్యాత్మికతకు ఒక విశేషమైనటువంటి, విశిష్టమైనటువంటి రూపకల్పన జరగాలని. ఆ రూపకల్పన ఏమిటంటే మనం భౌతిక విద్య స్థాయి ఎలా తెలుసు కుంటున్నాము. ఒకడు 8వ క్లాసు చదివాడు, మరొకడు 10వ క్లాసు చదివాడు అంటే తేడా తెలుస్తున్నది. అలాగే బి.ఎస్.సి ఒకడు, ఎమ్.ఎస్.సి మరొకడు చదివారు. బి.ఎస్.సి చదివినవారి కంటే ఎమ్.ఎస్.సి చదువు గొప్పని తెలుసు. మనకు సబ్జక్ట్ గురించి తెలియక పోవచ్చును. కానీ బి.ఎ. చదివిన వారి కంటే ఎమ్.ఎ చదివినవారు పైస్థాయి అని తెలుసు. అలాగే ఎమ్.బి.బి.ఎస్ కంటే ఎమ్.డి డాక్టర్

అడుగకముందు వున్నాయా ఆ స్తంభాలు, లేవా? ప్రశ్న అడిగాక గమనించదలుచుకుంటే గమనిస్తారు. లేకపోతే లేదు. ఈ ప్రశ్నను నేను చాలాసార్లు అడిగాను చాలా మంది చెప్పలేదు. ధర్మం కూడా అలాగే వుంటుంది. అంత సింపుల్. ఎదురుగా వున్న స్తంభాలనే మీరు గుర్తించలేకపోతే ధర్మం మీకేం తెలుస్తుంది. మీకు అనవసరం కదా ధర్మం. కానీ ఆ ధర్మమయ మార్గాన్ని పూర్తిగా పటిష్టం చేసి, ఒక విశేషమైన విద్యగా రూపొందించిన ఘనత భారత జాతికి, భారతీయులకే లభించినది. ఆ ఘనత వలననే ఏ విధమైన కమ్యూనికేషన్స్ లేకపోయినా, ట్రాన్స్‌పోర్ట్ ఫెసిలిటీలు లేకపోయినా అనేకమంది భారతదేశాన్ని వెదుకుతూ వచ్చారు. తక్షశిల, నలందా ఆనాటి సంస్కృతికి చిహ్నాలే. ఇప్పటికీ మనం దాని గురించి గొప్పగా చెప్పుకుంటాము. ఆ విద్యను మళ్ళీ భూమి మీదకు ఈరోజు మనం ఇక్కడ దింపగలిగాము. దిగబడిందది. దింపినదాన్ని మనం ఎలా ఉపయోగించుకోగలమో అన్నది మనమీద ఆధారపడి ఉంది. కాని ఇక్కడ ఇప్పుడే చెప్పాను కదా?

ధర్మాన్ని అర్థం చేసుకోవడానికి ఒక విశేషమైన నక్షత్రం నుంచి నిరంతరమూ మనకు సందేశాలు లభిస్తూనే వున్నాయి. ఆ నక్షత్రమే కనుక ఉండి ఉండకపోతే మనకి ధర్మం ఇంత పటిష్టంగా వుండి వుండేది కాదు. ఆ నక్షత్రాన్నే ఇంగ్లీషులో " సిరీస్ " అంటారు. మన భాషలో యమ అంటారు. ఫ్లూటో కాదు. ఆస్ట్రాలజీ తెలిసినవాళ్ళు కన్‌ఫ్యూజ్ కాకండి. ఫ్లూటో కూడా " యమాయే ". వచ్చిన గొడవ , రాముడు కూడా రాముడే. ఇప్పుడు చాలామంది రాముడులున్నారు. కాని అసలు రాముని ముందు ఈ రాములెందుకూ పనికి రారు కదా? అలాగే అసలు " యముడు " అంటే? యముడంటే నియామకం చేసేవాడు. నియామకం చేసేటటువంటి శక్తి" సిరీస్." ఆ శక్తి నుంచి దిగివచ్చినటు





వంటిది రెలిజియస్ యూనివర్శిటీ ఎడ్యుకేషన్. ఆ యూనివర్శిటి ఆఫ్ సిరీస్ అనేటటువంటిది. కొన్ని కోట్ల సంవత్సరాల నుంచీ వున్నది. అది అలా వుండబట్టే పృథ్వీ గ్రహానికి గురు పరంపర ఆవిర్భవిస్తూనే వుంది. ఈ గురు పరంపర మూల స్థానం అది. దాన్ని మళ్ళీ మనం ప్రపంచాని కందచేయాలి. ఫస్ట్ పాయింట్ అది. అసలు సెంటరు ఎక్కడుంది? సోర్సు ఎక్కడుంది? ఈ అపౌరుషేయమైనటువంటి, మానవజాతి గుర్తించలేనట్టి ,ఈ ధర్మము యొక్క ఒక సందేశముంది. అది

*యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత*
*అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహం॥(భ॥గీ॥ 4-7)*

అర్థము:- ఈ లోకంలో ధర్మం అధోగతి పాలై, అధర్మము ప్రబలినప్పుడల్లా నేను ఉద్భవిస్తుంటాను.

ఇది అర్జునునికి కాదు చెప్పింది. భారత అంటే ఈ సందేశము, ఈ ప్రామిస్, వెలుగు మీద ఆసక్తి కలిగినవారికి మాత్రమే ఉపయోగ పడుతుంది తప్ప మిగిలిన వాళ్ళకి ఉపయోగపడదు. భగవద్గీతలోని రహస్యాలలో ఇది ఒక రహస్యం. ఒక్కొక్క మాట అర్జునునికి చెప్పిన మాటలు అర్జునునికే చెప్పబడలేదు. ఏ స్థాయిలో వుంటే సాధకులకు ఈ రహస్యాలు బోధపడతాయో చెప్పాడు. అందుచేత

*యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత*
*అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహం॥ (భ॥గీ॥ 4-7)*

అర్థము:- ఈ లోకంలో ధర్మం అధోగతి పాలై, అధర్మము ప్రబలినప్పుడల్లా నేను ఉద్భవిస్తుంటాను.

భారత: వెలుగు మీదనున్న ఆకర్షణ. కాని మనకు వెలుగు అఖ్ఖర్లేదు. భారత వద్దు. ఏం కావాలి. మహాభారతం కావాలి . అది జగద్గురువు మనకందించిన ఒక విశేషమైన ఆధ్యాత్మిక రహస్యం.ఈ

అంటే ఈ వ్యక్తులు ఏ లక్షణాలు కలిగివున్నారో ఆలోచించండి.

1. సమయం వృధా చేయరు.

2. ఉన్న వనరులనే సంపూర్ణంగా ఉపయోగించుకుంటారు.

3. ఆ వనరులను, ఆ కాలాన్ని సంపూర్ణంగా ఏ ప్రణాళికకు ఉపయో గించుకుంటారు? విశ్వ ప్రణాళికకు, గురుప్రణాళికకు.

దీనినే ఈనాడు సైన్స్ పరిణామక్రమం అంటున్నది. పరిణామక్రమంలో సైంటిస్ట్‌లు పట్టుకోగలిగింది మానవ శరీరంలో ఉన్న భౌతిక పదార్థాల విలువ ఒక రూపాయి మాత్రమే. ఈ వాక్యాలు గమనించండి. వెంట్రుకలు, కళ్ళు, ముక్కు, చెవులున్నాయి. కొంత కార్బన్, కొంత ఆక్సిజన్, హైడ్రోజన్ మొదలగునవి తయారవుతున్నవి. మానవ శరీరంలో చాలా తక్కువగా ఇనుము ఉన్నది. అంతకంటే తక్కువగా కాల్షియమ్ ఉంది. ఇలా అనేక ఖనిజాలు మన శరీరంలో ఉన్నవి. మన శరీరంలో పనికిరాని భాగాలను తీసి పారేసి అమ్ముదామనుకున్నా రూపాయి కంటే ఎక్కువ రాదు. కాని మనిషికి ఇంత విలువను ఆపాదించడానికి కావలసిన శక్తి ఎక్కడి నుంచి వస్తుందో ఇప్పటికీ సైంటిస్టులకి అర్థం కాలేదు. పరిణామక్రమంలో భూమి మీద మార్పులు వచ్చాయన్న విషయం మాత్రం వాళ్ళకర్థమయ్యింది. ఖనిజాల తర్వాత వృక్షాలు తర్వాత జంతువుల తరువాత ......... "జంతూనాం నర జన్మ దుర్లభం" అంచేత మనము కూడా జంతువులమే. జంతువుల కంటే విలువ ఏమీ లేదు మనిషికి.

జంతువు చనిపోతే అనేక రకాలుగా ఉపయోగపడుతుంది. కానీ మనిషి మాత్రం చనిపోయాక ఎందుకూ ఉపయోగపడడు. కానీ గురువైతే వాని సమాధి విలువ అనంతమైనది. ఒక శిరిడీ సాయి సమాధి విలువ





మనకి కనిపిస్తోంది కదా! అంటే మీరు ఆలోచించుకుని మిమ్మల్ని మీరుప్రశ్నించుకోవల్సింది ఏమిటంటే గురుతత్వాన్ని అర్థం చేసుకోవటానికి కావల్సిన బ్యాక్‌గ్రౌండ్...... ? సైంటిస్టుల దగ్గర ఇంకా ఏర్పడలేదు. కాని భారతీయ ఋషుల వద్ద దానికి కావలసిన విశేషమైన సాధనా విధానముంది. దానినే మంత్రము - యంత్రము - తంత్రము అన్నారు. మొత్తము యూనివర్సిటీ సిలబస్ చెప్తున్నాను నేను.

రాబోయే 24 కోట్ల సంవత్సరాలలో మానవజాతి ఎదుర్కోబోయే టటువంటి పరిణామక్రమంలో చేయవలసిన మార్పుల గురించి చెప్పటం జరుగుతోంది.

ఈ మార్పులలో మొట్టమొదటి మార్పు ఎక్కడ జరుగుతుంది అంటే - మనిషి కాలాన్ని అధిగమించటానికి ప్రయత్నం చేస్తున్నాడు. అది ఇప్పుడు అర్థమౌతూనే వుంది. ఇది వరకు కాశీకి వెళ్ళాలంటే 3 నెలలు పట్టేది. ఇప్పుడు అమెరికాకు వెళ్ళాలంటే రోజులు కాదు గంటలే పడుతుంది. అంటే ఏం జరుగుతోందక్కడ? కాలము తగ్గుతుంది. ఇది వరకు రోజులలోనే చేసే ప్రయాణం ఇప్పుడు గంటలలో జరిగిపోతోంది. నేను బనారస్ యూనివర్సిటీలో చదువుకొనేటప్పుడు గుంటూరు నుండి కాశీకి వెళ్ళటానికి 3 రోజులు పట్టేది. ఇప్పుడు ఢిల్లీ నుంచి హైదరాబాదుకు 2 గంటలలో వచ్చేయవచ్చు అంటే ఏం జరిగిందక్కడ? కాలం షింక్ అవుతుంది - సంకుచితమౌతుంది. కాలం సంకుచితమౌటాన్ని - బాహ్యాజగత్తులో మీరు గమనిస్తున్నారు - *పరిణామక్రమంలో జరిగే మార్పులను గుర్తించకుండా కాలం సంకుచితమౌతుందని గమనించుకోకుండా, వనరుల యొక్క శక్తి* పెరుగుతుందంటున్నారు. చాలా జాగ్రత్తగా ఉ పదాన్ని అర్థం

33 దేవతా శక్తులున్నవి. ఈ శక్తులను గురించి మనము నిదానంగా చర్చించుకుందాము. ఈ శ్రీం బీజ సాధనలో కాలాన్ని దూరాన్ని అధిగమించ గల వ్యక్తులుగా ముందు మీరు మారాలి. దానికి కావలసిన ఫార్మూలా " తక్షణమే" చేయాలనుకున్నది తక్షణమే చేయండి మీరు. అంతే గాని పక్కవాళ్ళు , కుటుంబ సభ్యులు చేయడం లేదని కించపరచవద్దు. మనకి మంచిదైనది వారికి కాకపోవచ్చు. పాలు చాలా మంచిది కాని అరుగుదల లేని వాడికి బలము వస్తుందని పోస్తే చస్తాడు. ప్రకృతికే తెలుసును ఎవరికేది అవసరమనేది. *దయచేసి ఇతరులను మార్చడానికి ప్రయత్నం చేయవద్దు. శ్రీం బీజ సాధన దేహాన్ని దేవాలయంగా భగవంతుని నిలయంగా చేస్తుంది.*

ఖచ్చితంగా అవుతుంది. ఓ షిర్డి సాయి, ఓ సత్య సాయి, ఓ రామకృష్ణ పరమహంస వీళ్ళంతా తమ శరీరాలు సర్వదేవతా నివాసాలుగా చూపించారు కదా? మన శరీరాలు అలాంటి శరీరాలే కదా! కాని తేడా వాళ్ళకి - మనకి ఏమిటంటే కేవలం అభ్యాసము. గురువుకి శిష్యునికి గల తేడా కూడా ఇదే.అభ్యాసం యొక్క పరాకాష్ట హ్రీం బీజ సాధనగా ఇలా చెప్పబడింది.

*మన్మనాభవ మద్భక్తో మద్యాజీమాం నమస్కురు*
*మామే వైష్యసి సత్యంతే ప్రతిజానే ప్రియోసిమే॥"(భ॥గీ॥ 18-65)*

అర్థం:- నా మీదే మనసు ఉంచి, నాపట్ల భక్తితో నన్ను పూజించు, నాకు నమస్కరించు. నాకు ఇష్టుడవు కనక ఇది నిజమని శపథం చేసి మరీ చెపుతున్నాను. నీవలా చేస్తే తప్పకుండా నన్ను చేరుతావు.

ఈ శ్లోకము అర్జునునికి కాదు చెప్పింది. ఈ శ్లోకాన్ని చదివే వాళ్ళకు వినే వాళ్ళకు అందరికీ లోపలున్న ఆ సర్వాంతర్యామి ఇచ్చే అనుగ్రహం అది. మన్మనాభవ నీ మనస్సును నా సమీపంలోనే వుంచుకో





షిర్డి సాయి దానికి అద్భుతమైన ఉదాహరణ. 12 సంవత్సరాల పాటు నా గురువునే చూస్తున్నాను. ఎవరినీ చూడలేదు అన్నాడు. అది నిజమా? ఎలా చూశాడు? అబద్ధం చెప్పడు గదా? " మన్మనాభవ మద్భక్తో " డివోషన్ 6వ కిరణం 'భక్తి' ధ్యానయోగం. ధ్యానము అంటే ఏమిటి? మీకు దేని మీద మనస్సుందో దాన్ని తప్ప మిగిలినదంతా మర్చిపోవాలి. మాకు ధ్యానం కుదరదు అని అడుగుతుంటారు నన్ను చాలా మంది. సినిమా హాల్లో మీరు చేసేది ఏమిటి? ఆ 3 గంటలు ఏదీ గుర్తుకు రాదు సినిమా తప్ప. చాలా ఆవేదనతో, బాధతో సినిమాకి వెళతారు. అంతా మర్చిపోయి సినిమా చూడడంలో మునిగిపోతారు. ఆ ధ్యాన స్థితిని ఉపయోగించుకోవాలి. మీలో వున్న ఆ' శ్రీం' శక్తి జాగృతం చేయండి. అది జాగృతమయ్యాక, 'హ్రీం' బీజ సాధనకి వచ్చేవారం పునాదులు వేసుకుందాం.

' హ్రీం' బీజాన్ని మాత్రం జాగ్రత్తగా అర్థం చేసుకోండి. కారణం క్లీం, శ్రీం, ఈ రెండు మనకి బాగా అలవాటయ్యాయి. చాలా జన్మలుగా చేసి వున్నాము. ఇప్పుడు మనం కేవలం గుర్తు చేసుకోవాలి అంతే. 5,6 రోజులు కాస్త సిరియస్‌గా వుంటే ఆ జ్ఞాపకాలన్నీ వాటంతటవే కలుగుతాయి. ఒక చిన్న పాయింట్ అర్థం చేసుకోండి. నేను క్లాసులో 120 మందికి కెమిస్ట్రీ చెపుతాను. 90 మార్కులు వస్తాయి ఒకడికి.ఫెయిల్ అవుతాడు ఇంకోడు. రిసీవింగ్ కెపాసిటీని బట్టి మనస్సు ఓపెన్‌గా వుంచుకోగలిగితే నేను చెప్పే విషయాలు హృదయంలోనికి హత్తుకొంటాయి. అర్థమయిపోతుంది. ఆ అనుభవం మీకు వుంది, నాకూ వుంది. అర్థమయితే ఆ అనుభూతి మీకుంటుంది. ఆ అనుభూతి వుంటే గుర్తు చేసుకోగలరు. గుర్తు చేసుకోవడం చాలా అవసరం. నేను 20 సంవత్సరాల నుంచి కెమిస్ట్రీ చెపుతున్నాను. కాని ఈక్వేషన్స్

విశ్వ ప్రణాళిక అర్థం అయ్యాక దేశ కాల పరిస్థితులను బట్టి ఎప్పుడు ఏమి చేయాలి అని తెలిస్తే అది "ఓం" . ఇదంతా నాలుగే అక్షరాలలో బంధింపబడి వుంది. క్లీం , శ్రీం, హ్రీం, ఓం. కాలము, వనరులను ఉపయోగించుకుంటూ గాయత్రి చేసుకుంటూ, గురు పరంపరను ఉపయోగించుకుంటే, దాన్నే సూక్ష్మ గాయత్రి. దీనినే శ్రీవిద్య అంటాము అది తెలిసుకుందాము. రెండు మూడు సంవత్సరాల క్రిందటనే ఈ విద్య మొత్తం మీకు అందించబడింది " అనుగ్రహ మాలా మంత్రంగా".

*" ఓం భూర్భువః స్వః హ్రీం శ్రీం క్లీం*

*తత్స వితుర్వరేణ్యమ్*

*భర్గో దేవస్య ధీమహి*

*ధియో యోనః ప్రచోదయాత్ హ్రీం శ్రీం క్లీం*

*ఓం క ఏ ఈ ల హ్రీం*

*హసకహల హ్రీం*

*సకల హ్రీం శ్రీం.-"*





మాష్టరు గారి సందేశములు - మా ఇతర ప్రచురణలు

| | | |
|---|---|---|
| 1. ఆత్మకథ | - | 15.00 |
| 2. కుండలినీ మహావిద్య | - | 20.00 |
| 3. గాయత్రీ రామాయణము | - | 60.00 |
| 4. గాయత్రీ ఉపనిషత్ | - | 60.00 |
| 5. గాయత్రి - వేదము, ఋక్కులు | - | 65.00 |
| 6. సమర్థ సద్గురు స్పర్శ | - | 90.00 |
| 7. గుప్తవిద్య పరిచయం | - | 75.00 |
| 8. అనుగ్రహమాలా మంత్రం | - | 35.00 |
| 9. గురుసత్తా అనుగ్రహం | - | 15.00 |
| 10. పంచ సూక్తాలు | - | 7.00 |
| 11. ద్వాదశరాశి నక్షత్ర మహాకాల యజ్ఞం | - | 10.00 |
| 12. అశ్వమేధ ఉపన్యాసాలు | - | 15.00 |
| 13. అనుగ్రహమాలా మంత్రం | - | 10.00 |
| 14. నవగ్రహ పూజా విధానం | - | 15.00 |

మొదలైనవి.

పూర్తి వివరములకు మరియు ప్రతులకు

Attention : యం. సదాశివరావు,

విశ్వోర్ వేదిక్ ట్రస్ట్ ఇంటర్నేషనల్, ప్లాట్ నెం. 44, 2వ లైను.

వేణుగోపాల్ నగర్ (N.G.O. Colony), Guntur -4. Ph.Nos: 233777, 236599.